
మోహిని

అరవై ఎనిమిది సంవత్సరాల తెలుగు సినిమా ప్రస్థానం



ఆంధ్రప్రభ


విశేష ప్రచురణ 1999

మొదటిభాగం




The world's first
Saffron Sandal Soap for fairness
Presenting
Royal
SAFFRON SANDAL SOAP
For the first time it's the goodness of Saffron in a soap. It controls the formation of melanin, a skin darkening agent, making you fairer. And pure Sandalwood oil for lingering fragrance. Use Royal Saffron Sandal today. And become a Royal Woman.
Forever Fair.
Forever Fragrant.
THE ROYAL WOMAN
A quality product from THE TGV GROUP
everest/H/001/99

విషయసూచిక



వెల రూ. 30
(రెండు భాగాలు కలిపి)







ఆంధ్రప్రభ

సంపాదకుడు
వి. వాసుదేవ దీక్షితులు

నిర్వహణ
టి. రఘురాములు

డిజైనింగ్, ముఖ పత్రరచన
సూర్య

సలహాదార్లు
కల్లూరి భాస్కరం
బి.ఎస్. రామకృష్ణ

బిజినెస్ మేనేజర్
వెంకట్ డి. రావు

రచనా సహకారం
గౌతమ్, భగీరథ, సతీష్, విశ్వనాథ్, విజయకుమార్

చిత్రాలు అందించిన హస్తాలు
గీతా సుబ్బారావు, సంజయ్ కిషోర్, గడియారం శ్రీను

Printed and Published by **H.R.S. Manian** on behalf of Express Publications (Madurai) Ltd., at Express Press, 1-2-528 to 591, Lower Tank Bund Road, Domalguda, Hyderabad - 500 029. Ph : 3223586.
Editor : **V. Vasudeva Deekshitulu**



చలన గతి

**కాగితం మీద మన ప్రతిరూపం
ఓ అద్భుతం.
ఆ ప్రతి రూపం ఒక జీవాకృతిలా కదలడం
ఆ అద్భుతాన్ని మించిన అద్భుతం.
కదిలే ఆ బొమ్మ మన మాట మన పాట
మనకే వినిపించడం మహాద్భుతాల్లో మహాద్భుతం.
ఆ మహాద్భుతం సంభవించి ఆరేడు దశాబ్దాలైంది.
తెలుగు సినిమా నోట తొలిమాట వెలువడి
ఆరున్నర దశాబ్దాలు దాటింది.**

ఇక ఆ తర్వాత ఎన్నెన్నో పోకడలు పోయింది. మాటనీ పాటనీ వేరు చేసింది. పాడే గాత్రాల్ని తెచ్చుకున్నది. కథాగమనానికి వాద్యబృందాన్ని జోడించింది. స్టూడియో గోడలు దాటి వీధికెక్కింది. ఆహార్యంలో మార్పులు తెచ్చింది. సంభ్రమాలు సృష్టించి ప్రేక్షకుణ్ని తన వెంట పరుగులు తీయించే టక్కుటమార విద్యలు చాలా చాలా నేర్చింది. పురాణాల్లో వినిపించే లోకాలన్నింటినీ కదిలే బొమ్మల తెరమీదికి దించింది. సామాజిక జీవనం మీద కెమేరా కన్ను సంధించి, పీడిస్తున్న రుగ్మతల్ని నగ్నంగా నిలబెట్టింది. వెలుగునీడల చేత సయ్యాటలాడించింది. రియలిస్టులా నిలబడింది.

ఆ కథ ఇంచుమించు అరవయ్యవ దశకం వరకు అలాగే సాగింది. తెరమీద స్వార్థపరుల చెయ్యి పడింది. వెండి మెరుపు తొలగిపోయింది. వైరివేషం మొదలైంది. మామూలు మనిషిని వివశుణ్నిచేసే సమ్మోహన శక్తి ఆ మాధ్యమానికి అమోఘంగా ఉన్నదని పసికట్టిన స్వార్థపర శక్తులు క్షుద్రమార్గం పట్టించాయి. సామాజిక ముఖ్య సమస్యల్ని ఆరునిలువుల లోతున పాతేసి ఇతివృత్తంలో నల్లమందు రంగరించారు. కృతకత్వాలు కుమ్మరించారు. మాటమార్చారు. పాట మార్చారు. చూసేవాడి మెదడు జోకొట్టి నరాల్లో లావా దట్టించారు.

కొందరు ప్రతిభగల డైరెక్టర్లు, రచయితలు, స్వరసమ్రాట్టులు రెండు చేతులూ అడ్డంపెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కనుకనే పతనానికి ముందు కొన్ని, పతనోద్ధృతికి తట్టుకుని అరుదుగా మరికొన్ని ముత్యాల పెట్టెలో పడ్డాయి.

తొలినాళ్ల నడిపించిన ఆ రియలిస్టు నేత్రం ఎటుపోయిందో తెలియదు. ఆ మాధుర్యాలు ఎటు పారిపోయాయో అసలే తెలియదు. తర్జుమా కట్టెలూ, ప్లాస్టిక్ బాణీలూ పైకి తేలాయి. నడుం ఊపులూ, డ్రిల్లు విన్యాసాలూ మిగిలాయి. ఎవరి ఆదేశానుసారం ఇదంతా మహాశయా అని అడిగితే, తీసేవాళ్లు చూసేవాణ్ని చూపిస్తారు. చూసేవాళ్లు తీసేవాణ్ని శపిస్తారు. తేల్చలేక మునిగిపోవడం ఖాయం.

ఎలా ఉన్నది మన సినిమా నడక అని పలకరిస్తే బాధపడని సీనియర్ గాత్రం లేదు. ఇప్పుడు విలువలూ వలువలూ రెండూ లేవు కదా అంటూ అలనాటి నటీమణి ఆవేదన వ్యక్తం చేస్తే, భగవంతుడు అనే వాడు ఉంటే ఆ భగవంతుడే ఈ సినీ క్షేత్రాన్ని కాపాడాలి అన్నారు మౌలికంగా మేధావి రచయిత అయిన మరో సీనియర్ నటుడు.

అరవై ఏడేళ్ల తెలుగు సినీ ప్రస్థానాన్ని ఒక్కసారి మనసు తెరమీద వేసి చూసుకుంటే ఎందరు మిగులుతారు? మరో పది పదిహేనేళ్ల తర్వాత ఫ్లాష్‌బ్యాక్‌లోకి పోతే ఏయే ముఖాలు స్మృతి పీఠం మీద అప్పటికీ పదిలంగా నిలబడి ఉంటాయి? మూడో, నాలుగో... అంతేనా?

ఇన్ని దశాబ్దాల సినీకథకు స్క్రీన్‌ప్లే అంటే ఎందరు డైరెక్టర్లు ఒకేసారి ఆవహించాలి? ఎందరిని మాట్లాడించాలి! తెరచెప్పని ఎన్నెన్ని కథనాలు చెప్పించాలి! ఎందరిని గుర్తు చేసుకోవాలి! ఎందరికి నమస్కరించుకోవాలి! నిలిచిపోయే ఓ మంచి పని చేయాలన్న తపనతోనే దీక్షతోనే ఉపక్రమించాం. చిత్తశుద్ధి జోడించాం.

శాఖోపశాఖలై ఒకానొక సామ్రాజ్యంలా విస్తరించిన సినీ పరిశ్రమ కాని, లేదా తిరుగులేని అధికారం, అపారంగా వనరులూ చేతుల్లో ఉండే ప్రభుత్వ యంత్రాంగం కాని స్వీకరించవలసిన భారీ బాధ్యతను స్వచ్ఛందంగా తలకెత్తుకున్న మమ్మల్ని అభినందించి ఆనందంగా అన్ని విధాలా సహకారం అందించిన సినీ ప్రముఖులు ఉన్నారు. తెలిసిన విషయం చెప్పమంటే చెట్టెక్కి కూర్చున్నవారూ ఉన్నారు. ముప్పైరీళ్ల ప్రమాణంలో తిప్పలు పెట్టినవారూ ఉన్నారు. అయినా అందరికీ జేజేలు.

ఇవి ఘనాతిఘనమైన సంపుటాలేననీ, ఇవి సర్వసమగ్రమైనవేననీ, లోపం దోషం వీటిలో ఎక్కడా లేనేలేవనీ మేం చెప్పుకోబోవడం లేదు. అహంకరించడం లేదు. విర్రవీగడం లేదు.

మా కోసం పాతరీళ్లు తిరగేసిన ఓ భానుమతికి, ఓ అక్కినేని నాగేశ్వరరావుకు, ఓ అంజలికి, ఓ షావుకారు జానకికి, ఓ గుమ్మడికి, ఓ జమునకు, ఓ జగ్గయ్యకు, ఓ దేవికకు, రావికొండలరావుకు, హెచ్.ఎమ్. రెడ్డితో కలిసి పనిచేసిన కె.వి. రావుకు, మా కోసం ఒక చేతితో పియానో మీద భీంపలాస్ వినిపించిన సిద్ధుడు సాలూరు రాజేశ్వరరావుకు, వి.ఎ.కె. రంగారావుకు ఎన్నెన్నో శాల్యూట్లు.

— వి. వాసుదేవ దీక్షితులు










ఏదీ ? ఎక్కడ ...

కదిలే బొమ్మ తెలుగు మాటలు నేర్చి 68 సంవత్సరాలైంది. భారతీయ తొలిటాకీ 'ఆలం ఆరా' 1931లో వచ్చింది. అదే సంవత్సరం తెలుగు టాకీ 'భక్త ప్రహ్లాద' వచ్చింది. 'ఆలం ఆరా' తయారైన ఇంపీరియల్ (బొంబాయి) స్టూడియోలోనే హనుమంతప్ప మునియప్ప రెడ్డి (ఈయననే టాకీ పులి హెచ్.ఎం. రెడ్డి అంటారు) చేతులలో ఊపిరి పోసుకున్న 'భక్తప్రహ్లాద' లో సురభి కమలాబాయి లీలావతిగా, మునిపల్లె సుబ్బయ్య హిరణ్యకశిపుడుగా నటించారు. ఇదీ తెలుగు సినిమాకు నాంది వాచకం. సకల కళల సమాహారంగా ముందుకు వచ్చిన మాటల సినిమాను తెలుగువారు కళ్లకద్దుకున్నారు. సినిమా తెలుగు వారి జీవితంలో భాగమైపోయింది.

హెచ్.ఎం. ప్రారంభించిన తెలుగు సినీ ప్రస్థానాన్ని ప్రపంచంలో ఎవరికీ తీసిపోని ప్రతిభావంతులైన దర్శకులు కొనసాగించారు. సి. పుల్లయ్య, గూడవల్లి రామబ్రహ్మం, బి.ఎన్. రెడ్డి, పి. పుల్లయ్య, కె.వి. రెడ్డి, వై.వి. రావు, కె.ఎస్. ప్రకాశరావు, తాతినేని ప్రకాశరావు, ఆదుర్తి సుబ్బారావు, వి. మధుసూదనరావు, బాపు, విశ్వనాథ్ ఇలా ఎందరెందరో తెలుగు సినీ వ్యవసాయంలో బంగారాన్ని పండించారు.

తొలినాళ్లలో ఎక్కువగా పౌరాణికాలే వచ్చినా తెలుగుతెర అనతికాలంలోనే తేరుకుని సమాజ వాస్తవికతపై దృష్టి సారించింది. అయితే తెలుగులో వచ్చినన్ని పౌరాణికాలు, అందులోనూ ఆణిముత్యాల్లాంటివి మరే భాషలో రాలేదని రొమ్ము విరుచుకుని చెప్పవచ్చు. మరి సాంఘికాలా? 'విస్ఫోట పదార్థం' అని లేబిల్ తగిలించి ఉండే సబ్జక్టులతో సినిమాలు వచ్చాయి. అప్పటి దర్శకుల నిబద్ధత, తెగువ ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తాయి. జానపదాలూ తెలుగువారి ప్రత్యేకతగానే నిలిచిపోయాయి. తెలుగు సినిమాకు శాశ్వతత్వం, ఖ్యాతి కలిగించే సినిమాలు తొలినాళ్లలోనే తీసిపారేశారు మన దర్శక పితామహులు. తెలుగుసినిమా 68 సంవత్సరాల ప్రస్థానాన్ని పరిశీలిస్తే మైలురాళ్లు చాలానే కనిపిస్తాయి. మైలుకో రాయి చొప్పున రావాలి. కానీ వేగం తగ్గింది తెలుగు సినిమాకు. అందుకే మైలురాళ్లు తగ్గాయి.

సినిమా అనేది దర్శకుని సృష్టే అయినా సాంకేతిక అవసరాల దృష్ట్యా ఇది సమష్టి కృషి. క్షణికమైన దృశ్యానికి శాశ్వతత్వం కలిగించే ఛాయాగ్రాహకులు కావాలి. కథానుగుణమైన నేపథ్యం సమకూర్చే కళాదర్శకులు కావాలి. దృశ్యాన్ని పండించే సంగీతం సమకూర్చే స్వర బ్రహ్మలు కావాలి. ఆ స్వరాలు పలికే గాత్రాలూ కావాలి. అన్నిటినీ మించి నటీనటులు కావాలి. తొలినాళ్లలో నటీనటులు అందరూ రంగస్థలం నుంచి రావడం, కొత్తదైన సినిమా కళపట్ల అవగాహన లేకపోవడం కారణంగా వారి నటనలో 'నాటకీయత' కనిపించడం పెద్దగా చర్చించాల్సిన విషయం కాదు. కానీ, వెనువెంటనే 'సినిమా నటన' అభివృద్ధి చెందింది. సి.హెచ్. నారాయణరావు, నాగయ్య, లింగమూర్తి, శాంతకుమారి, కన్నాంబ, గోవిందరాజుల సుబ్బారావు, సి.ఎస్.ఆర్. వంటి తొలితరం నటులు ఈ కొత్త నటనా విధానానికి వరవడి దిద్దితే, భానుమతి ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి, అంజలి, సావిత్రి వంటి మలితరం నటులు సినిమా నటనను పరిపుష్టం చేశారు. అన్ని విభాగాలలో తెలుగు సినిమా రంగం అసమానమైన ప్రతిభా సామర్థ్యాలు చూసింది. ఛాయాగ్రహణమే తీసుకుంటే రామనాథ్, రహమాన్, మార్కస్ బారట్లే, సెల్వరాజ్ వంటి ప్రతిభావంతులెందరో కనిపిస్తారు మనకు.



మంత్రదండం ?

సంగీతంలో బి.ఎన్.ఆర్. గాలిపెంచల, ఎస్. రాజేశ్వరరావు, పెండ్యాల ఇలా ఎవరిని ముట్టుకున్నా అమృతస్వరాలు వినిపిస్తాయి. ఘంటసాల, రావుబాలసరస్వతి, లీల, జిక్కి, సుశీల, జానకి, బాలూ - ఈ గాత్రాలే కదా తెలుగు తెరను స్వరాల వెన్నెలలో ఓలలాడించింది. సినిమా అంటే ఈ మూడు నాలుగు విభాగాలే కాదు. ఇంకా అనేకానేకం కలిస్తేనే తెరమీద బొమ్మ కదులుతుంది, మాట్లాడుతుంది, పాట పాడుతుంది.

తెలుగు సినిమా ప్రస్థానం మాత్రం ఎప్పుడూ ఒకే తీరుగా సాగలేదు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉండే విలువలు, వచ్చిన తరువాత పతనమయ్యాయి. సినిమా ఏకకాలంలో కళా, వ్యాపారమూ కావడం వల్ల వచ్చిన చిక్కు ఇది. స్వాతంత్ర్యానంతరం వచ్చిన 'కేవల వినోదం' అనే భావన పైచేయి సాధించి చివరకు వెర్రితలలు వేసింది. 60ల నుంచి పూర్తిగా ధనసంస్కృతి తెలుగు సినిమాను నడిపిస్తున్నదని అంటారు. ఈ నేపథ్యంలో సినిమా పతనం ఆగకుండా కొనసాగుతూనే ఉంది. నెపం ఏదైతేనేం, సినిమా దిగజారింది. అయినా సంక్షోభం తప్పలేదు. నాలుగున్నర వేల పైచిలుకు సినిమాలు తీశాం అని చెప్పుకోవడానికేగానీ వాటిలో మిగిలేవి వందలు కాదు కదా పదులు కూడా ఉండవేమో. ఇమేజ్‌ల చట్రంలో ఇరుక్కున్న తెలుగు సినిమాకు కళాకాంతులు తగ్గుతూ వచ్చాయనేది అందరూ అంగీకరించే వాస్తవమే. సాంకేతికంగా కొత్తపుంతలు తొక్కుతున్నామని అనుకుంటున్నాం. కానీ కథాకథనాలు అడుగంటి పోతున్న విషయం ఎవరూ పట్టించుకున్నట్టు కనిపించదు.

అంతా భ్రష్టత్వమే అని ఒక్క ముక్కలో తేల్చి పారేయడమూ సరికాదు. అలాగే అన్ని భాషల్లోనూ సినిమారంగం భ్రష్టుపట్టి పోయిందని సరిపెట్టుకోవడమూ దండగే. ఈ పరుగులోనూ మంచి చిత్రాలు - తక్కువే అయినా - వచ్చాయి, వస్తున్నాయి. వినోదం పరిధిలోనే ఎంతో కొంత వెలుగులు పంచిన సినిమాలు లేవని ఎవరూ అనలేరు కదా. సాంకేతికంగా తెలుగు సినిమా చవిచూడని కొత్తదనం లేదు. అలాగే సౌకర్యాల కొరత అసలే లేదు. టాలెంట్ ఒక సమస్య కానేకాదు. మరి గత వైభవం గురించి నిట్టూర్పులు విడిచే స్థితికి తెలుగు సినిమా ఎందుకు వచ్చింది ? బళ్లు కట్టుకుని వెళ్లి సినిమాలు చూసే జనం లేరిప్పుడు. కేబుల్ టీవీల పుణ్యమా అని సినిమా ఇప్పుడు వంటింటి కుందేలైంది. ఈ హోరులో ప్రేక్షకులను మళ్లీ థియేటర్లకు మళ్లించే మంత్రదండం కోసం తెలుగు సినిమా ఎదురుచూస్తోంది. ■

సినిమా అనేది దర్శకుని సృష్టి అయినా సాంకేతిక అవసరాల దృష్ట్యా ఇది సమష్టి కృషి. క్షణికమైన దృశ్యానికి శాశ్వతత్వం కలిగించే ఛాయాగ్రాహకులు కావాలి. కథానుగుణమైన నేపథ్యం సమకూర్చే కళాదర్శకులు కావాలి. దృశ్యాన్ని పండించే సంగీతం సమకూర్చే స్వర బ్రహ్మలు కావాలి. ఆ స్వరాలు పలికే గాత్రాలూ కావాలి. అన్నిటినీ మించి నటీనటులు కావాలి.



కె.ఇ. ప్రభాకర్
అటవీశాఖ మంత్రి




బి.వి. మోహన్‌రెడ్డి
భూగర్భజల
వనరులశాఖ మంత్రి



శ్రీ నారాచంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



గౌ॥ శ్యామ్‌సుందర్ శివాజి
మంత్రి



శ్రీ జైపాల్ యాదవ్
చైర్మన్
బి.సి. కార్పొరేషన్


కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సేవాసహకార సంఘం లిమిటెడ్ కర్నూలు.

ప్రగతి పథంలో కర్నూలు జిల్లా

చేపట్టిన కార్యక్రమాలు - మార్చి - 99 వరకు



	లబ్దిదారుల సంఖ్య	అంచనా లక్షలలో
* ఆదరణ పథకము - పనిముట్లు	23,694 27,720 [సెప్టెంబర్ 99 వరకు]	100.21 లక్షలు
* సామూహిక వ్యవసాయ బావులు [1995-96 నుండి పనులు మంజూరు చేసి ప్రగతిలో ఉన్నవి].	426	57.00
* ఆయిల్ ఇంజన్లు - జాతీయ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ క్రింద బ్యాంకు అప్పులేకుండా ఆయిల్ ఇంజన్లు మంజూరు చేయడమైనది.	89	15.60 లక్షలు







డా॥ సి. ఉమామల్లేశ్వరరావు
ఐ.ఏ.ఎస్.,
కలెక్టరు మరియు చైర్మన్

డి. విజయభాస్కర్
ఎం.పి
కార్యనిర్వాహక సంచాలకులు

తొలినాళ్ల పరిమళాలు తెచ్చిన వాళ్లు... వెండిపూత పూసిన వాళ్లు.... వజ్ర స్తంభాలై మిగిలిన వాళ్లు...


హెచ్.ఎమ్.రెడ్డి


బి.ఎన్. రెడ్డి


పి. పుల్లయ్య


గూడవల్లి

- పి.ఎస్.రావు

భారతీయ చలన చిత్ర చరిత్రలో 1931 ఒక నూతన ఆధ్యాయానికి నాంది పలికింది. ఆ ఏడే వెండి తెరమీద కదిలే బొమ్మలకు మాటలొచ్చాయి. దాంతో మూకీ యుగం అంతరించి, టాకీ యుగం ప్రవేశించింది.

'టాకీ పులి'గా ప్రసిద్ధుడైన హెచ్.ఎం. రెడ్డి (హనుమంతప్ప మునియప్ప రెడ్డి), తెలుగు టాకీకి అద్యుడయ్యాడు. 1931లో అటు తమిళంలో 'కాళిదాసు' చిత్రానికీ, తెలుగులో 'భక్త ప్రహ్లాద' చిత్రానికీ ఆ మీసాల రాయుడు దర్శకత్వం వహించారు. ఉత్తర భారతంలో టాకీ చిత్రాలకు 'ఆలం ఆరా'తో శ్రీకారం చుట్టిన ఆర్దేషీర్ ఇరానీ వద్ద దర్శకత్వం మెళకువలు నేర్చుకున్న రెడ్డి 'ద్రౌపదీ వస్త్రాపహరణం' (1936) చిత్రానికి పర్యవేక్షణ నిర్వహించారు. ఆ తర్వాత బొంబాయి, కొల్హాపూర్ నగరాల నుంచి మద్రాసుకు మకాం మార్చి, బి.ఎన్. రెడ్డి, కన్నాంబ సహకారంతో 'రోహిణి' సంస్థ స్థాపించి, 'రంగూన్ రౌడి' నాటకం ఇతివృత్తం ఆధారంగా 'గృహలక్ష్మి' (1938) చిత్రం నిర్మించారు. అది బహుళ జనాదరణకు నోచుకున్నది. "మదిరాపానము, మానినీలోలత మానవునికి మాయనిమచ్చల"ని చాటిన ఆ సినిమాలో నాగయ్య ఎలుగెత్తి ఆలపించిన 'కల్లు మానండోయ్ బాబు, కళ్ళు తెరవండోయ్" అన్న పాట ప్రేక్షకుల్ని కదిలిస్తే, "దేవుడు లేడూ, సత్యం జయించదూ?" అంటూ కన్నాంబ చేసిన ఆక్రోశం జనాన్ని మరింతగా కదిలించింది.

రెడ్డిగారికి తారా బలంలో నమ్మకముండేదిగాదు. కొత్తవారిలో ప్రతిభను గుర్తించి, వారికవకాశ మిచ్చేందుకు వెనుకాడేవాడు కాడు. ఎల్.వి. ప్రసాద్‌కు 'తెనాలి రామకృష్ణ' (1941)లో నటించే అవకాశమివ్వడమే 'ఘరానా దొంగ' లేక 'ఆనెస్ట్ రోగ్ (1942) చిత్రంలో ప్రధాన పాత్ర కట్టబెట్టారు. అప్పటికి కొత్త రచయిత అయిన సదాశివ బ్రహ్మంకు 'రామకృష్ణ' చిత్రానికి రచన అప్పగించడం, తన 'ద్రౌపదీ వస్త్రాపహరణం' చిత్రాన్ని సహేతుకంగా సమీక్షించిన కమలాకర కామేశ్వర రావుకు తన వద్దనే ఉద్యోగమివ్వడం, కాంతారావును హీరోగానూ, రాజనాలను విలన్‌గానూ "ప్రతిజ్ఞ" (1952) ద్వారా పరిచయం చేయటం - ఇవన్నీ రెడ్డిగారి ఆత్మ విశ్వాసం, ఔదార్యానికి, ప్రతిభను అంచనా వేయడంలో ఆయన దృష్టి నైశిత్యానికి తార్కాణాలు.

ఐతే రెడ్డిగారి చిత్రాలేవీ కళాఖండాలని చెప్పలేం. అద్వితీయ విజయాల్నీ అవి సాధించలేదు. తెలుగు టాకీకి ఆద్యుడిగా మాత్రం ఆయన చిరస్మరణీయుడు. చివరి చివరగా ఆయన స్థాపించిన రోహిణీ సంస్థ ఆర్థికంగా దెబ్బ తిని కోలుకోలేక పోయినా హెచ్.ఎం. రెడ్డి తలవంచని వీరుడిగానే వెళ్ళిపోయాడు.

హెచ్.ఎం. రెడ్డి సమకాలీకులు, మాటొచ్చిన

తెలుగు సినిమా పరిణామ దశలో ప్రథమ, ద్వితీయాదుల్లో తమ ప్రత్యేకతను చాటుకున్న మరి కొందరు దర్శకుల్లో గణనీయులు కె.వి.రెడ్డి, గూడవల్లి రామబ్రహ్మం, పి. పుల్లయ్యగార్లు.

"దర్శకులలో కె.వి.రెడ్డి ఒక్కడే 'స్క్రిప్టు'ను నెలల తరబడి మధించి, 'స్టాప్‌వాచ్'తో చూసుకుంటూ, 'ఏక్షన్' వూహించుకుంటూ, డైలాగ్స్ చదువుకుంటూ, పాటల, పద్యాల నిడివిని కలుపుకుంటూ, కావలసిన 13, 125 అడుగులు (అంటే నాలుగు వేల మీటర్లు) పరిమితికి నిర్ణయించేసి, ఫెయిర్ కాపీ వ్రాయించి, అనుకున్న మేరకు షూట్ చేసి, ఎడిటింగ్ చేయించగల సమర్థుడు. ఏ చిత్రంలోనైనా కత్తిరించి వదిలిన నెగెటివ్స్ ఏనాడూ 1000 అడుగులకు మించేదిగాదు'.

నాటి దర్శక ప్రముఖుల్లో ఒకరైన సి.యస్. రావు ('ఏకవీర' ఫేం) దర్శకులకే దర్శకుడైన కె.వి.రెడ్డిగారిని వారి 'కాల విజ్ఞానాన్ని' (టైంసెన్స్), వారి 'పర్‌ఫెక్షనిజాన్ని, ఆ 'శాస్త్రం'లో ఆయనెంత నిష్ణాతులో వివరిస్తూ ఇలా అన్నారు. 'రెడ్డిగారి బహుముఖ నైపుణ్యానికి, అభిరుచి, వైవిధ్యానికీ ప్రతీకలుగా నిలచిన చిత్రాలు : భక్తి యోగానికి గుర్తుగా 'పోతన', జ్ఞాన యోగాన్ని విడమరచి చెప్పిన 'వేమన', జానపద గాథలకు దృష్టాంతంగా 'పాతాళభైరవి', కుటుంబ గాథా చిత్రంగా 'దొంగ రాముడు'. వీటి ద్వారా చిత్ర దర్శకత్వం అంటే ఏమిటో, అది ఎలా ఉదాత్తంగా వుండవచ్చో, చాటిన నిపుణుడు కె.వి.రెడ్డి. అందుకే ఆయనచిత్రాలన్నీ దర్శక శాఖ పట్ల ఉత్సుకత వ్యక్తపరిచేవారికి పాఠ్య గ్రంథాలని అభిజ్ఞుల ప్రశంస. ఎంతో పకడ్బందీగా తయారు చేసిన 'స్క్రిప్ట్'ను షూటింగ్ సమయంలో తు,చ తప్పక అనుసరించడం, ఏది ఏమైనా సరే ఎలాంటి మార్పు చేయకపోవడం, కె.వి. రెడ్డి దృఢ చిత్తానికి నిదర్శనం.

ఆయన చిత్రాలన్నిటిలోనూ 'వేమన' తలమానికంగా కావ్య లక్షణం సంతరించుకున్న అత్యుత్తమ తెలుగు చిత్రాల్లో ఒకటిగా పరిగణించబడుతోంది. 'చావు నెరుగలేని చదువేటి చదువరీ' అన్న 'భారతీయ వేదాంత రహస్యమే ఆ చిత్రం పరమార్థం' అని రెడ్డిగారి ప్రియశిష్యుడు కమలాకర కామేశ్వరరావు విశ్లేషణ. "చివరివరకూ చిత్రంలో ఒక మూడ్ కనిపిస్తుంది. ఎక్కడా అది జారిపోదు" చిత్రం సన్నివేశాల సృష్టి (ట్రీట్మెంట్) అంత అపూర్వం! ఇక నాటికీ, నేటికీ కనకవర్షం కురిపించే పాతాళభైరవి' జనాకర్షణ ఏమాత్రం తరగలేదంటే, దాని విశిష్టతకు మరేసాక్ష్యం కావాలి? వ్యంగ్య నైశిత్యానికి అద్వితీయమైన ఉదాహరణ అయిన "పెద్ద మనుషులు" చిత్రం. సందర్భశుద్ధి, (రెలెవన్స్), ఔచిత్యం, నిత్యనూతనం, సంఘంలో గోముఖ వ్యాఘ్రాల వంటి వినాయకులు, అధికార దాహ పీడితులు, ఇంకా తిరుగాడుతూనే వున్నారు గదా? ఏ చిత్రంలోనైనా పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేయడంలో కె.వి. రెడ్డి తనకు తానే సాటి, 'గుణసుందరి కథ'లో హాస్య నటుడు శివరావు కథానాయకుడిని చేయడం ఒక సాహసమైతే, 'పెద్ద మనుషులు'లో రేలంగి పోషించిన తిక్క శంకరయ్య పాత్ర చురుకైన వ్యంగ్యానికి వాహికం. 'పాతాళభైరవి'లో 'యశస్వి' రంగారావు 'సాహసం శాయిరా డింభకా' (పింగళి రచన) అంటూ మాంత్రికుడిగా ప్రేక్షకుల మీద మాయాజాలం

ఏ చిత్రంలోనైనా పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేయడంలో కె.వి. రెడ్డి తనకు తానే సాటి, 'గుణసుందరి కథ'లో హాస్య నటుడు శివరావు కథానాయకుడిని చేయడం ఒక సాహసమైతే, 'పెద్ద మనుషులు'లో రేలంగి పోషించిన తిక్క శంకరయ్య పాత్ర చురుకైన వ్యంగ్యానికి వాహికం. 'పాతాళభైరవి'లో 'యశస్వి' రంగారావు 'సాహసం శాయిరా డింభకా' (పింగళి రచన) అంటూ మాంత్రికుడిగా ప్రేక్షకుల మీద మాయాజాలం పన్నాడు.


'పాతాళభైరవి'లో ఎస్.వి. రంగారావు



రైతుబిడ్డలో ఒక దృశ్యం.

పన్నాడు. అన్నీ చెరగని ముద్రవేసిన విభిన్న పాత్రలు! సున్నితహాస్యం అన్ని చిత్రాల్లో అంతర్వాహిని.

★ ★ ★

కాలేజి రోజుల్లోనే సాహిత్య పిపాస, నటనపట్ల ఆసక్తి పెంచుకున్న పి. పుల్లయ్య విద్యార్థి దశలోనే ఉత్తమ నటుడిగా పురస్కారాలు పొందాడు. తన రూపం సినిమాలకు పనికి రాదన్న వాస్తవం గ్రహించి, బొంబాయిలో చలన చిత్ర రంగానికి సంబంధించిన అన్ని శాఖల్లోనూ తర్ఫీదు పొంది సార్ కంబైన్స్ పతాకం కింద 'సారంగధర' చిత్రానికి మొదటిసారిగా దర్శకత్వం వహించాడు. 1937లో తన జీవితంలో అడుగు పెట్టిన శాంతకుమారితో ఎన్నో చిత్రాలు తీశాడు. ఐతే పుల్లయ్య ప్రతిభకు అద్దం పట్టి ఆయనకు అటు కీర్తి, ఇటు కనకం ఆర్జించి పెట్టిన చిత్రం 'వెంకటేశ్వర మహాత్మ్యం'. మొదటగా సి.ఎస్.ఆర్‌తోనూ రెండవ పర్యాయం ఎన్టీఆర్‌తోనూ తీసిన ఆ పౌరాణిక చిత్రం ఆస్తికుల్ని ఆకర్షించి, అధిక ఆదాయం ఆర్జించింది. రెండవ 'వెర్షన్'లో ఘంటసాల స్వయంగా ఏడు కొండలవాడిని స్తుతిస్తూ గానం చేయడం ఒక అపూర్వ సన్నివేశం. 'ధర్మపత్ని' వంటి కొన్ని చిత్రాలు బొంబాయిలోనే నిర్మించబడ్డాయి.

హిందీలో శాంతా ఆప్టే నటించిన 'స్వయం సిద్ధ' ఆధారంగా తెలుగులో పుల్లయ్య రూపొందించిన 'అర్ధాంగి' అక్కినేనిలోని నటనా వైదుష్యాన్ని ఆవిష్కరించింది. వెర్రిబాగులవాడైన తన భర్త వ్యక్తిత్వాన్ని సావిత్రి తీర్చిదిద్దిన తీరు అసమానం. నూరవ తెలుగు టాకీ 'భాగ్యలక్ష్మి' (1943) ఆయన దర్శకత్వంలోనే వెలువడింది. అది నాగయ్యగారి స్వంత చిత్రం.

ఐతే ఆయనకు యశస్సు గడించి పెట్టిన చిత్రం 'జయభేరి'. అస్పృశ్యత ఇతి వృత్తంతో, సంగీత పరంగా 'మల్లీశ్వరి' తర్వాత తెలుగు చిత్ర సీమకే మకుటాయమానమైన మహత్తర చిత్రం. పెండ్యాల వారు సృష్టించిన వరుసలు వీనుల విందు చేసి కలకాలం శ్రోతల హృదయాల్లో నిక్షిప్తమయ్యాయి. 'రసికరాజ తగువారము కామా' అన్న మల్లాదివారి ఆణిముత్యం వంటి గీతాన్ని తెరకెక్కించిన తీరు ఆ చిత్రాన్ని ఒక కళాఖండం చేసింది. 'యమునా తీరమున, సంధ్యాసమయమున' ఆలకిస్తుంటే పులకింతలే. హాస్యరసంతో దృశ్యాల్ని పండించే పుల్లయ్య ప్రతిభకు దర్పణం "ప్రేమించి చూడు." అందులో సున్నితమైన శృంగారం (ఏఎన్నార్, జగ్గయ్య, కాంచన, రాజశ్రీ) రంగరించబడింది. 'మురళీకృష్ణ', 'ప్రాణమిత్రులు' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత 'నగ్నసత్యం' (1980)లో వయసు పైబడినా ఆయన నటుడిగా నిద్రాణంగా వున్న తనప్రతిభను అభివ్యక్తం చేశారు.

పుల్లయ్యగారికి తారాబలం మీద నమ్మకమెక్కువ. ఆ నమ్మకమే ఆయన చిత్రాల విజయానికి దారి తీసింది. కానీ, "ప్రజలకు నచ్చే చిత్రాలు, ప్రజలు మెచ్చే చిత్రాలు మంచి చిత్రాలనే నా ఉద్దేశం. డబ్బు తెచ్చేదే మంచి చిత్రం" అనే వారి వాదనతో అందరూ ఏకీభవించలేరు.



'జయభేరి'లో నాగేశ్వర రావు, అంజలి

ఉత్తమ చిత్ర నిర్వచనానికి సరితూగే తెలుగు చిత్రాల దర్శకుడు గూడవల్లి రామబ్రహ్మం. అకళంక దేశభక్తుడు, నిబద్ధత కలిగిన పాత్రికేయుడు, అభ్యుదయ దృక్పథంతో సామాజిక ప్రయోజనం ధ్యేయంగా రామబ్రహ్మం దర్శకత్వం వహించిన రెండు విభిన్న విప్లవాత్మక చిత్రాలు, 'మాలపిల్ల', (1938), రైతు బిడ్డ (1939), జానపదాలు, పౌరాణికాలపట్ల 4వ దశకంలో నిర్మాతలు మోజు చూపుతున్నా, రామబ్రహ్మం మటుకు తన సారథి సంస్థ ద్వారా పై రెండు చిత్రాలను సాహసించి నిర్మించారు.

"ప్రజలలో చైతన్యం, ఉత్తేజం కలిగించి, నైతికంగా వారిని ప్రగతి మార్గానికి మళ్ళించగలిగే శక్తి కథలో వుంటూ కళాత్మకంగా కూడా ఉన్నతస్థాయిలో వుండే చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా భావించవచ్చు. ప్రజలకు ఎంత బాగా నచ్చిన (బాక్సాఫీస్ వసూళ్ళ దృష్ట్యా) చిత్రమైనా సరే, అది ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకపోతే అది ఉత్తమ చిత్రం కింద లెక్కకు రాదు" అని దుక్కిపాటి మధుసూదన రావుగారి ఉత్తమ చిత్ర నిర్వచనానికి పుల్లయ్యగారి వాదన చుక్కెదురు!

అలాంటి ఉత్తమ చిత్ర నిర్వచనానికి సరితూగే తెలుగు చిత్రాల దర్శకుడు గూడవల్లి రామబ్రహ్మం. అకళంక దేశభక్తుడు, నిబద్ధత కలిగిన పాత్రికేయుడు, అభ్యుదయ దృక్పథంతో సామాజిక ప్రయోజనం ధ్యేయంగా రామబ్రహ్మం దర్శకత్వం వహించిన రెండు విభిన్న విప్లవాత్మక చిత్రాలు, 'మాలపిల్ల', (1938), రైతు బిడ్డ (1939). జానపదాలు, పౌరాణికాలపట్ల 4వ దశకంలో నిర్మాతలు మోజు చూపుతన్నా, రామబ్రహ్మం మటుకు తన సారథి సంస్థ ద్వారా పై రెండు ఛిత్రాలను సాహసించి నిర్మించారు. "ఈ రెండు చిత్రాలలో చలన చిత్రాలు ఏమి చెప్పగలవో, వాటికి ఎంత శక్తి వుందో, మనలో ధైర్య సాహసాలుంటే ఈ చలన చిత్ర మహాశక్తిని ఎలా ఉపయోగించగలమో, సంఘంలో ఎటువంటి మార్పులు తీసుకురాగలమో అర్థమవుతుంది" సినీ జర్నలిస్టులకు ఆద్యుడైన ఇంటూరి వారి మాటల్లో, "తెలుగు సినిమా రంగానికి ఒక విధంగా ఆయన శక పురుషుడు... ఆయన వీక్షణా శక్తి (విజువలైజేషన్ పవర్) అపారం". అందుకు నిదర్శనంగా 'పల్నాటి యుద్ధం' షూటింగ్ 'స్క్రిప్ట్'ను మొత్తంగా, మొదటి 'షాట్' నుంచి 'శుభం' (ఫైనల్ ఫేడవుట్) వరకు నిర్విరామంగా, తన మనో వీధిలో వూహించుకుని ఇంటూరివారిని లేఖకునిగా వాడుకున్నారు.

'మాలపిల్ల' విషయానికొస్తే, 60 ఏళ్ళ క్రితం విడుదలైన ఆ చిత్రం పెద్ద సంచలనమే సృష్టించింది. ఒక బ్రాహ్మణ యువకుడు, ఒక హరిజన బాలిక (కాంచనమాల)ను పెళ్ళాడిన ఇతివృత్తాన్ని గుడిపాటి వెంకటచలం అందించగా తాపీ ధర్మారావు రచన చేశారు. ఆ రోజుల్లో తిరువాన్కూరు మహారాజు హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించడమే విప్లవాత్మకం. ఆ సంస్కరణ స్ఫూర్తితో రామబ్రహ్మం ఛాందసవాదులకు కన్నెర్ర కలిగించే 'మాలపిల్ల' తీయడం ఒక సాహసం. ఆ చిత్రాలన్ని తనకత్యంత పూజనీయులైన దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారికి గూడవల్లి అంకితమిచ్చాడు.

ఆ ప్రగతిశీల దర్శకుడుసారథ్యం వహించిన 'రైతుబిడ్డ' కూడా ప్రయోజనాత్మకం. జమీందారి విధానానికి వ్యతిరేకంగా, వారి అణచివేతకు గురైన పేద రైతులు అహింసాయుతంగా పోరాటం సాగించి విజయం సాధిస్తారు నరిసిరెడ్డి (బళ్ళారి రాఘవ) నాయకత్వంలో. ఆ చిత్రం ఆనాటి సంస్థానాధీశులు, పెత్తందార్ల గుండెల్లో గుబులు పుట్టించడంతో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ నిషేధానికి గురైంది. విచిత్రమేమంటే ఆ చిత్రం పెట్టుబడిదారుల్లో ఒకరు చల్లపల్లి రాజాగారు!

'ఇల్లాలు', 'పంతులమ్మ' వంటి సాంఘిక సమస్యలు చిత్రించిన సినిమాలు గూడవల్లి వారిని ఒక విశిష్ట స్థానాన్నలంకరింపజేస్తాయి. ఆయన సినిమాలు ఎనిమిదంటే ఎనిమిదే అయినా అవి రాజీపడని ఆయన అభ్యుదయ దృక్పథాన్ని, సంస్కరణాభిలాషనూ ప్రతిబింబించేవి. సినిమా పరిశ్రమకు ఆయన ఎనలేని సేవలందించడం వల్లనే దక్షిణ భారతఫిలిం వాణిజ్య మండలి తొలి అధ్యక్షునిగా మన్ననలందుకున్నాడు. తన చిత్రాల ద్వారా సాంఘిక చైతన్యం సాధించాలని కలలుగన్న గూడవల్లి పిన్నవయసులోనే మరణించారు. ఐతేనేం. 'మాలపిల్ల', 'రైతుబిడ్డ' ఆయన కీర్తిని అజరామరం చేశాయి.

ఆలోచనాత్మక సాంఘిక చిత్ర నిర్మాణానికి యీ నలుగురు దర్శకులూ టాకీ ప్రారంభదశలోనే గట్టి పునాదులు వేశారు. కళాత్మక దృష్టితో నిర్మించబడిన అనాటి చిత్రాలు జనరంజకమయ్యాయి. డబ్బులు చేసుకున్నాయి. ఉత్తమాభిరుచిగల ప్రేక్షకులూ వాటినాదరించారు. ప్రతిభకు పట్టంగట్టారు. ■

వేడి వేడి వడలు, పెసరట్లు

ఆ రోజుల్లో సినిమా కంపెనీలకి సంబంధించి నాగయ్యగారి క్యాంప్, అలాగే గూడవల్లి రామబ్రహ్మంగారి క్యాంప్ చాలా శోభాయమానంగా ఉండేవి. నాగయ్యగారి క్యాంప్ శ్రేష్ఠమైన వడలకు ప్రసిద్ధి చెందితే, గూడవల్లిగారి క్యాంప్ రుచికరమైన పెసరట్లకు పేరు గాంచినది. ఆ రోజుల్లో వీరిద్దరి క్యాంపుల్లో టిఫిన్లు ఆరగించని వారు ఎవరూ లేరు. నాగయ్యగారి త్యాగయ్య సినిమా షూటింగ్ జరిగే సమయంలో ఆయనగారి క్యాంప్ పెళ్ళివారి ఇల్లులాగా కళకళలాడిపోతూ ఉండేది. అర్థరాత్రి దాటిన తరువాతనైనా ఏ కళాకారుడు, సినిమా సిబ్బంది వచ్చినా అప్పుడే వండి వార్చిన వేడి వేడి అన్నం, రుచికరమైన పిండివంటలు విస్తట్లో ప్రత్యక్షమయ్యేవి.

- ప్రత్యేక సేకరణ : నారుమంచి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెదక్

1997 - 98 * 98 -99 సంవత్సరములలో వివిధ పథకముల ద్వారా సాధించిన ప్రగతి వివరాలు.
(రూ. లక్షలలో)

క్రమసంఖ్య	పథకము	1997- 98 లక్ష్యం	1997- 98 సాధించిన ప్రగతి	98 - 99 లక్ష్యము	98 - 99 సాధించిన ప్రగతి (డిసెంబరు 98వరకు)
1	2	3	4	5	6
1)	సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము				
	a) సబ్సిడితో కూడిన వివిధ ఆదాయ వనరులు పొందిన కుటుంబాల సంఖ్య	4160	5409	4758	2602
	b) అందించిన సబ్సిడి	355.00	442.99	248.50	157.85
2)	గ్రామీణ యువతకు శిక్షణ మరియు ఉపాధికల్పన పథకము				
	a) వివిధ ట్రేడులలో శిక్షణ పొందిన, పొందుచున్న యువత	500	1151	486	553
	b) చెల్లించిన ఉపకార వేతనము	35.11	39.38	20.54	8.80
3)	డ్వాక్రా				
	a) ఏర్పాటుచేయబడిన స్వయం సహాయక బృందాలు	-	1100	-	847
	b) రివాల్వింగ్ ఫండు పొందిన బృందాలు	130	130	156	156
	c) విడుదల చేయబడిన రివాల్వింగ్ ఫండు	32.76	32.76	19.65	19.65
	d) మాచింగ్ గ్రాంటు పొందిన బృందాలు	-	331	-	35
	e) విడుదల చేయబడిన మాచింగ్ గ్రాంటు	-	25.39	-	1.41
4)	ఆధునీకరింపబడిన పనిముట్లు				
	a) పనిముట్లు పొందిన గ్రామీణ వృత్తి పనివారు	626	626	808	375
	b) పనిముట్ల విలువ	12.52	12.52	14.55	7.50
5)	ఉపాధి హామీ పథకము				
	a) మంజూరు చేయబడిన పనులు	-	385	-	341
	b) అంచనా వ్యయం	-	606.11	-	710.88
	c) ప్రభుత్వముచే అందిన నిధులు	-	1319.93	-	864.78
	d) ఖర్చు చేయబడిన నిధులు	-	1156.96	-	617.38
6)	జాతీయ సామాజిక సహాయ పథకము				
	a) వృద్ధాప్య పెన్షన్ పొందినవారు	34670	34670	34670	34670
	పంపిణి చేయబడిన మొత్తం	-	-	-	305.50
	అదనపు మంజూరి	-	-	8200	7400
	పంపిణి చేయబడిన మొత్తం				
	b) కుటుంబ సహాయ పథకము ద్వారా లబ్ధిపొందినవారు	1240	2538	1240	1323
	పంపిణి చేయబడిన మొత్తం	139.10	139.10	-	90.80
	c) గర్భిణీస్త్రీల సహాయ పథకము ద్వారా లబ్ధిపొందిన వారు	12500	13724.	12500	228.76
	అందించిన సహాయము	62.50	68.62	-	114.38

Sd/-

పథక సంచాలకులు
జి.గ్రా. అ.సం. మెదక్



మా నాన్నగారు తెరపైన కథ చెప్పే విధానంలో డొంకతిరుగుడులేని సూటీ అయిన విధానాన్ని అవలంబించేవారు. ఈనాటిమాదిరిగా ఫ్లాష్‌బ్యాక్‌లు, కళ్ళముందు గుండ్రాలు తిరగడాలు లాంటివి ఆ రోజుల్లో లేవు. "ప్రేక్షకులకు కథ పూర్తిగా అర్థమయ్యేరీతిలోనే చిత్రాలు తీయాలి" అని చెప్పేవారు.

జీతంగా కెమెరా

1921, ఆ ప్రాంతంలో నాన్నగారు కాకినాడలో బి.ఏ., చదువుతున్నప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది. బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతన ఉపన్యాసాలు జరిగాయి! ఆ సమావేశాల్లో నాన్నగారు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు! అదిగో ఆ కాంగ్రెస్ సమావేశాల రోజునుంచి ఆయనగారు చనిపోయేవరకు ఖద్దరు బట్టలే వేసుకున్నారు. బులుసు సాంబమూర్తిగారి సూచనమేర నాన్నగారు బొంబాయి వెళ్ళి సినిమాటోగ్రఫీలో శిక్షణ పొందారు. కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు అలహాబాద్ వెళ్ళారు. అటునుంచి బొంబాయి వెళ్ళి కాకా కలేల్‌కర్ ఫోటోస్టూడియోలో లేబరేటరీ పనిలో జాయిన్ అయ్యారు. కొంతకాలంపాటు స్టూడియోలో పనిచేసిన తర్వాత నాన్నగారు తిరిగి కాకినాడ వచ్చారు. "కాకా కలేల్‌కర్" స్టూడియోవారు జీతం ఇవ్వలేని స్థితిలో నాన్నగారికి ఓ కెమెరా పెట్టి, డెవలప్పింగ్ ఫిల్మ్ ఇచ్చి దండం పెట్టేశారు! అవి పుచ్చుకుని నాన్నగారు కాకినాడ వచ్చేశారు.

అది మూకీ చిత్రాలయుగం, స్త్రీపాత్రల్నికూడా పురుషులే ధరించేవారు.

సూటిగా కథ నడిపిన పుల్లయ్య ఎందరినో తెచ్చిన మొదలయ్య

- సి.ఎస్.రావు

బ్రహ్మ సృష్టిలో తానొక బ్రహ్మగాపుట్టి - ఆ సృష్టికి ప్రతిసృష్టిగా, తన యుగంలోని తారలను నూటికి 95 మందిని తానే సృష్టించి, "పిల్లల కోడి సి.పుల్లయ్య" అన్న బిరుదు నందుకున్న దర్శక పితామహుడు చిత్తజల్లు పుల్లయ్యగారి కుమారుడిగా నేను పుట్టడం ఎన్నో జన్మల పుణ్యఫలంగా నేను భావిస్తున్నాను! చలనచిత్ర సృష్టికి సంబంధించి నా దృష్టిలో సి.పుల్లయ్య, హెచ్. ఎమ్. రెడ్డి, గూడవల్లి రామబ్రహ్మంగార్లు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు.

బొంబాయి నుంచి వచ్చిన నాన్నగారు మద్రాసువెళ్ళి రఘుపతి వెంకయ్యగారు స్థాపించిన స్టార్ ఆఫ్ ఈస్ట్ ఫిలిమ్స్ లిమిటెడ్ సంస్థలో చేరారు. ఈ చేరడంలోకూడా చిన్న కథ ఉంది. కాకినాడలోని కాలేజీ ప్రిన్సిపాల్ గారైన రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు నాన్నగారికి

సిఫార్సు లెటరు రాసి ఇచ్చి మద్రాసు పంపడం వలన రఘుపతి వెంకయ్యగారు నాన్నగార్ని తన శిష్యునిగా తీసుకున్నారు. నాన్నగారు ఒకే ప్రింట్‌ని తన సైకిల్ వెనకాల కట్టుకుని ప్రదర్శన కోసం గెయిటీ మొదలైన సినిమా హాల్స్‌కి టైమ్ ప్రకారం ప్రింట్‌ను అందచేస్తూ ఉండేవారు.


నాన్నగారికి తాను చేసే పనిలో అసంతృప్తి ఏర్పడింది. ఎంచేతనంటే నాన్నగారు డైరెక్షన్ సైడ్ పనినేర్చుకుందామని మద్రాసువస్తే వెంకయ్యగారు ప్రొజెక్షన్ సైడ్ పని నేర్పారు. ఇదే విషయాన్ని ఓరోజున నాన్నగారు వెంకయ్యగారికి చెప్పేశారు. రఘుపతి వెంకయ్యగారు నాన్నగారి అభిప్రాయాన్ని, ఉద్దేశాన్ని అర్థంచేసుకుని తన కుమారుడైన ప్రకాష్ వద్దకు పంపారు. దర్శకత్వశాఖలో పనిచేసేందుకు రాక్సీ థియేటర్ వెనకాల ఓ చిన్న షెడ్ ఉండేది. దాన్నే స్టార్ ఆఫ్‌ది ఈస్ట్ ఫిలిమ్స్ ఆఫీస్ అనేవారు.

నాన్నగారు ప్రకాష్‌గారి వద్ద డైరెక్షన్ శాఖలో చేరి కొన్ని చిత్రాలకు సహాయదర్శకుడిగా కూడా పనిచేశారు! ప్రకాష్‌గారు వ్యాపారరీత్యా దెబ్బతినడంతో నాన్నగారికి ఓ ఓపెన్ షట్టర్ ప్రొజెక్టర్, నాలుగు ఫిల్ములు, కానోఫ్రోమ్ అనే ఇన్‌స్ట్రుమెంట్ ఇచ్చి నాన్నగారిపై తనకు గల అభిమానాన్ని చాటారు.

ఇల్లే స్టూడియో

ప్రకాష్ గారి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన అనుభవంతో నాన్నగారు కాకినాడ వచ్చి మా సొంత ఇంటివద్దనే సెట్టులేసి సాంకేతిక పరికరాలనన్నిటిని అమర్చుకుని "భక్త మార్కండేయ" చిత్రాన్ని తీశారు. యముడిగా మా నాన్నగారు, ఇంకా ముద్దూరి బుచ్చన్నశాస్త్రి, కాకినాడ రాజారత్నం మొదలైనవారు ఆ సినిమాలో నటించారు.

పౌరాణిక చిత్రాలు ప్రజలకు బాగా నచ్చుతాయనే ఉద్దేశంతో ముందుగా పౌరాణిక చిత్రాలనే నాన్నగారు తీశారు. నాన్నగారి గురించి ఒక విచిత్రమైన సంఘటన చెబుతాను. ఫిలిమ్ ఇండస్ట్రీలోకి మొట్టమొదటగా నాన్నగారు ప్రవేశించాలనుకున్నప్పుడు ఆయనగారు కలకత్తా వెళ్ళి గంగానదిలో స్నానం



చేస్తుంటే అక్కడ ఓ ఫిల్మ్ కంపెనీ వాళ్ళు చెట్టుకింద కూర్చొని ఏడుస్తున్నారు. నాన్నగారు వాళ్ళదగ్గరకెళ్ళి "బాబూ మీరు తెలుగులో ఏడుస్తున్నారు మీరు తెలుగువాళ్ళా?" అని అడిగారు! వెంటనే వాళ్ళు "మేము తెలుగువాళ్ళమే. సురభి నాటకం కంపెనీవారి "రామదాసు" నాటకం పట్టుకొచ్చాం. సినిమాగా ఎలా తీయాలో తెలియదు. మీకుగానీ తీయటంవస్తే కాస్త తీసిపెట్టరాదూ" అని అన్నారు.


"ఓ అలాగే తీసిపెడ్తా!" అని నాన్నగారు చెప్పి షాట్ డివిజన్, సినీ ఆర్డర్ అన్నీ ప్రిపేర్‌చేసి వాళ్ళకి సినిమాతీసి ఇచ్చారు. అలా నాన్నగారు సినిమా పరిశ్రమలోకి రాకమునుపే ఓ సినిమా తీశారు.

1933, ఆ ప్రాంతంలో కలకత్తాలోని ఈస్ట్ ఇండియా కంపెనీవారు నాన్నగారి ప్రతిభాపాటవాలు గుర్తించి నాన్నగార్ని వాళ్ళ కంపెనీకి ఆహ్వానించి తెలుగు విభాగం నాన్నగారికి అప్పగించి సినిమాలు తీయమన్నారు. ప్రథమంగా "సావిత్రి" చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ఆనాటి మేటి రంగస్థల నటీనటులైన వేమూరు గగ్గయ్య, నిడుముక్కల సుబ్బారావు, రామతిలకం మొదలైనవారు నటించారు. సావిత్రి చిత్రం తర్వాత నాన్నగారు ఓ దశాబ్దం పాటు లవకుశ, సతీ అనసూయ, ధృవవిజయం, కాసులపేరు, మోహినీ భస్మాసుర, వరవిక్రయం, బాలనాగమ్మ, సత్యనారాయణవ్రతం, గొల్లభామ, ఛల్‌మోహనరంగా మొదలైన చిత్రాలకు దర్శకత్వం వహించారు.

లవకుశ చేసిన మేలు

నాన్నగారి రోజుల్లో థియేటర్లలో ప్రింట్ ఆడేందుకు కాంట్రాక్ట్ పద్ధతి ఉండేది. ఆ పద్ధతి ప్రకారమే ఆ థియేటర్లలో ఆ సినిమా ఆడాలి అన్న రూల్స్ ఉండేవి. నాన్నగారి లవకుశ వల్ల అటు ప్రజలకు, ఇటు సినీ పరిశ్రమకు జరిగిన ప్రయోజనం ఏమిటంటే - "సింగిల్ స్టార్ సింప్లెక్స్ ప్రొజెక్టర్" సౌకర్యం అన్ని థియేటర్లలో అమర్చబడింది. ఇది ఎలాగంటే - లవకుశ ఫిల్మ డబ్బాలు రాజమండ్రి, కాకినాడ మొదలైన థియేటర్‌లకు వెళ్ళాల్సి ఉండేవి. అవి అక్కడికి వెళ్ళిన తర్వాత వారం, పదిరోజులు గడిచినా తిరిగి వచ్చేవి కావు. థియేటర్లతో కుదుర్చుకున్న కాంట్రాక్ట్ గడువు అయిపోయేది. ఫిల్ములు మద్రాసు వచ్చేవికావు. దానివల్ల ప్రింట్లు వెళ్ళాల్సిన థియేటర్ వాళ్ళకు, ఆ వూళ్ళోని ప్రజలకు కోపం వచ్చేది. ఇదంతా దేనివల్ల జరిగిందంటే లవకుశ ప్రింట్ ఓ వూరికివెడితే అక్కడి ప్రజలు ఆ ప్రింట్‌ని నెలరోజులపాటు వారి వూళ్ళో ప్రదర్శింపచేసేవారు. పైగా థియేటర్‌వాళ్ళు - "మీ ఫిల్మని తిరిగి పంపడానికి మాకు ఏమాత్రం అభ్యంతరం లేదు కాని ఫిల్మ పంపితేమమ్మల్ని చంపేస్తామని, మా థియేటర్‌ని నాశనం చేసేస్తాం అని ప్రజలు అంటున్నారు" అని మద్రాసులోని ఫిల్మ కంపెనీవారికి చెప్పేవారు. ఇలాంటి పరిస్థితుల్లో కలకత్తాలోని "ఛటర్జీ - భూపాల్" సౌండ్‌సిస్టమ్ వారితో ఈస్ట్ ఇండియా కంపెనీవారు అగ్రిమెంట్ కుదుర్చుకుని "సింగ్‌స్టార్ సింప్లెక్స్ ప్రొజెక్టర్"ని ప్రవేశపెట్టారు.

పిక్చర్‌ని చక్కగా తీయగలనన్న నమ్మకం, విశ్వాసం కలిగిన తర్వాతే నాన్నగారు ఏదైనా పిక్చర్ తీసేవారు. కథాపరంగా పెద్దపెద్ద పండితులతో, చరిత్ర పరిశోధకులతో చర్చించేవారు. వారి అభిప్రాయాలను తీసుకునేవారు, వారి సలహాలను పాటించేవారు, నాన్నగారి గురించి ఇలా చెప్పుకుంటూపోతే ఓ మహా గ్రంథమే అవుతుంది. మట్టిలోని మాణిక్యాలతో ఓ అందమైన హారాన్ని తయారుచేసిన రూపశిల్పి నాన్నగారు!



'లవకుశ'...
సంధ్య, కాంతారావు, ఎన్.టి.ఆర్. కన్నాంబ

నటించారు. పల్లెప్రజలు అన్నంమూటలు కట్టుకుని, ఎడ్లబండ్లమీద తిరునాళ్ళకు వచ్చినట్లుగా లవకుశ చిత్రాన్ని చూడటానికి వచ్చేవారు. తర్వాత 1958లో ఎన్.టి.ఆర్. శ్రీరాముడిగా నటించిన లవకుశ చిత్రం నాన్నగారి పర్యవేక్షణలో తీయబడింది. ఆ చిత్రానికి నేను దర్శకత్వం వహించడం నా పూర్వజన్మ సుకృతంగా నేనుభావిస్తాను!

అంతకుముందుదాకా థియేటర్లలో సినిమా ఆడించేందుకు మేకులు కొట్టి చెక్కముక్కలతో ప్రొజెక్టర్ తయారుచేసే ప్రక్రియ ఉండేది! ఈ సింగిల్‌స్టార్ ప్రొజెక్టర్ రావడంతో ఆ పాతపద్ధతికి తెరపడింది. ఇది నాన్నగారి "లవకుశ" చేసిన మేలు.

17 వారాల భత్యం

నాన్నగారు సినిమాలు తీసేరోజుల్లో అందరు ఆర్టిస్టులూ కంపల్సరీగా షూటింగ్ మొత్తం చూడాల్సిందే. అలా చూడటం ఆర్టిస్టులకు ఓ ఎడ్యుకేషన్ అని నాన్నగారు అంటూ ఉండేవారు. అలాగే నాన్నగారు తన తప్పులను, లోపాలను ఎవరైనా ఎత్తిచూపితే ఎంతో ఆనందంగా వాటిని తీసుకునేవారు. తిరిగి ఆ తప్పులు, ఆ లోపాలు జరగకుండా ఎంతో జాగ్రత్త తీసుకునేవారు. "వినదగునెవ్వరు చెప్పిన" అన్న సూక్తిని అక్షరాలా నాన్నగారు పాటించేవారు.

చలనచిత్ర రంగంలో మేటి తారలైన భానుమతి, అంజలీదేవి, కృష్ణవేణి, పుష్పవల్లి, రేలంగి, కస్తూరి శివరావు మొదలైన ఎందరెందరో నటీనటుల్ని నాన్నగారు వెండితెరకు, తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు. నాన్నగారు మొట్టమొదటిగా దర్శకత్వం వహించిన "సతీసావిత్రి" ఆరోజుల్లో బెంగుళూరులో 17 వారాలపాటు ఆడటం గొప్పవిషయం. అది నాన్నగారి దర్శకత్వ ప్రతిభకు ఓ మచ్చుతునక. అలాగే నాన్నగారు దర్శకత్వం వహించిన 'లవకుశ' ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆ చిత్రంలో శ్రీరాముడిగా పారుపల్లి సుబ్బారావు, సీతగా మంగళగిరి శ్రీరంజని అద్భుతంగా

నాన్నగారు 1949లో దక్షిణ భారతదేశంలోనే ప్రప్రథమంగా, మద్రాస్‌లో ఎయిర్ కండిషన్ థియేటర్ మినర్వా టాకీసు నిర్మించారు. అలాగే 1952లో మద్రాసులో ఓపెన్ ఎయిర్ థియేటర్ స్థాపించారు.

పిక్చర్‌ని చక్కగా తీయగలనన్న నమ్మకం, విశ్వాసం కలిగిన తర్వాతే నాన్నగారు ఏదైనా పిక్చర్ తీసేవారు. కథాపరంగా పెద్దపెద్ద పండితులతో, చరిత్ర పరిశోధకులతో చర్చించేవారు. వారి అభిప్రాయాలను తీసుకునేవారు, వారి సలహాలను పాటించేవారు, నాన్నగారి గురించి ఇలా చెప్పుకుంటూపోతే ఓ మహా గ్రంథమే అవుతుంది. మట్టిలోని మాణిక్యాలతో ఓ అందమైన హారాన్ని తయారుచేసిన రూపశిల్పి నాన్నగారు! ■

హీరోయిన్ వేటలో...


ఓసారి రాజమండ్రిలో సంత జరుగుతుంటే సి. పుల్లయ్యగారు తన అసిస్టెంట్‌లతో కలిసి సరదాగా సంత చూడటానికి వెళ్ళారు. అక్కడ ఓ అందమైన అమ్మాయి చెరుకు గడతింటూ సి. పుల్లయ్యగారి కంటబడింది. వెంటనే పుల్లయ్యగారి కళ్ళ కెమెరా తలుపులు తెరుచుకున్నాయి. ఆ అమ్మాయి సినిమాలోకి పనికి వస్తుందనిపించి పుల్లయ్యగారు ఆ పిల్లను తీసుకురండని తన అసిస్టెంట్‌లను పురమాయించారు. వాళ్ళు వెంటనే గురువుగారి మాట శిరసావహిస్తూ ఆ పిల్లను పుల్లయ్యగారి దగ్గరకు తీసుకొస్తుంటే ఆ పిల్ల తాలూకు వాళ్ళు తమ పిల్లనెవరో ఎత్తుకుపోతున్నారని గోల పెట్టి సి. పుల్లయ్య బృందాన్ని పోలీసులకు అప్పగించారు. తాను సినిమా దర్శకుడనని సి. పుల్లయ్యగారు ఎంత చెప్పుకున్నా పోలీసులు ససేమిరా వినకుండా పిల్లలనెత్తుకుపోయే ముఠాగా భావించి పుల్లయ్యగారి బృందాన్ని పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్ళారు. ఆఖరుకి పుల్లయ్యగారి బంధువొకరు రాజమండ్రిలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతాధికారిగా ఉండటం వల్ల ఆయన పుణ్యమా అంటూ పుల్లయ్యగారికి, ఆయన అనుచరులకు కటకటాల బెడద తప్పింది.

ఇంతకీ పుల్లయ్యగార్ని ఇన్ని ఇక్కట్ల పాలు చేసిన చెరకుగడ నమిలే ఆ అందమైన అమ్మాయి ఎవరంటే - అలనాటి అందాల నాయిక పుష్పవల్లి.

- నారుమంచి

విజయవాడలో ఒక ప్రముఖ దర్శకుడి ఎదురుగా పాతకాలం టేపు రికార్డర్‌తో కూచోవడం సాహసమే. కాని బి.యన్.రెడ్డి గార్కి ఎదురుగా కూర్చున్నవారి హోదా అవసరం లేదు. వారు వేసే ప్రశ్నలు అవసరంలేదు. ఆనందంగా కలిసిమెలసి మాట్లాడటమే ఆయనకు అలవాటు. ఈ ఇంటర్వ్యూ జరిపిన కొద్ది మాసాలకు ఆయనకు ఫాల్కే అవార్డు వచ్చింది. చిత్రసీమ నుండి పూర్తిగా విరమిద్దామని కూడా అనుకోలేదు. గంటకు పైగా జరిగిన సంభాషణలో ఆయన గతం, మనోగతం, అభిరుచులు, ఆలోచనలు నెరవేరని చిన్న చిన్న ఆశలు అన్నీ ప్రస్తావనకొచ్చాయి. 73లో జరిపిన ఈ ఇంటర్వ్యూ వింటూ వుంటే ఆయన నిండైన మనసుతోబాటు ఆయనకున్న దృఢమైన అభిప్రాయాలు ఆనందాన్ని కల్గిస్తాయి. ఆయన చెప్పిన విషయాల్లో స్వర్గసీమ మీద ఆదాయం, వీరేశలింగం పంతులుగారి మీద డాక్యుమెంటరీ, తనమీద ప్రభావాలు - ఇలా ఎన్నో ఉన్నాయి...

బెస్టు తీయనేలేదంటూ వెళ్లిపోయిన బి.ఎన్. తీసినవే నేటికీ బెస్టు



● ఇప్పుడు చిత్రాల కథలను ఎంచుకొనడం చూస్తే, విశ్లేషిస్తే ఏముంది - సెంటిమెంట్లు తప్ప.

-సెంటిమెంట్లలో కూడా ఆరోగ్యకరమైనది ఉంది, అనారోగ్యమైనది ఉంది. వాటిని సున్నితంగా 'హాండిల్' చేసినపుడే వాటికి సరైన విలువ వస్తుంది. లేకపోతే ఎక్కువయి మొరటుగా కనిపిస్తుంది.


● వినోదమని ఏదో చేస్తున్నాం, ఓవరు చేస్తున్నాం. సెంటిమెంటనీ...

- ఇంకొకటి చేస్తున్నాం. మొత్తం రిజల్టు ఏమిటంటే - 'డబ్బు ఎలా వస్తుంది''. అదీ ముఖ్యం. డబ్బు రావటానికి ఎన్ని మార్గాలున్నాయో ఆలోచిస్తాం. సాధ్యమైనంతవరకు అటు సెన్సారుకు, పేపరు వాళ్ళ చేతులకు అందకుండా ఎట్లాగో తప్పించుకొనడానికి ప్రయత్నిస్తాం. మాట్లాడితే చిత్రానికి పెద్ద పెట్టుబడి ఉంది అని వాదిస్తారు. ఇంత ఖర్చు పెట్టినపుడు గొప్ప క్లాసిక్సు తీయవచ్చు. కాని వాటి జోలికి వెళ్ళరు. డబ్బు రాదని వాళ్లకు...

● క్లాసిక్సును వదిలి వేయలేదనీ, అన్నీ తీసామని భావించేవారున్నారు.

-అలా అనుకుంటున్నారంతే. ఏమి తీసారు చెప్పండి!

● తీయకపోవటమేం? రామాయణం తీసాం,



మంచి ఆర్టిస్టు తన కృతి మీద పూర్తిగా సంతృప్తి చెందడు. కాని ఇతరులు ఇది చాలా బావుంది అంటే సంతోసిస్తాడు. నేను బెస్టు అనేది ఇంతవరకూ తీయలేదు. తీయగలనని నమ్మకం కూడా లేదు. బంగారు పాప సబ్జెక్టు నాకిష్టం. ప్రజలు మల్లీశ్వరి అంటారు. కాని నాకు బంగారు పాప ఇష్టం. దాని తర్వాత 'పూజా ఫలం' ఒకటి మంచి వర్కు చేసిన చిత్రం.

భారతం తీసాం, జానపదాలు అన్నీ తీసాం అంటే...

- జానపదం తీస్తారు. జానపదంలో తొంభయి కథల్లో ఉండే సంఘటనలు కలిపి ఒక కథగా చేసి మేం ఒక పిక్చరు తీస్తాం. ఇంక తొంభయి తీసినట్లే అర్థం మాకు.

● పోనీ ప్రయోగాత్మక సినీమాల వైపు మనసు ఎందుకు వెళ్ళడం లేదు, తక్కువ ఖర్చు అవుతుంది కదా!

-అసలు తక్కువ ఖర్చుతో సినీమా ఎప్పుడు వస్తుంది! కొత్త నటీనటులు వచ్చినపుడు, తక్కువ ఖర్చుకు లొంగే సబ్జెక్టులు వచ్చినపుడు. మీకు అటువంటి సబ్జెక్టు రాసేవాళ్ళేరీ ఇప్పుడు...

● ఎంతో చక్కటి చిన్న కథలు సబ్జెక్టు ఉన్నవి మనం వదులుకోవటం లేదూ?

- అటువంటివి నడవవే మరి. నేను తీస్తాను షార్టు స్టోరీ రేపు ప్రొద్దున. రన్ చేయించండి. థియేటర్ వాళ్ళు అబ్బే మా ప్రేక్షకులకి 15 వేల అడుగులైనా ఉండాలి చిత్రం అంటారు. 15 వేల అడుగులలో షార్టు స్టోరీని ఎలా లాగను నేను. రెండు చిన్న కథలు తీయాలి. దానికొక ఉదాహరణగా 'స్వర్గసీమ' చెప్పాను. స్వర్గసీమ 10 వేల ఎనిమిది వందల అడుగుల్లో తీసాను. ఆ పిక్చరు రిలీజయింది. తమిళనాడులో తెలుగు పిక్చరే అలాగే విడుదల చేసాను. నా వాటాకు 9 లక్షల రూపాయలు వచ్చింది. మలబారులో ఒక లక్షా 80 వేల రూపాయలు వచ్చింది. బెంగుళూరులో ఒక్క థియేటరులో రెండువందల రోజులు ఆడి తెలుగుదేశంలో 11 జిల్లాల్లో అంతా కలిసి వచ్చినంత మొత్తం ఆ ఒక్క థియేటరులో వచ్చింది. ఆంధ్రా అంతా కలుపుకొని మూడున్నర లక్షల రూపాయలు వచ్చింది. కనుక దీన్ని బట్టి ఆలోచించండి. ఏ ధైర్యంతో పిక్చరు తీయమంటారు. ఇది తెలుగు పిక్చరు. డబ్ చేసినది కాదు. సబ్ టైటిల్స్ వేసినది కాదు. తమిళనాడులో విడుదల చేస్తే తొమ్మిది లక్షల రూపాయలు వచ్చింది. మలబార్‌లో లక్షా 80 వేలు. మైసూర్ రాష్ట్రాల నుండి అంతే మొత్తం వచ్చింది. దాన్ని బట్టి మన ప్రజలు ఎలాటివారో తెలుస్తుంది. ఏమయ్యా మన పిక్చర్ రిలీజ్ చేయరేం అంటే "లేదండి అవతల పిక్చరు ఇంటర్వెల్ సమయానికి మన పిక్చర్ అయిపోతుంది. ఇది థియేటర్ వాళ్ళు తీసుకోరు సార్" అంటారు. ఏమి చేయమంటారు చెప్పండి.

● ప్రజలు ఆదరించరంటారా? నిర్మాతలు దూరంగా ఉన్నారంటారా?

'తోలు బొమ్మ' పాట

బంగారు పాపలో తాదిమితతథిమి తోలుబొమ్మ నేను పూర్తిగా ట్యూను చేసిన పాట. దాన్ని మాధవపెద్ది సత్యం చేత పాడించాను, తెరమీద ఎస్వీ రంగారావు పాడటం కోసం. దాన్ని నాగయ్యగారు హార్మోనియం మీద చిలవలువలవలు సంగతులు వేసి పెంచారు. బంగారుపాపలో నేను తక్కువ పని చేసాను. రెండు పాటలకి చేసాను. "ఏ కొర నోములు నోచెనోగాని, కన్న యశోదకు కన్నీరే ఆమె...." అని మొదలవుతుంది ఆ పాట. మిగిలిన మాటలు గుర్తు లేవు.

\- రజనీకాంతరావు.

\- నిర్మాతలందరూ కలిసి తక్కువ నిడివిలో తీద్దామనుకుంటే సరే. కాని కొందరు 15 వేల అడుగుల్లో చిత్రం తీసి నేను ఒక్కణ్ణే మాత్రం 8 వేల అడుగుల్లో చిన్న కథని పిక్చరు తీసానంటే ప్రజలకు పిక్చరు చూసిన తృప్తి ఉండదు. మనకు రూరల్ ప్రాంతాలు ఎక్కువ. పట్టణాలు తక్కువ. ప్రజల అభిరుచి కనిపెట్టడం కూడా చాలా కష్టం. బెజవాడ ఉంది. నిజంగా పెద్ద పట్టణం. జన సంఖ్య ఎక్కువ. కాని పెద్ద గ్రామం అందామా. పట్టణం అందామా? ఎందుకంటే థియేటర్ బైట నుంచొని చూస్తే వచ్చే ప్రేక్షకులు గ్రామ ప్రాంతాల వారు అనిపిస్తుంది. వాళ్ళ టేస్టు అలాగే ఉంటుంది.

● పోనీ ఉద్యోగస్తుల్లో అభిరుచి బాగుందా?

-వాళ్ళకి డబ్బు లేదండి, పిక్చరుకు రావటానికి, వాళ్ళందరూ పిక్చర్లు చూస్తే నాలాటివాడికి చిక్కేలేదు. వాళ్ళ కష్టాలు నాకు తెలుసు. జీతాలు చాలా పరిమితం. ఎక్కువ ఖర్చు చేయలేరు. రోజువారీ కూలీ సంపాదించేవారు. వారానికి కూలీ సంపాదన తెచ్చుకొనేవారు సినిమాలకు వస్తారు. సాయంకాలమయ్యేసరికి- వారికి ఎస్కేపిజం కావాలి. సినిమాలకు వెళ్తారు. బాగున్నా బాగు లేకపోయినా వారికి అక్కర్లేదు. పిక్చరుకు వెళ్ళాలి, వెళ్ళి చూసిరావాలి అంతే.

● ఫిలింస్ డివిజన్ సంస్థ మిమ్మల్ని చిన్న చిత్రం తీయమని అడగలేదా?

\- వాళ్ళు వచ్చారు. అయితే నిడివిబట్టి తీయడానికి ఇంత అని డబ్బు ఇస్తామంటారు. దీనికి మొదటినుంచీ నేను వ్యతిరేకిని. మంత్రిగారు మాట్లాడ్తుంటే కెమెరా పెట్టి తీసేస్తే నిడివి వస్తుంది. అదే ఏదైనా సంఘటనను తీయాలంటే చాలా ఫిలిం ఖర్చు అవుతుంది. రెంటికీ నిడివి ఒకటే అంటే ఎలా! సినిమాలో బాగా డబ్బు చేసుకుంటున్నవాళ్ళను పిల్చి, మీకు రెండువేల రూపాయలిస్తాం. వెయ్యి రూపాయలిస్తాం మాకో ఫిలిం తీసి పెట్టండి అని అడుగుతారనుకోండి. వాళ్ళు నవ్వుతారు. కొంత ప్రభావితం చేసి, కాస్త దువ్వితే, డబ్బు విషయంలో వాళ్ళు ఎక్కువ అడగకుండా, అదే సమయంలో వాళ్ళు అసంతృప్తి చెందకుండా చేస్తే సినిమావాళ్ళు సంస్థకు సహాయపడ్తారు.

● అలాటివేమీ మీపట్ల జరగలేదా?

\- అలాటిదే. ఒకసారి నన్ను ఫిలింస్ డివిజన్‌వాళ్ళు వీరేశలింగం పంతులు సబ్జెక్టు తీయమని అడిగారు. వాళ్ళకి ఉత్తరం రాసాను. వాళ్ళన్నారు 'మీరు అడుగులలెక్కన తీయాలి మేము ఎడిట్ చేసుకుంటాం. దానిపైన ఇస్తా' మన్నారు. నేను తీసిన తర్వాత మళ్ళీ మీరెందుకు ఎడిట్‌చేస్తారని అడిగాను. తర్వాత చెప్పాను : సత్యజిత్‌రాయ్ రవీంద్రనాథ్‌టాగూర్ జీవితంమీద చిత్రం తీసాడు మీకు. ఆయనకెంత డబ్బు ఇచ్చారో నాకంత ఇస్తే నేను తీస్తాను అన్నాను. అరవై వేలు ఇచ్చారు. నేను చెప్పాను అరవై వేలల్లో నేను వీరేశలింగం సబ్జెక్టుతీయలేను. ఇంకొక అరవైవేలు నేను మా గవర్నమెంటునుంచి తెచ్చుకుంటాను. దానిమీదకూడా ఇంకా డబ్బు అవసరమయితే మా కంపెనీ వాహినీ సంస్థనుండి కూడా కొంత డబ్బువేసి గ్లోరియస్ సబ్జెక్టుగా తీస్తాను. మాకు ముఖ్యమైన పర్సనాల్టీ ఇది. పైగా వివాదాస్పదమైన సబ్జెక్టు. పదిమందితో చర్చించి స్క్రిప్టు సిద్ధం చేయడానికి టైము పడ్తుంది. ఆయన హోదాకు తగినట్టుగా తీస్తాను అన్నాను. తరువాత మళ్ళీ ఫిలింస్ డివిజన్‌వాళ్ళు ఇరవైవేలకంటె ఎక్కువ ఇవ్వమన్నారు. సరే ఆ ఇరవైవేలకే తీస్తానని ప్రసాద్ ఒప్పుకున్నాడట. తీసాడు. పిక్చర్ ఎక్కడ పడిఉందోకూడా తెలియదు.

● మీ వ్యక్తిత్వానికి నేపథ్య సామగ్రి ఏమిటి?

\- బహుశా చిన్నప్పుడు నాకు నాటకాలంటే ఉన్న ఇంటరెస్టేమో మరి చెప్పలేను. మద్రాసులో నేను విద్యార్థిగా ఉన్నపుడు కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర మహాసభలో కార్యదర్శిగా ఉన్నప్పుడు నేను మెంబర్ని. అక్కడ పెద్దపెద్ద ఆర్టిస్టులు వచ్చేవారు. యడవల్లి సూర్యనారాయణ, స్థానం నరసింహారావు, పారుపల్లి సుబ్బారావు, బళ్ళారి రాఘవాచారి, బెల్లంకొండ సుబ్బారావు వీళ్ళంతా వచ్చేవారు. నేను సర్దాగా వాళ్ళతో మాట్లాడ్తూ ఉండేవాడిని. చిన్నచిన్న వేషాలుకూడా వేసాను అప్పుడు. ఆ ప్రభావం ఒకటి. తరువాత నాకు సాహిత్య రంగంలో ఉన్నవారితో, నాకు తెలియకుండానే పరిచయం వచ్చింది. దువ్వూరి రామిరెడ్డి, కృష్ణశాస్త్రి, సముద్రాల రాఘవాచారి, కాటూరి మాస్టరుగారు, తల్లావఝుల శివశంకరశాస్త్రి, అడవి బాపిరాజు, తాపీ ధర్మారావు, నార్ల వెంకటేశ్వరరావు, శ్రీనివాస శిరోమణి, వీళ్ళందరితోనూ సన్నిహితమైన స్నేహం కలిసింది. నేను సాహిత్యం మనిషిని కాను అదీ నా అదృష్టం. అందువలన వాళ్ళు మాట్లాడుకుంటూ ఉంటే, మౌనంగా వినేవాడిని. వినడంవలన వాళ్ళ ప్రభావం కొంత వచ్చింది. తర్వాత శాంతినికేతన్‌లో చదువుకోవాలని ఇంటర్ తర్వాత అక్కడికి వెళ్ళాలనుకున్నాను. కాని మా తల్లిదండ్రులు అంగీకరించలేదు. కొంతకాలం అలా కలకత్తాలో గడిపాను. అక్కడ కొన్ని నాటకాలుచూసాను. శిశిర్‌కుమార్ బాధురి, అహీన్ చౌదురి వీళ్ళనాటకాలు చూసేవాడిని. శరత్‌సాహిత్యమంటే కొంచెం నాకు అభిమానం. ద్విజేంద్రలాల్‌రాయ్ నాటకాలు ఎక్కువగా చదివాను. అక్కడ చేరాలని శాంతినికేతన్ చూడటానికి వెళ్ళినపుడు గొప్ప వ్యక్తులని కలుసుకున్నాను. తర్వాత వచ్చేసాను. బొంబాయిలో మా మామయ్య కటక్ బోర్డుకు కార్యదర్శిగా ఉండేవాడు. అక్కడ కొన్నాళ్ళు ఉన్నాను. అక్కడ బాలగంధర్వ, పట్‌వర్థన్ ఆడిన నాటకాలు చూసాను. తర్వాత బర్మా, సెలవులకి వెళ్ళినపుడు ఇండోచైనా సరిహద్దుల వరకు వెళ్ళాను. అక్కడ చైనీస్ ఒపేరాలు కొన్ని చూసాను. ఇవన్నీ ఏదోరకంగా, నాకు తెలియకుండా ప్రభావితంచేసి, ఈ సినిమా రంగంలోకి రావటానికి టేస్టు రావటానికి కారణాలు. పెద్దపెద్ద వాళ్ళను చూడకపోతే నేనే గొప్పవాణ్ణి అనుకొనేవాడిని. చిన్నపుడు పెద్దవాళ్ళని చూడటంవలన ఇప్పటికి కూడా జీవితంలో నేనెంతో నేర్చుకోవాల్సింది ఉందని నమ్ముతుంటాను.

● మీ బెస్టు చిత్రంగా ఏ చిత్రాన్ని

అనుకుంటూ ఉంటారు?

ఫలానాది బెస్టు అని చెప్పలేను. మంచి ఆర్టిస్టు తన కృతి మీద పూర్తిగా సంతృప్తి చెందడు. కాని ఇతరులు ఇది చాలా బావుంది అంటే సంతోసిస్తాడు. నేను బెస్టు అనేది ఇంతవరకూ తీయలేదు. తీయగలనని నమ్మకం కూడా లేదు.

● **పోనీ బెస్టుకు దగ్గరగా వచ్చిన చిత్రం చెప్పండి.**

బంగారు పాప సబ్జెక్టు నాకిష్టం. ప్రజలు మల్లీశ్వరి అంటారు. కాని నాకు బంగారు పాప ఇష్టం. దాని తర్వాత 'పూజా ఫలం' ఒకటి మంచి వర్కు చేసిన చిత్రం.

● **ఆనాటి ప్రముఖ సంగీత విద్వాంసుల రికార్డింగులు మీరు మీ చిత్రాలకు ఉపయోగించుకున్నారా?**

ఒక్కసారి అచ్యుత రామయ్యగారి వీణ నాయుడుగారి వయోలిన్ రికార్డు చేసాను. ఆంధ్ర రాష్ట్రం కోసం సభలు జరిగినపుడు వీళ్ళు వచ్చారు. ఈయన వీణ, నాయుడు గారి వయొలిన్ రికార్డు చేసాను. 'వందేమాతరం' సినిమాలో వయొలిన్ బిట్ ఉపయోగించుకున్నాను. వీణా బిట్ ఎక్కడో పోయింది. నేను అప్పుడు రికార్డు చేసినవన్నీ రెండు రీళ్ళు ఆంధ్రా గవర్నమెంటుకి బహుమతిగా ఇచ్చాను. వాళ్ళు భద్ర పరచారనుకోను. ఆ రెండు రీళ్ళలో ఆంధ్రాలోని గొప్ప గొప్ప వాళ్ళందరూ ఉన్నారు. రాధాకృష్ణన్‌గార్కి మాత్రం చూపాను. ఎందుకయ్యా నాకు చూపిస్తావు అన్నారు. లేదండి ఆ రోజు మీరూ ఉన్నారు. అప్పుడు మన ఫ్రెండ్సు అంతా ఏమి మాట్లాడారో, ఈనాడు ఏమి మాట్లాడ్తున్నారో తెలియడానికి చూపిస్తున్నానండి అన్నాను. యూ మిస్చ్యువస్‌ఫెలో అని నవ్వారు.

● **మీ కాలంలో సినిమాలో ఉండే మంచి చెడ్డల గురించి సినిమా పత్రికలు విమర్శించేవా?**


అప్పట్లో సినిమా గురించి ఇచ్చే న్యూసు కానీయండి, రివ్యూ కానీయండి వాటి స్థాయే వేరు, ఎంతో ముఖ్యమయితే తప్ప న్యూసు వేసేవారు కాదు. అప్పుడు ఎక్కువగా పౌరాణిక చిత్రాలే వస్తూండేవి. అచ్చులో వాక్యాలకు ఆనాడు ఎంతో విలువ ఉండేది. చెడు రాసినా, మంచి రాసినా, పత్రికలో ఒక లైను రాసారంటే దాని పరిణామం బాగా ఉండేది. ఇప్పుడంత ప్రభావం లేదేమో. ఇప్పుడు న్యూసుకంటే వ్యూసు ఎక్కువ ఇస్తున్నారు. సినీమా విడుదలకాకముందు వ్యూసు ఇవ్వడం మంచిది కాదేమో, న్యూసు ఇవ్వవచ్చు. ఫలానా చోట షూటింగ్ జరిగిందని రాయవచ్చు. కాని అది అద్భుతం బ్రహ్మాండమని అక్కడనే ప్రారంభించడం అంటే వ్యూస్ ఇస్తున్నారు. అవి లేకుండా ఉంటే బాగుంటుంది. ఈ పద్ధతి అభిమాన సంఘాలతోబాటు వచ్చిందేమో!

● **1940-45 ప్రాంతంలో తెలుగు పత్రికలో సినిమాలమీద వచ్చే రివ్యూలు ఎలా ఉండేవి?**

వాటిని చూస్తే నిర్మాతలకు భయం వేసేది. వాళ్ళు బాగుందిబాగుంది అని పత్రికల్లో రాస్తే పిక్చరుకి నిజంగా డబ్బు వచ్చేది. బాగులేదని రాస్తే భయం. పిక్చర్లకు జనం వచ్చేవారు కాదు. ఈ రోజు మాకు ఆ అదృష్టం పోయింది. ఎందుకంటే మీరు నిజంగా బాగుందని రాసినప్పటికి దాన్ని సీరియస్‌గా తీసుకోరు, బాగులేదని రాసినప్పటికీ సీరియస్‌గా తీసుకోరు. మునుపు మాకు ఆ అనుకూలం ఉండేది. ఇప్పుడు ఆ అనుకూలం కాస్తా పోయింది. ఆర్టిస్టును ఓవర్ గ్లామర్‌జేషను చేయడం వలన మన విలువలన్నీ మారిపోయాయి. పూర్వం రామచంద్రుడిలా, అర్జునుడిలా ఉండాలని ఆదర్శంగా ఉండేది. తర్వాత రాణా ప్రతాప్‌సింగ్‌లా ఉండాలి అని పిల్లలకు ఆదర్శం ఉండేది. వాళ్ళు హీరోస్‌గా ఉండేవారు. ఇప్పుడు ఆ ఇమాజినేషను పోయింది. ఈ హీరోస్ గ్లామర్ ప్రభావం యువతరంమీద పడింది. వీళ్ళ ఇమాజినేషను ఎంతసేపు ఈ ఆర్టిస్టుల స్థాయికి పరిమితమయిపోయింది. ఓవర్‌గ్లామరైజేషన్‌వల్ల ఇలా వచ్చింది. పత్రికల్లో ఒకటికి పదిసార్లు చదివినపుడు - ఒక వ్యక్తిమీదగాని లేదా ఆర్టిస్టుమీదగాని, కమెడియన్‌మీదగాని, చదివినవాడు నేనుకూడా వీళ్ళలాగ కావాలి అనుకుంటాడుగాని, వీళ్ళకంటే పైకి పోలేడు.

- పన్నాల సుబ్రహ్మణ్యభట్టు

ఒక రోజుకి ఒకే షాటు



బి.యన్ రెడ్డి గారు మంచి అభిరుచి ఉన్న నిర్మాత రాజీ పడేవారు కాదు. ఎన్ని రోజులైనా, ఎన్ని నెలలైనా అది సాధించి తీరేవారు. అందువల్లే ఆయన చిత్రాలు అంత విలక్షణంగా ఉండేవి. రెడ్డిగారు తీసిన రెండు పిక్చర్సులో నేను నటించాను : స్వర్గసీమ, మల్లీశ్వరి. ఇవి రెండూ ఆయన తీసిన చిత్రాలలోనే "ఔట్ స్టాండింగ్ పిక్చర్స్'' కారణమేమిటంటే భానుమతి ఆ కారెక్టర్సుకు కావాలని ఆయన కోరుకున్నారు. ఆయన కోరిక ప్రకారం. నేను మనస్ఫూర్తిగా, ఎన్ని కష్టాలున్నా నాకు, మిగిలిన పిక్చర్లలో ఏ విధంగా షూటింగులున్నా సర్దుబాటు చేసుకొని, సహకరించి రెండేళ్ళయినా, మూడేళ్ళయినా నేను ఆయన పిక్చర్లకు పని చేసాను. ఒక షాటు తీస్తే ఒక్కొక్క రోజు తీసేవారు. అలాగే కూచుండేదాన్ని ఈ కాలంలో ఎవరూ కూచోరు అలాగా. కోపరేషను ఆర్టిస్టు ఇవ్వాల్సిందే. ఆయనకు అటువంటి ఆర్టిస్టులు కావాలి. ఈనాడు బియన్ రెడ్డిగారు పిక్చర్ తీస్తే ఎవరూ నటించరు. ఎందుకంటే ఆయన టేస్టుకు చేయాలంటే కష్టం.


- భానుమతి

వెళ్లిపోయి ఇల్లు విడిచి సినీరాజై పైకి తేలెను రెండు భాషల సవ్యసాచి


1930 సంవత్సరంలోమనప్రాంతం నుంచి బయలుదేరి నేను తిన్నగా బొంబాయి వెళ్ళాను. అది చాలా ఆర్థిక సంక్షోభం చూసిన సంవత్సరం. ధాన్యం ధరలు బాగా తగ్గాయి. మా నాన్నగారు చాలా గౌరవంగా బ్రతికినాయన.

బస్తా ధాన్యం రెండు రెండున్నర రూపాయలు కావటంతో, నాన్నగారు దివాళా ప్రకటించదలచినట్లుగా నాకు తెలియ పరిచారు. అది చాలా నామోషీ అని గౌరవంగా ఇన్నాళ్ళు బ్రతికామని, నేనెట్లాగైనా సరే అక్కడి నుంచి వెళ్ళిపోదామని ఉద్దేశం కలిగింది. ఏమైనా చేద్దాం బయటకు వెళ్ళి అంటే ఎకడమిక్‌గా బియే డిగ్రీలు గిగ్రీలు లేవు నాకు. కొద్దిగా గ్రామాల్లో డ్రామాల్లో నటించడం అలవాటు, సినిమాలు చూడటం, అప్పుడప్పుడు హీరోల్లాగా ఇంటికి వచ్చి గంతులేయడం చేసేవాణ్ణి, ఎప్పుడైనా హీరోగా ఏక్టు చేద్దామని ఏదో మూలనున్న అభిప్రాయం అప్పుడు బయటకు లాగి సరే ఏమయితే అయింది అని ఇంట్లోనుంచి వంద రూపాయలు తీసుకొని నా పేర ఖర్చు రాసి రాత్రికి రాత్రి బయలుదేరి తిన్నగా బొంబాయి వెళ్ళాను. ఇంటి దగ్గిర ఎవరికీ తెలియదు నేను ఎక్కడికెళ్ళానో.

సరే. అక్కడ ఏదో నానా అవస్థలు పడి, కొంత కాలం తిరగ్గా తిరగ్గా చిన్న చిన్న ఉద్యోగాలు దొరికాయి పోయాయి. చాలా అవస్థలు పడ్డాను. భాష సరిగా తెలియదు. హిందీ తెలియదు, ఇంగ్లీషు ఏదో బ్రోకెను ఇంగ్లీషు. అట్లా ఎట్లా అయితేనేం 1931 ప్రాంతాలలో, అంటే అప్పుడు సైలెంటు యుగం నడుస్తున్నది, టాకీ కొత్తగా వచ్చిందన్నమాట, ఇంపీరియల్ కంపెనీలో చేరాను. అక్కడ అలవాటు ఏమిటి? ఒక ఏక్టర్ల గ్రూపును జూనియర్ ఆర్టిస్టులుగా ఎప్పుడు ఏవి కావలసి ఉన్నా వేయడానికి ఉంచుకునేవారు. అందులో నన్ను కూడా చేర్చుకున్నారు. అక్కడ పృథ్వీరాజుగారు వీరూ, వారూ అంతా ఉండేవారు. పెద్ద, చిన్నా తేడా లేకుండా అంతా కలిసి మెలిసి ఉండేవారు. ప్రతి రోజూ సాయంత్రం కవాతు చేయడం. అలా హేపీగానే కాలం గడిచేది. అక్కడుండగానే హెచ్.ఎమ్. రెడ్డిగారు నాకు పరిచయమయ్యారు. అయనేదో అక్కడ పృథ్వీరాజ్‌కపూర్ హీరోగా ఒక సైలెంట్ పిక్చర్ డైరెక్టు చేస్తున్నారు. అప్పుడే టాకీ ప్రారంభమయింది. 'ఆలంఆరా' వచ్చింది - అర్దేషీర్ గారికి తమిళ్‌లో ఏమైనా పిక్చర్ తీద్దామని ఉద్దేశం కల్గి 'సావిత్రి' తీద్దామనుకున్నారు. అప్పుడు టి.పి. రాజ్యలక్ష్మిని, వారినీ పిలిపించారు. నేను



కూడా ఉన్నాను కనుక అందులో నేను కూడా ఒక వేషం వేశాను. ఆ విధంగా హెచ్.ఎమ్. రెడ్డిగారితో పరిచయమయింది. ఆయన దక్షిణ భారతీయుడైనా అక్కడ మంచి కమాండ్ చేసేవాడు. ఆయనంటే అందరికీ హడలు. ఆయన అస్ట్రాలజీ, పామిస్ట్రీ చెబుతూ ఉండేవాడు. అందువలన అందరికీ గౌరవం. ఆ పిక్చర్ అవగానే, కృష్ణ ఫిలిం కంపెనీవారికి 'భక్తప్రహ్లాద' తీయాలని ఉద్దేశం కల్గింది. రెడ్డిగారే డైరెక్టు చేయడం కనుక ఆయనే నన్ను పిలిచారు. సావిత్రి పిక్చరులో కమలాబాయి ఉండేది. సుబ్బారావు అని ఒకాయన ఉండేవారు. చిత్రపు నరసింహారావుగారు రెడ్డిగారికి అసిస్టెంటుగా పని చేస్తూ ఉండేవారు. ఆయన నాకు పరిచయం. ఆయనా, నేను మాస్టర్ల వేషం ఏదో ప్రహ్లాదలో అనుకుంటాను వేసాం. దాని తర్వాత కొద్ది కాలానికి రెడ్డిగారు సీతా స్వయంవరం అని ఒక హిందీ పిక్చర్ డైరెక్టు చేయబోతుంటే అక్కడకు



'గృహప్రవేశం'లో భానుమతి, ఎల్.వి. ప్రసాద్

నన్ను పిలిచారు. అక్కడేదో చిన్న వేషం వేసాను. ఆయనతోబాటు కొంతకాలం ఉన్నాను. అయితే ఆయనకీ, ప్రొడ్యూసర్స్‌కీ అభిప్రాయభేదాలు కలిగి ఆయన వెళ్ళిపోయారు. కాని నేను ఆ ప్రొడ్యూసర్ దగ్గిరే కొనసాగి కొంతకాలం పని చేసాను. అక్కడి నుంచి అల్లాగే బొంబాయిలో కొంతకాలం పని చేస్తూ చేస్తూ, ఇంపీరియల్‌లో ఉండగా, అక్కడి సిబ్బందిని తగ్గించటంతో నన్ను తీసివేస్తే అక్కడా ఇక్కడా పని చేసాను. కొంతకాలానికి సొంతంగా ఏదైనా ఫిలిం తీయాలని ఉద్దేశం కలిగి అక్కడ నౌకరీలేక అవస్థలు పడ్తూ చివరకు మన ప్రాంతం వచ్చి, మళ్ళీ ఏదైనా చేదామా అంటే ఏదీ కుదరలేదు. రెడ్డిగారు అప్పుడు మద్రాసులో గృహలక్ష్మి అనే పిక్చర్ తీసారు. వాహినీ పిక్చర్ బ్రాండ్‌లో. అయనెట్లా తెలుసుకున్నాడో నా ఎడ్రసు తెలుసుకొని నువ్వు రావలసింది. నీకు ఏదైనా పని చూపిస్తాను అంటే మద్రాసు వచ్చాను. అప్పుడు ఆయన నన్ను ఆయనకి అసిస్టెంటుగా పెట్టుకున్నారు. ఆయన తీసే పిక్చర్ 'సత్యమేజయం'లో హీరోగా వేషం ఇచ్చారు. దాని తర్వాత తెనాలి రామకృష్ణ తీసి ఒకరకంగా లైనులో పడ్డాం. కాని ఈలోగా జపాను బాంబింగు ఏదో జరిగింది. మళ్ళీ అంతా విడిపోయారు. రెడ్డిగారు పూనా లేదా మరెక్కడికో వెళ్ళిపోయారు. నేను మళ్ళా మన ప్రాంతం వచ్చాను.

తాండ్ర సుబ్రహ్మణ్యంగారని ఒకాయన ఉండేవారు. ఆయనేదో నాటకాలు రాసినట్లున్నారు. ఏదో పిక్చరుకు కూడా రాసినట్లున్నారు. 'కష్టజీవి' అనే పిక్చరు తీయాలి. బొంబాయిలో తీయాలి. మీరు బొంబాయిలో ఉన్నారు కనుక మీరు తప్పకుండా రావాలని కోరారు. అలా మళ్ళీ బొంబాయి వెళ్ళాను. అది 1943 సంవత్సరం అనుకుంటాను. అప్పటికే క్విట్ ఇండియా హడావుడి అదీ వచ్చింది. సరే అక్కడ ఆయన రెండు రీళ్ళు పిక్చర్ తీసిన తర్వాత అవి కొనసాగలేదు. ఆయన తిరిగి వచ్చేసారు. జంపన కూడా ఉన్నాడనుకుంటాను మాతోటే అప్పుడు. అక్కడే నాకు పాత స్నేహితులు మళ్ళీ కనబడితే వాళ్ళతో జాయినయి అసిస్టెంటు డైరెక్టర్ దావల్లీ సాయి, ముంతాజుశాంత వాళ్ళు తీసే పిక్చర్లలో 'సవాల్', లేడీ డాక్టర్ అనే రెండు మూడు పిక్చర్లో పని చేసాను. పనులులేక వున్నాను. పృథ్వీ థియేటర్స్ అని అప్పుడే మొదలుపెట్టారు. వాళ్ళు శకుంతల నాటకం, దీవార్ నాటకం వేస్తూ ఉండేవారు. నాకు పరిచయం ఉంది కనుక వెళ్ళి అడిగితే దానిదేముందిరా అన్నారు. సరే రోజూ అక్కడ నైట్ డ్యూటీ ఎక్కువగా ఉండేది. పగలు అక్కడా ఇక్కడా పని చేస్తూ ఉండేవారు. తర్వాత కొన్ని హిందీ పిక్చర్సులో అసిస్టెంటు డైరెక్టర్‌గా పని చేస్తూ ఉండగా 1945లో అనుకుంటాను అక్కడే సారథీ ఫిలిమ్స్ తరపున మన కోవెలమూడి ప్రకాశ్‌రావుగారు ఇంకా కొందరు బొంబాయి వచ్చారు. నేను వారిని కలుసుకున్నాను. వారు అప్పుడు ఏదో పిక్చరు ప్లాన్ చేస్తున్నారు. గోపీచంద్‌గారు రైటరు. మీరు రండి గోపీచంద్‌గార్కి అసిస్టు చేద్దురుగాని, ఆయన డైరెక్టర్‌గా కొత్త అని చెప్పారు. తప్పకుండా వస్తానని చెప్పాను. 45లో అనుకుంటాను మద్రాసు వచ్చాను. గోపీచంద్‌గారు, నేను స్టోరీ విషయంలో, హీరో విషయంలో ఎవరా అనుకున్నాం. వాళ్ళు నా పాత పిక్చర్ సత్యమేజయం కూడా చూసి ఎందుకండీ మీరే వేయండి ఫర్వాలేదు బాగానే ఉంటుంది అన్నారు. సరేలే అన్నాను. మాట సందర్భంలో గోపీచంద్‌గారు ఏమనుకున్నారో ఏమో, వద్దు ప్రసాదూ! నువ్వే డైరెక్ట్ చేయి నాయనా, నేను రైటర్‌గా ఉంటాను ఈ పిక్చరుకి అని అన్నారు. అలా గృహప్రవేశానికి నేను హీరోని, డైరెక్టరుని అయ్యాను. ఆ పిక్చరు ప్రజలకి ఏదో తమాషాగా కొత్త టెక్నిక్‌గాను, బొంబాయి టైపులో ఉందనుకొని బాగానే లైకు చేసారు. అలా ఫస్టు డైరెక్టరుగా కెరీర్ మొదలయింది. అప్పుడే గూడవల్లి రామబ్రహ్మంగారు గృహప్రవేశం రషెస్ చూసారు. ఆయన పల్నాటి యుద్ధం ఎర్లీ పోర్షన్ తీసారు. ఆయనకి వంట్లో అంత బాగుండటం లేదు. ఆయన ఏమనుకున్నారో ఏమో "నాయనా! పల్నాటి యుద్ధం నువ్వే డైరెక్టు చేయి. నాకు ఆరోగ్యం అంతగా బాగుండటం లేదు అన్నారు ఒక రోజున. సరే అలా ఈ గృహప్రవేశం తీస్తూ ఉండగానే పల్నాటియుద్ధం ప్రారంభించారు. పల్నాటి యుద్ధం అవుతుండగానే కోవెలమూడి ప్రకాశరావుగారు ద్రోహి ఫిలిం ప్లాను చేసి అందులో కూడా నన్ను వేషం వేయమన్నారు. డైరెక్టు చేయమన్నారు. అందులో ప్రకాశరావుగారు హీరో, లక్ష్మి రాజ్యం వరలక్ష్మి నటించారు. ఆయన కూడా ప్రేమగా ఆప్యాయతగా చూసారు. కలిసిమెలిసి చేసాం. ద్రోహి పిక్చర్ చాలా బాగా వచ్చింది. అందర్నీ ఆకర్షించింది. అలా అక్కడ్నించీ ప్రారంభమయింది మద్రాసులో.. సరే తర్వాత వాహినీలో చేరటం, తర్వాత షావుకారు.. సంసారంతో పాటుగా, తమిళ పిక్చర్స్ కూడా చేశాను, ఇట్లే 1954లోనో ఎప్పుడో స్వంతంగా ఫిలిం తీయాలని ఉద్దేశం కల్గింది.

లక్ష్మి ప్రొడక్షన్స్ అని సంస్థ పేరు పెట్టి 'ఇలవేల్పు' అని తీసాను. నాకు వంట్లో బాగుండక ప్రకృతి ఆశ్రమానికి వెళ్ళి ఉపవాసాలు ఉండి చాలా నీరసంగా ఉండేవాణ్ణి. నా దగ్గిర అసిస్టెంటుగా పని చేస్తూ ఉండేవాడు యోగానంద్. అతన్ని పిలిచి నాయనా! నువ్వే డైరెక్టు చేయి, నేనుచూస్తూ ఉంటాను. అని ఇలవేల్పు పిక్చర్ తీసాం. ప్రజలు బాగానే ఆదరించారు. దాని తర్వాత ఉద్దేశం కల్గింది, ఈ పిక్చరునే హిందీలో ఎందుకు తీయకూడదు.అని. డిస్ట్రిబ్యూటర్లు కూడా ప్రోత్సహించారు. వెనుక వుండే పాత పరిచయంవలన పృథ్వీరాజ్ గార్ని, రాజ్‌కపూర్‌ని కలుసుకోవటం జరిగింది. వాళ్ళు చాలా సంతోషించారు. చాలా కాలం తర్వాత మళ్ళీ వచ్చానని. రాజ్‌కపూర్‌ని రిక్వెస్టు చేసి ఆయనను నాగేశ్వరరావు వేసిన వేషం వేయమని మీనాకుమారిని, అంజలీదేవి వేషం వేయమని 'శారద' అని ఫస్టు పిక్చర్ హిందీలో తీసాం. దానికి కూడా మంచి పేరు వచ్చింది. దాని తర్వాత వరుసగా ఛోటీ బెహన్ ససురాల్. చాలా పిక్చర్లు.. పదహారు పిక్చర్ల వరకు తీసాం. అన్నీ బాగానే పోయాయి.

(1982లో పన్నాల సుబ్రహ్మణ్యభట్టుకి ఎల్.వి. ప్రసాద్‌గారు మద్రాసులో ఇచ్చిన ఇంటర్వ్యూ)


సునాయాసంగా సన్నబడండి
భారీ శరీరం పెద్ద సమస్యగా తయారై ఇతర మార్గాలేవీ ఫలించనప్పుడు మీకు అద్భుతఫలితాలను అందించగల రుచికరమైన సిరప్ సిద్ధంగా వుంది. అదే మేము సమర్పించే లీన్‌హీల్. శరీరంలోని ద్రవపదార్థాలను నియంత్రించి శరీరంలో చేరే కొవ్వును తగ్గిస్తుంది.
అంతేకాదు రక్తంలోని హిమోగ్లోబిన్‌ని వృద్ధిచేస్తుంది. దీనిని వాడి చూడండి. నాజూకుగా ఆరోగ్యంగా వుండండి.
సైడ్ ఎఫెక్ట్స్ లేని ఒక ఆయుర్వేద ఫార్ములా 100% ప్రకృతి సహజమైనది.
Lean Heal
The fat buster
AYURVEDIC FORMULA
EFFECTIVE AGAINST BODY FAT
LEAN HEAL
హీల్ ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్ వారి ఉత్పత్తి
heal
ఎంపిక చేసిన మందుల దుకాణాలలో లభిస్తాయి. లేదా ఈ నెంబర్లకు ఫోన్‌చేసి తెలుసుకోండి
హైదరాబాద్ 4750667 / 4750912 • సికింద్రాబాద్ 7751855 • నిజామాబాద్ 21522 • వరంగల్ 27435 • కరీంనగర్ 40236 • పొన్నకొండ 79535 • విజయవాడ 424137 • గుంటూరు 222715 • తణుకు 24445 • రాజమండ్రి 478459 • ఏలూరు 33020 • నెల్లూరు 323431 • వైజాగ్ 540178 • విజయనగరం 27758 • కర్నూలు 32618 • ప్రొద్దుటూరు 54850 • కడప 21158 • నంద్యాల్ 42767 • చిత్తూరు 24719 • అనకాపల్లి 25137 • తిరుపతి 29329
Visit us at : http://www.avpayurveda.org/avp/products.com
AVP బాగుపరచడం ఓ ఆచారం. జీవితాన్ని పోషించటం ఓ సంప్రదాయం.

కె.వి.ఆర్... హ్యాదిలో సాహసియార్ పనిలో రాజీలేదన్నార్ !




సింగీతం శ్రీనివాసరావు

కె.వి. రెడ్డి దర్శకత్వ ప్రతిభ గురించి ఎంత చెప్పినా చర్విత చర్వణమే అవుతుంది. ఆయన దగ్గర శిష్యరికం చేసి, ఆయనకు సన్నిహితంగా మసలిన నేను కె.వి. రెడ్డిని ఒక మహా దర్శకునిగా కాకుండా, ఒక మహాదర్శకుడి వెనుక గల ఆయన విశిష్ట వ్యక్తిత్వాన్ని పరిచయం చేయదలుచుకున్నాను.

అంటే ప్రపంచానికి తెలిసిన కె.వి.రెడ్డిని కాకుండా జగమెరుగని కె.వి.రెడ్డి గురించి చెప్పదలుచుకున్నాను. కె.వి.రెడ్డి దర్శకత్వ ప్రతిభ ఎంత గొప్పదో చెప్పనవసరంలేదు. కానీ కె.వి.రెడ్డిని గొప్ప దర్శకునిగా నిలబెట్టిన ఆయన లక్షణాల గురించి చాలామందికి తెలియదు.

కె.వి.రెడ్డి గురించిన విశేషాలు చాలా ఆసక్తి కలిగిస్తాయి. అసలు ఆయన పుట్టుకే ఓ విశేషం. సాధారణంగా ఏ తల్లి అయినా నవమాసాలూ మోసి బిడ్డను కంటుంది. అయితే, కెవిరెడ్డి తల్లిగారు గర్భవతి అయిన మూడేళ్లకు గానీ బిడ్డను ప్రసవించలేదు. చాలామందికి తెలియని నిజం ఇది. చెప్పినా నమ్మలేరుకూడా. రెడ్డిగారే స్వయంగా నాకీ విషయం చెప్పారు. ఆయన తన తల్లి గర్భంలో మూడేళ్లు ఉండి భూమ్మీదకు వచ్చారు. 'అందుకేనేమో! మీరు కూడా ఒక్కోసినిమా మూడేళ్ల పాటు తీస్తారు' అని నేను ఎప్పుడైనా అంటే నవ్వేసేవారు.

కెవిరెడ్డి చిన్నప్పుడు బాగా అల్లరి చేసేవారు. అది ఎవ్వరినీ ఇబ్బంది పెట్టే అల్లరికాదు కానీ దుందుడుకుగా ఉండేవారు. పాముల్నీ, పీతల్నీ పట్టుకోవడం, వాటికోసం పుట్టల్లో చేతులు పెట్టి వెదకడం చేసేవారు. ధైర్యం, సాహసం, ఏదో తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఆయనకు చిన్నతనంనుంచే అబ్బినట్లుంది. కెవిరెడ్డి చాలా సంప్రదాయ కుటుంబంలో పెరిగారు. వాళ్లమ్మగారికి తిరుపతి శ్రీ వెంకటేశ్వరునిపై అమితమైన భక్తి. కె.వి.రెడ్డికి సంబంధించి ఏ చిన్నవిషయం జరగాలన్నా ఆవిడ తిరుపతి దేవుడికి మొక్కుకునేదట. ఆ పని జరిగితే వెంటనే కాలినడకన కొండకు వెళ్లి తలనీలాలు సమర్పించుకునేదట. అలా కెవిరెడ్డి బాల్యంలో ఎన్నిసార్లు గుండు చేయించుకున్నారో లెక్కే లేదు.



పోతన

భక్తిప్రపత్తులకు తోడు ఆయనకు చిన్నతనం నుంచి తెలుగులో సాహిత్యాభిరుచి ఎక్కువ. బహుశా కెవిరెడ్డి తొలి చిత్రాలు వేమన, పోతన తీయాలన్న సంకల్పం ఆయనకు అప్పటినుంచే ఉండేదని నేను అనుకుంటాను. స్కూలు విద్యార్థి దశనుంచి ఆయనకు అంత ఇంట్రస్టు ఉంటే తప్ప ఆ చిత్రాలను అంత బాగా తీసి ఉండేవారు కాదేమో. తరువాత ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో చేరారు. అక్కడ ఆయన ఫిజిక్స్ ఆనర్స్ చేశారు. అప్పట్లో హెచ్.పి. వారెన్ అనే ఆయన ప్రొఫెసర్‌గా ఉండేవారని చెప్పడం నాకు గుర్తు. అప్పుడు తెలుగులో ఆయన యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించారు. నేనూ ప్రెసిడెన్సీ కాలేజ్ లోనే చదివాను. నాదీ బిఎస్సీ ఆనర్సే. కెవిరెడ్డి గారితో నాకు సాన్నిహిత్యం పెరగడానికీ ఇది ఒక కారణం కావచ్చు. మేం కలిసినప్పుడు ఆయన

భక్తి ప్రపత్తులకు తోడు ఆయనకు చిన్నతనం నుంచి సాహిత్యాభిరుచి ఎక్కువ. బహుశా కెవిరెడ్డి తొలి చిత్రాలు వేమన, పోతన తీయాలన్న సంకల్పం ఆయనకు అప్పటినుంచే ఉండేదని నేను అనుకుంటాను. స్కూలు విద్యార్థి దశనుంచి ఆయనకు అంత ఇంట్రస్టు ఉంటే తప్ప ఆ చిత్రాలను అంత బాగా తీసి ఉండేవారు కాదేమో.

కాలేజీ గురించి అడిగేవారు. ప్రెసిడెన్సీ కాలేజ్‌లో కారిడార్స్ గురించి, అక్కడి ఒక శిలావిగ్రహం గురించి వాకబు చేసేవారు. కాలేజీ వదిలేసినా అప్పుడప్పుడు నేను ఆ కారిడార్స్‌లో కాసేపు తిరిగి వెళ్లేవాడిని. ఒకసారి కెవిరెడ్డి యూనివర్సిటీ తెలుగు డిపార్ట్‌మెంట్‌లో ఒక బోర్డుపై గోల్డ్‌మెడల్ సాధించినట్లుగా తన పేరు ఉంటుందని, చూసిరమ్మని చెప్పారు.

తెలుగు డిపార్ట్‌మెంట్‌లో బోర్డుపై ప్రతి సంవత్సరం తెలుగులో ఫస్ట్ వచ్చిన వారిపేర్లు ఉన్నాయి. అందులో కె. వెంకటరెడ్డి అని ఉండటాన్ని చూశాను. మర్నాడు సాయంత్రం అయనను కలిసినప్పుడు చెప్పాను. 'సార్! నిన్న కాలేజ్ బోర్డ్‌మీద మీ పేరు చూశాను' అని చెప్పేసరికి, అంతవరకు కథలూ, సినిమాలూ స్క్రిప్టు అంటూ ఏవో డిస్కషన్స్‌లో ఉన్న ఆయన కళ్లు ఒక్కసారిగా కాంతివంతం అయ్యాయి. ముఖంలో ఏదో వెలుగు. వెంటనే ఆయన అన్ని విషయాలూ పక్కన పెట్టేసి, కాలేజి ఎలా ఉంది, ఆ విగ్రహం అలాగే ఉందా, ఫిజిక్స్ ల్యాబ్ ఏమైనా మారిందా? అంటూ అన్నీ అడిగి తెలుసుకున్నారు. ఇలా కాలేజీ గురించి డిస్కషన్స్ మా మధ్య ఎక్కువగా జరిగేవి.

చాలా ఆసక్తికరమైన విషయాలు చెప్పేవారు. లక్ష్మీనారాయణగారు అనే తెలుగు ప్రొఫెసర్ ఉండేవారట. కెవిరెడ్డిగారు, ఆయన స్నేహితులు తెలుగులో మంచి విద్యార్థులు కాబట్టి ప్రొఫెసర్‌కు బాగా ఫేవరెట్ స్టూడెంట్స్. లక్ష్మీనారాయణ, ఆయన భార్య మద్రాసులో అప్పట్లో ఒక సందులో చిన్న ఇంట్లో అద్దెకు ఉండేవారు.

ఒకరోజు ప్రొఫెసర్‌గారికి జ్వరం వచ్చిందట. స్టూడెంట్స్ వెళ్లి ఆయనను పలకరించారట. ప్రొఫెసర్ గారి భార్య ఆయనకోసం గంజివార్చి ఏదో కషాయం తయారుచేస్తోందట. కెవిరెడ్డి, మరో ఇద్దరు స్నేహితులు కలిసి బయటకు వచ్చి తమ ప్రొఫెసర్‌గారిని డాక్టర్‌కి చూపిస్తే బావుంటుందని అనుకున్నారు. అయితే, వారికెవరికీ డాక్టర్ తెలియదు. కానీ వాళ్లు విన్నది మాత్రం డాక్టర్ రంగాచారి పేరు గురించే. డాక్టర్ రంగాచారి, అప్పుడు దేశంలో పెద్ద పేరున్న డాక్టర్. ఇప్పుడు మద్రాస్ జనరల్ హాస్పటల్‌లో డాక్టర్ రంగాచారి విగ్రహం ఉంది. అంత సుప్రసిద్ధులు ఆయన. అప్పట్లో రోల్స్ రాయిస్ కారు ఉన్న ఒకేఒక డాక్టర్ - రంగాచారి. ఆయన గనుక మద్రాసులో కారులో వెళుతుంటే ప్రజలు ఆయనమీద గౌరవంతో తప్పుకుని దారి ఇచ్చేవారంటారు.

కె.వి.రెడ్డి, ఆయన స్నేహితులకు డాక్టర్ రంగాచారి పేరు తెలుసే తప్ప ఆయన ఎంత గొప్పవారో తెలియదు. డాక్టర్ కావాలి అనుకోగానే రంగాచారి ఒక్కరే అనుకుని ఆయన ఇంటికి వెళ్లారు. ఇంతలో ఎక్కడికో బయటకు వెళుతూ రంగాచారి కారు ఎక్కుతుండగా ఈ స్టూడెంట్స్ వెళ్లి ఆయనను కలిసారు. ఏమిటి విషయం అనడిగితే 'మా తెలుగు ప్రొఫెసర్‌గారికి జ్వరంగా ఉందండి, మాకు ఎవ్వరూ తెలియదు. మీపేరే విన్నాం కాబట్టి మీ దగ్గరకు వచ్చాం' అంటూ చెప్పారు. ఎక్కడ అని ఆయన అడిగి అడ్రస్ తెలుసుకుని 'నేను రౌండ్స్‌కి వెళుతున్నాను. మధ్యాహ్నం సమయంలో వచ్చి చూస్తాలే' అని ఆయన వెళ్లిపోయారు. సరిగ్గా ఆయన చెప్పిన సమయానికే ఆ సందు మొదట్లో పెద్ద రోల్స్ రాయిస్ కారు ఆగింది. డాక్టర్ రంగాచారి దిగి సందుగుండా నడుచుకుంటూ ప్రొఫెసర్‌గారి ఇంటికి వచ్చారు. ప్రొఫెసర్‌గారిని పరీక్షించి మాత్రలు రాసి ఇచ్చి అవి వాడితే చాలని చెప్పారు. ఈలోగా కెవిరెడ్డి, ఆయన స్నేహితులు గుసగుసలాడుతున్నారు. ఆ డాక్టర్‌కు ఫీజు ఏమివ్వాలో తెలియదు. వీళ్ల దగ్గరా ఏమీ లేదు. ఈలోగా డాక్టర్ గమనించి 'ఏమిటి?' అని అడిగారు. 'మీకు ఫీజు ఎంతివ్వాలో అని...' అంటూ నసిగారట స్టూడెంట్స్. 'మీదగ్గర ఎంత ఉందేమిటి?' అని ఆ డాక్టర్ అడిగారు. వాళ్లంతా జేబులు తడుముకుని అయిదో, ఆరో రూపాయలు ఇవ్వబోతే డాక్టర్‌గారే ఆగండని చెప్పి పర్సుతీసి మూడు కొత్త పదిరూపాయల నోట్లు తీసి ఇచ్చారట. వాటితో ఈ మందులు కొనివ్వండి... ఫర్వాలేదు అని ధైర్యం చెప్పి - 'మీ ప్రొఫెసర్‌ను ఇంత బాగా చూసుకుంటున్న మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను' అని చెప్పి వెళ్లిపోయారట.

ఇది నాకు చాలా ఆసక్తి కలిగించింది. తరువాత నేను తీసిన ఓ సినిమా 'గమ్మత్తు గూఢచారులు'లో ఈ సన్నివేశాన్ని యథాతథంగా పెట్టాను. అవన్నీ ఆయన కాలేజ్ రోజులకు సంబంధించిన సంఘటనలు.

కె.వి.రెడ్డి జీవితంలో మరో ముఖ్య ఘట్టం ఉంది. అది కెవిరెడ్డి జీవితాన్ని ఎంత ప్రభావితం చేసిందంటే జీవితాంతం ఆయన, ఎంత ఎత్తు ఎదిగినా ఆ సంఘటనను మాత్రం మరచిపోలేకపోయారు.

కె.వి.రెడ్డికి అతి సన్నిహితుడైన మిత్రుడు కృష్ణమూర్తి అని ఉండేవారు. కెవిరెడ్డి అంటే సినీ పరిశ్రమలో ఎంతో గౌరవం ఉండేది. ఆయనకూడా గంభీరంగా ఉండేవారు. అయితే కృష్ణారావు ఆయన కలిస్తే చాలా సరదాగా కాలక్షేపం చేసేవారు. కెవిరెడ్డి సినిమాలలో చేరకముందు కాలేజీ చదువు పూర్తి చేసిన తరువాత ఉద్యోగం లేక ఖాళీగా ఉండేవారు. అప్పట్లో ఆయన స్నేహితుడు కృష్ణారావు సైంటిఫిక్ పరికరాలు తయారుచేసి విక్రయిస్తుండేవారు. కెవిరెడ్డి ఆయనకు సహకరించేవారు.

సామాన్య కుటుంబంనుంచి వచ్చిన కెవిరెడ్డి


వేమన



కథకు, పాత్రలకు తగ్గ నటులను ఎంపిక చేసుకోవడంలో కెవిరెడ్డికి ఉన్న విజువలైజేషన్ చాలా గొప్పది. మాయాబజార్ చిత్రంలోకూడా కృష్ణుడి పాత్రకు ఎన్టీఆర్‌ను ఆయన అలాగే ఎంపిక చేసుకున్నారు.

దగ్గర అప్పట్లో డబ్బులు ఉండేవి కావు. ఆయన ఒకరోజు ఎటో వెళుతుంటే ఆయన జేబులో ఉన్న ఒకే ఒక్క రూపాయి ఎక్కడో పడిపోయింది. అది తప్ప కెవిరెడ్డి దగ్గర మరోపైసాలేదు. అప్పట్లో రూపాయి ఉంటే రెండుపూటలా భోజనం, కాఫీ, టిఫిన్లు అయ్యేవి. ఉన్న ఒక్కరూపాయి పోవడంతో కెవిరెడ్డికి ఏమీ పాలుపోక, ఏ రోడ్డులో అయితే ఆయన రూపాయి పోగొట్టుకున్నారో, దానికోసం ఆ రోడ్డంతా పొద్దుటినుంచి మధ్యాహ్నం వరకు 20సార్లు తిరిగారు. తరువాత తన ఫ్రెండ్ కృష్ణారావు ఇంటికి వెళితే వాళ్లావిడ ఒక కప్పు టీ ఇచ్చారు. అది తాగి మళ్లీ ఆ రోడ్డంతా రూపాయికోసం వెతికారు. సాయంత్రం వరకు వెతికినా అది దొరకలేదు. చివరికి విసిగివేసారి చీకటిపడటంతో అప్పుడు ఇంటికి వెళ్లిపోయారట. ఆ రూపాయి తనకు ఎప్పటికీ గుర్తుంటుందని దానికోసం తాను ఎంత వేదన పడిందీ కెవిరెడ్డి అప్పుడప్పుడు చెప్పేవారు.

సినిమా పరిశ్రమలో కెవిరెడ్డికి పిసినారి అని పేరు ఉండేది. ప్రతిపైసా గీసిగీసి ఖర్చుపెట్టేవారని అంటారు. అయితే, నాకు ఈ సంఘటన గురించి తెలిసిన తరువాత ఆయనది పిసినారి గుణం కాదని, డబ్బు విలువ తెలిసిన మనిషని, జాగ్రత్తపరుడని నిర్ధారించుకున్నాను. ఆయన తరువాత సొంత చిత్రాలు నిర్మించినప్పుడు కూడా పైసాకూడా వృథా కాకుండా, అలాగని క్వాలిటీ విషయంలో రాజీపడకుండా జాగ్రత్తపడేవారు. He is a man of Quality. And he is a man of care. Quality and economy తెలిసిన వ్యక్తి ఆయన అని చెప్పగలను.

కెవిరెడ్డితో పరిశ్రమలోని మిగతా అందరికన్నా నేనే ఎక్కువ సన్నిహితంగా ఉండేవాడినని చెప్పగలను. ఆయన తన గురించి అనేక విషయాలు చెప్పేవారు కానీ ఏరోజూ ఎవ్వరి గురించి ఆయన చెడుగా చెప్పలేదు. అందుకే ఆయనను బాధపెట్టినవారెవరో నాకు తెలియదు. ఆయన ఎప్పుడూ ముగ్గురి గురించి కృతజ్ఞతాభావంతో చెప్పేవారు. సముద్రాల సీనియర్, రామ్‌నాథ్, శేఖర్. ఈ ముగ్గురి గురించి చాలా ఎక్కువగా చెప్పుకునేవారు. తనకు ముందునుంచి ఎంతో సహకరించేవారని చెప్పేవారు. మొదట్లో ఆయన హెచ్ఎమ్‌రెడ్డిగారి రోహిణీ సంస్థలో చేరారు. తరువాత వాహినీ పిక్చర్స్‌లో Production Manager గా చేరారు. ఆ సంస్థకు మూలపురుషుడు మూలా నారాయణస్వామి. బిఎన్‌రెడ్డిగారు వారంతా సన్నిహితులు. ఆ రోజుల్లో సినిమాలు చూసి వీరంతా - ఫలానా సినిమా మంచి సినిమానా, కాదా అనే విషయమై తెగ వాదులాడుకుని ఒకదశలో వేడెక్కిపోయి నోర్మూయ్ అంటే నోర్మూయ్ అనే స్థాయికి చేరుకునేవారు. అయితే, వారి మధ్య అభిప్రాయ భేదాలు కేవలం సినిమా మంచిదా... కాదా అనే చర్చ వరకే పరిమితం అయ్యేవి. సినిమా పరిశ్రమలో వారి గురించి, వీరి గురించి తిట్టుకునేవారు కాదు. ఆ తరువాత అంతా భాయి,.. భాయి అని కలిసిపోయేవారు.


ప్రొడక్షన్ మేనేజర్‌గా ఉన్న కె.వి.రెడ్డి మొదటిసారి దర్శకత్వంపై ఆసక్తిని ప్రకటించినప్పుడు కొందరు పెదవి విరిచారు. ప్రొడక్షన్ మేనేజర్ డైరెక్టర్ ఎలా అవుతారంటూ సందేహాలు వెలిబుచ్చారు. కెవిరెడ్డి 'భక్తపోతన' స్క్రిప్ట్‌తో సిద్ధం అయ్యారు. అయితే వాహినీ సంస్థలో సందేహాలు ఉండటంతో మూలా నారాయణస్వామి ముందుకు వచ్చి ఈ సినిమాను వాహినీ సంస్థ తీస్తే సరేసరి, లేకపోతే నేనే తీస్తాను అన్నారు. ఇంతలో వాహినీ పిక్చర్స్ భాగస్వాములంతా 'కన్విన్స్' అయి కెవిరెడ్డికి ఛాన్స్ ఇచ్చేందుకు అంగీకరించారు. ఆయన మొదటి సినిమా 'భక్త పోతన'.

కెవిరెడ్డికి ఆత్మవిశ్వాసం ఎక్కువ. ఆయన మొదటి సినిమా 'భక్త పోతన' తీస్తున్నప్పుడు వాహినీ పిక్చర్స్ అధినేత మూలా నారాయణస్వామిగారు కెవిరెడ్డిని పిలిచి ఇలా అడిగారట. తొలి సినిమాకి పారితోషికం వెయ్యి రూపాయలు ఇమ్మంటావా, సినిమా లాభాల్లో పదిశాతం ఇమ్మంటావా అని. తన ప్రాజెక్టు మీద తనకే నమ్మకం లేకపోతే కెవిరెడ్డి వెయ్యిరూపాయలే తీసుకునేవారు. అయితే కెవిరెడ్డి తనకు పదిశాతం లాభాలే కావాలన్నారు. సినిమా విడుదలై సూపర్‌హిట్ అయింది. కెవిరెడ్డివాటాకింద పదివేలు ముట్టాయి.

'భక్తపోతన', ఆ తరువాత 'యోగివేమన' సినిమాలను కెవిరెడ్డి చిత్రీకరించారు. ఆ రెండు సినిమాలూ చూసి బాగా ప్రభావితుడైన నేను ఆ రెండు సినిమాలు ఎవరుతీస్తే వారిదగ్గరే అసోసియేట్‌గా చేరాలని తీర్మానించుకున్నాను. అలాగే మరెవ్వరినీ కలుసుకోకుండా కేవలం కె.వి.రెడ్డినే ఒప్పించి ఆయనదగ్గర శిష్యరికం చేశాను. నేను డైరెక్టర్ కావడానికి దోహదం చేసిన చిత్రాలు పోతన, వేమన. పోతన అనే సినిమాకి రామ్‌నాథ్, సముద్రాల సీనియర్, శేఖర్, కమలాకర కామేశ్వరరావు తదితరులంతా పనిచేశారు. 'పోతన' చిత్రీకరణకు వారంతా తనకు ఎంతో సహాయపడ్డారని, తామంతా బావుంది అనుకున్న తరువాతనే షాట్స్ తీసేవారమని కె.వి.రెడ్డి చెప్పేవారు. అయితే నేను కె.వి.రెడ్డి తరువాతి చిత్రాలుకూడా బాగా అధ్యయనం చేసిన మీదట కె.వి.రెడ్డి టెక్నిక్ ఆయన తొలి సినిమా నుంచే గమనించాను. దీన్ని బట్టి 'పోతన' చిత్రీకరణలో కె.వి.రెడ్డిగారి ముద్రే ఎక్కువగా కనిపిస్తుంది తప్ప మరెవరిదీ కాదు. అసలు పోతన అనే సబ్జెక్టు తీయాలనుకునే ఆలోచన తెలుగులో అపారమైన కృషిచేసిన వారికే సాధ్యం. విశేష పరిజ్ఞానం, అభిరుచి లేనిదే అంత గొప్పగా సినిమా చిత్రీకరించలేరు. 'పోతన' పెద్ద హిట్ సినిమా.

ఆ సినిమా చూసి అందులో నటించిన నాగయ్యను రామకృష్ణ మఠంవారు ప్రత్యేకంగా సన్మానించారు. తాము చేసే ప్రచారం కన్నా సినిమా ద్వారా ధర్మాన్ని విస్తృతంగా జనాల్లోకి తీసుకువెళ్లినందుకు నాగయ్యను సన్మానించారు.





అయితే, నా అభిప్రాయం ప్రకారం ఆ సన్మానం కె.వి.రెడ్డికే దక్కాలి. అప్పట్లో సినిమాల్లో ఎక్కువగా బెంగాలీ ట్యూన్‌లనే తెలుగులో అనుకరించేవారు. 'పోతన'లో మాత్రం మొదటిసారిగా కర్నాటక శాస్త్రీయ సంగీతంతో స్వరకల్పన చేయించిన ఘనత కె.వి.రెడ్డికే దక్కుతుంది. పోతన పెద్ద హిట్ అయిన తరువాత వేమన తీశారు. వేమనకూడా బాగా ఆడింది గానీ పోతన అంత కమర్షియల్ హిట్ కాదు. వేమనతో ప్రేక్షకుల నాడి ఏమిటో గ్రహించిన కెవిరెడ్డి నాటినుంచి ఆ తరహా జీవిత చరిత్రలను తెరకెక్కించడం మానుకున్నారు.

'పోతన గొప్పా? 'వేమన' గొప్పా?

'పోతన' కెవిరెడ్డి తొలి సినిమా అయితే రెండవది 'వేమన'. ఈ రెండూ అద్భుతమైన దృశ్య కావ్యాలు. అందులో పోతన పెద్ద హిట్. వేమన కూడా వంద రోజులు ఆడింది కానీ 'పోతన' అంత కమర్షియల్ హిట్ కాదు. ఎందుకని ఇలా జరిగిందని కెవిరెడ్డిగారినే ఒకసారి అడిగాను. ఆయన ఇలా చక్కగా విడమర్చి చెప్పారు.

'పోతన' కథలో కథానాయకుడు ఒక సామాన్యుడు. ఆయన రాసిన 'భాగవతాన్ని' రాజుకు అంకితం ఇవ్వవలసిందిగా వచ్చిన ఒత్తిళ్లను ఎదుర్కొంటారు. చివరకు ఆ రాజే కాళ్లమీదపడి క్షమాపణలు వేడుకుంటారు. 'పోతన' అనే ఒక పేద కుటుంబీకుడు సాధించిన విజయం అది. పైగా సినిమా సుఖాంతం అవుతుంది.


ఆసినిమా అసెండింగ్ ఆర్డర్‌లో ఉంటుంది.

వేమన సంగతి వేరు. వేమన మొదట విలాసవంతమైన జీవితం గడిపి చివరకు భోగభాగ్యాలు, అన్నీ త్యజించి సమాధిలోకి వెళ్లిపోతాడు. జనాల దృష్టిలో వేమన కథ ట్రాజెడీ.

కె.వి.రెడ్డి జీవితంలో మరో ముఖ్య ఘట్టం ఉంది. అది కెవిరెడ్డి జీవితాన్ని ఎంత ప్రభావితం చేసిందంటే జీవితాంతం ఆయన, ఎంత ఎత్తు ఎదిగినా ఆ సంఘటనను మాత్రం మరచిపోలేక పోయారు.

వేమన కథ డిసెండింగ్ ఆర్డర్‌లో ఉంటుంది. అందుకే జనం ఆదరించలేదని కె.వి.రెడ్డి విశ్లేషించారు. కె.వి.రెడ్డి సాహసానికి, సృజనాత్మకతకు అద్దం పడుతుంది ఆయన తదుపరి చిత్రం 'గుణసుందరి కథ'. ఆ సినిమాలో తొలిసారిగా జూనియర్ శ్రీరంజనికి అవకాశం ఇచ్చారు. అంతకుమించి కస్తూరి శివరావు అనే హాస్యనటుడిని హీరోగా పెట్టి మొత్తం సినిమా కథ నడిపించారు. 'గుణసుందరి కథ' అప్పట్లో చాలా పెద్ద హిట్. ఇప్పటికీ కళాఖండం. కథకు, పాత్రలకు తగ్గ నటులను ఎంపిక చేసుకోవడంలో కెవిరెడ్డికి ఉన్న విజువలైజేషన్ చాలా గొప్పది. మాయాబజార్ చిత్రంలోకూడా కృష్ణుడి పాత్రకు ఎన్టీఆర్‌ను ఆయన అలాగే ఎంపిక చేసుకున్నారు. అంతకుముందు 'సొంత ఊరు' అనే సినిమాలో ఎన్టీఆర్ కృష్ణుని పాత్ర పోషిస్తే జనం దానిని నిరాకరించారు. అటువంటి రామారావును మళ్లీ కృష్ణుడి పాత్రకు ఎంపిక చేయడంలోనే కెవిరెడ్డి ధైర్యం, విజన్ వెల్లడయ్యాయి. ఆ సినిమా నుంచి ఇక రామారావు తనవంటి 'కృష్ణుడు' అంతకుముందు లేడు, మరి రాబోడు అన్న విధంగా అందరి హృదయాలలో స్థానం ఏర్పరచుకున్నారు. కె.వి.రెడ్డికి ఉన్న విశిష్ట లక్షణాలలో క్రమశిక్షణ ఒకటి. డిసిప్లిన్‌కు ఆయన మారుపేరు అంటారు. నన్ను ఆయన శిష్యునిగా తీసుకునేముందు స్పష్టంగా చెప్పారు. 'మొదటి సినిమాకు జీతం ఇవ్వం. రెండవ సినిమా నుంచి మాత్రమే పూర్తిస్థాయి అసిస్టెంట్‌గా తీసుకుంటాను' అని. ఆలివర్ గోల్డ్‌స్మిత్ రాసిన నాటకం 'హి స్టూప్స్ టు కాంకర్'ను తెలుగులో స్క్రిప్ట్‌గా రాయమన్నారు. అప్పటికి నాకు సినిమా స్క్రిప్ట్ రాయడం గానీ, టెక్నిక్‌గానీ తెలియవు. నేను రాసి ఆయనకు చూపించగా చదివి 'నీ అప్రోచ్ చాలా భిన్నంగా ఉంది. నువ్వు తప్పకుండా పేరు సంపాదిస్తావు. మంచి చిత్రాలు తీస్తావు' అని ఆశీర్వదించారు. వెంటనే ఆయన మాయాబజార్, దొంగరాముడు చిత్రాలకు నన్ను అసిస్టెంట్‌గా తీసుకున్నారు. 'పెళ్లినాటి ప్రమాణాలు' నుంచి నన్ను రెగ్యులర్ అసోసియేట్‌గా తీసుకున్నారు. ఆఫీసులో ఆయన నాతో మాట్లాడుతూ 'నువ్వు ఒక విషయం గుర్తుంచుకోవాలి. నేను చాలా క్రమశిక్షణతో ఉంటాను'. అని చెప్పబోతుండగా 'నాకు తెలుసండి' అన్నాను. కె.వి.రెడ్డి ప్రశ్నార్థకంగా చూసి 'నీకెలా తెలుసు' అని అడిగారు.

ఆయన మాతో మాట్లాడుతూనే టేబుల్‌పైన పుస్తకాలు, పెన్నులు, సిగరెట్ పెట్టె, అగ్గిపెట్టెలను అప్రయత్నంగా ఒకదానికి ఒకటి పారలల్‌గా సర్దుతూనే ఉన్నారు. ఆయన ఏదో ఆలోచిస్తూకూడా టేబుల్‌పై పుస్తకం కాస్త వంకరగా ఉంటే దానిని మళ్లీ తిన్నగా పెట్టడం, అగ్గిపెట్టెను సర్దడం... అలా చేస్తున్నారు. అదే విషయాన్ని ఆయనకు చెప్పి దీన్ని బట్టి మీ క్రమశిక్షణను నేను గ్రహించగలనండి అని వివరించేసరికి ఆయన చాలా ఆనందించి అభినందించారు. ఆయన శిష్యునిగా నేనుకూడా చాలా జాగ్రత్తగా ఉంటాను. ఉన్నదానితో తృప్తిపడతాను. ఎక్కువ చిత్రాలు చేయాలని అనుకోను. ఆయనను చూసి అలవర్చుకున్న లక్షణాలు అవి. కె.వి.రెడ్డి వ్యక్తిత్వం గురించి వివరించాను. ఆయన సినిమా తీసే టెక్నిక్ గురించి చెప్పాలంటే అది వేరే గ్రంథం అవుతుంది. కానీ ఒక్కటి మాత్రం చెప్పగలను. ఆయన తీసే ప్రతిషాట్‌లో కెవిరెడ్డి Soul (ఆత్మ) ఉంటుంది. ఆయనకు హ్యాట్సాఫ్! ■



గానం నా ధ్యానం నా స్థానం ఆ శిఖరం



- డాక్టర్ పి. భానుమతి

'అరవై అయిదేళ్ల తెలుగు సినిమా చరిత్రలో భానుమతికి ఉన్న స్థానాన్ని మరెవ్వరూ భర్తీ చేయలేరు. భవిష్యత్తులో కూడా మరో భానుమతి పుట్టదు. ఈ మాటను నేను సగర్వంగా చెప్పుకోగలను' - అని చిరునవ్వు చిందిస్తూ నిబ్బరంగా చెప్పడం ఆవిడకే చెల్లు.

తెలుగు సినిమాకు సంబంధించి ముఖ్యమైన విభాగాలలో ఆమె పోషించని భూమిక లేదు. నటిగా, గాయకురాలిగా, సంగీత దర్శకురాలిగా, కథా రచయిత్రిగా, దర్శకురాలిగా... ఇలా అన్ని పాత్రలను సమర్థంగా పోషించిందామె. అన్నింటా ప్రతిభావంతురాలిగా వెలుగొందుతూ, తన ప్రత్యేకతను నిలుపుకొంటూ సమున్నత శిఖరాలు అధిరోహించింది. 'తమిళులు నన్ను అష్టావధాని అని అంటారు' అని చెప్పుకోగల అర్హత ఆమెది. 'తెలుగువారా! పిలిచి కప్పు కాఫీకూడా ఇవ్వలేదు. అంటూ చురక అంటించగలరుకూడా. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పేరు ప్రఖ్యాతులు, సిరిసంపదలు, విజయాలు, అవార్డులు అన్నీ సాధించారామె. 'కానీ ఇవేవి నేను కోరుకోలేదు. పట్టించుకోలేదుకూడా. ఏ రోజూ స్టార్ అవ్వాలనుకోలేదు. మొదట నుంచి ఒక మధ్యతరగతి ఇల్లాలుగా, పిల్లాపాపలతో సంసారం చేస్తూ కాలక్షేపం చేద్దామనుకునేదాన్ని. స్టార్‌ని అయినా పిచ్చివేషాలు వేయకుండా నేను కోరుకున్న గృహస్థ జీవితాన్ని సాధించుకోగలిగాను. నాకు జీవితంలో అదే తృప్తి' అంటారు భానుమతి. 'నేను ఇప్పటికీ మధ్యతరగతి జీవితాన్నే కోరుకుంటాను. అందుకే ఇంకా ఈ పాత ఇంట్లోనే కాలం గడిపేస్తున్నాను' అని చెప్పే విశిష్ట వ్యక్తిత్వం ఆమె సొంతం. ఏడు పదులు పైబడిన భానుమతి జీవితం తెలుగుసినీ చరిత్రలో సువర్ణ అధ్యాయం.

'నేను ఏ రోజూ నటినవ్వాలనుకోలేదు. అప్పట్లో సినిమాల్లోనూ, నాటకాల్లోనూ ఉన్నారంటే తక్కువగా చూసేవారు. మాది సామాన్య కుటుంబం. బిడియం జాస్తి. మా పెద్దలంతా సంగీత విద్వాంసులే కాబట్టి మొదటినుంచీ నా అభిరుచి సంగీతమే అయింది. మొదట నేను బాగా పాడుతున్నానని, గ్రామ్‌ఫోన్ రికార్డులు ఇప్పించమనీ మా నాన్నగారిని ఆయన మిత్రులు గౌరీనాథశాస్త్రి (పోతన సినిమాలో శ్రీనాధుని పాత్రధారి), నటుడు గోవిందరాజులు సుబ్బారావు ప్రోత్సహించారు. ఆయన ఆ ప్రయత్నంలో ఉన్నప్పుడు పుల్లయ్యగారు 'వర విక్రయం' అనే సినిమాకోసం టీనేజ్ అమ్మాయికోసం చూస్తున్నారని తెలిసింది. కాళ్లకూరి నారాయణరావుగారు రాసిన నాటకం ఆధారంగా తీశారా చిత్రం.

ఈలోగా పుల్లయ్యగారికి నాన్నగారి స్నేహితులెవరో నా పేరు చెప్పారట. అప్పట్లో 'రాజమండ్రిలో ఆంధ్రా సినీటోన్' అనే స్టూడియో ఉంది. అందులో పుల్లయ్యగారు 'మోహినీ భస్మాసుర' సినిమా తీశారు. అది అంత బాగా పోలేదు. తరువాత 'వరవిక్రయం' ఆలోచనతో నన్ను పిలిపించారు. సినిమాల్లో చేరితే పిల్ల పెళ్లి చేయడం కష్టమవుతుందని నాన్నగారు సందేహపడుతుంటే ఆయన గురువుగారు, టంగుటూరి సూర్యకుమారి మేనమామ అయిన మైనంపాటి నరసింహారావు ధైర్యం చెప్పి మన నడత బాగుంటే ఎక్కడయినా బాగానే ఉంటుందని సలహా ఇచ్చారు. అప్పట్లో రేలంగి వెంకట్రామయ్య, కస్తూరి శివరావు ఇంకా నటులు కాలేదు. చిన్న చిన్న వేషాలు వేస్తూ ఎక్కువగా ప్రొడక్షన్‌లో ఉండేవారు.

నాన్నగారు రాజమండ్రి తీసుకువెళ్లారు. అక్కడ నాచేత పాడించారు. పుల్లయ్యగారు చూసి 'మా వరవిక్రయంలో ఈ అమ్మాయేనండి కాళింది' అనేశారు. నాకు సుతరామూ ఇష్టంలేదు.

సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పేరు ప్రఖ్యాతులు, సిరిసంపదలు, విజయాలు, అవార్డులు అన్నీ సాధించారామె. 'కానీ ఇవేవి నేను కోరుకోలేదు. పట్టించుకోలేదు కూడా' అంటారు.

పైగా స్కూలు మానేయాలి. రాజమండ్రి స్టేషన్‌లో నేను నటించనంటూ నాన్నగారి ఒళ్లో తలవాల్చేసి ఏడ్చిన సంఘటన నాకింకా జ్ఞాపకం. అప్పటికీ, ఇప్పటికీ కూడా పార్ట్ కావాలన్న ఆశేలేదు నాకు. మీరెందుకు అంత బాగా చేశారంటే.. చేసే పని ఏదైనా మనస్ఫూర్తిగా చేయాలి కాబట్టి... నాకు ఇష్టం లేనంత మాత్రాన నేను పనిని చెడగొట్టను. చెడగొట్టలేను.



అన్యమనస్కంగా చేసినా ప్రజలు నా పెర్ఫార్మెన్స్ చూసి 'ఆహా! ఏమి ఈజ్ ఉంది ఆ అమ్మాయిలో' అనేవారు. నేనింక ఏమి చేసేది చెప్పండి. వరవిక్రయంలో కాళింది క్యారక్టర్ కూడా అచ్చు నా స్వభావానికి తగ్గట్లే దొరికింది. అతి బిడియం. మా నాన్నగారు ముందే అగ్రిమెంట్‌లో షరతులు పెట్టారు. అమ్మాయిని ఏ మగాడూ తాకకూడదు. అదీ... ఇదీ... అని. అదృష్టవశాత్తు కాళింది క్యారక్టరు కూడా పెళ్లికి ముందే బావిలోకి దూకి చచ్చిపోతుంది కాబట్టి గొడవ లేకపోయింది. ఆ సినిమా షూటింగ్ కోసం కలకత్తా బయలుదేరి వెళ్లాం. ఆ సమయంలో హిట్లర్ పోలెండ్‌మీద దాడిచేశాడని నాన్నగారు పేపర్లు చూసి చెప్పడం గుర్తు. 'వర విక్రయం'లో నేను, రచయిత బలిజేపల్లి లక్ష్మీకాంత కవి తొలిసారి సినిమాల్లో నటించాము. అందులో సీనియర్ శ్రీరంజని వంటి పెద్ద నటీనటులు ఉన్నా మా ఇద్దరికీ మంచి పేరు వచ్చింది.

అయితే నేను మాత్రం చేసిందేమీ లేదు. డైరెక్టర్ ఏం చెప్పినా మొదట నాన్నగారికేసి చూసేదాన్ని. ఆయన చేయమంటేనే ఏదైనా

■ **అన్యమనస్కంగా చేసినా ప్రజలు నా పెర్ఫార్మెన్స్ చూసి 'ఆహా! ఏమి ఈజ్ ఉంది ఆ అమ్మాయిలో' అనేవారు. నేనింక ఏమి చేసేది చెప్పండి. వరవిక్రయంలో కాళింది క్యారక్టర్ కూడా అచ్చు నా స్వభావాన్కి తగ్గట్లే దొరికింది.**

చేయడం. పుల్లయ్యగారు కొన్ని సన్నివేశాలలో నన్ను ఏడవమనేవారు. నాకు రాకపోతే ఆయన నటించి చూపేవారు. అది చూసి నాకింకా నవ్వు వచ్చేదేగానీ ఏడుపొచ్చేది కాదు. దాంతో పుల్లయ్య బాగా కోప్పడేవారు. నా నటజీవితం ప్రారంభం అయ్యేనాటికి నాకసలు నటించడమే రాదు. 'వర విక్రయం' రిలీజ్ అయి బాగా ఆడింది. సరిగ్గా అదే సమయానికి నాగయ్య నటించిన వాహినీవారి 'వందేమాతరం'కూడా విడుదలైంది.

అంతకుముందు నటీనటులు ఎవరి పాటలు వారే పాడుకునేవారు. నా అదృష్టంకొద్దీ అంతకుముందు సంవత్సరమే ప్లేబ్యాక్ వచ్చింది. కాబట్టి పాడుతూ నటించే అవస్థ తప్పింది. 'వరవిక్రయం' తరువాత 'మాలతీ మాధవం' అనే సినిమాలో నటించవలసి వచ్చింది. అదంత బాగా పోలేదు. పుష్పవల్లి సెకండ్ హీరోయిన్‌గా వేసింది. తరువాత పుల్లయ్యగారు 'ధర్మపత్ని' సినిమా కలకత్తాలో తీస్తూ నన్ను నటించమని పట్టుబట్టారు. రెండవ భార్య క్యారెక్టర్. మొదటి భార్యగా పుల్లయ్యగారి భార్య శాంతకుమారి నటించారు. అప్పట్లో నాకు అందరికన్నా ఎక్కువ జీతం - నెలకు 1500 రూపాయలు ఇచ్చారు. ఆ సినిమా రిలీజైంది. అందులో పాటలు విని ఎస్.ఎస్. వాసన్ (అప్పటికి ఆయన ఇంకా జెమినీ వాసన్ కాలేదు) కబురుపెట్టారు. ఆయన అయిదేళ్లు కాంట్రాక్ట్ అడిగారు. నాన్నగారికి ముందుచూపు. కాంట్రాక్ట్ అంటే సరిగా ప్రవర్తించరని ఆయన భయం. అందుకే వద్దనడంతో వదిలేశాం.

1940లో నాలుగో సినిమా "భక్తిమాల"లో డ్యాన్స్ చేయవలసి వస్తే అందుకోసం ప్రత్యేకంగా వెంపటి పెద్దసత్యం దగ్గర డ్యాన్స్ నేర్చుకున్నాను. సంగీతం నేర్చుకున్నానేగానీ డ్యాన్స్ అంటే నాకు ఆసక్తి లేదు. పైగా చేయాలంటే సిగ్గుగా ఉండేది. నేను సరిగా చేయలేదు. ఆ సినిమా తీసినాయన 'తల్లీ! నువ్వెక్కడ దొరికావు' అంటూ మొత్తుకునేవాడు. నా జీవితం ఎంత విచిత్రం అంటే నేను ఎలా పైకొచ్చానో నాకే తెలియదు. సరే. 'భక్తిమాల'లో పాట భావానికి తగ్గట్లు ఎక్స్‌ప్రెషన్స్ ఇచ్చి ఎలాగో నెట్టుకొచ్చాను. తరువాత వేదాంతం రాఘవయ్య, పసుమర్తి కృష్ణమూర్తి వీళ్ల కూచిపూడి నేర్పారు. పెళ్లయ్యాక 'విప్రనారాయణ' కోసం వెల్లప్ప అని సురభి ట్రూప్‌లో ఒకాయన దగ్గర భరతనాట్యం నేర్పించారు మావారు.

తరువాత 'కృష్ణప్రేమ' కోసం రామయ్యగారు నటించమని అడిగారు. హెచ్.వి. బాబు దర్శకుడు. ఆయన దగ్గర మావారు రామకృష్ణ అసిస్టెంట్‌గా చేసేవారు. అప్పట్లో ఆయన గురించి అంతా చెప్పుకునేవారు. చాలామంచివాడు అని. ఎందుకనో అదేభావం నాలో నాటుకుపోయింది. ఆయనమాత్రం నన్ను గమనించేవారు కాదు. ఆడవాళ్లంటే అంతదూరం వెళ్లిపోయేవారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆయన మద్రాసు వచ్చి హెచ్.ఎమ్.రెడ్డి దగ్గర చేరారు.అంతా రామకృష్ణని 'జెమ్ ఆఫ్ ఎ బాయ్' అనేవారు. ఇంతకీ ఆయన ఏం చేసేవారో నాకయితే తెలియదు. భానుమతిని 'అమ్మో! భానుమతి' అంటారు. మరి నేనేం తప్పుచేశానో నాకే తెలియదు.

దాదాపు ఏడాది పనిచేశాను. ఆయన మంచితనానికి ఆకర్షితురాలయ్యాను. ఎవ్వరికీ తెలియదు నేను ఆయనను ఆరాధిస్తున్నానని. మా


చెల్లెలు గమనించి ప్రోత్సహించింది. మా నాన్నగారికి ఇష్టం లేకపోయినా ఇంట్లో పోరాడి, మారాం చేసి చివరకు అసలు పెళ్లే వద్దన్నాను. ఇంత జరిగినా రామకృష్ణకు మాత్రం ఈ సంగతి తెలియదు. రామయ్యగారి భార్య ద్వారా ఆయనకు తెలిసింది. ఒకరోజు ఆయన ఉండగా, రామయ్యగారి భార్య నన్ను ఏదో సాకుతో పిలిపించి మా ఇద్దరి చేత మాట్లాడించింది. రామకృష్ణ అంతా విని 'నన్నెందుకు ఎంచుకున్నావు. నేను సామాన్యుడిని, నన్ను చేసుకుంటే చాలా కష్టాలు పడాలి' అంటూ చెప్పేసరికి నా గుండెల్లో అగ్నిపర్వతాలు బద్దలయ్యాయి. తరువాత నాన్నగారు కూడా అడిగారు. ఆ అబ్బాయినిమర్చిపోలేవా అని. ఆయన కాకపోతే పెళ్లే చేసుకోనని చెప్పేశాను.

ఆ ఘర్షణ జరుగుతున్న సమయంలోనే 'గరుడ గర్వభంగం' అని ఘంటసాల బలరామయ్య సినిమా ఒప్పుకున్నాం. ఆ సమయంలో రామకృష్ణ వదినగారు సంఘసేవిక మనపాక కమలమ్మ, రామయ్యగారి భార్య పూనుకుని పెద్దలకు చెప్పకుండా పెళ్లిచేశారు. తరువాత నాన్నగారి దగ్గరకు వెళ్లాం ఇద్దరం. నాకు కన్యాదానం చేసే భాగ్యం లేకుండా చేశావా అంటూ ఆయన కళ్లనీళ్లు పెట్టుకునేసరికి ఎందుకు పెళ్లిచేసుకున్నానా అని ఏడ్చాను. తరువాత ఇద్దరం వేరు కాపురం పెట్టాం. నాకు అప్పుడే పదిహేడేళ్లు నిండాయి. అప్పట్లో తెలుగు, తమిళ సినిమాలు కలకత్తాలో తీసేవారు. హిందీ సినిమాలు కొల్హాపూర్‌లో తీసేవారు.మద్రాస్‌లో న్యూటోన్ ఒక్కటే బయట సినిమాల షూటింగ్‌కి ఇచ్చేవారు. దీనితో అన్ని సినిమాలూ అక్కడే షూట్ చేసేవారు. జెమినీ స్టూడియోస్ ఉన్నా వాళ్ల ప్రొడక్షన్‌లకే ఉండేది. చాలావరకు సినిమాలలో నా స్వభావానికి దగ్గరగా ఉండే పాత్రలే చేశాను. అప్పటి వరకు యాక్టింగ్ అంటూ పెద్దగా ఏమీ చేయలేదు. అయితే 'వరవిక్రయం'తోనే నాకు మంచి పేరు వచ్చేసింది. అన్యాయాలు ఎదిరించే దూకుడు అమ్మాయి పాత్రలంటే బాగా ఇంట్రస్టుగా చేసేదాన్ని. ఎవర్నయినా చెంప దెబ్బ కొట్టే పాత్రయితే భలే సరదాగా ఉండేది. నా స్వభావానికి విరుద్ధంగా, కృత్రిమంగా నటించవలసివచ్చిన పాత్ర 'స్వర్గసీమ' లో నేను వేసినది. సంగీతంలో నాకు ఇష్టమైన రాగాలలో పాటలకు స్వరకల్పన చేసేదాన్ని. నాకు ఉండే కళలను ప్రదర్శించాలని నేను ఏ రోజూ అనుకోలేదు. అయినా అవి 'Over flow" అయి బయటకు వచ్చేశాయి. దానికి నేనేం చేస్తాను. తరువాత 'చండీరాణి'కి దర్శకత్వం వహించాను. 'చక్రపాణి'కి సంగీత దర్శకత్వం వహించాను. ప్రేమ, రత్నమాల వంటి సినిమాలకు కథలు నేనే ఇచ్చాను. అప్పటికే నటిగా, గాయనిగా పేరుంది. అంటే సినిమాకి సంబంధించి అయిదు విభాగాలు - నటన, పాట, సంగీత దర్శకత్వం, రచన, దర్శకత్వం - లో అభినివేశం సాధించాను. 1964లో పెయింటింగ్ కూడా వేశాను. సృజనాత్మకత అంటూ మనిషిలో ఉంటే అది అన్ని కళలలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలో ఇప్పుడు ఉన్న అల్లకల్లోలం అంతా ఒకే పెయింటింగ్‌లో తీసుకురావాలని ఆశ. ఎంతవరకు నెరవేరుతుందో తెలియదు. వేదాంతం, జ్యోతిష శాస్త్రాలను కూడా అధ్యయనం చేశాను. బిఏలో ఫిలాసఫీ తీసుకున్నాను. ఇష్టంకొద్దీ.



1940లో నాలుగో సినిమా "భక్తిమాల"లో డ్యాన్స్ చేయవలసి వస్తే అందుకోసం ప్రత్యేకంగా వెంపటి పెద్దసత్యం దగ్గర డ్యాన్స్ నేర్చుకున్నాను. సంగీతం నేర్చుకున్నానేగానీ డ్యాన్స్ అంటే నాకు ఆసక్తి లేదు. పైగా చేయాలంటే సిగ్గుగా ఉండేది.

ఇలా ఇన్ని రంగాలలో ప్రవేశం ఉండి, అన్నింటా రాణించిన కళాకారిణులు తెలుగుసినిమాకు ఎందుకు దొరకలేదనే ప్రశ్నకు నా సమాధానం ఒక్కటే. నా పూర్వజన్మ సుకృతం కొద్దీ నాకు ఈ కళలు అబ్బేయి. భానుమతిలాంటివారు లేరు. మళ్లీ పుట్టరేమోకూడా. మనుషులు ఉండగా విలువ తెలియదనుకోండి. తరువాత తెలుస్తుంది. అలాగని నా విలువ తెలియాలని నా ఉద్దేశం కాదు. భానుమతికి ఇంకా దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు రాకపోవడం ఏమిటి? హాస్యాస్పదం కాదూ? ఎందుకంటే సిఫార్సు చేసేవారు లేరు. సిఫార్సులకోసం భానుమతి ఎప్పుడూ లెక్కచేయలేదు. తమిళనాడులో నన్ను అష్టావధాని అని పిలుస్తారు. నాకు సంగీత జ్ఞానం, స్టూడియో నిర్వహణలో అనుభవం ఉండటంతో ఎమ్.జి. రామచంద్రన్ అప్పట్లో నామీద ఉన్న గౌరవంతో ప్రభుత్వ సంగీత కళాశాలలో డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఆ పదవి చేపట్టిన తొలి మహిళను నేను. తెలుగువాళ్లు గర్వించాల్సిన విషయం. కానీ ఒక కప్పు టీ కూడా ఇవ్వలేదు ఎవ్వరూ. ఎస్వీ రంగారావుగారుకూడా ఇలాగే బాధపడేవారు. ఆయన గొప్ప ఆర్టిస్ట్. ఆయన, హిందీలో అశోక్ కుమార్ స్క్రీన్‌మీద ఉంటే పక్క ఆర్టిస్టులు ఎవ్వరూ కనిపించరు. అలాగే భానుమతి కూడా తెరపై ఉంటే హీరోలుకూడా కనిపించరు. బాగా డామినేట్ చేస్తుంది అంటారు గానీ ఆ విగ్రహాలకు, ఇమేజ్‌కు ఉన్న విలువ



అటువంటిది. నాకు 'పద్మశ్రీ' బిరుదు ఇచ్చినప్పుడు రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ నాతో ఏం చెప్పారో తెలుసా? ఆయన నా రచనలు చదివేవారు. నా పాటలంటే చాలా ఇష్టం ఆయనకు. ఆ బిరుదు ఇచ్చినప్పుడు నన్ను, మా వారిని విందుకు పిలిచారు. అప్పుడు చెప్పారు. "రామకృష్ణా! భానుమతి నిజంగా పద్మభూషణ్‌కు అర్హురాలైనా ఇంకో తమిళ ఆర్టిస్టుకు కూడా పద్మశ్రీ ఇవ్వవలసి రావడంతో ఆమెకూ అదే ప్రకటించవలసి వచ్చింది. అదే గనుక ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సిఫార్సు చేస్తే తప్పకుండా 'పద్మ భూషణ్' ఇచ్చేవాడిని. నేను ఇవ్వలేకపోయాను' అని చెప్పారు. నేనుకూడా ఆశించలేదు. మనకి ఎప్పుడు ప్రాప్తం ఉంటే అవి అప్పుడు వస్తాయి అనుకుంటాను.

నా దర్శకత్వంలో.....

ఇక నా దర్శకత్వం గురించి చెప్పాలంటే... 'అంతా మనమంచికే' అనే సినిమా నాకు బాగా తృప్తి ఇచ్చింది. మావారు తీసిన సినిమాలన్నీ మంచివే. చక్రపాణి, విప్రనారాయణ, లైలా మజ్ను, రత్నమాల, వివాహ బంధం ఇవన్నీ బాగా ఆడాయి. బాగా లేదనుకున్న 'గృహలక్ష్మి' కూడా ఇప్పటి సినిమాలతో పోలిస్తే బాగానే ఉందనిపిస్తోంది.

బాలల చిత్రాల గురించి...

1982లో 'భక్త ధ్రువ మార్కండేయ' సినిమాలు పిల్లలకోసం తీశాను. అందులో 'భక్త ధ్రువ మార్కండేయ' తెలుగు, తమిళం, మళయాళం, కన్నడ భాషలలో విడుదలైంది. ఇప్పుడు మళ్లీ ఒక బాలల సినిమాకోసం దరఖాస్తు చేశాను. అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలకు హైదరాబాద్ ఇప్పుడు పర్మనెంట్ వేదిక అయినా తెలుగు సినీ పరిశ్రమనుంచి తగిన కంట్రిబ్యూషన్ బాలల చిత్రాలకు లేదు. ఎందుకంటే... తెలుగులో నిర్మాతలు ఇప్పుడు తేలికగా, తొందరగా డబ్బు వచ్చే సబ్జెక్టులకోసం తాపత్రయపడుతున్నారు తప్ప ఎవ్వరికీ ఈ దిశగా ఆసక్తి ఉండటం లేదు. ఈమధ్య ఒకటి చూశాను. అందులో పిల్లలతో ముదురు మాటలు చెప్పించడం, పిల్లలే ప్రేమించుకోవడం ఇలాంటి సీన్స్ పెట్టారు. ఇప్పటి ట్రెండ్‌లో వీళ్లు పిల్లలతో సినిమాలు తీసి పిల్లలను కూడా పాడుచేసేస్తారు. కాబట్టి వాళ్లు తీయకపోవడమే మంచిది.

అసలు పెద్దల సినిమాలకే కథలు లేక ఇతర భాషలలో హిట్ అయిన సినిమాను కొనడం, దానికి పైగా ఎంత డబ్బు వస్తుందో అంచనా వేయడం, యథాతథంగా తీసేసి సొమ్ము చేసుకోవడం... ఇదీ ఇప్పుడు జరుగుతోంది. తెలుగులో తీసింది తమిళంలో, అది ఇంకో భాషలో, మళ్లీ దాన్నే తెలుగులో ఇచ్చిపుచ్చుకోవడంతోనే సరిపోతోంది.

కొత్త అవతారం....

హీరోయిన్‌గా చాలాకాలం ఫీల్డ్‌లో ఉండి తరువాత గ్యాప్ తీసుకున్నాను. మళ్లీ 1961లో తమిళంలో మొదటిసారి క్యారక్టర్ ఆర్టిస్ట్‌గా ఫీల్డ్‌లో రంగప్రవేశం చేశాను. ఆ తరువాత తెలుగులో 1971లో 'మట్టిలో మాణిక్యం' చేశాను. మళ్లీ 1980లో 'గడసరి అత్త... సొగసరి కోడలు'లో చేశాను. 'మంగమ్మగారి మనవడు'లో నాయనమ్మ పాత్ర పోషించాను. కోడి రామకృష్ణ సినిమాలే నాలుగు చేశాను.

చివరిగా.....

ఇన్ని రంగాలలో పేరు ప్రఖ్యాతులు ఆర్జించినా ఆంధ్రుల హృదయాలలో ఏ కళాకారిణిగా నిలిచిపోవాలనుకుంటున్నారు?

అంటే గాయనిగా గుర్తుండిపోవాలనే అనుకుంటాను. ఎందుకంటే సంగీతంపైనే నా ఆసక్తి అంతా. అసలు సినీరంగ ప్రవేశం జరిగిందే నేను గాయని కావడంవల్ల. ఆ తరువాతే నటన. ■

శుభాభినందనలు




స్వచ్ఛమైన వినోదాన్నిచ్చే డాల్బీ డిజిటల్ సౌండ్ సిస్టమ్,
విలాసవంతమైన మరియు సౌఖ్యమైన వాతావరణంతో
భారతదేశపు అత్యంత ప్రతిష్ఠాకరమైన సినిమా థియేటర్లు

కాచిగూడ క్రాస్‌రోడ్స్
హైదరాబాదు ఆం.ప్ర.




డా॥ టి. సుబ్బరామిరెడ్డి
ఎం.పి.

మేనేజింగ్ డైరెక్టర్
మెస్సర్స్ గాయత్రి హోటల్స్ & థియేటర్స్ [ప్రై] లిమిటెడ్
మహేశ్వరి 70 ఎం.ఎం. & పరమేశ్వరి 35 ఎం.ఎం.



సోయగాల తరగలపై తేలి తేలి సాగిపోయె తెలుగు సినీ వయ్యారి



- డాక్టర్ అక్కినేని నాగేశ్వర రావు

తెలుగు టాకీ 1931లో ప్రారంభమైంది. 1940లో నేను సినిమా రంగంలోకి అడుగుపెట్టాను. ఈ 59 సంవత్సరాలలో తెలుగు సినిమా రంగం అనేకమైన మార్పుల్ని చవిచూసింది. సినిమా ప్రారంభమైన తొలిరోజుల్లో ఎక్కువగా రంగస్థలంమీదనుంచి వచ్చిన కళాకారులే వుండేవారు. అందుకే అ ప్రభావం చాలానే వుందని చెప్పాలి.

సినిమా ఆధునిక ప్రక్రియ. కెమెరా ముందు ఎంతవరకు నటించాలో, ఏ రకంగా నటించకూడదో తెలుసుకోగలగాలి.

నటన సహజంగా వుండాలని అప్పుడు ఇప్పుడు కూడా అంటుంటారు. నేనూ ఒప్పుకుంటాను. అయితే సహజంగా వుంటూ, అందులో కొంత కృత్రిమత్వం కూడా వుండాలంటాను.

నిజజీవితంలో ఎవరైనా ఏడ్చే సన్నివేశం వస్తే ఎంతగా కుమిలి కుమిలిపోతారో మనకు తెలుసు. అప్పుడు ముక్కుకారడం, నోటినుంచి తుంపర వెలువడడం, పెదాలు అదరడం, గొంతు పూడుకుపోవడం జరుగుతుంది.

కెమెరా ముందు ఏడ్చే సన్నివేశం వచ్చిందనుకోండి - నిజ జీవితంలో ఏడ్చినట్టుగా చేస్తే ఎంత అసహ్యంగా వుంటుందో; ఎంత హాస్యాస్పదంగా వుంటుందో ఊహించుకోండి. కాబట్టి వీటన్నింటిని కంట్రోలుచేసుకొని వెక్కివెక్కి ఏడ్చినట్టు వుండాలి. ఎక్కడా అసహ్యంగా ముఖం కన్పించకూడదు. కెమెరా ముందు అందంగా కన్పించాలే తప్ప వికృతంగా అన్పించకూడదు. అలా కంట్రోలు చేసుకొని నటించడమే నటన.

నాకంటే ముందున్న తరంలో మహానటులు చాలా మంది వున్నారు. వారిపైన డ్రామా ప్రభావం అధికంగానే వుండేది. కారణం ఏమంటే ఆదిలో పౌరాణికాలు, జానపదాలు ఎక్కువగా రావడమే. కాబట్టి డ్రామానుంచి వచ్చినా - ఈ రకమైన చిత్రాలలో నటించేటప్పుడు దాదాపు అదే పద్ధతి కాబట్టి పెద్దగా తేడా అన్పించేది కాదు.

అయితే సాంఘిక చిత్రాలలో నటించాలనుకున్నప్పుడు మాత్రం కొంచెం కష్టపడాల్సి వచ్చేది. ఈ మాటలు ఎందుకు చెబుతున్నానంటే - నేను సినిమారంగంలో ప్రవేశించి వరుసగా 18 చిత్రాలు జానపద, పౌరాణికాలే చేశాను. సాంఘిక చిత్రంలో చెయ్యగలడా? అన్న సందేహం చాలా మందిలో వుంది. అలాంటి సందర్భంలో 'సంసారం' చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ చిత్రంలో చేయడానికి నేను అంతకుముందు తీసుకొనే పారితోషికాలలో రెండు వంతులు తగ్గించుకున్నాను.

ఎంచేతనంటే ఆ రోజుల్లో సాంఘిక చిత్రం చేయడం అంటే సాహసంగా భావించేవారు. అలాంటి చిత్రాలు ఆడవు అన్న భావన వుండేది. అదీకాక, సాంఘిక చిత్రంలో నటించలేడు అన్న అభిప్రాయం తొలగించడానికి నేను ఆ చిత్రంలో చేశాను.

ఆరోజుల్లో ఏదైనా చెయ్యాలంటే జంకేవారు, సాహసం అనేవారు. అలాంటిది చిత్రాలలో కొంతైనా సహజంగా వుండాలని స్త్రీ సాహసం, కీలుగుర్రం చిత్రాలలో ప్రక్క పాపిట తీశాను. అదేమిటని చాలామంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

భారతీయ సినిమా రంగంలో సహజంగా నటించే అశోక్‌కుమార్ అంటే నాకు అమితమైన ఇష్టం. హిందీ చిత్రరంగంలో చాలామంది హీరోలు వున్నా అప్పట్లో అశోక్ కుమార్ సాంఘిక చిత్రాలలో ఎక్కువగా నటించేవాడు. ఆయన నటించిన చిత్రాలను నేను తప్పకుండా చూసేవాడిని.

నా తర్వాత వచ్చిన నటీనటులు సహజంగా నటించడానికి ఎక్కువగా ప్రయత్నించేవారు. అలా

నాకంటే ముందున్న తరంలో మహానటులు చాలా మంది వున్నారు. వారిపైన డ్రామా ప్రభావం అధికంగానే వుండేది. కారణం ఏమంటే ఆదిలో పౌరాణికాలు, జానపదాలు ఎక్కువగా రావడమే. కాబట్టి డ్రామానుంచి వచ్చినా - ఈ రకమైన చిత్రాలలో నటించేటప్పుడు దాదాపు అదే పద్ధతి కాబట్టి పెద్దగా తేడా అన్పించేది కాదు.

■ ఒకప్పుడు పాత్ర ఔచిత్యం గురించి నిర్మాత, దర్శకులు బాగా ఆలోచించేవారు - అలాగ మౌల్డ్ చేసేవారు. అలాగే రచయితలుకూడా పాత్రోచితమైన డైలాగ్‌లు రాసేవారు, కానీ, ఇవ్వాళ దీనిమీద అంతగా శ్రద్ధ వుండటంలేదేమో అన్పిస్తుంది.

చేసినవారిలో ఎస్వీ రంగారావు, గుమ్మడి, జగ్గయ్యను పేర్కొనాలి.

ఎస్వీరంగారావు పాత్రోచితమైన నటనను ప్రదర్శించేవాడు. పౌరాణిక పాత్రలైతే - ఓవరేక్టింగ్ అవసరమయ్యేది. అలా చేసి మెప్పించేవాడు.

రంగారావు ఓవరేక్టింగ్ చేసినా చాలాపాత్రలను సహజంగా చేసేవాడు.

అలాగే నటీమణుల విషయానికొస్తే సావిత్రి, వాణిశ్రీ, జయసుధ సహజత్వానికి దగ్గరగా వుండేటట్టు నటించగల సమర్థులు.

అంతమాత్రంచేత మిగతావారంతా నటించలేరని నా ఉద్దేశం కాదు. ఉదాహరణకు గుర్రప్పందాలు జరుగుతున్నాయనుకోండి - అన్నిగుర్రాలు సమంగానే పరిగెడతాయి. అయితే, కెమెరా దృష్టికి ఒక గుర్రం మూతి వచ్చిందనుకోండి. అది గెలుస్తుంది. దీన్నే ఫోటో ఫినిష్ అంటారు. అలాగే నటీమణులు కూడాను.

ఇక ఓవరేక్టింగ్‌లో ఎక్కువ పాత్రల్ని పోషించిన వారిలో ఎన్.టి.రామారావు, శివాజీ గణేశన్ వున్నారు. శివాజీ గణేశన్ ఎంత ఓవరేక్టింగ్ చేస్తాడో, అవసరమైతే, పాత్ర డిమాండ్ చేస్తే అంత అండరేక్టింగ్ కూడా చేయగల సమర్థుడు. ఎన్.టి.రామారావు విషయానికొస్తే ఆయన చేసిన పాత్రలలో ఎక్కువ శాతం ఓవరేక్టింగ్‌కి సంబంధించినవే. అతి తక్కువ పాత్రలలో అండరేక్టింగ్ కన్పిస్తుంది.

కృత్రిమత్వం లేకుండా సినిమా లేదు అన్నదానికి ఒక ఉదాహరణ చెబుతాను. ప్రేయసీప్రియులు ప్రేమ కబుర్లు చెప్పుకోవడానికి, లేదా కళ్లలో కళ్లుపెట్టి చూసుకోవడానికి పార్కుకి వెడతారు. ఓ మూలగా కూర్చుంటారు. అది నిజ జీవితంలో. సినిమాలో అలా చూపితే ప్రేక్షకులు చూస్తారా? అందుకే డ్యూయెట్స్ పెట్టాం. అదే ఇవ్వాళయితే - హీరో హీరోయిన్ ప్రేమగీతం పాడుకుంటుంటే అటునుంచి, ఇటునుంచి బిలబిలమంటూ గ్రూపు డాన్సర్లు వచ్చేస్తున్నారు. ఆ రోజుల్లో పాట పాడటమే సహజం కాదనేవారు. మరి ఇశ్వాళ వారి వెనక డాన్సర్లు వుండటం సహజమా? అయినా ప్రేక్షకులు చూస్తూనేవున్నారు కదా!

ఆ రోజులకి, ఈ రోజులకి నిజజీవితంలో ఎలాంటి మార్పులు సంతరించుకున్నాయో, సినిమాలలో కూడా అలాంటి మార్పులే వచ్చాయి.

మరి - ఆ రోజుల్లో హీరోకి చదువు రాకపోయినా భావగీతాలు పాడేవాడు - ఎలా సాధ్యమో చెప్పండి? అదంతే. అప్పటి పరిస్థితులు అలాటివి. కవులు అలాంటి పాటలను రాసేవారు.

అరవయ్యో దశకం తరువాత పాటలలో మార్పు వచ్చిందని చెప్పాలి. అంతవరకు భావగీతాలే వచ్చాయి. కొసరాజు రాఘవయ్య చౌదరి, ఆచార్య ఆత్రేయ ప్రవేశంతో పాటల రచనలో మార్పు వచ్చిందని చెప్పవచ్చు.

నిత్యజీవితంలో మనం మాట్లాడుకొనే మాటల్నే తీసుకొని పాటలు రాసి మెప్పించారు ఆత్రేయ. ఆ రకంగా ఆయన ఒక ఒరవడిని సృష్టించారు.

అలాగే, జానపదుల గీతాలను తీసుకొని చక్కటి పాటలు రాసిన ఘనత కొసరాజు రాఘవయ్యదే.

అయితే,. అంతకు ముందు వున్న కవులంతా మహాకవులే. ఆ విషయంలో ఎలాంటి సందేహం లేదు. చిరస్మరణీయ గీతాల్ని రచించారు. ఇవ్వాల్టికి ఆ పాటలు మన మనసుల్ని పలకరిస్తూనే వుంటాయి. అయితే, కాలక్రమంగా వచ్చిన మార్పులకు స్వాగతం పలికి నిలబడ్డవారిలో ఆత్రేయ, కొసరాజును చెప్పుకోవచ్చు.

సినిమాలో పాత్రోచితమైన డైలాగులు రాయడం అందరివల్లా అయ్యే పనికాదు. అలా హేమాహేమీలైన రచయితలు సినిమాలకు మాటలు రాశారు. అయితే, మొదట్లో రాసిన డైలాగ్స్‌కి ఆత్రేయ ప్రవేశం తరువాత రాసిన డైలాగ్స్‌కి తేడా స్పష్టంగా కన్పిస్తుంది. ఆత్రేయ సహజత్వానికి అతి దగ్గరగా రాసేవాడు.

అలాగే ఆ రోజుల్లో సినిమా స్టూడియోలలో తయారయ్యేదన్న విషయం అందరికీ తెలిసిందే. ఔట్‌డోర్‌లో తీయాలన్నా, నటించాలన్నా భయపడుతుండేవారు. ఎంచేతనంటే ఫ్లోర్‌లో కాకుండా బయటనటిస్తే ముఖాలు దెబ్బతింటాయన్న అభిప్రాయం హీరోల్లో వుండేది.

నిజానికి ఫ్లోర్‌లో వేసిన సెట్‌కన్నా అందమైన ప్రకృతిలో తీస్తే ఎంతో మనోహరంగా వుంటుంది. నా వరకు నేను ఔట్‌డోర్‌లకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవాడిని. మొదట్లో పాటలను ఔట్‌డోర్‌లో తీసుండేవారు. ఆ తరువాత పూర్తిచిత్రాలనే తీయడం ప్రారంభించారనుకోండి.


అయితే, ఒక్క విషయం చెప్తాను. ఔట్‌డోర్‌లో ఎన్ని సౌకర్యాలున్నాయో కొన్ని అసౌకర్యాలూ వున్నాయి. అలాగే ఫ్లోర్‌లో సౌకర్యాలు వున్నా ప్రకృతి సహజమైన అందాల్ని



గిరిజనుల అభివృద్ధికి మీరూ భాగస్వాములు కండి



గిరిజన మహిళలకు వైద్య సేవలను అందిస్తున్న మజిళా డాక్టర్ల బృందం



ప్రకృతితో సహజీవనం ఆదిమ గిరిజనుడు, కొండరెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఖమ్మం జిల్లా భద్రాచలంసమీకృతగిరిజనాభివృద్ధి సంస్థ అతి పెద్దది. భద్రాచలం ఏజన్సీ ప్రాంతములో 31 మండలాల్లో సుమారు 5.49 లక్షల గిరిజనులు 2050 మారుమూల గిరిజన గ్రామములలో నివసిస్తున్నారు. వీరిలో కోయలు 2.31 లక్షలు, కొండరెడ్లు 10 వేలు, లంబాడీలు 1.90 లక్షలు కలరు. వీరి అభివృద్ధికి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం కృషిచేయుచున్నది.

గిరిజనులను సమాజములో భాగస్వాములను చేయుటలో
ముఖ్యంగా కొండరెడ్లను నాగరిక సమాజములోనికి తోడ్కొని
పోవుటకు సహకరించగలరని... ఇందుకు గిరిజన గ్రామములను
దత్తత తీసుకొని విద్య, వైద్య, సంక్షేమ రంగములలో మీ చేయూతనిచ్చి
గిరిజనులఅభివృద్ధిలో పాలు పంచుకొనుటలో
కలిసి రాగలరని ఆశిస్తూ...



మీ

ప్రవీణ్ ప్రకాష్, ఐ.ఎ.ఎస్.

ప్రాజెక్టు అధికారి, స.గి.అ. సంస్థ

భద్రాచలం



అక్కడ మనం చూపించలేం.

అలాగే పాటలకు నృత్యాలు 1960 తరువాత ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. అంతకు ముందు పాటకు హావభావాలు, చిన్న కదలికలు తప్ప స్టెప్స్ అనేవి లేవు. నిజం చెప్పాలంటే అలాంటి నృత్యాలు నాతోనే ప్రారంభమయ్యాయి. పాటలో వున్న రిథిమ్‌కు అనుగుణంగా స్టెప్స్‌ను కంపోజ్ చేసేవారు. అలాంటి నృత్యాలు ప్రజాదరణ పొందాయి.

'భార్యాభర్తలు' చిత్రంలో

'జోరుగా హుషారుగా

షికారు పోదమా -

హాయి హాయిగా తీయ తీయగా - జోరుగా'

ఆ తరువాత కులగోత్రాలు, ఇద్దరు మిత్రులు చిత్రాలలోకూడా ఇలాంటి నృత్యాలే పెట్టడం జరిగింది. ఆ తరువాత ఆ నృత్యాలే 1970లో వచ్చిన 'దసరా బుల్లోడు' చిత్రంలో స్టెప్స్‌గా రూపాంతరం చెందాయని చెప్పవచ్చు. నా నృత్యానికి ప్రేరణ జానపదమే.

అయితే ఇవ్వాళ పాటకి నృత్యానికి సంబంధం వుండటంలేదు. పాట దారి పాటదే - నృత్యందారి నృత్యానిదే. ఇప్పుడు స్టెప్స్‌మీద పాశ్చాత్య సంగీత ప్రభావం వుందని చెప్పవచ్చు. అలా అని ఆ స్టెప్స్ వేయడం సులభమని కాదు. కాకపోతే, పాట భావానికి స్టెప్స్‌కి అస్సలు సంబంధం వుండటంలేదు. దాని గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు కూడాను.

ఒకప్పుడు పాత్ర ఔచిత్యం గురించి నిర్మాత, దర్శకులు బాగా ఆలోచించేవారు - అలాగ మౌల్డ్ చేసేవారు. అలాగే రచయితలుకూడా పాత్రోచితమైన డైలాగ్‌లు రాసేవారు. కానీ, ఇవ్వాళ దీనిమీద అంతగా శ్రద్ధ వుండటంలేదేమో అన్పిస్తుంది. పాత్రల రూపకల్పనలో దర్శకులకు ఎంతటి ప్రాధాన్యత వుందో, అలాగే పాత్ర పోషించేటప్పుడు ఆ పాత్రకు సమతూకాన్ని పాటించడంలో కూడా దర్శకునికి అంతే ప్రాధాన్యత వుంది. కారణం నటుడు అన్నవాడు భావావేశంతో ఆ పాత్ర ఔచిత్యానికి భంగం కలిగించవచ్చు - లేదా పరిధులను దాటవచ్చు. అప్పుడు కంట్రోల్ చేయగలిగినవాడు దర్శకుడే.

అప్పటికి ఇప్పటికి దర్శకునికి ఆ బాధ్యత తప్పనిసరి. మనకి మొదటనుంచి అనుభవజ్ఞులైన దర్శకులు వుండటం మన అదృష్టం.

మొదట్లో చదువుకున్నవారు, అవగాహన కలిగినవారు, సమాజంపట్ల బాధ్యత వున్నవారు దర్శకులుగా వచ్చారు. అయితే, చదువు లేకపోయినా క్రియేటివిటీ, తపన వుంటే చాలు - చక్కటి చిత్రాలను అందించవచ్చునని నిరూపించిన దర్శకులు ఎందరో వున్నారు.


ఆ రోజుల్లో వందేమాతరం, సుమంగళి, మాలపిల్ల, రైతుబిడ్డ, కన్యాశుల్కం లాంటి సంచలన చిత్రాలు వచ్చాయి. అలాంటి చిత్రాలను నిర్మించడం, దర్శకత్వం వహించడం పెద్ద సాహసమనే చెప్పాలి. అయితే అప్పటికీ ఇప్పటికీ అలాంటి ప్రయోగ; ప్రయోజనాత్మక చిత్రాలు మనకు వస్తూనే వున్నాయి.


ఆనాటి నటీనటులకు లౌకిక ప్రపంచ అవగాహన తక్కువ వుంటే ఈనాటి నటీనటులకు అది పుట్టుకతోనే వస్తుంది. కారణం ప్రపంచం సాంకేతికంగా అభివృద్ధిచెందడం అనండి, లేదా తరాలలో వచ్చిన మార్పు అయినా అనుకోండి.

నేటి తరంలో సమర్థులైన నటీనటులు చాలామందే వున్నారు. అయితే, వారి ప్రతిభను చాటే పాత్రలు పడటంలేదేమో అన్పిస్తోంది. ఎందుకంటే మంచి పాత్ర వస్తేనే ఆ నటీనటులు పదికాలాలపాటు ప్రేక్షకులకు గుర్తుండేది.

ఏది ఏమైనా మన తెలుగుచిత్రరంగం ఈ 68 సంవత్సరాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించి అగ్రగామిగా వుందని చెప్పవచ్చు. మన నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు ఎవరి తీసిపోయినవారు కాదు. ఒకరకంగా చెప్పాలంటే కొన్ని విషయాలలో మిగతా భాషలవారికి ఆదర్శంగా నిలిచినవారే. ■




HAPPY HOME
Could be Yours
200 acres of Natural Splendour.
2 Km long Creek.
A pristine Natural Spring.
Happy Estates Pvt Ltd.,
6-2-47, Yeturu Towers, A.C. Guards, Hyderabad - 4.
LIAISON OFFICE : 201, Chenoy Trade Centre, Parklane, Secunderabad - 3. Ph : 7845528.
Call : 3303481, 3308520, 3300997 Mobile : 98 480 36736
LA JOIE
A Habitat for the Heart
Apple



రాజీ పడని సైనికుడు

- వి. మధుసూధనరావు



స్వర్గీయ ఎన్.టి. రామారావు మహానటుడే కాదు; గొప్ప రాజకీయ నాయకుడు కూడాను. తెలుగు సినిమాకు గుర్తింపు, గౌరవాన్ని తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనదే. తెలుగు సినిమాకు రెండు కళ్లు ఎన్.టి.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కారణం వాళ్లు పాటించిన క్రమశిక్షణ, వారు చేసిన పాత్రలు- వారు వేసిన మార్గం.



1942, 44 మధ్యన ఆంధ్ర నాటక పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో నాటకాలు జరుగుతున్నాయి. ప్రజా నాట్యమండలి తరపున మేము, నేషనల్ ఆర్ట్ థియేటర్స్ తరపున ఎన్.టి.ఆర్. ఆ పోటీలలో పాల్గొన్నాము.

అప్పుడు ఎన్.టి.ఆర్. 'చేసిన పాపం' అన్న నాటకం వేసినట్టు గుర్తు. ఆ నాటకంలో పౌరాణిక పాత్రలో కన్పించారు. ఎంతో అందంగా వున్నాడు, ఎంతో బాగా అభినయిస్తున్నాడు? ఎవరీతను అనుకున్నాము. ఆ నాటకం అయిపోయిన తరువాత వారితో పరిచయమైంది.


ఆయన సినిమా రంగానికి వెళ్లిపోయిన తరువాత వారు ధరించిన పాత్రలను నేను నాటక రంగంపై ప్రదర్శించాను.

మద్రాసుకు నేను వెళ్లిన కొత్తలో ఎన్.టి. రామారావు, తాతినేని ప్రకాశరావు ప్రక్క ప్రక్కనే వుండేవారు. ప్రకాశరావుగారి దగ్గర అసిస్టెంట్ దర్శకుడుగా నేను చేశాను. వారి దర్శకత్వంలో నిర్మించిన 'జయం మనదే' చిత్రంలో ఎన్.టి. రామారావు కథానాయకుడుగా నటించారు. ఆ చిత్రానికి నేను పని చేశాను. అలా అలా రామారావుగారికి నేను ఎంతో దగ్గరయ్యాను.

నా దర్శకత్వంలో వారు నటించిన తొలి చిత్రం 'గుడిగంటలు'. 1964వ సంవత్సరంలో ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డును ఇచ్చింది. ఈ చిత్రంలో ఆయన ప్రదర్శించిన నటన చిరస్మరణీయమైనది. విశేషం ఏమంటే ఈ చిత్రంలో యాంటీ హీరో పాత్ర ధరించాడు. నిజంగా ఆ పాత్ర మెప్పించడం చాలా కష్టం.

అందులోనే- 'జన్మమెత్తితిరా- అనుభవించితిరా' అన్నపాట ఇప్పటికీ మనం వింటూనే వుంటాము. పాత్రలో తాదాత్మ్యం చెంది నటించడం ఆయనకే చెల్లునేమో అన్పిస్తుంది.

ఆయన ఏ పాత్ర ధరించినా - ఆ పాత్రను క్షుణ్ణంగా అర్థం చేసుకుని నటించేవారు. ఇంకో



విషయం ఏమంటే పాత్ర స్వరూప స్వభావాలను బట్టి ఆయన మానసికంగానే కాదు శారీరకంగా కూడా ఆ పాత్రలో ఇమడటానికి ప్రయత్నించేవారు. ఉదాహరణకు భీముడు పాత్ర వుందనుకోండి- బాగా తిని కండలు పెంచేవారు. అదే పేదవాడి పాత్ర ధరించాలనుకున్నప్పుడు - తిండి మానివేసి బక్కగా కన్పించటానికి ప్రయత్నించేవారు. ఆ తర్వాత నా దర్శకత్వంలోనే ఆయన 'రక్త సంబంధం' చిత్రం చేశారు. అన్నా చెల్లెళ్ల అనురాగానికి అప్పటికి ఇప్పటికి అద్దం పట్టిన చిత్రమది. ఆ చిత్రానికి ముందు ఆయన ఎక్కువగా పౌరాణిక, జానపద చిత్రాలలో నటించారు. ఆ ముద్ర ఆయన మీద ఎక్కువగా వుండేదని అనేవారు. అలాంటి సందర్భంలో 'రక్త సంబంధం' చిత్రం వచ్చింది. రామారావు ఎలా చేస్తాడో చూద్దాం అని చాలా మంది ఎదురు చూశారు. అందరి అంచనాలను ఆయన తల క్రిందులు చేశారు. ఆ చిత్రానికి కూడా అవార్డు వచ్చింది.

ఆ చిత్రానికి చాలా గొప్ప ట్రీట్‌మెంట్ కుదిరింది. అదే ఆ చిత్రం విజయానికి దోహదం చేసిందని చెప్పాలి.

నాకింకా బాగా గుర్తుంది, ఆ చిత్రం



క్లయిమాక్స్‌లో ఎన్.టి.ఆర్. గుడ్డివాడు కావడం, పెరిగిన జుత్తు, గడ్డం, చిరిగిన బట్టలతో చావుకు దగ్గరైన ఘట్టం. వేసవికాలంతో షూటింగ్ చేస్తున్నాము. ఫ్లోర్‌లో ఫ్యాన్ లేకుండా వుండటం ఎంత కష్టమో నేను చెప్పనక్కరలేదు. అయితే ఆయన ఒకమూలన ఒదిగిపోయి మౌనంగా కూర్చున్నారు. ఫ్యాన్ కూడా వద్దన్నారు. దగ్గరకు వెళ్లి మాట్లాడటానికే భయం అన్పించేది. అలా ఏకాగ్రతతో పాత్రలో లీనమై నటించిన రామారావు ఇప్పటికీ నా కళ్లముందు కదలాడుతున్నారు.

క్రమశిక్షణ కలిగిన సైనికుడుగా సినిమా రంగంలో ముందుకు పోతూ సాటి వారిని కూడా అదే మార్గాన పయనించేలా చేసిన ఎన్.టి. రామారావు నిజంగా నా దృష్టిలో మార్గ దర్శకుడే.

ఆయనలో ఎంత కృషి వుందో, ఎంత పట్టుదల వుందో నేను స్వయంగా చూశాను.

అంతేకాదు రాష్ట్రంలోని ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా, నష్టం సంభవించినా నేనున్నానని ముందుకొచ్చేవారు. రాయలసీమలో కరువు తాండవించినపుడు వారిని ఆదుకోవడానికి నడుం కట్టి సినిమా వారితో సాంస్కృతిక కార్యక్రమాలు వేయించారు. ఆ డబ్బును బాధితులకు అందచేశారు. ఆ కార్యక్రమాలలో నా భార్య సరోజిని కూడా పాల్గొన్నది. అప్పుడు మా పాపకు ఆరోగ్యం బాగా లేకపోయినా సాంస్కృతిక కార్యక్రమాలకు వెళ్లవలసిందిగా నేను ఆమెను ఒప్పించి పంపాను.

అలాగే వరదలు తాండవించినపుడు ఎన్.టి.ఆర్., ఎయన్నార్ నాయకత్వంలో విరాళాలు వసూలు చేసి బాధితులకు అందజేసేవాళ్లం. నటుడుగా ప్రజలను వినోద పరచడమే కాదు, అవసరమైతే ఆదుకుంటామని కూడా ఆయన నిరూపించారు.

ఆయన నటుడుగా ఎంతో ఇమేజ్ సంపాదించుకున్నా దర్శకుని దగ్గర ఎంతో ఒదిగి వుండిపోయేవారు. ఎన్ని టేకులు కావాలన్నా చేసేవారు. దర్శకుని గౌరవించడం ఆయనకు బాగా తెలుసు. సినిమా రంగంలో తిరుగులేని నటుడుగా వున్న ఆయన రాజకీయ రంగంలో ప్రవేశించి అతి తక్కువ కాలంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం అనితర సాధ్యం.

ఆయన నటుడుగా వుండగా వచ్చిన 'విశ్వ విఖ్యాత నట సార్వభౌమ' బిరుదును. రాజకీయ రంగంలోకి వచ్చి సార్థకం చేసుకున్నారు.

నిర్మాత క్షేమాన్ని సదా కాంక్షించేవారు. నిర్మాత పచ్చగా వుంటేనే చిత్ర రంగం కళకళలాడేది అనేవారాయన.

అలాగే ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపును, గౌరవాన్ని తీసుకొచ్చిన నాయకుడుగా చరిత్రలో మిగిలిపోతారని చెప్పడంతో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఆయన పోషించిన పాత్రలు వున్నంతకాలం ఆయన చిరంజీవిగానే మిగిలిపోతారు. ■

■ **నా దర్శకత్వంలో వారు నటించిన తొలి చిత్రం 'గుడిగంటలు'. 1964వ సంవత్సరంలో ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డును ఇచ్చింది. ఈ చిత్రంలో ఆయన ప్రదర్శించిన నటన చిరస్మరణీయమైనది. విశేషం ఏమంటే ఈ చిత్రంలో యాంటీ హీరో పాత్ర ధరించాడు. నిజంగా ఆ పాత్ర మెప్పించడం చాలా కష్టం.**

నట, రాజకీయ సార్వభౌముడు



దాసరి నారాయణరావు

స్వర్గీయ ఎన్.టి. రామారావును విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు అని సంబోధించినప్పుడు చిత్రపరిశ్రమలోనివారు విశ్వం అంటే ఆంధ్రప్రదేశా? అని నవ్విన సందర్భాలు నాకు తెలుసు. అయితే, ఆ మహానటుని గురించి బి.బి.సి. ప్రత్యేక వార్తల్ని ప్రసారం చేసింది. న్యూయార్క్ టైమ్స్ ప్రత్యేక కథనాల్ని ప్రచురించింది. విశ్వం అంటే ఆంధ్రప్రదేశ్ కాదని ఆయన నిరూపించారని ఇప్పటికైనా అలా నవ్వినవారు ఒప్పుకుంటారను కుంటాను.

ఎన్.టి.ఆర్. ప్రపంచంలోనే ఒక అపురూపమైన వ్యక్తిత్వాన్ని, గుర్తింపును పొందిన మొదటి తెలుగువాడు అని చెప్పక తప్పదు. ఎన్.టి.ఆర్. రాజకీయ రంగంలోకి రాకముందు తెలుగువాడికి మదరాసి, లేక దక్షిణాదివాడు అనే ముద్ర వుండేది. దానిని పోగొట్టి తెలుగువాడికి గౌరవాన్ని, గుర్తింపును తీసుకొచ్చిన ఘనత నిస్సందేహంగా ఆయనదే. నటుడుగా ఆయన గొప్పతనాన్ని చెప్పాలంటే - ఆయన పోషించిన రావణాసురుడు, దుర్యోధనుడు, యముడు లాంటి ప్రతి నాయక పాత్రల గురించి చెప్పుకోవాలి. వాటికి ఉదాత్తతను కల్పించి పురాణాలను మార్చి ఒప్పించిన మహానటుడాయన. క్రమశిక్షణకు, కృషికి, దీక్షకు ఎన్.టి. రామారావును మారుపేరుగా పేర్కొనవలసివుంది. నిరంతరం ఆయన కృషీవలుడే. ప్రజానటుడుగా పేరుతెచ్చుకున్న ఎన్.టి. రామారావు ప్రజలు ఎప్పుడు ఆపదలో వున్నా, విపత్కర పరిస్థితులలో వున్నా ముందుకొచ్చి ఆ పన్నులను ఆదుకున్న మానవతామూర్తి. అలా ఆదుకోవడం కళాకారుల బాధ్యత అని గుర్తుచేశారు. ఎప్పుడు ఏ సందర్భంలోనైనా తన సహాయం అవసరమనుకుంటే ముందుండి నాయకత్వం వహించేవారు. నాకింకా బాగా గుర్తుంది. సర్దార్ పాపారాయుడు చిత్రం షూటింగ్ సమయంలో ఆయనలో వచ్చిన మార్పు. ఆయన ఆ చిత్రంలో అల్లూరి సీతారామరాజు పాత్రను ధరించారు. ఆ పాత్ర పోషణ సమయంలో ఆయన మనసు ప్రజాసేవవైపు మొగ్గింది. తనను ఇంత స్థితికి తీసుకొచ్చిన తెలుగు ప్రజానీకానికి సేవ చెయ్యాలనే నిర్ణయం తీసుకోవడానికి అప్పుడే బీజాలు పడ్డాయని చెప్పవచ్చు.

రాజకీయ రంగంలోకి కొదమసింహంలా, బొబ్బిలి పులిలా దుమికిన ఎన్.టి.రామారావు తొమ్మిది నెలలకాలంలో సుడిగాలిలా ఆంధ్రప్రదేశ్ అంతటా పర్యటించి - అధికారంలోకి వచ్చిన విషయాన్ని నేను ఇప్పుడు గుర్తుచెయ్యాల్సిన అవసరంలేదు. అలా ఆయన ప్రపంచం దృష్టిలోకి వచ్చారు. ఎన్.టి.ఆర్‌కి అహం వుంది, దాని పేరు ఆత్మగౌరవం. ఆయనకి కోపం వుంది, దానిపేరు ప్రక్షాళన. ఆయనకి ఆవేశం వుంది, దానిపేరు చైతన్యం. ఆయనకి పట్టుదల వుంది, దానికి తార్కాణం మూడుసార్లు ముఖ్యమంత్రి కావడం.

ఆయన మాట ఒక శ్లోకం. ఆయన పర్యటన ఒక దుమారం. ఆయన నిర్ణయాలు ఒక సంచలనం. ఆయన ఆలోచనలు విప్లవాలు. ఆయన ప్రతిచర్య ఒక ప్రయోగం. అందుకే ఆయన విశ్వవిఖ్యాత నట రాజకీయ సార్వభౌముడు. ■

ఆయన మార్గం అనితర సాధ్యం

కె. రాఘవేంద్రరావు

నటుడుగా, నిర్మాతగా, దర్శకుడుగా, స్టూడియో అధినేతగా ఎన్.టి.రామారావు అవలంబించిన మార్గం అనితర సాధ్యం - అది భావితరాలకు ఆచరణీయం.

ఆయనతో నేను చేసిన చిత్రాలు అవి సాధించిన రికార్డుల గురించి నేను ప్రస్తావించదలుచుకోలేదు. సినిమా రంగంలో ఆయన నిర్దేశించిన క్రమశిక్షణ - ఆయన పాటించిన నియమాలు - ఈ తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఆయన ఊటీలాంటి చలి ప్రదేశంలోకూడా మేకప్ వేసుకొని ఏడు గంటలకు రెడీ అయి వచ్చేవారు. యూనిట్‌లోని వారందరూ అంతకు ముందే లొకేషన్‌లో వుండాల్సి వచ్చేది. టైమ్‌ను పాటించడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. ఆయన లొకేషన్‌లో వుంటే ఒక పులి, ఒక సింహం వున్నట్టుగా భావించేవారు. కాకపోతే అది భయంతో కాదు, గౌరవంతో, అభిమానంతో.

అంతేకాదు ఆయన సెట్‌లోకి వచ్చిన తరువాత మేకప్‌లో వుంటే - ఆ పాత్ర మూడ్‌లో వుండేవారు. అలాగే పాత్రను అర్థం చేసుకొని తదనుగుణంగా నటించడం ఆయనకు తెలుసు.

కొన్ని పాత్రలలో ఆవహించి నటిస్తున్నారా అన్పించేది. ఆయన నటన ఎందరికో స్ఫూర్తినిచ్చేది. అలాగే సీరియస్ పాత్రలను ఎంతో గంభీరంగా చేసేవారు - సరదాగా వుండే వేషాలను హుషారుగా చేసేవారు.

దర్శకునికి ఆయన ఇచ్చే విలువ గురించి నేను ప్రస్తావించదలుచుకున్నాను. ఆయన దర్శకుడయి ఉండికూడా ఎక్కడా ఏ సందర్భంలోనూ జోక్యం చేసుకొనేవారుకాదు. దర్శకుడు ఏ రకంగా కావాలంటే ఆ రకంగా నటించేవారు.

అలాగే షూటింగ్ టైమ్‌లో వేస్టేజీని సహించేవారుకాదు. నిర్మాత ఎవరైనాసరే, వేస్టు చేయకూడదు అనేవారు. సినిమా రంగంలోనైనా, జీవితంలోనైనా క్రమశిక్షణ అవసరం అనేవారు. ఆయన ఆచరించి చూపేవారు.

ఆయనతో ఆచితూచి మాట్లాడవలసివచ్చేది. ఒక మహానటునికి ఉండవలసిన పరిపూర్ణ లక్షణాలు అన్నీ ఆయనలో వున్నాయని చెప్పవచ్చు. డైలాగ్‌ను పలకడంతో, హావభావాలను ప్రదర్శించడంలో ఆయనకు సాటి మరెవ్వరూ రారేమో అన్పిస్తుంది.

వృత్తిని దైవంగా నమ్మేవారు కాబట్టే ప్రేక్షకులను ఆయన దైవ స్వరూపులనేవారు. ఆ దైవాలే ఆయన్ని ఆంధ్రదేశానికి ముఖ్యమంత్రిని చేశారు.

తెలుగు భాషకు, తెలుగు దేశానికి, తెలుగు సినిమాకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం - తెలుగువారంతా గర్వించ తగ్గమహనీయ వ్యక్తి ఎన్.టి.రామారావు. ■



దేవుడా ఉన్నావా ?
ఉంటే నువ్వే కాపాడాలి !

- కె. జగ్గయ్య



ఆదిలో ఓ ప్రేక్షకుడుగా సినిమాల గురించి తెలుసు నాకు. 1935-1951 మధ్య చాలా మంచి సినిమాలు వచ్చాయి. నేను 1951లో మద్రాస్ వచ్చాను. దేశానికి స్వతంత్రం రాక మునుపు ఓ ఆశయం, ఆదర్శం చిత్ర నిర్మాణంలో ఉండేవి. సంఘ సంస్కరణాభిలాష కనిపించేది. కళారూపంలో ప్రచారం జరిగేది. సంఘ సంస్కర్తల ప్రేరణ చిత్రసీమకు వచ్చింది.

35-40 మధ్యకాలంలో ఇటువంటి సంస్కరణాభి లాషతో వచ్చిన చిత్రమే 'మాలపిల్ల' . వీరేశలింగంగారి ప్రేరణతో వచ్చిన చిత్రం 'మళ్లీ పెళ్లి'. జమీందారీ వ్యతిరేకోద్యమ స్ఫూర్తిగా రూపొందిన సంచలన చిత్రం 'రైతుబిడ్డ'. గూడవల్లి రామబ్రహ్మం, వై.వి.రావు, తాపీ ధర్మారావు, గోపీచంద్, వంటి విద్యాధికులు - కమిటెడ్ రైటర్స్ అనిపించుకున్న బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, సముద్రాల రాఘవాచార్యులు, చలం, వంటి వారంతా ఈ రంగానికి వచ్చారు. నిజజీవితంలో మాట్లాడుకున్నంత సహజత్వం సాగేది. సంభాషణల్లో క్లుప్తత ఉండేది. త్యాగయ్య డైలాగుల్లో సహజత్వం ఎంతగా ఉందో చూడండి. ఇపుడు పేజీ డైలాగు లుంటే గాని 'ఫోర్స్' రాదనే నమ్మకం వచ్చింది.

హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ నాటకాలు చూడండి. పాలవాడి చేత కమ్యూనిజం మాట్లాడిస్తాడు. రైటర్ ప్రాధాన్యత చూస్తాడే గాని, ఆ పాత్ర ఔచిత్యం గురించి ఆలోచించడు హరీన్. చిన్న డైలాగ్ చాలు. సూటిగా, ధాటిగా, అర్థవంతంగా, నేటివిటీ కలిగి ఉంటే అది గుండెల్లో సూటిగా గుచ్చుకోగలుగుతుంది. ఇంగ్లీషులో దీన్నే 'సింటాక్స్' అంటారు. మనకు ఈ ఇంగ్లీషు భాష ప్రభావం ఆలోచనల మీదకు దండెత్తి వచ్చింది. ఇంగ్లీషులో ఆలోచించి, తెలుగులో డైలాగు వ్రాస్తున్నాం. పల్లె-పట్నం డైలాగుల వైవిధ్యం - దేశకాల పరిస్థితుల దృష్టి కలిగి ఉండడం రచయితలు మరచిపోయి కేవలం వినోదం కోసమే రచనలు సాగించే తీరు వచ్చింది. పైగా రానురాను వీటిమీద రాజకీయ, సాంఘిక ప్రభావం డామినేట్ చేస్తూ విరుచుకుపడింది. 60-70 మధ్య చిత్రాల్లో తత్వం మారింది. స్వతంత్రం వచ్చాక, ప్రజల కోరికలు పెరిగాయి. మధ్యతరగతి ప్రజల్లో ఈ ప్రభావం శృతి మించి కనిపించింది.

భారత రాజకీయాల్లో గాంధీజీ ప్రవేశించడంతో ఉద్యమ రూపాలు మారి ఊరూరా ఆదర్శవాదం ప్రాకేసింది. సామాన్య ప్రజల్లో స్వాతంత్ర్య పోరాటోద్రేకం పెల్లుబికింది. మధ్యతరగతి, సామాన్య ప్రజల్లో, సాంఘిక, రాజకీయ మార్పులు చోటు చేసుకున్నాయి. మన దేశం వ్యవసాయ ప్రధాన దేశం. భూస్వామ్య వ్యవస్థ పల్లెల్లో ఉండేది. ఊరికి రైతు ప్రధానం. వారిని ఆలంబనం చేసుకుని ఎన్నో చేతివృత్తుల వాళ్లు జీవిస్తూండేవారు. ఆత్మసంతృప్తితో సహజీవనం సాగిస్తూండే ప్రజలు - సమిష్టి కుటుంబ జీవితాలు - ఆనాటి ప్రముఖ విషయాలు. సెంటిమెంట్స్ హెచ్చు. అనుబంధాలు, అనురాగాలు మరీ ప్రధానంగా ఉండేవి, ఆప్యాయతలు హెచ్చు. పల్లెల్లోని శ్రామిక వర్గం, పట్నాల్లోని ఫాక్టరీ కార్మికులువంటివారు గాదు. పాలేరుకైనా, జీతగాడికైనా, పల్లెలో తండ్రి వంటివాడు ఆ కామందే! వారి మధ్య అనుబంధం అలాగే సాగేది. మనిషికి - మనిషికి - ఆ ఇంటి గొడ్డుకి - గూడా ఒకే ప్రేమాభి మానం సెంటిమెంట్, ఉండేవి. అందుకే ఆనాటి సినిమాల్లో ఈ సెంటిమెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చేవారు. జానపదాలు, పౌరాణికాలు, సాంఘిక చిత్రాలు రావడం పెరిగింది. బెంగాల్ నవలా రచయిత శరత్ నవలలు తెలుగు చిత్రాలుగా రావడం మొదలయింది. అవన్నీ గ్రామాలకు, గ్రామ జీవనానికి, మన పాత సంప్రదాయాలకు, భారతీయతకు ప్రతీకగా ఉండేవి. బస్తీ జీవితమంటేనే అదో మోసం, దగా అనేలా కృత్రిమ జీవితం అన్నట్లుగా చిత్రాల్లో చూపేవారు. మనుష్యులు, వారి మనస్సులు ఎంతో నిర్మలంగా ఉండే పల్లెవాసుల కథలు గుండెలకు హత్తుకు పోయేవి. పల్లెల్లో కులాల పట్టింపులుండేవిగావు. మూఢాచారాలు ఉండేవి. హ్యూమన్ రిలేషన్‌షిప్ ఉండేది. బేసిక్‌గా మానవీయత ఉండేది. ఆనాటి సినిమాల్లో ఇవన్నీ ప్రతిబింబించేవి. అందుకే ఆ సినిమాలు ఇప్పటికీ ఎంతో గొప్పగా చూస్తూ ఉంటాం. కన్నీరు పెట్టకుండా ఆ చిత్రాలు చూడలేం. బలమైన పాత్రలు, కథ, చిత్రంలో నటనతీరు, అన్నీ అంత గొప్పగా ఉండేవి. సంగీత సాహిత్య విలువల్ని సమపాళ్లల్లో రంగరించి చూపిన గొప్ప చిత్రాలు వచ్చాయి ఆనాడు.

స్వతంత్రం వచ్చాక, అంతకు ముందున్న 'పొంగు' జనంలో చల్లారిపోయింది. మనం

హావభావాలతో కామెడీ పోయింది. నడుం మీద తన్నడం కామెడీగా వచ్చింది. టెక్నికల్‌గా ఎంత ఎత్తుకు ఎదిగిపోతున్నామో - కథాపరంగా అంత క్రిందికి దిగజారిపోతున్నాం. టెక్నికల్ వ్యాల్యూస్ మీడియా, మంచికైనా, దరిద్రానికైనా ఉపయోగించ వచ్చునేది ఋజువు చేస్తున్నాయి. ఈనాటి చిత్రాలు. రేప్స్, మర్డర్స్, రోబరీస్, ఇవీ మన కథలు !

అనుకున్న తీరులో, మనం ఎన్నుకున్న ప్రభుత్వం ఏంచేసినా, తృప్తి కలగదు. విద్య విస్తరిల్లింది. చదువుతోబాటు నిరుద్యోగం పెరిగింది. మంచితోబాటు వైఫల్యాలు పెరుగుతూ వచ్చాయి. దానితో ప్రజల్లో నైరాశ్యం తలెత్తింది. ఫ్రస్టేషన్, నిస్పృహ, నిస్తేజం, నిరాశ వచ్చాయి. పట్నాల్లో పరిశ్రమలు పెరిగాయి. వర్కింగ్ క్లాస్ పెరిగింది. వ్యవసాయ కార్మికులకంటె వీరిలో తీవ్రత రెట్టింపయింది. పల్లెల్లో లాండ్ రిఫార్మ్స్ రావడం మంచిదే! కాని మన ప్రభుత్వం మాత్రం దాన్ని సక్రమంగా అమలు చేయలేకపోయింది. అదీ మన దురదృష్టం. ఇప్పటికీ ఆ సమస్య అస్తవ్యస్థంగానే మిగిలి పోయింది. జరగవలసిన లాభం కంటె జరగకూడని నష్టం ఎక్కువగా జరిగిపోయింది. దానితో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. అసహనం వలన ఆగ్రహాలు తలెత్తాయి. కోపతాపాలు పెరిగే సరికి పల్లె జీవితం అతలాకుతలమైపోయింది. ఉద్యోగాల వేటలో యువత ఊరొదిలి పోవడం మొదలయింది. భూమి లేని వాళ్లు - భూమి పోగొట్టుకున్నవారు, ఊరొదిలి వెళ్లిపోయేవారు. పట్నాలు చేరి రిక్షాలు లాగి బ్రతకాలని వలస వచ్చేవారు పెరిగిపోయారు. దానితో సొసైటీలోనే పెద్ద మార్పు వచ్చేసింది.

సమిష్టి కుటుంబ వ్యవస్థ ధ్వంసమయింది. సెంటిమెంట్స్ గాలికెగిరిపోయాయి. భార్యాభర్త చిన్న కుటుంబాలుగా విడిపోయారు. స్వార్థ చింతన పెరిగి పోయింది. బస్తీ జీవితంలో ఈ మార్పు, తత్వం, మరింత స్పష్టంగా కనిపించడం మొదలయింది. దానితో సినిమాల స్వరూపం కూడా మారిపోయింది.

పల్లెను గ్లోరిఫై చేయడం పోయింది. పట్నాన్ని పట్టుకున్నాం. బాగా డబ్బున్న వాళ్ల మధ్య - కార్మికుల మధ్య అంతరాలు చూపే సాంఘిక చిత్రాలు తీసేవారు, వ్రాసేవారు, నిజానికి సమస్యలపై శాస్త్రీయమైన అవగాహన లేదు, ఈ సంఘర్షణకు సశాస్త్రీయమైన నిష్కృతిని విశ్లేషించి చూపగల పరిజ్ఞానం లేకుండా పోయింది.

ఈ రెండు వర్గాల మధ్య సంఘర్షణ చూపితే చాలు, పిక్చర్ సక్సెస్ అవుతుంది అనుకున్నారు. అందుకే నినాదాలు, ఫైట్స్, స్టంట్స్ పెడుతున్నారు. డబ్బున్న వాళ్లను విలన్లుగా చిత్రీకరిస్తున్నారు. ఒక్కడు పదిమందిని చావబాదేస్తాడు. తనకే మాత్రం దెబ్బలు తగలవు. డబ్బున్న వాడి కూతుర్నే ప్రేమిస్తాడు. అద్దాల మేడ వద్దంటాడు హీరో. తాటాకుల గుడిసె చాలంటుంది హీరోయిన్ అది నిజమా ? సహజమా?



సమిష్టి కుటుంబ వ్యవస్థ ధ్వంసమయింది. సెంటిమెంట్స్ గాలికెగిరిపోయాయి. భార్యాభర్త చిన్న కుటుంబాలుగా విడిపోయారు. స్వార్థ చింతన పెరిగి పోయింది. బస్తీ జీవితంలో ఈ మార్పు, తత్వం, మరింత స్పష్టంగా కనిపించడం మొదలయింది. దానితో సినిమాల స్వరూపం గూడా మారిపోయింది.

జరుగుతుందా? ఆ ఇద్దరి మధ్య 'కల్చరల్ ఇన్ కంపాటబిలిటీ', ఉండదా? 'వాస్తవానికి రిప్రజెంటేటివ్ కానేకాదు ఈ కథల్లో హీరో ! హీరో 'వ్యక్తి ప్రధానంగా' పెరుగుతూ వచ్చాడు. నగర జీవితం - స్మగ్లింగ్, డెన్స్, డాన్సులు, డప్పుల సంగీతం పాప్ మ్యూజిక్ చిందులు వచ్చాయి. 1970 నుంచి జనరేషన్ మారింది. అభిరుచులు మారాయి. స్వతంత్రానికి ముందు వాళ్లు లేరు. తర్వాత వాళ్లూ లేరు. ఈ తర్వాత తరం వారికి దేశం గురించిగాని, సమాజం గురించిగాని, నిజానికేమీ తెలియదు, ఆవేశాలు, చైతన్యం, ఉత్తేజం లేవు వీరిలో. ప్రవాహానికెదురు ఈదగల వారు కనిపించరు. 90 తర్వాత టి.వి.ల ప్రభావం మరింతగా మార్చేసింది జనాన్ని. పూర్వం సెంటిమెంట్ ఉండేది. ఆడవారిని గౌరవంతో చూసేవారు. కాని మార్పులు రావడంతో, మగవారి డామినేషన్ పోవాలనే ఆవేశంతో, స్త్రీలు బరితెగించి ఒళ్లు మరచి కెమేరా ముందు నిలుస్తున్నారు. 90 తర్వాత సినిమాలు స్త్రీలు చూసే స్థితి లేదు. టి.వి. ఛానల్సున్నాయి, ఇంట్లో - వీలును బట్టి - కాలాన్ని వృథా కానీయకుండా - కావలసిన ఛానల్‌లో టి.వి. చూసుకోగలుగుతున్నారు.

సీనియర్ సిటిజన్స్ - చదువుకున్న వాళ్లు - ఆ జనరేషన్‌కు చెందిన వాళ్లు అసహజత్వాన్ని తెరపై చూడలేరు. ఓర్చుకోలేరు. ఇంగ్లీషు సినిమాలు చూడడమే గొప్ప అని భావించేవారు లేరీ కాలంలో. ఇపుడున్న వాళ్లు Angry Teen Age population. ఆడపిల్లల్ని ఏడిపించడం, తమ బాసెస్‌ను చావగొట్టేయడం, సరదాలు ! ఎన్ని పాటలు, ఎన్ని ఫైట్లున్నాయో లెక్కలు వచ్చాయి. సినిమా స్వరూపం ఇలా మారిపోయింది, ఓ కథ ఓ పది ప్రధాన పాత్రలు, వాటికి సహజస్వరూప స్వభావాలు ఉండే కథ నడిపే కాలం ఎపుడో తెర మరుగయింది, రాను రాను ఒకే వ్యక్తి ప్రాధాన్యత వచ్చింది. ఆ హీరోతోనే కథ నడుస్తుంది - అసలు కథంటూ ఉంటే ! - ఇతర పాత్రలు సెట్ ప్రోపర్టీస్‌కు సమానం. టెక్నికల్ ఆకర్షణలు పెరిగిపోయాయి. విదేశాలలో పాటలు చిత్రీకరించామనే గొప్పలు చెబుతూ ఫిజికల్ ఎట్రాక్షన్ కోసం కథానాయికను కళ్ల ముందు నిలబెట్టి - పరుగులు దీయించి, రకరకాల భంగిమలు కసరత్తులు చేయిస్తున్నారు. ఎక్కడా మనకు "సోల్ (ఆత్మ) కనిపించదు. సంభాషణల స్థాయి పోయింది, మర్యాద మట్టికొట్టుకుపోయింది. చవకబారు డైలాగులు వచ్చేశాయి. నిజమైన జీవితాన్ని ప్రతిబింబింప చేసే చిత్రాలు రావడం మానేశాయి. సెన్సార్ ఒప్పుకోదని మానేస్తున్నామంటున్నారు. ఒప్పుకుంటే మరెంత బరితెగించేవారో ! హావభావాలతో కామెడీ పోయింది. నడుం మీద తన్నడం కామెడీగా వచ్చింది. టెక్నికల్‌గా ఎంత ఎత్తుకు ఎదిగిపోతున్నామో - కథాపరంగా అంత క్రిందికి దిగజారిపోతున్నాం. టెక్నికల్ వ్యాల్యూస్ మీడియా, మంచికైనా, దరిద్రానికైనా ఉపయోగించ వచ్చనేది ఋజువు చేస్తున్నాయి. ఈనాటి చిత్రాలు. రేప్స్, మర్డర్స్, రోబరీస్, ఇవీ మన కథలు ! గాడ్ సేవ్ అవర్ ఫిలిం లాండ్. ■

కను రెప్పల చిరు కదలికలో మూతి విరుపులో మెస్మరిజమ్



కొందరిని అదృష్టం వెతుక్కుంటూ వస్తుంది. కొందరు అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళ్ళాలి! కొందరు డాక్టర్ అవాలనుకొని యాక్టర్ అయ్యానంటారు. మరికొందరు... నాకు సినిమాలంటే ఇష్టం లేదు! అనుకోకుండా ఛాన్స్ వచ్చింది! అంటారు-- కానీ! సావిత్రి అలా కాదు! నటిగా స్థిరపడాలనే వేషాలకోసం వెతికింది!... విసుగు లేకుండా తిరిగింది- 1950లో సావిత్రికి హీరోయిన్ ఛాన్స్ వచ్చింది! మురిసిపోయింది. 'సంసారం' చిత్రంలో హీరోయిన్ వేషం! యన్‌టిఆర్... అక్కినేని ఇద్దరూ నటిస్తున్న చిత్రంలో అక్కినేని పక్కన నటించే అవకాశం! తీరా- దర్శకుడు ఎల్.వి. ప్రసాద్. సావిత్రిని చూసి... లాభం లేదు అన్నారు. హీరోయిన్ ఛాన్స్ మరో అమ్మాయికిచ్చి.. ఆమె ఫ్రెండ్స్ గుంపులో నిలబడు.. అన్నారు! అదే ఆమె తొలి చిత్రం! 1949లో కూడా ఇలాగే మంచి అవకాశం వచ్చి పోయింది! చిన్న వేషం వేసింది! 1950లో కూడా అలాగే జరిగింది! కానీ... సావిత్రి నిరాశ పడలేదు! ప్రయత్నం మానలేదు!

1951లో పాతాళభైరవిలో చిన్న నర్తకి వేషం వేసింది!... 1952లో పెళ్ళి చేసి చూడులో కాస్త గుర్తింపు ఉండే వేషం వేసింది! ఆ చిత్రంలో హీరోయిన్ జి. వరలక్ష్మి.

1953లో దేవదాసు చిత్రం సావిత్రి జాతకం మార్చింది. నిజానికి దేవదాసులో పార్వతిగా ముందు బుక్ అయిన తార షావుకారు జానకి- కానీ దేవదాసు చిత్రానికి డబ్బులు అప్పు ఇస్తున్న ఫైనాన్షియర్ సావిత్రిని రికమండ్ చేయడంతో.. జానకిని తీసేశారు-

'అంత మంచి నవలా చిత్రంలో పార్వతిగా నటించే అవకాశం పోయినా.. సావిత్రిలాంటి మహానటి పుట్టే అవకాశం కలిగింది! అదే నా ఆనందం...' అంటారు షావుకారు జానకి.

మళ్ళీ అదేవిధంగా సావిత్రికి మరో ఛాన్స్ వచ్చింది 'మిస్సమ్మ' చిత్రంలో! మిస్సమ్మ చిత్రంలో మొదటి హీరోయిన్ భానుమతి. రెండో హీరోయిన్ సావిత్రి- సినిమా షూటింగ్ కొంత అయిన తర్వాత... భానుమతి వరలక్ష్మి షూటింగ్‌కు ఆలస్యంగా రావడంతో విజయా చక్రపాణిగారికి కోపం వచ్చింది! భానుమతికీ కోపం వచ్చింది!! అప్పుడు

భానుమతి వేషం సావిత్రికి వచ్చి.. సావిత్రి వేషానికి జమునని బుక్ చేశారు చక్రపాణిగారు. ఆ విధంగా... సావిత్రి హీరోయిన్ అయిపోయింది!

దేవదాసులో పార్వతిగా... మిస్సమ్మలో మిస్‌మేరీగా సావిత్రి తిరుగులేని హీరోయిన్ అయిపోయింది- మంచి మంచి వేషాలన్నీ ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి.



అప్పటి వరకూ బిజీగా వున్న తారలు.. భానుమతి.. అంజలీదేవి- ఆ తర్వాత స్థానంలో సావిత్రి నిలబడింది!-

1957లో అటు తోడికోడళ్లు.. ఇటు మాయాబజారు- రెండు చిత్రాల్లో సావిత్రి... ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేసింది-

ఆ తర్వాత వచ్చిన అన్నపూర్ణావారి చిత్రాలకు.. సావిత్రి తిరుగులేని తార అయింది-


నమ్మినబంటు.. వెలుగునీడలు.. మాంగల్యబలం.. మూగమనసులు. గుండమ్మ కథ... డాక్టర్ చక్రవర్తి.... నర్తనశాల.... ఉమ్మడి కుటుంబం... ఎన్నో మహత్తర చిత్రాలు ఆమె నటనా ప్రతిభకు నిదర్శనంగా మిగిలిపోయాయి-.

1968లో సావిత్రి- మహిళామణులతో కలసి 'చిన్నారి పాపలు' అనే చిత్రాన్ని నిర్మించింది. కొన్ని ఇతర చిత్రాలకూ దర్శకత్వం వహించింది.

ఎన్నో తెలుగు చిత్రాలే కాదు.. ఎన్నో తమిళ చిత్రాల్లో కూడా నటించింది! ఆమె దక్షిణ భారతంలోనే సాటిలేని నటీమణి అనిపించుకుంది.

చిన్న కనురెప్పల కదలికతో, అంతకంటే చిన్నదైన మూతి విరుపుతో ఎన్నెన్నో భావాలు పలికించేది సావిత్రి. దేవదాసులో బరువైన సన్నివేశాలైనా, కన్యాశుల్కంలో హాస్య సన్నివేశాలైనా ఆమెకు ఒకటే. అలవోకగా పాత్రల్ని నడిపించడం, తెరమీద కనిపించిన్నంత సేపూ ఆకాశంలో చందమామలా వెలిగిపోవడం ఆమె ప్రత్యేకత. మొదట్లో కొంచెం బొద్దుగా ఉండి ఆ తరువాత బోలెడు లావెక్కినా ఆ లావు మీదకు ఏ మాత్రం దృష్టి పోనివ్వకుండా చేసింది కేవలం ఆమె నటన మాత్రమే. అంతటి లావుతోనూ అన్నేళ్లపాటు హీరోయిన్‌గా కొనసాగడం, ప్రేక్షకుల అభిమానాన్ని పొందడం వేరెవరికీ సాధ్యం కాదు. తెలుగు తెరకు చిరకీర్తి సంపాదించి పెట్టిన అనేక మరపురాని చిత్రాలలో ఆమె నటించింది.

మహానటిగా సావిత్రి అందుకోని సన్మానాలు లేవు! నటనలో అత్యున్నత శిఖరాలు అధిరోహించింది -. జీవితంలో అతి దుర్భరమయిన అధోగతి ఎలా వుంటుందో... అదీ చూసింది!



అయితే- ఆమె ఆఖరి దశలో కూడా కొన్ని చిత్రాల్లో నటించింది. ఆ చిత్రాల్లో గ్లామర్ తగ్గిన ఆ నటిని చూసి భోరున ఏడవని ప్రేక్షకులు లేరు!... ఆమె కష్టాలు పడుతున్న సమయంలో నటించిన దాసరి గోరింటాకు చిత్రంలో ఆమె వేసింది మరపురాని పాత్ర! అలాగే బాలయ్య చిత్రం 'ప్రేమ - పగ'తో ఆమెను చూసి పోల్చుకోలేని ప్రేక్షకులు వున్నారు....

వద్దు! ఏ మహానటికయినా.. మహా నటునికయినా... ఆ కష్టాలు వద్దు! అలాంటి ముగింపు వద్దు!!

సావిత్రి నటనకు.... ప్రతిభకు నిదర్శనంగా ఎన్నో చిత్రాలు వున్నాయి! సావిత్రిని తెలుగు సినిమా రంగమే కాదు... తమిళ సినిమా రంగం కూడా ఇంకా మర్చిపోలేదు! ఇక ముందు కూడా మర్చిపోదు!!

- గీతా సుబ్బారావు




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, యువజన సంక్షేమ శాఖ, నిజామాబాదు
సి.ఎం.ఇ.వై
ముఖ్యమంత్రి యువశక్తి పథకం
నిరుద్యోగ యువతకు వరం
ఈ పథకం ద్వారా లబ్ధి పొందండి
ప్రగతి పథంలో నడవండి
1996-97 లబ్ధిపొందిన గ్రూపులు : 152
లబ్ధి పొందిన విలువ : 1,98,70,190/-
షె.కు: 15, షె.తె: 7, వె.త: 54
ఇతరులు, స్త్రీలు: 71, మైనారిటీలు: 5 గ్రూపులు
1997-98 లబ్ధి పొందవలసిన గ్రూపులు: 622,
అంచనా విలువ : 6.22 కోట్లు
R. VENKATESHAM
Dist. Youth Welfare Officer
Nizamabad.
R.M. GONELA I.A.S.
Dist. Collector
Nizamabad.



Gifting the Nature to you ....
GIRIJAN HONEY
NATFLOC
TOILET SOAPS
RITU NEEM
RITU TURMERIC
MEDICINAL HERBS
SHEEKAKAI POWDER
SOAPNUT POWDER
EXPORT ITEMS
* Rich Caloric natural Food&Blood Purifying Agent
* Skin Care Manufactured by using Natural Oils
* Hair Care-The Natural Way (Free from Chemicals)
* Natural Poly-Electrolite for Water Treatment Plants to remove urbidity upto 3000NTU
* Products for Ayurvedic reparations
* Gumkaraya,NigerSeed,Honey, Turmeric Oil etc.,
For Further Details....
GIRIJAN CO-0PERATIVE CORPORATION LIMITED
VISAKHAPATNAM- 530 017, ANDHRA PRADESH, INDIA
TEL: 539261, 539262, 539463 ::Grams :"GIRIJAN"Fax: +91-891-539245
GIRIJAN-Nature-Fresh when it reaches you
OTS, Laksmi

సినిమాకీ రికార్డుకీ పెళ్లి జరిగి ఆరున్నర దశాబ్దాలైంది



- వి.ఏ.కె. రంగారావు

గ్రామఫోను రికార్డులకూ సినిమా పాటలకూ పడిన ముడి కాస్త ఆలస్యంగానే పడింది. ఆ పడిన ముడి పీటముడి కావటానికి మరో మూణ్ణాలుగు సంవత్సరాలు పట్టింది. ఆ విడని బంధం అప్పటినుంచి ఇప్పటి వరకూ కొనసాగుతూనే ఉంది. గ్రామఫోను రికార్డులు సినిమాల ప్రాచుర్యానికీ, సినిమాలు రికార్డుల అమ్మకానికీ పరస్పరం భార్యాభర్తల్లా తోడునీడలైనవి. ఈ ఆధారాధేయ సంబంధం పూర్తిగా అర్థంచేసుకోవాలంటే కొన్ని దశాబ్దాల మునుపటి చరిత్ర తెలుసుకోవాలి.

ప్లేట్లు అని ఆనాడు పిలవబడే రికార్డులు 1904 కంతా భారతదేశానికి విరివిగా దిగుమతి అవడం ప్రారంభమైంది, చాలామట్టుకు ఇంగ్లాండు నుంచి, కొద్దిపాటి ఫ్రాన్స్ నుంచి. తదుపరి పాతికేళ్లలో యావత్ ప్రపంచాన్ని ఒక వినోదసాధనమై ఏలినట్లే అప్పటి ఇండియా, బర్మా, సిలోన్ ప్రాంతాలను గ్రామఫోనులూ, రికార్డులూ ఒక్క ఊపు ఊపాయి. ఆనాటి రికార్డులకీనాటి ప్రతిరూపాలైన కేసెట్లు, కాంపాక్టు డిస్కులూ నేటికీ ఊపుతున్నాయి. ఊరేగుతున్నాయి.

1931 లో భారతదేశంలో టాకీలు తయారవడం మొదలయ్యేసరికి ఈ గ్రామఫోనులూ, రికార్డులూ పట్నాలలో, పల్లెటూళ్లలో, కామందుల రాజప్రాసాదాలలో, సామాన్యుల ఇళ్లలో, కాఫీహోటళ్లలో పాతకాపులయ్యాయి. ఇవి పదంగుళాల 78 ఆర్.పి.ఎం. (రివల్యూషన్స్ పర్ మినిట్ : అనగా నిమిషానికి డెబ్బై ఎనిమిదిమార్లు పరిభ్రమించేవి) రికార్డులు.

టాకీలు పుట్టేవరకు అంటే రికార్డులు భారతదేశానికి వచ్చిన మూడు దశాబ్దాల వరకూ వాటిపై చలామణీ అయిన సంగీతం ముఖ్యంగా రెండు రకాలు. ఒకటి శాస్త్రీయం - గాత్రం, వివిధ వాద్యాలు. రెండవది నాటకాలకు సంబంధించినవి. ఈ రెండు విభాగాలూ 95 శాతం ఆక్రమిస్తే, మిగతా అయిదు శాతం చాలా అరుదైన విశేషాలు రికార్డులకెత్తేది : వేదం, మంత్రం, విద్యా బోధన, పిట్టకూతలు, పిల్లల కథలు, హాస్యం, వ్రతవిధానాలూ యిత్యాది.

టాకీలు వచ్చీరాగానే వాటిలో పాటలు రికార్డులకు దిగలేదు. దీనికి కొంత కారణం యీ టాకీలు మఖలో మాడిపోయే ముచ్చట్లే అని చాలా మంది - రికార్డుల కంపెనీల అధినేతలతోసహా - అనుకోవడమే (ఇదంతా భారతదేశంలో అన్ని ముఖ్య భాషలకు వర్తించినా ప్రత్యేకించి తెలుగు గురించేనని గ్రహించాలి.)

మొట్టమొదటి తెలుగు టాకీల కథలు, కథనాలూ, పాటలూ, సంభాషణలూ ఆనాటి ప్రఖ్యాత రంగస్థల నాటకాలూ వేరుకావు. అప్పటికే ఆ నాటకాల పాటలూ, పద్యాలూ పేరుమోసిన నటగాయకులవి రికార్డులపై దొరుకుతుండగా, టాకీలనే కొత్తవింతలోనూ అవే వినబడటంతో పాతరోత కాలేదు. ప్రాథమిక దశలో సాంకేతిక బలహీనతలవలన, పరిజ్ఞాన లోపంవలన, ప్రదర్శనశాలల్లోని శబ్దప్రసార లోపంవలన, అడ్డగోలుగా, దొరకు తక్కువే ముగ్గినవిగా వినిపించిన సినిమాపాటలే రికార్డులపై తిరిగి వినాలనెవరూ కోరుకోలేదు.

ఆనాటికి అంటే మూడవ దశకం ప్రారంభమయ్యేసరికి గ్రామఫోను రికార్డులకు అనుబంధంగా ఒక కుటీర పరిశ్రమ మొదలైంది. అదే 'గ్రామఫోను రికార్డు పాటలు' అన్న పుస్తకాల ప్రచురణ. ఇది ఈనాటికీ 'ఘంటసాల భక్తిగీతాలు', 'బాలసుబ్రమణ్యం పాపులర్ హిట్స్' అన్న పేర్లతో మూడుపువ్వులు ముప్పై కాయలుగా కొనసాగుతూనే ఉంది. ఈ పుస్తకాలలో పాడినవారిపేరూ, పాటల పూర్తి సాహిత్యంతోబాటు రికార్డు నెంబరూ వేసేవారు. మొన్నమొన్నటిదాకా సినిమా కథ, పాటలు, క్రెడిట్స్ వున్న పుస్తకాలు కొనుక్కొని ఎలా అభిమానులు పాడుకొనేవారో ఆనాడూ పాటల పిచ్చివారు పై పుస్తకాలు కొని తమకిష్టుల పాటలు

తమకిష్టమైన రీతిలో పాడుకునేవారు.

ఇలాంటొక పుస్తకం ద్వారా తెలిసిన విషయం : 1933లో విడుదలైన "సావిత్రి"లో పాటలు మొదటిమారుగా రికార్డులపై వచ్చిన పాటలని. అయితే ఆ సంవత్సరం ఆ పేరుతో రెండు చిత్రాలు విడుదలయ్యాయి; ఈస్ట్ ఇండియా వారికి సి.పుల్లయ్య తీసినదొకటి, కృష్ణా ఫిలిం కంపెనీకి బి.వి. రామానందం తీసినదొకటీ. ఇందులో దేని పాటలు రికార్డులకెక్కాయో నిర్ధారణగా తెలియకపోయినా మొదటిదానివే అని నా ఊహ. ఈ ఊహకు కారణం తదుపరి సంవత్సరం ఈస్టిండియావారి "లవకుశ" పాటలూ రికార్డులుగా రావడం.

"సావిత్రి" రికార్డులెలా చెల్లుబడి అయినవో దాఖలా లేదు కాని "లవకుశ" పాటలు మాత్రం సినిమాహాళ్లలో మ్రోగాయి. రికార్డులపై ఇళ్లల్లో, కరపత్రాలు పంచుతూ బ్యాండుమేళం తోడురాగా వీధివీధీ తిరిగే బళ్లల్లో మార్మోగాయి. ప్రజల నోళ్లల్లో నానాయి. పున్నెంతప్ప అన్నెమెరుగని ఆలిని, నిండు చూలాలిని అడివిపాల్జేసినావే రాముడా దేముడా అని సీత ఏడ్చిన ఏడ్పూ, జాలిగొని ఆశ్రమానికి తోడ్కొనిపోయి తలదాపునిచ్చిన వాల్మీకి ఓదార్పు, అశ్వమేధాశ్వాన్ని పట్టిన లవకుశుల అహంకరింపు, వచ్చిన చిన్నాన్నలపట్ల వారి బెదిరింపు, అలగాజనపు మాటవిని ఆలినడవికి తోలిన రామకథాగానమూ, అన్నీ ప్రజల హృదయాలలో తమ శ్రావ్యతతో శాశ్వత తిష్ఠవేశాయి. ఆ తిష్ఠ ఎటువంటిదీ అంటే : ముప్పైఏళ్ల తర్వాత తయారైన రంగుల "లవకుశ" లోనూ ఆ పాటలఛాయలు విరివిగా వాడుకునేంత. మొదటి "లవకుశ" దర్శకుడు సి.పుల్లయ్య, రెండవ "లవకుశ" దర్శకులు సి.పుల్లయ్య, అతని కుమారుడు సి.ఎస్.రావు.

అప్పటికే పాతికేళ్లుగా భారతదేశంలో స్వంత ఫ్యాక్టరీ కట్టుకొని - కలకత్తా దరిని బెలియఘటాలో - బ్రిటిషు మూలధనంతో భారతీయుల సంగీత సంపదతో సమృద్ధైన రికార్డుల సరఫరాతో చాపక్రిందనీరులా గ్రామఫోను కంపెనీ దేశమంతటినీ తడిపింది. తెల్లవాని ఈస్టిండియా కంపెనీలా ప్రజల డబ్బూ, నల్లవాని వేణుగానంలా శ్రోతల మనస్సూ దోచుకొని ఒక మొనాపలీ ఏర్పరచుకొన్నా మొదట్లో సినిమా పాటలగురించి పట్టించుకోలేదు. మరో మూడేళ్లకు "నర నారాయణ" (37)తో రంగంలో దిగిన వెంటనే వారి పప్పులు ఉడకలేదు. రోహిణీవారి "గృహలక్ష్మి" (38) పాటలతో గ్రామసింహం గ్రామఫోనులపై ఆంధ్రదేశమంతటా, తెలుగుపాటల కాదరణ వున్నచోటంతా గిర్రున తిరగటం ప్రారంభమైంది.

ప్రభల సత్యన్నారాయణ సంగీతంతో కాంచనమాల 'బిగికౌగిలిజేర్పగా' రమ్మనటం, నాగయ్య 'కల్లుమాన'మనడం, 'సగమురాతిరాయెనే' అని కన్నాంబ శ్రుతిపేయంగా విలపించడం దీనికి ప్రబలమైన కారణం.

దీనికి మునుపే వేర్వేరు రికార్డు కంపెనీలు సినిమా పాటలు విడుదల చేసిన మొదటి ఉదాహరణలివీ : సన్ రికార్డు కంపెనీ, కాకినాడ, దర్శకుడు సి.పుల్లయ్య జోక్యంతో "లవకుశ"(34) : బహుశః ముందటేటి "సావిత్రి" కూడా. కొలంబియా "హరిశ్చంద్ర" (35). హచ్చిన్స్ "శ్రీకృష్ణలీలలు" (35). హిందూస్థాన్ "విప్రనారాయణ"(37). ట్విన్ "మాలతీమాధవం" (40). ఓడియన్ "బారిష్టర్ పార్వతీశం"(40).

1947లో స్వాతంత్ర్యం వచ్చేసరికి యీ వ్యాపారంలో మిగిలిన లేబుల్స్ హెచ్.ఎం.వి., కొలంబియా మాత్రమే. ఈ రెండింటిపైన అధికారం కలిగిన గ్రామఫోను కంపెనీ తక్కిన ముద్రలను నమలకుండా మింగేసింది. ఆ ప్రాంతాలలోనే మరో రెండు కంపెనీలు యంగ్ ఇండియా - నేషన్స్ వాయిస్ (మాయామచ్ఛీంద్ర:45), మెలొడీ (హరిశ్చంద్ర : 56) కుక్కచచ్చి బితుకుబితుకుమంటూ కొన్నేళ్లు కొనూపిరితో కొట్టిమిట్టులాడాయి. అయితే యీ రెండు కంపెనీలు గ్రామకో ధాటికి తట్టుకోలేకపోవటానికి కారణం ఆ రికార్డుల సాంకేతిక బీదరికమే. వాటిపై వినవచ్చిన సంగీతం మాత్రం మధురం మధురం మనోహరం. (రత్నమాల : 47, బాలరాజు : 48, స్త్రీ సాహసం : 51, హరిశ్చంద్ర : 56).

ఒక్కోమారు ఒకోచిత్రం పాటలు రెండు-మూడు కంపెనీల ద్వారా రికార్డులకెక్కేవి. ఉదాహరణకు "త్యాగయ్య"(46)లో రెండేసి పాటలు యంగ్ ఇండియా, కొలంబియా, హెచ్.ఎం.వి. విడుదల చేశాయి. ఒక కారణం ఆ పాటలు పాడినవారు వేర్వేరు కంపెనీలకు పాడే కళాకారులుగా కాంట్రాక్టుబద్ధులై వుండటం. డి.కె.



◀ మొదట టాకీల రికార్డులు మార్కెటులోనికి వచ్చే సరికే కుదించిన పౌరాణిక నాటకాలు రికార్డులపై పాత కాపులు. ఇవి రెండు ఆరు రికార్డుల వరకూ ఒకే సెట్టులో ఉండేవి. నలు చదరపు (10"×10") రేకుడబ్బాలో ఆ నాటకంలోని పాటలు, మాటలు పొందు పరిచిన పుస్తకంతో పాటు అమ్మేవారు. ఆ పుస్తకం ముఖచిత్రం ఆ డబ్బాపైన అతికించి ఉండేది. కొన్ని పుస్తకాలలో ఎవరెవరే పాత్ర వేశారు, ఎవరి రచనా అన్న వివరమూ ఉండేది. 1932 - 1950 మధ్య రైల్వే స్టేషన్లలో బండి ఆగినప్పుడు పెట్టె పెట్టెకూ వీటినమ్మ తీసుకువచ్చేవారు. పుస్తకం చూసి కొనడమా మానడమా తేల్చుకొనడం !

ఇలానే ఒక సినిమా పాటలు పద్యాల సంభాషణలూ సెట్టుగా రావడం 62 ఏళ్ల క్రితమే మొదలు. పై రికార్డు 'ధ్రువ' (36) చిత్రం మూడు రికార్డుల సెట్టులోది. స్పెషల్ కవరుపై ధ్రువ వేషంలో జి.ఎన్.స్వామిని చూడవచ్చు. రికార్డు లేబిలుపై యిలా డైరెక్టరు పేరు వేయడం అరుదు. దీని తోటిసినిమా 'అనసూయ' (36) సెట్టు అయిదు రికార్డులది: ఈ రెండింటిలో సినిమా పాత్ర ధారులే గాత్రదారులు. 'వరవిక్రయం' (39) సెట్టులో వేరేవాళ్లు. పుష్పవల్లి, భానుమతి కాదు.

పట్టమ్మాళ్ పాడటంచేత 'నినైందురుగుం', 'రాధికా కృష్ణా' అష్టపది కొలంబియా రికార్డు. నాగయ్య పాడినందువలన త్యాగరాజకీర్తనలు రెండు 'నిధిచాలసుఖమా', 'వరదరాజ' హెచ్.ఎం.వి.రికార్డు. వీరిద్దరూ ఆయా కంపెనీలు గుత్తకు పుచ్చుకొన్న గాయకులు. యంగ్ ఇండియా రికార్డులో ఒకప్రక్క నాగయ్య పాడిన 'ఎందరో మహానుభావులు' రెండో ప్రక్క 'ఏపూజ' బృందగీతం. అయితే హెచ్.ఎం.వి. కళాకారుడైన నాగయ్యపాటెలా యంగ్ ఇండియా విడుదల చేశారు?

ఒకచిన్న పిట్టకథ. ఇక్కడ యీనాడు రికార్డులకు, క్యాసెట్లకూ కాంపాక్టు డిస్కులకు పాటల - సంభాషణల సౌండ్ ట్రాక్ ఇస్తున్నారు. ఆరోజుల్లో, 1950 దాటిన తర్వాత కూడా, ఈ పాటలు పాడినవారిని, సంభాషణలు చెప్పినవారిని గ్రామకోవారు తమ రికార్డింగ్ స్టూడియోకి తీసుకువెళ్లి తిరిగి వాటిని రికార్డుచేసేవారు. గ్రామకో మ్యూజిక్ డైరెక్టరూ, నెలజీతపు వాద్యకారులూ, ఒరిజినల్ సంగీత దర్శకుని చెప్పు స్వరాల్లో ఆ సినిమాపాటను మూడు నిముషాలకు కుదించి, అరుదుగా పెంచి గ్రామఫోను రికార్డులకోసం సిద్ధం చేసేవారు. ఇలా తిరిగి చేయడం వలన పటిష్టమైన క్వాలిటీ ఇవ్వగలుగుతామని వారి నమ్మిక.

అయితే ఒక రికార్డింగ్ కంపెనీతో గాయకునిగా కాంట్రాక్టు వుండే గాయకుడు, మరో రికార్డింగ్ కంపెనీకి వెళ్ళి పాడకూడదు. సౌండ్‌ట్రాక్ అయితే అదివేరు, దానిపై నిర్మాతకు సంపూర్ణాధికారం వుంటుంది. యంగ్ ఇండియా విడుదల చేసిన రెండు "త్యాగయ్య" పాటలూ ఇలా సౌండ్‌ట్రాక్ ద్వారా వచ్చినవని నా అభిప్రాయం.

ఈ కారణంచేత కొన్ని వింతలు జరిగేవి. వేర్వేరు కంపెనీల గాయకులు కలిసి సినిమాలో ఒక పాటపాడితే అది ఏ కంపెనీ రికార్డుగా వేయాలి? "కృష్ణప్రేమ" (43)లో కొన్ని పాటలు రాధ (శాంతకుమారి, హెచ్.ఎం.వి.ఆర్టిస్టు). నారదుడు (టి.సూర్యకుమారి కొలంబియా ఆర్టిస్టు) కలిసి పాడారు. బయటకు వచ్చిన కొలంబియా రికార్డులో మాత్రం సూర్యకుమారి సోలోగానే యా 'రేపే వస్తాడంట గోపాలుడు' వినగలం.

సౌండ్‌ట్రాక్‌ల నుంచి రికార్డులు తీయడం మొట్టమొదట బొంబాయిలో యంగ్ ఇండియా ప్రారంభించిందన్న దాఖలా యీ కంపెనీ విడుదల చేసిన హిందీ సినిమా పాటల రికార్డులపై (ఫ్రం ది సౌండ్ ట్రాక్ అని) ఉంది. దక్షిణాదిలోనూ యీ పని మొదట చేసిందీ కంపెనీ అని నా విశ్వాసం.

1946 దాటిన తర్వాత కూడా బొంబాయిలో గ్రామకోవారు సౌండ్‌ట్రాక్‌లు తీసుకోవడానికి యిష్టపడేవారుకారు. నేరుగా వచ్చి మా రికార్డింగ్ స్టూడియోలో తిరిగి పాడితేనే క్వాలిటీ యివ్వగలమనేవారు. దీని గురించి చర్చ 1945లో ప్రఖ్యాత సినిమా పత్రిక ఫిల్మిండియాలో సంపాదకుడు బాబూరావు పటేల్ జరిపాడు.

సౌండ్‌ట్రాక్‌నే ఉపయోగించి చేసేవారు యంగ్ ఇండియా. వేరే గతిలేక. ప్రఖ్యాత గాయకులు లీలా చిట్నిస్, చార్లీ మొదలైనవారు పాడినా వారి గాత్ర పెత్తందారులయిన గ్రామకోవారు కోర్టుద్వారా అమ్మకాలపై నిలుపులు తెస్తారేమోనన్న భయంతో యంగ్ ఇండియావారు ఆ గాయకుల పేర్లు రికార్డులపై వేసేవారుకారు. సి. రామచంద్ర సంగీత దర్శకత్వం వహించిన "మనోరమ" (44) పాటల కీగతే పట్టింది.

అయితే గ్రామకో స్టూడియోల్లో తిరిగి రికార్డు చేయడంవలన ఎన్నో సందర్భాలలో మేలే ఒరిగింది. "సుమంగళి" (40 : ఇటీవల టీవీలో ప్రసారణ జరిగింది)లో నాగయ్య పాడిన 'పసుపుకుంకుమ' చిత్రంలో ముక్కలు ముక్కలుగా చెల్లాచెదరైన పువ్వుల్లానూ, రికార్డు మీద శుద్ధంగా గుదిగుచ్చిన సుమమాలలానూ ఉంటుంది.

దక్షిణదేశంలో గ్రామకో తీసుకొన్న మొదటి తెలుగు సౌండ్ ట్రాక్ ఏదో చెప్పే వివరాలు నాకు దొరకలేదుగాని "స్వర్గసీమ" (45)లో 'చలో చలో సైకి'లన్నది సౌండ్ ట్రాక్ నుంచి తీసిందే అని నా అంచనా. ఆది నుంచి అంతంలో వినబడే వాహినీ చిహ్న సంగీత (ఎంబ్లెం మ్యూజిక్) వరకూ స్వరాచ్ఛుగుద్దినట్లుంటుంది.

సినిమా పాటల కానాడు వాయించే వాద్యకారులు సిద్ధహస్తులే. కాని గ్రామకో నెలజీతపు వాద్య నిపుణులు రోజుకి అరడజను పాటలకు వివిధ సంగీత దర్శకులను మెప్పిస్తూ వాయించడంతో సానపెట్టిన వజ్రాల్లా తయారయ్యారు. ఇటువంటి మణుల్లో ఒకరు క్లారినెట్ మణి. ఈ నెల జీతాల పద్ధతిని గ్రామకో నిలిపివేసిన తర్వాత ఇతను మద్రాసు ఆకాశవాణిలో చేరారట. ఇతని అమోఘమైన నైపుణి ఆనాటి 'ఆడబ్రతుకే మధురం' (సుమంగళి), 'అదిగదిగో గగనసీమ' (నాగయ్యే: నా ఇల్లు : 53) వరకూ వినవచ్చు. వివశులవవచ్చు. జూపిటర్ తెలుగు చిత్రం 'ఇన్‌స్పెక్టర్' (53)లో జి.రామనాధన్ సంగీతధనంతో ఎం.ఎల్ వసంతకుమారి పాడిన 'మూలపడిన నా ముద్దుల వీణ', 'మార సుకుమార' పాటలలో వీరి క్లారినెట్ వాద్యానుసరణ మంచి గంధానికి మలయపవనం.

స్థానిక సంగీత దర్శకునిగా గ్రామకోలో ఒకరుండేవారు. ఇతని పని సినిమా పాటల ఒరిజినల్ సంగీత దర్శకుని స్వరతోడు వాదోడుగా తన వాద్యబృందానికి-వైలిన్, వేణువు, వీణ, పియానో, తబలా, మృదంగం, హార్మోనియం, గజ్జలు, తాళాలు- ఏదెలా వాయించాలో నోట్సూ, శిక్షణా ఇచ్చి ఒక పాట రికార్డింగ్‌కి అరగంటలో సిద్ధం చేయడం, ఆ కంపెనీ విడుదల చేసే నాన్ ఫిల్మ్ అంటే ప్రైవేటు పాటలకు సంగీతం చేసే బాధ్యతా యితనిదే. ఈ హోదాలో పని చేసి తరువాత సినిమాలలో సంగీత దర్శకులైనవారు ఆర్.ఎన్. చిన్నయ్య, సి.ఆర్. సుబ్బురామన్ (ఇద్దరూ కలిసి చెంచులక్ష్మి: 43- పని చేశారు), కె.వి. మహదేవన్, టి.ఏ. కల్యాణం, కొలంబియా ఆస్థానికుడైన ఆర్. సుదర్శనం (ఇతనే టి. సూర్యకుమారి పాడిన అజరామర జాతీయ గీతం శంకరంబాడి సుందరాచారి సాహిత్యం 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ'కు స్వరకర్త).

దీనివలన మరో విచిత్రమూ అప్పుడప్పుడూ జరుగుతుండేది. ఒకరి సంగీత దర్శకత్వంలో మరొకరి ఛాయలూ వినబడేవి. "బాలరాజు" (48) పాటలు దీనికి పరాకాష్ట. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు గాలి పెంచల. సహాయకుడు జి.వి. రావు అనగా ఘంటసాల. ఈ పాటలకాలంబనమైన ఆర్కెస్ట్రా సి.ఆర్. సుబ్బురామన్‌దే. ఇవన్నీ సినిమా టైటిల్స్‌లో చూడవచ్చు. ఆ సినిమాలో తేలిక పాటలన్నిటిలో సుబ్బురామన్ వాద్యగోష్టి గుబాళిస్తూ ఇది సుబ్బురామన్ కృతేనేమోన్న భ్రమ కల్గిస్తుంటుంది. 'తీయని వెన్నెలరేయి'లో కొంత; 'తేలీ చూడుముహోయి'లో మరింత. ఈ రెండింటి వరుసలూ ఘంటసాలవే.

మళ్లీ ఒకమారు 1935కు వెళ్దాం. మొదటి తెలుగు చిత్రాల సంగీతం, నాటకాల సంగీతం ఒక్కటే అనుకొన్నాము. రంగస్థలిపై వినిపించిన వరసలే, దాదాపు ఆ సాహిత్యమే. మ్యూజిక్ డైరెక్టర్ అనిగాక మాస్టర్ అన్న హోదాలో ఉంటున్న వ్యక్తి చేయవలసిన పని: ముందే చలామణిలో వున్న వరుసలు దర్శక-నిర్మాత- నటులు ఎంచుకోగా హార్మోనియం వాయిస్తూ, పాడటంలో నటులకు

తర్ఫీదునివ్వటం, క్రమేపీ ఇవి కొత్త పాటల రచనకు కొత్త వరుసల సృష్టికి తావిచ్చి మ్యూజిక్ డైరెక్టర్ పదవికి పనికీ నాంది పలికింది.

1938కంతా "మాలపిల్ల"లో బి.ఎస్.ఆర్.- భీమవరపు నరసింహారావు- చేసిన సంగీతంతో సినిమా సంగీతానికొక సమగ్రమూ, ప్రత్యేకమూ అయిన రూపు, రేఖ, లావణ్య, విలాసాలు సిద్ధించాయి. అంతకు ముందు సినిమా పాటలకు నాటకం పాటలకు స్పష్టమైన బేధం వుండేది కాదు.


దీనికి ఒకే కారణం : మార్పు, ఆ మార్పు పలు విధాలు

1) సాంకేతిక పరికరాల్లో, పరిజ్ఞానంలో
2) పాటల రచనలో
3) వరసలలో
4) పాడేవారిలో, విధానంలో

1. "మాయాబజార్" (36)లో శశిరేఖ వేషం వేసిన పి. శాంతకుమారి ఆ చిత్రంలో తాను పాడిన పాటల గురించి; "పెద్ద సెట్లో తిరుగాడుతూ పాడే పాట వుంటే మాతోబాటు కనుమరుగ్గా, అంటే కెమెరా ఫ్రేంలో కనిపించకుండా ఒక ట్రాలీ, ఆ ట్రాలీపై మా పాటకు వత్తాసు వాయించే సంగీత బలగం వుండేది, మాతోబాటు తిరిగేది. వారు వాయించింది వింటూ మేం పాడేవాళ్లం. పాట శబ్దాన్నీ వాయిద్యాల శబ్దాల్నీ ఒకే మైకు ద్వారా రికార్డు చేసేవారు". అంటే బొమ్మ తీయడం పాట రికార్డు చేయడం ఒకేమారు జరిగేదన్నమాట, డైలాగులు చెప్పేటప్పుడు చేసే పద్ధతిలో. ఆ ట్రాలీపై ఎన్ని వాద్యాలుండటానికి అవకాశం వుండేది? నాలుగు; మహా అయితే అయిదు. 1940 ప్రాంతాలకు స్టూడియో షూటింగ్ ఫ్లోర్‌లో పాటలు రికార్డు చేసేటప్పుడు శబ్ద పరిపుష్టికోసం చుట్టూ దట్టమైన కర్టెన్లు కట్టి పైనుంచి మైకులు వేలాడదీసి తంటాలు పడేవారు. ఆ పాటికి వుండటానికి నాలుగైదు మైకులు వుండేవి. ప్రాథమిక దశ మిక్సింగ్ అంటే ఆ నాలుగైదు మైకులు లాగిన శబ్దాన్ని అవసరమైన లెవెల్స్‌లో వుండేటట్టు మలచుకోవడం- బ్యాలెన్సింగ్- మొదలైంది. రికార్డింగ్ పరికరాల సాంకేతిక శక్తీ, మైకుల సామర్థ్యం, రికార్డింగ్ ఇంజనీర్ల అభిజ్ఞత నానాటికీ విజృంభిస్తూ వచ్చాయి. సౌండ్ రికార్డింగ్ కని ప్రత్యేకమైన స్టూడియోలుకట్టడం యాభైలలోనే. అంతకు పూర్వం జెమినీ వంటి పెద్ద స్టూడియోలలో కూడా పాటల రికార్డింగ్‌కి షూటింగ్ ఫ్లోర్లే శరణ్యం. ఈ సౌకర్యాలు సమకూడటం వలనే ప్లేబాక్ పద్ధతి సాధ్యపడింది. ఈనాడు ప్లేబాక్ అంటే పాటరాని నటుడికి ఒక గాయకుడు పాడటం. ఆనాటి అర్థం అదికాదు. ఫ్లోర్‌లో ముందుగా బాలసరస్వతి (కోలంకారాణి) పాడగా రికార్డు చేసి అదే పాట ప్లేబాక్ మిషీన్‌లో వేయబడుతుండగా, ఒక వీధిలో 'యదుకుమారా గిరిధరా' అని బాలసరస్వతే గెంతుతూ పాటకనుగుణ్యంగా పెదవులు కదుపుతూ నాట్యం చేస్తూ అభియిస్తుంటే షూటింగ్ జరపడాన్ని అప్పుడు ప్లేబాక్ అనేవారు. దీనివలన సౌకర్యమేమిటంటే అవుట్‌డోర్‌లో కాకుల అరుపులు, బళ్ల రాకపోకల రణగొణధ్వనులూ, చుట్టూ జనం కేకలూ, ఇతరత్రా వినబడే గోల వున్నా షూటింగ్ నిరాటంకంగా జరపవచ్చు. ముందే రికార్డు చేయబడిన పాటకదా. ఈ శబ్దాలందులో జొరబడి ధ్వని కాలుష్యం జరుగదు.


ఈ సులువు అలవాటైన తర్వాత యీనాటి ప్లేబాక్ పద్ధతి అమల్లోకి వచ్చింది. "భాగ్యలక్ష్మి" (43)లో దిమ్మరినలరించే ప్రయత్నంలో దొమ్మరిపిల్ల కమలాకోట్నీస్ తెరపై పాడిన 'తిన్నెమీది చిన్నోడ వన్నెకాడ' నేపథ్యంలో పాడింది ఆర్. బాలసరస్వతీ దేవి.

ఒకోసారి సినిమాలో ఒకరు పాడి వారి కంఠం రికార్డు కంపెనీ వారికి నచ్చకపోతే మరొకరితో పాడించి రికార్డు చేసిన వైనాలు కూడా వున్నవి. "భాగ్యలక్ష్మి"లోనే ఒక బాలనటి పాడిన 'చేస్తాను పెళ్లి చేస్తాను' రికార్డు మీద పాడింది బాలసరస్వతి. హెచ్.ఎం.వి. వారు తమ స్టూడియోలో మొదట ఆ బాలనటితోనే పాడించారు. అది వారికి సంతృప్తికరంగా లేకపోవడంతో తిరిగి బాలసరస్వతితో పాడించుకొని రికార్డుకిరువైపులా ఈమె పాడిన పాటలే- తిన్నెమీద చిన్నోడ, చేస్తాను పెళ్లి చేస్తాను- విడుదల చేశారు. 2. పాటల రచన గ్రాంథికం నుంచి సరళ గ్రాంథికానికి, దాని నుంచి శిష్టవ్యావహారికంలోనికీ మారుతూ వచ్చింది. పాత్రోచిత భాష మాత్రం భరతుని నాట్యశాస్త్రకాలం నుంచీ వున్నదే. "లవకుశ" (34)లో సీతపై అభాండం వేసి శ్రీరామచంద్రుని బెంబేలెత్తించిన బట్టలుతుకువాడు పాడేపాట బండ బాసలోనే - ... నంజా! - ఉన్నా మామూళ్లు భాషలో పాటలు రాయడం నలభైల వరకూ నిలద్రొక్కుకోలేదు. సహజంగానే దీనిలో ముందంజ వేసినవి సాంఘికాలు. "మాలపిల్ల" (37)ను నవ పారిజాత సాహితీ పుష్పమాల పిల్లను చేసిన 'వేణుమనోహరగానం' ఆ మబ్బు యీ మబ్బు', 'నల్లవాడే యాదవ పిల్లవాడే' అప్పటికి దశాబ్దం ముందే బసవరాజు అప్పారావు రాసిన





1930ల నుంచీ రికార్డు శ్రోతల ముంజేతి భూషణాలు. మొదటిదాని ప్రచురణ 1936లో రెండవదానికి 1941లో అని నా ఉద్దేశం. రాజేశ్వరి ముద్రానిలయంలో అచ్చయిన యీ 96 పుటల పుస్తకం పబ్లిషరు జి. అంకయ్య. 'కనకతార' (37), 'మాలపిల్ల' (38), 'రైతుబిడ్డ' (39), 'మైరావణ' (40) పాటలతో పాటు 50 మంది గాయకుల ప్రైవేటు పాటలూ ఉన్నవిందులో. శాస్త్రీయ గీతాలు బహుకొద్ది. ఈ రెండు పుస్తకాలలో అన్ని పాటలు గ్రామఫోను రికార్డులపైన వచ్చినవే.



యస్. గోపాల్ రెడ్డి
సమర్పించు
శ్రీ దుర్గా ఆర్ట్స్
RAMBABU
ప్రొడక్షన్ నెం.5
డా॥ కె. ఎల్. నారాయణ
ఇ. వి. వి. సత్యన్నారాయణ

భావగీతాలు. సినిమాలకోసం వ్రాయబడ్డ పాటలు కావు. సముద్రాల రాఘవాచార్య రచనలు 'మబ్బుతునకల దోమతెరచాటు'! వస్తాడే మా బావ' (సుమంగళి: 40), 'వెండి కంచాలలో', 'రాదే చెలినమ్మరాదే చెలి' (దేవత: 41) లాలిత్యం ఎత్తి చూపి కాలరెత్తుకోవచ్చు. "సుమడోలి" (భూకైలాస్ : 40) వింటూ మల్లెపూరేకుల కంటే లలితంగా పాడిన మండోదరి లక్ష్మీబాయికీ, రాసిన బలిజేపల్లి లక్ష్మీకాంతకవికీ స్వరకర్త ఆర్.సుదర్శనానికీ అంజలి ఘటించిన చేతులతోనే రాఘవాచారికీ మ్రొక్కవచ్చు. మరో పది పన్నెండేళ్లకు తడిపిన వట్టివేరు తడకలోంచి వచ్చిన మడిగాలి, మరొకరి పేరుతో రంగప్రవేశం చేసి జానుతెనుగును తేనె వాన చేసిన నెరజాణ శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రికి అంజలులు అవసరం లేదూ, నమస్కారాలూ పెట్టనక్కరలేదు. 'రాతిరి నారాజు' వన్న దేవులపల్లి: బంగారు పంజరానికి అంజలి. 'నీపేరు తలచినాచా'లని (ఏకవీర : 69) 'నిన్నుగన్న కనులేకను'లని తెలియజెప్పిన నారాయణ రెడ్డి : స్వప్నస్వరాలు మూర్తికి నమస్కారాలు. కళలకు రాణగా, తెనుగువాణిచేతి కపురపు వీణెగా, కొమ్మలపై కోతి కొమ్మచ్చులాడే వెన్నెలలాగా, తలచిన కూసే ఎలకోయిలలాగా వెలిగిన తెలుగునూ, తెలుగైన తెలివిని వెన్న దొంగను దాచుకున్నట్లు మనసులో లోలోన దాచుకొంటే చాలు. ఇది చైత్రసాహిత్య క్షీరసాగర మథనంలో పుట్టిన అందరి అమృతమని తెలుస్తుంది.

3. నాటకాల వరవళ్లు చెవి మరుగుకావచ్చే వేళ హిందీ సినిమా పాటల వరసలు అరువు తెచ్చుకొనడం జరిగింది. మరాఠీ నాటక సంగీతాన్ని ముఖ్యంగా బాలగంధర్వ, పెంఢార్కర్ మొదలయిన ప్రముఖ గాయకుల పాటలను తెనుగు నాటక రంగం ఏనాడో అనుసరించింది. కాబట్టి యీ అనుకరణ సినిమాలలో పుట్టిందేమీకాదు. ఈ హిందీ సినిమా పాటల ట్యూనులు తాళమేళ వాద్యాలతో సహా దింపుకోవడం పరాకాష్టనందుకొన్నది "సంసారం" (50: ఎస్.దక్షిణామూర్తి) "జీవితం" (50: ఆర్ సుదర్శనం), ఇది యిప్పటికీ ఆచరణ యోగ్యమేనని నేటి సంగీత దర్శకులు భావిస్తున్నారని అందరికీ తెలిసిన విషయం. ఆ రోజుల్లో ఇది చేసేవాళ్లు, వినేవాళ్లు చౌర్యమను కొనేవారు కారు. దీనికొక కారణం యిది అన్యాయం అని తేల్చి చెప్పే చట్టం ఆనాటికి అమల్లోకి రాకపోవడం కావచ్చు. నాగయ్య వంటి సంగీత దక్షుడే 'పూలోపూలో' (వందేమాతరం:39), 'అదిగో అందియలా రవళి' (దేవత : 41) పాటలకు వరసలు 'లేలో లేలో' (మీనాక్షి: బ్రహ్మచారి: 38: దాదా చాందేకర్), తేరీ యిన్ ఆంఖోనే' (సురేంద్ర, వహిదన్ బాయి: అలీబాబా:40: అనిల్ బిస్వాస్) నుంచి స్వీకరించాడు. సి. రామచంద్ర సంగీతం ఆకర్షణకు అనార్కలి, లాలిత్యానికి దేవత, నవ మోహనమైన వనమోహిని, ఏ ప్రాంతీయ ఛాయకూ లొంగక, స్వేచ్ఛగా గంధర్వ మార్గాలలో పయనించి పైనుంచి కిందకు తెచ్చిన కిన్నెర సంగీతం "అజాద్" (55)లో విని పి. భానుమతి స్వరవశురాలై ఆ వరసలను (దేఖోజీ బహార్ ఆయీ, రాధా నా బోలే) తన "చింతామణి" (56)కి బంగారు మెట్లుగా 'పున్నమి చకోరినోయి', రావోయి రావోయి ఓ మాధవా' అమర్చింది.

4. నాటకాల పాటల ప్రభావం నుంచి వైదొలగి హిందీ సినిమా పాటల ప్రభావంతో ప్రభవించిన తెలుగు సినిమా పాటల వరసలు తేలికయ్యాయి. శాస్త్రీయమైన సంగతులూ, గమకాలూ తగ్గాయి. వీటిని పాడటానికి పెద్దగా శాస్త్రీయ పరిజ్ఞానం అవసరమయ్యేది కాదు. వినికిడి జ్ఞానం చాలేది. తొలి సినిమా నటీనటులందరూ నాటక రంగంలో నిష్ణాతులైనవారే. గానాభినయాల్లో గండపెండేరా లందినవారే. కాని అప్పటికే ముదిరే వయస్సు ముడతలు పడిన ముఖమైన క్లోజప్పులకు వీరి ననర్హులునిగా చేశాయి. అందమైన ముఖాలకు డిమాండ్ కలిగింది, పెరిగింది. ఈ కొత్త యువతీ యువకుల స్టేజ్ అనుభవం, సంగీత చాతుర్యమూ అంతంత మాత్రమే. వీరికి, మాలతి, కుమారి, పుష్పవల్లి, కాంచనమాల యిత్యాది, ఈ సులభతరమైన వరుసలు అంత శ్రమలేకుండా అలవడేవి. వత్తులు,క్లిష్టమైన సంయుక్తాక్షర ప్రయోగాలు, సంస్కృత సమాసాలూ లేని గీత రచన వారి ఉచ్చారణా పాటవాన్ని అంతగా పరీక్షించేది కాదు. 1950 సంవత్సరం తీసుకొంటే ఆ యేడు విడుదలైన 16 చిత్రాలలో ఉజ్జాయింపుగా నూట ఇరవై అయిదు పాటలున్నవనుకుంటే అందులో దాదాపు సగం పాడినవారు పాడే తారలు : సి. కృష్ణవేణి, పి. భానుమతి, టి. సూర్యకుమారి, పి. శాంతకుమారి, జి. వరలక్ష్మి, ఎస్. వరలక్ష్మి, టి. కనకం, వి. నాగయ్య, కె. శివరావు, టి.ఆర్.రామచంద్రన్, మాధవపెద్ది సత్యం, మిగతావి పాడినవారు ప్లేబాక్ తారలు టి.ఎ. మోతి, మాధవపెద్ది సత్యం, ఎస్.



▲ ఈ 'బిప్రనారాయణ' (37) చిత్రమూ రికార్డూ కలకత్తా తయారీ. కాబట్టి విప్రుడు బిప్రుడయ్యాడు! హిందూస్తాన్ రికార్డు - ఇప్పటి ఇన్రికో - సైగల్ పాటలూ ప్రపంచానికి అందించిన కంపెనీ. నాకు తెలిసి యీ కంపెనీ మరొక్క తెలుగు చిత్రం - 'అమ్మ' (39) - పాటలే విసిరింది.

దక్షిణామూర్తి, ఘంటసాల, వింజమూరి సీత, (రాధా) జయలక్ష్మి, ఎం.ఎల్. వసంతకుమారి, ఎ.పి. కోమల, పి. లీల, ఆర్. బాలసరస్వతి, ఎం.ఎస్. రాజేశ్వరి, పి. శ్రీదేవి తదితరులు. మరో పదేళ్లకు (1960)లో పాడే తారలిద్దరే. శాంతకుమారి, ఎస్. వరలక్ష్మి. మొత్తం పాటలలో వీరు పాడినవి ఒక శాతానికి మించలేదు. ఇప్పుడూ ఎప్పుడో ఒకప్పుడు పాడుతున్న ఏకైక తార పి. భానుమతి. నటించే గాయకుడు ఎస్.పి. బాలసుబ్రమణ్యం.

1970 తెలుగు సినిమా పాటలు ఎస్.పి.లపైన, ఇ.పి.లపైన రావడం మొదలైంది. 1973లో 78 ఆర్.పి.ఎం. రికార్డుల తయారీ ఆపివేశారు. ఎల్.పి.ల జోరు హెచ్చింది. 1998లో అవీ లేవు. ఇప్పుడున్నవి క్యాసెట్లూ, కాంపాక్టు డిస్కులూ. నిరుడు కురిసిన హిమ సమూహములూ యీనాడూ కురుస్తున్నాయి. చక్కిలిగింతలు, సమ్మెటపోటులు ఆనాడూ యీనాడూ వున్నవి. కాస్త రేషియో మారింది అంతే!

మారిపోవురా కాలము
మారుటె దానికి సహజమురా
బోసిచన్న భువి పులకరించురా
బంగరు పంటలు తాండవించురా
మహాత్ముల మాట వమ్ముకాదు. కాకూడదు.

మంచి రోజు వస్తుంది. రావాలి. ■

ఆ తరహా నటనకు అతడే 'ఆది'నారాయణుడు

డాక్టర్ పి.వి. రమణ

"మన్నించాలి; మీరు మహానటులు; మాకిది మామూలే" అంటూ సి.హెచ్. నారాయణ రావుకు నమస్కరించిన వ్యక్తి గొప్పనటునిగా కీర్తి శిఖరాలు అధిరోహించిన ఎస్.వి. రంగారావు; హైద్రాబాద్‌లో "రహస్యం" సినిమా షూటింగ్ జరిగే సందర్భంలో జరిగిన సంఘటన ఇది. రంగారావు ఉదయమే షూటింగ్‌కు రావాలి, సాయంత్రంవచ్చి అందర్నీ నోటికొచ్చినట్టు తిడుతూ, దూరంగా కూర్చొన్న నారాయణరావు దగ్గరికొచ్చి వినయంగా పల్కిన పల్కులివి. సాటి నటీనటుల్లో నారాయణరావుకెంత గౌరవం ఉండేదో తెలియచెప్పటానికే ఈ సంఘటనను ఉదహరించాను. అప్పటికి నారాయణరావు, సినిమాల్లో హీరోపాత్రలు వేయక దాదాపు పదిహేను సంవత్సరాలైంది. అయినా ఆయనపట్ల గౌరవం అట్లాగే ఉండిపోయింది. ఆ సాయంత్రం అక్కినేని నాగేశ్వరరావు ఆహ్వానంమీద వారింటికి నారాయణరావుగారు వెళ్తూ నన్నూ తీసికెళ్ళారు కారులో; నారాయణరావుపట్ల ఆనాడు నాగేశ్వరరావు చూపిన ఆదరాభిమానాలు అపురూపమైనవి; శ్రీమతి లక్ష్మీ రాజ్యం "సత్య హరిశ్చంద్ర" సినిమా నిర్మించబోయేముందు ఓనాడు నారాయణరావుగారింటికి వచ్చింది "హరిశ్చంద్రునివేషంలో మిమ్మల్ని చూడాలని ఉంది; దయతో అంగీకరించండి" అంటూ ప్రాధేయపడినంతగా వత్తిడిచేసింది; రెమ్యూనరేషన్ మరీ తక్కువని నారాయణరావు అంగీకరించలేదు; ఆ తర్వాత ఎస్వీ రంగారావు హరిశ్చంద్రుడివేషం వేశారు; ఆ పిక్చర్ బ్రహ్మాండంగా ఆడింది. నారాయణరావులో ఆత్మాభిమానం ఏ స్థాయిలో ఉండేదో ఇదొక ఉదాహరణ "ఇట్లా పిక్చర్లు అంగీకరించకపోతే గడిచేదెట్లా?" నేను బాధగా ప్రశ్నించాను; "రైలు క్రింద తలబెడితే రైలు వెళ్ళిపోతుంది; తల పడిపోతుంది" ఇదీ నారాయణరావు సమాధానం. నారాయణరావు హీరోగా నటించిన "మనదేశం" చిత్రంలో ఎన్.టి. రామారావు 'సబ్-ఇన్స్‌పెక్టర్' వేషం వేశారు. 1962లో మద్రాసులో ఎన్టీఆర్ పెద్దకుమారుడు 'రామకృష్ణ' మృతిచెందినపుడు ఎన్టీఆర్‌ను పరామర్శించటానికి నారాయణరావు వెళ్తూ నన్నూ తీసుకెళ్ళారు. నారాయణరావును చూడగానే ఎన్టీఆర్ లేచి నిలబడి నమస్కరించారు; ఎన్టీఆర్ నిలబడగానే అక్కడ కూర్చొని ఉన్న చలనచిత్ర అతిరథ మహారథులందరూ లేచి నారాయణరావుకు నమస్కరించారు. నారాయణరావు చలనచిత్రసీమలో సముపార్జించుకొన్న 'స్టేచర్' ఎంత ఉన్నతంగా ఉండేదో ఈ సంఘటనలు తెలియజేస్తాయి.

"అందాల నటుడు", "అందాల భరిణ", "మహానటుడు"గా వేనోళ్ళ కీర్తింపబడిన సి.హెచ్. నారాయణరావు 1942నుండీ ఒక దశాబ్దంపాటు మకుటంలేని మహారాజుగా తెలుగు చలనచిత్ర సీమలో వెలుగొందారు. సాంఘిక, చారిత్రక, జానపద, పౌరాణిక చిత్రాలన్నింటిలో హీరోగా నటించి తనకు తానే సాటి అనిపించుకొన్నారు. ప్రతి నాయకుడి వేషాలుకూడా ధరించి ఆ పాత్రలకు సాత్వికాభినయ పూతపూసి "సెహభాష్" అన్పించుకొన్నారు. శృంగార నాయకునిగా, ఉదాత్తాశయ నాయకునిగా, తప్పుతెల్సుకొని పశ్చాత్తాపం పొందే ప్రతినాయకధోరణిలో ఉండే నాయకునిగా, కార్మిక నాయకునిగా, రౌద్ర నాయకునిగా ఇట్లా ఎన్నో సాంఘిక పాత్రల్ని ధరించి ఆ పాత్రలకే విశిష్టతను చేకూర్చిన ప్రతిభావంతుడైన నటుడు నారాయణరావు. సాగరంవంటి సంక్షోభం ఎదలో ఉన్నా, అగ్నిపర్వతాల్ని బ్రద్దలు చేసేటంత ఆగ్రహం దహించివేస్తున్నా ఆ భావాలన్నింటినీ కేవలం ముఖంలోనే ప్రత్యక్షం చేయించి అద్భుతరీతి సాత్వికాభినయంతో ఆయా పాత్రలకే వన్నె చేకూర్చిపెట్టిన మహానటుడు నారాయణరావు. రాముడు, విష్ణువు, శంకరుడు వంటి దేవతా పాత్రలువేసి ఆ వేషాలను మర్చిపోలేని విధంగా రక్తికట్టించారు. పృథ్వీరాజ్ కపూర్, రాజ్‌కపూర్, బాల్‌రాజ్ సహానీ, మోతీలాల్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ్, గోవిందరాజుల సుబ్బారావు వంటి విభిన్న రంగ పారీణులచేత బహుధా ప్రశంసలు పొందిన విశిష్ట నటుడు నారాయణరావు. ఎటువంటి శారీరక ఫీట్సు చేయకుండా ఎంతటి గంభీరపాత్రనైనా 'ఈజీ'గా అభినయించి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించాడాయన. సుప్రసిద్ధులైన దర్శక నిర్మాతలు ఆయన పట్ల ఎంతో గౌరవభావాలు ప్రదర్శించేవారు; అభినయంలో ఆయన అందుకోలేని శిఖరాల్లేవు. అన్ని ప్రవృత్తుల పాత్రల్నీ ధరించి వాటికి జీవం పోశారు. మర్చిపోలేని మహోన్నత కళాఖండాలు ఆయన నటించిన చిత్రాలు.



"జీవనజ్యోతి, దేవత, ప్రహ్లాద, దీనబంధు, చెంచులక్ష్మి, స్వర్గసీమ, తాసీల్దార్, మొదటిరాత్రి, తిరుగుబాటు, మనదేశం, ముగ్గురు మరాటీలు, లక్ష్మమ్మ, పేరంటాలు, జీవితం, మానవతి, ఆడజన్మ, మంజరి, గంగా-గౌరీ సంవాదం, మేనరికం, వీలునామా, రహస్యం వంటి యాభై చిత్రాలలో హీరోగా కారెక్టర్ యాక్టర్‌గా, నటించి తెలుగు చలనచిత్రసీమకు గౌరవంతోపాటు, గ్లామర్‌నుకూడా చేకూర్చిపెట్టిన మహానటుడు నారాయణరావు. కమలా కోట్నీస్, బి.యస్. సరోజ, జి. వరలక్ష్మి, కృష్ణవేణి, ఎస్.వరలక్ష్మి, కృష్ణకుమారి, శాంత కుమారి, భానుమతి వంటి ఉన్నతశ్రేణి నటీమణులు నారాయణరావుతో నాయికలుగా అభినయించారు. నారాయణరావు



హీరోపాత్రకు హుందాను, గౌరవాన్ని, హోదాను సమకూర్చిపెట్టారు నారాయణరావు. నిండునిలువెత్తు మనిషి, కన్నుతిప్పలేని సొగసైన రూపం; తీరైన విశాలఫాలభాగం, కోటేరేసినట్లుండే ముక్కు. వెనక్కు దువ్వే నునుపైన జుట్టు, స్వచ్ఛమైన బంగారంలా మెరిసిపోయే శరీరఛాయ, నడకలో రాజసం, ఆకట్టుకొనే చూపులు, సహజఅభినయకౌశలం, అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడగలిగే శక్తి - ఇవ్వన్నీ కుప్పపోస్తే సి.హెచ్. నారాయణరావు.

- కృష్ణవేణిల జంట ఎంతో ప్రసిద్ధిపొందింది. నారాయణరావు నాయకుడుగా "లక్ష్మమ్మ", నాగేశ్వరరావు నాయకుడుగా "శ్రీ లక్ష్మమ్మ కథ" చిత్రాలు పోటాపోటీగా నిర్మితమై ఒకేరోజు విడుదలైనాయి. నారాయణరావు "లక్ష్మమ్మ" శతదినోత్సవం జరుపుకొంటే, నాగేశ్వరరావు "శ్రీ లక్ష్మమ్మ కథ" చిత్రం ఫ్లాప్ అయింది. ఆనాటినుండీ తెలుగుచలనచిత్రసీమలో "కులాల కుయుక్తి"కి పథకం సిద్ధమైంది; దీని ఫలితం నారాయణరావు వంటి క్లాసికల్, గ్లామరస్ హీరో క్రమేణా తెరమరుగైపోవటం. హీరోకు అభిమాన సంఘాలు ఏర్పడటంకూడా నారాయణరావుతోనే ఆరంభమైంది. నిర్మాత, దర్శకులకుమించి 'హీరో'కు "ఇమేజ్" ఏర్పడటంకూడా నారాయణరావుతోనే ఆరంభమైంది.

నారాయణరావును శిఖరాగ్రాన నిల్పిన చిత్రం "జీవితం". సామాన్య ప్రేక్షకులు ఎంత ఆరాధించేవారో, విద్యాధికులు, మేధావులు, ఉన్నతోద్యోగులు, పత్రికా రచయితలు వంటివారుకూడా నారాయణరావును అంతకన్నమిన్నగా అభిమానించేవారు. "టాలెంటెడ్ యాక్టర్", "గ్లామర్ హీరో" స్ప్లెండిడ్ పెర్ఫార్మెన్స్" అంటూ కట్టమంచి రామలింగారెడ్డిగారు నారాయణరావును ప్రశంసిస్తే, రాజ్‌కపూర్ "ఫెన్టాస్టిక్ యాక్టర్" అని కొనియాడాడు; "గొప్ప సౌందర్యం, అత్యద్భుత అభినయ ప్రతిభ ఉన్న నటశేఖరుడు" అని విశ్వనాథ సత్యనారాయణగారు పొగిడేవారు. కవిత్వంలానే అభినయంకూడా కళాత్మకమైందేగాక సృజనాత్మకమైందికూడా. పాత్ర స్వభావాన్ని అధ్యయనం చేసేకొద్దీ అభినయశక్తి పెరుగుతుంది. ఈ సృజనాత్మకశక్తి నారాయణరావులో అధికం. ఈ విషయాన్ని "స్వర్గసీమ" సినిమాలో నారాయణరావు "ఎంట్రన్స్"నుండే మనం గ్రహించగలం. ఎటువంటి పాత్రనైనా బేలెన్స్‌డ్ యాక్టింగ్‌తో, ప్రతిభావంతమైన డైలాగ్ రెండరింగ్‌లో రక్తి కట్టించే అద్భుత నటుడాయన. డీప్ ఎమోషన్స్‌తో నిండిన ఆయన పాత్ర పోషణ అనితర సాధ్యంగా ఉండేది. సాత్వికాభినయంతో, డెలికేట్ ఫినిషింగ్స్‌తో, విలక్షణ వాచక విరుపుల్తో పాత్రను పతాకస్థాయికి తీసుకువెళ్ళి ప్రేక్షకులచేత హర్షధ్వానాలు చేయించేవాడు. "కన్యాశుల్కం" సినిమాలో నారాయణరావుగారు 'గిరీశం' పాత్ర ధరిస్తే ఆ సినిమా విజయవంతమవటమేగాక, గొప్ప కళాఖండంగా రూపొంది ఉండేది." అని స్వయంగా ఎన్.టి. రామారావుగారే నాతో అన్నారు; 'గిరీశం' వేషాన్ని ఆ సినిమాలో ధరించింది మరెవరోకాదు, ఎన్టీఆరే.

హీరోపాత్రకు హుందాను, గౌరవాన్ని, హోదాను సమకూర్చిపెట్టారు నారాయణరావు. నిండునిలువెత్తు మనిషి, కన్నుతిప్పలేని సొగసైన రూపం; తీరైన విశాలఫాలభాగం, కోటేరేసినట్లుండే ముక్కు. వెనక్కు దువ్వే నునుపైన జుట్టు, స్వచ్ఛమైన బంగారంలా మెరిసిపోయే శరీరఛాయ, నడకలో రాజసం, ఆకట్టుకొనే చూపులు, సహజఅభినయకౌశలం, అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడగలిగే శక్తి - ఇవ్వన్నీ కుప్పపోస్తే సి.హెచ్. నారాయణరావు.

1951 సంవత్సరంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం నారాయణరావును సత్కరించింది. ఆ సందర్భంలో నారాయణరావు మాట్లాడుతూ "Art is one kind of cheating" అన్నారట. విద్యావేత్తలైన సభికులందరూ నారాయణరావును అభినందనల్తో ముంచెత్తారట; ఒక "సినిమా హీరో"ను ఒక విశ్వవిద్యాలయం గౌరవించటం తెలుగులో అదే ప్రథమం. అద్వితీయ నటుడిగానేకాక, గొప్ప మేధావిగా కూడా కీర్తి ప్రతిష్ఠలార్జించారు. "రహస్యం" చిత్రంలో నటించటానికి మద్రాసునుండి హైద్రాబాద్‌కు వస్తూ నాకు లేఖలు వ్రాసేవారు. నేను వరంగల్ స్టేషన్‌కు వెళ్ళి నారాయణరావుగారిని కలిసేవాడిని. ఓ రోజు వరంగల్‌లో దిగారు. అది రాత్రివేళ, కారు దొరకక గుర్రపు బండిలో వారిని మా ఇంటికి తీసుకువెళ్ళాను. నేను గుర్రపుబండిలో నారాయణరావుగాని తీసుకొచ్చినందులకు వరంగల్ ప్రముఖులకు చాలామందికి నామీద కోపంకూడా కల్గింది. విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ కళాకారుడు డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ అంటే నారాయణరావుకెంతో అభిమానం. తెలుగుచలనచిత్రసీమలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన సి.హెచ్. నారాయణరావు వంటి మహానటుడు మళ్ళీ చిత్రసీమకు లభించటం ఎప్పటికో? కలిమిలోనూ, లేమిలోనూ ఒకేవిధంగా గడిపిన ఆ మహానటుడు 14.2.1984నాడు తన "స్వర్గసీమ"కే వెళ్ళిపోయాడు. ■

చదువు వెలుగు

సాక్షరతానంతర ఉద్యమం

జిల్లాలోని చదువు వెలుగు గైడ్లు, రిసోర్స్‌పర్సన్స్, అభ్యాసకులు, కళాకారులు, సమభావన చేతనాకర్తలు, సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, అధికారులు, అనధికారులు అందరం కలిసి నల్లగొండను అక్షరకొండగా మార్చుటకు కృషి చేస్తున్నాము. ఈ కృషిలో పాల్గొంటున్న అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

మన చదువులు నిరంతరం-మన అభివృద్ధి తరం తరం


జిల్లాలో నడుస్తున్న జన విజ్ఞాన కేంద్రాలు : 7305

హాజరగుచున్న అభ్యాసకులు : 202581

కార్యదర్శి
డా|| ఎం. జగన్ మోహన్ ప్రాజెక్టు, డైరెక్టర్
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఏ), నల్లగొండ

శ్రీమతి నీలం సహాని ఐఏఎస
జిల్లా కలెక్టర్ & చైర్ పర్సన్
జ్ఞానోదయ సమితి, నల్లగొండ

'త్యాగ'య్య - నాగయ్య



ఒక పోతన, ఒక వేమన, ఒక త్యాగయ్య వెరశి - నాగయ్య. పూర్తి పేరు చిత్తూరు వుప్పల దడియం నాగయ్య. ఏ కష్టమూ, బాధా పడకుండా ఒక్క రాత్రిలో ఆయన మహానటుడై పోలేదు. ఎంతో పరిశోధన, ఆలోచన, కృషి, దీక్ష సలిపి, ఆ తపోబలంతో "మహా మహా నటుడు' అనిపించుకున్నాడాయన. పత్రికా విలేఖరి ఉద్యోగం చేసి, చిన్నతనం నుంచి నేర్చుకున్న సంగీతాన్ని సాధన చేస్తూ, నాటకాల్లో పాత్రలు ధరిస్తూ, గ్రామఫోన్ రికార్డులు ఇస్తూ సినిమా రంగ ప్రవేశం చేసిన నాగయ్య తొలిచిత్రం 'గృహలక్ష్మి' (1938). అందులో ఆయన పాత్ర హీరోకాదు. ఒక జాతీయ నాయకుడి పాత్ర లాంటిది. ఆ పాత్ర ధరించి ఆయన పాడిన 'కల్లు మానండోయ్ బాబూ, కళ్లు తెరవండోయ్' మొదలైన పాటలు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించాయి.

నాగయ్య పాట, నటనా ప్రతిభ కనిపెట్టిన బి.ఎన్. రెడ్డి తన తొలిచిత్రం 'వందేమాతరం' (39)లో నాగయ్యను హీరోను చేశారు. నాగయ్యది అందరూ అనుకునే హీరో పర్సనాలిటీ కాదు. మంచి ముక్కు, పెద్ద కళ్లూ లేవు. పొడగరి. ఐతే, తన నటనా శక్తితో, తన పర్సనాలిటీని మరిపించగలిగాడు. తొలిచిత్రంతోనే నాగయ్య అభిమాన హీరోగా ప్రేక్షకుల నీరాజనాలందుకున్నారు. 'వందేమాతరం' చిత్రానికి సంగీత దర్శకుడు కూడా నాగయ్యే. ఆ సంగీతం కూడా ఆ చిత్రంతో పాటే విజయ వంతమైంది. తర్వాత బి.ఎన్. రెడ్డే తీసిన 'సుమంగళి' (40)లో నాగయ్య పాత్ర హీరో కాదు -వీరేశలింగం వంటి సంస్కారి అయిన వృద్ధ పాత్ర. హీరోలు వృద్ధపాత్రలు ధరిస్తే 'హీరోయిజమ్ తగ్గిపోతుందన్న భయం, నమ్మకం ఆయనకు లేవు. తర్వాత చిత్రం దేవతలో ఆయనే హీరో. ఈ చిత్రాలతో నాగయ్య ప్రేక్షక హృదయాల్లో భద్రమైన స్థానం సంపాయించుకున్నారు. ఆ చిత్రాలు తమిళనాడులో కూడా ప్రదర్శింపబడడం, నాగయ్య వారిని కూడా ఆకర్షించడంతో, తమిళ చిత్రాల్లో కూడా అవకాశాలు వచ్చాయి. ఆయనకు శుద్ధమైన తమిళ భాష రావడం కూడా అందుకు దోహదం చేసింది.

వాహిని వారి భక్త పోతన (42) తో నాగయ్య ప్రతిభ మరింత అవగతమైంది ప్రజావాహినికి. ఎంతో భక్తితో, శ్రద్ధతో ఆయన ఆ పాత్రను ధరించి, భక్తిగీతాలు పాడారు స్వీయ సంగీత దర్శకత్వంలో. సంభాషణ చెప్పడంలో, శాంతం ప్రదర్శించడంలో, భావయుక్తంగా పరవశిస్తూ పాట పాడడంలో, ఆయన కొత్త ధోరణి చూపి, కొత్త బాణి ప్రవేశ పెట్టారు. తమిళనాడులో కూడా ఆ చిత్రం, వంద రోజులకు పైగా నడిచింది. భాగ్యలక్ష్మి (43) స్వర్గసీమ (45) త్యాగయ్య (46) యోగి వేమన (47) చిత్రాలతో, ప్రేక్షక హృదయాల్లో అంతకుముందు భద్రమైన స్థానం సంపాయించుకున్న నాగయ్య - విశిష్టమూ, అత్యున్నతమూ ఐన స్థానం సంపాయించుకుని, కళాపీఠం వేసుకున్నారు. పోతన పాత్ర ప్రభావం ఎందరి మీదనో ఉన్నట్టు - ఆయన మీద కూడా ఆ పాత్రలు తమ ప్రభావం చూపాయి. శాంతమూర్తిగా, సాధు స్వభావుడుగా నాగయ్య కీర్తింపబడ్డారు. తనలో ఒక దర్శకుడు కూడా ఉన్నాడని త్యాగయ్యతో నిరూపించుకున్నారు. నిర్మాతగా ఆయన ఆ చిత్రాన్నీ అంతకు ముందు భాగ్యలక్ష్మినీ, 'నాఇల్లు' (53) 'భక్తరామదాసు' (64) చిత్రాలనూ నిర్మించారు; నా ఇల్లు, రామదాసు చిత్రాలను డైరక్టు చేశారు. భక్తి రస ప్రధానమైన పాత్రలతో ప్రజా మేఘాల చేత అభిమాన వృష్టి కురిపించుకున్న నాగయ్యకు ఘన సన్మానాలూ, సత్కారాలూ జరిగాయి. త్యాగయ్య చిత్రం తర్వాత, తిరువాన్కూరు మహారాజు తన ఆస్థానానికి ఆహ్వానించి, సింహాసనం పై కూర్చోబెట్టి గౌరవించారు. అలాగే మైసూరు సంస్థానంలోనూ అఖండ గౌరవాలు లభించాయి. 'వేమన' చిత్రం చూసిన 'ఫిల్మిండియా' ఎడిటరు, తన పత్రికలో నాగయ్యను హాలివుడ్ నటుడు పాల్‌మనితో పోల్చి, అంతటి నటుడు భారతదేశంలోనూ ఉన్నాడని ప్రశంసించాడు.

సినిమావాళ్లంటే, ప్రజానీకానికి సదభిప్రాయం లేని రోజుల్లో - నాగయ్య తన అఖండ ప్రజ్ఞతో,

■ కొంతకాలం క్రితం మళ్లీ 'త్యాగయ్య' చూసిన సుప్రసిద్ధ దర్శకుడు కె. విశ్వనాథ్, ప్రదర్శనానంతరం స్టేజి మీద మాట్లాడుతూ, ఆ చిత్రం స్క్రీన్‌ప్లేనీ, నాగయ్య దర్శకత్వాన్నీ ప్రశంసిస్తూ ఆ చిత్రంలోని ఏ ఒక్క షాటునూ తాను ఊహించలేనని - భక్తి ప్రపత్తులతో శ్లాఘించారు. రాను రాను, నాగయ్య జీవితం 'పోతన' జీవితమే అయిపోయింది.

ఆయన చిత్ర నిర్మాణం జరిపే రోజుల్లో రేణుకా ఆఫీసు ఒక సత్రంలా ఉండేది. చిన్న చిన్న వేషాలు వేసే వాళ్లంతా అక్కడ ఉంటూ ఉచిత భోజన వసతులు అనుభవించేవారు. ఎవరు ఏ వేళకి వచ్చినా, లేదనకుండా భోజనం పెట్టేవారు. అలాగే అవుట్ డోర్ షూటింగ్స్‌కి వెళ్లినప్పుడు, షూటింగ్ చూడడానికి వచ్చిన జనానికి కూడా భోజనాలు పెట్టమనేవారు నాగయ్య, తమ బృందంతో పాటు. ఇలాంటిది నభూతో నభవిష్యతి !

వారికి చేరువై ఆ అపవాదును తొలగించాడు. మేధావులు, విద్యావేత్తలూ గౌరవ సత్కారాలు చేశారు. అంతటి ఘనతను తెచ్చిన కీర్తి ఆయనకే లభించింది. ఆ గౌరవమే ఆయన ఉన్నంత కాలమూ ఆయనను కాపాడింది. స్కూళ్లు, కాలేజీలలో సీట్లు కావలసినవారు, నాగయ్య ఇంటి చుట్టూ చేరి, ఆయనను అర్థించి, ప్రిన్సిపాల్‌కి లెటర్స్ సంపాయించేవారు. సీటు లభిస్తే, వారు బీదవారైతే నాగయ్య ఆర్థిక సహాయం కూడా అందించేవారు. 1950లో 'బీదలపాట్లు' అనే చిత్రం తెలుగు తమిళ భాషల్లో వచ్చింది. అందులో నాగయ్య ప్రధాన పాత్రధారి. దానికి అంతకుముందు ఎన్నడూ ఎవరూ పుచ్చుకోనంత పారితోషికాన్ని ఆయన పుచ్చుకున్నారని పరిశ్రమ చెప్పుకొన్నది. పేరు ప్రఖ్యాతులతో పాటు, సిరిసంపదలు కూడా నాగయ్యకు లభించాయి. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలు రెంటికీ, ఆయన 'గాడ్ ఫాదర్' అనిపించుకున్నారు. 1965లో భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ ప్రశంస అందుకొన్నారు.

పాట ఎలా పాడాలో, ఎంత భావయుక్తంగా ఉచ్ఛరిస్తూ పాడాలో, పద్యం ఎలా చదవాలో తెలుగు సినిమాకి నేర్పిన నాగయ్య - తర్వాత తర్వాత రెండు భాషల్లోనూ తండ్రి పాత్రలు ధరించ సాగారు. తర్వాత ఎందరికో మార్గ దర్శకులయినారు. విప్రనారాయణ పాత్ర ధరించడానికి ముందు, పోతన, వేమన చిత్రాలను పరిశీలనగా చూసి, ఆ విధానాన్ని ఆకళించుకున్నానని - అక్కినేని నాగేశ్వరరావు ఒక సందర్భంలో చెప్పారు. కొంతకాలం క్రితం మళ్లీ 'త్యాగయ్య' చూసిన దర్శకుడు కె. విశ్వనాథ్, ప్రదర్శనానంతరం స్టేజి మీద మాట్లాడుతూ, ఆ చిత్రం స్క్రీన్‌ప్లేనీ, నాగయ్య దర్శకత్వాన్నీ ప్రశంసిస్తూ ఆ చిత్రంలోని ఏ ఒక్క షాటునూ తాను ఊహించలేనని - భక్తి ప్రపత్తులతో శ్లాఘించారు. రాను రాను, నాగయ్య జీవితం 'పోతన' జీవితమే అయిపోయింది. పోతన లాగే తనకేం కావాలో చూసుకోకుండా, దానధర్మాలూ, వితరణలూ చెయ్యడంతో సిరిసంపదలన్నీ హరించాయి. మద్రాసులో ఆయనకు ఐదారు ఇళ్లు, తోటలూ, భూములూఉండేవి. అన్నీ పోయి, చివరకు అద్దె ఇంట్లో ఉండే వారు. ఆ రోజుల్లోనే లక్ష రూపాయలు పారితోషికం తీసుకున్న ఆయన తర్వాత తర్వాత ఆయన చెప్పినట్టు 'పొట్ట కూటికి వేషాలు వేస్తున్నాను' అని ఎంత ఇస్తే అంతే తీసుకుని నటించసాగారు. ఆయనకు పిల్లలు లేరు. అందరు పిల్లల్నీ తన పిల్లలుగా భావించి ఆదరించేవారు. అందరూ ఆయన్ని 'నాన్నగారూ' అని ఆప్యాయంగా పిలిచేవారు.


భక్తపోతన

ఆయన సహృదయానికి ఒక ఉదాహరణ :

ఆయన చిత్ర నిర్మాణం జరిపే రోజుల్లో రేణుకా ఆఫీసు ఒక సత్రంలా ఉండేది. చిన్న చిన్న వేషాలు వేసే వాళ్లంతా అక్కడ ఉంటూ ఉచిత భోజన వసతులు అనుభవించేవారు. ఎవరు ఏ వేళకి వచ్చినా, లేదనకుండా భోజనం పెట్టేవారు. అలాగే అవుట్ డోర్ షూటింగ్స్‌కి వెళ్లినప్పుడు, షూటింగ్ చూడడానికి వచ్చిన జనానికి కూడా భోజనాలు పెట్టమనేవారు నాగయ్య, తమ బృందంతో పాటు. ఇలాంటిది నభూతో నభవిష్యతి !

దయాగుణం, సహాయగుణం ఆయన వ్యక్తిత్వానికి మరింత వన్నె తెచ్చాయి. తనకంటూ ఏమీ మిగుల్చుకోలేక పోయినా, ఆయనను గుర్తుకు తెచ్చే మద్రాసులోని 'వాణీ మహల్' ఆడిటోరియమ్, పానగల్ పార్క్‌లోని శిలావిగ్రహం మాత్రం మిగిలాయి. అందుకే ఆయన చెప్పేవారు ' నా జీవితం ఇంకొకరికి గుణపాఠం. నేను నేర్చుకున్న నీతిని నేను అందరికీ వెల్లడిస్తూ - నేర్చుకోమని విన్నవిస్తున్నాను. దాన ధర్మాలు చెయ్యండి, తనకు మాలిన ధర్మం చెయ్యకండి ! అందరినీ నమ్మకండి. అందరూ మంచివాళ్లే అనుకోడం పెద్ద పొరపాటు. మేక వన్నె పులులెవరో తెలుసుకుని వాళ్లను వేరు చెయ్యండి. మీ మంచితనాన్ని సహృదయతనూ వినియోగించుకునే వాళ్లను గమనించి ప్రవర్తించండి. పేరు ప్రఖ్యాతులూ, అఖండ గౌరవాలూ పొందినా, నాలాంటి దుర్దశ ఇంకొకరికి రాకూడదు!"

- ఆర్కే



తెలుగు చలన చిత్ర రంగం, ప్రపంచంలోని ఏదేశానికి తీసిపోదు. ఇతర దేశాల నటులతో పోలిస్తే మన నటులు కూడా మహోన్నత నటులే! అందుకు ఉదాహరణ మన మహానటుడు ఎస్.వి. రంగారావు. ఆయన పేరు చెప్పగానే జకార్తాలో జరిగిన ఆఫ్రో ఆసియన్ ఫిలిం ఫెస్టివల్‌లో 'నర్తనశాల'లోని కీచక పాత్రకు ఆయనకు వచ్చిన ఉత్తమ నటుని పురస్కారం, శాన్ సెబాస్టియన్ ఫిలిం ఫెస్టివల్‌లో 'నమ్మినబంటు' చిత్రంలోని ఆయన సాత్విక భూమికకు వచ్చిన పురస్కారం మనం మరువలేం.

ఎస్.వి. రమణారావు

రంగారావుగారిలో కళాకారునికి ఉండవలసిన లక్షణాలన్నీ వున్నాయి. నిండైన విగ్రహం, మాటలో విలక్షణత, హావభావాలలో స్పష్టత ఆయన మహోన్నత నటనకు దోహదం చేశాయి. ఆయనది భావగర్భితమైన వాచకం, సప్తస్వరాలు ఆయన నోట స్పష్టంగా పలికేవి. ఎవరినీ అనుసరించడం గాని అనుకరించడం గాని ఆయన నట జీవితంలో ఎన్నడూ చేయలేదు.

'పాతాళభైరవి'లో మాంత్రికుడు, 'బంగారుపాప'లో కోటయ్య, 'అనార్కలి'లో అక్బరు, 'సక్కుబాయి'లో కాశీపతి- ఇవన్నీ విభిన్నమైన పాత్రలే! అయితే తాను నటించిన ప్రతి పాత్రకు ప్రత్యేకతను సంతరించి పెట్టిన మహానటుడు ఎస్.వి. రంగారావు.

'మాయాబజారు'లో ఘటోత్కచుని పాత్ర. 'ప్రహ్లాద'లో హిరణ్యకశిపుని పాత్ర అవలీలగా నటించిన రంగారావును మరచిపోగలమా! రంగారావు సాత్విక పాత్రలకు ఎంతటి జీవం పోశాడో దుష్ట భూమికలను సైతం అంతా సమర్థవంతంగా పోషించాడు.

ఘటోత్కచుడు రాక్షసుడే, హిరణ్యకశిపుడూ రాక్షసుడే. ఆ రాక్షస ప్రవృత్తిని సమ్మోహనకరంగా ప్రదర్శించిన ఘనత రంగారావుకే దక్కుతుంది. ఇంతకు ముందు చిత్ర సీమలో దుష్ట పాత్రలు పోషించిన వారెందరో వున్నారు. అయితే వీరికి రంగారావుగారికీ ఒక్కతేడా వుంది. అది రంగారావు నటనలో మొరటుతనం లేకపోవడమే! అదే ఆయన గొప్పతనం.

'పాతాళభైరవి', 'బాలనాగమ్మ', 'భట్టి విక్రమార్క', 'విక్రమార్కవిజయం' ఈ చిత్రాలలో ఆయన పాత్రలు మాంత్రికుల పాత్రలే. ఆ పాత్రలను ఆయన పోషించిన తీరు ఎంతో భిన్నమైంది. అటువంటి పాత్రపోషణ ఒక్క రంగారావుకు మాత్రమే సాధ్యమేమో అనిపిస్తుంది. వివిధ రకాల పాత్రల పోషణలో వైవిధ్యభరితమైన నటన ఆయనను చలన చిత్ర రంగంలో చిరంజీవిగా నిలబెట్టగలిగింది. అనేక జానపద, పౌరాణిక, చారిత్రక, సాంఘిక చిత్రాలలో తన సహజ నటనా పాటవంతో నటించి ప్రేక్షక హృదయాలలో ఆయన చిరస్థాయిగా నిలిచి పోయాడు.


రంగారావు విద్యాధికుడు, రంగస్థల అనుభవం గల నటుడు. నవరసాలను తన నేత్రాభినయంద్వారా ఒప్పించగలిగినవాడు. పాత్రకు న్యాయం చేయడం, పాత్రలో జీవించడం ఆయన నటనలోని ప్రత్యేకత.

ఆయన నటన నటులకు సాధికారికమైన శిక్షణ గ్రంథం. ఆయన అభినయం సాటి నటులకు మార్గదర్శకం. ఆయన వాచికం వాచికాభినయానికి శబ్దకోశం. రంగారావు ఎంతటి గొప్ప కళాకారుడో ఆయన హృదయం అంత కరుణార్ద్ర పూరితం. ఆయన మానవతను ప్రేమించాడు. కళను ఆరాధించాడు.


ఒకనాడు, రంగారావు ఎదుట ఒక క్రొత్త హాస్యనటుడు చాంతాడంత డైలాగ్ చెప్పాల్సి వచ్చింది. అంతటి మహానటుడి ఎదుట అంత

ఆయన నటన నటులకు సాధికారికమైన శిక్షణ గ్రంథం. ఆయన అభినయం సాటి నటులకు మార్గదర్శకం. ఆయన వాచికం వాచికాభినయానికి శబ్దకోశం. రంగారావు ఎంతటి గొప్ప కళాకారుడో ఆయన హృదయం అంత కరుణార్ద్ర పూరితం. ఆయన మానవతను ప్రేమించాడు. కళను ఆరాధించాడు.

రంగారావు విద్యాధికుడు, రంగస్థల అనుభవం గల నటుడు. నవరసాలను తన నేత్రాభినయంద్వారా ఒప్పించగలిగినవాడు. పాత్రకు న్యాయం చేయడం, పాత్రలో జీవించడం ఆయన నటనలోని ప్రత్యేకత.


గుండమ్మకథలో ఏ.ఎన్.ఆర్, ఎన్టీఆర్‌లతో

పెద్ద డైలాగ్‌ను ఎక్కడ విరవాలో ఎక్కడ గేప్ ఇచ్చి పలకాలో చూపించి ధైర్యం చెప్పారు. అంతే ఆ హాస్యనటుడు ఆయన చెప్పినట్లే డైలాగ్ చెప్పి, ఒక్క టేక్‌తో ఓకే చేయించుకున్నాడు. అంతేకాదు రంగారావు ప్రశంసకు కూడ పాత్రుడయ్యాడు.



ఆయనే మరి కొంతమంది ఇతర నిర్మాతలకు చెప్పి తనకు వేషాలు ఇప్పించినట్లు ఇప్పటికీ చెప్పుకుంటాడా హాస్యనటుడు.

రంగారావుకు క్రమశిక్షణ అంటే ప్రాణం. ప్రతి నటుడితో తోటి నటీనటులను గౌరవించే సంస్కారం ఉండాలని భావించే సంస్కార హృదయుడాయన. నటులతో తరతమ బేదాలనూ భేషజాలనూ సహించలేని వ్యక్తిత్వం ఆయనది.

రంగారావుకు హిందీలో పృధ్వీరాజ్‌కపూర్ అంటేఎంతో ఇష్టం. అలాగే తెలుగు చిత్ర రంగంలో అలనాటి సిహెచ్ నారాయణరావుగారంటే వల్లమాలిన అభిమానం. గౌరవం.

1918 జూలై 3వ తేదీన జన్మించిన సామర్లకోట వెంకట రంగారావు 1946లో విడుదలైన వరూధిని చిత్రంతో చిత్ర జీవితం ఆరంభించి తన అసమాన నట శేముషితో ఆంధ్రప్రజలను అలరించి 1974 జూలై 18వ తేదీన దివికేగారు.

'షావుకారు', 'పాతాళభైరవి', 'పెళ్లి చేసి చూడు', 'గుండమ్మ కథ', 'బంగారు పాప', 'నర్తనశాల', 'తాత-మనవడు' వంటి చిత్రాలలో పాత్రలు ప్రేక్షక జనహృదయాలలో కలకాలం నిలచిపోతాయి.

రంగారావు యాక్షన్ చిత్రాలలో కూడ నటించి యువ జనాన్ని ఉర్రూతలూగించారు. తనకు తానే సాటి అనిపించుకున్నారు. 'జగత్ కిలాడీలు', 'జగత్ జంత్రీలు', 'కత్తుల రత్తయ్య' వంటి యాక్షన్ చిత్రాలు ఆయన నట వైదుష్యానికి నిదర్శనాలు. వాటిలో ఆయన నటన హాలీవుడ్ నటులకు ఏమాత్రం తీసిపోదు.

తాను ధరించిన పాత్ర, అది పౌరాణికమైనా, సాంఘికమైనా, జానపదమైనా ఆ పాత్రలను ప్రేక్షకుడు ఏనాడు మరచిపోలేనంత మనోజ్ఞంగా నటించి మెప్పించిన కళాతపస్వి ఎస్.వి. రంగారావు. ప్రపంచంలో ఆయనతో సరితూగగల మహానటులు చాలా కొద్దిమందే వుంటారు.

రంగారావు కవి, కవితాత్మగల నటుడు. ఉమర్‌ఖయ్యాం భావాలను ఆపోసన పట్టిన భావుకుడు. తరతరాల ఆంధ్రప్రజలు గర్వించదగ్గ విశ్వనట చక్రవర్తి

ఆయన దక్షిణ భారత చలన చిత్ర వినీలాకాశంలో నిరంతరం వెలుగొందే ఉజ్వల తార. భావితరానికి ధ్రువతార. ■

రంగ రంగ నటవైభవం



ఎస్.వి.ఆర్. ఏ పాత్ర పోషించినా ఎంతో వైవిధ్యం కనిపిస్తుంది. తెరమీద ఆయన ఉంటే కళ్లు అటే పోతాయి. ఆ విగ్రహం అలాంటిది. ఆచితూచినట్టుండే ఆయన కదలికలు, ఒక క్రమపద్ధతి ప్రకారం సాగే డైలాగ్ డెలివరీ ఇవన్నీ ఆయనను ప్రత్యేకంగా నిలబెడతాయి. ఇలాంటి ప్రత్యేకతల్లో రంగారావుకు సాటి రాగల హాలివుడ్ నటులు పీటర్ ఉస్తినోవ్, ఆంథోనిక్విన్‌లు మాత్రమే కనిపిస్తారు. రంగారావు విలక్షణ మూర్తిత్వాన్ని వెదుక్కుంటూ ఎన్నో పాత్రలు వచ్చాయి. అయినా ఆయనకు తృప్తి ఉండేది కాదు. ఇంకా ఏవేవో పాత్రలు వేయాలని తపిస్తూ ఉండేవారు. రవీంద్రుని కాబూలీవాలా చేస్తే ఉచితంగా నటిస్తానన్న కళావేశం ఆయనది. 'పాతాళభైరవి'లోని నేపాళ మాంత్రికుని పాత్రను రసవత్తరంగా పోషించటానికి షేక్స్‌పియర్ వ్రాసిన 'మర్చెంట్ ఆఫ్ వెనిస్' నాటకంలో పోషించిన షైలాక్ పాత్ర కొంత వరకూ దోహదం చేసింది అనే అభిప్రాయాన్ని ఒకసారి వెలిబుచ్చారు యస్.వి. రంగారావు.

ఆయనకు ఆప్తుడైన టి.వి. రామానందం తీసిన 'వరూధిని' చిత్రం (1946)లో కథానాయకుడైన ప్రవరాఖ్యుని పాత్రను పోషించారు. ఆ చిత్ర పరాజయం ఆయనకు నిరాశను మిగిల్చింది.

అయితే వాయిస్ కల్చర్‌తో నవరసాల్ని అద్భుతంగా పలికించి పాత్రలు పండించగలిగిన మహానటుడ్ని తెలుగు తెర వదులుకోవటానికి యిష్టపడలేదు. 1950లో పల్లెటూరి పిల్ల, షావుకారు చిత్రాల్లో గుర్తించదగిన పాత్రలు లభించాయి.

1951లో కె.వి. రెడ్డి పింగళి అపూర్వ సృష్టి విజయావారి 'పాతాళభైరవి' రంగారావు నట జీవిత సువర్ణాధ్యాయానికి నాంది పలికింది. ఇహ నాటి నుంచి నటుడిగా ఆయన వెనుతిరిగి చూడలేదు.

ఎక్కడో ప్లాట్‌పారం మీద ముక్కుపుటాలెగరేసిన ఓ తమాషా వ్యక్తిని చూసి, ఆ మేనరిజానికి హాస్యాన్ని జోడించి 'పెళ్లి చేసి చూడు'లోని ధూపాటి వియ్యన్న పాత్రని పండించారు.


ఎంతటి సంక్లిష్ట సమాసాన్నయినా అలవోకగా పలికేవారు. అందమైన, అర్థవంతమైన విరుపులతో భాషను చక్కగా డ్రమెటైజ్ చేసి ఆ పాత్రను (సుయోధనుడు కావచ్చు, కీచకుడు కావచ్చు, లంకాధీశుడు కావచ్చు - బతికి చెడ్డ జమీందారు కావచ్చు) సజీవంగా ఆవిష్కరించగల అనన్య ప్రతిభ ఆయన సొత్తు. మార్క్‌ట్వైన్ రచన ఆధారంగా తీసిన 'రాజా-పేద'లో ముసలి రాజుగా ఒక్క చూపులో దుష్టుల పన్నాగాన్ని కనిపెట్టి- అదే సందర్భంలో యువరాజు భవిష్యత్తు గూర్చి కలత చెందినట్టు ఉచ్ఛ్వాసనిశ్వాలతో కూడిన డైలాగు డెలివరితో ఆయన చూపిన నటనలో భాషకు అందని భావాలు కన్పిస్తాయి.

సిలాస్ మేరినర్ రచన ఆధారంగా బి.యన్.రెడ్డి రూపొందించిన 'బంగారు పాప'లో మూడు దశల్లో - అమాయకత్వం, ఆవేశం, శాంతం మూర్తీభవించిన కోటయ్యగానూ, శరత్ 'నిష్కృతి' ఆధారంగా తీసిన 'తోడి కోడళ్ళు'లో మతిమరుపు లాయర్ కుటుంబరావుగానూ, బీభత్సం సృష్టించిన 'మాయాబజార్' ఘటోత్కచునిగానూ, పాండవ వనవాసంలో అవమాన భారంతో ఆత్మహత్యాయత్నానికి దిగిన సుయోధనునిగా ఆయన చూపిన వైవిధ్య నటనకు నీరాజనం పట్టింది ప్రేక్షకలోకం.

స్వీయ దర్శకత్వంలో చదరంగం, బాంధవ్యాలు (నంది అవార్డు పొందినది) చిత్రాలు నిర్మించటం సరదాగా 'పంజరంలో పక్షులు' నాటకంలో నటించటం, చెప్పుకోదగ్గ ముచ్చట్లు. కాగా తెలుగువారితో సమానంగా తమిళ ప్రేక్షకుల (పార్థివన్ కణవు- పడికాద మేధై మొ॥చిత్రాలు) ఆదరాభిమానాల్నిచూరగొన్నారు. 'క్రికెట్' ఆట అంటే అమిత అభిమానం చూపించేవారాయన. కాల పరీక్షకు నిలిచే అగ్రశ్రేణి నటుల్లో ప్రథమ స్థానం ఆయనదే.

- యస్.వి. రామారావు

ఆచితూచినట్టుండే ఆయన కదలికలు, ఒక క్రమపద్ధతి ప్రకారం సాగే డైలాగ్ డెలివరీ ఇవన్నీ ఆయనను ప్రత్యేకంగా నిలబెడతాయి. ఇలాంటి ప్రత్యేకతల్లో రంగారావుకు సాటిరాగల హాలివుడ్ నటుడు ఆంథోనిక్విన్ ఒక్కడే అనిపిస్తుంది. రంగారావు విలక్షణ మూర్తిత్వాన్ని వెదుక్కుంటూ ఎన్నో పాత్రలు వచ్చాయి. అయినా ఆయనకు తృప్తి ఉండేది కాదు. ఇంకా ఏవేవో పాత్రలు వేయాలని తపిస్తూ ఉండేవారు.



ఆరుపదుల నేను సినిమా మ్యూజింగ్స్

- పెద్దిభొట్ల సుబ్బరామయ్య

నేను చూసిన మొట్టమొదటి సినిమా పేరు 'జయప్రద'. ఒక మహాపతివ్రత కథ. ఏ ఊళ్లో చూశానో బొత్తిగా గుర్తు లేదు. ఎందుకంటే మా నాన్నగారు రైల్వే స్టేషను మాస్టరుగా ఏవేవో ఊళ్లు తిరుగుతూ ఉండేవారు. నా చిన్నతనం అంతా రకరకాల చిన్న చిన్న రైల్వే స్టేషన్ల పక్కన గడిచింది. సినిమాలో ఆ పతివ్రత ఒక దుర్మార్గుడి చేత వెంబడించబడి ఒక పెట్టెలో బందీ అయిపోతుంది. ఆ పెట్టె పెద్ద వరద వెల్లువలో కొట్టుకుపోతూ ఉంటుంది. అప్పుడు నేను 'అయ్యో! పాపం' అనిపించి పెద్దగా ఏడ్చాను. అప్పుడు నన్ను ఎవరో పెద్దావిడ ఎత్తుకుని హాలు బయటి ఆవరణలోకి తీసుకుపోయి సముదాయించడం నాకు గుర్తు.

నా పదో ఏట మొదటి స్వాతంత్ర్యదినోత్సవం ఆగస్టు పదిహేను, నలభై ఏడు నాటికి, నెల్లూరులో ఉన్నాము. మా ఫాదర్ అక్కడ సి.బి.సి.గా ఉండేవారు. అప్పటి నెల్లూరు ఇప్పటివలె దారుణమైన రద్దీ పట్నం కాకపోయినా, ఆనాటికది ఒక మహా పట్నమే. ప్రశాంతంగా ఉండేది. అక్కడ ఊహ తెలిసి మొదటి సినిమాలు చూశాను. అక్కడి వినాయక హాలు ప్రసిద్ధం.. ఆ హాలు మధ్యలో పెద్ద స్తంభమూ ప్రసిద్ధమే. 'న్యూ టాకీసు' అప్పటికి కొత్త. ఇప్పుడది పెద్ద పెద్ద డాబుసరి సినిమా హాళ్ల మధ్య దీనంగా మిగిలిపోయి 'ఉద్ధతుల మధ్య పేదల కుండతరమె' అన్నట్టు ఉంది. సినిమా చూడాలనుకుంటూ మా ఫ్రెండ్స్ ఇద్దరు ముగ్గురు నన్ను 'కాకా' పట్టేవాళ్లు. మేము స్టేషనుకు వెళ్లి మా నాన్నగారిని మంచి చేసుకుని ఒక చీటీ (అందులో ఆయన ఏం వ్రాసేవారో మాకెవ్వరికీ అర్థమయ్యేది కాదు) తీసుకుని వెళ్తే చాలు, రాచ మర్యాదలతో వెనక క్లాసులో కూర్చోబెట్టేవారు. 'చంద్రలేఖ' వగైరాలు అక్కడే చూశాము. మా జట్టులో మా పొరుగమ్మాయి, తమిళుల పిల్ల సరోజ ఉండేది. 'మనల్ని అన్యాయంగా వెనక కూర్చోబెడుతున్నార'ని గోల చేసేది. అవి అమాయకపు రోజులు. స్టోనవుస్ పేటలో మా యింట్లో మాత్రమే గ్రామఫోను, విస్సావారి పార్కు వెనక ఘంటసాల బలరామయ్యగారి ఇంట్లో (ముగ్గురు మరాఠీలు, బాలరాజు నిర్మాత) మాత్రమే రేడియో ఉండేవి, అన్నట్టు వారి ఇంట్లో 'ముగ్గురు మరాఠీల'లో నటించిన కుక్కలు కూడా ఉండేవి. వాళ్ల ఇల్లు ఆనాటికి టూరిస్టు కేంద్రం. ఎవరూ నవ్వకుండా ఉంటే మరో విషయం కూడా చెబుతాను. ఆ రోజుల్లోనే (వేసవి కాలం ఇంటి వెనక విశాలమైన ఆవరణలో బాదం చెట్టు క్రింద అందరు కూర్చుని ఉండగా) 'గ్రామఫోను ఎట్లా పాడుతుంది?' అని చర్చ వచ్చినప్పుడు మాలో మాకంటే మూడు నాలుగేళ్ల పెద్ద వెధవ (నాగరాజు వాడిపేరు) ఒక మనిషిని బాగా నొక్కేసి పెట్టెలో పెడతారని, మనం 'కీ' ఇచ్చినప్పుడల్లా వాడు పాట ఎత్తుకుంటాడని నమ్మబలికితే, నేను నమ్మి ఒకనాడు ఇంట్లో ఎవరూ లేకుండా చూసి గ్రామఫోను పక్కన కూర్చుని లోపలివాణ్ణి రకరకాలుగా పిలిచి బదులు రాక, వాడు లోపల చచ్చిపోయాడేమో చూద్దామని అంతా విప్పేశాను. లోపల ఏవో పళ్ల చక్రాలు, ముళ్ల చక్రాలు తప్ప ఎవరూ కనబడక భయపడి అంతా వొదిలేసి పారిపోయాను. ఆ రాత్రి మా పెద్దన్నయ్య చేతిలో తిన్న దెబ్బలు ఇప్పటికీ గుర్తున్నాయి. అప్పటి పాటలన్నీ ఇప్పటికీ ఇష్టమే. పంకజ్ మల్లిక్, కె.ఎల్. సైగల్, సి.హెచ్. ఆత్మా ఇంకా ఎవరెవరివో మధుర స్వరాలు... ఇప్పటికీ మంచి గంధపు సుగంధంలా వెన్నాడుతూనే వున్నాయి.

త్యాగయ్య, వేమన, భక్తపోతన సినిమాలు చూసి కొన్నాళ్లు ఆ పాటలే పాడుకున్నాం.

'పల్లెటూరి పిల్ల', 'అపూర్వ సహోదరులు' (ఎం.కె. రాధా ద్విపాత్రాభినయం) తర్వాత 'పాతాళభైరవి' వంటివి చూసి ఇంటి వరండాల్లో ఫైటింగులుచేసేవాళ్లం. 'లైలామజ్ను' చూసి చాలా రోజులపాటు 'పయనమయే ప్రియతమ నను మరచిపోకుమా' అనీ 'కీలుగుర్రం' చూసి 'కాదు సుమా కల కాదు సుమా' అని కూనిరాగాలు... 'స్వప్నసుందరి' చూశాక 'మరీ అన్యాయం.. నాక్కూడా కలలో ఒక సుందరి కనిపించింది. మా వీధిలోనే ఒక అమ్మాయి పోలికలతో 'కానగనైతినిగా.. నిన్నూ కానగనైతినిగా ఓ..ఓ..ఓ.. స్వప్నసుందరీ... కానగనైతినిగా... నా కలలోనీ సుధాలోకమూ మహామాయమేనా..'' అని పాడుకుంటూ కొన్ని పిచ్చి వాక్యాలు ఒక చిన్న డైరీలో కూడా రాసుకున్నాను. ఆ తర్వాత అంతకన్నా ఏం చెయ్యాలో తెలియక


పెద్ద మనుషులు

సినిమా చూడాలనుకుంటూ మా ఫ్రెండ్స్ ఇద్దరు ముగ్గురు నన్ను 'కాకా' పట్టేవాళ్లు. మేము స్టేషనుకు వెళ్లి మా నాన్నగారిని మంచి చేసుకుని ఒక చీటీ (అందులో ఆయన ఏం వ్రాసేవారో మాకెవ్వరికీ అర్థమయ్యేది కాదు) తీసుకుని వెళ్తే చాలు, రాచ మర్యాదలతో వెనక క్లాసులో కూర్చోబెట్టేవారు.

ఊరకుండిపోయాను. 'జీవితం (డడడా ఫేం) చూసి నేను కూడా ఏదో ఒక వాద్యం నేర్చుకోవాలని ఒక పాత మంచి నీళ్ల కుండను తుడిచి ఘటహద్యంగా వాయించబోయి పగలగొట్టినట్టు కూడా జ్ఞాపకం.

అప్పుడే 'పెద్ద మనుషులు' (ఇబ్సన్ నాటకం పిల్లర్స్ ఆఫ్ సొసైటీ ఆధారంగా), (అంతా మనవాళ్లే' వంటి చక్కని చిత్రాలు కూడా వచ్చియి. 'మల్లీశ్వరి' అయితే ఆరుసార్లుచూసినా తనివితీరలేదు. ఆనాటికి హిందీలో 'అమర్ భూపాలీ', శాంతారాం నిర్మించిన అపురూప చిత్రాలు సురంగ్, పర్‌ఛాయిస్ , ఇంకా బై జూబావ్‌రా'లు చూసి 'అబ్బో.. సినిమా ఎంత గొప్పది' అనుకున్నాను. షోరాబ్ మోడీ నిర్మించిన, నటించిన 'సికిందర్'లో అలగ్జాండరు సేనలు వెనుదిరిగి నదిలో పెద్ద పెద్ద పడవలలో వెళ్లిపోతున్న దృశ్యం ఇప్పటికీ అద్భుతమనిపిస్తుంది. 'బైజూబావ్‌రా' ప్రేరణతో తెలుగులో ఆదుర్తి మొదటి చిత్రం (?) 'అమర సందేశం' వచ్చింది. అది సంగీత ప్రధాన చిత్రం. అందులో ఒక విచిత్ర విషయం ఏమిటంటే శ్రీశ్రీ ఒక పద్యం వ్రాశాడు ప్రతి పాదం చివర సప్త స్వరాలు వచ్చే విధంగా... అది ఇప్పటికీ నాకు గుర్తే.

సదసత్కళాక్షీరజల విభాగ క్రియా నిపుణహంసీతురంగిత విలాస

రిపువద జ్ఞాన పరిభ్రాంతికరి పుస్తక హస్త పారిజాత సుకుమారి

గగనాపగా సమాన గంభీరభాక్కమవీణా గీతికా తరంగ

మజమాధురీ మంజుమంజులగాన సదక్షదామ

పరభృత కిశోర పంచమస్వరకలాప

దరహాసన మధురారవింద మకరంద

తర్వాతి పాదాలు గుర్తు లేవు.

'జీవితం', 'సంసారం' సినిమాలలో కొండొకచో నేపథ్యంలో 'మల్లీశ్వరి'లోనూ హిందీ ట్యూన్లు కాపీ కొట్టారని అప్పటికే మాకు తెలిసిపోయింది.

ఈసరికి విదేశీ చలనచిత్రోత్సవాలలో ప్రతిష్టాత్మకమైన బహుమతులు పొందిన అద్భుత చిత్రాలువచ్చాయి. ఒంగోలు వంటి ఊళ్లో కూడా వాటిని రెండు మూడు రోజుల పాటు అయినా ప్రదర్శించేవారు. తెలుగు సినిమాలు తక్కువగా ఉండడంతో మామూలు హిందీ సినిమాలు, ఇంగ్లీషు సినిమాలు గ్యాప్‌లో వేస్తుండేవారు. ఆ విధంగా డీసికా, బైసికిల్ తీవ్స్, జపానీ చిత్రాలు 'యూకివరసూ', 'రషోమోన్' వంటివి చూసి సినిమాలంటే ఇలా కూడా ఉంటాయనీ సినిమాల్లో కూడా సామాజిక వాస్తవికత ఉండాలనీ తెలుసుకున్నాం. అప్పుడే బిమల్ రాయ్ 'దోబిఘా జమీన్' వస్తే చూసి చాలా స్ఫూర్తి పొందాము. దీన్తో మా చదువులో కూడా మార్పు వచ్చింది. ఎంతసేపూ కొవ్వలి, జంపనలో కాదు తెలుగులోనూ చదవవలసినవి ఉన్నాయని తెలుసుకుని వెదికి వెదికి మరీ పెద్ద రచయితల రచనలు చదివాము. ఇంగ్లీషులో సాహిత్యం చదవడం కూడా అప్పుడే ఉధృతంగా మొదలయింది. దొరికిన పుస్తకాలు దొరికినట్టు హెమింగ్వే, హార్డీ, ఇబ్సన్, ఓ హెన్రీ, మామ్, హ్యూగో, డ్యూమా, రొమేరోలా వంటి రచయితలను పట్టుకుని గట్టిగా చదవడం తప్ప క్లాసు పుస్తకాలు చదవడం తక్కువే అయినా ఏ క్లాసు తప్పలేదు. అన్నీ తప్పకుండానే ప్యాసయ్యేవాణ్ణి.

మనదేశపు సినిమా రాజధాని 'బొంబాయి' నుంచి 'ఏకోహిరాస్తా' వంటి సమస్యాత్మక చిత్రాలు చాలా వచ్చియి. అయితే అంతా ధ్వనిమయం, శబ్దమయం, వాగుడుమయం. దేవానంద్ తమాషాలు, రాజ్‌కపూర్ ఆడంబరాలు... అంతా అట్టహాసంగా ఉండేది. ఆ సమయంలోనే సత్యజిత్‌రే 'పథేర్ పాంచాలీ' వచ్చి పెద్ద సంచలనం సృష్టించింది. అసలు అటువంటి నవలలను, పూర్తి జీవితాన్ని వాస్తవికతను గుండెలు పిండేట్టు చిత్రించిన నవలలను, వర్తక సినిమావారు దూరంగా ఉంచుతారు. జీవితాన్ని అత్యంత సహజంగా ఏ ఆడంబరాలు ఆర్భాటాలు ప్రదర్శించకుండా చిత్రించే కథలను సినిమావారు

గ్రహించడానికి వెనుకాడుతారు. అటువంటిది 'పథేర్ పాంచాలీ' వంటి అతి సహజ జీవిత చిత్రణతో కూడిన నవలను సినిమాగా తీయడానికి గొప్ప కమిట్‌మెంట్ కావాలి, ధైర్యముకావాలి. మామూలు సినీ ప్రేక్షకులను నిరాకరించగల, తిరస్కరించగల సాహసం కావాలి. ఆ సినిమా విజయవాడ విజయా టాకీసులో ఉదయం ఆటగా వేస్తే చూసి బిత్తరపోతూ బైటికి వచ్చాను. ఇక 'రే' సినిమా వస్తే 'అపరాజిత', 'అపూర్ సంసార్' మొదలుకొని 'ప్రతిద్వంద్వ' వరకూ ఏదీ వొదిలిపెట్టలేదు. ఏదో ఒక కాల్పనిక కృత్రిమ సాహిత్య లోకంలోనుంచి మన వాస్తవిక లోకంలోకి వచ్చిపడ్డట్టు అనిపించింది. దాంతో ఆలోచనల పరిధి, గ్రహణ శక్తి పరిధీ పెరిగాయి. సాహిత్య లోకంలో వచ్చే మార్పులకు ఇది తోడై మన 'న్యూరిచ్ క్లాస్ ఇన్వెస్టర్లు' కొంత డబ్బుతో మెయిలెక్కి మద్రాసు చేరుకుని తీసే మామూలు చిత్రాలు బొత్తిగా, ఏదో కొద్ది చిత్రాలు తప్ప, రుచించడం మానేశాయి. ఏవైనా చూసినా కేవలం కాలక్షేపం కోసం ఆ తిక్క సినిమాలుచూడ్డం తప్ప వాటివల్ల లాభ పడిందేమీ లేదు.

విజయవాడ వంటి నగరంలో అప్పటికి అంటే దాదాపు అరవై డెబ్భై దశకం వరకు సినిమా ఒక భోగం. సినిమాహాళ్లు హాయిగా ఉండేవి. హాలు యాజమాన్యాలు ప్రేక్షకులను అమితంగా గౌరవించేవి. ప్రేక్షకులను హాలు యజమానులు పేట్రన్స్ అని వ్యవహరించేవారు. క్రమంగా హాళ్ల సంఖ్య పెరిగి ప్రేక్షకుల సంఖ్య పెరిగి సినిమాల సంఖ్య వెర్రిగా పెరిగి ప్రేక్షకుల పట్ల గౌరవం తగ్గింది. హాళ్ల ముందు లాఠీలు ధరించిన కాపలాదార్లు బయలుదేరారు. విశ్రాంతి సమయాలలో తలుపులు మూసి ప్రేక్షకులను బందీలను చెయ్యడం మొదలైంది. అల్లరి ఆగమూ తోపిడీ రద్దీ ఖర్చూ ఎక్కువైంది. సినిమా టిక్కెట్లలో కూడా బ్లాక్ మార్కెటింగ్ బలిసింది. అదే సమయంలో అంటే అరవై దశకం నుంచే మన సినిమాలలో అవసరానికి మించి హింస, అశ్లీలత, చోటుచేసుకున్నాయి. నటులు స్థాయికి మించి విజృంభించి విజయవాడను సినిమా పెట్టుబడి కేంద్రంగా తమ తమ సామ్రాజ్యాలను నిర్మించుకున్నారు. ఎవరి బ్యానర్లు వారివి, ఎవరి పంపిణీ సంస్థలు వారివి. అనారోగ్యకరమైన పోటీ పెరిగింది. రచయితలు నిర్మాత కావలసినదేదో వ్రాసిపెట్టే కలం శ్రామికులైనారు. తమ తమ వ్యానిటీ తీర్చుకునేందుకు ఎవరికివారు తాపత్రయపడ్డారు. తత్ఫలితంగా వాసి తగ్గి రాశి పెరిగి కేవలం రికార్డులు స్థాపించడానికే ఇదంతా అన్నట్టు జరిగిపోయింది. ఇప్పటి పరిస్థితిని గురించి చెప్పనే అక్కరలేదు.

"దో ఆంఖే..." "జాగ్‌తేరహో" 'ప్యాసా' వంటి అత్యుత్తమ చిత్రాలందించిన బొంబాయి సినిమా ఈనాడు వ్యసనపరుల, మాఫియా గ్యాంగుల చేతులలో నలిగిపోతున్నది. ప్రేమకథల పేరుతో స్త్రీని కించపరిచే ఇతివృత్తాలతో, ప్రేక్షకులకు కేవలం చక్కలిగింతలు పెట్టి మురిపించే అధమస్థాయి హాస్యంతో, తుపాకుల బాంబుల మోతలతో, నగ్న శరీరాల నటీమణుల దారుణ విన్యాసాలతో నిండి బొంబాయి సినిమా దారుణంగా దీనంగా దుర్భరంగా తయారైంది. నిజానికి భారతదేశం వంటి దేశంలో ఇంత ధనం ఈ సెల్యులాయిడ్ మీద వ్యర్థంగా ఖర్చు చేయతగునా అని ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఒక తెలుగు సినిమా పాటలను స్విట్జర్లాండ్‌లో చిత్రించడం ఏమిటి? అని ఎవరూ ఆలోచించరు, ప్రశ్నించరు. ఇంగ్లీషు సినిమాలు చూడటం అప్పుడు - అరవై దశకంలో - ఒక వ్యసనం. అవి కౌబాయ్ సినిమాలయినా మరొకటి అయినా తప్పనిసరిగా చూసేవాణ్ణి.. గ్లెన్‌ఫర్డ్, దిలీప్‌లాగా, నా అభిమాన నటుడన్నమాట. హెమింగ్వే ఫర్ హూమ్ ది బెల్‌టోల్స్" (ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్, గ్యారీ కూపర్) 'ఫేర్‌వెల్ టు ఆర్మ్స్ (టైరన్ పవర్) 'ఓల్డ్‌మాన్ అండ్ దిసీ' (స్పెన్సర్ ట్రేసీ) వంటి క్లాసిక్స్‌తోపాటు హిచ్‌కాక్ సినిమాలు వస్తే వొదిలేది లేదు. గురువుగారు విశ్వనాథ సత్యనారాయణగారొకవైపు నుంచీ నేనొక వైపునుంచీ లీలామహల్‌లో ఒకరికొకరు తారసపడేవాళ్లం. వాల్ట్‌డిస్నీ ఫుల్ లెంగ్త్ కార్టూన్

మనదేశపు సినిమా రాజధాని 'బొంబాయి' నుంచి 'ఏక్‌హీరాస్తా' వంటి సమస్యాత్మక చిత్రాలు చాలా వచ్చాయి. అయితే అంతా ధ్వనిమయం, శబ్దమయం, వాగుడుమయం. దేవానంద్ తమాషాలు, రాజ్‌కపూర్ ఆడంబరాలు... అంతా అట్టహాసంగా ఉండేది. ఆ సమయంలోనే సత్యజిత్‌రే 'పథేర్ పాంచాలీ' వచ్చి పెద్ద సంచలనం సృష్టించింది.


పాతాళభైరవి

సినిమాలు, చార్లీచాప్లిన్ కళాఖండాలు, లారెల్ అండ్ హార్డీ హాస్య చిత్రాలు వొస్తే టైటిల్స్ తో సహా చూడాల్సిందే. వెర్రి పుస్తకాలు చదివితే పాఠకుడు వెర్రి అవుతాడు, మంచి పుస్తకాలు చదివితే మంచివాడవుతాడు. అట్లాగే వెర్రి సినిమాలుచూస్తే మన పిల్లలు వెర్రి వాళ్లవుతారు.మంచి సినిమాలు చూస్తే మంచి వాళ్లవుతారు. ఈ తర్కం ఎప్పుడూ కరెక్టే.

'క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్' అనే ఒక రష్యన్ చిత్రం... రెండవ ప్రపంచ యుద్ధ భీభత్సం నేపథ్యంగా వచ్చిన ఎంతో గొప్ప చిత్రం. ఆ సినిమాను ఇండియా మొత్తంమీద విడుదల చేసినవాడు సునీల్‌దత్. మొట్టమొదటి భారత చలనచిత్రోత్సవంలో బంగారు నెమలి బహుమతి పొందిన సింహళ చిత్రం 'గాంపెరాలియా' అనేదొక మరపురాని ఉత్తమ చిత్రం. 'వేజెస్ ఆఫ్ ఫియర్' ఫ్రెంచి సినిమా... గుండెలు జల్లుమనిపించే జీవిత వాస్తవికతను చిత్రించినది.. విదేశీ చిత్రాలకు మన హాల్సువారు 'ఎర్రగుర్రం', 'కదిలే తంతా' వంటి పేర్లు పెట్టి ప్రదర్శించేవారు. దానికి విరుద్ధంగా 'వేజెస్ ఆఫ్ ఫియర్', క్యాన్స్ చిత్రోత్సవంలో కాబోలు, ప్రథమ బహుమతి పొంది వచ్చింది. దానికి 'నెత్తురుకూడు' అని అద్భుతంగా పేరు పెట్టారు. ఆ సినిమా నావలెనే కొందరికయినా గుర్తుండి ఉంటుంది. వేలకొద్దీ సినిమాలు చూశానా? దాదాపు మూడు వంతులుపైగా మరిచిపోయాను. అది మరిచిపోదగినవే. కొన్ని మరువలేము. 'టుసర్ విత్ లవ్' సినిమా మరువగలమా? అందులో సిడ్నీ పాటియే అనే నటుణ్ణి మరువగలమా? అలాగే... ఒక పదిహేను నిమిషాల మహత్తర కళాఖండం. 'ది గోల్డెన్ ఫిష్' అందులో ఒక బాలుడు లాటరీలో ఒక బంగారు చేపను గెలుచుకుని ఇంటికి తెచ్చి ఒక గాజు జాడీలో నీటిలో ఉంచుతాడు. ఆ చేప తన బందిఖానా తప్పినందుకూ తనను ఇష్టపడే బాలుణ్ణి చేరినందుకూ ఆనందంతో వొళ్లు తెలియకుండా ఎగిరెగిరి నృత్యం చేస్తూ ఉంటుంది. దాన్ని ఆరగించాలని అంతకు ముందునుంచే ప్రయత్నిస్తున్న నల్లని భయంకరమైన పిల్లి విలన్ ఆ జాడీ పక్కనే వేచి ఉంటుంది. ఆనందంతో జాడీ నీళ్లలో ఎగిరెగిరి పడుతున్న బంగారు చేపనుక్రింద పడినప్పుడు అదనుచూసి నేర్పుగా నోట కరచుకుంటుంది. అయితే అది వెనుదిరగబోతుండగా ఆ చేప అదృష్టవశాత్తు మళ్లీ పిల్లి నోటిలోనుంచి జారి నీళ్లలో పడిపోతుంది. ఇంతలో ఆ బాలుడు

ముగ్గురు కొడుకులు' అనే యాభై దశకం నాటి సినిమాలో 'పాత ఇనుప సామానులు కొంటాం' అనేది గొప్ప జోక్... 'రోజులు మారాయి'లో రేలంగి విలన్. రౌడీ అన్నమాట... పెద్ద దుడ్డు కర్రతో తిరుగుతూ ఉంటాడు. పంచలోకి రాగానే కుక్క మొరుగుతుంది. రేలంగి భయపడతాడు. పెద్దాయన 'ఒరే! అరిచేకుక్క కరవదని తెలియదా!' అంటాడు.

వస్తాడు. విలన్ పారిపోతుంది. బంగారు చేప బ్రతికిపోతుంది. పదిహేను నిమిషాల ఆ సినిమా దాదాపుముప్పయి అయిదు నలభై ఏళ్లపాటు నా మనసులో ముద్రితమై ఉండిపోయిందంటే అతిశయోక్తి అనిపిస్తుందేమో! ఆ పిల్లి నోటిలోనుంచి చేప జారి పడే దృశ్యం తీయడానికి పాతిక బంగారు చేపలను బలిపెట్టవలసి వచ్చిందట! ఎందుకంటే నోటికందిన చేపను పిల్లి అమాంతం భోంచేసేస్తుంది కదా! ఇప్పటికీ చార్లీచాప్లిన్ 'మోడరన్ టైమ్స్' చూస్తే 'గ్రేట్ డిక్టేటర్' చూస్తే 'గోల్డ్ రష్' చూస్తే, 'ది కిడ్' చూస్తే ఎంతో ఉత్తేజం.. గొప్ప రిలీఫ్...

హాస్యం ఎలా ఉండేది !

ముగ్గురు కొడుకులు' అనే యాభై దశకం నాటి సినిమాలో 'పాత ఇనుప సామానులు కొంటాం' అనేది గొప్ప జోక్... 'రోజులు మారాయి' లో రేలంగి విలన్. రౌడీ అన్నమాట... పెద్ద దుడ్డు కర్రతో తిరుగుతూ ఉంటాడు. పంచలోకి రాగానే కుక్క మొరుగుతుంది. రేలంగి భయపడతాడు. పెద్దాయన 'ఒరే! అరిచేకుక్క కరవదని తెలియదా!' అంటాడు. రేలంగి 'నీకూ నాకూ తెలుసు.. ఆ కుక్కకు తెలియొద్దూ!' అని జవాబిస్తాడు. అప్పటి 'సంసారం'లో అత్తగార్లిద్దరు, ఇద్దరూ గయ్యాళి గంపలే. ఒకరినొకరు బెదిరించుకుంటూ ఉంటారు! నేను బొంబాయి, కలకత్తా, ఢిల్లీ తిరిగొచ్చాను. అని బెదిరిస్తుందొకావిడ. రెండో ఆవిడ 'ఓస్ ఇంతేనా! నువ్వేమిటి, మూడు కాసుల కార్డుముక్క వెళ్తుంది' అని జవాబిస్తుంది. ఇవాళ్టి హాస్యంతో పోల్చుకోండి... అన్నట్టు సినిమా విమర్శలు పత్రికలలో ఎప్పుడూ లేవు. పత్రికలకు సినిమా ప్రకటనలు కావాలి కనుక.. సమీక్షలుండేవి. నామమః.. ఇప్పుడు అవీ లేవు.. తక్కువ స్థాయి పొగడ్తలు తప్ప.. ఒకప్పుడు 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో 'పాతాళభైరవి - మల్లీశ్వరి' ఈ రెండు చిత్రాలను కలిపి పోలికలు చూపించే ఒక ఐటమ్ కొందరు పాఠకులకయినా గుర్తుండి ఉంటుంది. సినిమా కాలమిస్టుల స్థాయి అంత ఉన్నతం ఆనాడు... పాతకాలపు సినిమాలు గొప్ప రిలీఫ్‌గా ఉంటున్నాయని ఎవరో అన్నారీమధ్య. అవును.. తెలుగు పోతన ఎంత ఫ్రెష్‌గా ఉంటుంది!

'పాతాళభైరవి' ఎంత శుభ్రంగా ఉంటుంది? 'మల్లీశ్వరి' ఎందుకు ఇప్పటికీ తృప్తి ఇస్తుంది? అప్పటి 'చా.చా' సినిమాలెందుకు బాగున్నాయి. ఇన్నేళ్ల తర్వాత నేను అప్పటి మిత్రులతో కలిసి ఈ మధ్య 'పథేర్ పాంచాలీ' ప్రత్యేక ప్రదర్శనకు వెళ్లబోతూ 'అంత పాత సినిమా ఇప్పుడెలా ఉంటుందో'' అని ప్రకాశంగానే అనుమానం వెలిబుచ్చాను. కాని ఆశ్చర్యం! ఇప్పుడా చిత్రం మరింతగా హృదయం మీద టానిక్‌లాగా పని చేసింది. ఉత్తమ కవిత, ఉత్తమ గేయం, ఉత్తమ కథానిక ఏ కారణాల చేత శాశ్వతత్వం సంపాదించుకుంటాయో ఆ కారణాల చేతనే ఉత్తమ చిత్రం కూడా శాశ్వతత్వాన్ని పొందగలుగుతుంది., అనవసరపు పైపైఆకర్షణలు సాంకేతిక బాదుడులు, అల్లరులూ, తాత్కాలిక పొంగులు హంగులు అన్నీ ఏవీ నిలవవు. హృదయాన్ని తాకే లక్షణం ముఖ్యం.. అది నేటి చిత్రాలలో ఒకటి రెండింటికైనా ఉంటుందా అనేది అనుమానమే. ■

వలువలు లేవు విలువలూ లేవు ఇవేమి సినిమాలు బాబూ!



'గొల్లభామ'లో మోహిని పాత్రతో రంగప్రవేశం చేసిన అంజలీదేవి ఆ తర్వాత సీత, అనసూయ, సక్కుబాయి వంటి సాధ్వీమణుల పాత్రలు, అనార్కలి వంటి ప్రేమ మూర్తుల పాత్రలను పోషించి ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. అయిదు దశాబ్దాల సినీ చరిత్రకు ఆమె ప్రత్యక్ష సాక్షి.

వ్యాపారంగా మారిన సినిమా రంగంలో విలువలు దిగజారుతున్నాయని, భవిష్యత్ తరాల వారు ఎలాంటి సినిమాలు చూడాల్సి వస్తుందో అని ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం సెన్సార్‌బోర్డు అనేది ఒకటి ఉందా అని అంజలి సందేహం వ్యక్తం చేశారు. కళాకారులకు గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రభ ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో అంజలి వెలిబుచ్చిన అభిప్రాయాల వివరాలలోకి వెళితే...

పాత్ర ఎంపికలో అప్పటికీ ఇప్పటికీ తేడా వివరిస్తారా?

డబ్బు ముఖ్యం కాదు. మంచి క్యారెక్టర్ కోసం ఎదురు చూసేవాళ్లం. ముందుగా డబ్బు గురించి మాట్లాడే వాళ్ళం కాదు. క్యారెక్టర్ నచ్చితే ఉచితంగా నటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. తెలుగుతోపాటు తమిళ, హిందీ భాషా చిత్రాలలో కూడా నటించాను. మొదట రంభ, మోహిని లాంటి పాత్రలు లభించాయి. మంచి క్యారెక్టర్ కోసం ఎదురు చూసేదాన్ని. పల్లెటూరు పిల్ల సినిమాతో ఆ అవకాశాలు మొదలయ్యాయి.



స్వప్నసుందరిలో అక్కినేనితో

సినిమాలో డబ్బింగ్ ప్రాముఖ్యత పెరిగింది. మీ అభిప్రాయం ఏమిటి?

మూడు భాషలలో నటించాను. డబ్బింగ్ అవసరం రాలేదు. డబ్బింగ్ ఎంత బాగా ఉన్నప్పటికి 90 శాతమే సహజత్వం వస్తుంది. ఇప్పుడు మొత్తం డబ్బింగ్, ఎంత మంచి ఆర్టిస్ట్ అయినా ఎఫెక్టివ్‌గా ఉండదనేది నా అభిప్రాయం.

స్టూడియోను దేవాలయంగా భావించే వాళ్ళం. సీన్‌కు ముందు రిహార్సల్ ఉండేది. ఎఫెక్టివ్‌గా సీన్ వచ్చేందుకు ముందుగా చాలా కష్టపడేవాళ్ళం. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.

ప్రస్తుత సినిమా రంగంపట్ల మీ అభిప్రాయం ఏమిటి ?

అబ్బో! పూర్తిగా కమర్షియల్. ఒక నిర్మాతగా చెప్పాలంటే బయ్యర్ ప్రవేశంతో వ్యాపార రంగంగా మారింది. జిల్లాల వారీగా కొనుగోలు మొదలైంది. సినిమా బయ్యర్ అభిరుచి మేరకు తీసే పరిస్థితులు నెలకొన్నాయి. మంచి సినిమాలు వచ్చే అవకాశాలు దెబ్బ తిన్నాయి.


ఆర్టిస్టులు, నిర్మాత, డైరెక్టర్ మధ్య సంబంధాల గురించి వివరిస్తారా!

స్టూడియోలో కాలుమోపగానే అంతా ఒక కుటుంబ సభ్యులుగా మెలిగేవాళ్ళం. ఇప్పుడు కేవలం వ్యాపార దృక్పథం, అప్పట్లో నిర్మాణ వ్యయం తక్కువ. ఆర్టిస్టులకు వేలు తప్ప లక్షలు ఇచ్చేది లేదు. ఏమైనా మేము సంపాదించుకున్నామంటే తమిళచిత్రాల ద్వారానే. అప్పట్లో నిర్మాతలు కూడా ప్రజలకు ఏదో ఒక సందేశం ఇచ్చే లక్ష్యంతో సినిమాలు నిర్మించేవారు. ఇప్పుడా పరిస్థితులు లేవు. అలాంటి నిర్మాతలు, ఆర్టిస్టులు లేరు.

సినిమాలో ఎక్స్‌పోజింగ్ పట్ల మీ అభిప్రాయం వివరిస్తారా.

అప్పట్లో వ్యాంప్ పాత్రలను, హీరోయిన్‌ను ప్రత్యేకంగా చూపేవారు. గౌరవప్రదంగా చూపించేవారు. ఇప్పుడు హీరోయిన్‌తో అన్ని చేయిస్తున్నారు. ఏమేమి చూపకూడదో అన్నీ చూపిస్తున్నారు. అప్పట్లో వ్యాంప్ పాత్రలో కూడా ఎంత వరకు చూపాలో అంతవరకే చూపించేవారు.

ప్రతి హీరోయిన్ మంచి క్యారెక్టర్ కావాలనే కోరుకుంటుంది. నిర్మాత అంటే ఇప్పుడు గౌరవం లేదు. ఆర్టిస్టు కాళ్ళ దగ్గర నిర్మాత ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. 'హీరో' డామినేషన్ బాగా పెరిగింది. హీరోయిన్‌ను ఒక బొమ్మగా చూపిస్తూ ఎంత ఉపయోగించుకోవాలో అంతగా



లవకుశలో ఎన్టీఆర్‌తో...

నిర్మాత అంటే ఇప్పుడు గౌరవం లేదు. ఆర్టిస్టు కాళ్ళ దగ్గర నిర్మాత ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. 'హీరో' డామినేషన్ బాగా పెరిగింది. హీరోయిన్‌ను ఒక బొమ్మగా చూపిస్తూ ఎంత ఉపయోగించుకోవాలో అంతగా ఉపయోగించుకుంటున్నారు.

ఉపయోగించుకుంటున్నారు. ఎంతసేపూ డబ్బు గురించే ఆలోచన. ఏ ఛానల్ ఆన్ చేసినా కిందా మీదా పడే దృశ్యాలే. మేమూ డ్యూయెట్లలో నటించాము. అప్పట్లో ఎంతవరకు చూపాలో అంతవరకే చూపారు.

భవిష్యత్‌లో సినిమా రంగంలో ఏలాంటి మార్పులు ఊహిస్తున్నారు?

ఏం లేకుండానే పిల్లలు పుడతారేమో. మా మనవళ్ళ కాలంలో ఏలాంటి గుడ్డలు లేని సినిమా చూడాల్సి వస్తుందేమో. మావి బంగారు దినాలు. అలాంటి కాలం వస్తే తృప్తిగా కన్నుమూస్తాను. సినిమా రంగంలో నేర ప్రవృత్తి, అశ్లీలత, ఎక్కువ అయింది. ఆ ప్రభావం పిల్లలపై తప్పక ఉంటుంది. పెరిగిన సినిమా వ్యయం, ఆర్టిస్టుల ప్రతిభకు గుర్తింపు లేకపోవడం ఎక్స్‌పోజింగ్‌కు ప్రాముఖ్యత ఇవ్వడం, హీరో ప్రధాన భూమిక గా మారడం తదితర అనేక కారణాలు సినిమా రంగం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

సెన్సార్ గురించి మీ అభిప్రాయం ఏమిటి?

సెన్సార్ ఏమైంది? ఎక్కడ? సెన్సార్ అంటూ ఉందా? రెండు దశాబ్దాల క్రితం భక్తతుకారాం సినిమాలో నాగభూషణం పాత్రకు చేయి తెగితే రక్తం కనిపిస్తుంది. రక్తం కనిపించడాన్ని అప్పట్లో సెన్సార్ అంగీకరించలేదు. ఇప్పుడు కత్తితో పొడవడం, చిత్రవధ చేయడం, ముఖంపై రక్తం చిమ్మడం ఇప్పుడు సెన్సార్ లేదా? పక్కింటి అమ్మాయి తమిళంలో తీశాము. ఆ సినిమాలో క్లియోపాత్ర వేషం కోసం బిగుతు డ్రస్‌లో నటించాను. సెన్సార్ అంగీకరించపోతే తిరిగి తీయాల్సి వచ్చింది. ఇప్పుడు డ్రస్ గురించి చెప్పాల్సిన పనేలేదు.

ఆర్టిస్టులకు లభించే అవార్డుల గురించి వివరిస్తారా?

సినిమా రంగంలో ఇన్ని సంవత్సరాలు అనుభవం ఉంది. ఇండస్ట్రీ నాకేమి చేసింది. పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులకోసం కమిటీ సభ్యులకు రికమెండేషన్ చేయించుకోలేను. ఎన్ని గవర్నమెంటులు మారలేదు.

రాజకీయంగా పలుకుబడి ఉన్నవారు ముందుకు వెళుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత 'రఘుపతి వెంకయ్య' అవార్డు లభించింది. ఇవ్వకపోతే బాగుండేదేమో అని ఎంపిక చేసినట్లు ఉన్నారు. ఎన్.టి.ఆర్., ఎ.ఎన్. ఆర్., దిలీప్‌కుమార్‌లాంటి వారికి అవార్డులు లభించడం ఆనందదాయకం. కొందరికి మాత్రం హర్షించలేని విధంగా అవార్డులు లభించాయి.


ఇంటర్వ్యూ : **కె. రామకృష్ణ**

లక్షలాది ప్రజల శిరోజాల సమస్యలను పరిష్కరించిన ఏకైక హెయిర్ ఆయిల్

అశ్విని హోమియో హెయిర్ ఆయిల్




- రాలే జుట్టును అరికడుతుంది.
- చుండ్రును నివారిస్తుంది





- జుట్టు పెరిగేందుకు సహకరిస్తుంది.



- మెదడును చల్లబరుస్తుంది.
- తలనొప్పిని తగ్గిస్తుంది.



- చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటాన్ని అరికడుతుంది.

ఆర్యా!

నా తల వెంట్రుకలు హటాత్తుగా రాలిఫోసాగాయి. అశ్విని హేయిర్ ఆయిల్ మహిమను తెలుసుకుని వెంటనే వాడటం ప్రారంభించాను.కొన్ని నెలలోనే శరీరవువేడితగ్గి కళ్ళు చల్లబడటంతోపాటు జుట్టురాలిపోవటం ఆగిపోయింది. ఇది ఒక మూలికా ఔషదంకూడ. ధన్యవాదములతో,


టి. సత్యనారాయణన్
61 పళనిప్యాండవర్, కోయిల్ వీది,
అయన్‌పురం, చెన్నై - 23.

మూడు 200 గ్రా॥ అశ్విని
హోమియో హెయిర్
ఆయిల్ బాటిల్స్‌కు రూ. 150/- ల డి.డి. /
ఎమ్. ఓ అడ్వాన్స్ పేమెంట్ పంపి
పోస్ట్‌ద్వారా మీరు ఆర్డర్ చేయవచ్చు.
పోస్టల్ ఖర్చులు కంపెనియే భరిస్తుంది.


For Healthy Hair
ASWINI

అశ్విని హోమియో & ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మూసాపేట, హైదరాబాద్ 500 018.

For more details Welcome to our w ebsite! www.aswini.com



కొన్నాళ్లుగా అతడే తెలుగు సినిమా 'చిరు'నామా



డైనమిక్ హీరోయిజానికి నిర్వచనం చెప్పిన వ్యక్తి చిరంజీవి. అయితే ఆ పేరు సంపాదించుకోవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. నాటి వెండితెర మహామహులు తెలుగు

చిత్ర పరిశ్రమలో రాజ్యమేలుతున్న తరుణంలో చిత్రరంగ ప్రవేశం చేసిన ఆయన తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోవడం సాధారణ విషయం కాదు. ఎందుకంటే నాటి హీరోలు ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే పాత్రలను చేస్తూ తమకు తామే సాటి అనిపించుకున్నారు. అయితే డాన్సులు, ఫైట్ల విషయంలో ఊహించని వేగాన్ని చూపించి చిరంజీవి విజయాలు సాధించారు. నృత్యాల్లో మెరుపు వేగాన్ని, పోరాటాల్లో ఒళ్లు గగుర్పొడిచే ఫీట్లను చేస్తూ ప్రేక్షకుల దృష్టిని తనవైపు తిప్పుకోగలిగారు చిరంజీవి.

చిరంజీవికి నటన పట్ల ఉన్న అవగాహనకు శిక్షణ కూడా తోడవడం, తపనకు తగ్గ అవకాశాలు లభించడంతో మరిక వెనుదిరిగి చూడలేదు అయితే నృత్యాలు, పోరాటాలే ఆయన ప్రగతికి ప్రధాన కారణాలని చెప్పడం సమంజసం కాదని 'పున్నమి నాగు' వంటి చిత్రాలు నిరూపించాయి. హీరోగానే కాకుండా విలన్‌గా ఆయన చేసిన 'ఇది కథ కాదు', '47 రోజులు' వంటి చిత్రాలు కథానాయకుడిగా ఆయన బంగారు భవితకు పునాదులు వేశాయి.

ఆయన పోషించిన ప్రతీ పాత్రలోనూ ప్రేక్షకులు హీరోయిజాన్ని చూశారు. అందుకే ఆయన రేంజ్ దినదినాభివృద్ధి చెంది నేడు 'మెగాస్టార్'గా నిలిచారు. ఈ తరం హీరోల్లో నెంబవర్ వన్ స్థానంలో ఉన్న చిరంజీవి 67 ఏళ్ల తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక విశిష్టాధ్యాయాన్ని లిఖించుకుంటున్నారు. ఆంధ్రప్రభ ప్రత్యేక సంచిక కోసం చిరంజీవి స్వహస్తాలతో రాసిచ్చిన జవాబులు....



★ మీరు చిత్రరంగానికి వచ్చిన కొత్తలో హీరోల మధ్యపోటీ ఎలా ఉండేది?

అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ హీరోల మధ్య పోటీ అనేది ఉంది. అయితే ఆ పోటీ ఆరోగ్యకరమైనది. అనారోగ్యకరమైన పోటీ ఏ కాలంలోను మన హీరోల మధ్య లేదు. ఆ పోటీయే లేకపోతే ఎదుగుదల అనేది ఈ రంగంలోనే కాదు ఏ రంగంలోనూ ఉండదు. నా మటుకు నాకు ఆ 'పోటీ' అనే పదం నా ఎదుగుదలకు ఎప్పటికప్పుడు దోహద పడుతూనే ఉంది.

★ తెలుగులో నాటి నుంచి నేటి వరకు హీరోలకు వచ్చిన గుర్తింపు క్యారెక్టర్ ఆర్టిస్టులకు రాకపోవడానికి కారణాలు ఏమిటనుకుంటున్నారు?

మీరనే గుర్తింపు అనే విషయానికి వస్తే ఎంతో మంది క్యారెక్టర్ ఆర్టిస్టులను ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాము. ఉదాహరణకు ఎస్.వి. రంగారావు, నాగభూషణం, రేలంగి, రమణారెడ్డి, రాజబాబు, సూర్యాకాంతం, సి.యస్.ఆర్. బహుశ మీ ఉద్దేశ్యం ఫ్యాన్స్ ఫాలోయింగ్‌తో కూడుకున్న పాపులారిటీ అయితే మాత్రం, సినిమా చూసే ప్రేక్షకులు హీరోలతో తమని తాము ఐడెంటిఫై చేసుకుని, హీరోలా ఊహించుకొని, సొంతం చేసుకొని ఆరాధిస్తారు. ఆ రకంగా స్టార్ హీరోలకున్న పాపులారిటీ, క్యారెక్టర్ ఆర్టిస్టులకు లేకపోయి ఉండవచ్చు.

★ మీ కెరీర్ ప్రారంభంలో బ్రాండ్ అనేది ఎక్కువగా ఉండేది. అయినా మీరు దానిని లెక్క చేయకుండా నెగెటివ్ పాత్రలు చేసి కూడా ముద్రకు దూరంగా ఎలా ఉండగలిగారు ?

బ్రాండ్ పడకూడదని నేను ప్లాన్ చేసుకొని కావాలని నెగెటివ్ పాత్రలు వేయలేదు. పెద్ద దర్శకుల, పెద్ద నిర్మాతల ఆఫర్స్ కాదనలేక, ఇష్టపడి కొన్ని, మొహమాటంతో కొన్ని వేశాను. అందులో నాకు కొన్ని చాలా విధాలుగా హెల్ప్ అయ్యాయి. కొన్ని పాత్రల వలన అవార్డులు వచ్చాయి ఉదా॥ పున్నమి నాగు. కొన్ని పాత్రల వలన పెద్ద దర్శకుల దగ్గర మెళకువలు తెలుసుకోగలిగాను ఉదాహరణకు ఇది కథ కాదు, 47 రోజులు, కుక్క కాటుకు చెప్పు దెబ్బ. కొన్ని పాత్రల వలన పెద్ద పెద్ద దర్శకులతో పరిచయ భాగ్యం ఉదాహరణకు మోసగాడు. కొన్ని పాత్రల వలన గుణపాఠం, మునుముందు ఇలాంటి పాత్రలు వేసి నిరాటకంగా సాగుతున్న కెరీర్‌కి హరిడిల్ కాకూడదని.

★ అలనాటి సాహిత్య, సంగీతాలపై మీ అభిప్రాయం ఏ విధంగా ఉంది ?

నాకు నిజంగా విడదీసి, విశదీకరించి చెప్పే నాలెడ్జి లేదు. కాకపోతే ఆనాటి సాహిత్యం, సంగీతం ఈ నాటికీ మనం మరచిపోకుండా వింటున్నాము, పాడుకుంటున్నాము. కాని ఈనాటి పాటలు, థియేటర్‌లోంచి సినిమా తీసివేయగానే, మన మనస్సులోంచి మనకు చెప్పకుండానే అవి వెళ్లిపోతున్నాయి.

★ నెంబర్ వన్ స్థానాన్ని సంపాదించుకోవడం కంటే దానిని నిలబెట్టుకోవడం చాలా కష్టం. దీనిని మీరెలా సాధించారు ?

ప్రేక్షకుల గుండె లోతులలో మంచి నటుడు అన్న సుస్థిరమైన స్థానం సంపాదించుకోవాలన్న ప్రయత్నం చేస్తున్నానే తప్ప ఈ నెంబర్ల కోసం ప్రత్యేకించి నేను ఎప్పుడూ ప్రయత్నించలేదు.

★ నటవారసత్వం గురించి మీ అభిప్రాయం ఏమిటి ?

మంచి అభిప్రాయమే. అయితే ప్రతిభ, కృషిలేని నటవారసులని మన ప్రేక్షకులు ఆదరించరు.

★ తెలుగు సీనియర్ హీరోలలో మీకు స్ఫూర్తి ఎవరు ? వారు మీపై చూపిన ప్రభావం ఎటువంటిది?

ఖచ్చితంగా నటన విషయంలో నాకు స్ఫూర్తి అంటూ ఎవరు లేరు. కాని మరో రకంగా నా సీనియర్ హీరోలందరూ నాకు స్ఫూర్తే. ఈ పరిశ్రమలో 'ఎలా ఉండాలో, ఉండకూడదో' అనే విషయంలో అన్నమాట.

★ మీ చిత్రాల నిర్మాణంలో సాంకేతిక విలువలకు ఎటువంటి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. అలాగే హాలీవుడ్‌లోని సాంకేతిక విలువలకు, తెలుగు చిత్రాల్లోని సాంకేతిక విలువలకు గల వ్యత్యాసం గురించి మీ పరిశీలన ఏ విధంగా ఉంది ?

సాంకేతిక విలువలు కథని డామినేట్ చేసే లెవెల్‌కి కాకుండా, కథకి ఆసరాగా ఉండే విధంగా వాడుకుంటున్నాము. ఇక హాలీవుడ్‌కి, మన తెలుగుకి వ్యత్యాసం అంటారా, సాంకేతిక విలువలు మనకు అందుబాటులో ఉన్నా, వాటిని పూర్తిగా అందుకొని, వాడుకొనే స్థాయిలో మన వాళ్లు లేరు. (బడ్జెట్ రూపేణా గాని, అవగాహన లేక గాని, అవసరం లేదులే అనుకొని గాని).

★ 'సహజత్వం - అసహజత్వం' వీటిలో ఏది సినిమాలలో ఉండాలని మీరు భావిస్తున్నారు ?


అసహజత్వమైనా, సహజమని నమ్మించే విధంగా చిత్రీకరించి, తద్వారా ఆరోగ్యకరమైన వినోదాన్ని అందివ్వగలిగితే, ఇది సహజం, ఇది అసహజం అన్న మాటలకు స్థానం ఉండదు.

★ అవార్డులు నటుడి అభివృద్ధికి ఎలా ఉపయోగపడతాయని భావిస్తున్నారు ?

రిటైర్ అయ్యాక మన ఎచ్చీవ్‌మెంట్‌కు తీపిగుర్తులు తప్ప, నటుని అభివృద్ధికి అవి ఏ రకంగానూ ఉపయోగపడవు.

★ మీరు పరిశ్రమకు వచ్చిన తొలి దశలో తెలుగు సినిమా ఎటువంటి సవాళ్లను ఎదుర్కొనేది?

నా ప్రారంభ దశలో నా సవాళ్లను నేను ఎదుర్కోవడానికే సరిపోయేది. ఇక మన పరిశ్రమ ఎదుర్కొనే సమస్యల గురించి నేను పట్టించుకోలేదు.



★ చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో పత్రికల పాత్ర గురించి వివరించండి ?

సముచితమైన పాత్రే.

★ నటనలో అనుకరణ పట్ల మీ అభిప్రాయం ఏమిటి?

అనుకరణ అనేది కూడా ఒక విద్యే. తెలిసో తెలియకో అది ప్రతీవాళ్లలోను ఉంటుంది. అనుకరణ అనేది నటుడికి అదనపు క్వాలికేషన్. పాత్ర అవుచిత్యాన్ని తీరుని, ఊహించి, అర్థం చేసుకొని, జీర్ణించుకుని దానిని తెరపై అనుకరిస్తే అది ఆరోగ్యకరమైన అనుకరణ. కాని సహ నటులని అనుకరిస్తే (మరీ దొరికిపోయేలా) అది అనారోగ్యం.

★ నటునికి కథ, కథనాలకి గల సంబంధం ఎటువంటిది?

చక్కని కథ, కథనం ఒక నటునికి ప్రాణం పోస్తాయి. కాని నిజమైన నటుడు ఆ కథకి, కథనానికే ప్రాణం పోస్తాడు.

★ యువ నటులకు మీరిచ్చే సలహా ఏమిటి?

సలహా తీసుకొనే స్థానంలో ఉన్నాను నేను. సలహా ఇచ్చే స్థాయికి వచ్చినప్పుడు తప్పక ఇస్తాను.

★ నటనలో 'ప్రతిభ - అదృష్టం' వీటిని వివరించండి ?

ప్రతిభ గల వ్యక్తి చరిత్రలో మిగిలిపోతాడు. అతని జీవితం మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం, ఆచరణీయం. 'అదృష్ట'వంతుడి గురించి కూడా చరిత్రలో చెప్పుకుంటారు. కాని అది యాదృచ్ఛికం మాత్రమే. అది మార్గదర్శకం కాదు. స్ఫూర్తిదాయకం కానేరదు. ఆచరణీయం అంతకంటే కాదు.

ఇంటర్వ్యూ : విశ్వనాథ్

■ **ప్రతిభ గల వ్యక్తి చరిత్రలో మిగిలిపోతాడు. అతని జీవితం మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం, ఆచరణీయం. 'అదృష్ట' వంతుడి గురించి కూడా చరిత్రలో చెప్పుకుంటారు. కాని అది యాదృచ్ఛికం మాత్రమే. అది మార్గదర్శకం కాదు. స్ఫూర్తిదాయకం కానేరదు. ఆచరణీయం అంతకంటే కాదు.**

తెరమీద ఫాదర్, తెర వెనుక గ్రేటర్ డైలాగు మాస్టర్, వెరసి గుమ్మ 'డియర్'

గత నాలుగున్నర దశాబ్దాలుగా తనకంటే వయసులో పెద్దవారయిన అక్కినేని.. యన్‌టిఆర్‌లకే కాకుండా... ఎందరో హీరోలకు... హీరోయిన్లకు తండ్రిగా నటించిన గుమ్మడి వెంకటేశ్వరరావు తెలుగు చలన చిత్రరంగంలో భీష్మాచార్యునివంటివారే! 1952లో అదృష్టదీపుడు అనే జానపద చిత్రంతో పరిచయం అయినా - యన్‌టిఆర్ నటించిన పల్లెటూరు చిత్రంలో విలన్‌గా నటించిన తర్వాతే మంచి గుర్తింపు వచ్చింది -. నాలుగున్నర దశాబ్దాలకాలంలో 500 చిత్రాలకు పైగా నటించిన గుమ్మడి.. క్యారెక్టర్ యాక్టర్‌గా ధరించని పాత్ర... వేసుకోని గెటప్పు లేదనే చెప్పాలి.



అయితే - అనారోగ్యం కారణంగా గత మూడు సంవత్సరాలుగా సినిమా రంగానికి దూరంగావుంటున్న గుమ్మడి -

'నేను ఇవాళకూడా చిత్రాల్లో నటించగలను. కానీ - నా కంఠం కాస్త బొంగురుపోయింది. అనారోగ్యంవల్ల... నామాటల్లో కాస్త తేడా వచ్చింది. అందువల్లనే... నాకుగా నేను సినిమాల్లో నటించడం మానేశాను' - అన్నారు.

కళాకారునిగా నాలో తృప్తివుంది. తెలుగు సినిమారంగానికి స్వర్ణయుగం వంటి దశలో... మహోన్నత నటీనటులతో... మహోన్నత దర్శకుల దర్శకత్వంలో అత్యుత్తమ పాత్రలు ధరించే అదృష్టం ఆ భగవంతుడు కలిగించాడు -. ఎల్‌వి ప్రసాద్‌గారు. కె.వి.రెడ్డి... బియన్‌రెడ్డి... సి.పుల్లయ్య... తాతినేని... కె.యస్.ప్రకాశరావు... పి. పుల్లయ్య... ఆదుర్తివంటిదర్శకులు...

వాహినీ.. విజయా... అన్నపూర్ణ... జగపతి... ఎన్నో ఆణిముత్యాలవంటి సంస్థలు... మంచిమంచి చిత్రాలు తీసిన ఆ కాలంలో యన్‌టీఆర్... అక్కినేని... నాగయ్య... యస్‌వీఆర్ లాంటి నటులు... కన్నాంబ, శాంతకుమారి... సావిత్రి... అంజలీదేవి వంటి నటీమణులతో కలసి నటించే మహత్తర అదృష్టం నాకు కలిగింది. అది చాలు!... ఆ రోజుల్లో సినిమా తియ్యడం అంటే అదొక తపస్సు! ప్రజలకు మంచి చెప్పాలనే తపన... ఆ చిత్రంవల్ల ప్రజలలో ఏదో చైతన్యం రావాలనే ఆశ... వుండేవి. చిత్రం బాగుంటే.. డబ్బుల వస్తాయనే నమ్మకం తప్ప... కేవలం

> **సినిమా నాటికీ నేటికీ చాలా అభివృద్ధి చెందింది... సాంకేతికంగా! టెక్నికల్ వాల్యూస్ పెరిగాయి-. కానీ... విషయం తగ్గిపోయింది! స్పందనలేదు!... ఆనాడు తులసివనంలా వుండే పరిశ్రమ ఈనాడు గంజాయివనంగా మారింది! ఆనాడు తులసీవనంలో ఎక్కడో గంజాయి మొక్కలా ఓ చిత్రం వస్తే... ఈనాడు గంజాయివనంలో... వెతగ్గా వెతగ్గా... ఓ తులసి మొక్క దొరుకుతోంది.**


డబ్బుల కోసం సినిమా తియ్యాలనే ఆలోచన ఆరోజుల్లో దర్శక నిర్మాతల్లోకానీ... డబ్బుల కోసమే నటిస్తున్నాం అనే అభిప్రాయం మాలోకానీ వుండేది కాదు! ఇవాళ సినిమా రంగంలో కళాత్మక విలువలు లేవు! కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా చిత్రాలు తయారవుతున్నాయి. ఎందుకంటే... ఇవాళ సినిమా అనేది నూటికి నూరుపాళ్ళూ వ్యాపారం అయింది! ఇది కేవలం మన తెలుగు చిత్రాలగురించే నేను చెప్పడంలేదు. ప్రపంచవ్యాప్తంగా... ఆనాటి చిత్రాల్లో వున్న కృషి.. తపస్సు ఈనాటి చిత్రాల్లో లోపించింది. ఏభాషా చిత్రమయినా పరిశీలించండి - ఆనాటి చిత్రాల్లో వున్న ధ్యేయం... ఈనాటి చిత్రాల్లో లేదు! ఇందుకు ఎవరినీ నిందించలేం. ఇది కాలమహిమ! మారుతున్న కాలంతోపాటు అందరూ మారుతున్నారు - ఇవాళ సమాజంలో హింస... సెక్స్... దోపిడీ పెరిగాయి - అన్నిరంగాలలో రౌడీయిజం పెరిగింది -. ప్రజాసేవ చెయ్యవలసిన రాజకీయ రంగంలోనే రౌడీలు... గూండాలు పెరిగారు. అలాగే - చిత్రనిర్మాణరంగంలోకూడా.. రౌడీలు.. స్వార్థపరులు ప్రవేశించారు. ఇవాళ చిత్రాలు నిర్మిస్తున్నవారు చాలామంది... ముందు డబ్బుకి విలువ ఇస్తున్నారు -. డబ్బులు వస్తాయంటే ఎలాంటి చిత్రమయినా తియ్యడానికి సిద్ధంగా వున్నారు. వాస్తవికతపేరుతో... దారుణమయిన చిత్రాలు నిర్మిస్తున్నారు -. ఆరోజుల్లో కుటుంబ సమేతంగా సినిమా చూసేవాళ్లు! ఇప్పుడు విడివిడిగా చూడాల్సివస్తోంది -.


★ అంటే చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందలేదని మీరు అనుకుంటున్నారా?


- లేదు! సినిమా నాటికీ నేటికీ చాలా అభివృద్ధిచెందింది... సాంకేతికంగా! టెక్నికల్ వాల్యూస్ పెరిగాయి-. కానీ... విషయం తగ్గిపోయింది! స్పందనలేదు!... ఆనాడు తులసివనంలా వుండే పరిశ్రమ ఈనాడు గంజాయివనంగా మారింది! ఆనాడు తులసీవనంలో ఎక్కడో గంజాయి మొక్కలా ఓ చిత్రం వస్తే... ఈనాడు గంజాయివనంలో... వెతగ్గా వెతగ్గా... ఓ తులసి మొక్క దొరుకుతోంది.

★ హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్మించిన మాయింటి మహాలక్ష్మి చిత్రంలో హీరోమీరేకదూ? నాటికీ నేటికీ వచ్చిన తేడా చెప్తారా?

- అబ్బే - ఆ పాత్రని హీరో అనడానికి వీల్లేదు. ముఖ్యమయిన పాత్రఅది. అప్పుడు.. సారథీ స్టూడియో ఒక్కటే హైదరాబాద్‌లో వుండేది. తొలిసారిగా భాగ్యనగరంలో తయారైన ఆ చిత్రంలో నటించడం నాభాగ్యం! ఆనాటికీ ఈనాటికీ పోలికేలేదు -. అక్కినేనిగారు... ప్రభుత్వాన్ని పట్టుకొని... అష్టకష్టాలూపడి... అన్నపూర్ణాస్టూడియో కట్టారు-. చాలా పెద్ద సాహసం! ఇవాళ - పద్మాలయ..రామానాయుడు స్టూడియో... ఎన్నో వచ్చాయి - ఇక రామోజీరావు స్టూడియో అయితే... చిత్ర ప్రపంచంలోనే వింతయిపోయింది -. మనమేకాదు.. బొంబాయివాళ్ళే కాదు.. హాలీవుడ్ దర్శక నిర్మాతలుకూడా... ఆ స్టూడియో చూసి మురిసిపోతున్నారు -. మాఫియా సిటీగా మారుతున్న బొంబాయి నిర్మాతలకు... రామోజీ స్టూడియో ఒక వరంలాంటిది! వాళ్ళంతా తరలివచ్చే సమయం వచ్చేసింది! కాబట్టి... ఏ రకంగా చూసినా...హైదరాబాద్ ఫిలింసిటీగా మారే రోజులు దగ్గర పడ్డాయి.




With Best Compliments From :
H.P
HP
LPG
Raghavendra Gas
Gadwal



★ గుమ్మడిగారూ! కాస్త మీగురించి చెప్తారా?

- నేను తొలిసారిగా నటించిన చిత్రం అదృష్టదీపుడు. నేను ఆ చిత్రంలో హీరోని కాకపోయినా... జీవితంలో మాత్రం అదృష్టం నన్ను వరించింది అనే చెప్పాలి -. 500 చిత్రాలకు పైగా నటించిన నేను... అన్ని తరహా పాత్రలూ ధరించాను-. నాకు చిన్నప్పట్నుంచీ నాటకాలూ... సినిమాలు అంటే చాలా యిష్టం!ఆ రోజుల్లో బాల నాగమ్మ సినిమా 18 సార్లు చూశాను. కిస్మత్ హిందీ సిన్మా 14 సార్లు చూశాను. పౌరాణిక నాటకాలలో మాధవపెద్ది వెంకట్రామయ్యగారు నాకు స్ఫూర్తి. నా తోడల్లుడు రామకోటేశ్వర్రావుగారి ప్రోత్సాహంతోనే సినిమారంగంలో ప్రవేశించాను.

★ హీరో వేషాలు వేయాల్సిన వయసులో వృద్ధవేషాలు వేయాల్సి వస్తే మీకేం బాధ అనిపించలేదా?

- సినిమారంగంలో అడుగుపెట్టగానే అవకాశాలు రావడమే అదృష్టం! ఆ సమయంలో వేషాలు వచ్చాయనే ఆనందించాను -. ఆ తర్వాత... క్యారెక్టర్ యాక్టర్‌లో వుండే వైవిధ్యం... ఆ పాత్రలు ధరించడంలో వున్న ఛాలెంజ్... నన్ను ఆకర్షించాయి! నటునిగా నేను ఎన్నో గెటప్స్‌లో నటించే అవకాశం అది! అందుకే అందరు హీరోలకు... హీరోయిన్లకు తండ్రినయ్యాను! అయితే- కొన్నాళ్ళు వరుసగ్గా... తండ్రి వేషాలు రావడంతో పాటు... గుండెజబ్బు వచ్చి చచ్చిపోవడంకూడా రొటీన్ అయిపోయింది -. నేను ఏ చిత్రంలోనయినా ఇలా గుండెపట్టుకోగానే... ప్రేక్షకులు గొల్లున నవ్వే పరిస్థితి ఒకటి రెండు చిత్రాల్లో చూశాను - అప్పుడు పత్రికల వాళ్ళతో మాట్లాడుతూ - నామీద నేనే జోక్ వేసుకుంటూ ఇలా చెప్పాను -

చచ్చినచావు చావకుండా
చచ్చినన్ని చావులు చచ్చాను...
నేనిక ఈ చావులు చావలేను


బాబోయ్... అని చెప్పాను -. ఆ తర్వాత అలాంటి చావులు కొన్ని తప్పించుకున్నాను.

★ మీరు యన్‌టిఆర్‌తో కలసి తోడు దొంగలు చిత్రంలో నటించారు కదూ!

- అవును! రామారావుగారికి ఆనాటినుంచీ ప్రజలకు ఏదో చెయ్యాలని... చిత్రాలద్వారా ప్రజలకు ఎంతో చెప్పాలనే తపన వుండేది. ఆ కోరికతోనే తోడుదొంగలు చిత్రం మొదలు పెట్టారు. విజయాచక్రపాణిగారు ఆచిత్రం వద్దని... వృద్ధ పాత్ర వెయ్యవద్దని రామారావుగారికి చెప్పారుకూడా! ఎందుకంటే... రామారావుగారు విజయావారికి పర్మనెంటు ఆర్టిస్టుగా... నెలజీతంమీద కాంట్రాక్టుకదా! అందుకని చక్రపాణిగార్ని ఒప్పించి స్వంతంగా రామరావుగారు తీసిన చిత్రం అది. ఆ చిత్రానికి మంచిపేరు వచ్చింది! అవార్డులు వచ్చాయి. కానీ... నష్టం వచ్చింది. - అప్పుడు రామారావుగారికి కోపం వచ్చి... జయసింహ సినిమా తీశారు -.

★ మీరు నటించిన చిత్రాలలో మరపురాని పాత్రలు ఏవో చెప్పగలరా?

- ఆనాడు నటించిన పాత్రలన్నీ ఒకదాన్ని మించింది ఒకటి! ఎందుకంటే...ఆనాడు అంతటి కృషి వుండేది-. షూటింగ్‌కి ముందే డైలాగులు రాసి ఇచ్చేసేవారు. అందువల్ల ప్రతి డైలాగులో వెరైటీ వుండేది. డైలాగులు కంఠస్థం చెయ్యకపోయినా... అవగాహన... వుండేది -. నాకు బాగా నచ్చిన పాత్రల్లో మహామంత్రి తిమ్మరుసు ఒకటి - ఇక మరోమలుపు చిత్రంలో బ్రాహ్మణ పాత్ర... నా జీవితంలోనే ఓ మలుపు తెచ్చింది! అలాగే జ్యోతి చిత్రంలో జయసుధ భర్తగా...



మాయింటి మహాలక్ష్మిలో జమున భర్తగా మలచిన నా పాత్రలు.... మరపురానివి! గాజు బొమ్మలు... గృహప్రవేశం.. ఇలా చాలా వున్నాయి... అలాగే... మరపురాని దెబ్బకొట్టిన చిత్రం... భక్తపోతన. ఎంత కష్టపడి నటించానో... అంత నిరుత్సాహాన్ని... నాకే కాదు...యూనిట్ మొత్తానికి ఇచ్చింది ఆ చిత్రం!

★ ఈనాడు మీరు నటించడంలేదుకదా! మీరేం బాధ పడటంలేదా?

- లేదు! ఎందుకంటే... ఇవాళ అంతా మెకానికల్ లైఫ్ అయిపోయింది -. ఈ స్పీడ్‌లో.. హీరో హీరోయిన్లకు తప్ప... మిగతా వారికి తగిన గౌరవంకూడా లభించడంలేదని నా అభిప్రాయం! అందువల్ల నాలాంటి పాతతరంవారు నటించకపోతేనే... ఈతరం వారికి మంచిది! పైగా... నిజజీవితంలోనే గుండెజబ్బుతో... నా పాత్ర ముగిసిపోయే సమయం ఇది-. అయితే... ఈసమయంలో ఆ భగవంతుడు... పిలిచి... నాకో మరపురాని వేషం ఇచ్చాడు- అదే... అంజలీదేవిగారు నిర్మిస్తున్న సత్యసాయిబాబా చిత్రంలో సత్యసాయికి తాతగా నటించే అవకాశం!... ఇది బొందితో కైలాసానికి వెళ్ళడంలాంటిది! అంటే కైలాసం అంతటి ప్రశాంతినిలయంలో.. ఆ సాయిరాముణ్ని దర్శించే భాగ్యం ఆ ప్రశాంత నిలయంలో వుండే అదృష్టం... ఈ వేషంవల్ల కలిగాయి!


ద్వాపరయుగంలో శ్రీకృష్ణుని దర్శించినవారు అలాంటి మధురానుభూతిని పొందివుంటారు! ఆ సాయిరాముని చూపులతో... స్పర్శతో పొందినదివ్యానుభూతి నేను మాటల్లో చెప్పలేను-. రాయటానికి ప్రయత్నిస్తాను'... నా నటనా జీవితంలో ఇది మరపురాని ఆఖరి పాత్ర! ఈ అవకాశం ఇచ్చిన అంజలీదేవిగారికి నేను ఎప్పటికీ ఋణపడి వుంటాను -. ఇది టీవీ సీరియల్‌గా మీ ముందుకు వస్తుంది...

★ ★ ★

500 చిత్రాల్లో నటించినా... ఏనాడూ చిత్ర నిర్మాణం కానీ...దర్శకత్వం చెయ్యాలనే ఆశగానీ లేని నటుడు గుమ్మడి -. విదేశాలకు వెళ్ళారు... అవార్డులు తీసుకున్నారు... అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో పాల్గొన్నారు - కానీ నిరాడంబరంగా వుండడం... అందరితో మంచిగావుండడం ఆయన అలవాటు! పరిపూర్ణనటుడేకాదు... జీవితంలో అత్యాశలేని యోగి! కర్మయోగి!!

- గీతా సుబ్బారావు

తెర మీద నెగ్గడం జోక్ కాదు



స్టేజీపై నటించి వందలాది మందిని మెప్పించడం ఎంత కష్టమో, తెరపై నటించడం అంతకన్నా కష్టం. కారణం ఏమిటంటే స్టేజీపైకి వెళ్లాక ఆ సీనులో పాత్ర వున్నంత వరకు నటీనటులు ఎవరైనా కానివ్వండి ఆ పాత్ర మూడ్‌లో వుండాలి. అలా వున్నప్పుడే ఆ పాత్ర పండుతుంది. జనం మెచ్చుకుంటారు.

నటన అనేది సహజత్వానికి అతి దగ్గరగా వుండాలి. అలా నటించి మెప్పించడం ఎంతో కష్టసాధ్యమైన విషయం.

నటన అనేది పుట్టుకతో వస్తుంది అంటారు. ఆ మాటల్లో కొంత వాస్తవం వున్నా దానికి మెరుగులు పెట్టినప్పుడే అది రాణింపులోకి వస్తుందని చెప్పగలను.

స్టేజీపై నటించి వందలాది మందిని మెప్పించడం ఎంత కష్టమో, తెరపై నటించడం అంతకన్నా కష్టం. కారణం ఏమిటంటే స్టేజీపైకి వెళ్లాక ఆ సీనులో పాత్ర వున్నంత వరకు నటీ, నటుడు ఎవరైనా ఆ పాత్ర మూడ్‌లో వుండాలి. అలా వున్నప్పుడే ఆ పాత్ర పండుతుంది. జనం మెచ్చుకుంటారు. కానీ, తెరపైన అలాకాదు. ముహూర్తం రోజునే క్లయిమాక్స్ తీస్తారు. ఆ పాత్రను సంపూర్ణంగా అవగాహన చేసుకున్నప్పుడే క్లయిమాక్స్ చేయడానికి వీలవుతుంది. అంటే అంత అవగాహనా శక్తి నటీనటులకుండాలి. అదీకాక సినిమా అంటే ముందు వెనకలు వుంటుంటాయి. వరుస ప్రకారం షూట్ చేయరు. మానసికంగా ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేయగలిగినప్పుడే అది సాధ్యమవుతుంది.

జమున

కెమెరా ముందుకు వెళ్లటానికి ముందు ఎవరితో బాతాఖానీ వేసినా, ఏ మూడ్‌లో వున్నా స్టార్ట్ కట్ మధ్య సమంగా పాత్ర పోషణ జరగాలి. అలా చేయగలిగినప్పుడే ఏ నటుడైనా, నటయినా పది కాలాలపాటు నిలబడగలిగేది.

నేను స్టేజీమీద నుంచి వచ్చినదానిని. అందులోనూ బాల్యనటిగా అనుభవం వున్నదానిని కాబట్టి పాత్రను అర్థం చేసుకొని నటించడం నాకు తెలుసు.

నాకంటే ముందున్న హీరోయిన్‌లపై స్టేజీ ప్రభావం ఎక్కువ వుండేదేమో అన్పిస్తుంది. ఎందుకంటే స్టేజీకి సినిమాకి ఎంతో తేడా వుంది. స్టేజీపై పెద్దగా మాట్లాడాలి. ముఖ కవళికలను బాగా ప్రదర్శించాలి. కానీ, సినిమాకి అంత అవసరం లేదు. కెమెరా ఎంతో షార్ప్‌గా వుంటుంది. చిన్న ఎక్స్‌ప్రెషన్‌ను కూడా ప్రస్ఫుటంగా చూపగల శక్తి దానికుంది. దీనిని తెలుసుకొని నటించగలగాలి. పాతతరం విషయంలో పౌరాణికాల ప్రభావం ఎక్కువగా వుండేదేమో అన్పిస్తుంది. పెద్దగా పాడటం- ఎక్కువ హావభావాల్ని ప్రదర్శించడం చేస్తుండేవారు. అలా వారు నటిస్తుంటే నాకు నచ్చేది కాదు. అందులో కృత్రిమత్వం ఎక్కువగా వుందేమో అన్పించేది. ఏది ఎంత మోతాదులో వుండాలో నా అంతట నేను నేర్చుకున్నాను.

అదీకాక ఆ కాలం దర్శకులు కూడా ఎంతో ఉద్దండులు. కెమెరా ముందుకొచ్చాక, ఎంత వరకు నటించాలో, ఏ ఎక్స్‌ప్రెషన్ ఎంత వుండాలో అర్థం అయ్యేటట్లు చెప్పేవారు. దీనిని సరిగ్గా అర్థం చేసుకొని అవగాహనతో నటించగలగటమే నా దృష్టిలో గొప్ప విషయం.

దర్శకులు నాకు కథ చెప్పినప్పుడు పాత్ర స్వభావం ఏమిటి? ఎలా ప్రవర్తిస్తుంది ? అని రకరకాల ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టేదానిని. ఎంచేతనంటే పాత్ర స్వభావం తెలిస్తేనే కదా మనం నటించడానికి వీలయ్యేది. అలా తెలుసుకొన్న తరువాత దర్శకులు కొన్ని

'సంసారం'లో ఎన్టీఆర్‌తో...



సూచనలు ఇచ్చేవారు- దానిని దృష్టిలో పెట్టుకొని- మరికొన్ని స్వంతంగా జోడించి నటించేదానిని.

నాతోపాటు, నా తరువాత వచ్చిన నటీమణులు కూడా సహజత్వానికి దగ్గరగా నటించినవారే ఎక్కువ అని చెప్పాలి. అంజలి, సావిత్రి, షావుకారు జానకి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, ఎస్. వరలక్ష్మి వీళ్లందరూ కూడా సహజత్వానికి దగ్గరగా నటించినవారే.

వ్యక్తిగత జీవితంలో ఎన్ని ఆటుపాట్లు ఎదురైనా, మానసికంగా ఎంత కృంగిపోయినా, కన్నీరు ఉనికి వస్తున్నా తట్టుకొని- కెమెరా ముందుకొచ్చిన తరువాత నవ్వుతూనో, శృంగారాన్ని ప్రదర్శిస్తూనో వుండాలంటే ఆ నటికి ఎంత ప్రతిభ వుండాలి- ఎంత నటనా సామర్థ్యం వుండాలి- అలా మహానటి సావిత్రిని చూసినప్పుడు నాకెంతో ఆశ్చర్యం, గర్వం కలుగుతుంటాయి.

జీవితంలోని ఆటుపోట్లను తట్టుకొని నిలబడి- ఆమె నటిస్తుంటే ఒక కంట కన్నీరు, మరో వంక పన్నీరు కురిపిస్తుందా? అన్పిస్తుంది. పాత్రలో ఒదిగిపోవడం ఆమెకే చేతనవుతుందేమో అన్పిస్తుంది.

ఒక విధంగా కళాకారులకు అది వరమేమో అన్పిస్తుంది. మాతరం నటీమణులంతా కూడా నటనకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారే అని చెప్పాలి. ఎంచేతనంటే ఏ పాత్ర అయినా ధరించడానికి ముందు ఆ పాత్ర పూర్వాపరాలను తెలుసుకొని, అవగాహన చేసుకొని తదనుగుణంగా నటించడం వారికి తెలుసు. నటనను దైవసమానంగా భావించేవారు.

హీరోయిన్లతోపాటు కామెడీ పాత్రలో, క్యారెక్టరు పాత్రలో ధరించే వారిలో కూడా ఎంతో చిత్తశుద్ధి వుండేది. గయ్యాళి పాత్రలు అనగానే మనకు గుర్తుకొచ్చేది సూర్యకాంతమ్మ. నిజ జీవితంలో ఆమె ఎంత ఆప్యాయంగా; ఆత్మీయంగా వుంటారో- తెరపైన అంత గయ్యాళి గంపగా నటిస్తారు. ఆమెను ఇవ్వాళ్టికి రీప్లేస్ చేయగలిగిన నటీమణులున్నారా? అలాగే ఎస్.వి. రంగారావు, ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, జగ్గయ్య, శోభన్‌బాబు, గుమ్మడి, అల్లు రామలింగయ్య, రేలంగి వెంకట్రామయ్య, రాజబాబు, పద్మనాభం, హరనాథ్ ఇలా పేర్కొంటూపోతే చాలామంది నటీనటులు చిరస్మరణీయమైన నటనను ప్రదర్శించారని చెప్పవచ్చు.

ఇక ఈతరం నటీనటులను తీసుకుంటే వీరికి నటన మీద అంత శ్రద్ధ వున్నట్టు కన్పించడం లేదు. ఏదో మొక్కుబడిగా నటిస్తున్నారేమో అన్పిస్తుంది.


నేను మొదట చెప్పినట్టు నటన సహజంగా వుండాలే తప్ప కృతిమంగా వుండకూడదు; మొక్కుబడి అంతకన్నా కాకూడదు. ఇవ్వాళ పాత్ర స్వభావాన్ని బట్టి నటించేవారు ఎందరున్నారు?

పాత్ర రూపకల్పన కూడా చాలా కష్టమైనపని. పనిమనిషి పాత్ర ధరిస్తున్నా ఖరీదైన చీరలు- నగలలో ఇవ్వాళ కన్పిస్తున్నారు. పేద స్త్రీకి పెద్దింటి స్త్రీకి తేడా లేకపోతే ఎలా? అంతేకాదు స్వరూపంలో- స్వభావంలో, నడకలో, మాటలో, అన్నింటిలో తేడా వుండాలి. అప్పుడే ఆ పాత్ర పండుతుంది. నాలుగు కాలాలపాటు నిలబడుతుంది.

ఈనాటి నటీమణులలో అంకితభావం కొరవడిందని నాకన్పిస్తుంది. నటన అన్నది వరం. దీనిని సద్వినియోగం చేసుకోవాలి. గ్లామర్ ప్రపంచంలో నిలబడాలంటే సాధన, కృషి పట్టుదల ఎంతో అవసరం. ■


ఇక ఈతరం నటీనటులను తీసుకుంటే వీరికి నటన మీద అంత శ్రద్ధ వున్నట్టు కన్పించడం లేదు. ఏదో మొక్కుబడిగా నటిస్తున్నారేమో అన్పిస్తుంది. నేను మొదట చెప్పినట్టు నటన సహజంగా వుండాలే తప్ప క[త్రిమంగా వుండకూడదు; మొక్కుబడి అంతకన్నా కాకూడదు. ఇవ్వాళ పాత్ర స్వభావాన్ని బట్టి నటించేవారు ఎందరున్నారు?





300 మూడు వందల చిత్రాల మొనగాడు
లొంగడు... బెదరడు... ఆగడు...

గీతా సుబ్బారావు



తెలుగు చలన చిత్ర రంగంలో ఎన్టీఆర్ తర్వాత ... అంతటి సాహసం.. పట్టుదలగల కథానాయకుడు కృష్ణ ఒక్కడే! జీవితంలో అన్ని మలుపులు.. ఎత్తు పల్లాలు.. ఏ హీరోకి లేవు...


నాలుగు దశాబ్దాల కాలంలో, మూడు వందల చిత్రాలకు పైగా నటించిన కృష్ణ... స్వంతంగా అద్భుతమయిన చిత్రాలు నిర్మించాడు. అపురూపమయిన చిత్రాలకు దర్శకత్వం కూడా చేపట్టి విజయం సాధించాడు.

కృష్ణ తానొక్కడే అందలం ఎక్కాలని ప్రయత్నించలేదు. తనతోపాటు... ఎందరికో... ఎన్నో విధాల అవకాశాలు కల్పించాడు.. సహకరించాడు. లాభాలను అందరికీ పంచి... నష్టాలను తాను ఒక్కడే భరించాడు. అందుకే కృష్ణ కేవలం నటుడు కాదు... ఒక శక్తి... అన్నారు.

కృష్ణ చాలా సాహసాలుచేశాడు! విజయం సాధించాడు -. ఈ పరిశ్రమలో విపరీతంగా ఆర్జించినవాడు.. అంత విపరీతంగా పోగొట్టుకున్నవాడుకూడా... కృష్ణ ఒక్కడే! అయితే- వెండి తెరమీద... *300* పాత్రలు ధరించి ఎన్నో హావభావాలు ప్రకటించే కృష్ణ జయాపజయాలు రెంటినీ ఒకేలా తీసుకోగల మొండి మనిషి -

మీరు హీరోగా బిజీగా వుంటూ... చిత్ర నిర్మాణంలో ప్రవేశించారు. స్వంత డబ్బులతో నిర్మించే చిత్రాలు కదా... మొండిగా చాలా ప్రయోగాలు చేశారు. మీరు మొదట్నుంచీ మొండిగా వుండేవారా? హీరో అయిన తర్వాత... ఇలా మొండిగా తయారయ్యారా?

నేను చిన్నప్పట్నుంచీ... ఏదయినా



అనుకుంటే... అది సాధించే వరకూ నిద్రపోయే వాణ్ని కాదు! అలాంటి పట్టుదల వుండేది. దాన్ని మీరు మొండితనం అనుకుంటే నేనేం చెయ్యలేను. కానీ... నేను హీరోగా వుంటూ.. తొలిసారిగా నిర్మించిన చిత్రం అగ్ని పరీక్ష. మహిళా సమస్య మీద తీసిన చిత్రం. నిజంగా అది నాకు అగ్ని పరీక్ష అయింది. అయితే - నేను చేసే ప్రయత్నం కొత్తగా వుండాలని... ఇదివరలో ఎవరూ చెయ్యనిది చెయ్యాలని నా కోరిక! అలాగే... తదుపరి చిత్రం మోసగాళ్ళకు మోసగాడు తీశాను. ఇంగ్లీషులో ఎన్నో కౌబాయ్ చిత్రాలు వచ్చాయి. అలా.. మనం ఎందుకు తియ్యలేమా అనే ప్రయత్నంలో రాజస్థాన్ ఎడారికి వెళ్లి. బాగా ఖర్చు చేసి తీశాను. ఆ తర్వాత - ఉమ్మడి కుటుంబాల సమస్య తీసుకొని.. అగ్రశ్రేణి నటీనటులతో పండంటి కాపురం సినిమా తీశాను. ఈ విధంగా ఎప్పుడు ఏం చేసినా... నావెల్టీకి ప్రాధాన్యం ఇచ్చాను. ఇవాళ కూడా.. అలాంటి ప్రయత్నమే చేస్తున్నాను. నేను ఎప్పుడూ హీరోగానే నటించాను కానీ.. విలన్‌గా నటించలేదు. రామారావుగారు లోగడ రామునిగా.. రావణాసురునిగా నటించి ఒప్పించారు! అలాగే... ఓ సాంఘికచిత్రంలో చెయ్యాలని అనిపించి హీరోగా, విలన్‌గా ద్విపాత్రాభినయం చేశాను. ప్రతిపాత్రలు ఏదయినా కొత్తదనం వుండాలనే కోరుకుంటా!

నేను చిన్నప్పట్నుంచీ... ఏదయినా అనుకుంటే... అది సాధించే వరకూ నిద్రపోయే వాణ్ని కాదు! అలాంటి పట్టుదల వుండేది. దాన్ని మీరు మొండితనం అనుకుంటే నేనేం చెయ్యలేను. కానీ... నేను హీరోగా వుంటూ.. తొలిసారిగా నిర్మించిన చిత్రం అగ్ని పరీక్ష. మహిళా సమస్య మీద తీసిన చిత్రం. నిజంగా అది నాకు అగ్ని పరీక్ష అయింది.

మీరు యన్‌టీఆర్‌ని... అక్కినేనిని విపరీతంగా గౌరవిస్తారు. అందుకు ఉదాహరణ... వారితో మీరు తీసిన చిత్రాలలో మీ పాత్ర ఎప్పుడూ 'డామినేట్' చేసే విధంగా చిత్రీకరించలేదు! కానీ... యిద్దరితో మీరు ఢీ అనే విధంగా పోరాటం సాగించారు. అలాంటి వారితో.. అతి సులువుగా మళ్ళీ ఎలా కలసిపోయారు!

పరిశ్రమలో ఎవరయినా సరే... తమకంటే సీనియర్స్‌ని గౌరవించాలి! అదే విధంగా నేను నా సీనియర్స్‌ని ఎప్పుడూ గౌరవిస్తాను. వ్యక్తిగతంగా నేను ఆ యిద్దర్నీ అమితంగా గౌరవిస్తాను. అలాగే- నేను వారితో తీసే చిత్రాల్లో ఆ యిద్దరికీ ప్రాముఖ్యత ఇవ్వడం నిర్మాతగా బాధ్యత. అయితే- నటునిగా వారితో పోటీ పడడంలో తప్పులేదు!... అందుకే వారితో కలసి నటించాను. పోటీ అనేది నటనలో వుండాలిగానీ.. వ్యక్తిగతంగా వుండకూడదు! నేను ఆ యిద్దరితోనే కాదు... చిత్రరంగంలో అందరితో కలసి పోతాను. నాకు ఎవరితో విరోధం లేదు! అంతే కాదు... అందరూ నాలాగే కలసిమెలసి వుండాలని కోరుకుంటాను...

మీలో ఒక నటుడు ... ఒక దర్శకుడు మాత్రమేగాక.. ఒక విమర్శకుడు కూడా వున్నాడు. మీరు చిత్రం చూసి ... అది విజయం సాధిస్తుందా లేదా అనేది చెప్పగలుగుతారు. అలాగే.. మీ స్వంత చిత్రం అయినా సరే... అది ఫెయిల్ అయితే ఫెయిల్ అయిందని ఖచ్చితంగా చెప్పేస్తారు.. మీరు నటుడుగాకపోతే.. జర్నలిస్టు అయేవారా?

అబ్బే అలాంటి ఆలోచనే లేదు. కానీ... నేను చిన్నప్పట్నుంచీ.. సినిమాలు బాగా చూసేవాణ్ణి. ఆ చిత్రం ఎందుకు బాగుందో... ఎందుకు బాగులేదో ఆలోచించేవాణ్ణి! అదేవిధంగా నేను పరిశ్రమలోకి వచ్చాకా కూడా.. జనంతో సినిమా చూడటానికే ఇష్టపడేవాణ్ణి. ఏ చిత్రమయినా.. ప్రేక్షకుల మధ్య



కూర్చొని చూస్తే... ఏ సన్నివేశం ఎందుకు బాగుందో.. ఎందుకు బాగులేదో బాగా అర్థం అవుతుంది- అందుకే- నా చిత్రాలు విడుదలయినపుడు. మొదటి రోజు తప్పనిసరిగా.. విజయవాడలో వుండి... ప్రజల మధ్య కూర్చొని సినిమా చూసేవాణ్ణి! ప్రజలు ఎలాంటి సన్నివేశాల్లో రియాక్టు అవుతారు.. అనేది... ప్రేక్షకులలో ప్రేక్షకులం అయితే తప్ప తెలుసుకోలేము!

మరి అలాంటప్పుడు... జనం తిట్టే సంఘటనలు వుంటాయి! అలాంటప్పుడు ఇబ్బంది పడేవారా!...

జనం తిట్టే తిట్లని.. తిట్లుగా తీసుకుంటే ఇబ్బంది! కానీ.. అవి విమర్శలుగా భావిస్తే.. మనకి ఉపయోగపడతాయి! దేవదాసు విడుదలయినపుడు.. విపరీతమయన సంచలనం!... కొందరు తిడుతున్నారు... రాళ్లు వేస్తారు అనిచెప్తే కూడా.. నేను వెనుకాడలేదు! నిన్నటి వరకూ పొగిడినవాళ్లు తిడుతున్నారంటే.. ఏదో కారణం వుంటుంది! నిజంగా సినిమా నచ్చక తిడుతున్నారా! ద్వేషంతో తిడుతున్నారా? మనం జనంలోకి వెళ్తేనే తెలుస్తుంది!... అందువల్ల కేవలం మనం పొగడ్తనే కాదు.. తిట్లు... విమర్శలు కూడా వినాలి! పొగడ్తలకు పొంగిపోకూడదు! విమర్శలకు కుంగిపోకూడదు...

జనం గురించి... ఇంతగా తెలుసుకున్న మీరు తీసిన చిత్రాలు కూడా... కొన్ని ఫెయిల్ అయ్యాయి. అందుకు కారణం ఏమిటో?

సాధారణంగా చాలా కథలు... మనం విన్నప్పుడు చాలా బాగుంటాయి. నిజానికి... మంచి టెక్నీషియన్లు.. ఆర్టిస్టులు వున్నప్పుడు... మంచి కథ జనాలకి నచ్చుతుంది. కానీ.. కొన్ని కథలు విన్నప్పుడు ఆహా అనిపించి.. తెరమీదకి వచ్చేసరికి... ప్రజలకు నచ్చవు! నేను తీసిన సినిమాలు దాదాపు 90 శాతం సక్సెస్ అయ్యాయి. పది శాతం ఫెయిల్ అయ్యాయి. అందుకు కారణం.. ఇలా కథ విన్నప్పుడు బాగుండి.. తెరమీదకి రాగానే బాగోపోవడమే!

కృష్ణగారూ! మీరు కేవలం నటులే కాదు.. మంచి నిర్మాత... దర్శకుడు.,.. స్టూడియో అధినేత- అన్నింటినీ మించి.. పరిశ్రమ ఆర్థిక పరిస్థితి గురించి బాగా తెలిసినవారు కాబట్టి అడుగుతున్నాను- ఇవాళ టీవీ.. వీడియోల ప్రభావం పెరిగింది! పెద్ద పెద్ద సినిమా థియేటర్లన్నీ షాపింగ్ కాంప్లెక్సులుగా మారుతున్నాయి. టీవీకి వంద ఛానల్స్ వచ్చాయి! తెలుగు ఛానల్స్ కూడా పెరుగుతున్నాయి! ఈ పరిస్థితిలో మన తెలుగు పరిశ్రమ గురించి... మీరేం అనుకుంటున్నారు! సినిమాకి గత వైభవం ముందు ముందు వుంటుందంటారా?

లోగడ.. అమెరికాలో కూడా.. టీవీ వీడియో ఛానల్స్ ప్రభావం వల్ల.. సినిమా రంగంలో స్లంప్ వచ్చింది! టీవీ ఛానల్స్ వచ్చిన కొత్తల్లో.. సినిమా రంగం బాగా దెబ్బతిన్నది! తర్వాత మళ్ళీ సినిమా రంగం పుంజుకుంది. కేవలం ఓ గదిలో ఒంటరిగా టీవీ ముందు సినిమా చూసే ప్రేక్షకులు తిరిగి థియేటర్లకు రావడం ప్రారంభించారుట. మన తెలుగు చిత్రాలకు గత వైభవం అంటే.. గతంలో ఓ సినిమా విడుదలయితే.. హిట్.. ఏవరేజ్... ఎబౌ ఏవరేజ్... ఫర్వాలేదు... ఈ రకమయిన రిపోర్టులు వుండేవి. కొన్నింటికి ఎ క్లాసులో కాకపోయినా బి క్లాసులో డబ్బులు వచ్చేవి. ఇప్పుడు అవేం లేవు. అయిందా హిట్టు! లేదా.. ఫెయిల్ అయినట్టే! మధ్యే మార్గం లేదు! ఈ స్థితిలో మనం లోగడలాగా ఏదో కథ తీసుకుని తీయడం మంచిది కాదు! ఈ సినిమాకి ఇంత ఖర్చు అయితే.. ఇంత వస్తుంది. అనే ఒక అంచనాతో దిగాలి! అలాగే... చిత్రం టీవీ తెరమీదకంటే.. థియేటర్లో పెద్ద తెరమీద చూడాలి... అని జనాలకు అనిపించాలి! అందుకే.. ఆచితూచి అడుగు వెయ్యాల్సిన సమయం ఇది!

ఇప్పుడు కొత్తవారు బాగా వస్తున్నారు. కొత్తగా వచ్చే యువతరానికి మీరు చెప్పే మాట ఏమిటి?...


కొత్త వారు బాగా రావాలి, వస్తున్నారు... వాళ్ళందరూ కూడా.. కేవలం అదృష్టం కోసం వెతుక్కోకుండా... కృషి... పట్టుదల కలిగి.. అదృష్టం తమ దగ్గరికి వచ్చేలా చేసుకోవాలి!

-మీరు సినిమా రంగంలో ప్రవేశించేసరికి యన్టీఆర్... అక్కినేని... అగ్రశ్రేణి హీరోలుగా ... చాలా బిజీగా వున్నారు. వారితో పోటీ పడాల్సి వచ్చింది. ఆ తర్వాత.. చిరంజీవి.. వెంకటేష్. నాగార్జున.. బాలకృష్ణ తరం వచ్చింది.. ఇప్పుడు... శ్రీకాంత్.. నవీన్... తరం వస్తోంది! అయినా మీరు ఇంకా హీరోగానే రాణిస్తున్నారు. దీనికి కారణం..

అన్నింటికీ మించినది ప్రజాదరణ. మనకి ప్రజాదరణ వుంటే.. పట్టుదలతో కృషి చేస్తే.. అదృష్టం వరిస్తుంది. అంచేత- ఒక నటుడు రాణించాలంటే... అదృష్టంతోపాటు.. కృషి.. పట్టుదల వుండాలి! వాటితోపాటు ప్రజాదరణ వుంటే.. ఎన్నాళ్ళయినా రాణించవచ్చు! ఏమంటారు?... ■







పాట మోసుకు వస్తున్నది అలనాటి సౌరభాల్ని

ఇంద్రగంటి శ్రీకాంతశర్మ




రెడీ, స్టార్ట్ -
టేక్ నెంబర్ వన్
సాంగ్ నెంబర్ వన్
వన్... టూ... త్రీ...అంటూ

ఏ తెలుగు సినిమా అయినా సరే పాటల రికార్డింగ్‌తో ప్రారంభం కావల్సిందే! అంతటితో ఆగదు; ఒక సినిమా జయాపజయాలలో సగం బాధ్యతను కూడా పాట తనమీద వేసుకొంటుంది. కొన్ని సందర్భాల్లో వ్యాపారరీత్యా సినిమా దెబ్బతిన్నా పాటలను బట్టి జనం మనస్సుల్లో నిలిచిపోయిన సినిమాలూ ఉన్నాయి.

అప్పుడెప్పుడో, చారిత్రకంగా మనం తేదీలు చెప్పజాలని కాలంలో ఇంటాబయటా జానపద గీతం పుట్టిందంటారు. క్రమంగా ఆ గీతం పదమై భక్తినీ, రక్తినీ పుణికి పుచ్చుకొని - అన్నమయ్య ద్వారా, క్షేత్రయ్య ద్వారా పరువూ, పరువం, తెచ్చుకొని, త్యాగరాజాదుల వాక్కుల్లో కీర్తనై, మరికొంచం ముందుకువచ్చి పొంకం, బింకం పొదువుకొని జావళీ అయి, రంగమండపం



సినిమా పాటంటే, ఒక కథలో ఒక సన్నివేశాన్ని విప్పిచెప్పి, వన్నె కూర్చవలసినది. సన్నివేశం, పాట, బాణీ, గాయక మనోధర్మం, అన్నీ కలసి వచ్చినప్పుడే రక్తికట్టేది సినిమా పాట.



తాపీ ధర్మారావు



సముద్రాల

తెలుగు పౌరాణిక, జానపద చిత్రాలలో గాని, సాంఘిక చిత్రాలలోగాని, తొలినాళ్లలో ఎక్కువ పాటలుండేవి. తరుచు నాటకాల బాణీలలోనే వాటిని కూర్చడమో, కూర్చివున్నవి వాడుకోవడమో జరిగేది

ఎక్కి, అక్కడ నుంచి కూడా మహారాష్ట్ర మెట్లతో నాటకరంగస్థలంమీద గొంతు సవరించుకుని - సినిమాలోకి ఒక్క ఉరుకు ఉరికి మహా ప్రవాహంగా పరిణమించింది. అదే సినిమా పాట.

అందుకే ఈ అన్ని తీరుల ధోరణులూ సినిమాపాటలో కథని బట్టి, సందర్భాన్ని బట్టి రకరకాల అవతారాలెత్తి కొత్త కొత్త నడకలు పుంజుకున్నాయి. ఈ ప్రయత్నాలలో పడమటి హొయల్లు కూడా సంతరించుకుంది పాట. నాగరిక పరిభాషలో చెప్పాలంటే సినిమా పాటలో ఒక కాస్మాపాలిటన్ కళ ఉంది. అరవయ్యేడేళ్ల తెలుగు టాకీ చరిత్రలో ఎందరో నాటకకర్తలు, కవులు, ప్రశస్తమైన పాటలు వ్రాయగా - సమర్థులైన సంగీత దర్శకులు బాణీలు కూర్చి ఈ సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేశారు. పాడనేర్చి, సంగీతం నేర్చి, రచన కూర్చగల కవినే పాతకాలంలో వాగ్గేయకారుడనేవారు. సినిమా పాట వ్రాసేకవి వాగ్గేయకారుడు కానవసరం లేదు. పాత్రధారికి నేపధ్యగానం ఉన్నట్టే, రచన చేసే కవికి, రాగం కూర్చే నేపథ్య స్వరకర్త వేరే ఉన్నాడు. వెరసి - సినిమా పాటకు 'కర్త' ఒకరు కాదు. ఇద్దరు. ఇద్దరు కలిసినే వాగ్గేయకారులు'

ఇక్కడ తేదీల వారీగా, రికార్డుల నెంబర్లతో సహా - సినిమాపాట పుట్టు పూర్వోత్తరాలు ఒక చరిత్రగా కథనం చేసే సంకల్పం నాకు లేదు. కానైతే పాట రచనా విధానంలో, భాషా ప్రయోగ విధానంలో వచ్చిన మార్పుల్ని అంటే ధోరణుల్ని - చెప్పడం మాత్రమే నా ఉద్దేశం. ఈ ఉద్దేశం కూడా కేవలం పాటల రచనా సంవిధానానికే పరిమితం. ఎందుకంటే ఈ పాటలకు సంగీతం కూర్చినవారి కూర్పు విధానాల పరిశీలనలోకి నేను వెళ్లడం లేదు. సంగీతపు బాణీల మెలకువల్ని విని అర్థం చేసుకోవలసిందేకాని, వ్రాసి చెప్పడానికి వీలు లేదు. పైగా సినిమా పాటంటే, ఒక కథలో ఒక సన్నివేశాన్ని విప్పిచెప్పి, వన్నె కూర్చవలసినది. సన్నివేశం, పాట, బాణీ, గాయక మనోధర్మం, అన్నీ కలసి వచ్చినప్పుడే రక్తికట్టేది సినిమా పాట.

ఇక - తెలుగు సినిమాలోకి, పాటలోకి ప్రవేశిద్దాం. ముందుగా ఒక విహంగ విలోకనం మాదిరిగా క్లుప్తంగా నేపధ్యంలోకి వెడదాం.

1920లో దిస్టార్ ఆఫ్ ఈస్ట్ కంపెనీ' పేరిట శ్రీ రఘుపతి ప్రకాశ్ (శ్రీ వెంకయ్య కుమారులు) ఎన్నో 'మూకీ' చిత్రాలు తీశారు. భీష్మ ప్రతిజ్ఞ, నందనార్, గజేంద్రమోక్షం, వాటిలో కొన్ని. తరవాత 1925లో ఏలూరు జమీందారు మోతే నారాయణరావు గారితో కలిసి 'గారంటీడ్ పిక్చర్ కార్పోరేషన్' స్థాపించి మూకీ చిత్రాలు ఎక్కువగా తీసే ప్రయత్నం చేశారు. కాని ఎందుచేతనో విజయవంతం కాలేదు.

తెలుగు భాషకు సంబంధించి 1931లో టాకీల యుగం ప్రారంభమైంది. ఇంపీరియల్ కంపెనీ ఆధ్వర్యాన హెచ్.ఎం.రెడ్డి గారి దర్శకత్వంలో తొలి తెలుగు టాకీ భక్త ప్రహ్లాద తయారయింది. ఈ చిత్రానికి పెట్టుబడి మాత్రం బొంబాయి వారిది. (నిర్మాణం కూడా).

1934లో 'ఈస్టిండియా ఫిలిం కంపెనీ' పేరిట సి.పుల్లయ్య దర్శకత్వంలో తొలుత 'సావిత్రి' తరువాత 'లవకుశ' వెలువడ్డాయి. నిజానికి 1934 తరవాత నుంచే నిజమైన సినిమా నిర్మాణ కృషి ప్రారంభమైందని - సినిమా రంగ చరిత్ర తెలిసిన ప్రముఖులంటూ ఉంటారు. ఇదే కాలంలో బందరుకు చెందిన పి.వి. దాసు గారు మద్రాసులో వేల్ పిక్చర్స్ సంస్థను (స్టూడియో)ను స్థాపించారు. 'సీతా కల్యాణ'ం, 'కృష్ణలీల', 'మాయాబజారు' వంటి చిత్రాలు ఈ సంస్థను విజయవంతంగా నిలిపాయి.

1936లో 'ప్రేమ విజయం' అనే సినిమా వచ్చినా - 1937 నాటి గృహలక్ష్మి చిత్రంతోనే తెలుగులో సాంఘిక చిత్రాల యుగం ప్రారంభమైంది. మీదట, క్రమక్రమంగా - హెచ్.ఎం.రెడ్డిగారి ఆధ్వర్యంలో రోహిణీ పిక్చర్స్, బిఎన్.రెడ్డి గారి ఆధ్వర్యంలో వాహినీ పిక్చర్స్ లిమిటెడ్, జి. రామబ్రహ్మంగారి సారధ్యంలో సారథి ఫిలిమ్స్, మీర్జాపురం రాజాగారి నిర్వహణలో శోభనాచల స్టూడియో, కన్నాంబ, నాగభూషణం గారల నేతృత్వంతో రాజ రాజేశ్వరీ

ఫిలిమ్స్, ఘంటసాల బలరామయ్య గారి అధినాయకత్వంలో ప్రతిభా పిక్చర్స్, వంటి ప్రతిష్ఠాత్మక చిత్ర నిర్మాణ సంస్థలు వెలిశాయి. గూడవల్లి రామబ్రహ్మంగారు తమ సారథి ఫిలిమ్స్ పతాకం క్రింద 'మాలపిల్ల', 'రైతు బిడ్డ' తీశారు. వాహినీ సంస్థ 'వందేమాతరం', 'సుమంగళి', 'దేవత', 'స్వర్గసీమ', 'పోతన', 'వేమన', 'మల్లీశ్వరి', వంటి మన్నికగల చిత్రాలు తీసింది. శోభనాచల స్టూడియో నుంచి ఎక్కువగా పౌరాణిక చిత్రాలు వచ్చాయి.

1943 తరవాత నుంచి ద్రవ్యోల్బణం వల్ల, యుద్ధ పరిస్థితుల వల్ల నిర్మాణ వ్యయం అమితంగా పెరిగిందట. ఏది ఏమైనా 1946-56 మధ్యకాలంలో ఎక్కువగా కొత్త నిర్మాతలు రంగ ప్రవేశం చేశారు. యుద్ధానంతరకాలంలో (రెండవ ప్రపంచ యుద్ధం) తలెత్తిన ప్రసిద్ధ సంస్థ విజయ ప్రొడక్షన్స్ లిమిటెడ్. శ్రీయుతులు నాగిరెడ్డి, చక్రపాణి స్థాపకులు. ఈ సంస్థ పక్షాన 'షావుకారు', 'పెళ్లిచేసి చూడు', 'పాతాళ భైరవి', 'మాయాబజార్', 'చంద్రహారం' వంటి చిత్రాలు వారు నిర్మించారు. తమిళ సంస్థలైన జెమిని, ఎ.వి.ఎం., పక్షిరాజా వంటివి జీవితం, అగ్గిరాముడు, మనోహర మొదలైన చిత్రాలు నిర్మించి తెలుగు ప్రేక్షకు ప్రశంసలు పొందారు.

1955 తరవాత నుంచి నానాటికీ తెలుగులో చిత్ర నిర్మాణ వ్యాపారం ఫలవంతంగా పెరిగి అనేక చిత్ర నిర్మాణ సంస్థల కృషివల్ల వందల కొద్దీ చిత్రాలు వెలువడి, వేలకొద్దీ పాటలు ప్రచారంలోకి వచ్చాయి. నాటి నుంచి నేటి వరకు అంజలీ పిక్చర్స్, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, విఠల్ ప్రొడక్షన్స్, అన్నపూర్ణ ఫిలిమ్స్, బాబూ మూవీస్, జగపతి పిక్చర్స్, సురేష్ ప్రొడక్షన్స్, పద్మాలయా పిక్చర్స్, రేఖా-మురళీ ఆర్ట్స్, నవతా ఆర్ట్స్, మహీజా ఫిలిమ్స్, చిత్రకల్పన ఫిలింస్, పూర్ణోదయ, గోపీకృష్ణ, తారకప్రభు, సీతా రామ పిక్చర్స్, ఉషాకిరణ్, లక్ష్మీప్రసన్న, మనీషా ఫిలిమ్స్, వంటి అనేకానేక సంస్థలు ప్రజాదరణ పొందే చిత్రాలు తియ్యడానికి పోటీలు పడ్డాయి. పడుతున్నాయి. నిర్మాణ వ్యయం - తెలుపు-నలుపు చిత్రాల నుంచి రంగుల చిత్రాలకి మారి - సాంకేతిక పరిజ్ఞానం, ఔట్ డోర్ సౌకర్యాలు, పెరిగి - లక్షల నుంచి కోట్ల రూపాయల స్థాయికి చేరుకుంది.

అయినా - సినిమాలలో కథలమాట ఎలా ఉన్నా, పాటలు 'పండాల'నే నమ్మకం నానాటికీ పెరుగుతూ వస్తూనే ఉంది.

తెలుగు పౌరాణిక, జానపద చిత్రాలలో గాని, సాంఘిక చిత్రాలలోగాని, తొలినాళ్లలో ఎక్కువ పాటలుండేవి. తరుచు నాటకాల బాణీలలోనే వాటిని కూర్చడమో, కూర్చివున్నవి వాడుకోవడమో జరిగేది. కారణం మరేమీ లేదు, విజయవంతమైన రంగస్థల నాటకాలనే చిత్రాలుగా తీయడానికి తరుచుగా సాహసించేవారు.

ఇలా నాటక సంబంధాలతో సినిమారంగ ప్రవేశం చేసిన వారిలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, దైతా గోపాలం, పసుమర్తి యజ్ఞ నారాయణశాస్త్రి, కొప్పరపు సుబ్బారావు, చందాల కేశవదాసు, ప్రముఖులు. అప్పట్లో వీరు రాసిన సినిమా పాటలు కీర్తన పద్ధతిలో గాని, మరాఠీనాటకాల మెట్లతోగాని - గ్రాంథిక భాషా పలుకుబడితో ఉండేవి.

కృప మాలితివా నా నెపమేమి రఘురామా !
కౌరనోములునోచితి నా
దురితంబీగతిపూచినదా
మరచితివా సీతావిరహము కరుణాశరధే
దాశరధే
సతిపతులకు ఎడబాటా తగునా నన్నిటు
తెగనాడెదవా
మమతకు ఇది గుణపాఠమా విడనాడితివా
విడనాడితివా విడనాడితివా !
(భక్త తులసీదాస్ - బలిజేపల్లి)

ఏమే ఓ కోకిల ఏమో పాడెదవు
ఎవరే నేర్పినది ఈ యాట యీ పాట
మాటికి మాటికి
ఏటికే యీ యాట యేటికే ఈ పాట
తెలియునులే తెలియునులే
దాచిన దాగునా నీ మదిలో ప్రేమ
దాచకుమా ప్రేమ
దాచకుమా ప్రేమ
(చండిక - కొప్పరపు సుబ్బారావు)


వినరా తనయా ! నీ జనకుండనుమాటలన్ !
మనసులోని తరముగను దలపగనగురా
విడువుము పంతము తగదిట్టులనా !
విన్నపమాలకింపరా !
(భక్త ప్రహ్లాద - పసుమర్తి యజ్ఞ నారాయణశాస్త్రి)

ఆడుదమా పాట పాడుదమా మనము
ఆనందవారాణి దేలుదమా
కూడికతో గౌరి వేడుకనందగ
గొబ్బి దేవతను గొల్చెదమా !
(పార్వతీ కల్యాణం - దైతా గోపాలం)

బలేమంచి చౌకబేరము - ఇది సమయము

తెలుగు సినిమా పాటకి జానపద లాలిత్యాలను అమర్చిపెట్టిన కవి కొసరాజు రాఘవయ్య చౌదరి. జానపదుల పొగరూ, వగరూ, కేవలం 'యాస' ద్వారానే కాక నిసర్గ భావం ద్వారా కూడా ఆయన సంతరించి పెట్టారు.


కొసరాజు


దేవులపల్లి కృష్ణశాస్త్రి

దేవులపల్లి కృష్ణశాస్త్రి మల్లీశ్వరికి వ్రాసిన పాటలు ఆ సినిమాకి ఒక గొప్ప కాల్పనిక సుగంధాన్ని తెచ్చి పెట్టాయి.

మించినన్ దొరకదూ - త్వరంగొనుడు సుజనులార

విలువ యింతని చెప్పుట కలవికానిబేరమూ

సలిలజగర్భాదులౌ - ఘనులకందని బేరమూ

కలుములచేడియకు సతములనియమైన బేరమూ

ఫలాపేక్షరహిత - భక్త సులభమయిన బేరము

(చందాల కేశవదాసు)

సముద్రాల రాఘవాచార్యులు, పింగళి, మల్లాది రామకృష్ణశాస్త్రి, సదాశివబ్రహ్మం, తాపీ ధర్మారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి పాటలు రచించిన తీరుఇంతకంటె ఆధునికం.

మగవారినిలా నమ్మరాదే చెలీ
రాదే చెలీ - నమ్మరాదే చెలీ
మగవారినిలా నమ్మరాదే చెలీ
వాదేచెలీ - అపవాదే చెలీ
మగవారినిలా నమ్మరాదే చెలీ
మోసకారి కామదాసుల
మాటలు నీటిమూటే చెలీ

(దేవత - సముద్రాల రాఘవాచార్యులు)

ఇందు : కలవరమాయె మదిలో, నా మదిలో
కన్నులలోన కలలే ఆయే -
మనసే ప్రేమ మందిరమాయె
రాముడు : కలవరమాయె మదిలో, నా మదిలో
కన్నులలోన గారడి ఆయె
మనసే పూల మంటపమాయె

(పాతాళభైరవి - పింగళి నాగేంద్రరావు)

నీమీద మనసాయెరా - ఓ
రే రాజ ! నీ దానరా - నను
కన్నార మన్నించరా !

(రాజనందిని - మల్లాది రామకృష్ణశాస్త్రి)

ఇటుపై నాగతేమి!
లేదా ఇకసుఖమే ఈ జగానా!
ఇంకెందు బోవుదు - ఏమని
నాధుని ఎడబాసితి
లోలోన కుమిలి కృశించుటేనా
నా జీవితమెగా దీనము
ఆడ బ్రతుకే హీనము
పసిపిల్లలయ్యో ఏమిసేతూ

(సంసారం - సదాశివబ్రహ్మం)

తెలుగు సినిమా పాటకి జానపద లాలిత్యాలను అమర్చిపెట్టిన కవి శ్రీ కొసరాజు రాఘవయ్య చౌదరి. జానపదుల పొగరూ, వగరూ, కేవలం 'యాస' ద్వారానే కాక నిసర్గ భావం ద్వారా కూడా ఆయన సంతరించి పెట్టారు.

"ఏరువాక సాగారోరన్నో
చిన్నన్న - నీ
కష్టమంత తీరునురో
రన్నో చిన్నన్న" -

అంటూ రోజులు మారాయి చిత్రానికి ఆయన వ్రాసిన పాట ఒక చరిత్ర సృష్టించింది. దీనికి వరస కూర్చిన సంగీత దర్శకుడు మాస్టర్ వేణు. ఎస్.డి. బర్మన్ లాంటి హిందీ సంగీత దర్శకుడు ఈ వరసకి ముచ్చటపడి - ఇదే వరస వాడి లతా మంగేష్కర్ చేత హిందీలో ఒక పాటకూడా పాడించాడు !

శ్రీ కృష్ణ పాండవీయం చిత్రంలో "మత్తు వదలరా ! నిద్దుర మత్తు వదలరా" అనే పాటలో సూక్తి ఒక హెచ్చరిక ఒక "ఊరడింపు" కూడా -

శబరి పాట అనగానే కృష్ణశాస్త్రిగారికి ఎంతటి రచనా గౌరవం దక్కిందో అటువంటి గౌరవం గుహుడి పాట వ్రాసినందుకు కొసరాజు గారికి దక్కింది. ఆ పాట 'సంపూర్ణ రామాయణం' కోసం శ్రీ బాపు వ్రాయించారు.

"రామయ తండ్రీ - ఓ
రామయ తండ్రీ - మా
నోములన్నీ పండినాయి
రామయ తండ్రి"

అనే ఆ పాట. ఇటువంటి పాటలు కొన్ని వందలు వ్రాశారాయన. తెలుగు సినిమా పాటకి ఆయన ముద్ర మరువరానిది.

దేవులపల్లి కృష్ణశాస్త్రి గురించి చెప్పేదేం ఉంది. ఆయన 'మల్లీశ్వరి'కి వ్రాసిన పాటలు ఆ సినిమాకి ఒక గొప్ప కాల్పనిక సుగంధాన్ని తెచ్చి పెట్టాయి.

"మనసున మల్లెల మాలలూగెనే" అన్నా,
"పిలచినా బిగువటరా" అన్నా,
"నల్లని మబ్బులు గుంపులు గుంపులు" అన్నా,
"కోతీ బావకు పెళ్లంటా" అన్నా - ఏ పాటకాపాట ఒక అందమైన, అమాయక ప్రేమకథను అజరామరం చేశాయి.

'బంగారుపాప', 'భాగ్యరేఖ', 'ఉండమ్మా బొట్టుపెడతా' వంటి చిత్రాలకు ఆయన వ్రాసిన పాటలు అక్షరాలా వన్నె తెచ్చాయి. 'కృష్ణశాస్త్రి' బాణీ ఒకటి ఏర్పడింది. ఇటువంటి, సొంత బాణీ ఉన్న సినిమా కవులు పింగళి నాగేంద్ర రావు, మల్లాది రామకృష్ణశాస్త్రి, ఆరుద్ర, ఆత్రేయ, శ్రీశ్రీ, వేటూరి సుందర రామమూర్తి ప్రముఖంగా

ELECON

ALWAYS A STEP A HEAD IN TECHNOLOGY



CABLE REELING DRUMS



VIBRATING FEEDER



IDLERS



PULLY

★ MAJOR ACHIEVEMENTS ★

- 132 Nos. Wagon Tippers Installed in India
- 42 Nos. Stacker cum Reclaimer capacity RANGING FROM 1500 TPH 2500 TPH Handling coal and 14 Nos. Bucket Wheel Reclaimers capacity ranging from 600 TPH to 4000 TPH of Iron Handling installed in India.
- 12 Nos. Barrel Type Blender Reclaimers supplied in various Steel Plants in India.
- 23 Nos. of Fertilizer Reclaiming scrapers ranging from 100 TPH to 500 TPH installed in India.
- 26 Nos. Limestone pre-homogenizing and blending plants capacity ranging from 250 TPH to 650 TPH installed in India.
- Approxmately 54 km long conveying system with Crawler Mounted Travelling Trippers. Belt Conveyors ranging from 1500 mm to 2400 mm vide belt with a speed of 4 mts and 5.2 m/s and over barden handling capacity of 11,000 and 20,000 th respectively supplied and commissioned at Neyveli, for Neyveli Lignite Corp. India.
- The third lignite handling system at Maa Moh Mines of Electricity Generating Authority of Thailand Comprising of 7.5 km. Long conveyor system with belt width of 1200 / 1600 mm capable of handling lignite at a rate of 1500 / 3000 tons per hour. One Semi-mobile Crusher Unit. Two Bridge Type Bucket Wheel Raclaimers. One Skewing Slacker, complete electrical system including programable logic controllers.
- 57 Nos. Coal Handling Plants supplied erected and commissioned in India for Power Stations ranging from 250 mw to 500 mw. Plants conveying capacity ranging from 500 TPH to 2500 TPH and more such plants are under various stages of execution.
- Totally integrated Coal Handling Plant including Mechanical, Electrical and Civil work success fully commissioned for 2 x 210 mw power plant for IB Thermal Power Station for Orissa Electricity Board in India. Conveying capacity 2200 TPH of coal including Reversible Type Stacker cum Reclaimer and Crushing Plants.
- Elecon has supplied and commissioned product handling and bagging plants for fertilizer plants in India.

Backed by the experience of more than four decades and state-of-the-art technology, the products conceived and rolled out of its works bears striking hallmark of excellence which is very symbolic of Elecon. Not to mention the customer trust earned in the process keep its clientele growing.

★ ELECON PRODUCTS ★

- Wagon Tipplers (Side discharge and Rotary Type) mechanical as well as hydraulic operated.
- Marshaling equipment like Side Arm charger, Pusher Car and Car charger for hauling train in Wagons.
- Bucket Wheel Stacker / Reclaimers.
- Barrel Type Blender Reclaimers.
- Fertilizer Reclaiming Scrappers.
- Limestone pre-homogenizing and blending plants.
- Cross country long distance conveyor.
- Single and twin Bucket Wheel Bridge Type Reclaimers.
- Crawler mounted trippers.
- Stationary and shiftable conveying systems for open cast lignite mines.
- Integrated coal handling plants for power stations.
- Port mechanisation for bulk material including ship loader and ship unloader.
- Underground mining conveyors.
- Open cast conveying system.
- Ferrous and non-ferrous foundry products.
- Couplings, Fluid Couplings, Flexible Couplings and Geared Couplings.
- Helical, Spiral Bevel Helical, Planetary and Worm Reduction Gear Units.

Power of Men & Machines:

Elecon has a workshop area of more than 63,000 m2 which is equipped with the latest CNC and NC Machines, tools, quality control and testing equipment for production of highly reliable Material Handling and Power Transmission Equipment. Not to mention time updating of shop facilities in order to keep abreast win latest technology. Performing in tandem with this superior technology is workforce of 2000 Employees working in various areas of activities which includes 346 persons of Design Staff and Engineers.

ELECON ENGINEERING CO.LTD

POST BOX # 6, VALLABH VIDYANAGAR 388 120, GUJARAT INDIA


Material Handling Equipment Division : Phones: +91 (2692) 30016, 30222 *Telex: 0172-210, 224 ELCN-IN *Fax: +91 (2692) 30120

Gear Division: Phones: +91 (2692) 31074, 31087 *Telex: 0172-214, ELGD-IN *Fax: +91 (2692) 31277

Secunderabad:

503, Chenoy Trade Centre, 116, Park Lane, Secunderabad 500 003,
Phones: (0842) 844748, 846984, Telex: 0425-6598 ELCN-IN, Cable: ELECON

పింగళి నాగేంద్రరావు గారు ప్రతి సినిమాలో ఒక ఊతపదాన్నో, పాటలో ఒక కొత్త ప్రయోగాన్నో చేయక వదలరు - 'లాహిరి' అనే మాటకి మైకం, మత్తు, అని అర్థాలు. లాహిరి లాహిరి లాహిరిలో - ఓహో జగమే ఊగెనుగా" అని ఎంత అందమైన పాట రాశారు!!


పింగళి నాగేంద్రరావు

కనిపిస్తారు. సముద్రాల రాఘవాచార్య వ్రాసినన్ని సినిమా పాటలు బహుశా చాలా తక్కువ మంది వ్రాసి ఉంటారు. తాపీ ధర్మారావుగారు వయసులో పెద్దవారైనా సినిమా శ్రోత 'నాడి' తెలిసిన రచయిత

మరి కొంచెం నిద్దురకానీ
గడియారం మోగుతుపోనీ
పదిమందీ యేమోపల్కనీ - జోజో మారాణి
తొమ్మిది గంటలు కాలేదే - సూర్యుడు
మీదికి రాలేదే
ఇంత లోపలా లేవగనేలా
కమ్మని కలలను కనవమ్మా..
(భాగ్యదేవత - తాపీ ధర్మారావు)

పింగళి నాగేంద్రరావు గారు ప్రతి సినిమాలో ఒక ఊతపదాన్నో, పాటలో ఒక కొత్త ప్రయోగాన్నో చేయక వదలరు - 'లాహిరి' అనే మాటకి మైకం, మత్తు, అని అర్థాలు. లాహిరి లాహిరి లాహిరిలో - ఓహో జగమే ఊగెనుగా" అని ఎంత అందమైన పాట రాశారు!!

మల్లాది రామకృష్ణశాస్త్రి గారు జానుతెనుగు పదాలనీ, జావళీ తెనుగు పదాలనీ, సంబోధనల్నీ తమాషాగా పాటల్లో పొదిగారు.

తెల్లవార వచ్చె తెలియక నాసామి
మళ్లి పరుండేవులేరా !
మళ్లి పరుండేవు మసలుతూ ఉండేవు
మారాము చాలింక లేరా.. అనేపాట
చికిలింత చిగురు సంపంగి గుబురు
చినదానీ మనసు - చినదాని మీద మనసు...
అనేపాట
రాగమయీ రావే అనురాగమయీరావే
నీలాల గగనాన నిండిన వెన్నెల
నీ చిరునవ్వుల కలకల లాడగ...

అనేపాట, రహస్యం సినిమాకి ఆయన వ్రాసిన మొత్తం పాటలు ఆయన బాణీకి తిరుగులేని ఉదాహరణలు.

నేరుగా పాట రాసినా, డబ్బింగ్ కోసం పాట రాసినా, శ్రీశ్రీ అలవోకగా సినిమా పాట వ్రాయడమే కాదు, డబ్బింగ్ విద్యలో ఒక వరవడి పెట్టి, మార్గాన్ని సుగమం చేశారు.

అన్నపూర్ణ సంస్థకు ఆయన వ్రాసిన పాటలు శ్రీశ్రీలోని అంగారాన్నీ, సింగారాన్నీ కూడా ప్రశస్తంగా చూపించాయి. శ్రీశ్రీ అంటే కమ్యూనిస్టు కవి అని ముద్రవేసి ఒకే తరహా పాటలిచ్చి రుద్దివేయగల సినిమా పరిశ్రమలో ఆయన -

"నా హృదయంలో నిదురించే చెలీ"
"ఏమని పాడుదునో ఈవేళ"
"కలకానిదీ విలువైనదీ బ్రతుకు కన్నీటి ధారలలోనే బలిచేయకు"
"వచ్చితివా బాల్యమిత్రమా"
"మనసున మనసై బ్రతుకున బ్రతుకై తోడొకరుండిన అదే భాగ్యము"
"ఆకాశ వీధిలో అందాల జాబిలి"
"ఎవరివో నీ వెవరివో"
"పయనించే మన వలపుల బంగరునావ"..

వంటి అద్భుత వైవిధ్యంగల పాటలు రాశారు. సినిమా పాటకు అవసరమైన సరళత, సంగీతపు ఒదుగు, మెరుపు లాంటి చమత్కారం పుష్కలంగా ఉన్న కవి శ్రీశ్రీ.

మళ్లీ అంతటి స్వతంత్ర కంఠం, బాణీ ఉన్న కవి ఆరుద్ర. కొంటెతనం, ప్రేమ, ప్రకృతి, హాస్యం, భక్తి - ఏదంటే అది ఆయన పాటల్లో అవలీలగా పలికాయి. ఏనాడు ఆయన 'ప్రేమలేఖలు' (రాజకపూర్ ఆహ్ చిత్రానికి తెలుగు డబ్బింగ్) చిత్రానికి పాటలు కూర్చారో, నాటినించీ ఆయన మళ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. అనుపమ ఫిలిమ్స్ తిలక్, చిత్రకల్పన బాపు, రమణ, ఆరుద్రనుంచి ఎన్ని మంచి పాటలు రాబట్టారో ! అదో ముచ్చట.

"కొండగాలి తిరిగింది గుండె వూసులాడింది'
'


"రాయినైనా కాకపోతిని
రామపాదము సోకగా"
"ఇదేనండి ఇదేనండి భాగ్యనగరం"
"పందిట్లో పెళ్లవుతున్నాదీ
కను విందవుతున్నాదీ"
"భూమ్మీద సుఖపడితే తప్పులేదురా"
"ఎదగడానికెందుకురా తొందర
ఎదర బతుకంతా చిందరవందర"
"వేదంలా గోదావరి ప్రవహిస్తోంది
వెన్నెలవలె కృష్ణవేణి విహరిస్తోంది
"మానవుడే మహనీయుడు
శక్తియుతుడు, యుక్తి పరుడు
మానవుడే మహనీయుడు"
"కరుణాల వాల ఇది నీకు లీలా
అంతయును వింత పొగడగ నేనెంత"

ఇలా జాబితా వ్రాసుకుంటూ పోతే దీనిని ఎందరో శ్రోతలు తమ జ్ఞాపకాలతో పెంచగలరు.

ఆచార్య ఆత్రేయ పొగరెంతటిదంటే నాలుగు వాక్యాలు వ్రాసి దాన్ని పాటగా ఒప్పించగలరు. ఒక చోటకాదు, కొన్ని పదుల చోట్ల ఆయనీ పని



దాశరథి



సినారె



శ్రీశ్రీ

చేశారు.

"దేవుడికేం హాయిగ ఉన్నాడు
మానవుడే బాధలు పడుతున్నాడు"
"ప్రేమించానని అన్నావే!
అవును
అంటే ఏమిటో చెప్తావా
ఓ చెప్తాలే"
"ఒకటి ఒకటి ఒకటి
మానవులందరు ఒకటి
రెండూ రెండూ రెండూ
మంచి వాళ్లనీ చెడ్డవాళ్లనీ
మనలో జాతులు రెండు"
"శిలలపై శిల్పాలు చెక్కినారు
మనవాళ్లు సృష్టికే అందాలు తెచ్చినారు"
"బాబూ!
మనిషి మనిషికీ తేడావుంది
ఆ తేడాలో ఒక పోలిక వుందీ
పోలిక చూస్తే కోతులము
తేడా చూస్తే మనుషులము"
"ఉంటే ఈ వూళ్లో ఉండు
పోతే మీ దేశం పోరా"
"నాలుగు కళ్లు రెండైనాయి
రెండు మనసులు ఒకటైనాయి
ఉన్న మనసు నీకర్పణ చేసి
లేనిదానినైనాను - ఏమీ
లేనిదాననైనాను"
"మనసుగతి ఇంతే
మనిషి బ్రతుకింతే
మనసున్న మనిషికి
సుఖములేదంతే"

ఇలాగ మనసు, మనిషి, బతుకు, సుఖం, దుఃఖం అనుకుంటూ భక్తికి భక్తీ, రక్తికి రక్తీ, విరహం, నిరసన... ఇలా నవరసాలలో నవ ప్రయోగాలు చేస్తూ పన్నెండు వందల దాకా పాటలు వ్రాశారంటే ఆత్రేయ గీత రచనా వైవిధ్యం వేరే చెప్పక్కరలేదు. ఆర్ద్రమైన మనస్సు, ఆమోఘమైన జీవన లాలస, మానవ ప్రేమ, ఆత్రేయ పాటలలోని ప్రాణం.

హఠాత్తుగా రంగ ప్రవేశం చేసి - ఆత్రేయకు విశ్రాంతి కల్పించి - 1975 తరువాత నుంచి సినిమా పాటకి కొత్త వగరునీ, పొగరునీ, పరిమళాన్నీ తెచ్చినవారు వేటూరి సుందరరామ మూర్తి. స్వతహాగా సంగీతజ్ఞానం ఉండడం, పద రచనల బాణీలు క్షుణ్ణంగా ఎరిగి ఉండడం వేటూరి ప్రత్యేకత. ఆత్రేయనీ, కృష్ణశాస్త్రిని మింగి హరాయించుకుని - సినిమా పాటకి తన బాణీతో వోణీలు వేయించీ తీయించిన జాణ ఆయన. సిరిసిరిమువ్వ చిత్రగీతాలతో ఒక కెరటమై లేచి, శంకరాభరణం చిత్రం నాటికి విశాలంగా పరుచుకుని, అనేక గట్లూ, పుట్టలూ, అడవిదారులూ, గుడి ప్రాంగణాలూ తీర్థయాత్రా ప్రాయంగా సంచరించి నేటికి పల్చబడిన పాయగా మిగిలారు. సంప్రదాయ సంగీతంలో కృతులనుంచి, ఇతర పదాలనుంచి పట్టుగల పల్లవుల్ని (సం)గ్రహించి చరణాలు అమర్చే విద్యను ఆయనే ప్రారంభించకున్నా, ఆ ప్రక్రియను భారీగా వాడినవారు వేటూరి వారే. అలవోకగా జ్ఞాపకం చేసుకున్నా పొందికైన ఆయన మంచి పాటలుకనీసం నూరైనా గుర్తుకొస్తాయి.

సినిమా పాటకు అవసరమైన సరళత, సంగీతపు ఒదుగు, మెరుపు లాంటి చమత్కారం పుష్కలంగా ఉన్న కవి శ్రీశ్రీ. స్వతంత్ర కంఠం, బాణీ ఉన్న కవి ఆరుద్ర. కొంటెతనం, ప్రేమ, ప్రకృతి, హాస్యం, భక్తి - ఏదంటే అది ఆయన పాటల్లో అవలీలగా పలికాయి.

మండల పరిషత్తు కార్యాలయం రామాయంపేట, జిల్లా: మెదక్




శ్రీ నారా చంద్రబాబు నాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి



శ్రీ కె. చంద్రశేఖర్‌రావు
రవాణాశాఖ మంత్రి



శ్రీ పె. శ్రీనివాసగౌడ
జిల్లా పరిషత్ చైర్మన్, మెదక్ జిల్లా



శ్రీ ఎస్. ప్రభాకర్
మండల పరిషత్ అధ్యక్షుడు, రామాయంపేట



ఎం. శ్రీనివాస
ఉపాధ్యక్షుడు,
మండల పరిషత్, రామాయంపేట



సిహెచ్. సుప్రభాతరావు
ఎం.పి.టి.సి.
రామాయంపేట



కొక్కు రత్నం
ఎం.పి.టి.సి.
రామాయంపేట




చిలుక ముత్యాలు
ఎం.పి.టి.సి.
రామాయంపేట



రావిపల్లి అమరసేనారెడ్డి
ఎం.పి.టి.సి.
నార్లాపూర్



బక్కన్నగారి ఎల్లాగౌడ
ఎం.పి.టి.సి.
నస్కల్



లక్ష్మణ్‌యాదవ్
ఎం.పి.టి.సి.
రాయిలాపూర్



కె. వెంకట్రాంరెడ్డి
ఎం.పి.టి.సి.
కల్యకుంట



లంబాడి రాములు
ఎం.పి.టి.సి.
కాట్రియాల



బొడ్డు రాజయ్య
ఎం.పి.టి.సి.
డి. ధర్మారం



బండి చంద్రకళ
ఎం.పి.టి.సి.
కోనాపూర్



జక్కుల లక్ష్మి
ఎం.పి.టి.సి.
చల్మెడ



ముత్యాల రాధమ్మ
ఎం.పి.టి.సి.
కె. వెంకటాపూర్



టి. లక్ష్మి రామకృష్ణాగౌడ
ఎం.పి.టి.సి.
నిజాంపేట



అనుముల ఏసుమణి
ఎం.పి.టి.సి.
అక్కన్నపేట



ఎం.డి. హసన్
కో-ఆప్షన్ సభ్యుడు
రామాయంపేట




ఖాన్
నోడల్ అధికారి
రామాయంపేట





ఇమాముద్దీన్
ఎం.పి.డి.ఓ.
రామాయంపేట

మండల సర్పంచలు: క. ప్రమీలా వెంకటగౌడ (రామాయంపేట), లక్ష్మినర్సింగరావు (కోనాపూర్), భిక్షపతి (చల్మెడ), బ్రహ్మచారి (నందిగామ), వెంటాగౌడ (బచ్చురాజపల్లి), తిర్మలయ్య (నిజాంపేట), విజయ (నస్కల్), యాదాగౌడ (కల్వకుంట), ఎం. దేవేష ధర్మారెడ్డి (క.వెంకటాపూర్), గోపరి నర్సింలు (నార్లాపూర్), చిన్న రామయ్య (డి. ధర్మారం), నారాగౌడ (రజాక్‌పల్లి), కిష్టవ్వ (తిప్పనగుల్ల), బెల్ల వెంకవ్వ (దామరచెరువు), కిషన నాయక్ (పర్వతాపూర్), కిషనరావు (దంతేపల్లి), కె. బాలయ్య (కాట్రియాల), సిహెచ్. నారాయణ (లక్ష్మాపూర్), పెద్ద రాములు (తోనిగండ్ల), పిట్ల లక్ష్మి (అక్కన్నపేట), గుండ ఎల్లం (జాన్సి లింగాపూర్)

మండల విద్యా కమిటీ అధ్యక్షులు, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు, వనసంరక్షణ సమితి అధ్యక్షులు, సహకార సంఘం అధ్యక్షులు







సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సీతామాలక్ష్మి, అడవిరాముడు, సాగరసంగమం, సప్తపది, ముద్ద మందారం, అని యెత్తుకుంటే వందల సినిమాలు లెక్క పెట్టవలసిందే!

"నెమలికి నేర్పిన నడకలివి"
"ఒడుపున్న పిలుపు ఒదిగున్నపులుపు
ఒక గొంతులోనే పలికింది - అది
ఏ రాగమని నన్నడిగింది"
"వేవేల గోపెమ్మల
మువ్వా గోపాలుడే - ఆ
ముద్దూ గోవిందుడే"
"నిన్నటి దాకా శిలనైనా - నీ
పదము సోకి నే గౌతమినైనా"
"ఆరేసుకోబోయి పారేసుకున్నాను
హరి - హరి
కోకెత్తుకెళ్లింది కొండగాలి"
"సీతాలు సింగారం మాలచ్చి బంగారం
సీతా మాలచ్చిమంటే శ్రీలచ్చి మవతారం"

వంటి పాటలు వట్టి చాపల్యం కొద్దీ యేరి చూపించే మచ్చులు మాత్రమే.

సినిమా కవుల జాబితాను కుదించేసి, మొత్తం ముగ్గుర్నో, మహా అయితే నలుగురినో పేర్కొమంటే, పింగళి నాగేంద్రరావు, ఆత్రేయ, ఆరుద్ర, వేటూరి సుందర రామమూర్తి - అని కుదించవచ్చును.

సుందరరామమూర్తి గారికీ, ఆత్రేయకీ మధ్యలోప్రముఖంగా కనిపించే మరో చిత్రకవి సి. నారాయణ రెడ్డి. ప్రాబంధిక మైన పట్టుతో ఒకవైపు, జానపద పదవిన్యాసంతో ఒకవైపు పాటను సమర్థంగా నడిపారీయన. ఈయనకు కూడా గానజ్ఞానం ఉండడంతో పాట ఒదుగు ఎరిగి రకరకాల పాటలు రాశారు.

"శివరంజనీ, నవరాగిణీ"
"ఆడవే మయూరీ"
"తోటలో నారాజు తొంగి చూసెనునాడు"
"ఎంతటి రసికుడవో తెలిసెరా'
"సిపాయీ! ఓ సిపాయీ !
నీకై ఎంత ఎంత వేచి వేచి చూశానో!"
"ఇంకా తెలవారదేమీ
ఈ చీకటి విడిపోదేమీ"

వంటి డజన్ల కొద్ది పాటలు గుర్తుకు వస్తాయి. 'మాయని మమత' చిత్రంలో ఆయన వ్రాసిన 'వాసవదత్త' మంచి సంగీత నాటకం- 'గులేబకావళి కథ' చిత్రంతో రంగప్రవేశం చేసిన - 'మడిచెడని' గీతరచయితగా శ్రీ నారాయణ రెడ్డి గుర్తుంటారు.

శ్రీ నారాయణ రెడ్డితో పోల్చినప్పుడు 'రాశి'లో తక్కువే వ్రాసినా, దాశరథి పారశీకపు అత్తరు గుబాళింపులు గుర్తుకు తెచ్చే రసవంతమైన పాటలు రాశారు.

"దీపాలు వెలిగె పరదాలు తొలగె
ప్రియురాలు పిలిచె రావోయీ"
"నడిరేయి యేజామునో - స్వామి
నిను జేర దిగివచ్చునో - తిరుమల
శిఖరాలు దిగివచ్చునో"
"ఖుషీ ఖుషీగా నవ్వుతూ
చలాకి మాటలు రువ్వుతూ
హుషారుగా ఉందాములే
నిషా కనులదానా"
"ఏ దివిలో విరిసిన పారిజాతమో"

ఆచార్య ఆత్రేయ పాగొరెంతటిదంటే నాలుగు వాక్యాలు వ్రాసి దాన్ని పాటగా ఒప్పించగలరు. ఒక చోటకాదు, కొన్ని పదుల చోట్ల ఆయనీ పని చేశారు.



వేటూరి



సిరివెన్నెల

సంగీత జ్ఞానం ఉండడం, పద రచనల బాణీలు క్షుణ్ణంగా ఎరిగి ఉండడం వేటూరి ప్రత్యేకత ! కాగా సీతారామశాస్త్రి కి సంగీతజ్ఞానం కూడా ఉండడంతో పాట విరుపులు, ఒదుగులు నేర్పుగా పట్టుకోగలరు.

"కన్ను మూసింది లేదు
నిన్ను మరచింది లేదు
నీ తోడు - ఓ ప్రియతమా"
"నీకోసం నీకోసం
నాగానం - నాప్రాణం - నీకోసం"
"కనరాని దేవుడే కనుపించినాడే
కనుపించి అంతలో కను మరుగాయె"

వంటి దాశరథి పాటల్లో కళ్లకు కట్టే బొమ్మ, ఆర్తి, ప్రముఖంగా శ్రోతల్ని ఆకర్షించేవి.

వీరిలా ఉండగా -

"ఇంతేరా ఈ జీవితం, తిరిగే రంగుల రాట్నం"


అంటూ భుజంగరాయశర్మ, "తనువా! హరిచందనమే మనసా, అది మకరందమే" అంటూ విజయరత్నం, "నిదురపో, నిదురపో, నిదురపోరా తమ్ముడా" అంటూ పినిశెట్టి, "నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది" అంటూ గుంటూరు శేషేంద్ర శర్మ, "జోరు మీదున్నావు తుమ్మెదా, నీ జోరెవరి కోసమే తుమ్మెదా" అంటూ దాసం గోపాలకృష్ణ - వంటి కవులు అరుదుగా, పిల్ల తెమ్మెరలా సోకే హాయైన పాటలు వ్రాశారు. ఇంకొక విషయం అభిరుచి ఉండి, సందర్భం కలిసి వచ్చినప్పుడు, గురజాడ, బసవరాజు, నండూరి, కొనకళ్ల వెంకటరత్నం వంటి 'బయటి' కవులు వ్రాసిన పాటల్నీ, పానుగంటి, చిలకమర్తి, తిరుపతి వేంకటకవులు, జాషువా, కరుణశ్రీ వంటి వారి పద్యాల్నీ సినిమాలలో వాడుకున్న సందర్భాలున్నాయి.

వేటూరి సుందరరామమూర్తి, వెనక పట్టాక వచ్చారో, వచ్చి ఆయన్ని వెనక పట్టించారో చెప్పలేను గాని - సీతారామశాస్త్రి, వెన్నెలకంటి, సినిమా సందర్భాల మూసలకు అనువుగా - అసంఖ్యాకంగా పాటలు వ్రాస్తూనే, నిర్మాతగారు, దర్శకుడుగారు ఏ కాస్త అవకాశం ఇచ్చినా కవితా సుగంధంతో పాట రాయడానికి తపన పడుతున్నారు.

శ్రీ సీతారామశాస్త్రి కి సంగీత జ్ఞానం కూడా ఉండడంతో, పాట విరుపులు, ఒదుగులు నేర్పుగా పట్టుకోగలిగారు. ఈ విషయంలో ఈయన సహజ పండితుడు. శ్రీశ్రీ, ఆరుద్ర, అనిసెట్టి, రాజశ్రీ గారల డబ్బింగ్ వారసత్వాన్ని సమర్థంగా అందుకొని శ్రీ వెన్నెలకంటి ముందుకు నడుస్తున్నారని వింటున్నాం. ఇక్కడ ఒక్కసారి ఆగి - పాతవారిలో 'తోలేటి'కీ, నార్ల చిరంజీవికీ, ముద్దుకృష్ణకీ, రాజశ్రీకీ, అనిసెట్టికీ, సముద్రాల జూనియర్‌కీ, పాలగుమ్మి పద్మరాజుకీ, వారి మంచిపాటల ప్రభాత సేవకి మ్రొక్కి, సింహావలోకనం చేద్దాం. పాటల ప్రస్తావన వస్తే మన జ్ఞాపకాలను సమ్ముగ్ధం చేసే చిత్రాలివి : మల్లీశ్వరి, దేవదాసు, పాతాళభైరవి, మాయాబజార్, మిస్సమ్మ, దొంగరాముడు, మూగమనసులు, అప్పుచేసి పప్పుకూడు, అర్ధాంగి, డాక్టర్ చక్రవర్తి, ముత్యాల ముగ్గు, ప్రేమించు చూడు, సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సిరివెన్నెల, పునర్జన్మ, వెలుగు నీడలు, జగదేకవీరుని కథ, జయసింహ, జయభేరి - ఇవి తేదీల ప్రకారం అమర్చినా, అమర్చక పోయినా మొదటి ఇరవై చిత్రాలని నా ఎంపిక. సుప్రసిద్ధికి వచ్చిన కవులేకాక - ఇంకా ఆది నారాయణరావు, పినిశెట్టి, మైలవరపు గోపి, వీటూరి, నాయుని కృష్ణమూర్తి, మల్లెమాల, దాసరి నారాయణరావు, అప్పలాచార్య, జాలాది, గబ్బిట వెంకటరావు, కోపల్లె శివరాం, జ్యోతిర్మయి, సామవేదం షణ్ముఖశర్మ, జొన్నవిత్తుల, సినిమా అవసరాలకు తగిన పాటలు రాశారు / రాస్తున్నారు.

సినిమా పాట వ్రాయడమనే విద్యలో అందరూ నెగ్గుకు రాలేరు. కారణం పాండిత్యం ఉండడం, లేకపోవడంలో లేదు. సినిమా కవికి విధిగా సంగీత పరిచయం, తాళజ్ఞానం ప్రాథమిక అవసరాలు. తరవాత, సన్నివేశం పరిధికి తగిన భాష సరళంగా కూర్చాలి. ఈ కూర్చడం కూడా, సంగీత దర్శకుడు ముందే అమర్చి పెట్టిన లేదా అప్పటికప్పుడు అమరుస్తూండగా పదం కదలికల్ని సర్దుకుంటూ పుట్టలోకి ఒడుపుగా పాము ప్రవేశించ గలిగినట్టు, బాణీలోకి ప్రవేశించి - అర్థవంతమైన పాటను ప్రసవించగలగాలి. ఈ నరక యాతన, బయట కూర్చుని సిద్ధాన్నం లాంటి పాటని విని భూషించే వాళ్లకో, దూషించే వాళ్లకో తెలియదు.

వ్యాపార ధర్మాన్ని ఈసడించే వాళ్లకిక్కడ ప్రవేశం నిషిద్ధం. మంచిపాట వ్రాయడం ఒక యెత్తు. అది మంచి పాట అని నిర్మాత చేత, దర్శకుడి చేత ఒప్పించడం మరొక యెత్తు. ఇంతా చేస్తే వారు పెదవి విరిచిన పాట అఖండ ప్రచారం పొందనూ వచ్చు. మెచ్చిన పాట చచ్చుపడి పోనూవచ్చు. ఎన్ని సాహిత్య ప్రక్రియలుంటే యేమిగాక, ఒక మంచిపాట రెక్కవిప్పి, శ్రోత మనస్సు మీద వాలి, కలిగించే అనుభూతికి అవి సాటిరావు. పాట, మనిషంత పాతది - అంత కొత్తది కూడానూ !! ■



నటుడుగా రాణించి... మనిషిగా శోభించినవాడు

నటులు చాలా మంది ఉంటారు. మంచి నటులు కొద్దిమందే ఉంటారు.

పౌరాణిక, జానపద, సాంఘికాలలో మూడు దశాబ్దాలకు పైగా రాణించి, ఎన్నో శతదినోత్సవాలతో బాటు, మరెన్నో అవార్డులు పొందిన శోభన్‌బాబు, 1960లో 'భక్త శబరి'తో చిత్ర ప్రయాణం ప్రారంభించారు. 1997 వరకూ ఈ ప్రయాణం సాగుతూనే వచ్చింది.

నటుడికి 'విశ్రాంతి' ఉండకూడదనీ, తుది శ్వాసవరకూ నటన కొనసాగుతూనే ఉండాలనీ, సన్నిహితులు హితబోధ చేయడానికి ప్రయత్నించారు. అయినా తన ధోరణిని మార్చుకోలేదు.

'విశ్రాంతి'కి ముందు 'దోషి-నిర్దోషి' 'సర్పయాగం' 'బలరామకృష్ణులు' 'ఏమండీ ఆవిడొచ్చింది' 'జీవిత ఖైదీ' వంటి చిత్రాలలో నటించారు.

సినిమారంగంలో నటుడిగా అందులోనూ గ్లామర్ + టాలెంట్ + ఫాన్ ఫాలోయింగ్ వున్న అగ్రశ్రేణి హీరోలలో ఒకనిగా వుంటూ 'స్వంతంగా సినిమా తీసి ఏదో సాధించాలి' అనే ఆలోచనకు దూరంగా వుంటూ నటన, జీవితం రెంటినీ రెండు దృక్పథాల్లోంచి సమీక్షించుకొంటూ ఆత్మసంయమనంతో ఉన్నత శిఖరాలధిరోహించిన నట భూషణుడు శోభన్‌బాబు.

తల్లిదండ్రులు శోభనాచలపతిరావు అని నామకరణం చేస్తే బి.యస్సీ పూర్తి చేశాక- సినీ రంగ ప్రవేశం చేసే సందర్భంగా కాస్త మోడరన్ టచ్ యిచ్చి 'శోభన్‌బాబు'గా పేరు మార్చుకొన్నారు. ఆ మార్పు ఆయన్ని ఉదాత్త పాత్రల్ని నిర్వహించే హీరో స్థాయికి తీసుకు వెళుతుందని బహుశః ఆయన కూడా వూహించి వుండరు.

1960లో చిత్రపు నారాయణమూర్తిగారి 'భక్త శబరి' చిత్రంలో శ్రీరాముని పాత్ర ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు శోభన్‌బాబు (అక్కినేని కూడా శ్రీరాముని పాత్ర ద్వారా పరిచయమవటం గమనార్హం)

ఏయన్నార్‌కు క్లాస్, లేడీస్ ఫాలోయింగ్ యన్.టి.ఆర్‌కు మాస్ ఫాలోయింగు వున్న



రోజుల్లో వారి తరువాతి తరానికి చెందిన శోభన్‌బాబుకు అక్కినేని తరహా ఫాలోయింగు కృష్ణకు యన్.టి.ఆర్ తరహా ఫాలోయింగు లభించిందనటం అతిశయోక్తి కాదు.

'భక్త శబరి' వెంటనే శోభన్‌బాబుకు అవకాశాలు వెతుక్కుంటూ రాలేదు. ఎన్నో కష్టాలు పడ్డాడు- ఎందరినో కలిశాడు. ఆ సమయంలోనే బి.ఎ. సుబ్బారావుగారి 'భీష్మ'లో చిన్న వేషం అయినా సంకోచించకుండా అర్జునుడి వేషం చేశారు. అదే విధంగా 'శ్రీకృష్ణ పాండవీయం'లో కూడా! అభిమన్యుడిగా 'నర్తనశాల'లో ఫరవాలేదనిపించారు.

అయితే వి. మధుసూధనరావుగారి 'వీరాభిమన్యు'లో కథానాయకుడిగా నటించడం ఒక మలుపు. అయినా హీరోగా గుర్తింపు లభించిన చిత్రం యస్.భావన్నారాయణగారి

ఆయన ఉత్తమ నటనకు ప్రతీకగా - ఫిలిమ్‌ఫేర్ ఇచ్చిన నాలుగు బహుమతులు, మద్రాస్ ఫిలిమ్ ఫాన్స్ ఇచ్చిన పది బహుమతులు, ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ ప్రధానం చేసిన 11 బహుమతులు, 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన నాలుగు బహుమతులు అన్నీ కలిపి సుమారు 50 "ఉత్తమ నటుడు బహుమతులు" - చెక్కు చెదరకుండా నిలుస్తాయి.

'లోగుట్టు పెరుమాళ్ళకెరుక'. అక్కడ నుంచి మరో మలుపు తిరిగింది శోభన్‌బాబు నట జీవితం.

కార్మిక నాయకుడిగా 'మనుషులు మారాలి' చిత్రంలోనూ, బాపు-రమణల సృష్టి 'సంపూర్ణ రామాయణం'లో శ్రీరామచంద్రునిగానూ, సంఘర్షణకు ప్రాధాన్యత వున్న 'మానవుడు-దానవుడు' చిత్రం ఇలా విభిన్న పాత్రలు శోభన్‌బాబును వరించడం- ఆయన ప్రేక్షకుల, నిర్మాతల అంచనాలకు మించి నటించి 'శభాష్' అనిపించుకోవటంతో ఆయన స్థానం హీరోగా సుస్థిరమైంది.


ఇక ఇద్దరమ్మాయిలు (ఒకరు ఇల్లాలు-మరొకరు ప్రియురాలు)తో రొమాన్స్ నడపటం- యిబ్బందుల్లో పడటం- నాటకాలాడటం- డ్యూయెట్లు పాడటం- ఆ తరహా పాత్రలు ఆయన 'ఇల్లాలు-ప్రియురాలు', 'గోరింటాకు', కార్తీకదీపం వంటి చిత్రాల్లో పోషించారు.

డీగ్లామరైజ్డ్ పాత్ర 'చెల్లెలికాపురం'లో, (కథ సృష్టికర్త బాలయ్య) విధి విన్నపాలు నవల ఆధారంగా రూపొందిన 'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రంలో తండ్రి కొడుకులుగా ద్విపాత్రాభినయం, 'శారద' చిత్రంలో నాయికకు భర్తకాని భర్తగా మరో క్లిష్టభూమిక- ఇలా ఎన్నో ఎన్నెన్నో చిత్రాల్లో శోభన్‌బాబు తన పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ప్రతి మనిషికీ ఒక స్లంప్ సీజన్ వస్తుంది. ఇటువంటిది 'శోభన్‌బాబు' జీవితంలో తటస్థించినా, ఆ వెంటనే వచ్చిన 'మల్లెపూవు' ('ప్యాసా' ఆధారం) విజయం శోభన్‌కు కొత్తవూపునిచ్చింది.

ఎవరితో ఎంతవరకో- అంతవరకే, అవసరమైనంత వరకే మాట్లాడ్డం- తన పనితాను సైలెంట్‌గా చేసుకుపోవటం- పబ్లిసిటీలకు పబ్లిక్ ఫంక్షన్స్‌కు వీలయినంత దూరంగా వుంటూ కుటుంబ సభ్యులతో హాయిగా యే విధమైన టెన్షన్ లేకుండా తృప్తిగా జీవించగలగటం శోభన్‌బాబుకు నిజంగా దేవుడిచ్చిన వరం.

ఆయన ఎన్ని వందల చిత్రాల్లో నటించారు అనే సంఖ్యను విస్మరించి ఎన్ని మంచి చిత్రాల్లో నటించారు అంటే పైన పేర్కొన్నవిగాక దేవత, జీవనజ్యోతి, శ్రావణ సంధ్య లాంటి పలు చిత్రాలు మన కళ్ళముందు కదలాడతాయి.

1937లో జన్మించిన శ్రీ శోభన్‌బాబు 1997తో షష్ఠిపూర్తి చేసుకుని, అలసి సొలసిన శరీరానికి కొంత విశ్రాంతి, 37 సంవత్సరాల చిత్ర విచిత్ర ప్రయాణంతో సాగి వీగిపోయిన మనసుకి సింహావ లోకనం అవసరమనుకొని, ప్రస్తుతానికి



సినిమాలకు 'కామా' ప్రకటించారు.

సీనియర్స్ పట్ల గౌరవం, జూనియర్స్ పట్ల సానుభూతి, ఆయనకి పెట్టని ఆభరణాలు. తపన, కార్యదీక్షలతోబాటు, వినయ విజ్ఞానం ప్రధానం అంటారు, శోభన్‌బాబు. అందుకే తన సీనియర్స్ అయిన ఎన్టీఆర్, ఎ.ఎన్.ఆర్.ల ధాటికి తట్టుకుని, 37 సంవత్సరాల చిత్రయాత్రను జైత్రయాత్రగా మలుచుకుని మనగలిగారు.

ఆయన ఉత్తమ నటనకు ప్రతీకగా ఫిలింఫేర్ యిచ్చిన 4 బహుమతులు, మద్రాసు ఫిలిం ఫాన్స్ యిచ్చిన పది బహుమతులు, ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ అందించిన 11 బహుమతులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసిన 4- అన్నీ కలిపి సుమారు 50 ఉత్తమ నటుడు బహుమతులు ఆయన నట జీవితానికి లభించిన బోనస్.

'వీరాభిమన్యు, సంపూర్ణ రామాయణం, కురుక్షేత్రం లాంటి పౌరాణికాలలోనూ - కాంభోజరాజు, రక్త సింధూరం, సత్యమేజయం' లాంటి జానపదాలలోనూ - జాకీ, జేబుదొంగ, జూదగాడు, మొనగాడు, సోగ్గాడు, అడవిరాజా లాంటి యాక్షన్ చిత్రాలలోనూ - దేవాయలం, మానవుడు-దానవుడు, మల్లెపూవు, మహరాజా, మంచి మనుషులు, ఖైదీబాబాయ్, కోడెనాగు, బలిపీఠం, జీవన జ్యోతి, జీవన తరంగాలు, పండంటి జీవితం, ఇల్లాలు-ప్రియురాలు, బావామరదళ్ళు, కార్తీకదీపం, గోరింటాకు, కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త, చెల్లెలి కాపురం, శారద, దేవత, బాబు, తాసిల్దారుగారమ్మాయి, మండే గుండెలు, ముందడుగు, దీపారాధన, ధర్మపీఠం దద్దరిల్లింది, ప్రతీకారం, శ్రావణసంధ్య, శ్రీవారు, సంసారం, ముగ్గురు మిత్రులు, ప్రేమమూర్తులు, మొదలైన కుటుంబగాధా చిత్రాలలోనూ- సవ్యసాచిలా, సునాయాసంగా పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేశారాయన. అందరు భర్తలూ అలా ఉంటే ఎంత బావుణ్ను అనిపించేలా జీవించి నటించి, నటించి జీవించిన శోభన్‌బాబు. విజయాలు ఎన్ని వరించినా, అవార్డులు ఎన్ని పొందినా, గర్వించడానికి ఏమీలేదనే అంటారు. ■

గ్లామర్ + నటన = జయసుధ




కొంతమంది ఆసక్తితో తెరమీదకు వస్తే, మరికొంత మంది అనుకోకుండా వస్తారు. ఇలా అనుకోకుండా ఆసక్తితో 'పండంటి కాపురం' చిత్రం ద్వారా రంగప్రవేశం చేసింది 'సుజాత' అనే ఓ యువతి. ఆ తరువాత కొన్ని చిన్న చిన్న పాత్రలు వేసిందా యువతి. అంతే తెలుగు సినిమా హీరోయిన్ అయిపోయింది. అప్పటి హీరోయిన్స్ అంతా 'జయ... పేరుతో వెలిగిపోతున్న సమయంలో 'సుజాత' కాస్త జయసుధగా మారి విజయభేరి ప్రారంభించింది. జయసుధను మొదట చూసినప్పుడు తెలుగు తెరపై ఈనాడు ఇంతటి స్థానాన్ని సంపాదిస్తుందని ఎవరూ ఊహించి ఉండకపోవచ్చు. హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ పాత్రలకే కాదు. ప్రాముఖ్యత వున్న పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలరనే నిజాన్ని రుజువు చేసిన నటి జయసుధ. 'అడవి రాముడు' చిత్రంలో ఎన్టీఆర్ సరసన కనిపించినప్పుడు మనకో మంచి నటి ఉందనుకున్నారు. అంతే కాదు వాణిశ్రీకి వారసురాలు అని కూడ అన్నారు. 'అడవి రాముడు' లాంటి అలంకార ప్రాయంలాంటి చిత్రాలకన్నా కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'జ్యోతి', 'ప్రేమలేఖలు', 'త్రిశూలం' చిత్రాలు చూసినప్పుడు 'జయసుధ ఎంత చక్కని నటో తెలుస్తుంది. దాసరి దర్శకత్వం వహించిన 'శివరంజని'చిత్రంలో జయసుధ నటన ఉన్నత శిఖరాలను తాకింది. 'ఆమె కథ, గృహప్రవేశం, ధర్మాత్ముడు' కుంకుమ తిలకం, అమరదీపం, ప్రేమాభిషేకం, మేఘసందేశం, ఇది కథకాదు, కలియుగస్త్రీ, వంటి చిత్రాలు జయసుధకు మహిళా ప్రేక్షక అభిమాన సంఖ్యను పెంచాయి. అసలు జయసుధను నవరస నటీమణిగా చెప్పుకోవాలి. తెలుగు అమ్మాయిగా పుట్టి తెలుగు సినీ రంగంలో అగ్రస్థానం పొందడం ఓ అదృష్టమైతే, తన వాయిస్‌కి డబ్బింగ్ లేకుండా తానే వాయిస్ చెప్పుకోవడం అనేది ఆమె ఎస్సెట్ అని చెప్పాలి. జీవితంలో ఓడిపోయి గెలిచిన జయసుధ ప్రస్తుత జీవితం ఆనందదాయకం అంటారు.

కాలంతోబాటు వయసుతోబాటు మారుతున్న పరిస్థితులకి అనుగుణంగా ఆమె ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఈ ఇన్నింగ్స్‌లో నటిగా ఈ రోజు జయసుధ విజయపతాక ఎగురవేశారు. 'బావ బావమరిది', జైలర్‌గారి అబ్బాయి' చిత్రాలు జయసుధకు వెరైటీ పాత్రలను తెచ్చిపెట్టసాగాయి. హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాలకు జయసుధ, ఇప్పటికే కరెక్టుగా సరిపోతుందని చెప్పొచ్చు. జయసుధలో అభిరుచి వున్న నిర్మాత కూడా వుందంటే ఆశ్చర్యమేస్తుంది. అక్కినేనిలాంటి హీరో సరసన కథానాయిక పాత్రకి ఒక్క జయసుధ మాత్రమే కరెక్టు అనే కాంప్లిమెంట్స్ ఎక్కువగా వినిపిస్తాయి. ఆ క్రెడిట్ ఒక్క జయసుధకి మాత్రమే ఉందనేది ఎంతో నిజం. నటిగా జయసుధ పోషించవలసిన ఎన్నో ఉదాత్తమైన పాత్రలు ఉన్నాయి. ఆమె జీవించి రాణించగలిగే పాత్రలు ఎన్నో ఆమెకోసం ఎదురుచూస్తున్నాయి. తెలుగు తెరపై ఓ కన్నాంబ, ఓ సావిత్రి, ఓ వాణిశ్రీ తరువాత జనం అంతా 'జయసుధ' పేరే సమర్థిస్తారనడంలో సందేహం లేదు.


'అడవి రాముడు' లాంటి అలంకార ప్రాయంలాంటి చిత్రాలకన్నా కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'జ్యోతి', 'ప్రేమలేఖలు', 'త్రిశూలం' చిత్రాలు చూసినప్పుడు 'జయసుధ ఎంత చక్కని నటో తెలుస్తుంది. దాసరి దర్శకత్వం వహించిన 'శివరంజని'చిత్రంలో జయసుధ నటన ఉన్నత శిఖరాలను తాకింది.

'తెలుగు సినిమా నా తల్లి'

'భూమికోసం' చిత్రంద్వారా తెలుగుతెరకు పరిచయమైన సొగసులనావ జయప్రద. అభినయం, నాట్యం, సొంతగొంతు జయప్రదకు మంచి ఎస్సెట్ అయ్యాయని చెప్పొచ్చు. 'అంతు లేని కథ' చిత్రంలోజయప్రద నటన విమర్శకుల ప్రశంసలు పొందింది. అలాగే 'సిరిసిరిమువ్వ' చిత్రంలో మూగపిల్లగా జయప్రద నటన నాట్యం ఆమెకు ఎందరో అభిమానులను సంపాదించిపెట్టగలిగింది. అలాగే 'సీతారాములు', 'మేఘసందేశం', 'రాధాకృష్ణ' లాంటి చిత్రాలు జయప్రదలోని టాలెంట్‌కి నిదర్శనం అయ్యాయి. అయితే ఆమె నట జీవితాన్ని ఉన్నతశిఖరాలలోకి తీసుకెళ్ళిన చిత్రం 'అడవిరాముడు'. ఆమె ఎన్టీఆర్ సరసన నటించిన తొలిచిత్రంకూడా అదేకావడం విశేషం. అందులో "ఆరేసుకోబోయి పారేసుకున్నాను.." అంటూ విశేషాదరణపొందిన పాటలో జయప్రద అభినయాలు అందాలు ఈ తరం వరకూ ఎవరూ మరచిపోలేదు. ఇప్పటికీ ఆ పాట వినిపించగానే గుర్తొచ్చే సుందర స్వరూపం జయప్రదే. ఈ చిత్రం అనంతరం జయప్రద ఎక్కువగా గ్లామర్ పాత్రలకే పరిమితం అయిపోయిందనే విమర్శలువచ్చాయి. "అగ్రహీరోలు అందరి సరసన వచ్చిన అవకాశాలు నేను వదులుకోలేకే ప్రాధాన్యత లేకపోయినా గ్లామర్‌పాత్రలు వేసాను" అంటూ సరిపుచ్చుకోవడం చేసింది జయప్రద. దీంతో తెలుగులో తిరుగులేని గ్లామర్ నటి అయికూర్చుంది. తిరిగి ఎన్టీఆర్ 'యమగోల'లో "చిలకకొట్టుడు కొడితే.." అంటూ ఆడినా "యుగపురుషుడు"లో ఒక్కరాత్రి వచ్చిపోరా అంటూ పాడినా ఆమె గ్లామర్‌ని అద్భుతంగా రిసీవ్‌చేసుకుంది తెలుగు ప్రేక్షక సముద్రం. దీంతో జయప్రద గ్లామర్ సంగతి బొంబాయి చిత్ర పరిశ్రమకి పాకింది. సౌత్‌లోనే కాక నార్త్‌లోనూ జయప్రద తన విజయ పతాకాన్ని ఎగురవేయగలిగింది. హిందీలో అందరూ అగ్రహీరోల సరసన నటించి గుర్తింపును పొందింది. రానురాను జయప్రద హిందీ చిత్రాలపైనే ఎక్కువ ఆసక్తిచూపిస్తూ తెలుగు చిత్రాలకు దూరం కావడం జరిగింది. "నన్ను నటిగా తీర్చిదిద్ది ఇలాంటి రోజు ఈ ఉన్నతస్థాయిని కల్పించింది తెలుగు సినీ పరిశ్రమ. అటువంటి నా మాతృభూమిని వదులుకోలేదు. హిందీ చిత్రాల డేట్స్ అడ్జెస్ట్ కాకే ఇలా జరుగుతుంది" అంటూ సర్ది చెప్పుకోసాగింది. తిరిగి చాలాకాలం తరువాత కృష్ణంరాజు సరసన 'అన్నా-వదిన' చిత్రంతో పున:ప్రవేశం చేసారు. అనుకున్నన్ని ఆఫర్లు ఆమెకి రాలేదు. వినిపించినా - ఇదే విషయాన్ని ఆమె స్వయంగా ప్రస్తావిస్తూ "ఎన్నో రాజకీయాలు ఉన్నాయి. నేను ఎవరినీ కామెంట్ చేయదలచుకోలేదు" అని చెప్పారు జయప్రద. నిర్మాత శ్రీకాంత్‌ని పెళ్ళిచేసుకుని గృహిణి అయిన జయప్రద సినిమాల్లో నటనకు స్వస్తిపలకలేదు. ఆమెకన్నాముందుతరం తారలు, ఆమె తోటి తారలు వయసు దాటినా వయసుకి తగ్గ పాత్రలను పోషిస్తూనే ఉన్నారు. మరి జయప్రద ఎందుకు ఇలా వుంది అనేది ఆమె అభిమానులను పీడించేప్రశ్న. ఇంతలో ఎన్టీఆర్‌తో ఆమెకున్న సాన్నిహిత్యంతో 'తెలుగుదేశం' పార్టీనుండి పిలుపు రావడంతో ఆమెలో నూతనోత్సాహం కలిగించింది. తిరిగి రాజకీయాలవైపు ఆసక్తి కనబరచిన జయప్రద రాజ్యసభ సభ్యురాలుకాగలిగింది. "టైమ్ ప్రకారం పనులను తాము నిర్వర్తించగలిగితే సినిమాల్లోను, రాజకీయాలలోను రాణించగలిగినంత త్వరగా మరో రంగంలో రాణించలేరు" అన్నారు, ఓసారి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎం.జి. రామచంద్రన్ ఆ మాటలు జయప్రద జీవితానికి ఎంతో వర్తిస్తాయి. నిర్మాతకూడా అయిన జయప్రద సొంతచిత్రాలునిర్మించి తన నటనాప్రతిభను మరోసారి తెలుగుతెరకు అందిస్తే బావుంటుంది.



జంటిల్మన్మోహన్



పరిశ్రమలో వుంటూనే అంతా జంటిల్‌మన్ అని చెప్పుకునే ఘనతను మురళీమోహన్ పొందారనే చెప్పొచ్చు. 'భారతంలో అమ్మాయి', 'ముద్దబంతి పువ్వు', 'పిచ్చి పుల్లయ్య', 'కళ్యాణి', 'రామదండు', 'ఓతండ్రి తీర్పు', 'నిర్దోషి' చిత్రాలు చూస్తే మురళీమోహన్ ఏంటో ఇట్టే అర్ధమైపోతుంది. అనుకున్న సమయంలో అనుకున్న హిట్స్ ఖాతాలో ఆయన జమ చేసుకోలేకపోయారని అనిపిస్తుంది.

నాటకరంగం నుండి తెరపైకొచ్చి హీరోలయిన వారి లిస్టులో చేర్చవలసిన పేరు 'మురళీమోహన్'. ఆయన అసలు పేరు 'రాజబాబు'. సినీ మాయ ప్రపంచంలోకి 'జగమేమాయ' చిత్రం ద్వారా ప్రవేశించి, హీరోగా ఉన్నత శిఖరాలను అందుకున్న మురళీమోహన్ తన సొంత చిత్రాల ద్వారానే హీరోగా టాలెంట్‌ని నిరూపించుకున్నారు. సినిమా ప్రపంచపు మనుషులు జంటిల్‌మన్ అనిపించుకోవడం ఎంతో కష్టమనేది ఎందరో పెద్దలు చెబుతూ వుంటారు. అయితే పరిశ్రమలో వుంటూనే అంతా జంటిల్‌మన్ అని చెప్పుకునే ఘనతను మురళీమోహన్ పొందారు. 'భారతంలో అమ్మాయి', 'ముద్దబంతి పువ్వు', 'పిచ్చి పుల్లయ్య', 'కళ్యాణి', 'రామదండు', 'ఓతండ్రి తీర్పు', 'నిర్దోషి' చిత్రాలు చూస్తే మురళీమోహన్ ఏమిటో ఇట్టే అర్థమైపోతుంది. అనుకున్న సమయంలో అనుకున్న హిట్స్ ఖాతాలో ఆయన జమ చేసుకోలేకపోయారని అనిపిస్తుంది. అదే జరిగుంటే ఈరోజు మురళీమోహన్ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఉండేవారు. ఎన్టీఆర్ మీద అభిమానంతో తెలుగుదేశంలో చేరి అందరిని ఆశ్చర్యపరిచారు మురళీమోహన్. అందరూ అజాత శత్రువుగా పిలవబడే మురళీ మోహన్ ఈరోజు ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నత బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పరిశ్రమను హైదరాబాద్‌లోనే స్థిరపరిచే కార్యక్రమంలో మురళీమోహన్ కృషి ఎంతో ఉంది. తాను హీరోగా విరమించుకున్నారు. నిర్మాతగా వినూత్న చిత్రాలను అందిస్తూనే వున్నారు. మణిరత్నం 'ఇద్దరు' చిత్రం డబ్బింగ్ చరిత్రలో బాక్సాఫీస్ ఫ్లాప్ అవుతుందని మురళీమోహన్ ఊహించి ఉండకపోవచ్చు. నాగార్జునతో 'నిర్ణయం', 'వారసుడు'లాంటి చిత్రాలను, 'పెళ్లాం చెబితే వినాలి' లాంటి వినోదభరిత చిత్రాలను అందించిన మురళీమోన్ ఆయన స్వయంగా నిర్మించిన 'ఓ తండ్రి తీర్పు' చిత్రంలో నటనకు ఉత్తమ నటుడిగా నంది అవార్డు పొందడం విశేషం. పరిశ్రమలో ఏ సమస్య ఉత్పన్నమైనా దానిని సామరస్య ధోరణిలోనే పరిష్కరించుకోవాలనే సిద్ధాంతం మురళీమోహన్‌ది. అందుకే ఆయన ఎఫ్.డి.సి. ఛైర్మన్ వంటి కీలక పదవులను చక్కగా నిర్వర్తించగలుగుతున్నారనే ప్రశంసలు వున్నాయాయనకి.

- యమ్మెన్

రసరమ్య చిత్రయాత్ర !

చలన చిత్ర రంగం పరమ పద సోపానంలాంటిది. వచ్చే అడ్డంకులను దాటుకుంటూ నిచ్చెనలవైపు ఆశగా వెళ్ళేవారిని పరాజయాలు కాటు వేసి ప్రారంభ దశకు తీసుకు వస్తాయి. ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా అదృష్టం అనేది లేకపోతే పరాజయ సర్పాల పాలిట పడడం ఖాయం. అదృష్టం వెన్నంటి వచ్చేవారికి ఎప్పుడూ నిచ్చెనలు తప్పితే అదఃపాతాళానికి తొక్కేసే దురదృష్ట ఛాయలు కానరావు. అయితే దురదృష్టానికే జాలి వేసి అదృష్టానికి దారిచ్చే సంఘటనలు బహు అరుదుగా జరుగుతాయి చిత్ర పరిశ్రమలో. ఇలాంటి అరుదైన సంఘటన హీరోయిన్ రమ్యకృష్ణ విషయంలో జరిగింది. హీరోయిన్‌గా అ...ఆ..లు నేర్చుకుంటున్న రమ్యలో అగ్ర హీరోయిన్‌కు కావలసిన అన్ని అర్హతలున్నప్పటికీ, చిన్న చిత్రాల విజయాల ద్వారా రేంజ్ పెరిగితే కాని అగ్ర హీరోల చిత్రాల్లో నటించే అవకాశం రాని రోజుల్లో ఆమెచిత్ర రంగానికి రావడం ఆమె మొదటి దురదృష్టం. ఎందుకంటే ఆమె చేసిన చిన్న చిత్రాలన్నీ దాదాపుగా ఏవరేజ్ విజయం సాధించడంతో అవకాశాలు వచ్చినప్పటికీ, రేంజ్ మాత్రం పెరగలేదు. రేంజ్ పెరగనప్పటికీ, చిన్న చిత్రాల హీరోయిన్‌గా మంచి గుర్తింపునే సంపాదించుకుంది రమ్య.

'భలేమిత్రులు' చిత్రం ద్వారా చిత్రరంగానికి పరిచయం అయిన రమ్య తన టాలెంట్‌ను నిరూపించుకున్న చిత్రాల్లో 'సూత్రధారులు' తదితర చిత్రాలను చెప్పుకోవచ్చు. సంఖ్యాపరంగా సక్సెస్‌పరంగా నత్తనడక నడుస్తున్న ఆమె కెరీర్‌కు రాఘవేంద్రరావు 'అల్లుడుగారు' చిత్రం ద్వారా ఊహించని బ్రేక్‌నిచ్చారు. అప్పటి నుంచి ఆమె రేంజ్ పెరిగిందే కాని తగ్గలేదు. అప్పటి వరకూ ఐరన్‌లెగ్ అని పిలిచిన తెలుగు చిత్ర పరిశ్రమ రమ్యను గోల్డెన్ లెగ్‌గా అభివర్ణించింది.

'అల్లుడుగారు' చిత్రం ఆమెకు గ్లామర్ ముద్రను వేసిన నేపథ్యంలో పలు చిత్రాల విజయాల్లో రమ్య కీలక పాత్ర వహించిందని చెప్పాలి. నటన అనేది కేవలం గ్లామర్‌కే పరిమితం కాదనే హీరోయిన్‌ల మనస్థత్వానికి అనుగుణంగానే రమ్య కూడా పెర్‌ఫార్మెన్స్ పాత్రల వైపు మొగ్గు చూపినప్పటికీ, అందుకు తగిన అవకాశాలు మాత్రం ఆమెకు చాలా కాలం లభించలేదు. ఆమె తపనకు తగ్గ అవకాశం 'సోగ్గాడి పెళ్ళాం' చిత్రంలో లభించింది.

అయితే ఆ చిత్రంలో రమ్య ప్రతిభను గుర్తించిన దర్శక, నిర్మాతలు పలు చిత్రాల్లో ఆమె గ్లామర్ ఇమేజ్‌ను మరిపించడానికి ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలోనే రమ్య హిందీ చిత్రరంగ ప్రవేశం చేసి'ఖల్ నాయక్' చిత్రంలో గ్లామరస్‌గా కనిపించడంతో తెలుగులో ఆమె పరిస్థితి సందిగ్ధంలో పడింది. ఎందుకంటే హిందీలో గ్లామర్ పాత్రలు చేస్తూ, తెలుగులో నిండు చీరలో కనిపించే పెర్‌ఫార్మెన్స్ పాత్రలు చేస్తే, వాటిని ప్రేక్షకులు ఆదరించరేమోననే నిర్మాత, దర్శకుల భయమే దీనికి కారణం. కాని ఆమె అదృష్టం మరొక మారు ఒళ్ళు విరుచుకోవడంతో ఇక్కడ చేసిన పెర్‌ఫార్మెన్స్ ప్రధాన చిత్రాలు ఘన విజయం సాధించాయి.

ఉత్తరాదిన గ్లామర్ హీరోయిన్‌గాను, దక్షిణాదిన ముద్రలకు దూరంగా తన ఉనికిని కాపాడుకుంటూ, ప్రేక్షకుల మదిలో తన స్థానాన్ని పదిల పరచుకుంటున్న రమ్య. ■




నటన అనేది కేవలం గ్లామర్‌కే పరిమితం కాదనే హీరోయిన్‌ల మనస్థత్వానికి అనుగుణంగానే రమ్య కూడా పెర్‌ఫార్మెన్స్ పాత్రల వైపు మొగ్గు చూపినప్పటికీ, అందుకు తగిన అవకాశాలు మాత్రం ఆమెకు చాలా కాలం లభించలేదు.

చిత్ర హాస్యం అనాటమీ

రావి కొండలరావు





నిత్య జీవితంలో హాస్యం అవసరమె ప్రతి కళా ప్రక్రియలోనూ కావాలి. తోలు బొమ్మలాటలు, వీధి నాటకాలూ, బుర్ర కథలూ, రూపకాలూ, నాటకాలూ, సినిమాలూ అన్నింటా హాస్యం వుండాలి. హాస్యం లేకపోతే ఉప్పులేని కూరలా వుంటుందని పెద్దలు ఎప్పుడో చెప్పారు. అంచేత, రంగస్థల నాటకం సినిమాగా రూపాంతరం చెందుతూనే సినిమాలో హాస్యం చోటు చేసుకుంది.

కొన్ని నాటకాల్లో ప్రత్యేకించి హాస్య పాత్రల్ని కల్పించకపోయినా, ఉన్న పాత్రల్నే హాస్యపాత్రలుగా మలిచి, నవ్వులు పుట్టాంచారు నాటక రచయితలు. 'హరిశ్చంద్ర'లో నక్షత్రకుడు, 'కృష్ణ తులాభారం'లో వసంతకుడు, 'సతీసావిత్రి'లో సత్యవంతుడి మిత్రుడు, - మొదలైన పాత్రలు హాస్యం పండించిన పాత్రలు. 'అవే నాటకాలు చలన చిత్రాలుగా రూపు దిద్దుకున్నప్పుడు, ఆ హాస్యం అలాగే, చిత్రాల్లోకి ప్రవేశించింది. మూకీ సినిమాల కాలం నుంచి, హాస్యం వుంది. ఐతే, సంభాషణల ద్వారా హాస్యం పలికించలేరు గనక, చేష్టల ద్వారా, సన్నివేశాల ద్వారా వినోదం రాబట్టారు. చాప్లిన్ తన చిత్రాల్లో సన్నివేశానికి ప్రాధాన్యం ఇచ్చాడు. చేష్టల ద్వారానే హాస్యం పలికించి, నవ్వించాడు. అలా, మనదేశంలో నిర్మింపబడ్డ 13 వందల మూకీ చిత్రాల్లోనూ చేష్టల ద్వారానే హాస్యం పలికింది. వ్యాఖ్యగాని, మాటగాని లేకుండా నవ్వించగలిగే కార్టూన్ ఎంత కష్టమైనదో, ఇదీ అంత కష్టమైనదే.

టాకీ చిత్రాలు వచ్చిన తర్వాత, హాస్యం పలికించడానికి సంభాషణ బాగా దోహదం చేసింది. చేష్టలు, సన్నివేశాలకంటే సంభాషణలకే ప్రాముఖ్యత లభించింది.

పురాణ చిత్రాలు :

స్టేజి మీద ప్రాచుర్యం పొందిన నాటకాలన్నీ దాదాపుగా సినిమా అవతారం ఎత్తాయి. తెలుగు నాటకాల్లో ముఖ్యమైనది పద్యం. నాటకాల్లోని పద్యాల్ని యథాతథంగా సినిమాల్లో వాడినట్టే, వాటిల్లోని కామెడీని వాడుకున్నారు. అప్పట్లో కామిక్ పాత్రలనే వాళ్లు. "సినిమాల్లో కామిక్ ఎవరు చేస్తారు?" అని అడిగేవాళ్లు. పద్యానికి వున్నంత ప్రాధాన్యం కామిక్‌కి లేకపోయినా, కొంత రిలీఫ్ కోసం కామిక్ కలిపారు. ఈ పాత్రలు "అతి"గా ప్రవర్తిస్తాయి. సాధారణంగా 'తెలివి తక్కువతనం'తో వుంటాయి. అలా వుండడంతో, చూపరులకి నవ్వు తెప్పిస్తాయి. అంచేత, ఎలాంటి హాస్యపాత్ర కల్పించబడినా, అందులో కాస్త 'అతి'


వుంటుంది- కార్టూన్ సిద్ధాంతంలో వున్నట్టే. మామూలు పాత్రలమీద భిన్నంగా కనిపించి, భిన్నంగా మాట్లాడ్డం, ప్రవర్తించడం- హాస్యానికి మూలాధారమైంది.

తొలి రోజుల్లో వచ్చిన పురాణ చిత్రాల కామెడీ గురించి ప్రజలు చెప్పుకోలేదు. ఆ నటులు రంగస్థలం మీద అప్పటికే పేరున్నవారు గనక, వారు పద్యాలు చదివితే వినడానికి వచ్చేవారు. పురాణ కథ కాబట్టి తెలిసిన కథే. 1934లో వచ్చిన 'లవకుశ'లోని రజకుని పాత్ర (బిసిహెచ్ వెంకటాచలం)ని ప్రజలు గుర్తు పెట్టుకున్నారు. ఆ పాత్ర పాడిన పాట కూడా ఆకర్షించింది. 'శ్రీకృష్ణలీలలు'లో కృష్ణుడి మిత్రులు కొంత హాస్యం పలికించడానికే సృష్టింపబడ్డారు. అటు తర్వాత వచ్చిన 'కృష్ణ లీలలు'కు సంబంధించిన చిత్రాలన్నిటా ఆ పాత్రలు అలాగే మలచబడ్డాయి. నిజానికి పద్యాలకి ఇచ్చినంత ప్రాముఖ్యతని ఆ రోజుల్లో హాస్యానికి ఇవ్వలేదనే చెప్పాలి. రాను రాను, సాంఘిక చిత్రాల ప్రాబల్యం పెరిగిన తర్వాత వచ్చిన పురాణ చిత్రాల్లో హాస్యం ప్రబలింది- కొంతవరకూ. ఎందుకంటే, అప్పటికే సినిమా హాస్యాన్ని ప్రేక్షకులు ఆనందిస్తున్నారు. హాస్యం లేకపోతే ఆదరణ తగ్గుతుందేమోనన్న ఆలోచనతో,



పౌరాణిక చిత్రాల్లో హాస్య పాత్రలు సృష్టింపబడసాగాయి. ఉన్న పాత్రల్ని హాస్య పాత్రలుగా మార్చడమో, కొత్త పాత్రల్ని ప్రవేశపెట్టడమో ఆరంభమైంది. పూర్తిగా హాస్యం అని కాకపోయినా, 'లైటర్‌వీన్' పాత్రలూ రాసాగాయి. ముఖ్యంగా నారదుడి పాత్రను హాస్యానికి వాడుకున్నారు. నారదుడు మహర్షి. తాను ఏం చేసినా లోక కళ్యాణానికే చేసేవాడు. ఐతే, ఇక్కడా అక్కడా 'తంపులు' పెడతాడు గదా అని, ఆ పాత్ర ద్వారా పాటలు, పద్యాలతోపాటు కొంత హాస్యాన్ని కూడా రాబట్టాలన్న ప్రయత్నం జరిగింది. స్థానం నరసింహారావు, రఘురామయ్య, ఘంటసాల రాధాకృష్ణయ్యలాంటి వాళ్లు నారదుడుగా వేసినా, రేలంగి, పద్మనాభం, రమణారెడ్డి వంటి హాస్యనటులు కూడా నారదుడి పాత్ర ధరించారు. వీళ్లు ధరించడంలోని ఆంతర్యం హాస్యం రాబట్టడానికే. అక్కినేని నాగేశ్వరరావు, కాంతారావు మొదలైన హీరో పాత్రధారులూ నారదుడిగా నటించారు. కమేడియన్స్ నటిస్తే కొంత 'ఓవర్‌యాక్షన్' కనిపిస్తుంది. హీరోలు నటిస్తే అంత కనిపించదు. అలా నారద పాత్ర తీర్చి దిద్దబడింది. 'సత్యనారాయణవ్రతం' పెయింటింగ్‌లో నారదుడికి గడ్డాలు, మీసాలూ కనిపిస్తాయి. అతను ఋషి గనక, ఆ పెయింటింగ్‌లో చిత్రకారుడు ఆ రూపం ఇచ్చి వుంటాడు. ఐనా, చలనచిత్రకారులు మాత్రం - ఎవరు వేసినా నారదుడికి ఒకటే గెటప్. (కాకపోతే రమణారెడ్డికి పొడుగు జుబ్బా వేశారనుకోండి) ఏమైనా నారద పాత్ర ద్వారా హాస్యం రాబట్టడానికి ప్రయత్నం జరిగిందేగాని, ఆ పాత్రని 'చౌకబారు'గా మాత్రం మార్చలేదు. అందుకు సంతోషమే. ఆ పాత్ర కొంత 'లైటర్‌వీన్'లో కనిపించాలని, భాషని బాగా వ్యావహారికం చేశారు.- తక్కిన పాత్రల సంభాషణలకీ, నారద పాత్ర సంభాషణకీ తేడా కనిపిస్తుంది- అందుకే.

'మాయాబజార్' (1957) చిత్రం వచ్చినప్పుడు అందులోని లక్ష్మణ కుమారుడి పాత్ర విమర్శలకు గురైంది. 'లక్ష్మణ కుమారుడు- దుర్యోధనుని కొడుకు. ఆ పాత్రను మరీ అంత 'చచ్చు'గా చిత్రించడం దారుణం" అంటూ విమర్శకులు మండి పడ్డారు. లక్ష్మణ కుమారుడు వీరుడేమీ కాదని, భారత యుద్ధంలో తొలి దెబ్బకే చచ్చాడని, అంచేత ఆ పాత్రకు హాస్యానికి వాడుకున్నామని, 'మాయాబజార్' చిత్ర రచయిత పింగళి నాగేంద్రరావు సర్ది చెప్పారు. అది రేలంగి



ధరించడంతో ప్రజల్లోకి వెళ్లి కడుపుబ్బ నవ్వించింది. అలాగే ఆ చిత్రంలో కల్పించిన పండితుల పాత్రలూ, ఘటోత్కచుడి పరివారమూ- హాస్యానికి బాగా ఉపయోగపడ్డాయి. అసలు 'మాయాబజార్' కథే కల్పన కథ. అందులో హాస్య పాత్రల్ని కల్పించడంలో అనౌచిత్యమేమీ లేదని, కొందరు సమర్థించారు. ఏమైనా ఆద్యంతం వినోద భరితంగా తయారైన ఆ చిత్రం-గొప్ప చిత్రంగానూ, 'క్లాసిక్'గానూ ఇవాళ నుతింపబడుతోంది! లక్ష్మణ కుమారుడిలాగే ఉత్తర కుమారుడూ హాస్యానికి వాడుకోబడినవాడే. 'నర్తనశాల' (1963)లో రేలంగి, 'వీరాభిమన్యు' (1965)లో పద్మనాభం ఆ పాత్రలు ధరించి హాస్యం పండించారు. ఉత్తర కుమారుడు విరాట రాజు కొడుకు. పిరికివాడు గనక, హాస్యానికి వాడుకోబడ్డాడు. అలాగే 'నర్తనశాల'లో విరాటుని (ముక్కామల) పాత్రను కూడా 'లైటర్ వీన్'లో, వినోదపరంగా వుండేలా చిత్రీకరించడంతో, అదీ విమర్శలకు గురైంది. "విరాటరాజు, కీచకుడి చేతిలో కీలుబొమ్మ. అశక్తుడు. అందుకని ఆ పాత్ర అలా కల్పింపబడడంలో తప్పులేదు" అని ఆ చిత్ర దర్శకుడు కామేశ్వరరావు, రచయిత సముద్రాల సమర్థించారు. ఆ విధంగా పౌరాణిక చిత్రాల్లోని పాత్రల ఆశక్తత దృష్ట్యా అవి హాస్యం కోసం మలచబడ్డాయి.

జానపదాలు :

జానపద కథలు కేవలం కల్పనలు. ఆ కథలు ఎలాగైనా నడవవచ్చును. మాయలు, మంత్రాలు, దేవుళ్లు ప్రత్యక్షం కావడాలూ అన్నీ వుంటాయి. జానపదాలకి కథతోపాటు హాస్యం కూడా బాగా

అవసరమైంది. హీరో రాజకుమారుడైతే, అతని చెలికాడు హాస్యగాడు. హీరోయిన్ చెలికత్తె హాస్యగాని ప్రేయసి. ఈ రెండు పాత్రలూ కలిసి, హాస్య గీతాలూ పాడుతూ హాస్యం(?)గా ప్రేమించుకుంటూ, చివర్లో హీరో హీరోయిన్లతో పాటు పెళ్లి జరుపుకుంటారు. ఇలాంటి ఘట్టాలు చాలా సినిమాల్లో చూశాం. అలాగే, మాంత్రికుడుంటే మాంత్రికుడి సహాయకుడు హాస్యం చేస్తాడు. మాంత్రికుడు గంభీరుడు, సహాయకుడు పిరికివాడూ. ఈ పాత్రలే కాకుండా, రాజుగారో, వేరొకరో హాస్యం పలికిస్తారు. 'స్త్రీ సాహసం' (1951)లో రేలంగి 'పాతాళభైరవి' (1951)లో సియస్ఆర్- పాత్రలు దగ్గరగా వుండకపోయినా, మామూలు రాజు పాత్రలకు భిన్నంగా వుంటాయి. రాజు మూర్ఖుడయితే, మంత్రి తెలివైనవాడు. రాజకుమారులు మూర్ఖులయితే, ఒకడు తెలివైనవాడు. 'బాల నాగమ్మ' (జెమిని: 1942)లో రేలంగి, లంకసత్యం మొదలైనవారు చేసిన హాస్యం, ఆ సన్నివేశాలూ అప్పట్లో ఆకట్టుకున్నాయి. 'గుణ సుందరి కథ' (1949) 'పాతాళభైరవి' (1951) మొదలైన చిత్రాల్లోని హాస్యపాత్రలు మంచి వినోదం కల్గించాయి. మూస పాత్రలలాగా అవి కనిపించినా, పాత్ర చిత్రణలో, సంభాషణల్లో కొత్తదనం ప్రజా మేఘాల చేత, నవ్వుల వర్షం కురిపించాయి. హాస్యపాత్రలు కేవలం వాచికాభినయాలతో 'ఓవర్'గా కనిపించడం కంటే, సన్నివేశపరంగా కూడా హాస్యం పలికించగలిగితే, ఆ పాత్రలు రాణిస్తాయి. కొన్ని జానపద చిత్రాలు వినోదపరంగా సాగిపోతాయిగాని, అందులోని హాస్యమూ, ఆ పాత్రలూ గుర్తుండవు. అలా గుర్తుండగలిగితే, మళ్లీ మళ్లీ ఆనందించగలిగితే, నిజంగా అవి మంచి హాస్యపాత్రలు, సన్నివేశాలూ. మన దర్శకులు, రచయితలూ హాస్యపాత్రల సృష్టిలో అంతకు మించి పోలేదు. 'మాయలోకం' (45)లోని రాకుమారులు మూర్ఖులు. దానికి విమర్శ రాదు. కాని, 'చాణక్య చంద్రగుప్త' (77)లోని నవనందుల్ని మూర్ఖుల్ని చెయ్యడంతో విమర్శ ఎదురైంది. 'పరమానందయ్య శిష్యులు' రెండుసార్లు (50; 66) వచ్చినా శిష్యుల మూర్ఖత్వం నవ్విస్తుంది. నిజానికి, ఈ పాత్రల ప్రభావం చాలా హాస్యపాత్రల మీద కనిపిస్తుంది. ఉదాహరణలు తక్కువగా తీసుకున్నా, జానపద చిత్రాల్లో కొంతవరకూ మంచి హాస్యపాత్రలే కనిపిస్తాయి- అక్కడక్కడ, వాటిలో కూడా అపహాస్యం, అసభ్యహాస్యం కనిపించినా.

సాంఘికాలు :

సాంఘిక చిత్రాల్లో అయితే నిత్య జీవితంలో కనిపించే చాలా పాత్రలు హాస్యానికి వాడుకోబడ్డాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీస్ ఆఫీసర్లు, పోలీస్‌లు, కాంపౌండర్లు, నర్సులు,

సాంఘిక చిత్రానికీ హాస్య ప్రాధాన్యత చాలా వుంది. హాస్యమే ప్రధానంగా సాగిన చాలా సినిమాలు ప్రజాదరణ పొందాయి. తొలిసారిగా 'వందేమాతరం' 'మళ్ళీపెళ్ళి' (39) చిత్రాల్లోని హాస్యం రాణించింది. 'వందేమాతరం'లోని అల్లుడు ఇల్లెక్కి భాగోతం ఆడడం గురించి - అప్పట్లో చెప్పుకుని నవ్వుకునేవారు. సాంఘికాల్లో కూడా హాస్యపాత్రలకి మూర్ఖత్వం, తెలివితక్కువతనమే మూలం. 'మృచ్ఛకటికం' లోని శకారుడి పాత్రనీ, 'కన్యాశుల్కం'లోని గిరీశం పాత్రనీ చాలా చిత్రాలు అనుకరించి, బాగా వాడుకున్నాయి.

నౌకర్లు, రిక్షావాళ్లూ, రెవిన్యూ అధికార్లు, ఎమ్ఎల్ఏలు- ఇలా ఎన్ని పాత్రలో "వినోదం" కల్పించడానికి పాటు పడ్డాయి. తొలి రోజుల్లో లావాటి వాళ్ల మీద, చెవుడు, మూగ, నత్తి, కుంటి వాళ్ల మీదా హాస్యం పలికించారు కొన్ని చిత్రాల్లో. అది సభ్యమైన హాస్యం కాదని, భగవంతుడు వాళ్లకి కలగజేసిన వికలాంగత్వం మీద హాస్యం రాబట్టకూడదనీ- తర్వాత తర్వాత కొందరు దర్శకులు, రచయితలూ ఆ ధోరణి తగ్గించారు. సాంఘిక చిత్రానికీ హాస్య ప్రాధాన్యత చాలా వుంది. హాస్యమే ప్రధానంగా సాగిన చాలా సినిమాలు ప్రజాదరణ పొందాయి. తొలిసారిగా 'వందేమాతరం' 'మళ్ళీపెళ్ళి' (39) చిత్రాల్లోని హాస్యం రాణించింది. 'వందేమాతరం'లోని అల్లుడు ఇల్లెక్కి భాగోతం ఆడడం గురించి - అప్పట్లో చెప్పుకుని నవ్వుకునేవారు. సాంఘికాల్లో కూడా హాస్యపాత్రలకి మూర్ఖత్వం, తెలివితక్కువతనమే మూలం. 'మృచ్ఛకటికం'లోని శకారుడి పాత్రనీ, 'కన్యాశుల్కం'లోని గిరీశం పాత్రనీ చాలా చిత్రాలు అనుకరించి, బాగా వాడుకున్నాయి.

ఇంగ్లీషు భాష తెలియని ఒక అమాయకుడు బారిష్టర్ చదవాలని ఇంగ్లండువెళ్లే 'బారిష్టర్ పార్వతీశం' కథని అదే పేరుతో (40) చిత్రంగా తీశారు. లంక సత్యం నటించిన ఆ చిత్రం పూర్తి హాస్యమే అయినా, రాణించలేదు. ఆ పుస్తకానికి వచ్చినంత ఆదరణ చిత్రరూపానికి రాలేదు. హీరో హీరోయిన్లంటూ లేకుండా హాస్యంతోనే వచ్చిన తొలిచిత్రంగా ఆ చిత్రాన్ని చెప్పుకోవచ్చు. 'తారుమారు', 'భలేపెళ్ళి' అని (41) రెండు సినిమాలు కలిసి ఒక సినిమాగా వచ్చాయి. రెండూ హాస్యంతో నిండిన హ్రస్వచిత్రాలు. 'తారుమారు'లో భార్య గొంతు భర్తకీ, భర్తగొంతు భార్యకీ వస్తాయి - ఒక సందర్భంలో. అది అసహజమే అయినా, హాస్యానికీ, నవ్వుపుట్టించడానికీ సహజాసహజాలు చూడనవసరంలేదు. మార్క్స్ బ్రదర్స్, నార్మన్ విజ్‌డమ్, లారెల్ హార్డిలు, చాప్లిన్ అలాంటి నియమాలేమీ పెట్టుకోకుండా, కామెడీలు తీశారు. ఈనాటికీ అవి ఆదరింపబడుతూనే వున్నాయి (ఒక మార్క్స్ బ్రదర్స్ సినిమాలో కుడి చెవిలో రుమాలు దూర్చితే, అది ఎడమ చెవిలోంచి బయటకొస్తుంది. రెండు చేతులతోనూ రెండు కొసలూ పట్టుకుని ఇటూ అటూ లాగి, దులిపేస్తాడు.

అటువంటి హాస్యానికోసం మన చిత్రాల్లో ఎక్కువగా ప్రయత్నం చెయ్యలేదు. అవి కేవలం కామెడీలే. పిల్లల్నీ, పెద్దల్నీ హాయిగా నవ్వించడమే వాటి ధ్యేయం. మనం మాత్రం మన పరిధిలోనే వుండిపోయాం. (ఇటీవల మళ్లీ 'మాయం' కావడం, ప్రత్యక్షం కావడం వంటివి వచ్చాయి.) 'బాలరాజు' (48) 'కీలుగుర్రం' (49) చిత్రాలు రెండూ ఘనవిజయం సాధించడంతో శివరావు, రేలంగిల హాస్యానికి బాగా ఆదరణ లభించింది. వాళ్లిద్దర్నీ ముఖ్య హాస్యపాత్రధారులుగా పెట్టుకుని - చిత్రాల్లో హాస్యం పుంజుకుంది. హాస్యపాత్రలకి ఊతపదాలు, మానరిజమ్‌లూ వుంటే హాస్యం పలుకుతుందని - అలాంటి 'ఏర్పాట్లు' చేశారు. అవి నేటికీ ఆచరణలో వుండి, ఆదరణ పొందుతున్నాయి. రెండు సినిమాల్లో రేలంగి పలికిన ఊతపదాలు 'జంబలకిడి పంబ',


'జాలకటకా' అన్నవి ఎంత పాపులర్ అంటే - ఆ పేర్లతో దాదాపు పాతిక, ముప్ఫై ఏళ్ల తర్వాత - సినిమాలు వచ్చాయి. రేలంగికి 'డిలేడ్ యాక్షన్' (సినిమా పరిభాష) అని వుండేది. ("అవునా?" అన్నదానికి తొందర్లో "అవును" అని చెప్పి తర్వాత నాలిక్కరుచుకోడంలాంటిది) ఆ టైమింగ్‌తో రేలంగి - హాస్యం పలికించాడు, చాలా చిత్రాల్లో. హాస్యనటుడి 'పర్సనాలిటీ' అనాకారిగా వుండాలన్న సిద్ధాంతంకూడా తర్వాత మారింది. హాస్యనటుడికి ప్రత్యేకమైన ఒక డిక్షను, డైలాగ్ డెలివరీ వుంటే హాస్యం పలుకుతుంది. అలా, రేలంగికోసం అని పాత్రలు కల్పించబడ్డాయి. గయ్యాళి పాత్ర కూడా హాస్యపాత్రకిందే ముద్రింపబడి, ఎన్నో చిత్రాల్లో గయ్యాళి పాత్రలు సృష్టింపబడ్డాయి. ఈ పాత్ర గయ్యాళిగనక, భర్త సహజంగా భయస్థుడు, భార్యా విధేయుడూ, అలా, చాలా చిత్రాల్లో హాస్య సన్నివేశాలూ, హాస్యపాత్రలూ వచ్చాయి.

గంభీరమైన పాత్రలు కూడా ధరించిన రంగారావు, సియస్ఆర్ వంటి నటులుకూడా వినోదకరమైన పాత్రలు ధరించి, రాణించారు. ఆ నటుల్ని అనుకున్నప్పుడు ప్రత్యేకంగా వాళ్ల పాత్రల్ని వినోదపరంగా మార్చడం జరిగేది.

రేలంగికి - తను నటించిన పాత్రలన్నింటిలోనూ తనకి నచ్చిన పాత్రగా 'పెద్ద మనుషులు' (54)లోని తిక్కశంకరయ్యని పేర్కొనేవారు. ఓవర్‌యాక్ట్ చెయ్యకుండా, చెయ్యాలని కామెడీ చెయ్యకుండా - వ్యంగ్య ప్రధానంగా సాగిన ఆ పాత్రను తాను చేశానని చెప్పుకునేవారు. అలాంటి పాత్రల కల్పన అరుదు. మంచి హాస్యానికి ఆ పాత్ర ఒక ప్రతీక!

ఏమైనా హాస్యపాత్రల్ని కల్పించడంలో ఒక "మూస"ని అనుసరించడమే జరుగుతూ వస్తోంది. కథలోని ప్రధాన పాత్రలద్వారా హాస్యం పలికించడం మంచి విధానం అన్నది అందరికీ తెలిసినా, కథకి సంబంధం లేకుండా హాస్యపాత్రలతో "ఉపకథ"గా నడపడం అన్న విధానం కూడా వుంది. అది వేరేకథ. ప్రధాన కథలో నాలుగైదు సన్ని వేశాల తర్వాత, హాస్యదృశ్యాలు వస్తూ వుంటాయి. ఈ విధానం తమిళ చిత్రాల్లో ఎక్కువగా వుండేది. "భాగ్యలక్ష్మి" (43) అన్న చిత్రంలో ఎన్.ఎస్.కృష్ణన్, టి.ఎ. మధురంల ద్వారా అలాంటి హాస్యం మనకీ తెలుగులో వచ్చింది. ఐతే, హాస్య పురుష పాత్రల ప్రక్కన నటిస్తూ (హాస్య) స్త్రీ పాత్రలు వచ్చాయిగానీ, పురుష పాత్రలంత ప్రధానంగా స్త్రీ హాస్యపాత్రలు రాలేదు. గయ్యాళిపాత్రలు తప్పిస్తే, స్వతంత్రంగా, సునిశితమూ, నిర్దిష్టమూ ఐన హాస్యపాత్రలు అతి తక్కువగా వచ్చాయా - అసలు రానేలేదేమో! హాస్యపాత్రధారి పక్కన నటించడంతో, హాస్యపాత్రధారిణి అన్న ముద్రపడిందేగాని, ప్రధానపాత్రల్లో వారిచేత నటింపజేసిన చిత్రాలు తక్కువ. మందమతిగల లాయర్లు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, టీచర్ల పాత్రలు చాలా వచ్చాయి. 'పోలీసుల జంట' చాలా సినిమాల్లో కనిపిస్తుంది. వాళ్లు ఎప్పుడూ మూర్ఖులే. మూర్ఖత్వానికి పోలీసుపాత్రలు ప్రతీకగా నిలబడతాయి. రక్షకభటులన్నవాళ్లు - అంత మూర్ఖంగా వుంటారా? అని ప్రశ్నించడానికి లేదన్నమాట. డాక్టరు మందమతి అయితే, కాంపౌండర్లు, నర్సులూ మూర్ఖులు. స్కూలు మాస్టర్లనీ, లెక్చరర్లనీ 'లైటర్‌విన్'లో చూపించవచ్చుగాని ఆ పాత్రల్నికూడా చౌకబారుతనంతో, 'పిచ్చి'వాళ్లలాగా చూపిస్తారు - హాస్యంకోసం. ఏ పాత్రయినాసరే, వినోదంగా సరదాగా మాట్లాడవచ్చు. తద్వారా నవ్వువస్తుంది. అదివేరు - 'హాస్యం' అనిపించుకునేది వేరు. హాస్యం కోసం అని, హాస్యంపేరిట కుప్పిగంతులు వేయిస్తే కోతిచేష్టలు చేయిస్తే - నవ్వురావచ్చునేమోగాని, హాస్యం అనిపించుకోదు. హాస్యపాత్రలకి అడ్డదిడ్డమైన మీసం తగిలించి, పిచ్చిగా దువ్వి, సంబంధంలేని దుస్తులు తొడిగి హాస్యం రాబట్టాలనుకుంటారు. ఏదిఏమైనా, సభ్యతగల హాస్యం, సభ్యతగల సన్నివేశాలూ, సంభాషణలూ నిజమైన హాస్యం అనిపించుకుంటాయి. పాత్ర, పాత్రపరమైన హాస్య సంభాషణలూ, సన్నివేశాలూ మన రచయితలు, దర్శకులు సాధించి మంచి హాస్యం సృష్టించారు - ఒకప్పుడు. హీరోపాత్రధారులూ హాస్యం చేశారు; హాస్యనటులూ హీరోపాత్రలు ధరించారు. చాప్లిన్ చూపినదారిలో రాజ్‌కపూర్, నాగేష్, చలం వంటి వాళ్లు కొంత దూరం నడిచారు. హాస్యరసంతో కరుణరసం కూడా సాధించాలన్న విధానం కూడా మంచి విధానమే. "ఎంత హాస్యమైనా ఒక్క కన్నీటి చుక్క కూడా రాల్చగలగాలి" అని కొందరు పెద్దలు చెప్పారు. వాళ్లమాటకాదన్నా, సంపూర్ణ సభ్య హాస్యమైనా - ఆమోదయోగ్యమే, ఆనందదాయకమే.

ఐతే, ఈమధ్యకాలంలో మాత్రం సరైన హాస్యపాత్రల్నీ, సన్నివేశాల్ని సృష్టించలేక, సృష్టించడానికి అవకాశం దొరక్క - కాబోలు స్థానంలో అసభ్యం చోటు చేసుకుంది. అశ్లీల సంభాషణలు, అసభ్య సన్నివేశాలతో చిత్రాలు జనాల్ని నవ్వించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి సంభాషణలకి అప్పటికప్పుడు ఏ కొందరో నవ్వవచ్చునేమోగాని, అది తాత్కాలికమే. మళ్లీమళ్లీ చెప్పుకుని నవ్వుకునే హాస్యం కిందికి రానేరాదు, అది హాస్యమూకాదు. రానురాను చిత్రాల్లో ఒకధ్యేయం, కథ, కథనం తగ్గిపోతున్నట్టే హాస్యం కూడా, అదే చక్కని హాస్యం కూడా అంతరించిపోతున్నది. ఇప్పుడు కూడా చక్కని హాస్యనటులున్నారు; తగిన హాస్యపాత్రలే లేకపోతున్నాయి. హాస్యంపేరిట 'అశ్లీలం' పెరిగిపోతున్నదనే విమర్శ సర్వత్రా వినవస్తూనే వున్నది. దర్శక, నిర్మాతలూ రచయితలతోపాటు హాస్యనటులు కూడా ఆ విమర్శను పంచుకోవాలి. హాస్యపాత్రల కల్పన - అసభ్యపాత్రల కల్పనగా మరీ మారిపోతే, ఇక హాస్యనటులుండరు; అశ్లీలనటులే మిగుల్తారు! ■



నాగేష్ నవ్వులు!


- హాస్య నటులలో చాలా మందికి వేదాంత ధోరణి ఎక్కువ! హాస్యనటుడు నాగేష్ చెప్పే మాటల్లో... హాస్యంతో పాటు వేదాంతం కూడా వుంటుంది...
- నాకు నచ్చిన రచయిత బ్రహ్మదేవుడు. అతను ఒకడి నుదుటి మీద రాసిన రాత మరో నుదుటి మీద రాయడు. నమ్మకం లేకపోతే.. మీ పక్కవాడి రాత గురించి అడగండి!
- ఈ రోజుల్లో పదిమందీ మన గురించి చెప్పుకోవాలంటే... పది లక్షలు ఆస్తి అయినా వుండాలి.. లేదా.. పది లక్షల అప్పు అయినా చెయ్యాలి!
- ఏ తప్పు చెయ్యకుండా ఎడాపెడా దెబ్బలు తినే వస్తువులు- తబలా.. మృదంగం.. డోలు! ఇలాంటివారు.. మనుషుల్లో కూడా వుంటారు...

-గీతా



పాటలో మాట మాడిపోతున్నదని విలపించే బాలూ నోటిమాట

బాలసుబ్రహ్మణ్యం అనగానే నేపథ్యగాయకుడుగా తెలుసు అందరికీ. కాని, అతడిలో ఒక ప్రతిభావంతుడైన సంగీత దర్శకుడు, నటుడు కూడా ఉన్నాడు. అవకాశమివ్వాలేగాని ఆ రెండు రంగాల్లో కూడా విజృంభించగల శక్తిమంతుడు బాలూ. నటుడుగా అతడి సామర్థ్యాన్ని ఈమధ్య చూస్తున్నాం. సంగీత దర్శకుడిగా అతడిది ఒక విలక్షణమైన బాణీ, అటు పాతతరం సంగీతదర్శకుల ఒరవడి మాధుర్యం, ఇటు కొత్తతరానికి తీసిపోని ప్రయోగశీలత బాలూ సంగీతంలో కనిపిస్తాయి. సంగీత దర్శకత్వంలో తన అనుభవాల గురించి బాలసుబ్రహ్మణ్యంతో ఇష్టాగోష్ఠి ఇది



సంగీతపరంగా నాటికీ - నేటికీ మధ్య వచ్చిన మార్పు ఏమిటి?

సంగీతపరంగా ఆనాటికీ ఇప్పటికీ స్థూలంగా మార్పేమీలేదు. ఆరోజుల్లోకూడా ట్యూన్ చేయించాక పాటలు రాయించారు. పాటలు రాసిన తర్వాత ట్యూన్లు చేయించారు. ఈ రోజూ అదే జరుగుతోంది. కాకపోతే, రికార్డింగ్ పద్ధతిలో తేడా వచ్చింది. ఇంతకుముందు అందరూ కూర్చొని ఒకేసారి రికార్డుచేసేవారు. ఇప్పుడు దేనికది విడివిడిగా రికార్డుచేస్తున్నారు.

సంగీత దర్శకుడిగా మీ తొలి అనుభవాలగురించి చెప్పండి.

సినిమా రంగానికి రాకముందు ఏదో నాకు తోచినవి నేను కంపోజ్ చేసుకునేవాడిని. మానాన్నగారు రాసిన కొన్నిపాటలను ఆకాశవాణిలో పాడేందుకు కంపోజ్ చేసుకున్నాను.

సినిమారంగానికి వచ్చాక నేను మొట్టమొదటిసారి మ్యూజిక్ చేసింది ఒక డాక్యుమెంటరీకి. ఆంధ్రరాష్ట్రాన్ని గురించి అనుకుంటాను. పేకేటిశివరామ్‌గారు తీశారు. దానికి ఒకపాట, రీ రికార్డింగ్ చేశాను.

తర్వాత 'కన్యాకుమారి' సినిమాకు చేసే అవకాశం వచ్చింది. అప్పటికే దాసరి నారాయణరావుగారు బాగా పేరు తెచ్చుకున్న దర్శకులు, ఆయన కోరికపై దానికి సంగీతదర్శకత్వ బాధ్యత చేపట్టాను. మొట్టమొదటి సినిమా అయినా నారాయణరావుగారు బాగా స్వేచ్ఛ ఇచ్చారు. ఇప్పటికీ కూడా సంగీతపరంగా చూస్తే ఆయన సినిమాలో మంచిపాటలే ఉంటాయి. మొదటిపాట

సన్నివేశపరంగా నాకు చెప్పినప్పుడు - సినిమాలో ఒక పాప్‌సింగర్ పాడే పాట - వేటూరిగారు "ఇది తొలిపాట" అంటూ రాశారు. ఆ పాట ఈరోజుకూ చాలామంది పాడుతున్నారు. ఆ సినిమా కంపోజింగ్ జరుగుతున్నపుడు సుందరరామ్మూర్తిగారు "తొలిసంజెకు తూరుపు ఎరుపు" అని సరదాగా ఒక పల్లవి రాసిచ్చారు.

నేను దానికి ఊరికే ట్యూన్ కట్టి నారాయణరావుగారికి వినిపిస్తే - ఇది పాటగా పెట్టుకుందాం - అని, ఒక సన్నివేశం సృష్టించి, డ్యూయెట్‌గా పెట్టారు. నేనడిగిన రైటర్స్‌ను, గాయకులను ఇచ్చి, కావలసినంత వెసులుబాటు కల్పించిన నారాయణరావుగారికి నేను సర్వదా కృతజ్ఞుడిని. ఇందులో 'తొలిసంజెకు' తప్ప మిగతా అన్ని పాటలూ ట్యూన్లకు రాసినవే.

'బాపు' వంటి భావుకుడు తీసిన 'తూర్పు వెళ్లేరైలు' చిత్రానికి సంగీతం ఎలా చేశారు?


నేను ఎక్కువ సినిమాలేమీ చేయలేదు. తెలుగు, తమిళం, కన్నడం కలిపి దాదాపు 50 చిత్రాలుచేసి ఉంటాను. కానీ, గొప్ప దర్శకులతో పనిచేసే అవకాశం కలిగింది. బాపుగారి దర్శకత్వంలో నేను సంగీతం చేసిన మొదటి సినిమా 'తూర్పు వెళ్లే రైలు'. అది నాకొక అద్భుతమైన అనుభవం. ఎందుకంటే చిన్నప్పటినుంచి బాపు బొమ్మలను ఆరాధించినవాళ్లం. ఆ బొమ్మల సృష్టికర్తతో పనిచేయగలగడం ఒక వరం. ఎప్పుడూ బొమ్మలు వేస్తూనో, పుస్తకం చూస్తూనో ఉండేవారాయన. మనం ఏం చేస్తున్నా ఆయన ధ్యానం ఆయనది. మనం ఏదో ఒక రాగంలో హార్మోనియం మీద పాడామనుకోండి, ఆయనకు నచ్చిందంటే ఓసారి తలెత్తిచూసి, "బావుంది, ఇందులో ప్రొసీడ్ అవండి" అనేవారు. ఆ రాగం, ఆ స్కేల్ నచ్చలేదనుకోండి, ఇలా చూసి "వేరే ఏమైనా చెయ్యండి" అనేవారు. ముఖ్యంగా మామ (మహదేవన్) ఎక్కువగా చేశారు బాపుగారి చిత్రాలకు. ఈ సినిమా విషయానికొస్తే నాకు ఉత్తమ సంగీత దర్శకుడు అవార్డుకూడా వచ్చింది. ఈ సినిమాలో జాలాదిచేత రాయించాలని 'ఎమ్వీఎల్' పట్టుపట్టి "సందెపొద్దు అందాలున్న చిన్నది", "కో అంటే కోయిలమ్మ కోకో" అనే రెండు పాటలు రాయించారు. బాపుగారిదగ్గర గొప్ప గజల్స్ కలెక్షన్ ఉంది. మెహ్‌దీహసన్‌గారితో ఆయనకు వ్యక్తిగత పరిచయం కూడా ఉంది. ఎప్పుడూ ఏదో ఒక గజల్ నాకు వినిపిస్తూనే ఉండేవారు. "రఫ్తా రఫ్తా హోగయే" అనే గజల్ వినిపించి, "దీని ఆధారంగా ఏమన్నా చేయగలమేమో చూడండి" అన్నారు. అలా వచ్చింది "చుట్టూ చెంగావి" పాట. ఆరుద్రగారు రాశారు. పల్లవి మాత్రం నేను ట్యూన్ చేశాక రాశారు, చరణాలు ఆయన రాసిన తర్వాత నేను కంపోజ్ చేశాను. నా స్వర రచనలో అత్యుత్తమమైనదిగా దీనిని నేను భావిస్తాను. రికార్డింగ్ 'జెమినీ'లో జరుగుతుంటే (ముళ్లపూడి) రమణగారొచ్చి "మళ్లీ నౌషాద్ వయొలిన్ ప్రోగ్రెషన్స్ విన్నట్టుందండీ" అనడం నాకో తీపిగుర్తు. సుశీలగారు అద్భుతంగా పాడిన "ఏమిటిది" అన్న పాట కూడా మంచి కంపోజిషన్. బాపుగారికి 12 తీగల స్పానిష్ గిటారు, ఫ్లూట్ లాంటి కొన్ని వాద్యాలంటే చాలా ఇష్టం. మెహదీ హసన్ 'పహాడీ'లో అన్న ఒక సంగతి వినిపించి, "దీంతో ఏమన్నా థీమ్ చెయ్యగలరా" అని అడిగారు. ఒక చిన్న చిప్‌ను ఆధారంగా చేసుకొని, సాఫ్ట్‌వేర్‌అంతా తయారుచేయడం లాంటిది. అది చేశాను, ఆ సినిమాలోనే కాదు, తర్వాత నేను మ్యూజిక్ చేసిన సినిమాలన్నిట్లో బాపుగారు ఆ థీమ్ వాడుకున్నారు. 'మన ఊరి పాండవులు' హిందీ వెర్షన్‌కి సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్ చేస్తే, నేను రీరికార్డింగ్ చేశాను. దానికి, తర్వాత 'జాకీ' లోనూ బాపుగారు అదే థీమ్ మ్యూజిక్ వాడారు. తనకు కావలసిందేమిటో బాగా తెలిసిన వ్యక్తి ఆయన. ఆయన సూచన మేరకు 'జాకీ'లో "అలా మండిపడకే జాబిలీ" పాటలో వాడిన ఫ్లూట్ చిట్స్‌ఆ పాటకు ఎనలేని అందం తెచ్చాయి. అలాగే సలీల్ చౌదరి ప్రేరణతో అందులో 'కరివరద' అనేపాట కూడా చేశాను. 'సీతమ్మ పెళ్లి' తీస్తుండగా వేటూరి రాసిన ఒక పల్లవికి నేను చేసిన ట్యూన్ విని ముచ్చటపడ్డ బాపుగారు దానికి ఒక సన్నివేశం సృష్టించి సినిమాలో పెట్టారు!

'మయూరి', 'పడమటి సంధ్యారాగం' చిత్రాలకు మీరు చేసిన ప్రయోగాలగురించి చెప్పండి.

'మయూరి' టైటిల్ సాంగ్ "ఈ పాదం ఇలలోన నాట్యవేదం" మాల్కోస్‌లో కంపోజ్ చేశాను. అయితే, మాల్కోస్‌లో అందరూ చేసేశారు. కొత్తదనం తీసుకురావడమంటే కష్టం. దానికి భాగేశ్వరి రాగంకూడా చేర్చేసరికి ఆ



ఘంటసాల, పి.బి. శ్రీనివాస్‌లతో... ఎస్.పి.



అందం వచ్చింది. జేసుదాసుగారు కూడా ఈ మేళవింపు విని మెచ్చుకున్నారు. ఈ సినిమా హిందీలో తీస్తున్నపుడుకూడా టైటిల్‌సాంగ్ నేనే చేశాను. హిందీవెర్షన్‌కు సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్ చేశారు కనుక రికార్డులో నాపేరు లేదు. ఆ సంవత్సరం "సుర్ సింగార్" సంస్థ ఉత్తమ శాస్త్రీయ సంగీతం కూర్చిన పాటకు, గాయనికి ఇచ్చే అవార్డులు రెండూ అ పాటకే లభించాయి! నేను చేసిన పాటకు లక్ష్మీకాంత్‌ప్యారేలాల్ అవార్డు అందుకోవడం నాకో తీయని అనుభూతి.

జంధ్యాల, విశ్వనాథ్ వంటి అభిరుచిగల దర్శకులతో పనిచేయడంలో ఒక వెసులుబాటు ఉంటుంది. కేవలం రిథమ్ ఆధారంగా నడిచేపాటలు, మాస్‌కోసం చేసే పాటల వంటివి చేసే ప్రసక్తే ఉండదు. పాటలన్నీ సన్నివేశపరంగానే ఉంటాయి.

జంధ్యాలగారి 'పడమటి సంధ్యారాగం' (ఈ సినిమాకు పేరు పెట్టిందికూడా నేనే) కాకతాళీయంగా మేము అమెరికాలో ఉన్న సమయంలో రూపుదిద్దుకుంది. "పిబరే రామరసం" అన్న పాటను అక్కడే వాషింగ్టన్‌లో నాతో కచేరీలకోసం వచ్చిన వాద్య కళాకారులతోనే రికార్డుచేశాం. అదికూడా బాలమురళీకృష్ణగారు చేసిన రాగంలోనే సినిమా పరంగా కొన్ని మార్పులు చేసుకున్నాను. ఈ సినిమాలో హీరో అమెరికన్ కాబట్టి స్టీవీ వండర్ పాడిన 'ఐ వాంట్ టు సే ఐ లవ్ యూ' పాట థీమ్ తీసుకొని, దాన్ని పియానో మీద వాయిస్తూ, వయొలిన్‌పై అనుసరించాను. నాకీ సినిమాలో బాగా నచ్చినపాట "ఈ తూరుపు ఆ పశ్చిమం" - దీనికి నేను ఇలా బ్యాక్‌గ్రౌండ్స్ చేస్తానంటే దానికోసం జంధ్యాలగారు ఒక బెలూన్ తెప్పించి ఉపయోగించారుకూడా. ఈ సినిమాలో అమెరికన్ అబ్బాయి - హిందూ అమ్మాయిని వివాహం చేసుకునే సందర్భం ఉంది. ముందు పిట్స్‌బర్గ్ వెంకటేశ్వరస్వామి గుడిలో హిందూ సంప్రదాయపరంగాను, తర్వాత చర్చిలో క్రైస్తవ సంప్రదాయపరంగాను వివాహం జరుగుతుంది. దీనికి రీరికార్డింగ్ చేసేటపుడు నా సహాయకుడు మూర్తి ఇచ్చిన ఊహతో హిందూ వివాహం వెనుక పాశ్చాత్యసంగీతం, చర్చిలో వివాహం వెనుక నాదస్వరం ఉపయోగించిన తీరు ఎంతగానో ప్రశంసలు పొందింది.

నా కు ఎక్కువ పాటలు రాసింది సుందరరామ్మూర్తిగారే. ఎవరూ తప్పుగా అనుకోకుంటే ఒక్కమాట - కుదిరితే అన్నిపాటలూ ఆయనచేతనే రాయించాలని ఉంటుందినాకు. ఎందుకంటే ట్యూన్‌కి ఒక్క అక్షరం మార్చకుండా, రాసినదానికే ట్యూన్ చేశారా అనిపించేట్లు రాయగల వ్యుత్పత్తి ఉన్న రచయిత శ్రీ వేటూరి. ఏ అంశం మీదైనా అల్లుకుపోయి చాలా వేగంగా రాయగలడాయన.

మీ సంగీత దర్శకత్వంలో పాడిన గాయనీగాయకులతో మీ అనుభవం ఎలాంటిది?

గాయనీ గాయకులందరూ పాడినట్టే లెక్క నాదగ్గర - రామకృష్ణ, జిక్కి, జమునారాణి లాంటి కొందరు తప్ప. వాళ్లచేత పాడించుకోవడం నాకు చాలా సులభం. వాళ్ల ప్లస్ పాయింట్స్, బలహీనతలు ఏమిటో నాకు తెలుసు. ఎవరు ఏపాట పాడగలరో, ఎవరిస్థాయి ఏమిటో తెలుసుకొని సంగీత దర్శకుడు పాట కంపోజ్ చెయ్యాలి. తన గొప్పతనం చూపడంకోసం అవతలివాడు పాడలేనివన్నీ కంపోజ్ చేసి వాళ్లను ఇబ్బంది పెట్టేవాళ్లూ ఉన్నారు. ఏ వాయిస్ రేంజ్ ఏమిటి, ఏ వాయిస్‌లో ఏం పలుకుతుంది అన్నది - అందరితో పాడాను కనుక నాకు బాగా తెలుసు. నా సంగీతంలో ఎక్కువగా పాడింది జానకిగారు. ఎందుకంటే నాకు కావలసినదేమిటో ఆవిడ ఇట్టే గ్రహించగలరు. నిజానికి నేను నేపథ్యగాయకుడిని

కావడానికి స్ఫూర్తి జానకిగారే. నేను సంగీత దర్శకులవద్ద ఏం ఆశిస్తానో, అది నాదగ్గర పాడే గాయకులకు ఇస్తాను. గాయకుడి సామర్థ్యం తెలిశాక వాళ్లకు స్వేచ్ఛ ఇవ్వడం చాలా ముఖ్యం. ఆవిధమైన స్వేచ్ఛ ఇస్తే మనం ఊహించని విధంగా పాటకు అందం వస్తుంది. ఒకసారి జేసుదాసుగారు నా సంగీత దర్శకత్వంలో ఒక తమిళచిత్రానికి పాడుతుండగా, నేను ట్రాక్ పాడి, ఆ క్యాసెట్ ఆయనకిచ్చి "మీరు విని పాడెయ్యండి" అని చెప్పాను. ఆయన అది విని "ఇంత బాగున్న పాటను మళ్లీ నాచేత ఎందుకు పాడిస్తున్నా"వని అడిగారు. ఈ పాట మీకోసమే కంపోజ్ చేశాను, ఇది మీ గొంతులో బాగుంటుందని చెప్పి ఆయనచేత పాడించాను. ఆయన ఇప్పటికీ కచేరీల్లో ఈ పాట. పాడినపుడల్లా ఆ సంగతి చెప్తుంటారు! గాయకులను ఉత్సాహపరచి, ప్రోత్సహించే పద్ధతి ఆర్.డి. బర్మన్ గారి దగ్గర నేర్చుకున్నాను. ఆయన ఎన్నడూ ఆర్టిస్టును నిరుత్సాహపరచకుండా, "ఇప్పుడు పాడింది చాలా బావుంది, కానీ ఇలా అంటే ఎలా ఉంటుందో చూడు" అంటూ నర్మగర్భంగా సలహా ఇచ్చి బెస్ట్ టేక్ సాధించేవాడు. బాగా పాడలేదని చికాకుపడి వాళ్లను నిరుత్సాహపరిస్తే ఉన్నదికూడా పోతుంది. ఆర్టిస్టును కంఫర్టబుల్‌గా ఉంచడం ముఖ్యం.

మీకు పాటలు రాసిన రచయితల గురించి, పాటలో సాహిత్యం ప్రాధాన్యం గురించీ చెప్పండి.

నాకు ఎక్కువ పాటలు రాసింది సుందరరామ్మూర్తిగారే. ఎవరూ తప్పుగా అనుకోకుంటే ఒక్కమాట - కుదిరితే అన్నిపాటలూ ఆయనచేతనే రాయించాలని ఉంటుందినాకు. ఎందుకంటే ట్యూన్‌కి ఒక్క అక్షరం మార్చకుండా, రాసినదానికే ట్యూన్ చేశారా అనిపించేట్లు రాయగల వ్యుత్పత్తి ఉన్న రచయిత శ్రీ వేటూరి. ఏ అంశం మీదైనా అల్లుకుపోయి చాలా వేగంగా రాయగలడాయన. ఉదాహరణకు 'మయూరి' చిత్రానికి కంపోజ్ చేస్తున్నపుడు పల్లవి ట్యూన్‌చేసి, సిట్యూవేషన్ చెప్పి క్యాసెట్ ఆయనకు పంపిస్తే, నేను చరణం చేసేలోపల ఆరు పల్లవులు రాసి పంపించేవాడాయన! రచయితలందరూ నాకు పాటలు రాశారు - ఈ మధ్య వచ్చిన భువనచంద్ర, సామవేదం వంటి ఒకరిద్దరు తప్ప.. ఒకసారి ఆత్రేయ నన్ను నిలదీశాడు "ఏరా నాచేత పాటలు రాయించవేమిటి? నాకు పాటలు లేకకాదు, నీ మ్యూజిక్ డైరెక్షన్‌లో కూడా రాశాననిపించుకోవాలి కదా!" అని. ఆయనచేత విజయ బాపినీడుగారి 'మగధీరుడు'లో రాయించాను. ఇక సీతారామశాస్త్రి చేత రాయించడమే కాదు, పాడించే అవకాశం కూడా కలిగింది - 'కళ్లు' చిత్రంలో. "తెల్లారింది లేవండోయ్" అనేపాట ఆయనపాడి వినిపించాక ఆయనచేతనే సినిమాలో పాడించాలనిపించింది. నిజానికి ఆ పల్లవి ట్యూన్‌కూడా ఆయనదే. వెన్నెలకంటికూడా నాకు మంచి పాటలు రాశాడు. వీళ్లందరికీ నా అభిరుచి తెలుసుకాబట్టి నాకు కావలసినవి అడగకుండానే రాసిచ్చారు.


నేను ఒక ట్యూన్ ఇచ్చిన తర్వాత ఒక లఘువో, దీర్ఘాక్షరమో మార్చవలసివస్తే, మంచిమాట ఉందనుకోండి, నేను నా ట్యూన్‌నే మార్చేవాణ్ణి. రచయితచేత పాట మార్పించడం నాకు ఇష్టం ఉండదు. ఎందుకంటే పాటకు మాటే ముఖ్యమని నమ్మేవాడిని నేను. పాట పదిమంది నోళ్లలోకి వెళ్లాలంటే మాటే ప్రధానం.

కొందరు నిర్మాతలు, దర్శకులు అంటుంటారు - ఇది అందరూ పాడుకోలేరండీ - అని. అందరూ ఎప్పుడూ పాడుకోలేరు. అందరూ గాయకులు కారు. వాళ్ల ఇష్టం వచ్చినట్టు పాడుకుంటారు. అందుకు మాటే ఊతం. న్యాయంగా సినిమాకు సంబంధించినంత వరకు మాటేముఖ్యం. తర్వాతే పాట.

సినిమాలో కీలకమైన రీరికార్డింగ్ ఎలా చేసేవారు?

నిజానికి నాకు సినిమాలో పాటచెయ్యడంకంటే రీ రికార్డింగ్ ప్రక్రియ అంటేనే ఎక్కువ ఇష్టం. ఇందులో లిరిక్ ప్రసక్తిలేదు. మనకు కావలసిన వాద్యాన్ని ఇష్టానుసారం ఉపయోగించుకోవచ్చు. పూర్తిస్వేచ్ఛ ఉంటుంది. రీరికార్డింగ్ అనేది దృశ్యాన్ని సమున్నత శిఖరాలకు తీసుకువెడుతుంది. సైలెన్స్ కూడా ముఖ్య భూమిక పోషిస్తుందని చెప్పుకోవాలి. సినిమాల్లో సన్నివేశం చెడిపోయేది నేపథ్య సంగీతంవల్లే. టైటిల్స్ నుంచి 'శుభం' వరకు మ్యూజిక్ గుప్పించాలనే దర్శకులూ ఉన్నారు. ఎక్కడ సంగీతం కావాలో, ఎక్కడ అక్కర్లేదో దర్శకుడు, సంగీత దర్శకుడు కూర్చుని నిర్ణయించడాన్ని హాలీవుడ్‌లో స్పాటింగ్ అంటారు.

నేను ఒక ట్యూన్ ఇచ్చిన తర్వాత ఒక లఘువో, దీర్ఘాక్షరమో మార్చవలసివస్తే, మంచిమాట ఉందనుకోండి, నేను నా ట్యూన్‌నే మార్చేవాణ్ణి. రచయితచేత పాట మార్పించడం నాకు ఇష్టం ఉండదు. ఎందుకంటే పాటకు మాటే ముఖ్యమని నమ్మేవాడిని నేను. పాట ప దిమంది నోళ్లలోకి వెళ్లాలంటే మాటే ప్రధానం.



నామటుకు నేను ఒకసారి సినిమా అంతా చూసింతర్వాతనే నాకు కావలసిన నేపథ్య సంగీతాన్ని స్వరపరచుకోవడం అలవాటు. 'మనవూరి పాండవులు' హిందీవెర్షన్ 'హమ్ పాంచ్'కు రీ రికార్డింగ్ బాధ్యతను బాపుగారు నాకు అప్పగించారు. ఆ చిత్రానికి నేను కూర్చిన నేపథ్యసంగీతం రాజ్‌కపూర్ వంటి ప్రముఖుల ప్రశంసలు పొందడం నాకు గర్వకారణంగా భావించాను. అలాగే 'మయూరి' హిందీ వెర్షన్‌కు కూడా రీరికార్డింగ్ నేనే చేశాను. 'కళ్ళు' సినిమాకు కూడా దర్శకుడు రఘు నాకు చాలా స్వేచ్ఛ ఇచ్చాడు పాటల్లోను, రీరికార్డింగ్‌లోను.

నా సినిమాలకు నేనే దగ్గరుండి రికార్డు చేసుకునేవాడిని. టెక్నికల్‌గా కూడా ఆసక్తి ఉన్నవాణ్ణి కావడంతోమిక్సింగ్, సాంగ్ మిక్స్ డౌన్ రీరికార్డింగ్ మిక్సింగ్, ఇవన్నీ నేనే చేసుకునేవాణ్ణి. ఇక్కడ నేను సంపాదించిన పరిజ్ఞానం నాకు స్టూడియో నిర్మాణంలో ఉపయోగపడింది.

మీకు స్ఫూర్తినిచ్చిన సంగీత దర్శకుల గురించిచెప్పండి.

నన్ను పూర్తిగా ఇన్‌స్పైర్ చేసిన సంగీత దర్శకులు ఆర్.డి. బర్మన్. బహుముఖ ప్రతిభాశాలి. అతడి ప్రతిభను పూర్తిగా వినియోగించుకోలేదనే చెప్పాలి. వాద్యగోష్ఠి పాటలో మాటను మింగెయ్యకుండా ఎంత మోతాదులో ఉండాలి అన్నది అతడికి తెలుసు. సందర్భశుద్ధిగల సంగీతానికి ప్రాముఖ్యం ఇచ్చాడు. అంతేకాదు, కాలంతో పాటు మారాడు. నౌషాద్, O.P. నయ్యర్ లాంటివాళ్లు తమ బాణీని ఎన్నడూ మార్చుకోలేదు. కాని బర్మన్ మాత్రం తన కాలంకంటే ముందే ప్రయోగాలు చేశాడు. అలాగే ఇళయరాజా. అతడు సంగీతం కూర్చిన కొన్నిపాటలు వింటుంటే "అసలిది ఎలా సాధ్యం?" ' అనిపించక మానదు. అతి సాధారణమైన పాట అతడు స్వరపరిస్తే అద్భుతంగా మారిపోతుంది. బైటికి ఒక్కముక్క పాడకపోయినా లోపలే కంపోజింగ్ చేయగల ప్రతిభ అతనిది. ఒక కొత్తశైలిని ప్రవేశపెట్టాడు. శ్రావ్యత చెడకుండా తగిన మోతాదులో పాశ్చాత్య సంగీతాన్ని వాడుకున్న మేధావి.

ఇంకా శాస్త్రీయసంగీతం నేర్చుకోకుండానే అద్భుతమైన శాస్త్రీయ బాణీలు కూర్చిన మదన్‌మోహన్, ఒ.పి. నయ్యర్, సి. రామచంద్ర, శంకర్‌జైకిషన్, ఎస్.డి. బర్మన్, సలీల్‌చౌదరి, రోషన్ - వీళ్ళంతా గాయకులకు అభిమాన సంగీత దర్శకులు. ఓ.పి. నయ్యర్ చేసిన నేపథ్యసంగీతం వినడంకోసం నేను నెల్లూరులో ఒక సినిమా ప్రతిరోజూ ప్రతి ఆటా చూశాను! అదంతా ఒక స్వర్ణయుగం!

ఆరోజుల్లో పాటవింటే ఇది పెండ్యాల చేశారనో, రాజేశ్వరరావు చేశారనో, ఘంటసాల చేశారనో చెప్పగలిగేవాళ్లం. వాళ్లల్లో ఎవరి ప్రత్యేక ముద్ర వారిది. అలాగే ఎమ్.ఎస్. విశ్వనాథన్ చేసిన పాటలు వింటుంటే ఇవాళ మనం కొత్తగా చేయగలిగిందేమీ లేదు అనిపిస్తుంది. అన్ని ప్రయోగాలూ చేసేశాడాయన ఆనాడే. ఇక సినిమాకు మ్యూజిక్ ఏది, ఎంత కావాలన్న విషయం పూర్తిగా అవగాహన చేసుకున్న వ్యక్తి కె.వి. మహదేవన్. మరొకరు లేరు. "పాటకు పల్లవి ముఖ్యంరా! బ్యాగ్రౌండ్ స్కోరు అనేది కేవలం మీరు ఊపిరి పీల్చుకోవడానికి చిన్న గ్యాప్, అంతే!' ' అనేవాడాయన. పెండ్యాల నాగేశ్వరరావుగారు ట్రాక్ తీయగా నేను చూడలేదు. కనీసం 15, 16 టేకులు తీయందే ఆయనకు తృప్తిగా ఉండేది కాదు. అన్నిట్లో బాగున్నవి తీసి ఎడిట్ చేసుకునేవాడు. ఆయన గాయకులకు పాట నేర్పించే పద్ధతికూడా ప్రత్యేకంగా ఉండేది. ఇక రాజేశ్వరరావుగారికి నచ్చేలా పాడటం చాలా కష్టం. ఆయన బాణీలు కూడా టిపికల్ గా ఉండేవి. గాయకులకు పూర్తిస్వేచ్ఛ ఇచ్చేవారు. "నీ గొంతులో సంగతులు బాగా పలుకుతాయి. ఫర్వాలేదు, సంగతులు వెయ్యి!" అంటూ ప్రోత్సహించేవారు.

ఇవాళ మీరు ఎవరిదన్నా మ్యూజిక్ విని అది ఎవరు చేశారో చెప్పగలరా? ఇవాళ ఉన్నది మ్యూజిక్ డైరెక్టర్ కాదు, మ్యూజిక్ ఎడిటర్. అక్కడ కొంత, ఇక్కడ కొంత తీసుకొని జాయిన్ చేసేవాళ్లే.

అంటే మునుపటిలా ప్రతిభావంతులెవరూ లేరంటారా?

నిజానికి ఇప్పుడు సంగీత దర్శకుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఎంతోప్రతిభ ఉన్నా, వాళ్ల విద్వత్తును ప్రదర్శించే అవకాశాలు లేవు. అడుగడుగునా ఆంక్షలే. ప్రతివాళ్లూ మ్యూజిక్ డైరెక్టర్ కి సలహా చెప్పేవాళ్లే. చిత్ర దర్శకుడు సలహాచెప్పడంలో అర్థం ఉంది. కాని ఎంతవరకు సలహాచెప్పాలో అంతవరకే చెప్పి, ఆ డిపార్ట్‌మెంట్ తెలిసినవాళ్లకు వదిలేస్తే, వాళ్లు అద్భుతాలు చేయగలరు. రెహమాన్ అలాచేశాడు, అదేమాదిరి చెయ్యండని, ఫారిన్‌నుంచి డిస్కులు తెచ్చి ఇలా కావాలని అడగడంతో సంగీత దర్శకుల చేతులకు సంకెళ్ళు వేసినట్లవుతోంది. పాతరోజుల్లో సంగీత దర్శకుడికి ఉన్న గౌరవం ఈనాడు లేదు. ఆ రోజుల్లో వాళ్లకు ఓ అథారిటీ ఉండేది. సన్నివేశం చెప్పి, వాళ్లిచ్చిన ట్యూన్ తీసుకునేవాళ్లు. ఈనాటి సంగీత దర్శకులు ఏవిధంగానూ పాతవారికి తీసిపోరు. వాళ్లకు స్వేచ్ఛనిస్తే వాళ్ల సత్తా తెలుస్తుంది. ఉదాహరణకు కీరవాణి, కోటి లాంటి సంగీత దర్శకులంటే నాకు చాలా గౌరవం. కీరవాణి ఇంకా తెలుగుదనం పోని పాటలను మాట, మాధుర్యం చెడకుండా వినిపిస్తున్నాడు.

ఇంకా ఎలాంటి సంగీతాన్ని మీనుంచి ఆశించవచ్చు?

సంగీత దర్శకుడిగా నేను పూర్తి స్వేచ్ఛ కోరుకుంటాను. పూర్తిగా ఎలక్ట్రానిక్స్‌పై ఆధారపడి సంగీతం చెయ్యడం నాకు ఇష్టంలేదు. నాకు లైవ్ ఆర్కెస్ట్రా, గాయకులు అంతా కలిసి రికార్డు చేద్దామని ఉంటుంది. ఎలక్ట్రానిక్‌గా ఫీడ్ చేసి, దానికి ఇన్‌స్ట్రుమెంట్స్ చేస్తే క్వాలిటీ బాగా వస్తుందేమోకాని, నాకది సరిపడదు. పాశ్చాత్య సంగీతంలో నాకు పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఆ తరహా బాణీలు నాకంత ఇష్టంలేదు. నాకు మాట వినిపిస్తూ, హాయిగా పాడుకునే పాట కావాలి. అలాంటివి చేసే అవకాశం ఉంటేనే సంగీతం చేస్తాను. ఏమోనేను బేసిక్ రికార్డింగ్స్‌లోకి వెళ్లి పోతానేమో గజల్స్, భక్తిగీతాలు, ఇలాంటివి, ఇంతవరకు రానివి ఏమన్నా చెయ్యాలని ఉంది. అక్కడ నన్నెవరూ రిస్ట్రిక్ట్ చేసేవాళ్లుండరు. నా సొంత కంపెనీయే పెట్టి ఇలాంటివి చేస్తానేమో! టెలివిజన్‌కు కూడా చెయ్యవచ్చు.

ఈ 50 ఏళ్ల జీవితంలో 32 సంవత్సరాలు గాయకుడిగా పనిచేశాను. నాకెరీర్‌లో బెస్ట్ పార్ట్ 'పాడుతా తీయగా', ఇందులో కొందరు మహానుభావుల గురించి చెప్పేందుకు వాళ్ల పాటలు నేర్చుకోవడం, వాళ్లగురించి తెలుసుకోవడం చాలా గొప్ప అనుభవం. నేను ఎంజాయ్ చెయ్యని పని ఏదీ చెయ్యలేదు జీవితంలో. ఎన్నాళ్లు పాడతానో తెలీదు. ప్రతిభగల కొత్తగాయకులు చాలామంది వస్తున్నారు. టాలెంట్‌కి ఎప్పుడూ కొరతలేదు. ఆనాడు ఘంటసాల లేకపోతే ఎలా అనుకున్నారు. రేపు బాలూ లేకపోతే ఎలా అనుకోవచ్చు. కాని, సృష్టి ఆగదు. ఉన్న ప్రతిభను వెలికితీయాలి. ఎవరో మహానుభావుడు రాకపోడు. మళ్లీ జన్మంటూ ఉంటే నేను ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంగానే జన్మించాలని కోరుకుంటున్నాను.

ఇంటర్వ్యూ : ఎం.వి.ఎస్ ప్రసాద్

అభివృద్ధిపథంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ
ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు కేంద్రంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పని చేయుచున్నది. ఈ సంస్థ 1979 లో ఏర్పాటు చేసి గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలుపర్చుతూ ఆర్థిక, సాంఘిక, సామాజిక రంగాలలో పెను మార్పులు తీసుకుని రావడంలో ఈ సంస్థ గణనీయమైన కృషి సల్పుతూ గిరిజనులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందజేస్తున్నది.

వివిధ పథకాల ద్వారా ఖర్చు చేసిన వివరములను ఈ క్రింద చూపనైనది

(1) వ్యవసాయ కార్యక్రమాలు

ఈ పథకం క్రింద రూ. 52.206 లక్షలు ఖర్చు చేసి (130) యూనిట్ల ద్వారా (16,913) గిరిజన రైతులకు లాభము చేకూర్చనైనది. అట్టి వివరములు ఈ క్రింద చూపనైనది.

విత్తన సరఫరా :— ఖరీఫ్ 1998 కాలము నందు ఈ క్రింద చూపబడిన సంకర జాతి మరియు అధిక దిగుబడినిచ్చు వంగడముల విత్తనములు 50 శాతం రాయితీపై గిరిజన రైతులకు పంపిణీ చేయనైనది.

(1) వరి (ఎర్ర మల్లెలు) —100 క్వింటాళ్ళు.
(2) జొన్న సి. ఎస్. హెచ్. —9 —300 క్వింటాళ్ళు.
(3) సోయా చిక్కుడు జా. ఎస్. 335 —1,800 క్వింటాళ్ళు.
(4) కంది ఇ. సి. పి. ఎల్.. 87 —50 క్వింటాళ్ళు.
(5) మినుములు టి 9 —40 క్వింటాళ్ళు.
(6) పెసర్లు ఎం. ఎల్. 267.20 క్వింటాళ్ళు.
(7) ప్రత్తి ఎల్. ఆర్. ఏ. —20 క్వింటాళ్ళు.

అట్లాగే రబీ కాలమునందు కూడా విత్తనములు 50 శాతం రాయితీపై గిరిజన రైతులకు పంపిణీ చేయనైనది. ఇందులో —

(1) గోధుమ (సోనాలిక) 100 క్వింటాళ్ళు
(2) శనగ —ఇ. సి. సి. ఐ. —2 (50) క్వింటాళ్ళు.
(3) ఆవాలు పూస బోల్డ్—50 కిలోలు;
(4) మొక్క జొన్న పో. ఏ. గో. —(12) క్విటాళ్ళు.

స్ప్రింకర్ల సెట్ల పంపిణీ : ఇందులో 90 శాతం రాయితీపై ఎస్. టి. రైతులకు (21) స్ప్రింకర్లను పంపిణీ చేయనైనది. (23) స్ప్రింకర్లను పి. టి. జి. రైతులకు వంద శాతం రాయితీపై పంపిణీ చేయబడినవి. వీరు ఏమియును కట్టవలసిలేదు. కానీ ఎస్. టి. రైతులు మాత్రం ఒక్కొక్కరు రూ॥ 2,358 లు కట్టవలసి యున్నది. రూ. 20,000/— లు సబ్సిడీ క్రింద ఇవ్వనైనది.

పవర్ స్ప్రేయర్ల పంపిణీ : ఈ సంవత్సరం (200) పవర్ స్ప్రేయర్లు 50 శాతం రాయితీపై పంపిణీ చేయబడుచున్నది. ఇప్పటి వరకూ (34) పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేయనైనది. (ఒక పవరు స్ప్రేయరు ధర రూ॥ 4,044 లు.

చేతి స్ప్రేయర్లు : ఈ సంవత్సరం పి. టి. జి. కొలాం రైతులకు (100) స్ప్రేయర్లు వంద శాతం రాయితీపై పంపిణీ చేయబడుచున్నవి. (ఒక్కొక్క చేతి స్ప్రేయరు ధర రూ. 850 లు చొప్పున.)

వ్యవసాయ పనిముట్లు : పి. టి. జి. కొలాం రైతులకు వంద శాతం రాయితీపై ఇనుప నాగళ్ళు ఉట్నూరు, నార్నూరు, ఇంద్రవెల్లి, జైనూరు, సిర్పూరు (యు) మండలాలలో పంపిణీ చేయనైనది. (ఒక్కొక్క ఇనుప నాగలి ధర రూ. 850 లు చొప్పున.)

(2) చిన్న నీటి పారుదల పథకం :—

(1) **గ్రౌండు వాటర్ :** ఈ పథకం క్రింద రూ. 18.990 లక్షలు ఖర్చు చేసి (71) యూనిట్ల ద్వారా (71) మంది గిరిజనులకు లాభం చేకూర్చనైనది.
(2) **విద్యుత్తు మోటార్లు :—** ఈ పథకం క్రింద రూ. 28.112 లక్షలు ఖర్చు చేసి (146) యూనిట్ల ద్వారా (146) గిరిజన రైతులకు విద్యుత్తు మోటార్లు సరఫరా చేయబడినవి.
(3) **పండ్ల తోటల పెంపకము :** ఈ పథకం క్రింద రూ. 12.432 లక్షలు ఖర్చు చేసి (615) గిరిజన రైతులు పండ్ల తోటలు వేసుకొనుటయందు లాభం చేకూర్చనైనది.
(4) **పశు సంవర్ధకము :—** ఈ పథకం క్రింద రూ. 9.542 లక్షలు ఖర్చు చేసి (174) యూనిట్ల ద్వారా (230) గిరిజన లబ్ధిదార్లకు లాభం చేకూర్చనైనది.
(5) **చేపల పెంపకము :—** ఈ పథకం క్రింద రూ. 4.445 లక్షలు నవంబరు, 1998 వరకూ ఖర్చు చేసి (80) యూనిట్ల ద్వారా (620) గిరిజనులు లబ్ధి పొందారు.
(6) **ఐ. ఎస్. బి. సెక్టారు (వ్యాపారము) :—** ఈ పథకం క్రింద రూ. 11.825 లక్షలు ఖర్చు చేసి (178) యూనిట్ల ద్వారా (179) గిరిజనులు లబ్ధిపొందారు.
(7) **ప్రీ ఎగ్జామినేషన్ శిక్షణా కేంద్రం :—** ఈ పథకం క్రింద రూ. 6.703 లక్షలు ఖర్చు చేసి (803) గిరిజన విద్యార్థులకు వివిధ కోర్సులలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనైనది.

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ఈ క్రింద తెలుపబడిన పథకములను 1998—99 సంవత్సరములో గిరిజనుల సౌకర్యార్థం చేపట్టబడుచున్నవి.

(1) త్రాగే నీళ్ళ సరఫరా :—

ఈ పథకం క్రింద 1998—99 లో రూ. 147.60 లక్షలు విడుదల చేయనైనది. ఇందులో రూ. 98.50 లక్షలతో (33) పథకములకు అంచనా వేయగా (97) అతిసార (జి. ఇ.) కేసులు (రాష్ట్ర ముఖ్యమంత్రి గారి హామీ) పథకానికి రూ. 45.33 లక్షలు అంచనా వేసి మరియు (115) స్పాంట్ సోర్స్‌లను తీసుకోనైనది. ఇందులో (12) పథకములు (32) అతిసార (జి. ఇ.) కేసులు మరియు (81) స్పాండ్ సోర్సులుపూర్తి చేయనైనది. మిగతా బ్యాలెన్సు పనులన్నియూ ప్రోగ్రెస్‌లో ఉన్నవి.

(2) ఆశ్రమ పాఠశాలల భవనముల నిర్మాణం :—

(1) ఈ ఆర్థిక సంవత్సరం 1998—99 లో (3) ఆశ్రమ పాఠశాలల భవన నిర్మాణముల క్రింద అంచనా ఖరీదు రూ. 105.90 లక్షలు సి. ఎస్. ఎస్. గ్రాంట్ క్రింద మంజూరీ చేయనైనది. ఆ పాఠశాలలూ ఉట్నూరు మండలంలోని లక్కెట్టిపేట గ్రామమునందు (2) బెజ్జూరు మండలంలోని సోమిని గ్రామమునందు (3) ఆదిలాబాద్ మండలంలోని తెరిపోన్‌గూడా గ్రామమునందు, వీటి యొక్క పనులన్నియూ, టెండరు స్థాయిలో ఉన్నది. ఇవి కాకుండా కెరామెరి యందు 'ఒక ఒకేషనల్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్' కూడా మంజూరు అయినది. దీని యొక్క పనులు ప్రారంభించబడి ఫౌండేషన్ స్థాయిలో ఉన్నది.

(3) **బి. టి. రోడ్స్ :** గత సంవత్సరం 1997—98 లో రూ. 100.00 లక్షల అంచనాలతో (11) బి. టి. రోడ్ల పనులను చేపట్టనైనది. అట్టి పనులన్నియూ ప్రోగ్రెస్‌లో ఉన్నవి. ఆ రోడ్లన్నియూ మార్చి, 1999 అంతం వరకూ పూర్తి చేయబడును.

ఈ సంవత్సరం 1998—99 లో ప్రతిపాదించిన రూ. వంద లక్షలు గల బి. టి. రోడ్ల పనులన్నియూ ప్రోగ్రెస్‌లో ఉన్నవి.

COLLECTOR & CHAIRMAN,
I. T. D. A. UTNOOR, ADILABAD.(DIST)


తెలుగుచలన
చిత్ర 'ప్రభ'
యావత్ సినీ జగత్‌కు
వెలుగునివ్వాలని
కోరుకుంటూ...
రోజా

తొలి తారా త్రయో

బొమ్మకంటి సుబ్బారావు


తెలుగు సినీ హీరోయిన్‌లకు వరవడి దిద్దిన ముగ్గురు తొలితరం హీరోయిన్‌లు - సురభి కమలాబాయి, కన్నాంబ, కాంచనమాల గురించిన విశేషాలు...

తొలి టాకీ చిత్రనాయిక

1931వ సంవత్సరం వరకూ ఆంధ్రప్రేక్షకులు మూకీ చిత్రాలు తప్ప టాకీ చిత్రాలు చూసి ఎరగరు. 1931లో హెచ్.ఎమ్.రెడ్డిగారు టాకీ చిత్రాన్ని తీయాలనుకున్నారు. ఆ చిత్రంలో నటీనటులకోసం అన్వేషణ ప్రారంభించారు. ఆయన తన చిత్రంకోసం ఎన్నుకున్న నాయిక పేరు సురభి కమలాబాయి! 'సురభి' అనేది కమలాబాయి ఇంటిపేరు కాదు. ఆమె నటించే నాటకాల కంపెనీపేరు. సురభి కంపెనీ అనేది ఆరోజుల్లో పెద్దపేరున్న నాటక సంస్థ. ఆ సంస్థలో నటించేవాళ్లు, పనిచేసేవాళ్ళు, వాద్యగాళ్ళు అందరూ ఒకే కుటుంబంలోనివారే!

మూడు సంవత్సరాల ముచ్చటగొలిపే పసిపిల్లల దగ్గర్నించి పళ్ళూడిన ముదుసలుల వరకూ అందరూ ఏదో పాత్ర వేస్తూనే ఉండేవారు. ఎక్కడైనా నాటక ప్రదర్శన ఇవ్వాల్సివస్తే అంతా ఓ పెళ్ళికి తరలివెళ్ళినట్లు వెళ్ళేవారు. ఇక్కడ ఇంకోవిషయం ఏమిటంటే సురభి కంపెనీ స్త్రీపాత్రలను స్త్రీలచేతనే ధరింపచేసిన మొదటి సంస్థ అవుతుంది మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు.

> **ఓసారి కలకత్తాలో కీచకవధ షూటింగ్ జరుగుతోంది! ఏదోపనిమీద స్టూడియోకి వచ్చిన సైగల్ ఆ సినిమా షూటింగ్ చూస్తూవుండిపోయాడు. కీచకుడ్ని దుయ్యబడుతూ ఆ సీన్‌లో కమలాబాయి ప్రదర్శించిన అద్భుత నటనకు సైగల్ ముగ్ధుడై ఆమెను అభినందించి మరీవెళ్ళాడు.**



కమలాబాయి తల్లిదండ్రులు మంచి నటీనటులు. 1931 మొదటి టాకీ చిత్రం భక్త ప్రహ్లాదలో సురభి కమలాబాయి లీలావతి పాత్ర ధరించింది. ఇది అటు కమలాబాయికి, ఇటు ఆంధ్రాప్రజలకు కూడా మొట్టమొదటి శబ్దచిత్రమవుతుంది. ఆ సినిమా విజయవంతం కావడంతో కమలాబాయి సినిమా రంగంలో స్థిరపడిపోయింది.

కమలాబాయి జీవితంలో మరపురాని సంఘటన ఏమిటంటే ఆమె స్టేజీమీదే జన్మించింది. కమలాబాయి తల్లి వెంకూబాయి నిండు గర్భవతి! అమె స్టేజీమీద నటించే పాత్రకూడా నిండు గర్భవతి పాత్రకావడం యాదృచ్ఛికంగా జరిగింది. ఒక శోకమయగీతం పాడుతుండగా ఆమెకు నొప్పులు రావడం, తెరదించడం, ఆమె బిడ్డను ప్రసవించడం అంతా ఏకకాలంలో జరిగిపోయాయి.


ఈ విషయాన్ని ప్రేక్షకులకు చెప్పినా వారు ఏమాత్రం స్పందించక నాటకం చూస్తున్న మూడ్‌లోనే ఉండిపోయారు. రంగస్థలంమీదనుంచి ఆ బిడ్డను చూపడంతో ప్రేక్షకులు ఆశ్చర్యానందాలతో స్టేజిపై డబ్బులు వెదజల్లారు, పుట్టిన బిడ్డకు తమ ఆశీస్సులు అందించారు. సురభి కమలాబాయి రెండవ చిత్రం శకుంతల. అందులో దుష్యంతుడుగా యడవల్లి సూర్యనారాయణ. ఆ చిత్రంకూడా విజయవంతంగా ఆడింది. ఆరోజుల్లో ప్రతిఒక్క సినిమా విజయవంతంగా ఆడిందనే చెప్పాలి. శకుంతల సినిమా తర్వాత కమలాబాయి పాదుకాపట్టాభిషేకం, తుకారాం, కీచకవధ ఆదిగాగల 140 చిత్రాలవరకూ నటించింది.

ఓసారి కలకత్తాలో కీచకవధ షూటింగ్ జరుగుతోంధి! ఏదోపనిమీద స్టూడియోకి వచ్చిన సైగల్ ఆ సినిమా షూటింగ్ చూస్తూవుండిపోయాడు. అది ద్రౌపది ఏడుస్తూ పాడుతూ కీచకుణ్ణి తిట్టే ఘట్టం. కీచకపాత్రలో యడవల్లి సూర్యనారాయణగారు, ద్రౌపదిగా కమలాబాయి నటిస్తున్నారు. శృతి చెడకుండా, రాగభంగం జరక్కుండా, అలాగే ఏడుపు ఆపకుండా, నటన దెబ్బతినకుండా కీచకుడ్ని దుయ్యబడుతూ ఆ సీన్‌లో కమలాబాయి

ప్రదర్శించిన అద్భుత నటనకు సైగల్ ముగ్ధుడై ఆమెను అభినందించి మరీవెళ్ళాడు.

ఇలాంటి మధురమైన ఘట్టాలు, సంగతులు సురభి కమలాబాయి జీవితంలో ఎన్నో జరిగాయి.

చక్కటి నిండైనరూపం, కమ్మని కంఠం, స్వచ్ఛమైన, స్పష్టమైన ఉచ్చారణ కలబోసిన అపురూప నటి సురభి కమలాబాయి 1971లో స్వర్గస్థురాలైంది.



నాటి గృహలక్ష్మి, చండిక, తల్లి ప్రేమ, సుమతి, పల్నాటి యుద్ధం, రాజమకుటం, తోడి కోడళ్ళు, మనోహర వంటి చిత్రాలలో కన్నాంబ నటనా ప్రతిభ జోహారులు అందుకుంది.
తెలుగు, తమిళ చలన చిత్ర రంగ నటీమణుల్లో ఆమె మహారాణిగానే రాణించింది.

మహానటి కన్నాంబ

"కృష్ణంభజరాధా" అనే తెలుగు రికార్డుతో ఆనాటి ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించి అలరించిన మహానటి కన్నాంబ. చారెడేసి కళ్ళు, చక్కని ముక్కు, స్ఫురద్రూపంతో అందర్నీ ఆకట్టుకున్న రూపం కన్నాంబది. రాజసం ఉట్టిపడే తల్లి పాత్రలు ధరించాలంటే కన్నాంబ తర్వాతే ఎవరైనా.

1935వ సంవత్సరంలో స్టార్ కంబైన్స్ వారు తీసిన "హరిశ్చంద్ర" చిత్రంలో చంద్రమతి పాత్రతో కన్నాంబ సినిమా ప్రేక్షకులకు పరిచయమైంది. తన తొలి చిత్రంతోనే అటు ప్రేక్షకులను, ఇటు చిత్ర నిర్మాణ సారథులను కన్నాంబ ఎంతగానో ఆకట్టుకున్నారు.

నాటి గృహలక్ష్మి, చండిక, తల్లి ప్రేమ, సుమతి, పల్నాటి యుద్ధం, రాజమకుటం, తోడి కోడళ్ళు, మనోహర వంటి చిత్రాలలో కన్నాంబ నటనా ప్రతిభ జోహారులు అందుకుంది. తెలుగు, తమిళ చలన చిత్ర రంగ నటీమణుల్లో ఆమె మహారాణిగానే రాణించింది. 1935 నుంచి 1964 వరకు మూడు దశాబ్దాల పాటు తెలుగు, తమిళ నిర్మాణ సంస్థలు, దర్శకుల చిత్రాల్లో ప్రధాన పాత్రలు పోషించిన కన్నాంబ ఓ మాతృమూర్తిగా సంభాషణలు చెబుతుంటే ప్రేక్షక హృదయాలు ఎంతగానో స్పందించేవి. అలాగే కళ్ళలో నిప్పులు చెరుగుతూ, ఉద్రేకంగా ఆమె డైలాగ్స్ చెబుతుంటే థియేటర్‌లోని ప్రేక్షకులు వీరావేశంతో వూగిపోయేవారు.


1941, ఆ ప్రాంతంలో శ్రీమతి కన్నాంబ తన భర్తగారైన కడారు నాగభూషణంగారితో కలిసి రాజరాజేశ్వరీ ఫిల్మ్ కంపెనీని స్థాపించారు. ఆ రోజుల్లో రాజ రాజేశ్వరీ ఫిల్మ్ కంపెనీలో నటించని నటీ నటులంటూ ఎవరూ లేరు. ఈ బేనర్ కింద ఆమె సుమారు పాతికా, ముప్ఫయి సినిమాలు తీశారు.

కన్నాంబ 1912లో కడపలో జన్మించి, ఏలూరులో పెరిగి, విజయవాడతో అనుబంధం పెనవేసుకుని మద్రాసులో 1964వ సంవత్సరంలో కన్నుమూశారు.

అందాలరాశి కాంచనమాల!

"అందానికి కాంచనమాల" అనే వాళ్ళు ఆరోజుల్లో. హీరోయిన్‌కి గ్లామర్ తెచ్చిన తొలి నటీమణి కాంచనమాల! తన 17వ ఏట కుమారి చిత్తజల్లు కాంచనమాల కలకత్తాలో చిత్తజల్లు పుల్లయ్యగారి శ్రీ కృష్ణ తులాభారంలో (1935)లో చెలికత్తె వేషం వేశారు. ఆ తర్వాత విప్రనారాయణ, మాలపిల్ల, గృహలక్ష్మి, వందేమాతరం, మళ్ళీ పెళ్ళి, బాలనాగమ్మ మొదలైన సినిమాల్లో నాయిక పాత్రలు వేసింది. ఆ రోజుల్లో కాలెండర్ల మీద కూడా కాంచనమాల ఫోటో ప్రింట్ చేసేవారు. ఫిలిమ్ ల్యాండ్ డ్రీమ్ గర్ల్‌గా, ఆంధ్రా గ్రెటాగార్బోగా ఆమె కొనియాడబడింది. ఫిలిమ్ ఇండస్ట్రీలో స్టార్ క్రేజ్ అనేది ఈమెతోనే ప్రారంభమైంది. ఓ నిర్మాత ఈమె బెదిరింపును రహస్యంగా రికార్డు చేసి హెచ్చరించడంతో ఈమె వెండితెర భవిష్యత్తుకు తెర పడింది. దురదృష్టవశాత్తు మతి స్థిమితం పోగొట్టుకుని, అనారోగ్యం పాలై కనుమూసింది. ■

ఆ రోజుల్లో కాలెండర్ల మీద కూడా కాంచనమాల ఫోటో ప్రింట్ చేసేవారు. ఫిలిమ్ ల్యాండ్ డ్రీమ్ గర్ల్‌గా, ఆంధ్ర గ్రెటాగార్బోగా ఆమె ప్రశంసలందుకుంది. ఫిలిమ్ ఇండస్ట్రీలో స్టార్ క్రేజ్ అనేది ఈమెతోనే ప్రారంభమైంది.





సినిమా పుట్టిళ్ళు

> మొదట్లో కలకత్తాలో మన సినిమాల నిర్మాణం ఎక్కువగా జరిగేదని చెబుతారు. అక్కడ ఫిలిం స్టూడియోలు అందుబాటులో వుండేవి. క్రమంగా సేలం, బొంబాయి నగరాలతోపాటు మిగతాచోట్లకూడా స్టూడియోల నిర్మాణం ప్రారంభమైంది. దక్షిణాది రాష్ట్రాలకు మద్రాసు కేంద్రంగా వుండేది.

భగీరథ

సినిమా ప్రారంభమై శతాబ్దం పూర్తయిపోయింది. తెరపై బొమ్మలు కదలడం, మాట్లాడటం, పాటలు పాడటం, ఫైట్స్ చేయడం ఆదిలో విచిత్రంగా అన్పించేది. ఆ ప్రక్రియను అప్పట్లో అబ్బురంగా చూసేవారు.

మూకీ యుగం అంతరించి టాకీ ప్రారంభమైన తరువాత సినిమా గణనీయమైన మార్పుల్ని సంతరించుకుంది. భారతదేశంలో సినిమాకు పితామహుడుగా దాదా సాహెబ్ ఫాల్కేను పేర్కొంటున్నాము. అలాగే తెలుగు సినిమాకు ఆద్యుడు రఘుపతి వెంకయ్యనాయుడు.

మద్రాసు కేంద్రంగా వెంకయ్య కొన్నిచిత్రాలను తెప్పించి ప్రదర్శించేవారు. ప్రదర్శకుడుగా ప్రారంభమైన ఆయన జీవితం ఆ తరువాత నిర్మాతగా మారిపోయింది. చిన్న చిత్రాలను నిర్మించి ప్రదర్శించడం ప్రారంభించారు.

సినిమా నిర్మాణానికి కావలసిన వసతులలో ముఖ్యంగా పేర్కొనతగినది కెమేరా, లైట్స్, ఫిలిం, ఫిలిం స్టూడియో. ఇందులో కెమేరా, లైట్స్, ఫిలిం విదేశాలనుంచి తెప్పించుకొనేవారు.

మొదట్లో కలకత్తాలో మన సినిమాల నిర్మాణం ఎక్కువగా జరిగేదని చెబుతారు. అక్కడ ఫిలిం స్టూడియో అందుబాటులో వుండేవి. క్రమంగా సేలం, బొంబాయి నగరాలతోపాటు మిగతాచోట్లకూడా స్టూడియోల నిర్మాణం ప్రారంభమైంది. దక్షిణాది రాష్ట్రాలకు మద్రాసు కేంద్రంగా వుండేది.

తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, ఒరియా భాషల చిత్రాలన్నీ ఇక్కడే నిర్మాణమయ్యేవి.

1931లో తెలుగు టాకీ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రిలో దుర్గా సినీటోన్, విశాఖపట్టణంలో మరో స్టూడియో, హైదరాబాదులో సదరన్ మూవీటోన్ స్టూడియో ప్రారంభమయ్యాయి. వీటిలోకొన్ని చిత్రాల నిర్మాణం కూడా జరిగింది. అయితే ఎక్కువకాలం

ఈ స్టూడియోలు పనిచేయలేదు.

1950 ప్రాంతంలో హైదరాబాదులో చిత్ర నిర్మాణానికి అనువైన వాతావరణం ఏర్పడిందని చెప్పాలి.

జమిందార్ రామకృష్ణప్రసాద్ అమీర్‌పేటలోని ఓ పురాతన భవనాన్ని కొని సారథీ స్టూడియో నిర్మాణం ప్రారంభించారు. 1956లో ఈ స్టూడియో పూర్తి అయ్యింది. ఇందులో నిర్మించిన తొలిచిత్రం 'మాయింటి మహాలక్ష్మి'. నవశక్తి గంగాధరరావు నిర్మాత, గుత్తా రామినీడు దర్శకుడు.

ఈ స్టూడియోలో మూడుఫ్లోర్లు, రికార్డింగ్ థియేటర్, బ్లాక్ అండ్ వైట్ లాబ్ వంటి సౌకర్యాలు వుండేవి. ఇక్కడ ఎన్నో చిత్రాల రికార్డింగ్‌కూడా జరిగింది.

ఆ తరువాత 1976లో అక్కినేని నాగేశ్వరరావు బంజారాహిల్స్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌ను ప్రారంభించారు. ఇందులో నాలుగుఫ్లోర్లు, లాన్స్, ప్రీవ్యూ థియేటర్‌తో అత్యంత ఆధునికంగా ఈ స్టూడియోను తీర్చిదిద్దారు అక్కినేని.

చార్మినార్ చౌరాస్తాలో ఎన్.టి.రామారావు 1968లో రామకృష్ణ సినీ స్టూడియోను ప్రారంభించారు. రెండు ఫ్లోర్లు, ప్రీవ్యూ థియేటర్‌తో నగరం నడిబొడ్డును ఈ స్టూడియో వుండేది.

1977లో బాదం రామస్వామి బంజారాహిల్స్‌లో రెండు ఫ్లోర్స్‌తో భాగ్యనగర్ స్టూడియోస్‌ను ప్రారంభించారు.

1983లో నిర్మాత నటుడు జి.కృష్ణ జూబ్లీహిల్స్‌లో పద్మాలయా స్టూడియోస్‌కు శ్రీకారం చుట్టారు. ఇందులో మూడు ఫ్లోర్లు వున్నాయి.

జూబ్లీహిల్స్‌లోనే నిర్మాత డి. రామనాయుడు 1986లో రామనాయుడు స్టూడియోను ప్రారంభించారు. ఇందులో ఒక ఫ్లోర్, ప్రీవ్యూ, డబ్బింగ్, రికార్డింగ్ థియేటర్లు వున్నాయి.

1983లో ఎల్.వి.ప్రసాద్ ప్రసాద్ లాబ్‌ను బంజారాహిల్స్‌లో ప్రారంభించారు.

1992లో కె.ఎస్.రామారావు మాదాపూర్‌లో సి.సి. ఫిలిం స్టూడియోస్‌ను ప్రారంభించారు.

తరువాత ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రి అయ్యాక తమ రామకృష్ణ సినీ స్టూడియోస్‌ను నాచారంకు తరలించారు. భాగ్యనగర్, సారథీ స్టూడియోలలో చిత్ర నిర్మాణం పూర్తిగా తగ్గిపోయింది. టీ.వీ. సీరియల్స్‌కే ఇవి పరిమితమయిపోయాయని చెప్పవచ్చు.

కె.ఎస్.రామారావు తమ సి.సి. స్టూడియోస్‌ను అమ్మివేశారు.

హైదరాబాదులో పూర్తి సౌకర్యాలతో వున్న సారథీ స్టూడియోస్‌లో ఎన్నో గొప్ప చిత్రాల నిర్మాణం జరిగిందని చెప్పవచ్చు.

అన్నపూర్ణ, నవశక్తి, సారథీ స్టూడియోస్, ప్రసాద్, జగపతి లాంటి సంస్థలు నిర్మించిన ఆణిముత్యాలలాంటి చిత్రాల నిర్మాణం ఇక్కడే జరిగింది. ఈ స్టూడియోలన్నీ ఒక ఎత్తు 1998లో ప్రారంభమైన రామోజీ ఫిలింసిటీ ఒక ఎత్తు. ఆంధ్రప్రదేశ్‌కే ఇది మణిమకుటంగా పేర్కొనవచ్చు. సినిమా నాలుగు గోడల మధ్య నుంచి జనంలోకి వచ్చినా ఇప్పటికీ స్టూడియోల అవసరం ఎంతైనా వుందని చెప్పవచ్చు.

ఒకప్పుడు డబ్బింగ్ ప్రక్రియ లేదు. అలాంటి స్థితిలో స్టూడియోలలోనే ఇళ్ళ సెట్స్‌ను వేసి బయట నుంచి ఎలాంటి శబ్దం రాకుండా చూసుకొని నటీనటుల గొంతులను రికార్డుచేసేవారు. ప్లేబ్యాక్‌కూడా నటీనటులే పాడుకొనేరోజులలో స్టూడియోల అవసరం ఎంతో వుండేది. ఇవ్వాళ సినిమా ప్రక్రియ ఎంతో అభివృద్ధి చెందింది. ఔట్ డోర్‌కు తగ్గట్టు ఫిలిం, కెమెరాలు, లైట్స్ అందుబాటులోకి వచ్చాయి. స్టూడియోస్‌లో తీసిన చిత్రాలకు కూడా డబ్బింగ్ చెబుతున్నారు. అలాగే గాయనీ గాయకులు ఆర్కెస్ట్రా అంతా ఒకేసారి వుండాల్సిన అవసరంలేదు. కంప్యూటర్‌లు రంగప్రవేశం చేశాక సంగీతానికి సంబంధించింది అంతా కంప్యూటర్‌లో ఫీడ్ చేస్తున్నారు. గాయనీ, గాయకుడు, బృంద గానాలు కూడా వేర్వేరుగా రికార్డుచేసి మిక్స్ చేస్తున్నారు.

ఆ రోజుల్లో బజార్లు, అడవులు, కొండలు, కోనలు, రైలు ప్రయాణాలు అన్నీకూడా కళా దర్శకుడు సెట్స్ వేసేవారు. స్టూడియోస్‌లో సెట్స్‌వేసి చేయడంవల్ల దానికి కరెక్టు లైటింగ్, ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం వుంటుంది. షూటింగ్ ప్రశాంతంగా జరుగుతుంది. ఎలాంటి అవరోధం వుండదు. అందుకే సినిమాకు స్టూడియో ఎంతో అనువైనదిగా వుండేది.

ఇటీవలి కాలంలో హీరోలకు ఇమేజ్ రావడంచేత ఔట్‌డోర్‌లో షూటింగ్ చేయలేని పరిస్థితి వస్తోంది. బయట రోడ్లమీద చెయ్యాలంటే జనంతో ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే చాలామంది హీరోలు స్టూడియోలలో షూటింగ్ చెయ్యడానికే ఇష్టపడుతున్నారు. ■

ఇటీవల కాలంలో హీరోలకు ఇమేజ్ రావడంచేత ఔట్‌డోర్‌లో షూటింగ్ చేయలేని పరిస్థితి వస్తోంది. బయట రోడ్లమీద చెయ్యాలంటే జనంతో ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే చాలామంది హీరోలు స్టూడియోలలో షూటింగ్ చెయ్యడానికే ఇష్టపడుతున్నారు.

హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సందర్భముగా

"మోహిని" సినిమా సినిమా ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న ఆంధ్రప్రభకు మా హృదయపూర్వక అభినందనలు.....

శ్వేత గ్రానైట్స్

రిజిష్టర్డు ఆఫీస్ : ఇ.నెం. 3-1-205, క్రిస్టియన్ కాలనీ, కరీంనగర్.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : డోర్ నెం. 7-1-614, మంకమ్మతోట, కరీంనగర్.

హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సందర్భముగా

"మోహిని" సినిమా సినిమా ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న ఆంధ్రప్రభకు మా హృదయపూర్వక అభినందనలు.....

శ్రీ శ్రీదేవి ఇండస్ట్రీస్

ప్యాడీ పారాబాయిల్డ్ యూనిట్

ఎఫ్.సి.ఐ.దగ్గర, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా.

ఫోన్ : S.T.D.: 08727 : Mill: 53777, 53588 Res : 53756(S.K.),54007.(Br.), 53312(Vk.)

హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సందర్భముగా "మోహిని" సినిమా సినిమా ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న ఆంధ్రప్రభకు మా హృదయపూర్వక అభినందనలు.....

నటరాజ్

థియేటర్ : ✆: 43384

హోటల్ & మెస్ ✆: 44266

లాడ్జ ✆: 40284



కె. శశికుమార్
ప్రొప్రయిటర్
✆: 40987(R)



శ్రీ నారా చంద్రబాబు నాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సందర్భముగా "మోహిని" సినిమా సినిమా ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న ఆంధ్రప్రభకు మా హృదయపూర్వక అభినందనలు.....




వీరగోని శ్రీనివాస గౌడ్
కన్వీనర్, టి.డి.పి. అడ్వకేట్ కమిటి

పడమటింటి సత్తయ్య కార్యదర్శి జిల్లా టి.డి.పి. వాణిజ్యసెల్	**కొండూరి అంజయ్య** అధ్యక్షులు పట్టణ టి.డి.పి.వాణిజ్యసెల్	**ఎలుగందల మునిందర్** తెలుగుదేశం కార్యవర్గ సభ్యులు
ఎలుగూరి మారుతి కోశాధికారి పట్టణ తెలుగుదేశం	**మంద ప్రకాశ్ ముదిరాజ్** తెలుగుదేశం కార్యవర్గ సభ్యులు	**ఎర్రోజు హాయిగ్రీవ చారి** తెలుగుదేశం నాయకులు

Neo Graphics, KNR.

ఆ డాక్టర్ బ్రాండ్ విలనీ ఇప్పుడు దొరకదు



- జి.యస్.ఎన్. శాస్త్రి

డా॥ గోవిందరాజుల వేంకట సుబ్బారావు గారిది గంభీరమైన విగ్రహం. స్ఫురద్రూపి, సంభాషణాచతురులు, మంచి వక్త. అంతకు మించి మహానటులు. ఛలోక్తులతో సభికుల్ని రంజింప చేసేవారు.

డాక్టరుగా, యాక్టరుగా, దర్జాగా మీసాలు దువ్వుకుంటూ- హుందాగా జీవితాన్ని గడిపారు. సుబ్బారావుగారితో మాటాడుతూంటే గంటలు నిమిషాలాగా దొరిపోయేవి. తమనాటక కళాభిలాషను గురించి ఒకసారి ముచ్చటిస్తూ సుబ్బారావుగారు తనమూడవ యేట బందరులో మొట్టమొదటగా చూసిన నాటకం 'సారంగధర' అని ఆ నాటకంలో సారంగధరుడు ఎర్ర చెంకీ దుస్తులు, చిత్రాంగి ఆకు పచ్చని బనారసు చీర కట్టినటు చెప్పారు. అప్పటినుంచే నాటకాలు చూడాలని, తనూ నటించాలనే కోరిక సుబ్బారావుగారికి కలిగింది. కాని విద్యార్థిదశలో ఆయన నాట్యకళోపాసన మొదలెట్టలేదని చెప్పవచ్చు. చదువు చెడిపోతుందని వాళ్ళ అమ్మగారు రెండు అణాలు కూడా యిచ్చేవారు కాదట- కాని అప్పుడప్పుడు వారి నాయనమ్మగారి వద్ద నుంచి బేడ (రెండు అణాలు) సంగ్రహించి నాటకాలకు పోతూ వుండేవారట. వారి నాయనమ్మగారి రుణం తీర్చుకోలేనిదని సుబ్బారావుగారు అనేవారు.

ఆ రోజులలోనే తోలు వేంకటాచలంగారు దావులూరి శేషాచలంగారు సెకండు కంపెనీలో ప్రధాన పాత్రలు పోషించేవారు. వారివద్ద నుంచి సుబ్బారావుగారు మొదట నేర్చిన రాగం 'శహన' ఆ తర్వాత 'ఆనందభైరవి', 'తోడి', 'భూపాల', 'సావేరి' మొదలైన 20 రాగాలు నేర్చుకున్నారు. తను కూడా నాటకాలకు పనికి వస్తాననే ఆశాబీజం సుబ్బారావుగారిలో మొలకెత్తింది. ఫిఫ్త్ ఫారం చదువుతుండగా తమ లెక్కల మాష్టారు గురుస్వామిగారు స్కూలు వార్షికోత్సవంలో మర్చంట్ ఆఫ్ వెనిస్ నాటకంలోని ఒక సీను సుబ్బారావుగారిచేత వేయించారు. ఆ తరువాత సంవత్సరంలో ఐదవజార్జి కిరీట ధారణ సందర్భంలో హ్యాండీ - ఆండి ఇంగ్లీషు నాటకంలో సుబ్బారావుగారి చేత ఆండి పాత్ర ధరింపజేశారు.


ఇంతవరకు తెలుగు నాటకాలలో సుబ్బారావుగారు వేలు పెట్టలేదు. ఎందుకంటే ఆ కాలంలో పద్యాలు, కీర్తనలు, రాగస్వరతాళ యుక్తంగా పాడలేనివారికి తెలుగునాటకాలలో ప్రవేశం లేదు. తమ గాత్రం పై స్థాయిలో అపస్వరం పలకడం, శాస్త్రీయ తాళాన్ని ధిక్కరించి స్వంత పోకడలు పోవడం వలన తమకు తెలుగు నాటకం 'అందని పండుగా' ఉండేదని సుబ్బారావుగారు 'నాటక రంగ స్మృతులు'లో వాసుకున్నారు. కాని వారి మేష్టారు డి.సి. కృష్ణయ్యగారు ప్రతాపరుద్రీయం నాటకంలో 'పేరిగాడి' సీను పిచ్చివాడి సీను, పిలల మర్రి సుందరరామయ్య, నరసింహారావు గారిచేత వేయించేవారు. కాని సుబ్బారావుగారికి మాత్రం వేషం యిచ్చేవారు కాదట. అప్పటినుంచే సుబ్బారావుగారికి 'ప్రతాపరుద్రీయం' నాటకం మీద గౌరవం ఏర్పడింది.

సుబ్బారావుగారు 'గయోపాఖ్యానం' నాటకంలో 'సాత్యకి' 'భీముడు' పాత్రలతో తెలుగు నాటకరంగ ప్రవేశం చేశారు. గయోపాఖ్యానం నాటకంలో భీముని పాత్రలో 'గంధగజేంద్రతుల్య' అనే పద్యాన్ని మహా గంభీరంగా చదివి 'నిజకరవాల విక్షేపమాత్ర' అనే వచనాన్ని చెప్తుతుంటే ప్రేక్షకులనుంచి కరతాళ ధ్వనులు మిన్నుముట్టేవి. ఆ తరువాత 'బొబ్బిలి యుద్ధం' నాటకం పిలల మర్రి సుందరరామయ్య పాపారాయుడు, కుటుంబ శాస్త్రి రంగారాయుడు, సుబ్బారావు హైదరుజంగ్ పాత్రను ధరించి ప్రదర్శించారు. తరువాత హైదర్ జంగ్ పాత్రను సుబ్బారావుగారి వద్ద నుంచి పెద్దిభొట చలపతిగారు సంగ్రహించారు. ఇక తమకు బొబ్బిలి నాటకంలో పాత్రలేదు.

ఒక సందర్భంలో నాటక ప్రదర్శనలకు రామ విలాస సభ సభ్యులు తోట వలూరు వెళ్ళారు. ఆ రోజు 'బొబ్బిలి యుద్ధం' నాటకం. 'బుస్సీ పాత్రధారి' బాబూరావు ఎగనామం పెట్టారు. ఆ నాటకానికి సుబ్బారావుగారు ప్రాంప్టరు. సభ ప్రొప్రైటరు భాగవతుల రాజగోపాలంగారు 'బుస్సీ పాత్ర'ను గురించి ఆందోళన పడుతున్నారు. ఎందుకయ్యా అంత ఆందోళన బాబూరావ్ రాకపోతే నాటకం ఆగుతుందా- వెధవ బుస్సీ పాత్ర నేను వేస్తానులే అని సుబ్బారావుగారు ఆ రోజు బుస్సీ పాత్ర ధరించారు. ఆ రోజునుంచీ బుస్సీ పాత్ర సుబ్బారావుగారి వెంట పడింది.

సాత్యకి, భీముడు, హైదరుజంగ్ పాత్రలతో

'బాల నాగమ్మ'లో మాయల మరాఠిగా 'పల్నాటి యుద్ధం' లో బ్రహ్మనాయుడుగా 'గుణసుందరికథ'లో రాజుగా, యింకా ధర్మాంగద', ముగ్గురు మరాఠీలు, మాయాలోకం, శాంతి, కన్యాశుల్కం మొదలైన అనేక చిత్రాలలో నటించి సుబ్బారావు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.



షావుకారులో చెంగయ్యగా...

సుబ్బారావుగారికి తెలుగు నాటక ప్రపంచంలో సుస్థిరమైన స్థానం ఏర్పడింది. మద్రాసులో వైద్య విద్యనభ్యసించి ఎల్.ఎమ్.పి. ప్యాసయ్యారు. Convocation రోజున తను 'సుబ్బిశెట్టి' పాత్ర ధరించి 'కంఠాభరణం' నాటకంలోని సీను ప్రదర్శించారు. తరువాత సంవత్సరం 'కన్యాశుల్కం' నాటకం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనంలో తాతాచారిగారు గిరీశం, సుబ్బారావుగారు సూత్రధారుడు, పాటిగరావు పంతులు, బంట్రోతు, కరటకశాస్త్రి, అసిరిగాడు మొత్తం ఐదు పాత్రలు ధరించారు. మరు సంవత్సరం ప్రతాపరుద్రీయం' నాటక ప్రదర్శన. సుబ్బారావుగారు 'పేరిగాడు పాత్రను' చదివి ప్రదర్శన రోజున 'యుగంధరుడు' పాత్ర ధరించారు. ఈ ప్రదర్శనకు ప్రతాపరుద్రీయ నాటకకర్త వేదం వేంకటరాయశాస్త్రిగారు హాజరయ్యారు. 'పిచ్చివాడి వేషంలో' సుబ్బారావుగారు రంగస్థలం మీదికి ఒక గంతు వేశేటప్పటికి పిలలంతా ఘొలుమన్నారుట. 'ఢిలీ సుల్తాన్-పట్టుకుపోతాన్' అనే వాక్యాన్ని పలికితే హాలు దద్దరిలిపోయిందట. నాటకాన్ని ఆసాంతం చూచి గ్రంథకర్త వేంకట రాయశాస్త్రిగారు సుబ్బారావుగారిని అభినందిస్తూ 'నా నాటకానికి సార్థకత తెచ్చావ్, ఇక యీ నాటకాన్ని నీ యిష్టం వచ్చినటు ఆడుకో' అని మనసారా దీవించారు. అప్పటినుంచి 'యుగంధర పాత్ర' సుబ్బారావు వెంటపడింది. కొన్ని వందల ప్రదర్శనలు యిచ్చారు. ఇదే నాటకాన్ని తెనాలి 'రామవిలాస సభ' వారు అనేక ప్రదర్శనలు యిచ్చారు.

ఇంతలో స్వర్గీయ గూడవలి రామబ్రహ్మంగారు తమ 'మాలపిల' సినిమాలో 'సుందరరామశాస్త్రి పాత్రకు సుబ్బారావుగారిని ఆహ్వానించారు. అయితే యీ వేషానికి మీసం తీసివేయవలసి వచ్చింది. అది సుబ్బారావుకు 'అశుభం'గా తోచి తటపటాయించారు. చివరికి తమ తలిగారికి ప్రదక్షిణం చేసి, వారి అనుమతి పొంది "యాక్సెప్టెడ్ - బ్లెస్ మి గాడ్" అని రామబ్రహ్మంగారికి టెలిగ్రాం యిచ్చారు. సుందరశాస్త్రి వేషానికి బుర్రడెక్కించి, మీసం గొరగక ముందు భీమరాజు నరసింహరావు (బి.ఎన్.ఆర్. ప్రఖ్యాత సంగీత దర్శకులు) ఓ కొబ్బరికాయ సుబ్బారావు తలమీదుగా దిష్టి తీసి పారేశాడట. ఆ రకంగా సుబ్బారావు సినీరంగంలో ప్రవేశించారు. 'సుందరశాస్త్రి వేషం సుబ్బారావుకు సినీ రంగంలో నిలబడటానికి అవకాశం కలిగించింది. సినిమా నటనను గురించి చెప్తూ 'వేష భాషల దగ్గర నుంచి, అన్నిటిలోను వాస్తవికత ఆరాధించి పూర్ణంగా ప్రత్యక్షం చేసుకుంటేగాని సినిమా నటన తన పేరును, ఆశయాలను సార్థకం చేసుకోలేదు అదే దాని కీలకం' అనేవారు సుబ్బారావు.

"షావుకారు'' సినిమాలో 'చెంగయ్య' పాత్రకు సుబ్బారావుగారి జుట్టులో కొన్ని గట్టి మార్పులుచేయవలసి వచ్చింది. ఆ రోజున కొబ్బరికాయ దిగదుడుపు మాధవపెద్ది గోఖలే తీసివేశారు. ఈ పాత్ర కూడా సుబ్బారావు కీర్తి కిరీటంలో కలికితురాయి.

'బాల నాగమ్మ'లో మాయల మరాఠిగా 'పల్నాటి యుద్ధం'లో బ్రహ్మనాయుడుగా 'గుణసుందరికథ'లో రాజుగా, యింకా ధర్మాంగద', ముగ్గురు మరాఠీలు, మాయాలోకం, శాంతి, కన్యాశుల్కం మొదలైన అనేక చిత్రాలలో నటించి సుబ్బరావు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

'కన్యాశుల్కం' సినిమాలో లుబ్దావధాను పాత్ర 'నభూతోనభవిష్యతిగా' పోషించారు సుబ్బారావు. లుబ్ధావధానుగా ఆయన నటనను చూచిన తరువాత ఆ పాత్రనుచేయడానికి ఏ నటునకైనా ఎన్ని గుండెలుండాలి?

సుబ్బారావు డైలాగ్ డెలివరిలో ఒక విలక్షణత ఉంది. అంత ఊతం తీసుకొని డైలాగ్ చెప్పడం ఆయనకే చెలింది. ఆయన డైలాగ్‌లో, టైమ్ సెన్సు, విరుపులు, విరామాలు, ఒక ప్రత్యేకత, సాత్వికాభినయాన్ని స్వంతం చేసుకున్నారు సుబ్బారావు.

రంగస్థల నటనకు, సినిమా నటనకు ఉన్న భేదం గ్రహించిన నట సవ్యసాచి సుబ్బారావు.

అప్పుడప్పుడు రేడియో నాటకాలలో కూడా పాల్గొనేవారు. రేడియో నాటకాలను గురించి ముచ్చటిస్తూ 'నటిస్తున్నాననాలో- మాటలతో కృత్రిమ నటన చేస్తున్నాననాలో- నేను తెల్చుకోలేకుండా వున్నాను- దీనిలో నటనే చాలా కష్టతరమైనదని, తనకు అర్థమైందని సుబ్బారావుగారు అనేవారు.

తనకు ఆసక్తి ఉన్న పాత్రలు కాక ఇతర పాత్రలు తను ధరించవలసి వస్తే అదేం ప్రారబ్ధం అని సుబ్బారావు అనేవారు.

'మృచ్ఛకటికం' నాటకంలో చారుదత్తుడు, శకారుడు, 'ముద్రా రాక్షసంలో' చాణక్యుడుగా నటించాలనే తన కోరిక తీరలేదని బాధపడేవారు.

చరిత్ర చదువుకొని ఎల్.ఎమ్.పి. డాక్టరై రంగస్థల సినీ నటుడై, హోమియోపతి వైద్య విధానాన్ని కూలంకషంగా అభ్యసించి పరిశోధించి, 'అణుశాస్త్రం' చదివి 'ఇనార్గానిక్ ఇవల్యూషన్' అనే గ్రంథాన్ని రచించి, ప్రఖ్యాత విజ్ఞాన శాస్త్రవేత్త 'ఐన్‌స్టీన్'తో విజ్ఞాన శాస్త్రంమీద ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపిన బహుముఖ ప్రజ్ఞాశాలి సుబ్బారావు.

సుబ్బారావు ఎక్కడ, ఎప్పుడు జన్మించాడో మొదలైన వివరాలు తెలియడంలేదు.

తన 64 ఏట 1959 అక్టోబర్ 29న మద్రాసులోని, మైలాపూర్ కెనెడి వీధిలో తమ స్వగృహంలో అంతిమ శ్వాస విడిచారు.

బహుముఖప్రజ్ఞాశాలి సుబ్బారావు - తెలుగుతలి పున్నెపు పంట- ఆంధ్ర నటలోక ఆరాధ్యుడు. ■

అభివృద్ధిపథంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ
ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా

ఆదిలాబాద్ జిల్లా పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాను (5) రెవెన్యూ డివిజనులుగాను, (52) మండలాలుగా విభజించి (866) గ్రామ పంచాయతీలుగా (1,748) గ్రామాలుగా విభజించారు. జిల్లా ఉప ప్రణాళిక ప్రాంతం పరిధిలో (44) మండలాలు ఉన్నవి. వీటి క్రింద (646) గ్రామాలున్నవి. వీటికి ఉట్నూరు కేంద్రంగా ఉన్నది. జిల్లాలో 1975 వ సంవత్సరంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ యేర్పాటు చేయనైనది. ఈ సంస్థ తొలుత ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు నెలకొల్పబడినది. తదనంతరం గిరిజనులకు ఆలవాలమైన ఉట్నూరుకు 1979 సంవత్సరంలో మార్చబడినది.

ఈ సంస్థ 1979 లో ఉట్నూరులో యేర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకూ గిరిజనుల అభ్యున్నతికి అనేక రకాలుగా తోడ్పడుతూ ఆర్థిక, సాంఘిక, సామాజిక రంగాలలో పెనుమార్పులు తీసుకుని రావడంలో ఈ సంస్థ గణనీయమైన కృషి సల్పుతూ గిరిజనులకు తోడ్పాటు అందజేయుచున్నది.

అందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 1998-99 యొక్క వార్షిక ప్రణాళిక కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి అమలు పరచబడుతున్నది. ఇందులో రూ. 503.978 లక్షలు ఖర్చు చేసి 32,953 మంది గిరిజనులను అభివృద్ధిలోనికి తీసుకుని వచ్చుట లక్ష్యముగా నిర్ణయించనైనది. అందులో ప్రత్యేక కేంద్ర సహాయం (ఎస్. సి. ఏ. క్రింద రూ. 87.840 లక్షలు ఖర్చు చేయబడును. రూ. 17,970 లక్షలు ప్రీ మేట్యూవ్ ట్రైబల్ గ్రూపు (జి. టి. జి.) క్రింద ఖర్చు చేయబడును. డిస్టర్బ్‌డ్ ట్రైబల్ గ్రూపు (డి. టి. జి.) క్రింద రూ. 8.760 లక్షలు, క్లస్టర్ క్రింద రూ. 1.560 లక్షలు ఖర్చు చేయవలసి యున్నవి. మరియూ ఇతర నిధుల క్రింద రూ. 168.041 లక్షలు ఖర్చు చేయవలసి యున్నవి.

ఇప్పటి వరకూ వివిధ పథకాల ద్వారా ఖర్చు చేయబడిన రూ. 250.847 లక్షలు ఖర్చు చేసి (835) యూనిట్ల ద్వారా (19,808) గిరిజన లబ్ధిదార్లకు లాభం చేకూర్చనైనది. ఇందులో ప్రత్యేక కేంద్ర సహాయం (ఎస్. సి. ఏ.) క్రింద రూ. 94.280 లక్షలు, ప్రిమేట్యువు ట్రైబల్ గ్రూపు (పి. టి. జి.) క్రింద రూ. 23.623 లక్షలు ఖర్చు చేయగా, డిస్టర్బ్‌డ్ ట్రైబల్ గ్రూపు (డి. టి. జి.) క్రింద రూ. 7.728 లక్షలు ఖర్చు చేయనైనది. క్లస్టర్ క్రింద రూ. 2.980 లక్షలు ఖర్చు చేయబడినవి.

ఐఫాడ్ పథకం

ఈ పథకం ద్వారా పరదలకు కొట్టుకునిపోయే భూసార భూములకు అడ్డుకట్టలు వేసి చెక్ డ్యామ్, వాటర్ షెడ్ నిర్మాణం ద్వారా నీరు నిలువ చేసి వ్యవసాయ రంగానికి ముందుకు తీసుకుని పోవుటకు "ఐఫాడ్" (వ్యవసాయ అభివృద్ధికి అంతర్జాతీయ నిధి) అను ఏడు సంవత్సరముల పథకం రూపొందించారు. ఇందులో చిన్న నీటి పారుదల, భూసార సంరక్షణ, పండ్ల తోటల పెంపకం, వ్యవసాయ భూముల అభివృద్ధి, పశు సంవర్ధకము, కమ్యూనిటీ అభివృద్ధి మొదలగునవి. ఈ పథకం క్రింద (23) మండలాల్లోని (213) గ్రామాలలో అమలు జరుగుచున్నవి.

ఈ ఆర్థిక సంవత్సరం 1998—99 కి రూ. 299.838 లక్షలు ఖర్చు చేయవలసి యున్నవి. ఇప్పటి వరకూ రూ. 223.939 లక్షలు ఖర్చు చేయనైనది. వాటి వివరములు ఈ క్రింది తెలుపనైనది.

(1) చిన్న నీటి వనరుల క్రింద —రూ. 103.756 లక్షలు
(2) భూసార సంరక్షణ —44.266 లక్షలు.
(3) వ్యవసాయం —4.348 లక్షలు.
(4) పండ్ల తోటల పెంపకము —రూ. 44.744 లక్షలు.
(5) పశు సంవర్ధకం —రూ. 2.307 లక్షలు
(6) టానరు, పట్టు పరిశ్రమ —రూ.. 5.927 లక్షలు.
(7) కమ్యూనిటీ అభివృద్ధి క్రింద రూ. 9.705 లక్షలు.
(8) ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ క్రింద రూ. 8,886 లక్షలు.

ఈ పథకం క్రింద గత మూడు సంవత్సరములలో అనగా 1995—96; 1996—97 మరియూ 1997—98 లలో రూ. 324.97 లక్షలు ఖర్చు చేయనైనది. వాటి వివరములు ఈ క్రింది తెలుపనైనది.

(1) చిన్న నీటి వనరుల క్రింద రూ. 126.053 లక్షలు.
(2) భూసార సంరక్షణ రూ. 38.472 లక్షలు.
(3) వ్యవసాయం రూ. 15.191 లక్షలు.
(4) పండ్లలో తోటల పెంపకము రూ. 73.558 లక్షలు.
(5) పశు సంవర్ధకం రూ. 4.189 లక్షలు.
(6) టానరు, పట్టు పరిశ్రమ రూ. 7.289 లక్షలు.
(7) కమ్యూనిటీ అభివృద్ధి క్రింద రూ. 30.216 లక్షలు.
(8) ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ రూ. 29.929 లక్షలు.

స్పోర్ట్స్ స్కూలును ప్రారంభించుట

ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర), ఉట్నూరును స్పోర్ట్స్ స్కూలుగా పునః ప్రారంభించబడుచున్నది. ఇందులోని విద్యార్థులకు వాలీబాల్, అథ్లెటిక్స్ నందు ప్రత్యేక శిక్షణలు నిర్వహింపబడి గిరిజన విద్యార్థులను పై క్రీడాంశమునందు సమర్థవంతమైన వారిగా తీర్చి దిద్దగలరు. ఇందులో చదువుకొను విద్యార్థులకు మంచి ఆహారాన్ని సరఫరా చేయుటకు అదనంగా ఒక్కొక్కరికి రూ. 4—00 చొప్పున ఒక రోజుకు చెల్లించబడును.

జాతీయ షెడ్యూల్డు ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎస్. ఎస్. ఎఫ్. డి. సి.)

1998—99 ఆర్థిక సంవత్సరంలో జాతీయ షెడ్యూల్డు కులాల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రూ. 53.420 లక్షలు ఖర్చు చేసి (21) ట్రాన్స్‌పోర్ట్ యూనిట్లను నిరుద్యోగ గిరిజన యువకులకు సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ ద్వారా పంపిణీ చేయుట లక్ష్యము కాగా ఇందులో ఇప్పటి వరకూ (19) యూనిట్లను రూ. 49,92,306—00, లక్షలు ఖర్చు చేసి (19) మంది గిరిజన యువకులకు పంపిణీ చేయడమైనది. ఇందులో (9)ట్రాక్టర్లు, (4)టాక్సీజీపులు (6) ఆటో రిక్షాలు : ఈ ట్రాన్స్‌పోర్ట్ వాహనములు కొనుగోలు చేయుటకు ఈ క్రింది విధముగా నిధులను సమకూర్చనైనది.

(1) సబ్సిడీ క్రింద ఒక్కొక్కరికి రూ. 6,000 లు చొప్పున — 1,14,000—00 లు
(2) జాతీయ షెడ్యూల్డు ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎస్.ఎస్.ఎఫ్.డి.సి.) ద్వారా —36,51,748—00 లు
(3) మార్జిన్ మనీ రూ. 9,98,459—00 లు.
(4) ప్రమోటర్స్ కంట్రిబ్యూషన్ —రూ. 1,39,570—00
(5) ఎస్. సి. ఏ. లోన్ —పి. టి. జి. లోన్ —పి. టి. జి. వారికి సబ్సిడీ —88,529—00.

మొత్తం : రూ. 49,92,306—00 లు

కలెక్టర్ అండ్ చైర్మన్
సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐ. టి. డి. ఏ.)
ఉట్నూరు, ఆదిలాబాద్ జిల్లా.

తొలి తేనె చినుకు

రావు బాలసరస్వతి



1934లో మొట్టమొదటిసారిగా నా ఆరవ యేట హెచ్.ఎం.వి. సంస్థ వారు సోలో రికార్డ్ చేశారు. ఒగిరాల రామచందరరావు, కొప్పరపు సుబ్బారావుల ఆధ్వర్యంలో ఈ రికార్డింగ్ జరిగింది. చిన్నతనంలో మైక్ అందకపోవడంతో నన్ను ఎత్తుకుని పాడించారు. 'పరమ పురుష' అంటూ మొదలయ్యే ఆ పాట నాకు ఇంకా జ్ఞాపకం ఉంది.

బాల నటిగా చలన చిత్ర పరిశ్రమకు పరిచయమైన నేను సుమారు 14 తమిళ, తెలుగు చిత్రాలలో నటించాను.

1940లో మొదటిసారిగా ప్లేబాక్ పాడే అవకాశం లభించింది. కమలా కోట్నిస్ నటించిన చెంచులక్ష్మి చిత్రానికి సి.ఆర్. సుబ్బరామన్ సంగీతం సమకూర్చగా మొదటిసారి ప్లేబాక్ పాడాను. ఆ చిత్రంలోని అన్ని పాటలు నేను పాడినవే. ఆ రోజుల్లో ఆ పాటలు ఎంతగానో ప్రాచుర్యం పొందాయి. కర్నాటక సంగీత బాణీలో కూర్చిన ఆ పాటలు ఎంతో వినసొంపుగా ఉంటాయి. 'కనపించితివా నరసింహా - కనిపించినావా' ఈ వేళ అనే పాటతో పాటు 'తిన్నె మీద చిన్నోడా' అనే జానపద శైలిలో సాగే పాట నేను చలన చిత్ర రంగంలో గాయనిగా పాడిన మొదటి పాట. అప్పటి నుంచి నన్ను గాయనిగా గుర్తించారు. అందరూ నటిగా కంటే కూడా గాయనిగా పరిశ్రమలో స్థిరపడాలని సూచించారు. ఆశించారు. నేను పాడిన మొట్టమొదటి ప్లేబాక్‌కు భీమవరపు నరసింహారావు (అందరూ బి.ఎన్.ఆర్. అని పిలిచేవారు) సంగీతం సమకూర్చారు.

నేను పాడిన రెండవ పాట మాయామశ్చీంద్ర చిత్రం కోసం బి.ఎన్.ఆర్. స్వరం చేసిందే. 'వినవోయి హృదయాలాపన' అనే ఈ పాట కూడా అందరినీ ఎంతగానో అలరించింది. చెంచులక్ష్మి బాగా హిట్ కావడంతో సి.ఆర్. సుబ్బరామన్ సంగీతం సమకూర్చగా 1940లో గూడవల్లి రామబ్రహ్మం దర్శకత్వం వహించిన ఇల్లాలు చిత్రంలో సాలూరి రాజేశ్వరరావుగారితో నటించి,. పాటలు పాడే భాగ్యం కలిగింది. అప్పటి నుంచి నేను, రాజేశ్వరరావుగారు కలిసి ఆకాశవాణి, హెచ్.ఎం.వి. రికార్డ్స్ కోసం ఎన్నో డ్యూయెట్స్ పాడడంతో మాకు మంచి పేరు లభించింది. ఈ విధంగా రాజేశ్వరరావుగారితో పరిచయం అయినప్పటి నుంచి ఆయన సంగీతం సమకూర్చగా నేను పాడిన 'కలగంటి', 'పాట పాడుమా కృష్ణ' అనే పాటలు విశేష ప్రజాదరణ పొందాయి. ఈ పాటలను నేను ఆకాశవాణిలో గానం చేశాను. ఇవే పాటలను హెచ్.ఎం.వి. గ్రామ్‌ఫోన్ రికార్డ్స్‌కోసం రాజేశ్వరరావుగారు స్వయంగా గానం చేశారు. వారు ట్యూన్ చేసి నేను పాడిన 'బంగారు పాపాయి', 'ఆ తోటలోన ఒకటి', 'శశివదనము' అనే ప్రైవేట్ పాటల రికార్డ్స్ చాలా పేరు తెచ్చి పెట్టాయి. అలాగే మేం ఇద్దరం కలిసి గానం చేసిన యుగళగీతాలు 'కోపమేల రాధ', 'తుమ్మెద', 'కోయిల' ఆ రోజుల్లో చాలా పాపులర్ అయ్యాయి. 1942-43 లో సి.ఆర్. సుబ్బరామన్ హెచ్.ఎం.వి. గ్రామఫోన్ కంపెనీలో మ్యూజిక్ కంపోజర్‌గా ఉన్నప్పుడు ఆయన మొదటిసారిగా సంగీత దర్శకత్వం వహించి నాతో 'తలుపు తీయనంతలోన' అనే గీతాన్ని పాడించారు. అది హిట్ అయింది.

1945లో కె.వి. మహదేవన్ హెచ్.ఎం.వి. కంపెనీ కంపోజర్‌గా పని చేశారు. వారు కంపోజ్ చేయగా ఆలయమున వినపడునదిగో అనే గీతం కర్నాటక బాణీ రాగమాలికలో సమకూర్చి రికార్డ్

చేశారు. అప్పటి నుంచి మహదేవన్ మ్యూజిక్ చేసిన ఎన్నో చిత్రాలలో నేను పాటలు పాడాను.

అదే సంవత్సరం సాలూరి హనుమంతరావు రాధిక చిత్రం కోసం కంపోజ్ చేయగా నేను పాడిన 'గోపాలకృష్ణుడు నల్లన' అనే పాట ఈ రోజుకు చిరస్థాయిగా నిలిచిపోయింది. తరువాత ఆయన సహకారంతో ఆకాశవాణిలో ఎన్నో పాటలను పాడాను.

సుసర్ల దక్షిణామూర్తిగారు సంగీతం చేసిన 'వీర కంకణం' సినిమా పాటలు, ప్రైవేటు ఆడియో పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. మాస్టర్ వేణు పెద్దరికాలు చిత్రంలో 'లాలి నను కన్నయ' అప్పట్లో గొప్ప హిట్.

అశ్వత్థామ సంగీత దర్శకత్వం వహించిన చిన్న కోడలు చిత్రం కోసం నేను పాడిన 'జోజో వయ్యారి కదే' మంచి కంపోజిషన్ బాగా పాపులర్ అయింది.

పెండ్యాల నాగేశ్వరరావుగారు కంపోజ్ చేసిన 'సృష్టిలో తీయనిది స్నేహమేనోయి' అనే పాటను నేను పాడడం జరిగింది. ఈ పాట రిలీజ్ అయ్యాక నాకే కాకుండా పెండ్యాల గారికి మంచి గుర్తింపు తీసుకువచ్చింది. బాగా హిట్ కావడంతో పెండ్యాల గారు సంగీత దర్శకులుగా చిత్ర పరిశ్రమలో స్థిరపడ్డారు.

నాకు చాలా కాలంగా బలీయమైన కోరిక ఉండేది. నౌషాద్ సంగీత దర్శకత్వంలో పాడాలని. అదృష్టం కొద్దీ అనుకోకుండా వారే బొంబాయి నుంచి పిలిపించారు. హిందీ, తమిళ భాషల్లో నిర్మించిన ఉడన్ కటోలా చిత్రానికి ఆయన సంగీత దర్శకత్వం వహించగా 'వానరథం' పేరుతో అదే చిత్రాన్ని తమిళంలో నిర్మించారు. తమిళంలో నేను పాడగా హిందీలో లతామంగేష్కర్ గానం చేశారు. ఆ విధంగా నా కోరిక ఫలించింది.

1950లో 'దేవదాస్' రికార్డింగ్ జరుగుతుండగా సి.ఆర్. సుబ్బరామన్ మరణించారు. ఆయన లేని లోటును ఎం.ఎస్. విశ్వనాధన్ ఎంతో చక్కగా భర్తీ చేసి ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తి చేశారు. ఆ చిత్రంలో నేను పాడిన మూడు పాటల్లో 'ముద్దుగోపాల' అనేది నాకు నచ్చిన పాట. పూర్తి స్థాయి కర్నాటక సంగీత బాణీలో రాగ మాలికగా రూపొందించిన ఈ పాటతోపాటు 'ఇంత తెలిసి యుండి ఈ గుణమేలరా', 'తానే మారెనా' అనే పాటలు ఇప్పటికీ అందరూ ఇష్టంగా వింటూనే ఉన్నారు. ఎం.ఎస్. విశ్వనాధన్ మళ్లీ తెనాలి రామకృష్ణ చిత్రం కోసం ఝుణఝుణ కంకణములూగ అనే పాటను హిందూస్థానీ శైలిలో ట్యూన్ చేశారు. అటు కర్నాటక, ఇటు హిందూస్థానీ సంగీతాలలో నిష్ణాతులైన విశ్వనాధన్ ఏ పాట చేసినా దేనికదే ఎంతో చక్కగా ఒదిగిపోతాయి. రమేష్ నాయుడు మొదటిసారిగా మద్రాసు వచ్చినపుడు 'దాంపత్యం' సినిమా ద్వారా పరిచయం అయ్యారు. ఆ చిత్రంలో పాటలన్నీ నేనే పాడాను. నేను నేపథ్య గాయకులరాలిగా గానం చేసిన ఆఖరి పాటకు సంగీతం సమకూర్చింది కూడా రమేష్ నాయుడే. 'సంఘం చెక్కిన శిల్పాలు' చిత్రం కోసం 'పోయిరావే అమ్మ' అనే పాట ద్వారా నేను రిటైర్ అయ్యాను. అట్లా ఆయన మ్యూజిక్‌తోనే నేను విరమించాను.

ఆలత్తూరు సోదరులలో ఒకరైన ఆలత్తూరు సుబ్బయ్య వద్ద కర్నాటక సంగీతం నేర్చుకున్నాను. బొంబాయికి చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు వసంత్ దేశాయ్ నాకు హిందూస్థానీ సంగీతం నేర్పారు. అలాగే కొంతకాలం డేవిడ్‌గారి వద్ద పియానో నేర్చుకున్నాను. ఈ కారణంగా ఏ బాణీలో సమకూర్చిన పాటనైనా సునాయాసంగా పాడగలిగే శక్తి నాకు ఉండేది. రేడియోలో నేను పాడే లలిత గీతాలన్నింటికీ నేను స్వయంగా నాకు తోచిన రీతిలో ట్యూన్ చేసుకుని పాడుతున్నాను.

ప్రస్తుతం వస్తున్న పాటల్లో సంగీత సాహిత్యాల పరంగా గుర్తింపు పొందే సత్తా లేదు. వాటిని గూర్చి చర్చ అనవసరం. ఇపుడు రిధమ్‌ను బేస్ చేసుకుని పాటలను ట్యూన్ చేస్తున్నారు. అర్థం కాని భాషలో తప్పుడు మాటలను పేర్చేసి పాట అంటే సరిపోదు. ప్రజలకు జ్ఞాపకం ఉండడానికి, మళ్లీ పాడుకోవడానికి అనువుగా ఉండే పాటలు రావలసిన అవసరం ఎంతో ఉంది. ఇంత మందితో పని చేసిన నేను ప్రస్తుతం ఉన్న వారందరిలో సీనియర్‌ను. ఆ కారణంగానే సంగీతానికి సంబంధించి నన్ను అందరూ గౌరవించేవారు. వారు స్వరం చేసిన పాటలను చిన్న మార్పులతో పాడినా అభ్యంతరం పెట్టేవారు కాదు.


ఈ తరానికి సంబంధించి ఇళయరాజా, ఎ.ఆర్. రహమాన్‌లు చేస్తున్న ప్రయోగాలు ఎంతో బాగున్నాయి. శాస్త్రీయ విలువలు ఎంత మాత్రం దెబ్బ తినకుండా వెస్టర్న్ బీట్స్‌తో మేళవించి మంచి రాగాలను సాహిత్యానికి జోడిస్తున్నారు. అందరూ పాడుకునేటట్లు మంచి పాటలు రావాలనే నా కోరిక. ■

నాగయ్య స్వగతం

తాళికట్టడానికి 45 నిమిషాలు

ఆ రోజుల్లో చిత్ర నిర్మాణానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ - దర్శకుని దగ్గిరనుండి చిన్న నటీనటులదాకా క్రమశిక్షణ విధిగా పాటించేవారు. దర్శకుడన్నా, రచయితన్నా ఇతర సాంకేతిక నిపుణులన్నా, నటీనటులు ఎంతో భయభక్తులతో మెలిగేవారు. అలాగే వారు కూడా నటీనటులను ప్రేమాభిమానాలతో ఆదరించేవారు. ఆ రోజుల్లో ఆ సమిష్టి కృషి చూడ ఎంతో ముచ్చటగా ఉండేది. 9 గంటలకు కాల్‌షీటు అంటే సరిగా 9 గంటలకు మొదటి షిఫ్టు షాట్ తీసి తీరాల్సినదే. ఆ రోజుల్లో మద్రాసులో రెండుమూడు స్టూడియోలకంటే లేవు. ఉన్నవాటిల్లో కూడా చాలినన్ని లైట్లు ఉండేవి కావు. ఉన్న లైట్లతోటే ఆనాటి చాయాగ్రాహకులు చక్కని షాట్లు తీసేవారు. ప్రతి ఆర్టిస్టు, హీరో, హీరోయిన్లతో సహా లైటింగ్‌కు ఎంత సేపయినా నిలబడవలసిందే. వందేమాతరం చిత్రంలో పెళ్ళి సన్నివేశంలో పెళ్ళికూతురికి తాళి కట్టే షాటులో పెళ్ళికూతురు పీటలమీద కూర్చుంటుంది. నేను ఆమె ఎదురుగా నించొని వంగి తాళి కట్టాలి. ఆ షాటు లైటింగుకు సుమారు 45 నిముషాలు పట్టింది. అంతవరకు నేను అలాగే వంగి నిలబడే ఉన్నాను. లైటింగు అంతా అయ్యాక రిహార్సల్స్ అవీ అయిన తర్వాత తాళి కట్టడం జరిగింది. అంటే ఆ షాటు అంతా పూర్తి కావడానికి ఒక గంటసేపు పట్టిందన్న మాట. అంతవరకూ నేను వంగి నిలబడే ఉన్నానంటే నమ్మండి. నడుం బాగా నెప్పి పుట్టినా బైటకి చెప్పుకోలేదు. నేను కాదు మరే నటీ నటులైనా ఎంత కఠినమైన పొజిషన్‌లో నటించాల్సి వచ్చినా అలాగే ఉండేది.

- సేకరణ : సుబ్బాజీ



నిలువునా నటమూర్తి లింగమూర్తి


ముదిగొండ లింగమూర్తి అంత పొడగరి కాదు - అంత పొట్టికాదు. అంత లావూకాదు, అంత సన్నమూకాకుండా సమతూకంగా ఉండేవారు. ఎప్పుడూ తెల్లటి ధోవతి పింజపోసి కట్టి మెడపట్టీలేని తెల్లని లాల్చీ ధరించి ఉండేవారు. ఈ తెలుపునకుతోడు పల్చని నలుపు తెలుపు శిరోజాలు! నెమ్మదిగా మాట్లాడే స్వభావం. ఆ నెమ్మదిలోనూ కరకరలాడే కంఠస్వరం! చిరుగాలికి కూడా చలించే లేతాకు వంటి మనస్తత్వం! ఈ లక్షణాలన్నీ కలబోసి కన్పించేవారు 'క్యారెక్టర్‌యాక్టర్' ముదిగొండ లింగమూర్తి.

లింగమూర్తి 1908 అక్టోబర్ 10వ తేదీన 'ఆంధ్రాప్యారిస్'ని పిలిచే తెనాలి పట్టణంలో జన్మించారు. వీరు ఉద్భటారాధ్య వంశీకులు. తెలంగాణాలోని దేవరకొండ తాలూకా ముదిగొండ గ్రామం ఈ వంశీకుల జన్మస్థలం. పందొమ్మిదవ శతాబ్దంలో ఈ వంశీకులు కొందరు తెనాలి వచ్చి స్థిరపడ్డారని తెలుస్తోంది. ఆ వంశంలోనివారే లింగమూర్తిగారు. తెనాలి తాలూకా హైస్కూల్లో విద్యాభ్యాసం జరిగింది. స్కూల్ ఫైనల్ వరకు చదివారు. అదే కాలంలో ఆ పాఠశాలలోనే గోవిందరాజుల సుబ్బారావు, మాధవపెద్ది వెంకట్రామయ్య, పులిపాటి వెంకటేశ్వర్లు, అబ్బూరి రామకృష్ణారావు, లక్కరాజు విజయగోపాలరావు, పెద్దిభొట్ల చలపతి, పిల్లలమర్రి సుందరరామయ్య మొదలైన మహానటులందరూ చదివారు. అందరూ కలిసి పాఠశాల నాటకాల్లో పాల్గొన్నారు. హైస్కూల్ వదిలిన తర్వాత పూర్వ విద్యార్థుల నాటక సంఘమంటూ ఒకటి నెలకొల్పి నాటకాలు ప్రదర్శించారు. వీరంతా పెరిగి నటులుగా రూపుదిద్దుకొంటున్న సమయంలోనే కొడవటిగంటి కుటుంబరావు, గుడిపాటి వెంకటచలం, మాధవపెద్ది బుచ్చి సుందరరామయ్య శాస్త్రి, త్రిపురనేని గోపీచంద్, మునిమాణిక్యం నరసింహారావు, త్రిపురారిభట్ల వీరరాఘవస్వామి మొదలైన కవులు సాహిత్యసేవ చేస్తూ ఉండేవారు. లింగమూర్తిగారి పూర్వీకుల్లో గాయకులుగాని, నటులుగాని, ఉన్నట్లు దాఖలాలు కన్పించడము లేదు. కానీ వారు జన్మత: నటులు. ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ, కాలక్షేపం చేయకుండా, నాటకరంగంలోకి వచ్చారు. ఆంధ్రదేశంలో పేరెన్నికగన్న శ్రీ రామవిలాస సభలో వీరుకూడా ఆదిలోనే ప్రవేశించారు. ఆ సభవారు ప్రదర్శించిన ప్రతాపరుద్రీయం నాటకంలో పడవవానివేషం మొదలు యుగంధరుని పాత్రవరకూ సుమారు పదిరకాలైన పాత్రలు ధరించి ప్రశంసలు పొందారు. "నీవు రమ్యాలోకన కలిగిఉండే.ఒక్క గడ్డిపరకమీదనే రత్నఖచితమైనట్టి అద్భుత సౌధాన్ని వ్యక్తపరచగలవు. కానీ నీలో ఆ రమ్యాలోకన లేనప్పుడు మాత్రం ఒక్క గడ్డిపరకే ఆ అద్భుత సౌధాన్ని దాచివేస్తుంది" అంటూ ఒక జపాన్ ఆచార్యుని సూక్తిని శ్రీ సంజీవ్‌దేవ్ రూపారూపాల నేతన గ్రంథంలో ఉటంకించారు. ఈ సూక్తి లింగమూర్తిగార్కి సరిగ్గా అతికిపోతుంది.

కన్యాశుల్కం నాటకం శ్రీరామ

విలాసనభవారు అద్భుతంగా ప్రదర్శించేవారు. అందులో రామప్ప పంతులు వేషం మొదట్లో తంగిరాల ఆంజనేయులుగారు (మాష్టర్ అంజి) ధరించారు. వీరు అకాల మరణం చెందారు. కన్యాశుల్కం నాటకానికి విఘాతం ఏర్పడింది. అటువంటి క్లిష్టపరిస్థితుల్లో లింగమూర్తిగారు రామప్ప పంతులు పాత్రను స్వీకరించి మాష్టర్ అంజికి సమ ఉజ్జీగా పోషించి ప్రశంసలు పొందారు. వీరు ప్రారంభంలో రామప్ప పంతులు వేషానికి తలపాగా ధరించేవారు. ప్రేక్షకులు తలపాగాకు నిరసన తెలియజేస్తే వారి అభిరుచిననుసరించి తలపాగా తొలగించి 'జులపాలు' జుట్టుతో అభినయించారు. ఈ సందర్భంలో ఒక సన్నివేశం వివరిస్తాను. ఒక సందర్భంలో మధురవాణితో మాట్లాడి తలుపువేసుకొని జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తూ రంగంలోనుండి నిష్క్రమించే సమయంలో మధురవాణిపై అనుమానం, అంతలోనే వృద్ధ రసికత్వం చూపుతూ చేసే అభినయానికి ప్రేక్షకులు ముగ్ధులై హర్షధ్వానాలతో హోరెత్తించేవారు. ఈ విధంగా అనేక సన్నివేశాలలోఅద్భుతంగా నటించి అజరామరమైన కీర్తిని సంపాదించుకున్నారు. కొంతకాలం స్థానం నరసింహారావుగారి సమాజంలోనూ, మరికొంతకాలం సి.యస్.ఆర్. ఆంజనేయులుగారు ప్రదర్శించిన భక్తతుకారాం, పతితపావన నాటకాలలోనూ వివిధ పాత్రలుపోషించారు. స్పష్టమైన వాచకం, పాత్రోచితమైన వేషం, హద్దులు మీరని ఆంగికాభినయంతో ప్రతిపాత్రనూ రసరంజితంచేసి ప్రేక్షకులకు రసానుభూతిని కల్గించేవారు. అందుకేప్రేక్షకులు వీరిని 'క్యారెక్టర్ యాక్టర్'గా అభిమానించారు. ఆ రోజుల్లో ప్రదర్శించే నాటకాల్లో మల్లాది గోవిందశాస్త్రి, ఏలేశ్వరపు కుటుంబశాస్త్రి, బెల్లంకొండ సుబ్బారావు, కళ్యాణం రఘురామయ్య, యస్.పి. లక్ష్మణస్వామి, మాష్టర్ కళ్యాణి, జొన్నవిత్తుల శేషగిరి, టి. రామకృష్ణశాస్త్రి, పి. సూరిబాబు, మొదలైన వారంతా అద్భుతంగా పద్యాలు పాడి వేషాన్ని రక్తి కట్టించేవారు. ఇందరు మహాగాయకులు, నటుల మధ్య కేవలం డైలాగ్స్

మానవజీవితం ఎప్పుడూ ఒకేరకంగా ఉండదు. జీవనగమనంలో ఎత్తుపల్లాలు, వెలుగు నీడలు చాలా సహజం. అలాగే లింగమూర్తిగారి జీవితంల 1974లో వారి అర్ధాంగి కైవల్యం పొందారు. ఆ సంఘటన లింగమూర్తిగారి జీవనగమ్యాన్ని మార్చివేసింది. నటరాజుని మనసా, వాచా, కర్మణా విశ్వసించిన, ఉపాసించిన ఆ విశ్వనటచక్రవర్తి నాటకరంగాన్ని వీడి, ఆధ్యాత్మిక చింతనాపరులైనారు. సత్యాన్వేషణలో సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు. శేషజీవితాన్ని కాశీపుణ్యక్షేత్రంలో విశ్వేశ్వరుని సన్నిధిలోగడిపి, అక్కడే లింగైక్యం చెందారు.




చెబుతూ ప్రేక్షకుల అభిమానాన్ని లింగమూర్తిగారు పొందారంటే వారి నటనా సామర్థ్యాన్ని మనం గమనించవచ్చు. ఈ విధంగా కేవలం సంభాషణలు చెప్పేనటులను ఆరోజుల్లో "ప్రోజ్ యాక్టర్స్" అని పిలిచేవారు. గోవిందరాజులు సుబ్బారావు, బసవరాజు సుబ్బారావు, డాక్టర్ చంద్రమౌళి సత్యనారాయణ, వంగర వెంకట సుబ్బయ్య, లింగమూర్తి మొదలైన వారందరూ ప్రోజ్‌యాక్టర్స్‌గా చలామణి అయ్యారు. ఔత్సాహిక నాటక సమాజాలవారు వీరిని నాటకం రిహార్సల్స్ చూడటానికి ఆహ్వానిస్తూఉండేవారు. పెద్దనటుడ్ని అనే గర్వం లేకుండా రిహార్సల్స్ చూడటానికి వచ్చేవారు. వచ్చినవారు రిహార్సల్స్ చేసే ప్రదేశంలో కూర్చోకుండా చాటుగా కూర్చుని నాటకం ఆసాంతం విని మనోనేత్రంతో చూసి నాటకంలోని లోటుపాట్లను క్షుణ్ణంగా వివరించేవారు. రిహార్సల్స్ చూసేవీరి ప్రత్యేక పద్ధతి గురించి ఆరోజుల్లో విశేషంగా చెప్పుకునేవారు. ఇక వీరి సినిమా జీవితం పరిశీలిస్తే...

1937 సం॥ వీరి సినిమా జీవితానికి నాంది పలికింది. ప్రథమ దర్శనం తుకారాంలో గోస్వామి పాత్ర. కానీ వాహినీవారి వందేమాతరం (1939)లో డాక్టర్ పాత్ర అద్భుతంగా పోషించి వెలుగులోకి వచ్చారు. ఆ తరువాత స్వర్గసీమ, సుమంగళి, దేవత, భక్తమాల, నారద-నారది, సువర్ణమాల, ధర్మాంగద, వేమన, పెద్దమనుషులు, త్యాగయ్య, నా ఇల్లు,రామదాసు, తిమ్మరుసు పాండవ వనవాసం మొదలైన ఎనభై సినిమాలలో వైవిధ్యంగల పాత్రలెన్నో ధరించారు. ధరించిన పాత్రలన్నీ పండించారు. 'వేమన'లో అభిరామయ్య పాత్ర, 'త్యాగయ్య'లో జపేశన్ పాత్ర, 'పాండవ వనవాసం'లో శకునిపాత్ర, 'పోతన'లో అజామిళిని పాత్ర "నభూతో నభవిష్యతి" అన్నట్లు నటించి, నటునిగా విశ్వరూపం చూపారు. 'పెద్దమనుషులు' సినిమాలో రామదాసు పాత్ర', 'పాండవ వనవాసం' లో శకునిపాత్ర నటనాపరంగా భిన్నధృవాలైన పాత్రలు. ఆ పాత్రలు రెండింటిని పోల్చుకుని సమీక్షిస్తే, వారి నటనలోని లోతుపాతుల్ని, నటనా

నైపుణ్యాన్ని మనం గమనించవచ్చు. సారథీవారి 'పంతులమ్మ' (దర్శకుడు శ్రీ గూడవల్లి రామబ్రహ్మం)లో ఒక 'టిపికల్' పాత్ర పోషించి ప్రజాభిమానాన్ని, విమర్శకుల ప్రశంశల్ని పొందారు. పోతన, స్వర్గసీమ సినిమాలలో నటించడమేగాక ఆ చిత్రాలకు, ప్రొడక్షన్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. సాధనావారి 'సంసారం' సినిమాకు కొంతవరకు దర్శకత్వం వహించి, విరమించుకున్నారు. 1949 సం॥లో ఉత్తమ నటునిగా ఎంపికై తన సత్తాని నిరూపించుకున్నారని చిత్రకళ పత్రిక (1949)లో ప్రముఖంగా ప్రచురించారు. సినిమా టెక్నీషియన్స్ ఎసోసియేషన్‌కు కార్యదర్శిగా కొంతకాలం పనిచేసారు. వీరు సహనటులను మనస్ఫూర్తిగా ప్రేమించేవారు. 1957 సం॥లో సన్మాన సంఘానికి కార్యదర్శిగా ఉండి మద్రాసులో స్థానంవారిని ఘనంగా సత్కరించారు. ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్యగారు, లింగమూర్తిగారు జీవికా జీవులు. నాగయ్యగార్ని ఎంతో ఆప్యాయంగా 'బావా' అంటూ పిలిచేవారు. భక్తపోతన వేషానికి నాగయ్యగారు పనికివస్తారా? పనికిరారా? అన్న సందిగ్ధ సమయంలో లింగమూర్తిగారు కె.వి.రెడ్డిగారికి ధైర్యంచెప్పి నాగయ్యగారినే ఖాయం చేయించారు. "భక్త పోతన షూటింగ్ మొదటిరోజు రానేవచ్చింది. ఆరోజు ఉదయమే, క్రాఫింగ్ తీయించి, స్నానం చేయించి స్టూడియోలోని మేకప్‌రూమ్‌కు తీసుకొని వెళ్లాను... ఒక గంటలో వేషం పూర్తి అయింది. ఆయన ముఖంలోకి చూసాను. మా నాగయ్యకాదు. ఆ రూపమే లేదు. ఏదో కొత్తతేజం కనబడింది. నా వళ్లు జలదరించింది." అంటూ ఆనాటి "పోతన" గురించి తర్వాత చెప్పారు లింగమూర్తి గారు. పోతన సినిమా అఖండ విజయం సాధించింది. నాగయ్యగారిలో భక్త పోతనను చూసే మహద్భాగ్యం ఆంధ్రప్రజలకు కలిగించినవారు లింగమూర్తిగారేనని ఎందరికి తెలుసు? కపటము, ఈర్ష్య ఎరుగని మహోన్నత వ్యక్తిని లింగమూర్తిగారిలో చూడవచ్చు. సినిమా నటునిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన తరువాత కూడా వారి ఉన్నతికి కారణమైన నాటకరంగాన్ని విస్మరించలేదు. అవకాశం లభించినపుడల్లా రంగస్థలంపై నటిస్తూనే వచ్చారు. పెడత్రోవలు పడ్తున్న నాటకరంగాన్ని, నటుల్ని నిర్మొహమాటంగా విమర్శించేవారు. రంగస్థలం అభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారు. నాటక రంగంలోనేకాదు, సినిమారంగంలోకూడా 'క్యారెక్టర్ యాక్టర్' అనిపించుకున్న బహుకొద్దిమందిలో లింగమూర్తిగారిదే అగ్రస్థానం! ఏపాత్ర ధరించినా లింగమూర్తిగారు కనబడేవారుకాదు. పాత్ర కనబడేది. నాటకరచయితగా కూడా లింగమూర్తిగారు పేరు పొందారు. వెంకన్న కాపురం, పెళ్లిచూపులు, త్యాగం మొదలైన కొన్ని నాటికలు కూడా రచించారు. వెంకన్న కాపురం నాటికను ఒక దశాబ్దంపాటు ఆంధ్రదేశంలోని దాదాపు అన్ని సమాజాలవారు ప్రదర్శించారు. ఆరోజుల్లో ప్రతి పరిషత్తులోనూ, వెంకన్నకాపురం నాటిక ఉండాల్సిందే! బహుమతులు గెల్చుకోవాల్సిందే!! "నాటకరంగంమీద ఏకాగ్రతతో పాత్రలో లీనమై పాత్ర ఔచిత్యం గ్రహించి, పోషణ చేసుకుంటూ నటించే నటునికి, ఆ అనుభవంలో ఉత్తీర్ణుడై తరించే మార్గం అలవడుతుంది. ఆధ్యాత్మికంగా కూడా ఇది చాలా ఉపకరిస్తుంది. రంగస్థలం ఒక దేవాలయం లాగా అందుకు ఉపయోగపడుతుంది. ఆత్మకు మోక్షాన్ని కలిగించే మార్గాల్లో ఇదొకటి (బళ్లారి రాఘవ). సరిగ్గా ఇదే దృక్పథంతో లింగమూర్తిగారు నాటకరంగ జీవితమంతా గడిపారు. మానవజీవితం ఎప్పుడూ ఒకేరకంగా ఉండదు. జీవనగమనంలో ఎత్తుపల్లాలు, వెలుగు నీడలు చాలా సహజం. 1974లో వారి అర్ధాంగి కైవల్యం పొందారు. ఆ సంఘటన లింగమూర్తిగారి జీవనగమ్యాన్ని మార్చివేసింది. నటరాజుని మనసా, వాచా, కర్మణా విశ్వసించిన, ఉపాసించిన ఆ నటరత్నం నాటకరంగాన్ని వీడి, ఆధ్యాత్మిక చింతనాపరులైనారు. సత్యాన్వేషణలో సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు. శేషజీవితాన్ని కాశీపుణ్యక్షేత్రంలో విశ్వేశ్వరుని సన్నిధిలోగడిపి, అక్కడే లింగైక్యం చెందారు.

- నేతి పరమేశ్వర శర్మ



దేవదాసులో అక్కినేని తాగి నటించారా?

దేవదాసు చిత్రాన్ని ఎన్నో భారతీయ భాషలలో రూపొందించినా ఇప్పటికి చిరస్మరణీయమైన నటనను ప్రదర్శించింది అక్కినేని నాగేశ్వరరావనే చెప్పుకుంటారు.

తెలుగునాట బహుళ ప్రజాదరణ పొందిన 'దేవదాసు' నవలను వినోదా వారు సినిమాగా రూపొందించాలనుకున్నప్పుడు ఆ పాత్రకు అక్కినేనిని నాయకునిగా ఎంపిక చేశారు. అప్పుడు చాలామంది నిర్మాత డి.ఎల్.నారాయణ, దర్శకుడు వేదాంతం రాఘవయ్యకు - అక్కినేని ఆ పాత్రకు పనికిరాడు, తీసివెయ్యమని సలహా ఇచ్చారు. కానీ, వారిని లెక్క చెయ్యకుండా అక్కినేనితోనే ఆ చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రం గొప్ప సంచలనం సృష్టించింది.

అయితే, ఆ చిత్రంలో 'జగమేమాయ' పాట చిత్రీకరణలో నిజంగానే అక్కినేని తాగి చేశారని చెప్పుకొనేవారు. ఆంధ్ర రాష్ట్రంలో ఇది గొప్ప ప్రచారంలో వుండేది.

అయితే ఆ పాట చిత్రీకరణ రాత్రివేళల్లో జరిగిందని, అక్కినేని కడుపునిండా భోజనంచేసి షూటింగ్‌లో పాల్గొనేవాడట - నిద్రకు కళ్లు మూతలు పడుతుండేవట - అలాంటి సమయంలో తీసిన పాట అది. ■

సినీ కళారంగానికి అపూర్వ సేవలందించిన ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు




శ్రీ. ఎస్. రంగరాజు
రాష్ట్ర హోటలియర్స్ సంఘం ఉపాధ్యక్షుడు
విశాఖ హోటలియర్స్ సంఘం అధ్యక్షుడు
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

వాణ్యత, స్వచ్ఛమైన పెట్రోల్, డీసెల్ కోసం ఎల్లప్పుడూ ఎదురుచూసే వినియోగదారులకు సేవలందించేందుకు ముందుంటోంది శ్రీవెంకటరమణ ఫిల్లింగ్ స్టేషన్. జిల్లాలోని కశింకోట ప్రాంతంలో నెలకొల్పిన ఈ బంక్ వినియోగదారుల ఆదరణకు నోచుకుని ఇప్పుడు విశాఖనగర జాతీయ రహదారిపై గల నాల్గో టౌను పోలీస్ స్టేషన్ పక్కన మరో శాఖను ప్రారంభించింది. ఈ బంక్ వినియోగదారులకు ప్రమాణాలే పెట్టుబడిగా సేవలందించేందుకు సిద్ధంగా ఉంది. బంక్ తరఫున నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలందజేస్తోంది. 'సినీ పండగ'కు అభినందనలతో...

శ్రీ వెంకటరమణా ఫిల్లింగ్ స్టేషన్
హెచ్.పి.సి. డీలర్స్ - పెట్రోలు అమ్మబడును
5 నెం. జాతీయ రహదారి
నాల్గోటౌను పోలీసు స్టేషన్ పక్కన
విశాఖపట్నం సిటీ

శ్రీ వెంకటరమణా ఫిల్లింగ్ స్టేషన్
కశింకోట (డీసెల్ అమ్మబడును)
హెచ్.పి.సి. డీలర్
విశాఖపట్నం (జిల్లా)

ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ సమాఖ్య ఉత్తరాంధ్ర జోన్



శ్రీ సయ్యద్ మున్నా
అధ్యక్షులు



శ్రీ డి. వివేకానందరాజు
(రాజబాబు) కార్యదర్శి

ఉత్త రాంధ్ర కోళ్ళ పరిశ్రమల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సయ్యద్ మున్నా, రాజబాబుగార్లకు ఇవే మా అభినందన మందారమాల

రాజేష్	రాజబాబు, వరహాలరాజు
సాయిలక్ష్మి పౌల్ట్రీస్	రాజ్‌కమల్ పౌల్ట్రీస్ క్యాటిల్ (ఇ) లిమిటెడ్ రాజ్‌కమల్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్

అభినందన చందనాలు



శ్రీమతి సోనియా గాంధీ
అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు



శ్రీ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి
ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు

మూకీ నుండి టాకీ వరకు తెలుగు సినిమా రంగంలో చోటు చేసుకొన్న విప్లవాత్మక మార్పులకు అద్దం పట్టే విధంగా ఆంధ్రుల అభిమాన పత్రిక "ఆంధ్రప్రభ" దిన పత్రిక వినూత్న రీతిలో సినిమా... సినిమా ప్రత్యేక స ంచిక వెలువరిస్తున్న సందర్భంలో మా అభినందనలు


నాయిని రాజేందర్‌రెడ్డి
వర్కింగ్ ప్రెసిడెంట్
వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్






అది చెరగని గాత్ర ముద్ర

విజయావారి 'పెళ్లిచేసిచూడు' చిత్రం విడుదల సందర్భంగా ఆ చిత్ర పబ్లిసిటీలో వుపయోగించిన వాక్యం 'ఇంట యింటనూ, గంట గంటకూ యే కంఠం వింటారో ఆ ఘంటసాల యీ చిత్రానికి సంగీత దర్శకులు'. గంధర్వగాయకుడు గతించి సుమారు పాతిక సంవత్సరాలయినా యీ రోజుకే కాదు, మరెన్నో దశాబ్దాల వరకూ యింట యింటనూ గంట గంటకూ ఘంటసాల కంఠం మారు మ్రోగుతూనే వుంటుంది.



1922లో కష్ణా జిల్లాలోని చౌటపల్లి గ్రామంలో జన్మించిన ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం వడ్డించిన విస్తరి కాదు. సంసార జీవితం పట్ల నిర్లిప్తంగా వుండే తండ్రి సూరయ్యగారు మృదంగ విద్వాంసుడు. ఆయన సంగీత కార్యక్రమాలకు ఘంటసాలను వెంట తీసుకెళుతుండేవారు. ముచ్చటగా తండ్రి వాయిద్యానికి తగ్గట్టు అడుగులు వేసి నర్తించే ఘంటసాలను బాల భరతుడని ప్రశంసించేవారు. సూరయ్యగారు మరణిస్తూ కొడుక్కి ఆస్తి ఏమీ యివ్వలేకపోయినా, సంగీత విద్యలో ప్రవీణుడు కావాలని ఆశించారు. బహుశః ఆ కోర్కె బలిమి కాబోలు ఘంటసాలలో సంగీతం పట్ల మక్కువ యేర్పడి- బంగారు వుంగరం అమ్మి సంగీత సాధనకై విజయనగరం వెళ్ళి పట్రాయని సీతారామశాస్త్రి గారి వద్ద సంగీత విద్యనభ్యసించటానికి ప్రేరణ అయ్యింది.

మహాకవి శ్రీశ్రీ కలం నుంచి వెలువడి ఘంటసాల గళంలో జీవం పోసుకొన్న గేయం- "ఏదీ తనంతతానైనీ దరికిరాదు, శోధించి సాధించాలి- అదియే ధీరగుణం"- అన్నట్టు సంగీత సాగరాన్ని శోధించి అనుకొన్నది సాధించారు ఘంటసాల. ఈ లక్ష్య సాధన వెనుక ఎంతో కృషి, దీక్ష పట్టుదల వున్నాయి, మధూకరం



"జననీ జన్మభూమిశ్చ- స్వర్గాదపీ గరీయసీ"- అని 1942లో క్విట్ యిండియా ఉద్యమంలో పాల్గొని ఘంటసాల 18 నెలలు జైలు శిక్ష అనుభవించారు. ఆ జైలు జీవితం ఘంటసాలను ఎంతో ప్రభావితం చేసింది. బెజవాడ గోపాలరెడ్డి, పొట్టి శ్రీరాములు వంటి ప్రముఖులతో పరిచయం ఏర్పడింది.

చేసిన సందర్భాలు కూడ ఉన్నాయి. ఘంటసాల వినమ్రతతో అంటారు- "యే తల్లి మొదటి కబళాన్ని నా జోలెలో వేసిందో - ఆ వాత్సల్యపూరితమైన భిక్ష నాకు అష్టైశ్వర్యాలతో కూడిన భవిష్యత్తును ప్రసాదించింది'' అని చెప్పుకున్నారు.

సంగీత సామ్రాజ్య వైభవానికి నిలయమైన విజయ నగరంలోద్వారం వెంకటస్వామి నాయుడు, హరికథ పితామహ ఆదిభట్ల నారాయణదాసుగార్ల ఆశీస్సులు పొంది, నాయుడు గారి నుంచి ఒక సందర్భంలో తంబూరను బహుమతిగా అందుకొన్న ఘంటసాల- ఆ రోజుల్లో సరిదేలక్ష్మి నరసమ్మగారు చూపిన ఆదరాభిమానాలు మరువలేనివి అంటారు కృతజ్ఞతాపూర్వకంగా!

సంగీత విద్యలో పట్టభద్రుడయిన తర్వాత ఘంటసాల జీవన సమరం మొదలయ్యింది.

అద్దంకి, పులిపాటి, సూరిబాబు, రఘురామయ్య సరసన స్టేజిపైన నటించిన ఘంటసాల ఓసారి ఆంధ్రనాటక కళాపరిషత్తులో పాల్గొని గుర్తింపు పొందకపోయినా- మరో దశాబ్దం తరువాత అదే పరిషత్తు ఆయన్ను ఘనంగా సత్కరించటం- ఈ వాయిస్ గ్రామఫోనుకు పనికిరాదు అన్న హెచ్.యం.వి. గ్రామఫోను కంపెనీ వారే ఆయన పాడిన వేలాది పాటల్ని రికార్డు చేసి నీరాజనం పట్టటం మహా మహుల జీవితాల్లో జరిగే విచిత్రాలకు వుదాహరణలు.

సుమారు 125 చిత్రాలకు సంగీతం అందించిన ఘంటసాల నేపథ్యగాయకునిగా కొన్నివేల పాటలు పాడారు. వాటిల్లో దేని ప్రత్యేకత దానిదే! పెండ్యాల, రాజేశ్వరరావు, కోదండపాణి, మాస్టర్‌వేణు- ఎందరెందరో సంగీత స్రష్టల స్వర రచనలో నవరసాలకు చెందిన పాటల్ని పాడి రసభరితంగా, భావస్ఫోరకంగా, పాత్రధారి గాత్రానికి తగ్గ విధంగా గళంలో విన్యాసాలు పలికించటం ఆయనకే చెల్లింది.

దేవదాసు చిత్రంలోని వేదాంత గీతాలు, రసికరాజ తగువారము కామా, శివశంకరీ దివానందలహరి, అమ్మా అని పిలచిన ఆలకించవేమమ్మా, మల్లియలారా మాలికలారా, ఘనా ఘన సుందరా, పయనించే ఓ చిలకా, తెలుగువీర లేవరా, నీలిమేఘాలలో, కొండగాలి తిరిగిందీ- బహు కొద్ది ఉదాహరణలు మాత్రమే!

ఘంటసాల స్వరరచన చేసిన 'లవకుశ' గీతాలు విపరీతంగా జనాదరణ పొందాయి. 'రహస్యం', 'చిరంజీవులు' చిత్రానికి ఆయన అందించిన సంగీతం నిరుపమానం.

"జననీ జన్మభూమిశ్చ- స్వర్గాదపీ గరీయసీ''- అని 1942లో క్విట్ యిండియా ఉద్యమంలో పాల్గొని ఘంటసాల 18 నెలలు జైలు శిక్ష అనుభవించారు. ఆ జైలు జీవితం ఘంటసాలను ఎంతో ప్రభావితం చేసింది. బెజవాడ గోపాలరెడ్డి, పొట్టి శ్రీరాములు వంటి ప్రముఖులతో పరిచయం ఏర్పడింది.

ఈనాటికీ ఆగస్టు పదిహేనవ తేదీన వాడవాడలా మైకులలో 'స్వాతంత్ర్యము మా జన్మహక్కని చాటండి, జయజయ ఆంధ్రమాత, భారతీయుల కళా ప్రాభవమ్ము (తోలేటి రచనలు) అమ్మా సరోజినీ దేవి, ఆ మొగల్ రణధీరులు''- (ప్రయాగ రచనలు) పాటలు హోరెత్తిస్తాయి.

మద్రాసులో సినిమా అవకాశాలకోసం ప్రయత్నిస్తూ చిన్న చిన్న వేషాలు వేస్తూ బృందగానాల్లో పాల్గొన్న ఘంటసాల మకాం ప్రతిభా బలరామయ్యగారి ఆఫీసులో. అక్కడే అక్కినేని, పేకేటి శివరాంలతో పరిచయం కాగా సముద్రాల రాఘవాచారి గారి ప్రోత్సాహంతో తొలిసారి నాగయ్యగారి సంగీత దర్శకత్వంలో 1945లో 'స్వర్గసీమ' చిత్రంతో నేపథ్యగాయకునిగా

"హేరేహో - లేయెన్నల చిరునవ్వుల ఇరజిమ్ము బఠాణీ"తో రాగ ప్రవేశం చేశారు. నటి, నిర్మాత అయిన కృష్ణవేణి ప్రోత్సాహంతో తొలిసారిగా 1949లో 'మనదేశం' చిత్రానికి సంగీత దర్శకునిగా పని చేసిన ఘంటసాల నాటి నుంచీ వెనుదిరిగి చూడకుండా జైత్రయాత్ర సాగించారు.


మహానటులు అక్కినేని నాగేశ్వరరావు, యన్.టి. రామారావులకు ఒకే చిత్రంలో (భూకైలాస్) దేవదేవ ధవళాచల మందిర(రావణ)- "నారాయణ హరి నమో నమో (నారద) పాటను గొంతు మార్చి, 'గుండమ్మ కథ'లో ఆ యిద్దరికీ ఒకే ఫ్రేములో (కోలో కోలోయన్న) పాడటం ఆయన వైవిధ్య ప్రతిభకు తార్కాణం.

ఆత్రేయ వ్రాసిన "శేషశైలావాస శ్రీ వెంకటేశా" అనే గీతాన్ని 'వేంకటేశ్వర మహాత్మ్యం'లో ఆయన నటిస్తూ పాడటం ఘంటసాల మనకందించిన మధురస్మృతి. ఆ తరంలోని అందరు హీరోలకూ, హాస్యనటులకూ, క్యారెక్టర్ ఆర్టిస్టులకు (గుమ్మడి, దినకరా శుభకరా) గాత్రధారణ చేసి 'భళా' అనిపించుకున్నారు.

చాలామంది సినీ జీవులకు నిర్మాతగా మారి యేదో సాధించాలనే తపన వుంటుంది. ఘంటసాల అందుకు మినహాయింపు కాదు. పరోపకారం, సొంతవూరు, భక్త రఘునాథ్ చిత్రాలు నిర్మించి పరాజయంలోని చేదు అనుభవాల్ని చవిచూసారు.

సినిమా సంగీతంతోబాటు యెందరో కవులు వ్రాసిన లలిత గీతాలకు తన గానమాధుర్యంతో ప్రాచుర్యం తెచ్చారు ఘంటసాల. కరుణశ్రీ పుష్పవిలాపం, కుంతీకుమారి, కొనకళ్ళవారి రావోయి బంగారుమామా; రావులపర్తి భద్రిరాజు వ్రాసిన భక్తి గీతాలు ఇలా యెన్నెన్నో!

ఘంటసాల స్వీయరచన "బహుదూరపు బాటసారి" పాట పరిశీలిస్తే ఆనందంతోపాటు ఒకింత తాత్విక భావన రేఖామాత్రంగా కన్పిస్తుంది.




చైనా దురాక్రమణ సందర్భంలో యన్.టి.ఆర్. నాయకత్వంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని దేశ రక్షణ నిధి పోగు చేయటమే కాక పి.యస్. గోపాల్ రాసిన "జయం మనది- జయం మనదిరా, నవభారత రథసారధి నెహ్రూ సారథ్యంలో" అన్న గీతాలు పాడి ప్రజల్ని ఉత్తేజితుల్ని చేశారు. ఘంటసాలకు భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదునిచ్చి సత్కరించింది.

విజయవాడలో ఆయన పేరు మీదుగా సంగీత కళాశాల స్థాపన జరిగింది. హైదరాబాద్‌లో యస్.పి. బాలు లలిత కళా తోరణంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

యేటేటా తెలుగునాట వాడవాడలా సంగీత ప్రియులు ఫిబ్రవరి పదవ తేదీన ఘంటసాల వర్ధంతి జరుపుకొని ఘంటసాలకు నివాళులర్పించటం తెలిసిందే. ఆయన ప్రజలకిచ్చిన అపూర్వమైన, అపురూపమైన, అమూల్యమైన కానుక "భగవద్గీత" జీవిత చరమ దశలో ఆలపించి ఆ గీతామృత సారాన్ని జనావళికి సుమధురంగా పంచి యిచ్చిన ఘంటసాల నిజంగా "కారణజన్ముడు".

ఆంధ్రుల హృదయ కుహరాలలో తన వాణిని సదా వినిపిస్తూ, వారి నోట "పాడుతా తీయగా" అని పలికిస్తూ తను పోయి మంచివాళ్ళ లిస్టులో చేరి- తన పాటల్ని తీపి గురుతుగా మనకు మిగిల్చిన గాన గంధర్వుడు 'ఘంటసాల'

- ఎస్.వి. రామారావు



చైనా దురాక్రమణ సందర్భంలో యన్.టి.ఆర్. నాయకత్వంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని దేశ రక్షణ నిధి పోగు చేయటమే కాక పి.యస్. గోపాల్ రాసిన "జయం మనది- జయం మనదిరా, నవభారత రథసారధి నెహ్రూ సారథ్యంలో" అన్న గీతాలు పాడి ప్రజల్ని ఉత్తేజితుల్ని చేశారు. ఘంటసాలకు భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదునిచ్చి సత్కరించింది.

సమరసింహారెడ్డి

యువరత్న నందమూరి బాలకృష్ణ అపూర్వంగా నటించిన అద్భుత చిత్రం సమరసింహారెడ్డి

రాయలసీమ పౌరుష ప్రతీకారాలను కళ్ళకు కట్టినట్టు
చిత్రీకరించిన చిత్రరాజం సమరసింహారెడ్డి

విడుదలయిన అన్ని కేంద్రాలలో ప్రేక్షకాదరణతో బాక్సాఫీసు
బద్దలు కొడుతున్న చిత్రం సమరసింహారెడ్డి



యువరత్న బాలకృష్ణను అభినందిస్తున్న యూనిట్ బృందం

నిర్మాత	సంగీతం	దర్శకులు
చెంగల వెంకట్రావు	మణిశర్మ	బి. గోపాల్

ఎంతటి అనుభవాలు, ఏవీ మాటలు ?

- దేవిక



మా నాన్నగారి పూర్వీకులు రాయలసీమలోని చిత్తూరుకు చెందినవారు. తాతగారు మిరాసీదారులుగా ఉండేవారు. మా నాన్నకు ఇద్దరు అన్నదమ్ములు. మానాన్న గజపతిరావునాయుడు ఎలక్ట్రికల్ ఇంజనీర్, మా చిన్నాన్న బాసుదేవనాయుడు బారట్‌లా చదివి ఆ కాలంలో మద్రాసు మేయర్‌గా వుండేవారు. మరో చిన్నాన్న పోలీసుశాఖలో ఎస్.పి.గా పనిచేశారు. మా చిన్నాన్నగారిలా 'లా' చదివి గొప్ప లాయర్ కావాలని కలలుకనేదాన్ని, నా చిన్ననాటి ముచ్చట్లు తల్చుకుంటే ఇప్పుడు నవ్వొస్తుంది. కుందనపు బొమ్మలా, బొద్దుగా, ముద్దుగా కనిపించే నాకు అమ్మనాన్న 'ప్రమీలాదేవి' అని పేరు పెట్టారు. ఎందుకో ఆ పేరును ఎవరైనా 'ప్రమీల' అని, 'దేవి' అని పొట్టిగా కత్తిరించి పిలిస్తే నాకు చికాకు కలిగేది. 'ప్రమీలాదేవి' అని పూర్తిగా పిలిస్తేనే పలికేదాన్ని. అమ్మా, నాన్న నన్ను 'రాణి' అని 'రాణెమ్మ' అని గారాబంగా పిలిచేవారు. నా బాల్యం అంతా క్రమశిక్షణగా సాగింది. చిన్నప్పుడు నా చుట్టుప్రక్కల (సమాజంలో) ఏం జరుగుతుందో పరిశీలించసాగాను. కూటికోసం కూలీకోసం పేదవారు పడే కష్టాలను చూసి దిగులుపడేదాన్ని. కట్నంకోసం మహిళలపై జరిగే అన్యాయాలను ఎదిరించి బాధితులకు సహాయం చేయాలని తపన పడేదాన్ని. ఆస్తికోసం అన్నదమ్ములు, బంధువులమధ్య జరిగే తగాదాలను, కొట్లాటలను చూసి కలత చెందేదాన్ని. సమాజంలో ఈ అన్యాయాలను ఎదురించి నిలబడి బాధితులకు న్యాయం చేయాలంటేనాకు మంచి పదవి వుండాలని అనుకునేదాన్ని. అందుకు న్యాయవాద వృత్తి అయితేనే సరిపోతుందని అనుకున్నాను. సమాజంలో జరిగే ప్రతి చిన్న సంఘటనకు, విషయానికి కారణాలు చెప్పమని అమ్మగారిని విసిగించటం నాకు అలవాటుగా మారింది. చిన్నాన్న బాసుదేవనాయుడిలా లా పాయింట్లు మాట్లాడేదాన్ని. నా లా పాయింటుకు తగినట్లు సరైన సమాధానం రాకపోతే నాకు కోపం వచ్చేది. కారంగా (ఘాటుగా) మాట్లాడేదాన్ని. అందుకని ఇంట్లోవారంతా నాకు 'తోకమిరియం' అని పేరు తగిలించారు. అయినా అల్లరి చిల్లర పనులు చేయకుండా ప్రొద్దున్నే ఇంట్లో పూజలు, పునస్కారాలు చేస్తూ, వేళకు స్కూలుకు వెళుతూ బాగా చదివేదాన్ని. చిన్నాన్నలా లాయర్ కావాలన్న కోరిక రోజురోజుకూ బలపడింది. అయితే ఆ ఆశకు వ్యతిరేకంగా నన్ను చిత్రసీమవైపు మళ్ళించిన వ్యక్తి మరెవరోకాదు... సాక్షాత్తు మా అమ్మమ్మ కనకమ్మగారే. అమ్మమ్మ దగ్గర నాకు గారాబం ఎక్కువ. ఆవిడ చెప్పేది నాకు వేదంగా వుండేది. అమ్మమ్మకు సంగీతం బాగా వచ్చు. శ్రావ్యమైన కంఠం ఆమెది. ఆవిడ మూడు భాషలు మాట్లాడగలదు. చిన్నప్పుడు నా జాతకాన్ని చూసిన జ్యోతిష్కుడు నేను మంచి కళాకారిణిగా పైకొస్తానని చెప్పాడట. అది విన్నప్పటినుంచి మా అమ్మమ్మ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఒకవైపు నా చదువు కొనసాగుతుండగానే మరోప్రక్క అమ్మమ్మ నాకు సంగీతం, నాట్యం నేర్పింది. అప్పటికే మేము మద్రాసులో స్థిరపడ్డాం.

ఇటు మా అమ్మగారి చిన్నాన్నగారు శ్రీ వెంకయ్యనాయుడుగారు. నాకు చిన్న తాతగారు. ఆయన సౌత్ ఇండియాలో పెద్ద ఫిలిం ఎగ్జిబిటర్. ఆ రోజుల్లో 14-15 థియేటర్లు ఆయన ఆధ్వర్యంలో వుండేవి. ఆయన కుమారుడు శ్రీ ఆర్.ప్రకాష్‌గారు మొట్టమొదటి ఫారిన్ రిటర్న్‌డ్ డైరెక్టరు. శ్రీ వెంకయ్యనాయుడుగారు సినిమా పరిశ్రమాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం వారు ఆయన పేరిట వెంకయ్యనాయుడు అవార్డులు ప్రకటించారు. ఇటు సినీరంగంలోనేగాక అటు విద్యారంగంలోకూడా ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఆయన సోదరుడు సర్ వెంకటరత్నం నాయుడుగారు. వీరి పేరున ఉచిత విద్యా సంస్థ (కళాశాల) కాకినాడలో వుంది. సినీ పితామహుడు శ్రీ సి. పుల్లయ్యగారు ఈ కళాశాలలోనే చదివారు. పేరు ప్రఖ్యాతులు కలిగినటువంటి సి. పుల్లయ్య, పి. పుల్లయ్యగారి

సమాజంలో ఈ అన్యాయాలను ఎదురించి నిలబడి బాధితులకు న్యాయం చేయాలంటేనాకు మంచి పదవి వుండాలని అనుకునేదాన్ని. అందుకు న్యాయవాద వృత్తి అయితేనే సరిపోతుందని అనుకున్నాను. సమాజంలో జరిగే ప్రతి చిన్న సంఘటనకు, విషయానికి కారణాలు చెప్పమని అమ్మగారిని విసిగించటం నాకు అలవాటుగా మారింది.

చిత్రాలలో నటించే అవకాశం లభించటం చాలా కష్టం. మా పెద్దలు సినీరంగానికి, సంఘానికి చేసినటువంటి సేవలవల్ల నేను ఆ అదృష్టాన్ని పొందగలిగాను. పుల్లయ్యగారు రేచుక్క చిత్రంలో ఎన్టీఆర్ సరసన హీరోయిన్ వేషానికిగాను కొత్తనటికోసం వెదుకుతున్నట్లు తెలిసింది.

అమ్మమ్మ పుల్లయ్యగారిని కలిశారు. మాటల సందర్భంలో నా గురించి వాకబుచేసిన పుల్లయ్యగారికి నేను బాసుదేవనాయుడుగారి అన్న కుమార్తెనని తెలిసింది. బాసుదేవనాయుడుగారు తనకు మిత్రుడని సన్నిహితులని చెబుతూ ఆయన దర్శకత్వంలో 'రేచుక్క' చిత్రంలో నటరత్న ఎన్.టి.రామారావు సరసన నటించే మహత్తర అవకాశం కల్పించారు. అది నా అదృష్టం. ఆ సినిమాలో రాజుగారు చనిపోతే నేను ఏడవాల్సిన సీను వుంది. అయితే ఎంత సేపటికీ నేను ఏడ్వలేదు సరికదా పుల్లయ్యగారే ఏడ్వాల్సినంతపనైంది షాట్ ఓకే అయ్యేందుకు. ఆ చిత్రం పూర్తయ్యాక పుల్లయ్యగారు నా నటనను మెచ్చుకొని జూనియర్ శ్రీరంజనిలా పైకి వస్తావని ఆశీర్వదించారు. ఆయన మాటలు నిజమయ్యాయి. చిత్రసీమలో అడుగుపెట్టినప్పటి తొలి రెండు మూడు చిత్రాలదాకా టైటిల్ కార్డులో నా పేరు ప్రమీలాదేవిగానే వేశారు. ఆ తర్వాత నా ప్రమేయం లేకుండానే నా పేరు మారిపోయింది. దీని వెనుక ఒక ఫ్లాష్‌బ్యాక్ వుంది. అదేమిటంటే... 1957లో 'మొదలాలి' అనే తమిళ చిత్రంలో అప్పటి హీరో ఎస్.ఎస్. రాజేంద్రన్ సరసన హీరోయిన్‌గా నటించాను. ఆ చిత్రానికి నిర్మాత ఎం.ఎ. వేణు. ఆ చిత్రం దీపావళికి రిలీజ్ చేశారు. ఎంజిఆర్ నటించిన 'మహాదేవి', శివాజీ నటించిన 'అంబికాపతి' చిత్రాలు కూడా అప్పుడే రిలీజ్ చేశారు. ఆ చిత్రాల పోటీని తట్టుకుని ఈ చిత్రం నిలుస్తుందా అని నాకు అనుమానం వచ్చింది ఒకవేళ చిత్రం ఫెయిలయితే చదువుకొని అణగారిన (లాయర్ కావాలన్న) నా ఆశను నెరవేర్చుకుందామనుకొన్నాను. చిత్రం విడుదలయ్యింది. ఆ సినిమా టైటిల్ కార్డులో ప్రమీలాదేవికి బదులుగా 'దేవిక' అనే పేరుండటం చూసి షాక్ తిన్నాను. చివరికి తెలిసిందేమిటంటే ఆ చిత్ర నిర్మాత నా పేరును దేవికగా మార్చాడని. పేరు మార్చిన వేళావిశేషమో ఏమోగాని ఆ చిత్రం సూపర్‌హిట్. ప్రమీలాదేవి కాస్తా దేవికగా



మారింది. ఆ చిత్రం తర్వాత నిమాలకు గుడ్‌బై చెప్పాలనుకొన్న నాకు ప్రముఖ సంస్థలనుండి, ప్రముఖ కథానాయకులతో హీరోయిన్‌గా నటించటానికి ఆఫర్స్ వెదుక్కుంటూ వచ్చాయి. రేచుక్కలో నా భాష బాగాలేదన్నవాళ్ళ నోరు మూయించేలా తమిళంతోపాటు మళయాళం, కన్నడం, హిందీ భాషలు కూడా బాగా నేర్చుకున్నాను. నేను మాట్లాడే తమిళం సిలోన్ రేడియోవారిని బాగా ఆకట్టుకొన్నది. 'తేన్ మొళి' (తేనెపలుకుల) దేవిక అని బిరుదు కూడా ఇచ్చారు. మొదలాళి హిట్టయ్యాక తెలుగు చిత్రాలతోబాటు తమిళ చిత్రాలలో ఆఫర్లు ఎక్కువగా వచ్చాయి. తమిళంలో ఎంజిఆర్. శివాజి, ముత్తురామన్‌ల సరసన, తెలుగులో ఎన్.టి.ఆర్, ఏ.ఎన్.ఆర్, కాంతారావు, జగ్గయ్యతో హీరోయిన్‌గా నటించాను. తొలి చిత్రం 'రేచుక్క' లో ఎన్.టి.ఆర్.గారితో నటించటం మరపురాని అనుభవం. ఆ చిత్రంలో ఫైట్ సీన్లు తీసేటప్పుడు షాట్‌కు ముందు ఎన్టీఆర్ 'హుప్' అని చేసే శబ్దం నన్ను భయపెట్టేది. రేచుక్క సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతుండగా చూసి నన్ను శివాజీతో నటించటానికి రెకమండ్‌చేశారు. ఆయనతో బుక్ అయిన తొలిసినిమా కారణాంతరాలవల్ల ఆగిపోయింది.

'రేచుక్క' చిత్రంలో నటరత్న ఎన్.టి.రామారావు సరసన నటించే మహత్తర అవకాశం కల్పించారు. అది నా అదృష్టం. ఆ సినిమాలో రాజుగారు చనిపోతే నేను ఏడవాల్సిన సీను వుంది. అయితే ఎంత సేపటికీ నేను ఏడ్వలేదు సరికదా పుల్లయ్యగారే ఏడ్వాల్సినంతపనైంది షాట్ ఓకే అయ్యేందుకు.



శివాజీతో సినిమాల్లో నటించడానికి ముందు ఆయనతో కలిసి పలు డ్రామాలలో నటించాను. అప్పట్లో శివాజీ, ఎం.జి.ఆర్., ఎం.ఆర్. రాధా, టి.కె. షణ్ముగం, ఆర్.ఎస్.మనోహర్ వేర్వేరుగా డ్రామా ట్రూపులు నడుపుతుండేవారు. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే డ్రామాలలో నటించి ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యేవారు. శివాజీగారు శివాజీ నాటక మండ్రం పేరిట నడుపుతున్న డ్రామాట్రూపులో పండరీబాయి, ఎం.ఎన్.రాజం, ఎస్.వి. సుబ్బయ్య, కులదైవం రాజగోపాల్, ముత్తురామన్ నటించేవారు. 'రెయిన్‌బో' అనే నాటకంలో నటించాలని శివాజీ నుంచి నాకు ఆఫర్ వచ్చింది. వాస్తవానికి ఆ నాటకంలో ఎం.ఎన్.రాజం నటించాలి. అయితే ఆవిడ 'అలీబాబా 40 తిరుడర్‌గళ్' అనేచిత్రంలో ఎంజిఆర్‌తో నటించేందుకు వెళ్ళటంతో ఆ ప్లేస్‌లో నన్ను బుక్‌చేశారు. సినిమాలలో నటించటం కంటే నాటకాల్లో నటించటం కష్టం. స్టేజిపై మన యాక్టింగ్‌కు ప్రేక్షకుల రెస్పాన్స్ వెంటనే తెలుస్తుంది. మన నటన రక్తికట్టాలంటే పకడ్బందీగా బాగా ప్రిపేర్ అయి డైలాగులుచెప్పాలి. నా తొలి నాటక ప్రదర్శన చెన్నై రాజా అణ్ణామలై మండ్రంలో జరిగింది. నాటకాన్ని చూసేందుకు టి.కె. షణ్ముగం, టి.కె. భగవతి, ఎన్.ఎస్.కె. మధురం లాంటి సీనియర్ ఆర్టిస్టులు ముందు వరస సీట్లలో కూర్చున్నారు. వారిని చూడటంతోటే నాకు కాసేపు స్టేజి ఫియర్ వచ్చింది. చివరికి ఎలాగో నాటకాన్ని పూర్తి చేశాను. ఇక అప్పటినుంచి వరుసగా శివాజీ డ్రామాలలో నటించాను. ఈ డ్రామాలలో నటించటం వల్ల పూనా ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో యాక్టింగ్ కోర్సు పూర్తి చేసినంత అనుభవం వచ్చింది.

ఆ తర్వాత తెలుగు, తమిళ సినీ రంగాలలో హిట్ చిత్రాల దర్శకులుగా పేరుగాంచిన బి.ఆర్. పంతులు, ఎన్.ఎస్.వాసన్ (జెమినీవాసన్), భీంసింగ్, శ్రీధర్, బి.విఠలాచార్య, భానుమతి, ఎ.పి.నాగరాజన్, కె. శంకర్ చిత్రాలలో హీరోయిన్ వేషాలు వచ్చాయి. పాత్రల ఎంపికలో కూడా వెరైటీ ఉండేది. జానపద బ్రహ్మ విఠలాచార్య దర్శకత్వంలో మాడర్న్ థియేటర్స్ 'సహస్ర శిరచ్ఛేద అపూర్వచింతామణి' చిత్రంలో నా పాత్ర విలనిజంతో కూడుకొన్నది. పాత్ర స్వభావం తెలుసుకొన్న నేను మొదట్లో ఆ చిత్రంలో పనిచేయటానికి రానుపొమ్మన్నాను. మాడర్న్ థియేటర్స్ ఓనర్ సుందరం నన్ను బ్రతిమాలి మరీ ఆ సినిమాలో నటింపజేశారు. ఆ తర్వాత ఆ బ్యానర్‌లోనే జానపద చిత్రాల ప్రతినాయకుడు కే.శే. రాజనాల సరసన 'అన్నా చెల్లెలు'లో నటించాను.

తెలుగులో గొల్లభామ, ధర్మపత్ని, మంగళసూత్రం, వరుడుకావాలి. శభాష్ రాముడు, టాక్సీ రాముడు, శాంతినివాసం, రక్త సంబంధం, శభాష్ రాజా, అత్తా ఒకింటి కోడలే, గాలిమేడలు, పెంపుడుకూతురు, నిండుహృదయాలు, నిలువు దోపిడీ, నిండుమనసులు, మహామంత్రి తిమ్మరుసు, విజయం మనదే, రాజకోటరహస్యం, గండికోట రహస్యం, తమిళంలో నెంజిల్ ఒరు ఆలయం, నెంజం మరప్పదిల్లై, ఆనంద జ్యోతి, బంధపాశం, ఆండవన్‌కట్టలై... చిత్రాలలో ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచే పాత్రలను పోషించాను. ఈ చిత్రాలలో ఎక్కువగా ఎన్.టి.ఆర్., ఏ.ఎన్.ఆర్., కాంతారావు, జగ్గయ్య, గుమ్మడి లాంటి మహానటులతో నటించడం నా అదృష్టంగా భావిస్తాను. ఒక్కో బ్యానర్‌లో ఏడెనిమిది చిత్రాలలో హీరోయిన్‌గా నటించాను. దశాబ్దాల తర్వాత ఆ రోజుల్ని మళ్ళీ తలుచుకుంటే నా మనస్సు పడే ఆనందం వివరించాలంటేమాటలు చాలవు. ఆరోజుల్లో నేను ఒకేరోజు ఉదయం ఒకచోట, మధ్యాహ్నం మరొకచోట, రాత్రి వేరే చోట డిఫరెంట్ రోల్స్‌లో పూటకొక చిత్రం చొప్పున నటించిన సందర్భాలు ఎక్కువ... షూటింగ్ టైమ్‌లో నా పాత్రల పేర్లనుకూడ మరచిపోయి ఒక చిత్రంలోని నా పాత్ర పేరును మరో చిత్రం షూటింగ్‌లో పలకటంతో షూటింగ్ స్పాట్ అంతా నవ్వులతో నిండిపోయేది. సినిమా రంగంలో

ఎన్.టి.ఆర్., ఏ.ఎన్.ఆర్., కాంతారావు, జగ్గయ్య, గుమ్మడి లాంటి మహానటులతో నటించడం నా అదృష్టంగా భావిస్తాను. ఒక్కో బ్యానర్‌లో ఏడెనిమిది చిత్రాలలో హీరోయిన్‌గా నటించాను. దశాబ్దాల తర్వాత ఆ రోజుల్ని మళ్ళీ తలుచుకుంటే నా మనస్సు పడే ఆనందం వివరించాలంటేమాటలు చాలవు.

ప్రగతిపథములో తూప్రాన్ మండల పరిషత్



శ్రీ విజయరామారావు
శాసనసభ్యులు, గజ్వేల్



శ్రీ ఎలక్షన్‌రెడ్డి
డి.సి.సి.బి. చైర్మన్, మెదక్ జిల్లా



శ్రీ జి. ప్రతాపరెడ్డి
ఎం.పి.పి. అధ్యక్షులు, తూప్రాన్



శ్రీ ఇ. సోమేశ్‌కుమార్
నోడల్ ఆఫీసర్, డి.పి.ఓ. మెదక్‌జిల్లా



శ్రీమతి జి. పార్వతి
ఎం.పి.డి.ఓ., తూప్రాన్

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు, ప్రజల అభ్యుదయం కొరకు ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన "జన్మభూమి" కార్యక్రమము స్ఫూర్తితో తూప్రాన్ మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమములు.

* మండలంలో 46 రోడ్ల నిర్మాణం 106.05 లక్షలతో చేపట్టినాము.
* 7 భవనముల నిర్మాణం 8.40 లక్షలతో పూర్తిగావించినాము.
* 3 ప్రహరీగోడలను 3.90 లక్షలతో నిర్మించినాము.
* మురికి కాలువల నిర్మాణమునకు (5) 5.96 లక్షల రూపాయలు వెచ్చించినాము.
* చిన్న నీటి పారుదల కింద 35 పనులకు 24.90 లక్షలతో చెరువులు, కుంటల మరమ్మతు చేసినాము.
* ఇరిగేషన్ శాఖ (14) పనులు 29.82 లక్షలతో చేపట్టినాము.
* గ్రామీణ మంచినీటి పథకము కింద 19.45లతో 10 పనులు గావించినాము.

పదవ ఆర్థిక సంఘం నిధులు

** పదవ ఆర్థిక నిధుల కింద 1997-98 సంవత్సరమునకు గాను రూ. 6.92 లక్షలు మంజూరు అయినవి.

శ్రీ జి. ప్రతాపరెడ్డి, అధ్యక్షులు | శ్రీ పి. మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు

డ్వాక్రా

** మహిళా సంక్షేమ పథకము కింద మండల పరిధిలో 100 డ్వాక్రా గ్రూపులు ఉన్నవి.
45 గ్రూపులకు 15000 వేల చొప్పున 6,75,000 రూ. నిధులు వెచ్చించినాము.
55 గ్రూపులకు 12600 వేల చొప్పున 6,93,000 రూ. నిధులు వెచ్చించినాము.

జె.ఆర్.వై.

** జవహర్ యోజన పథకము కింద 1997వ సంవత్సరమునకు గాను 13,97,028 రూ. మంజూరు అయినవి.

ఎం.పి.టి.సి. సభ్యులు

బి. అంజయ్య యాదవ్, బి. భారతి, బి. లక్ష్మి (మల్కాపూర్), బి. లక్ష్మి (అల్లాపూర్), బి. సత్యయ్య, కె. పాపలక్ష్మి, బి. భారతి, ఇ. గిరిధర్‌రెడ్డి, ఆర్. చంద్రయ్య, బీమరి శంకర్

మండల పరిషత్ తూప్రాన్, మెదక్ జిల్లా

జై తెలుగుదేశం - జైజై జన్మభూమి



శ్రీమతి బాలిశెట్టిలత MPP అధ్యక్షురాలు, చేగుంట.



శ్రీ చెట్లలోయిన వెంకటేశం ముదిరాజ్, చైర్మన్, నీటివినియోగదారుల మండలి, చేగుంట



శ్రీ ఎం. రామచంద్రారెడ్డి, అధ్యక్షులు నీటి సంఘం,క్యాసంపల్లి చెరువు, నార్సింగి

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారికి, వారి నాయకత్వంలో రామాయంపేట నియోజకవర్గంను అభివృద్ధిపరుస్తున్న శ్రీ వాసుదేవరావు(MLA) గారికి

శుభాభినందనలు



శ్రీ వి. రఘువీర్‌రావు, కార్యవర్గసభ్యులు జిల్లా తె.దే.పా., చేగుంట



శ్రీ వి.గోవిందరెడ్డి, కన్వీనర్, తె.దే.పా. చేగుంట.



శ్రీ అప్పాల వెంకయ్య, CDC డైరెక్టర్ NSF మంబోజిపల్లి

శ్రీ రాంసెట్టి కిషన్ - నీటి సంఘం అధ్యక్షులు, అనంతసాగర్

చేగుంట మండలం, మెదక్ జిల్లా

శ్రీ లక్ష్మీ నరసింహ్మ స్వామి దేవస్థానము సికింద్లాపూర్ గుట్ట

మం॥ శివ్వంపేట, జిల్లా: మెదక్-502 334



శ్రీ లక్ష్మీ నరసింహ్మ స్వామి

శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు
తేది 20-12-1998 నుండి తేది 28-3-1999 వరకు

శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములకు భగవద్భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారిని సికింద్లాపూర్‌లో దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కాగోరుచున్నాము. ప్రతి ఆదివారము జాతర జరుగును.



శ్రీ చంద్రశేఖర్‌రావు
రవాణాశాఖ మంత్రి



శ్రీ మదన్‌రెడ్డి
మాజీ టి.డి.పి. అధ్యక్షులు
మెదక్ జిల్లా



శ్రీ జంగం వెంకటేశ్
చైర్మన్

శ్రీ కె. గోనయ్య
శివ్వంపేట మండల
టి.డి.పి. అధ్యక్షులు





శ్రీ పబ్బ రమేశ్
మాజీ టి.డి.పి.
జిల్లా కార్యదర్శి

శ్రీ టి. సిద్దయ్య, కార్యనిర్వహణాధికారి మరియు సభ్యులు

కొమ్మ కొమ్మకో కోయిల

ఇంద్రగంటి జానకీబాల

తెరమీద బొమ్మపడి, అది కదులుతూ కత్తి యుద్ధాలు చేస్తూ, నడుస్తూ నాట్యాలు చేస్తుంటే ఆశ్చర్యంగా చూసిన జనం, ఆ బొమ్మలు మాట్లాడుతాయని, పాటలు కూడా పాడుతాయని తెలుసుకుని మరీ ఆశ్చర్యంతో ఆనందపడి పోయారు.

తెలుగు సినిమాకి సంబంధించినంతవరకు టాకీలు రావడంతోనే మన ప్రసిద్ధ పౌరాణిక నాటకాలన్నీ ఫిల్ములుగా తయారవడం మొదలైంది. రంగస్థలం మీద నటించే నటీనటులు తప్పనిసరిగా పాటపాడగలిగి ఉండాలనే నియమం ఉండేది. అలా పాటపాడగలిగిన వారు, మరీ అందంగా లేకపోయినా కూడా మేకప్ ద్వారా అన్ని హంగులూ కూర్చి, నగలూ, నట్రా పెట్టి ఆకర్షణీయంగా తయారు చేసేవారు. వారు స్వచ్ఛంగా గ్రాంధిక భాషను మాట్లాడగలగడంతో పాటుగా శాస్త్రీయ సంగీతానికి మరాఠీ రంగస్థల బాణీని మేళవించి పాడగలగడం ఒక అర్హతగా ఉండేది.

అందుకే అప్పట్లో అందంగా ఉండి పాట స్వంతంగా పాడుకోగల నటీమణులు భానుమతి, ఎస్. వరలక్ష్మి శాంతకుమారి లాంటి వాళ్లే ముందున్నారని చెప్పాలి. అయితే అనతి కాలంలోనే ప్లేబ్యాక్ అనే సాంకేతిక నైపుణ్యాన్ని సాధించటం వల్ల, ఎన్నో మార్పులు సినిమా నిర్మాణ కార్యక్రమంలో చోటు చేసుకున్నాయి. అందం, నటన, వాచకం ఉన్న స్త్రీలు సినిమాలలో నటించటానికి ముందుకు రావడం మొదలుపెట్టారు.

వారి అందచందాలకు శ్రావ్యమైన పాటలను జోడించే ప్రయత్నంలో సినీ నిర్మాతలు సన్నాహాలు మొదలుపెట్టారు.

మన దక్షణాదిన సినిమా పరిశ్రమ మొత్తం మద్రాసు నగరానికి పరిమితమైనప్పటికీ, అపరిమితమైన ప్రగతిని సాధించిందనడంలో ఆశ్చర్యం లేదు. కళాకారుల విషయంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం ఒకటిగానే చేరి పనిచేసింది పరిశ్రమ.

మొట్టమొదటిగా తెలుగు సినిమాకి నేపథ్యగానం చేసింది పి. లీలా లేక ఆర్.



రావు బాలసరస్వతి

బాలసరస్వతిదేవియా అన్నది కాదేమో ముఖ్యం అనిపిస్తుంది. పి. లీల మలయాళం మాతృభాషైనా, తెలుగు వారిని మించి తెలుగును స్వంతం చేసుకుని ఎన్నో పాటలు పాడారన్నది నిజం. ఆర్. బాలసరస్వతీదేవి, పి.లీలా ఇంచుమించు ఒకే సమయంలో నేపథ్యగాయనులుగా చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టారనిపిస్తుంది.

మన పౌరాణిక సినిమాలలో పాటలు, పద్యాలు చాలా ఎక్కువగా ఉండేవి. సంభాషణలు, సంవాదాలు, పద్యాలలో సాగేవి. ఆనందం, విషాదం, విరహం, భయం పాటలలో చోటు చేసుకునేవి. నాట్యాలు అడుగడుగునా ఉండి, శాస్త్రీయ సంగీతం ఆధారంగా ఆ పాటలు రూపుదిద్దుకునేవి.

ఇక్కడ నేపథ్య సంగీతానికి కావలసిన కొన్ని ముఖ్య సంగతుల్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. బాగా పాడగలిగిన వారందరూ ప్లేబ్యాక్ పాడటానికి పనికి వస్తారని చెప్పడం కష్టం. ప్లేబ్యాక్ పాడటానికి కొన్ని అత్యంత ముఖ్యమైన లక్షణాలు ఆ గాయనిలో అవసరంగా ఉండాలి. అందుకే మనకున్న నేపథ్య గాయినుల్ని ఒక్కొక్కరి గురించి ముచ్చటించుకుంటే బాగుంటుందనిపిస్తుంది. పి.లీల గురించి తీసుకుంటే ఆమె ప్రతిభను వివరంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. మొదటిది ఆమె కంఠం చాలా అందమైన, శ్రావ్యమైన స్వరం కలిగి ఉండటం. ఇది సినిమా ప్లేబ్యాక్‌కి చాలా ముఖ్యం. అందమైన ముఖానికి తగినట్టుగా కంఠస్వరం సుకుమారంగా ఉండాలి. రెండోది సంగీతపరమైన జ్ఞానం. అది లీల విషయంలో పుట్టుకతో వచ్చిందేకాకుండా అభ్యాసం వల్ల మెరుగులు దిద్దుకున్నది. ఆమె సినిమాకి పాడుతూ కూడా కర్ణాటక శాస్త్రీయ సంగీత కచ్చేరీలు చేస్తుండేవారు. మూడోది పాటలోని భావాన్ని స్పష్టంగా అనుభవిస్తూ వ్యక్తపరచ గలిగే హృదయ సంస్కారం. ఇది మాతృభాషకాక పోయినప్పటికీ ఆమె చాలా వరకు సాధించారని చెప్పాలి. నాలుగవది స్థాయి (రేంజ్). ఇది చాలా ముఖ్యమైన అంశం. ఎందుకంటే మగవారితో (పురుష



పి. లీల

గాయకులతో) కలిసి యుగళగీతాలు పాడాల్సి వచ్చినప్పుడు, చాలా మందికీ రేంజ్ ఒక సమస్యగా పరిణమిస్తుంది. శాస్త్రీయ సంగీతానికి, సినిమా పాటకీ రేంజ్‌లో చాలా వ్యత్యాసం చూపించవలసి ఉంటుంది. కొంత శ్రుతి హెచ్చుగా ఉంటే తప్ప, నటనకి పాట జోడించినప్పుడు రాణించదు. ఇంక అయిదోది, చాలా ముఖ్యమైనది. పాట ట్యూన్ చెప్పిన వెంటనే ఉన్నదున్నట్లుగా గ్రహించి వెంటనే పాడగలిగే శక్తి ఉండటం. కంపోజర్ ఎలాంటి 'కళలు' 'సంగతులు' ఆమె గళంలో పడాలని ఆశిస్తాడో అవే తు.చ. తప్పకుండా వేసి పాడగలగడం ఇక్కడెంతో ముఖ్యమైన అంశం. అదీ చాలా తక్కువ సమయంలో చేయగలగాలి. ఈ అయిదు లక్షణాలు సాధారణంగా అందరి ప్లేబ్యాక్ గాయకుల్లోనూ ఉన్నప్పటికీ, హెచ్చుతగ్గులు సర్వసాధారణం. కొత్తగా ప్లేబ్యాక్ పాడటం మొదలుపెట్టిన ఆ కాలంలో ఇందులో కొన్ని తక్కువ ఎక్కువలు పక్కన పెట్టేస్తూ, పాటను ఎక్కువ ప్రాక్టీసు చేయడం వల్ల, రిహార్సల్స్ చెయ్యడం వల్ల పర్‌ఫెక్షన్ సాధించేవారు.

లీల గొంతు చాలా గంభీరంగా కొంచెం లావుగా పలికేదైనప్పటికీ ఆమె సినిమాకి కావలసిన రేంజ్ కలిగి ఉండటం, శాస్త్రీయ సంగీత పునాది ఉండటం ఎక్కువ లాభించింది.

గుణసుందరి కథలో 'శ్రీతులసి జయతులసి జయము నీయవే -' అనే పాట ఆనాటి మహిళా లోకాన్ని గొప్పగా ఆకట్టుకుంది. అప్పట్లో సినిమాల్లో స్త్రీల మీద ఎక్కువగా భక్తి పాటలే చిత్రించేవారు. భక్తి, పాతివ్రత్యం స్త్రీపాత్రల ఉదాత్త లక్షణాలుగా ఉన్న కాలంలో, లీల గొంతులో శాస్త్రబద్ధంగా ఇవి చాలా బాగా పలికేవి అందుకే. జయమంగళ గౌరీదేవీ - దయ చూడుము చల్లని తల్లీ' (ముద్దు బిడ్డ) శ్రీ లలిత శివజ్యోతి సర్వకామదా (రహస్యం) తెల్లవార వచ్చె తెలియగ నా సామి .... (చిరంజీవులు) దేవా ! దీనబాంధవా (పాండవ వనవాసం) ఎంతగానో ప్రజాదరణ పొందాయి. అయితే విజయవారి చిత్రాలలో లీల పాడిన రొమాంటిక్ సాంగ్స్ ఆమె ప్రతిభను మరో కోణంలో చూపించాయి.

'తీయని ఊహలు హాయిని గొలిపే వసంతగానమె హాయ్' (పాతాళ భైరవి) చూపులు కలిసిన శుభవేళా (మాయాబజార్) ఎచట నుండి వీచెనో ఈ చల్లని గాలీ (అప్పు చేసి పప్పుకూడు) రావోయి చందమామా (మిస్సమ్మ) నేటికీ ఏనాటికీ ఖంగున మోగే లీల గొంతుకి నిదర్శనాలే.

అవే కాకుండా అత్యంత సున్నితమైన, లలితమై భావాలతో లీలపాడిన పాటలు కూడా తక్కువేం కాదు. 'సడిసేయకోగాలి సడిసేయబోకే' (రాజమకుటం)

ఓహో మేఘమాలా (భలే రాముడు)
ఏమిటో ఈ మాయా (మిస్సమ్మ)
స్వర్గమన్న వేరే కలదా (ఇలవేలుపు)
రామరామ శరణం (అప్పు చేసి పప్పు కూడు)

ఇలా ఎన్నైనా చెప్పుకుంటూ పోవచ్చు. దుఃఖం, వేదన, శృంగారం, లాలిత్యం సహజంగా పలికించటం ఆమెకి తెలుసు. అదీకాక ఎన్నో నృత్యగీతాలను విడిగా, పోటీపాటలను ఇతర గాయనీమణులతో కలిసి ఆమె పాడింది. 'లవకుశ'లో లీల సుశీల కలిసి పాడిన రామాయణ గీతాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయి. ఆమె పాడేటప్పుడు ఊపిరి వదలడం, దమ్ము తీసుకోవడం, డ్యూయట్లు పాడేటప్పుడు కొసలు నిస్స్వారంగా వదిలేయడం లీలపాడే పాటల్లో ఆమె పాడే ప్రత్యేక విధానంగా తోస్తుంది.

ఆర్. బాలసరస్వతీదేవి చాలా విభిన్నమైన వాయిస్ కల్చర్‌గల గాయిని. అత్యంత మెత్తగా, గొప్ప భావ ప్రకటనతో, రేంజ్ తక్కువైనా ఆమె పాటను పాడే ప్రత్యేక విధానం వల్ల శ్రోతల్ని ఆకట్టుకుని, తనవెంట లాక్కెళ్లిన గొప్ప ప్రతిభాశాలి. బాలసరస్వతి తెలుగు సినిమాల్లో పాడతగినన్ని పాటలు పాడలేదేమో ననిపిస్తుంది.


గుణసుందరి కథలో 'శ్రీతులసి జయతులసి జయము నీయవే -' అనే పాట ఆనాటి మహిళా లోకాన్ని గొప్పగా ఆకట్టుకుంది. అప్పట్లో సినిమాల్లో స్త్రీల మీద ఎక్కువగా భక్తి పాటలే చిత్రించేవారు. భక్తి, పాతివ్రత్యం స్త్రీపాత్రల ఉదాత్త లక్షణాలు. ఆకాలంలో, లీల గొంతులో శాస్త్రబద్ధంగా ఇవి చాలా బాగా పలికేవి.

ఆమె సి.ఆర్. సుబ్బరామన్ లాంటి అరుదైన సంగీత దర్శకుని దగ్గర అద్భుతంగా పాడి, మెప్పించి, శ్రోతల్ని అలరించిన గాయని. సినిమాలో ఎందరో గాయనులు పాడిన పాటలతోబాటు ఆమె ఒకటీ రెండూ పాడినా, అవే ఆణిముత్యాల్లా, చాలా వేరుగా, కొట్టొచ్చినట్టు వినిపించి ఆకట్టుకుంటాయి.

స్వప్నసుందరి లాంటి చిత్రాల్లో హీరోయిన్‌కి పాడినా, 'దేవదాసు' లో సైడ్ హీరోయిన్‌కి పాడినా, బాల సరస్వతి ఆమెకామే సాటి. అలాంటి పోలికలున్న గొంతు మళ్లీ రాలేదు. అలాంటి ప్రతిభ మళ్లీ కనిపించలేదు. ఆమె కెంతో స్పష్టమైన పరిధులున్నా అంతనీ మరిపించే విస్తృతి కూడా



జిక్కి



పి. సుశీల

ఉంది.

నటనలు తెలుసునులే.... (స్వప్నసుందరి)

ధరణికి గిరిభారమా (మంచి మనసుకు మంచి రోజులు)

ఏలా పగాయే (లైలా మజ్ను)

'తానే మారెనా'

'అందాల ఆనందం'

'ఇంత తెలసి ఉండి' (దేవదాసు)

'ఝణ్ ఝణ్ కంకణములు' (తెనాలి రామకృష్ణ)

'ఓహో కవిరాజా !' (పెళ్లి సందడి)

ఇలా ఎన్నో పాటలు చెప్పుకోవచ్చుగానీ, ఆమె లలిత సంగీతం ప్రయివేట్ రికార్డులివ్వడంలో గొప్ప కీర్తి ప్రతిష్టలను సంపాదించుకున్నారు. బాల సరస్వతి చాలా రిజర్వేషన్లు, సొంత భావాలు గల వ్యక్తి. తనకు నచ్చని పని, వ్యాపార ప్రయోజనాల కోసం చేయడం ఇష్టపడని మనిషి. ఇది కూడా కొంతవరకు ఆమె సినిమాల్లో చాలా పాటలు పాడకపోవడానికి కారణం కావచ్చు. ఆమె పాట వేరే ముఖం వెనుక నుండి వినిపించినప్పటికంటే నేరుగా ఆమె పాట విన్నప్పుడే శ్రోతలకి గొప్ప అనుభూతి కలుగుతుందనిపిస్తుంది. వివాహం చేసుకున్నాక ఆమె సినిమా పరిశ్రమకి దూరమయ్యారు. ఆమె కంఠం సినిమాకి కావలసినట్టు ఖంగున మోగదు. విన్యాసాలు చేస్తూ వెర్రెత్తించదు. స్వచ్ఛంగా, మంద్రంగా ప్రవహించే సెలయేరుని చూస్తూ కూర్చుంటే నీటిలోపల అందాలు కనిపించినట్లే, ఆమె పాట వెనుక అందాలు మనసులకు గోచరిస్తాయి.

సినిమా ప్లేబ్యాక్‌లో చాలా ప్రత్యేకంగా వినిపించే గొంతుకలే రాణిస్తాయి. ఒకే రకంగా ఉండే గొంతుకలు వాడరు. ఎవరికి వారికే ఓ ప్రత్యేకత ఉండాలి. అలాంటి ఒక ప్రత్యేక కంఠస్వరమున్న గాయిని పి.జి. కృష్ణవేణి. అంటే జిక్కి. ఈమె సినిమా ప్లేబ్యాక్‌లో ముందు నుంచీ ఉండి ఎన్నో గొప్ప గొప్ప పాటలు పాడారు. జిక్కి గళం కొంచెం 'గుండ్రం'గా ఉన్నట్లుగా ఉండి 'అ' కారం కొంచెం ఉకారంవైపు జరిగినట్లుగా వినిపిస్తూ ఉంటుంది. జిక్కి 'రేంజ్' చాలా ఎక్కువ. చాలా ఎక్కువ శ్రుతిలో అవలీలగా పాడగలగడం ఆమెకున్న ప్రతిభ - గొంతులో పలికే ప్రతీ 'కళ' అత్యంత స్పష్టంగా ఉండి సెభాష్ అనిపిస్తుంది. ఆమె ఎంతటి 'అకారవిన్యాసాలు' అయినా సులువుగా పాడేసేది.

జిక్కి అనగానే మొట్టమొదట ఆంధ్రులందరికీ గుర్తుకొచ్చేవి ప్రేమలేఖలు పాటలు. రాజ్‌కపూర్ తెలుగు ప్రేక్షకుల కోసం డబ్ చేసిన ఈ సినిమాకి శంకర్-జైకిషన్ సంగీతం సమకూర్చారు జిక్కి అటు లతా మంగేష్కర్‌కి దీటుగా పాడిందని, లత కంటే జిక్కి గొప్పగా పాడినట్లుగా మ్యూజిక్ డైరక్టర్స్ అన్నారని అందరూ చెప్పుకునేవారు. ఏమైనా 'పందిట్లో పెళ్లవుతున్నాది' - 'ఏకాంతము సాయంత్రము' 'నీ పేరు విన్నా, నీ రూపుకన్నా' - ఘల్లు ఘల్లు ఘల్లు ఘల్లు గజ్జల సంగీతం' - పాటలు ఆంధ్రులనుత్రూత లూగించిన మాట నిజం. జిక్కి ప్రతిభావంతంగా పాడిందన్నది నిజం.

వచ్చెనమ్మా వచ్చేనే ఉగాది పండుగ వచ్చెనే (బతుకు తెరువు) జీవితమే సఫలము (అనార్కలి) కానగ రావా ఓ శ్రీహరి రావా (చెంచులక్ష్మి) 'వద్దురా కన్నయ్యా' (అర్ధాంగి) కళ్లు తెరచి కనరా (రాజుపేద) పులకించని మదిపులకించు (పెళ్లికానుక) ఏరువాక సాగారో (రోజులు మారాయి). ఎన్నో గొప్ప పాటలు ఆమెకి స్థిరమైన కీర్తిని తెచ్చిపెట్టాయి. యుగళగీతాలు తేలితేలి నా మనసు (వీరకంకణం), రాజశేఖరా నీ పై మోజు తీరలేదురా (అనార్కలి), రావె రాధా రాణీరావే (శాంతి నివాసం), ఓ దేవదా (దేవదాసు), కం కం కం కంగారు నీకేలనే (శాంతి నివాసం). ఓహో బస్తీ దొరసానీ 'చకచక ఝుణత పకపక నవ్వుత' (భలే అమ్మాయిలు) 'అందాల సీమలో చందమామ చాటులో' (జల్సారాయుడు) ఇలా ఎన్నో పాటలు ఆమె పాడి తనదైన ఒక స్టైల్ ఏర్పరచుకొన్నారు. ఆమె గొంతు చెక్కు చెదరలేదని మొన్న మొన్న ఇళయరాజా స్వరపరిచిన 'జాణవులే' పాట (ఆదిత్య 369) నిరూపిస్తుంది.

అంతటి ప్రతిభావంతురాలైనప్పటికీ పి. సుశీల పరిశ్రమలో నిలద్రొక్కుకోవడం మొదలుపెట్టినప్పటి నుండి జిక్కి కాస్త వెనకబడినట్లు భావించక తప్పదు. ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని ఆహ్వానించే పరిశ్రమ సినిమా పరిశ్రమ. ఇక్కడొక ముఖ్యమైన సంగతేమంటే -, అంతవరకు ఉన్న ఏ ఒక్క గాయినికీ తీసిపోని గొప్ప ప్రతిభావంతురాలు కావడం, ఎవరినైనా పక్కకి నెట్టేయగల అత్యంత సుమధురమైన కంఠం స్వరం, పి. సుశీలను ఒక విశిష్ట స్థానంలో నిలబెట్టాయి. సుమారు ముప్పై సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా ప్లేబ్యాక్ గాయినిగా తన కీర్తి పతాకాన్ని సుశీల ఎగురవేసిందంటే అది కేవలం ఆమె ప్రతిభ + కంఠ మాధుర్యమే గానీ మరోటి కాదు. పి. సుశీల సినిమా పరిశ్రమలో ఉన్న కాలాన్ని నిస్సందేహంగా సినీ సంగీత స్వర్ణయుగంగా పేర్కొనవచ్చు. ఆమె గొప్ప ప్రతిభావంతులైన సంగీత దర్శకుల దగ్గర పాడటం ఆమె అదృష్టంగా చెప్పాలి. ఆమె లాంటి గాయిని ద్వారా మంచి మంచి ట్యూన్స్ శ్రోతలకి అందివ్వగలిగిన సంగీత దర్శకులు కూడా అంతగానూ అదృష్టవంతులే. మొత్తంగా తెలుగులో మంచి పాటలు వినే అదృష్టం శ్రోతలదేననుకోండి. మొదట్లో రెండో హీరోయిన్‌కి మాత్రమే పాడిన సుశీల ఒక్క ఏడాదిలో మొదటి స్థానంలోకి వచ్చేసింది.

జిక్కి అనగానే మొట్టమొదట ఆంధ్రులందరికీ గుర్తుకొచ్చేవి 'ప్రేమలేఖలు' పాటలు. రాజ్‌కపూర్ తెలుగు ప్రేక్షకుల కోసం తయారుచేసిన ఈ సినిమాకి శంకర్-జైకిషన్ సంగీతం నిర్వహించారు. దానిలో జిక్కి అటు లతా మంగేష్కర్‌కి దీటుగా పాడిందని, లత కంటే జిక్కి గొప్పగా పాడినట్లుగా మ్యూజిక్ డైరక్టర్స్ అన్నారని అందరూ చెప్పుకునేవారు.

'తెలిసిందా బాబూ ఇప్పుడు తెలిసిందా (దొంగరాముడు)

అనురాగము విరిసేనా (దొంగరాముడు)

పాలకడలిపై శేషతల్పమున (చెంచులక్ష్మి)

తెలియని ఆనందం (మాంగల్య బలం)

బాలనురా మదనా (మిస్సమ్మ)

అహ ! నా పెళ్లంట (మాయాబజార్)

పాడమని నన్నడగ తగునా (డా. చక్రవర్తి)

ఊరికే కొలను నీరు (సంపూర్ణ రామాయణం)

నీ నగుమోము నా కనులారా (బడి పంతులు)

అలిగిన వేళ నే చూడాలి (గుండమ్మ కథ)

ఏమని పాడెదనో (భార్యాభర్తలు)

పాడెద నీ నామమే (అమాయకురాలు)

ఇలా సుశీల పాటలు, అందులో గొప్పగా పాడిన పాటల జాబితా రాయాలనుకోవడం సాహసమే అవుతుంది. సుశీల మాటను పలికే తీరు, స్వచ్ఛత హృదయంలో భావాన్ని ప్రకటించే సులువు, అవలీలగా పాడే పద్ధతి - ఆమెని అందరి కంటే ముందుంచాయి. వీటితో బాటుగా ఆమె ఎంత కష్టమైన ట్యూన్ అయినా చాలా తక్కువ సమయంలో అంటే రెండు మూడు సార్లు వింటే పాడేయగలగడం - ట్యూన్ విషయంలో సర్దుకుపోయే తత్వం అస్సలు లేకపోవడం, ఆమెను మరో మెట్టు పైకి తీసుకెళ్లాయి.

సుశీల రంగప్రవేశం చేసేనాటికే కె. రాణి పరిశ్రమలో ఉన్నప్పటికీ 'దేవదాసు' సినిమా మినహాయిస్తే అక్కడక్కడ వినిపించినా చెప్పుకోదగ్గ పాటలు లేవనే చెప్పాలి. ఆమెని తల్చుకుంటే 'అంతా భ్రాంతియేనా' - కొండమీద కొక్కిరాయి (జయసింహ) తప్పక గుర్తుకొస్తాయి. అలాగే వైదేహి, ఎ.పి. కోమల కూడా అక్కడక్కడ ఎ.వి.ఎం. వారి సినిమాలో వినిపిస్తూంటారు. గానీ ప్రత్యేకమైన ముద్రవేయలేకపోయారు.

సుశీల వచ్చినప్పుడే ఇంచుమించుగా అదే సమయంలో సినిమా పరిశ్రమలోకి ఎమ్.ఎల్.ఏ. చిత్రం ద్వారా ప్రవేశించిన ఎస్. జానకి ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

ఎస్. జానకి కంఠం ఒక విలక్షణమైన కంఠం. ఆమె పాడిన పాటలు అనితర సాధ్యమనిపించటం చాలా సహజం. ముఖ్యంగా 'నీ లీల పాడెద దేవా' అనే మురిపించే మువ్వలు సినిమాలో పాట, సన్నాయితో పోటీగా నిలిచింది.

ఒక instrument లా పలికే తత్వమున్న ఆ కంఠంలోని ఎన్నో పాటల్ని తెలుగు శ్రోతలు చాలా ఇష్టంగా విన్నారు. పగలే వెన్నెల - జగమే ఊయల (పూజాఫలం) నీలిమేఘాలలో (బావామరదళ్లు) శివ దీక్షాపరురాలనురా (పూజాఫలం) పగలైతే దొరవేరా (బంగారు పంజరం), వంటి పాటలు జానకి గాన మాధుర్యానికి ప్రతీకలు 'నీ ఆశా అడియాశా - చేజారే మణిపూస' అనే పాటతో ప్లేబ్యాక్‌కి పరిచయమైన జానకి రకరకాల పాటలు పాడి మెప్పించింది. జానకి పాడిన పాటల్లో మాటలు, బాగా అర్థం కావు అనే కంప్లయింట్ ఉంది. అదెంతవరకు నిజమైనాగానీ రికార్డింగ్ విషయంలోనూ, పాటకి శ్రుతిని నిర్ణయించటంలోనూ మ్యూజిక్ డైరెక్టర్ జాగ్రత్తలు, ఆలోచనా ప్రదర్శించవలసి ఉంది. అందుకే ఎస్ రాజేశ్వర్రావు సంగీత దర్శకత్వంలోనూ, పెండ్యాల దర్శకత్వంలోనూ జానకి పాటలు మరింత బాగుండటం గమనిస్తాం. ఎంత శ్రుతినైనా పాడగలగడం వల్ల ఆమె పాటలు మరీ హెచ్చులో పాడించి, కొన్నిట్లో క్లారిటీ దెబ్బ తీశారు.

నడిరేయి ఏ జాములో (రంగుల రాట్నం, జననీ, వరదాయినీ త్రిలోచనీ (భక్తప్రహ్లాద) లాంటి పాటలు మరింత బాగుంటాయి.

విజయవారి చిత్రాల్లో గిరిజ ధరించిన పాత్రలకి ప్లేబ్యాక్ పాడిన స్వర్ణలత, ఒక విలక్షణమైన కంఠం - కాస్త మోటుగా, మరికాస్త హాస్యంగా, విసురుగా ఉండేది. 'కాశీకి పోలేదు రామాహరి - మురికి కాల్వలో నీరండి రామా హరి-' అంటూ

"ఓ కొంటె బావగారు" లాంటి సరదా పాటలు పాడి తెలుగు శ్రోతల్ని అలరించింది. అయితే హుషారైన, వగరైన పాటల కోసం తెలుగులో జమునారాణి ఉన్నారని మనందరికీ తెలుసు. కొంచెం ముక్కుతో పలుకుతూ, మధ్యలో 'కట్' అయిపోతూ ఉంటుందీమె కంఠం.

హాయిలో హాయిలెస్సా హంస కదా నా పడవ (భీష్మ)

ముక్కు మీద కోపం (మూగమనసులు)

ఎంత టక్కరివాడు (మంచి మనసులు)

మావా (మావా ((మంచి మనసులు)

నీవన్నది నీవనుకున్నది (కలక్టర్ జానకి సుశీలతో)

అందానికి అందం నేనే (చివరకు మిగిలేది)

జానకి పాడుతూండే క్లబ్ సాంగ్స్, హుషారు పాటలూ, జమునా రాణి పాడిన లాంటి గమ్మత్తు పాటలు పాడేందుకు ఎల్.ఆర్.ఈశ్వరి ప్రవేశించే సరికి ప్లేబాక్ మరోమలుపు తిరిగింది. కొత్త ఏటి నీరు సుళ్లు తిరుగుతూ వచ్చింది. 'నా పేరు సెలయేరు నన్నెవ్వరాపలేరు' అంటూ వేగంగా ప్రవహించే సెలయేరు లాగానే పరుగులతో వచ్చిన ఎల్.ఆర్.ఈశ్వరి ఒక సరికొత్త బాణీని మోసుకొచ్చిందని చెప్పాలి. ఆమె కంఠంలోని కవ్వింపు, వలపు బెదిరింపు అందర్నీ అదరగొట్టిందంటే ఆశ్చర్యం కాదు. మాయదారి చిన్నోడు మనసేలాగేసిండూ .... 'మాఘమాసం వచ్చేదాకా మంచిరోజు లేదన్నాడే'

'మసక మసక చీకటిలో - మల్లె తోట ఎనకాల', 'హల్లో మై డియర్ రాంగ్ నెంబర్',

"ఎస్. జానకి కంఠం ఒక విలక్షణమైన కంఠం. ఆమె పాడిన పాటలు అనితర సాధ్యమనిపించటం చాలా సహజం. ముఖ్యంగా 'నీ లీల పాడెద దేవా' అనే మురిపించే మువ్వలు సినిమాలో పాట, సన్నాయితో పోటీకి దీటుగా నిలిచింది."




ఎస్. జానకి

159

ప్రస్తుతం తెలుగు సినిమా పాటలో కవిత్వం, అందులో భావం లాంటి బెడదలేమీ లేవు. ఉన్నదల్లా - చమత్కారం - పదాల విన్యాసం - గుంపులు గుంపులుగా మాటల పోగులు కదిలినట్లు, చిత్రీకరణ కూడా గుంపులు మీదనే కనుక, సినిమా తెరమీద పాటకీ, జాతరల్లో రికార్డింగ్ డ్యాన్సులకీ పెద్ద భేదం కనిపించటం లేదు

తళతళలాడే కన్నుల్లో (ప్రేమించి చూడు) లే లే లే నా రాజా, 'భలే భలే మగాడివోయ్' లాంటి పాటలు కోకొల్లలు, అవన్నీ మంచి హిట్టయిన పాటలు, ఎల్.ఆర్. ఈశ్వరి ప్రత్యేకత గల విలక్షణమైన ప్రతిభావంతురాలైన గాయని, కథానాయికకు పాడే అన్ని హంగులూ, ఉన్న మరొక గాయని వాణీజయరాం - పూజలు సేయా పూలు తెచ్చాను' అంటూ వచ్చి, శంకరాభరణం సినిమాతో తెలుగు శ్రోతలకి చాలా దగ్గరగా వచ్చినా, ఆమె చాలా తక్కువ పాటలు మాత్రమే పాడారని చెప్పాలి.

విధిచేయు వింతలన్నీ (మరోచరిత్ర)
దొరకునా ఇటువంటి సేవా (శంకరాభరణం)
ఆనతి నియ్యరా (స్వాతి కిరణం)
వాణీజయరాం 'రేంజ్' ఎంతో ఉన్నప్పటికీ,



వాణీ జయరామ్

ఆమె కంఠం ఒక ప్రత్యేకతను పొంది ఉండక, అప్పుడప్పుడు ఇతర గాయినులను పోలి ఉంటూ ఉంటుంది. ఎంత శ్రుతైనా పాడేయగల వాణీజయరాం పాడవలసినన్ని పాటలు పాడలేదేమో ననిపిస్తుంది.

మొట్టమొదటి తరం గాయనుల్లో ఎమ్.ఎల్. వసంత కుమారి కొన్ని ప్రత్యేకమైన భక్తిపాటలు, కర్ణాటక శాస్త్రీయ సంగీత పద్ధతిలో డ్యాన్సు పాటలు పాడారు. ఆమె ఎక్కువగా క్లాసికల్ సాంగ్స్ మాత్రమే పాడి రాణించిన గాయిని.

'దేవ మహాదేవ' -, 'మున్నీట శయనించు', గోపాల జాగేలరా - ధీం ధీం (చోరీ చోరీ) అలాగే శాస్త్రీయ సంగీతం మాత్రం పాడే గోపాలరత్నం కూడా కొన్ని పాటలు పాడారు. (నిదురమ్మా - నిదురమ్మా - నిదురమ్మా ఒక పిలుపుతో పిలిస్తే - పలుకుతావట.)

అప్పుడప్పుడు పాడిన అనేక మంది గాయనీ మణులు మనకున్నారు. బెంగుళూరు లత - నర్తనశాలలో 'సలలిత రాగ సుధారస సారం' బాలమురళీకృష్ణతో కలిసి పాడింది. అలాగే ఆశాలతా కులకర్ణి, 'ఏమండో నిదురలేవండోయ్' 'చిన్నది చాలా మంచిది' - అనే పాటలు 'చదువుకున్న అమ్మాయిలు' చిత్రంలో పాడింది. 'కీలుగుర్రం' నాటి వక్కలంక సరళ పాడిన పాట 'కాదు సుమా కల కాదు సుమా' ఇప్పటికీ నూతనంగానే వినిపిస్తుంది. ఒకటీ అరా పాడినా కొందరు చిరస్థాయిగా నిలబడి పోతారు. బి. వసంత, 'బంగారు బండిలో', 'పొన్నలు పూసే వేళలో', 'నవ్వరా నా ప్రియ', 'పాట పాడనా- పరవశించనా', అలా అలా కొన్ని పాటలు పాడినా, తెలుగు సినిమా పాటల్లో గుర్తుండిపోయింది. ఒకే ఒక పాటతో లతా మంగేష్కర్ మొదటి స్థానంలో తెలుగు పాటల్లో నిలిచారు. 'నిదురపోరా తమ్ముడా! (ఆ తర్వాతామె ఇళయరాజా సంగీతంలో పాడినా, దానికంత గుర్తింపు రాలేదు). ఆశాభోంస్లే కూడా దాసరి నారాయణ రావు చిత్రంలో, ఆయనే రచించిన పాట పాడారు. 'పట్నంలో శాలిబండ' అంటూ కొత్తగా పలికిన ఎస్.పి. శైలజ కొంతవరకే ప్లేబ్యాక్ గానంలో రాణించగలిగింది. కారణాలు చెప్పడం కష్టమనుకుంటే ఏమోగానీ, ఆమె కంఠంలో కూడా ఒక ప్రత్యేకత లేకపోవడం, ఎవరెవరి లాగానో ఉండటం వల్ల కొంతవరకే ముందుకు రాగలిగిందనిపిస్తోంది. 'ఇళయరాజా' గుర్తించి




ఎల్.ఆర్. ఈశ్వరి

అవకాశమిచ్చి, పాడించిన గాయని 'చిత్ర'. ఈమెలో ప్రతిభ చాలా ఉంది. కానీ కాలానుగుణంగా పరుగు పందెంలో ఉన్న కారణం వల్ల, పాటలో స్పష్టత, భావం పూజ్యమై ఏదో పాడిందిలే అనిపిస్తుంది. మలయాళం మాతృభాష అయినా పి. లీల తెలుగు మీద మంచి నేర్పును సాధించగలిగిందంటే ఆనాటి కాలానికి, ఈనాటి వేగకాలానికి, ఎంతో తేడా ఉందని అందరూ అంటూ ఉంటారు. అసలు సంగీతం ఎక్కడుంది మనకు శబ్దాలు తప్ప. మనిషి పాడే దానికంటే ఒక ఇన్‌స్ట్రుమెంట్ ఎక్కువ శ్రుతిపక్వంగా ఉండచ్చు. కానీ మనిషి కంఠం మనిషి కంఠమే. వాయిద్యం వాయిద్యమే. ఇప్పుడు పెద్దగా అర్థం చేసుకుని ఆనందించాల్సిన భావం ఏ పాటలోనూ లేదు కనుక, ఎవరు పాడినా, ఏం పాడినా ఫరవాలేదు. ప్రస్తుతం తెలుగు సినిమా పాటలో కవిత్వం, అందులో భావం లాంటి బెడదలేమీ లేవు. ఉన్నదల్లా - చమత్కారం - పదాల విన్యాసం - గుంపులు గుంపులుగా మాటల పోగులు కదిలినట్లు, చిత్రీకరణ కూడా గుంపులు మీదనే కనుక, సినిమా తెరమీద పాటకీ, జాతరల్లో రికార్డింగ్ డ్యాన్సులకీ పెద్ద భేదం కనిపించటం లేదు - ముందుగానే రికార్డయి పోయిన ట్రాక్ వింటూ మధ్యలో మాటల్ని రాగయుక్తంగా పాదగడంలో ఈనాటి గాయనీమణులు అందరూ ఎంతో సమర్థులు. అందులో మొదటగా నిలిచేది 'చిత్ర' యేనని చెప్పక తప్పదు. ■

నవ్వుల నవాబు

ఆర్కే

కష్టం, సుఖం జీవితం. పగలూ రాత్రీ జీవితం. నవ్వూ ఏడుపూ కలిస్తేనే జీవితం. నవ్వులోంచి ఏడుపు రావాలి; ఏడుపులోంచి నవ్వు రావాలి - అదే జీవితం" అన్నది రేలంగి సూక్తి. జీవితంలో రెండూ అనుభవించినవాడు అతను.



ఎండలోంచి నడిచి వచ్చినవాడికే నీడ విలువ తెలుస్తుంది. కష్టపడి పైకి వచ్చిన వాడికే సుఖం తెలుస్తుంది" అని చెప్పే రేలంగి - అష్ట కష్టాలూ పడి పైకి వచ్చి, కోట్లాదిమందిని కవ్వించి నవ్వించి - "హాస్యతారా ప్రముఖుడు" అని పించుకున్నాడు. 'సినిమాలో రేలంగి లేకపోతే, ఉప్పులేని కూరలా చప్పగా ఉంటుంది' అన్నది నాటి ప్రేక్షకుల సూక్తి. అలాంటి రేలంగి నటించిన తొలిచిత్రం 'శ్రీకృష్ణ తులాభారం (1935)' అదికూడా పెద్ద వేషమేమీ కాదు. కలకత్తాలో ఆ సినిమా మొదలు పెడుతున్నప్పుడు నటీనటులంతా బయల్దేరుతూ ఉంటే, ఈ వెంకట్రామయ్య కూడా వాళ్లతోపాటే బయల్దేరాడు "ఏదో ఓ వేషం వేస్తాను బాబో, నాకో సినిమా ఛాన్సు ఇప్పించండి" అంటూ ప్రాధేయ పడ్డాడు. 'సరే' అని ఉండమన్నారు. ఆ చిత్రంలో అతను చిన్నా చితకా వేషాలు వేశాడు. ట్రూపు వాళ్లకీ, డైరెక్టర్ సి.పుల్లయ్యకీ ఆ పనీ ఈ పనీ చేస్తూ సహాయపడ్డాడు. రేలంగికి సినిమా పిచ్చి ఎప్పట్నుంచో ఉంది. చదువు అట్టే సాగకపోగా, నాటకాలు వేస్తూ పాటలూ పద్యాలూ గ్రామఫోన్ రికార్డులుగా ఇస్తున్నప్పట్నుంచీ సినిమా మోజు ఉండేది. తొలి తెలుగు చిత్రం భక్త ప్రహ్లాద చూసినప్పుడే, నేనూ సినిమాల్లో వెయ్యాలి అని గట్టిగా తీర్మానించుకున్నాను' అని చెప్పేవారు రేలంగి. ఆ పట్టుదలతో, కష్టాల కడలిలో ఈతలు కొట్టి కొట్టి, ఢక్కా మొక్కీలూ మొట్టి కాయలూ తిని తినీ వెంకట్రామయ్య 'రేలంగి' అయ్యాడు! అతని ముఖంలో హాస్యం ఉండేది; ప్రవర్తనలో హాస్యం ఒలికేది; మాటలో హాస్యం తొణికేది. సి. పుల్లయ్య గారి ప్రాపకం సంపాయించాక, మళ్లీ ఆయన వెనకే బయల్దేరి, 'అనసూయ, ధ్రువ విజయం' (1936) సినిమాల్లో 'ధ్రువ విజయం'లో ఇంద్రుడి వేషం సంపాయించాడు. పుల్లయ్య గారి వెంటే ఉంటూ, దర్శకత్వ శాఖలో కూడా ఆయనకు సహాయపడుతూ, 'సత్యనారాయణ వ్రతం' (38) 'మోహినీ భస్మాసుర' (38) 'వర విక్రయం' (39) 'మాలతీ మాధవం' (40) సినిమాల్లో చిన్న చిన్న వేషాలు వేసినా, అతని ప్రతిభకి తగ్గ వేషం పుల్లయ్యగారు తీసిన 'బాలనాగమ్మ' (42) లోనే లభించింది. అందులోని తలారి రాముడి వేషం ద్వారా రేలంగి వెంకట్రామయ్య ప్రేక్షకులకు బాగా తెలిశాడు. అలాగే 'గొల్లభామ' (47) సినిమా కూడా రేలంగికి పేరు తెచ్చి పెట్టింది. ఈ విషయమై చెబుతూ, అదే గొల్లభామని మళ్లీ ఇరవై ఏళ్ల తర్వాత, అదే పుల్లయ్య గారు తీస్తే, నేను మళ్లీ (భామా విజయం : 1967) అదే వేషం వేశాను. ఇలా అదే సినిమాని మళ్లీ తీస్తే అదే వేషం వేసిన వాళ్లు మనదేశంలో ఎవరూ లేరని చెప్పుకున్నారు. "అది నాకు గొప్పకాదూ !" అని చెప్పేవారు రేలంగి. రేలంగిని తొలి రోజుల్లో ప్రోత్సహించింది నాటక బృందంలోని తబలిస్టు పరదేశి అయితే, సినిమాల్లో ప్రోత్సహించింది సి. పుల్లయ్య. ఆ తర్వాత కె.వి. రెడ్డి. రేలంగిలో ఉన్న ప్రతిభని కనిపెట్టి ఆ ఇద్దరు దర్శకులూ అతనికి తగిన పాత్రలు ఇచ్చి ప్రజానీకానికి తారాబంధువును చేశారు. 'గుణసుందరి కథ' (1949)తో రేలంగి స్టార్‌గా మారి పోయాడు. సినిమాలు బాగా హిట్టయితేనేగాని, మనం ఎంత హాస్యం చేసినా పండదు' అని చెప్పే రేలంగికి ఆ మూడు చిత్రాలూ పెద్ద ఊపు నిచ్చాయి. జానపదాలూ, పౌరాణికాలూ, సాంఘికాలూ అన్నిటా పాత్రలు ధరించి వైవిధ్యం చూపిస్తూ - జనాన్ని పొట్ట చెక్కలయ్యేలా నవ్వించాడు. రేలంగి ముఖంలో 'ఎక్స్‌ప్రెషన్' పాదరసంలా పరుగెత్తుతుంది. అతను సంభాషణ చెప్పే తీరే వేరు. డిలేడ్ యాక్షన్ అని చెప్పబడే యాక్షన్ అతని పలుకుబడి. అలా, హాస్యంలో కొత్తదనాన్ని, కొత్త

విధానాన్నీ చూపించిన వాడు రేలంగి. షావుకారు (50) పాతాళ భైరవి (51) స్త్రీ సాహసం (51) బ్రతుకు తెరువు (53) వంటి అప్పటి చిత్రాల్లోని రేలంగి పాత్రలు చిరస్మరణీయాలు. ఏ దర్శకుడైతే రేలంగి చేత చిన్నా చితకా వేషాలు వేయించి, వెనకాల తిప్పుకున్నాడో ఆ దర్శకుడే అతన్ని హీరోని చేసి పక్కింటి అమ్మాయి (53) తీశాడు. హీరో వేషంతో పాటు తండ్రి వేషాలు, తాత వేషాలూ రేలంగి వేశాడు. వందలాది చిత్రాల్లో నటించినా, రేలంగి హాస్యంలో కొత్తదనం కనిపించేది 'పెద్ద మనుషులు' (1954) లోని తిక్క

రేలంగిలోని గొప్పదనం ఏమిటంటే, అతనేం చేస్తాడో ఏం చెబుతాడో తెలియక్కర్లేకుండానే తెరమీద కనిపించగానే ప్రేక్షకులు గొల్లున నవ్వడం.

అని వచ్చిన వాళ్లనూ నిరాశ పరచకుండా ఆర్థిక సహాయం అందించి ఆదరించిన వాడా చమత్కార చక్రవర్తి.

ఇంతటి నవ్వుల రేడుకీ నేనెందుకు హాస్య నటుడినయ్యానా? అన్న బాధ కూడా కలిగిందట. ఓ సందర్భంలో 'దగ్గర బంధువు ఒకరు పోతే, ఆ ఊరు వెళ్లాను. నేను వచ్చానని తెలిసి జనం గుంపులుగా పోగయ్యారు. ఆ బంధువుకు అంత్యక్రియలు జరిపి, శ్మశానానికి తీసుకు వెళ్తూ ఉంటే, పట్టలేక బావురుమని ఏడ్చాను. నా ఏడుపు చూసి వచ్చిన జనం నవ్వారు. వాళ్లు



శంకరయ్య పాత్ర రేలంగికి తలమానికం. వైవిధ్యంగా సృష్టించి ఆ పాత్రను రేలంగి తెరమీద జీవింపజేశాడు. ఇన్ని సినిమాల్లోనూ మీకు బాగా నచ్చిన పాత్ర ఏదంటే రేలంగి తిక్క శంకరయ్య పాత్రను చెప్పే వారు.

అగ్గిరాముడు (1954), విప్రనారాయణ (54) మిస్సమ్మ (55) రోజులు మారాయి (55) దొంగరాముడు (55) హరిశ్చంద్ర (56) మాయాబజార్ (57) ఇద్దరు మిత్రులు (61) నర్తనశాల (63) రాముడు భీముడు (64) ప్రేమించి చూడు (65) పిన్ని (67) మొదలైన చిత్రాల్లోని రేలంగి పాత్రలు వైవిధ్యం గలవీ, గుర్తుంచుకోదగ్గవీ.

రేలంగిలోని గొప్పదనం ఏమిటంటే, అతనేం చేస్తాడో ఏం చెబుతాడో తెలియక్కర్లేకుండానే తెరమీద కనిపించగానే ప్రేక్షకులు గొల్లున నవ్వడం. తెలుగు సినిమా హాస్యాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లి నవ్వుల వెన్నెల కురిపించిన వాడు రేలంగి.

వ్యక్తిగా కూడా రేలంగి గొప్పవాడు. సినిమాలోనే కాకుండా బయట కూడా నిత్యం అందర్నీ నవ్విస్తూ చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అందర్నీ పలకరిస్తూ తిరిగేవాడు రేలంగి. పూర్వాశ్రమంలో తాను ఒంటరిగా తిరిగిన వాడు గనక, నిత్యం తన చుట్టూ బంధుమిత్రులుండాలి. తిండి తిప్పలు సరిగా లేక అవస్థ పడిన వాడు గనక, తన ఇంట పాతిక విస్తళ్లు లేవాలి ! పిల్లకి పెళ్లి చేయాలి అని వచ్చిన వాళ్లనూ, చదువుకోవాలి

నన్ను తెరమీద ఏడవడం చూశారేగాని, నిజ జీవితంలో చూడలేదు. సినిమాలో నేను ఏడ్చినా నవ్వే జనం, బయట ఏడిస్తే కూడా నవ్వారు. అదిగో, అప్పుడనిపించిందన్నమాట - ఎందుకు హాస్యనటుడినయ్యానా అని' అని చెప్పేవారు రేలంగి - నవ్వు ఏడుపూ కలిసిఉన్న జీవితం గురించి చెబుతూ.

ఇంటిల్లిపాదినీ నవ్వించి ప్రతి ఇంట్లోనూ తన పేరు చెప్పుకుని నవ్వుకునేలా చేసిన రేలంగికి, ఎన్నో సన్మానాలు, సత్కారాలు, కనకాభిషేకాలూ జరిగాయి. అన్నింటికంటె ఇంకా ఘనమైన విషయం. దేశంలోని ఏ భాషా హాస్యనటునికీ దక్కని పద్మశ్రీ ప్రభుత్వం నుంచి తొలిసారిగా దక్కించుకున్నవాడు రేలంగి. ■



శబ్దగ్రహణ యంత్రంతో స్వామినాథన్ పక్కన సంగీత దర్శకుడు చక్రవర్తి

కదిలే బొమ్మకు శబ్దాలంకారం

జెమిని కోటేశ్వరరావు, వి. శివరాం, ఎస్.పి. రామనాథన్ వంటి తొలితరం శబ్దగ్రాహకులలో ఒకరైన స్వామినాథన్ రికార్డింగ్‌లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. 1949లో వాహినిలో అప్రెంటిస్‌గా చేరి తర్వాత సౌండ్ ఇంజనీర్‌గా ప్రమోటయ్యారు.

స్వామినాథన్

1957 వరకు అదే సంస్థలో పని చేసి ఎన్నో అపురూపమైన చిత్రాలకు శబ్దగ్రహణం నిర్వహించారు. తర్వాత హైదరాబాద్ సారధి స్టూడియోలో చేరారు. అక్కడ పని చేసింది నాలుగు సంవత్సరాలు. చేసింది అయిదారు సినిమాలు 'మాయింటి మహాలక్ష్మి' సారధికి చేసిన తొలి చిత్రం, కలసి ఉంటే కలదు సుఖం చివరి చిత్రం. 1961లో 'సారధి' వదిలి పెట్టి వెస్ట్రెక్స్ ప్రొజెక్టర్ కంపెనీలో ఇన్‌స్టాలేషన్ బాధ్యతలు చేపట్టి దక్షిణాది అంతా చుట్టివచ్చారు. 1964లో నాగిరెడ్డిగారు విజయా గార్డెన్‌లోని సౌండ్ థియేటర్ బాధ్యతలు అప్పగించి రీ ఎంట్రీ కల్పించారు. మరోసారి స్వామినాథన్ రికార్డింగ్ ప్రస్థానం మొదలైంది. దాదాపుగా తెలుగులో అందరు సంగీత దర్శకుల పాటలను, ప్రముఖ గాయకుల స్వరాలను ఆయన రికార్డు చేశారు. 1966లో బాలూ వాయిస్‌ను టెస్ట్ రికార్డింగ్ చేసి అందరికీ వినిపించి సినిమా రంగ ప్రవేశానికి పునాదులు వేసిన స్వామినాథన్ 1987లో విజయా సంస్థను వదిలిపెట్టి బాలూనిర్మించిన కోదండపాణి స్టూడియో చీఫ్ సౌండ్ ఇంజనీరుగా బాధ్యతలు చేపట్టారు. 'అండమాన్ ఖైదీ' అనే తమిళచిత్రంతో రికార్డిస్టుగా జీవితం ప్రారంభించి ఇంతవరకు 2000 చిత్రాలకు పని చేశారు. అందులో ఎక్కువ తెలుగు చిత్రాలేననీ, తాను తమిళుడే అయినప్పటికీ ఎక్కువగా తెలుగే మాట్లాడతాననీ తెలుగుపై ప్రత్యేక అభిమానం చాటుకునే స్వామినాథన్ సౌమ్యుడు, మృదుభాషి, నిరాడంబరుడు. శబ్దగ్రహణంలో వచ్చిన పరిణామాలను ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.....

మూకీ సినిమాకు శబ్దం వచ్చి చేరడంతో బంగారానికి సువాసన అబ్బినట్టయింది. తెరమీద కదిలే బొమ్మలు మాట్లాడ్డం, పాట పాడడం

మొదలుపెట్టడంతో సినిమా ఒక సమగ్రరూపం సంతరించుకుని ఈ శతాబ్దపు కళగా అవతరించింది. ధ్వని లేకుండా దృశ్యం రక్తి కట్టదు. అందుకే కదిలే బొమ్మలు వచ్చిన నాటి నుంచి ధ్వనిని జోడించే ఆలోచన మెదళ్లను దొలుస్తూనే ఉంది. కొందరు రికార్డులతో ధ్వని లోటు పూడ్చేందుకు ప్రయత్నించారు. రంగస్థల ఆర్కెస్ట్రాలతో, వ్యాఖ్యాతలతో శ్రవణానందం కలిగించడం మూకీయుగంలో సర్వసాధారణం. 'జాజ్ సింగర్' అనే ఇంగ్లీషు చిత్రం టాకీయుగానికి నాంది పలికితే అర్దెషీర్ ఇరానీ 'ఆలం ఆరా' భారతీయ టాకీ యుగానికి తెర తీసింది. తొలి తెలుగు టాకీ భక్త ప్రహ్లాద (1931) తెలుగు సినీ ప్రపంచంలో టాకీ యుగాన్ని ఆవిష్కరించింది. ధ్వని ముద్రణ విభాగం సినిమా నిర్మాణంలో కొత్తగా వచ్చి చేరింది.

తొలి నాళ్లలో మాటలైనా, పాటలైనా సెట్‌లోనే రికార్డు చేయాల్సి వచ్చేది. మొదట రెండు ఛానెళ్ల పద్ధతి ఉండేది. అంటే సెట్‌లో రెండు మైకులు వినియోగించుకునే అవకాశం ఉండేదన్నమాట. శబ్దం నేరుగా ఫిల్మ్ మీదే రికార్డయ్యేది. పాటలైతే సెట్‌లో గాయక నటులు పాడుతుంటే ఓ పక్కన ఆర్కెస్ట్రా అప్పటికప్పుడు వాద్య సహకారం అందించాలి. అటూఇటూ తిరుగుతూ పాడే పాటైతే ఆర్కెస్ట్రా ట్రాలీ మీద కూర్చుని నటులను అనుసరించాలి. (కానీ కెమెరా పరిధిలోకి మాత్రం రాకూడదు). పాట మధ్యలో ఏదైనా పొరపాటు జరిగితే మళ్లీ మొదటినుంచి చేయాల్సిందే. ఇందులో శబ్దగ్రాహకుడు పెద్దగా చేసేదేమీ ఉండదు. రెండు చానెళ్ల స్థానే తర్వాత నాలుగు ఛానెళ్లు వచ్చినప్పటికీ అది స్టూడియోకే పరిమితం. ఔట్‌డోర్‌కు వెళ్లాలంటే రెండు ఛానెళ్లేగతి. ఈ డైరెక్టు రికార్డింగ్ అమలులో ఉన్న రోజులలో గ్రామఫోన్‌ల కోసం గాయక నటులు, ఆర్కెస్ట్రా విడిగా ఆయా కంపెనీలకు వెళ్లి రికార్డు చేసి వచ్చేవారు. మైనపు డిస్క్‌లపై పాట రికార్డయ్యేది. దాన్ని ఉపయోగించి రికార్డులు తయారు చేసి అమ్ముకునేవారు. తర్వాత ప్లేబ్యాక్ పద్ధతి వచ్చింది. 'సుమంగళి' (1940-41)లోని పాటలను ముందుగా రికార్డు చేసి తర్వాత వాటి షూటింగ్ జరిపారు. ఒకరు పాడితే మరొకరు పెదవులు కదిపే పద్ధతి కాదిది. ఎవరి పాటలు వారే ముందుగా రికార్డు చేసి సెట్‌లో పెదవులు కదిలించేవారు. సౌండ్ స్టూడియోలో పాటను నెగటివ్‌పై ముద్రించి ఇచ్చేవారు. తర్వాత పాట చిత్రీకరణ సీన్స్ ఎడిట్ చేసి అతికించి సౌండ్ నెగెటివ్‌తో కలిపి ప్రింట్‌చేసేవారు. దీనివల్ల స్పష్టత పెరగడం ఒక్కటే కాకుండా ఆరెస్ట్రాలు సెట్‌లో అపసోపాలు పడే బాధ తప్పింది. మ్యూజిక్ కంపెనీలకు విడిగా వెళ్లి వాయించాల్సిన శ్రమా పోయింది. పాజిటివ్‌పై సౌండ్ ప్రింట్ చేసి ఆ కంపెనీలకు పంపితే వారు రికార్డులు తయారు చేసుకునేవారు. ముందుగా రికార్డు చేసి తర్వాత చిత్రించడమనే ఈ కొత్త పద్ధతి లోని ప్రత్యేకత క్రమంగా ఒకరు మరొకరికి పాడటమన్న ఇప్పటి 'ప్లేబ్యాక్'కు దారితీసింది. మొదట్లో పాడేవారే నటులుగా వచ్చారు. పాడలేని నటులకు ప్లేబ్యాక్ సువర్ణావకాశాలు కల్పించింది. గాయక నటుడు అనేది పోయి గాయకులు, నటులు అనే విభజన వచ్చింది. గాయకులు తెర వెనుకకు వెళ్లారు.

'తాసిల్దారు'లో నారాయణరావుకు ఎమ్మెస్ రామారావు ప్లేబ్యాక్ పాడారు. 'భాగ్యలక్ష్మి'లో ఆర్. బాలసరస్వతి కమలా కోట్నీస్‌కు ప్లేబ్యాక్ పాడారు. ముందు వెనుకల చర్చలు అలా ఉంచితే మొత్తమీద టాకీ పుట్టిన దశాబ్ద కాలానికి ప్లేబ్యాక్ వచ్చి ఒక గొప్ప మార్పునకు నాంది పలికింది. మరో దశాబ్ద కాలానికి గానీ మేగ్నటిక్ రికార్డింగ్ రాలేదు. మొదట్లో ఒక ట్రాక్ ఉండేది. క్రమంగా ట్రాక్‌ల సంఖ్య అరు వరకు పెరిగింది. అయినప్పటికీ మిక్సింగ్ అనేది రాలేదు. ఒక పాట రికార్డు చేస్తున్నప్పుడు ఏదైనా లోపం జరిగితే మళ్లీ పాటంతా రికార్డు చేయాల్సిందే. ఆరెుస్ట్రా తప్పు చేసినా, గాయకుడు తప్పు చేసినా అందరూ మొదటినుంచి ఎత్తుకోవల్సి రావడం వల్ల చాలా జాగ్రత్తలు తీసుకుని, రిహార్సల్స్ ఎక్కువగా చేసి మరీ రికార్డింగ్ మొదలు పెట్టేవాళ్లం. గాయకులు, ఆర్కెస్ట్రా ఒకేగదిలో కూర్చుంటే రేంజ్‌లను అదుపుచేయడం అసాధ్యం. అందుకని గాయకులను ఒక గదిలో, ఆరెస్ట్రాను ఒక గదిలో ఉంచే పద్ధతి మొదలుపెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆర్కెస్ట్రాను కూడా వాటిలో రకాల్ని బట్టి వేరు వేరు గదులలో ఉంచే పద్ధతి వచ్చింది. తర్వాత ఛానెళ్లను లాక్ చేసేసిస్టం రావడంతో శబ్దగ్రాహకుడు రేంజ్‌లను, టైమింగ్‌ను అదుపు చేస్తూ తను అనుకున్న రీతిలో అనుకున్న టేక్‌లు కలిపే మల్టీ ట్రాక్ మిక్సింగ్ పద్ధతి వచ్చింది. నిజానికి ఈ పద్ధతే ఇప్పటికీ కొనసాగుతోంది. కాకపోతే ట్రాక్‌ల సంఖ్య పెరిగింది. శబ్దాన్ని ఎలాంటి అనవసర ధ్వనులు లేకుండా రికార్డు చేసే అధునాతనమైన డిజిటల్ పరికరాలు వచ్చాయి. మల్టీట్రాక్ మిక్సింగ్‌లో రికార్డు చేసిన పాటను ఫిలిమ్‌తో కలిపేందుకు రెండు అంగుళాల స్పూల్ టేపుపై ఇవ్వాలి. మ్యూజిక్ కంపెనీకి పావు అంగుళం స్పూల్ టేపు ఇవ్వాలి. డిజిటల్‌లో రికార్డు చేసిన సౌండ్‌ను వీడియో కేసెట్‌పైకి ఎక్కించి ఇస్తున్నారు. క్లిక్ లేదా మెట్రొనోమీటరు రావడంతో ఒక ట్రాకులో తప్పు జరిగితే మొత్తం పాటంతా మళ్లీ రికార్డు చేయాల్సిన అగత్యం తప్పింది. రిథిమ్ చార్ట్, కీ బోర్డు రావడంతో పాట తయారు చేసే విధానమే మారిపోయింది. పాత రోజుల్లో ఆర్కెస్ట్రా, గాయకులు, సంగీత దర్శకులు అందరూ వచ్చిన తర్వాతే రికార్డింగ్ జరిగేది. పాట స్వరూపం ఇలా ఉంటుందని రికార్డిస్టుకు ఒక అవగాహన ఏర్పడేది. కానీ ఇప్పుడు స్కెలిటన్ పద్ధతి వచ్చింది. రిథమ్ బాక్స్, కీ బోర్డు సహాయంతో స్కెలిటన్ తయారు చేసి ఇస్తున్నారు. గాయకులు వివిధ వాయిద్యాలు వాయించేవారు ఎవరికి వారు వేరు వేరు సమయాలలో రికార్డు చేస్తారు. ట్రాక్‌ల సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరగడంతో ఈ పరిస్థితి వచ్చింది. స్పష్టత దృష్ట్యా చూస్తే ఇది మంచి పరిణామమే కానీ అంతిమంగా పాట ఎలా ఉంటుందనేది శబ్దగ్రాహకునికే తెలియదు. అంతా యాంత్రికంగా జరిగిపోతుంటుంది. పాటల సంగతి అలా వదిలేస్తే డైలాగుల రికార్డింగ్ మాత్రం చాలాకాలం వరకు సెట్‌కే పరిమితమై పోయింది. సెట్‌లో పొడవాటి గడకర్రకు కట్టిన మైకు నటులకు చేరువగా ఉండేలా ఎత్తి పట్టుకునేవారు. అప్పుడప్పుడు ఆ మైకు సీన్‌లో కనిపించడము జరిగేది. 70 వ దశకంలో స్టూడియోకు వచ్చి డైలాగులు డబ్బింగ్ చెప్పుకునే పద్ధతి వచ్చింది. ఇది క్రమంగా మాటలకు కూడా ప్లేబ్యాక్ తరహాలో మరొకరు గాత్రం ఎరువిచ్చే ఆచారం మొదలైంది. సాధారణంగా రీ రికార్డింగులో సెట్ సౌండ్ (అంటే డైలాగులు), నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్ కలిపి ఇస్తాడు సౌండ్ రికార్డిస్టు. ట్రాక్‌లను నియంత్రించే అవకాశం వచ్చిన తర్వాత నటులు సౌండ్ స్టూడియోకు వచ్చి తమ డైలాగులు తామే చెప్పడం మొదలుపెట్టారు. పాడలేని వారే కాదు ఆయా భాషలలో మాట్లాడలేని వారు, డైలాగులు సరిగా చెప్పలేని వారు కూడా నటులయ్యేందుకు అవకాశం ఏర్పడింది. ■



పరిశ్రమ అభివృద్ధిలో
పాలు పంచుకుంటున్న
ఆంధ్రప్రభ
చేపట్టిన ఈ బృహత్కార్యాన్ని
హర్షిస్తూ...

చంద్రబోస్
గేయ రచయిత

అతడు వేదాంతి


చార్లీ చాప్లిన్ మొదలు... రాజ్‌కపూర్ వరకూ హాస్యనటులలో వేదాంత ధోరణి కనిపిస్తుంది.

కాలం ఎప్పుడూ ఒకలా వుండదు. వయసు వృద్ధాప్యాన్ని నామీదకు బలవంతంగా నెట్టేస్తోంది.

డైరీలో పేజీలు అయిపోతున్నాయి... ఆఖరి పేజీదగ్గర పడుతోందేమోనని భయం...

మనిషి బ్రతికివుండగా... గొప్పవాడు అని చెప్పించుకోడం గొప్పకాదు! మనిషి చచ్చిపోయిన తర్వాత... గొప్పవాడు అని చెప్పుకోవాలి -

ఈమాటలు రాజబాబువి.



తన 39వ ఏట... హాయిగా పుట్టినరోజు చేసుకుంటూ రాజబాబు చెప్పిన వేదాంతం ఇది.

'నిజం చెప్పాలంటే... నా గతాన్ని నేను ఎప్పుడూ మర్చిపోను! నా దృష్టిలో గతాన్ని మరిచిపోయిన మనుషులు... చితిమీద శవాలలాంటివారు. ఇలా ఎందుకంటున్నానంటే.. గతంలో నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి. ఆ పాఠాలే ముందు జీవితానికి దారి చూపిస్తాయి... అంటూ రాజబాబు తన గతం గురించి ఎన్నో సంగతులు చెప్పాడు -

నేను నరసాపురంలో 1936 అక్టోబర్ 20న పుట్టాను. మండపేటలో కొంచెం పెరిగాను -. కొంచెమే చదువుకున్నాను. కానీ రాజమండ్రిలోనే పెద్దవాణ్ని అయ్యాను. అక్కడే బాగా చదువుకున్నాను. రాజమండ్రిలో నాకు చాలామంది స్నేహితులు వున్నారు. వాళ్ళే... నాజోక్స్... నా కామెడీ యాక్షన్ చూసి ఆనందించేవారు. సినిమాల్లోకి వెళ్ళమని ప్రోత్సహించేవారు. రాజమండ్రిలో రిక్షాకార్మికులకు నేనంటే చాలా యిష్టం! నేను చేసే మిమిక్రీ చూసి మెచ్చుకున్న తొలి ప్రేక్షకులు... రాజమండ్రివారే!... బాబూ ఫోటో స్టూడియో మిత్రులు బాబూరావు... నవాబ్ జాన్ నా ఫోటోలు తీసి ఇచ్చారు. వారణాసి వారి అబ్బాయి చిట్టిబాబు.. కొల్లూరి శాస్త్రిగారు... చున్నాయనగారు వీళ్ళంతా నన్ను కష్టాల్లో ఆదుకున్నారు - మద్రాసు పంపించారు'.

నేను 1960లో ఫిబ్రవరి 7వ తారీఖున మద్రాసులో తొలిసారిగా అడుగుపెట్టాను. ఆ మర్నాడు... సంగీత దర్శకులు రాజేశ్వరరావుగారి బావమరిదిగారి పెళ్ళిలో మిమిక్రీ చేసే అవకాశం కలిగింది. ఎంతో ఆనందించాను! అయితే... మిమిక్రీ అవకాశం వచ్చినంత త్వరగా సినిమావేషం ఎవరిస్తారు? చాలా ప్రయత్నాలు చేశాను - చాలా తిరిగాను... అలా తిరిగే రోజుల్లో మూడు రోజులు వరుసగా నిరాహారదీక్ష చెయ్యవలసివచ్చింది. మీకు మద్రాసు తెలుసుగా... మద్రాసులో ఎన్.ఎస్. కృష్ణన్‌గారి శిలా విగ్రహం వున్న రోడ్డులోనే రాజసులోచనగారి ఇల్లువుంది. ఆ ఇంటిముందు ఓ తోటమాలి వుండేవాడు. నిరాహార దీక్ష మూడురోజులూ.. ఆ మహానుభావుడే నాకు మంచినీళ్ళు ధర్మం చేశాడు. నాకు వేషాలు దొరికినతర్వాత... ఆ తోటమాలికోసం వెళ్ళాను... కనిపించలేదు!... ఇప్పుడు నేను ఎక్కడవున్నాను? వేషాలకోసం తిరుగుతూ రోడ్డుమీద వున్నాను. ఆ

'నిజం చెప్పాలంటే... నా గతాన్ని నేను ఎప్పుడూ మర్చిపోను! నా దృష్టిలో గతాన్ని మరిచిపోయిన మనుషులు... చితిమీద చేర్చబడిన శవాల లాంటివారు. ఇలా ఎందుకంటున్నానంటే.. గతంలో నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి. ఆ పాఠాలే ముందు జీవితానికి దారి చూపిస్తాయి...

సమయంలో... నటుడు దర్శకుడు అయిన అడ్డాల నారాయణరావుగారి పిల్లలకు ప్రైవేటు చెప్పడానికి ఒప్పుకున్నాను. నేను రాజమండ్రిలో టీచర్‌గా పనిచేశానుగా! ఆ విధంగా అడ్డాల నారాయణరావు గారి పిల్లలకి ట్యూషన్ చెప్తూ.. ఆయన తీసిన 'సమాజం' చిత్రంలో చిన్నవేషం.. చాలా చిన్నవేషం వేశాను. అదే... నా తొలివేషం! అదే నా తొలి చిత్రం.

అయితే... నాకు నటునిగా గుర్తింపు తెచ్చిన మహానుభావులు... రావికొండలరావుగారు... డాక్టర్ రాజారావుగారు. కొండలరావుగారి.. నాలుగిళ్ల చావిడి., కుక్కపిల్ల దొరికింది నాటకాలు, రాజారావుగారి అల్లూరి సీతారామరాజు నాటకం... నన్ను నటునిగా నిలబెట్టాయి-.

ఆ తర్వాత - స్వర్ణగౌరి... తల్లితండ్రులు... కులగోత్రాలు... చిత్రాల్లో చిన్నచిన్న వేషాలు వేశాను. తోటలో పిల్ల కోటలో రాణి చిత్రంలో మంచి హాస్యపాత్ర ఇచ్చారు. వాణిశ్రీగారి మేకప్‌మాన్ మాధవయ్యగారు నన్ను విఠలాచార్య దగ్గరకు తీసుకువెళ్ళారు. ఆయన నాకు మూడు వందల యాభై రూపాయల చెక్కు ఇచ్చారు. అదే నేను తొలిసారిగా తీసుకున్న చెక్కు - తమాషా ఏమిటంటే... చెక్కు తీసుకున్నాను కానీ... ఆ చిత్రంలో వేషం వేయడానికి కాల్‌షీట్లు కుదరలేదు.

ఓసారి జగపతి రాజేంద్ర ప్రసాద్‌గారు నాకు అంతస్తులు చిత్రంలో పిలిచి వేషం ఇచ్చారు. నేను లోలోపల భయపడుతూనే - ' మరి... తమరు నాకు వెయ్యిరూపాయలు ఇస్తారా?' అని అడిగాను. ఆయన నాకు పదమూడు వందలరూపాయలు ఇచ్చారు. ఎంతో ఆనందించాను... అదే బోణీ!... అంతే... ఇక నాకు తిరిగి చూడటానికి టైం దొరకలేదు... చాలా చిత్రాల్లో నటించాను. ఇది నా తొలి మలుపు! వేషాలకోసం తిరిగిన నేను... తీరికలేని హీరోని అయాను. బిజీబిజీ హీరోని అయాను...

అలాగే - నా జీవితంలో మరో మలుపు... నా ప్రేమ వివాహం. లక్ష్మీ అమ్మలు ప్రేమించి... 1965లో డిశంబర్ 3న పెళ్ళి చేసుకున్నాను. అమ్మలు... నా జీవితంలో ప్రవేశించిన దేవత... నిజంగా మహాలక్ష్మి -

చిత్రరంగంలో ప్రవేశించిన 14 ఏళ్ళలోనే 300 పైగా చిత్రాల్లో నటించానంటే నాకే ఆశ్చర్యం! ఇన్ని చిత్రాల్లో నటించినా... నాలో ఏదో అసంతృప్తి! ఈ జీవితంలో మనం ఏం సాధించాం?... ఏం సాధించాం అని ఆలోచించడానికే టైము దొరకని బిజీ లైఫా? నిజంగా... ఈ ఐశ్వర్యంలో సుఖం వుందా? లేదు! ఆ రోజుల్లో ఆ కష్టాల్లో... ఆనందం వుంది... నిజానికి ఇవాళ ఆనందంలేదు...

అందుకే - నా పుట్టినరోజునాడు... నాలుగు మంచిపనులుచేసి... నలుగురికి మంచి చెయ్యాలని... రాజబాబు పబ్లిక్ ట్రస్టు ఏర్పాటుచేసి - పెద్దలను సన్మానించి... మూడురోజులు నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేయించాను.


నేను నా పుట్టినరోజునాడు చేసిన తొలి సన్మానం... హాస్యనటులు బాలకృష్ణగారికి! ఎందుకో చెప్పనా... నేను సినిమాల్లోకి రాకముందు పాతాళభైరవి చిత్రం తొంభయిసార్లు చూశాను! అందులో బాలకృష్ణగారి నటనే... నాలోని నటుణ్ని ప్రోత్సహించింది. అందుకే వారిని సన్మానించి కృతజ్ఞతలు చెప్పుకున్నాను...' అన్నాడు రాజబాబు.


రాజబాబు... ఆ విధంగా తన ప్రతి పుట్టినరోజునాడూ... ఒక ప్రముఖుణ్ని సన్మానించి... మూడు రోజులు చక్కటి నాటక ప్రదర్శనలు ఏర్పాటుచేసేవాడు - రాజబాబు ఎప్పుడూ ఓ మాట అనేవాడు - 'నా డైరీలో పేజీలు అయిపోతున్నాయి. ఆఖరి పేజీ దగ్గరపడుతోందని భయంగావుంది. అందుకే... త్వరత్వరగా మంచిపనులు చెయ్యాలి...'

రాజబాబులో ఎన్నో ఆశలువున్నాయి. ఆశని మించి ఆశయాలు వున్నాయి! భయపడుతూ బ్రతకడం కంటే... ధైర్యంగా బ్రతకాలి'... అనేవాడు కానీ - అకాల మృత్యువుకే బలి అయాడు - ఆశలన్నీ అర్ధంతరంగా వదిలేసి వెళ్ళిపోయాడు -

మనిషి బ్రతికివుండగా గొప్పవాడు అనిపించుకోడం కాదు... చచ్చిపోయిన తర్వాత... గొప్పగా బ్రతకాలి అని... రాజబాబు చెప్పినట్టుగానే రాజబాబు చచ్చిపోయినా... ప్రేక్షకుల మనసుల్లో బ్రతికేవున్నాడు... బ్రతికే వుంటాడు!

- గీతా







* **Insurance Helpline** means a complete and flexible solutions for the commercial and personal requirements; a hassle free service with a smile. **But we are no middle men.**

సమాజానికి తన సేవలతో ఒక సరికొత్త వెలుగును ప్రసాదించటానికి ఉద్భవించింది ఇన్సూరెన్స్ హెల్ప్‌లైన్ సొసైటీ. ఇది వ్యాపార సంస్థకాదు. ఇది కేవలం సామాజిక సేవా సంస్థ.

* **Insurance Helpline** will enable you to plan the insurance cover to protect you and your properties. So that you may relax.


ప్రమాదాలు సంభవించినప్పుడు ఆదుకోవటానికి రాష్ట్రప్రభుత్వం అనేక ఆర్థిక సహాయ పథకాలను ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావటానికి ఇన్సూరెన్స్ హెల్ప్‌లైన్ సొసైటీ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య, మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. ప్రాణ నష్టం. ఆస్తి నష్టం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ హెల్ప్ లైన్ సొసైటీని వెంటనే సంప్రదించండి.

Want to know more about Helpline?
Please do drop at our ***Insurance Helpline*** *office without hesitation on working days between 4 pm to 7pm.*

ఇన్సూరెన్స్ గురించి ఎలాంటి సమస్య వున్నవారయినా ఆదివారం తప్ప మిగిలిన దినాలలో సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల మధ్య ఇన్సూరెన్స్ హెల్ప్‌లైన్ సొసైటీ కార్యాలయానికి వచ్చి మీకు కావలసిన సహాయ, సహకారాలను పొందవచ్చు.

INSURANCE HELPLINE

RESEARCH : SURVEY : GUIDANCE
LIFE & NON-LIFE CLAIMS CARE SOCIETY, (Regd.)
#441, IV FLOOR, AL-KARIM TRADE CENTRE, RANIGUNJ, SECUNDERABAD - 500 003 A.P. (INDIA)
PHONE : 040-7820400 FAX: 040-7820400,
PAGER NOS: 9628-927104, 926720, 906713.



మాధుర్యాలు ఇటు మళ్ళించిన వాళ్ళు

వి.ఎ.కె. రంగారావు

(తెలుగు సినీ సంగీతాన్ని సుసంపన్నం చేసిన సంగీత దర్శకుల ప్రతిభావ్యుత్పత్తులను విశ్లేషించే ప్రయత్నమే ఈ వ్యాసం)

బి.ఎన్.ఆర్

తెలుగు సినిమా సంగీత దర్శకులలో మొదటి వాడు కాదు బి.ఎన్.ఆర్. (భీమవరపు నరసింహారావు) కాని అగ్రగణ్యుడు నాటకాల పోకడల పాత పొదరిళ్లను సడలించి యిది సినిమా సంగీతం అని కొత్తదనం వినిపించి లలిత స్వర విరజాజి పూవు పందిళ్లను వెలయించినవాడు కనుక.

అతని మొదటి చిత్రం సారథీవారి 'మాలపిల్ల' (1938). అంతకుముందే నాటక రంగంలో అతనుపేరు పొందిన హార్మోనిస్టు. స్థానం నరసింహారావు స్వంత బృందమైన తెనాలి శ్రీరామవిలాస్ సభకు హార్మోనిస్టుగా ఉండగా ఆంధ్రదేశమంతటా విజయ దుందుభి మ్రోగించిన 'కృష్ణ తులాభారం' నాటకాన్ని గ్రామఫోన్ రికార్డుల సెట్టుగా స్థానం యిచ్చారు. అందులో బి.ఎన్.ఆర్. కృష్ణ గా(పా)త్రధారి. ఆయన పాడిన పాటలు పద్యాలు వింటుంటే ఆ కంఠంలోని మార్దవం, సుడులు లలితంగా మాటలలో భావ వ్యక్తీకరణ తిప్పగలిగిన నైపుణ్యం, ఉచ్ఛరణ స్పష్టత యీనాటికీ చెవులకు కట్టినట్లుంటుంది. ఇటువంటి మహత్తర దివ్య రూపకాన్ని గ్రామకో వారు కాని మరెవ్వరు కాని (దీని కాపీరైటు చెల్లిపోయినది కాన ఎవరైనా దీనిని పునస్సరఫరా చేయవచ్చు) విడుదల చేయకపోవటం వారి చిత్తం మన దౌర్భాగ్యం.

బి.ఎన్.ఆర్. ఆఖరి చిత్రం రాగిణీవారి 'అర్ధాంగి (1955). ఇందులో తనెంతగానో అభిమానించిన యువ సంగీత దర్శకుడు అశ్వత్థామ స్వరపరిచిన పాటలూ ఉన్నాయి. 'పెళ్లి ముహూర్తం కుదిరిందా పిల్లా నీ పొగరణిగిందా' అన్నది నూటికి నూటైదు పైసలు తెలుగుదనం కుమ్మరించు బి.ఎన్.ఆర్. వరసే.

'మాలపిల్ల' సంగీతం ప్రజలకు చాలా నచ్చింది. వినటానికి కొత్తగా ఉంది. హాయిగా ఉంది. హిందీ పాటలను అనుకరించకుండానే బహుళ ప్రజాదరణ పొందింది. అంతే కాదు, వరసకోసం పాటలోని మాటలను సాగదీయడమో కుదించడమో జరగలేదు. దీనివలన బసవరాజు అప్పారావు భావగీతాల మాధుర్యం తుట్టెను పిండిన తేనెలా తేటగా తియ్యగా తిన్నగా చెవుల సోకింది, మనసుకి పట్టింది.

కాంచనమాల, సుందరమ్మ, గాలి వెంకటేశ్వరరావు పాడిన 'నల్లవాడే గొల్లపిల్లవాడే, 'వేణు మనోహర గానము, ఆమబ్బు యీ మబ్బు' పాటలలో వాద్యానుసరణలూ కొత్త పుంతలు తొక్కాయి. అంతకు ముందు పల్లవికీ అనుపల్లవికీ, అనుపల్లవికీ చరణానికీ, మళ్లీ చరణానికీ పల్లవికీ మధ్య ఉండే బి.జి.ఎమ్ ముక్కలు (బాక్‌గ్రౌండ్ మ్యూజిక్ బిట్స్) పల్లవి స్వరాలనే తిరిగి తోడేవి. లేకపోతే ఆ రాగంలో పైకి వెళ్లి వచ్చేవి. ఇందులో అలాకాక వేటికవే ఒక అస్తిత్వాన్ని కలిగి పాడబడిన పాట భాగం చివరి స్వరం ఆధారంగా మొదలై పాడబోయే పాటభాగం మొదటి స్వరాన్ని అందమైన వారధితో కలిపేవి. ఇంతకు మునుపు ఉన్న అన్ని వాద్యాలు, అయిదో పదో, ఒకే స్వరాలను ఒకే మారు వాయిస్తే, బి.ఎన్.ఆర్. నేతృత్వంలో ఒకో వాద్యమో రెండేసి వాద్యాలో తమ ప్రత్యేకతను తెలిపే విధంగా ఒకోమారు పలికేవి. ఇది యీనాడు అతి సాధారణమైపోయింది. వేణువుపై వాయించింది స్వరానికి స్వరం వీణ మీదా, వాయులీనం మీదా పలికించవచ్చు. కాని ఒకో వాద్యానికొకో ప్రత్యేకమైన స్పందన కలిగించే శక్తి ఉంటుంది. ఇది గమనించి సినిమా పాటల వాద్యానుసరణలో దానిని ప్రథమంగా పదిలపరిచిన వాడు బి.ఎన్.ఆర్.

బి.ఎన్.ఆర్. ఆఖరి చిత్రం రాగిణీవారి 'అర్ధాంగి (1955). ఇందులో తనెంతగానో అభిమానించిన యువ సంగీత దర్శకుడు అశ్వత్థామ స్వరపరిచిన పాటలూ ఉన్నాయి. 'పెళ్లి ముహూర్తం కుదిరిందా పిల్లా నీ పొగరణిగిందా' అన్నది నూటికి నూటైదు పైసలు తెలుగుదనం కుమ్మరించు బి.ఎన్.ఆర్. వరసే.

ఆ చిత్రంలోనే 'రాధను రమ్మన్నాడు'పాడే పాత్ర చిత్రీకరణ 'పరిణీత' 1995, హిందీ) లోని 'చలే రాధేరాణి'ని పోలి ఉన్నా వరసలో ఏ మాత్రం అనుసరణా లేదు.

రాగిణీ సంస్థలో పి. పుల్లయ్య, పి. శాంతకుమారిలతో బాటు బి.ఎన్.ఆర్ కూడా భాగస్వామి. కాబట్టి యీ సంస్థ నిర్మించిన అన్ని చిత్రాలలో పేరిచ్చిన సంగీత దర్శకుడు వేరైనా - బి.ఎన్.ఆర్. వరసవొకటో రెండో వుండేవి. సి.ఆర్. సుబ్బరామన్ సంగీత దర్శకత్వంలో వెలువడిన 'ధర్మదేవత' (1995)లో 'చిందువేయవోయీ చిన్ని కృష్ణయ్య' బి.ఎన్.ఆర్. మార్కు మధురిమ గలదే.

అంతకు మునుపు స్వంతంగా ఒక చిత్రం నిర్మించి చేతులు కాల్చుకున్నాడు బి.ఎన్.ఆర్. ఆ

చిత్రం 'మీరాబాయి' (1940). మిస్ చెలం అనే కొత్తమ్మాయిని హీరోయిన్‌గా పరిచయం చేయడమే కాకుండా ఆమెకు నేపథ్యం పాడటానికి కొత్త కంఠాన్నీ ఉపయోగించాడు (పాతికేళ్ల తరువాత ఆమె పేరు ఎంత ప్రయత్నించినా గుర్తుకు తెచ్చుకోలేకపోయాడు). దాంట్లో పాటలు ఒకటో రెండో మీరావి. ఒకటి జయదేవునిది. తక్కినవి సాహిత్య సంపదలో వాటికేమాత్రం తీసిపోనివి. వ్రాసిందెవరు? కాటూరి వేంకటేశ్వరరావు. ఇవి వారి, పన్నీటి జల్లు'లో చూడవచ్చు.

'ఆలమందలలోన ఆడేటి కృష్ణమ్మ' మాండ్ రాగంలో ('వెండికంచాలలో' 'నా హృదయ పేటికలో నాట్యమాడే దేవ' కళావర్ రింగ్ స్టేజిపైన ఆడి రికార్డుపై పాడిన 'రాతిరినాటకమైనది మొదలుగా రాదుగదా నిదురా' అన్నీ యీ రాగంలోవే) విన్న విన్నాణాలతోనే కొత్త సోయగాలు కురిపించాడు.


ప్రతిభా వారికి 'దొంగలున్నారు జాగ్రత్త' (1958) రెండు భాషల్లో డైరెక్టు చేశాడు బి.ఎన్.ఆర్. అందులో 'చమురుంటేనే దీపాలోయీ నిజమంటేనే కోపాలు', 'వలపే పులకింత' పాటల చిత్రీకరణలో బి.ఎన్.ఆర్. సంగీత పాటవం కంటికీ తెలుస్తుంది.

ఇన్ని చేసినా అతన్ని బహుముఖ ప్రజ్ఞావంతుడనటానికి వీలులేదు. ఏక ముఖ ప్రజ్ఞే అతనిది. కాని ఏమి ప్రజ్ఞ! ఏమి పాటవం? షష్ఠ్యబ్ది పూర్తి చేసికొన్న తరువాత కూడా తన పాటలు చవులూరించగలిగే పాటలు. నిత్యయవ్వనంతో శ్రోతను నిలవేయగలిగే పాటలు.

చిత్తూరు వి. నాగయ్య

బహుముఖ ప్రజ్ఞావంతుడని సినిమా సంగీత ప్రపంచంలో చెప్పుకోదగ్గ వాడొక్కడే. చిత్తూరు వుప్పలదడియం నాగయ్య.

నాటకాల నటుడు. కర్ణాటక సంగీత కచేరీలనిచ్చి తమిళదేశంలో ఔననిపించుకొన్న విద్వాంసుడు. శాస్త్రీయ సంగీతంలో కీర్తనలూ, పదాలూ, జావళీలూ, నాటకాల పాటలూ పద్యాలు, సెట్లూ రికార్డులిచ్చిన ఘనుడు. సినిమాలలో ఉపపాత్రలో ప్రవేశించి హీరోగా, దాదాపు విలనుగా, భక్తునిగా వృద్ధ కారెక్టరాక్టర్‌గా వందలాది చిత్రాలలో నటించిన మేటి. నిర్మించినవి నాలుగు చిత్రాలే అయినా (భాగ్యలక్ష్మి, త్యాగయ్య, నా యిల్లు భక్త రామదాసు) రెండింటితో శాశ్వత యశస్సునార్జించిన నిర్మాత. 'భాగ్యలక్ష్మి' (1943) చిత్రానికి పి. పుల్లయ్య దర్శకుడు, బి.ఎన్.ఆర్. సంగీత దర్శకుడు. వీరి సారధ్యంలో సిద్ధించిన పాటలు 'తిన్నెమీది సిన్నోడ' 'చేస్తాను పెళ్లి కొడుకుని చేస్తాను' 'వారే ధన్యులు కారా', 'రామలాలి', 'ఆడనా పాడనా ఆడుచు పాడుచురానా' తక్కిన చిత్రాలకు తనే దర్శకుడు త్యాగరాజు రామదాసు చూపిన మార్గంలో పయనించిన సంగీత దర్శకుడు.



'త్యాగయ్య' (1946)లోని 'ఎందరో మహానుభావు'లొక్కటి చాలు అతని శాస్త్రీయ పరిజ్ఞానం తెలుసుకొనేందుకు. ఆమూడు నిమిషాల్లో పంచరత్న కీర్తనను అంతకంటే బాగా పాడేవారుంటారా అన్నది తేలని విషయం. 'రామదాసు' (1964) సమయానికి అతని గొంతులో సారళ్యం తగ్గినా పాటతో నటించే శక్తి తగ్గలేదు.

నటునిగా అతని మొదటి చిత్రం 'గృహలక్ష్మి' (1938). సంగీత దర్శకునిగా తొలిచిత్రం 'వందేమాతరం' (1939) అప్పటినుంచి వాహినీ సంస్థకు ముఖ్యపాత్రధారిగా సంగీత దర్శకునిగా పని చేసిన అయిదు చిత్రాలలోనూ (సుమంగళి-40, దేవత-42, భక్త పోతన-43, స్వర్గసీమ-45, యోగివేమన-47) తను పాడిన పాటలు, చేసిన సంగీతం ఆ తరానికి తలమానికం.

పాటతో నటించడం, పాడిన తీరుతో పాత్ర పోషణ చేయడం ఏనాడో వ్రాసిన భరత శాస్త్రంలోనూ వున్నది. నూరేళ్ల తెలుగు నాటకాలలోనూ జరిగింది. అయితే నాగయ్య యీ పనులు మొదటి మారుగా చేశారు. తెరమీద. అంతకు ముందు నాటక రంగంపై జరిగిన దానికీ దీనికీ తేడా వుంది. అక్కడ గొడ్డలితో చెట్టుకొట్టడం. ఇక్కడ సూదితో ముల్లు తీయడం.

నాగయ్య పాటరాని వారితో పాడించాడు, ఆ పాటలు ప్రజలను మెప్పించాయి. కుమారి పాడిన 'రాధనిటు దయమాలీ విడచి', 'మాలతి పాడిన 'వస్తాడే మా బావ' (సుమంగళి) కాంచనమాలతో 'సుందరమాలతి', 'మురళీ ఓ మురళీ' (డ్యూయెట్లు) (వందేమాతరం) హేమలతతో 'నమ్మితినమ్మ సీతమ్మ' (భక్తపోతన)

నాగయ్య పాటరాని వారితో పాడించాడు, ఆ పాటలు ప్రజలను మెప్పించాయి. కుమారి పాడిన 'రాధనిటు దయమాలీ విడచి', 'మాలతి పాడిన 'వస్తాడే మా బావ' (సుమంగళి) కాంచనమాలతో 'సుందరమాలతి', 'మురళీ ఓ మురళీ' (డ్యూయెట్లు) (వందేమాతరం) హేమలతతో 'నమ్మితినమ్మ సీతమ్మ' (భక్తపోతన) వీటికుదాహరణలు.

వీటికుదాహరణలు.

ఇక పాడగలిగే బెజవాడ రాజరత్నంతో 'జాగేలా' 'మగవారినిలా నమ్మరాదె చెలీ' సూర్యకుమారి విశ్వేశ్వరమ్మలతో 'భజనే మో దజనకమురా' 'ఎన్నో నోములు' ఏ తీరుగనను' (దేవత), భానుమతితో 'మంచిదినము నేడే', బి.జయమ్మతో 'మేలుకో కృష్ణా' (స్వర్గసీమ) పాటలు వందలు పాడిన వారి పాటలలో కలికితురాయిలు.

తాను పాడిన 'ఎన్నాళ్లుండెద' (దేవత) 'దీన నిరుద్యోగి '(వందేమాతరం) 'హాయిసఖి' (స్వర్గసీమ) 'వదలజాలరా,' ' అందాలు చిందేటి' (యోగివేమన) 'ఆడబ్రతుకే మధురం' 'పసుపు కుంకుమా' (సుమంగళి) పాటలు సినిమా పాటలెలా చేయాలో ఎలా పాడాలో తెలిపే పాట గ్రంథాలు. వీటిలో గేయ భాగాలకు అన్నిటా సమ ఉజ్జీలు వాద్యగోష్ఠులు. వాసనా రుచీ రావలసినంత రాబట్టడానికి ఏ పప్పు మొదటినుంచీ ఉడకాలో, టమాటా ఎలా మధ్యలో వేయాలో, చింతపండెప్పుడు చేర్చాలో, కరివేపాకు రెమ్మ చివర్న ఎలా వేసి తీయాలో వాద్యగోష్ఠికి సంబంధించినంతవరకతనికి తెలిసినంత మరొకరికానాడు తెలియదు.

నాగయ్య మూడు బాధ్యతలు వహించి రూపొందించిన 'నా యిల్లు' (తెలుగు, తమిళం, 1953)లో వీణ చిట్టిబాబుతో చిన్నవేషం వేయించాడు. విద్యను వేంప్‌గా పరిచయం చేశాడు. ఆమెకు రెండు హిందీ పాటలు మీనాకపూర్‌తో పాడించాడు. ఇవన్నీ ఒక ఎత్తు

గ్రామఫోన్ కంపెనీలో నెలజీతపుసంగీత దర్శకునిగా పని చేస్తున్న ఆర్.ఎన్. చిన్నయ్య అతనికి సహాయకుడైన సి.ఆర్. సుబ్బరామన్ కలిసి మొదటిసారిగా సంగీత దర్శకత్వం వహించిన చిత్రం తమిళనాడు టాకీస్ వారి 'చెంచులక్ష్మి' (1943). పేరుకి చిన్నాయన పేరున్నా చేసిందంతా సి.ఆర్. సిన్నవాడేనని ఆర్. బాల సరస్వతి అభిప్రాయం.

బాలసరస్వతి, జిక్కి (రికార్డుపై యిద్దరే; సినిమాలో నాగయ్య కూడా) పాడిన 'అదిగదిగో గగనసీమ' ఒకటి. సారంగ రాగానికి సువర్ణ రూపం. దీని విత్తనం మబ్బు తునకలన్న ఒక రాగమాలికలో (సుమంగళి) ఉంది. కాని యీ చెట్టు దివ్య పారిజాతం. ఎం.ఎల్. వసంతకుమారి, టి.ఎ. మోతీ కూడా యీ పాట పాడారు.

చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్లైని వాగ్గేయకారునిగా సామాన్య ప్రజానీకానికీ, నాట్య జగత్తుకీ పరిచయం చేసిన 'మధురానగరిలో' 'త్యాగయ్య'లో బాలల నాట్యంగా ప్రవేశపెట్టారు. ఆ తరువాత ఆంధ్రుల భైరవైన ఆ ఆనందభైరవిలో ఎన్ని సినిమా పాటలు వచ్చినవో (ఎవరేపిలచేరల్లన మెల్లన- మల్లీశ్వరి; పిలచే మురళికి - ఆనందభైరవి)

పాత్రోచితమైన పాటకు నాగయ్య సంగీతం నిత్యనూతనమైన ఉదాహరణ. అదీ అతని స్వరఘనకార్యం.

సి.ఆర్. సుబ్బరామన్

ప్రజలకు స్మృతిపథంలో ఒక సంగీత పాన(కాల)శాలగా మిగిలి యిప్పటికీ మత్తెక్కిస్తున్న 'దేవదాసు' (తెలుగు, తమిళం 1953), భానుమతీ-నాగేశ్వరరావులకు వెలుగారని వెండితెర వలపు జంటగా పేరిచ్చిన 'లైలామజ్ను' (1949) చిత్రాలకుసంగీత స్రష్ట సి.ఆర్. సుబ్బరామన్. ఇవి రెండే యీనాడు తెలుగు ప్రజలకందేచిత్రాలు, అతను సంగీతమందించిన చిత్రాలు ఒక యిరవై ఉన్నా. ఆ రెండూ చాలు అతని కీర్తిని సినిమా సంగీత చరిత్రలో ఒక బంగారు రంగారు ప్రకరణం చేయడానికి.

గ్రామఫోన్ కంపెనీలో నెలజీతపుసంగీత దర్శకునిగా పని చేస్తున్న ఆర్.ఎన్. చిన్నయ్య, అతనికి సహాయకుడైన సి.ఆర్. సుబ్బరామన్ కలిసి మొదటిసారిగా సంగీత దర్శకత్వం వహించిన చిత్రం తమిళనాడు టాకీస్ వారి 'చెంచులక్ష్మి' (1943). పేరుకి చిన్నయ్య పేరున్నా చేసిందంతా సి.ఆర్. సిన్నవాడేనని ఆర్. బాలసరస్వతి అభిప్రాయం. చెంచులక్ష్మి పాత్రకు (కమలాకొట్నీస్) యీమె పాడిన కుంతలవరాళిరాగ భక్తిగీతం 'కనిపించితివా నరసింహా, కనికరించినావా యీ లీలా', 'ఏరీ ఏరీ నా సరిసమాను లికనే' అని వనవిహారం చేస్తూ పాడిన పాటా చెప్పుకోదగ్గవి. ఇప్పటికీ పాడుకోదగ్గవి.


ఈ సినిమా టైటిల్ మ్యూజిక్‌లోను, గూడెం డాన్సు వాద్యగోష్ఠిలోనూ మొదటిమారుగా లాటిన్-అమెరికన్ సంగీత వాద్యాలు, పోకడలూ ప్రవేశ పెట్టింది సుబ్బరామనే. దీనికి కాస్త ముందుగా జెమినీవారి 'మంగమ్మ శపథం' (1934)లో ఎస్.రాజేశ్వరరావు అలాంటి పాటలు వినిపించినా, అవి కార్మన్ మిరండా పాటలకు అనుకరణలు. వాటి వాద్యగోష్ఠిలో కూడా సుబ్బరామన్ అమరికలో ఉన్నంత లాటిన్ అమెరికన్ పటిష్టత లేదు.

కొందరు సంగీత దర్శకులు పెద్ద గాయకులను పిలిపించి వారి కంఠంలో పలకని సంగతులు ఆ పాటలో పెట్టి వారు వాటిని సరిగ్గా పాడలేకపోతే రాక్షసానందం పొందడం యీ పరిశ్రమ పాతకాపులకు తెలిసిన విషయమే. సుబ్బరామన్ దానికి పూర్తిగా వ్యతిరేకి. ఎవరిని పాటకుఎన్నుకొన్నా ఆ కంఠానికి అందగించే అలలూ అలరులూ ఆ వరసలో పొదిగి 'ఈ పాట మరొకరు పాడలే'రనిపించే వాడు.

బాలసరస్వతి 'స్వప్న సుందరి' (1951)లో పాడిన ఈ సీమ వెలసిన హాయీ', 'ఓ పరదేశీ' 'నటనలు తెలుసునులే', ఎం.ఎల్. వసంతకుమారి 'పెళ్లికూతురు' (1951)లో 'విరజాజుల వలపే, అంతా ప్రేమమయం (లీలతో), ఘంటసాల సాగుమా సాహిణీ (స్వప్న సుందరి), 'కుడిఎడమైతే', 'జిక్కి' 'ఓ దేవదా, రాణి 'అంతా భ్రాంతియేనా(దేవదాసు) పిఠాపురం 'మందుందోయ్ (రూపవతి-1951), లీల 'కళలకు రాణులూ' (స్త్రీ సాహసం 1951) ఎ. ఎం. రాజా, పి.ఎ. పెరియనాయకి 'కన్నెమావి తోటలోన (అమ్మలక్కలు : 195) పాటలు వారి కంఠాల సొగసు సొంపులకు మేల్తరమైన ఉదాహరణలు.

సుబ్బరామన్ స్వంతంగా కొన్ని చిత్రాలలో పాడారు. 'చెంచులక్ష్మి'లో నరసింహావతార నారాయణరావుకు పాడిన యుగళగీతాలు సాధారణమే కాని 'పెళ్లికూతురు'లో ఎం.ఎల్. వసంతకుమారితో పాడిన రెండు యుగళగీతాలూ చక్కెర జల్లిన మీగడ ముద్దలు, 'పాపులలో కడుపాపి' 'విరజాజుల వలపే', రెండవది యింతవరకు తెలుగులో వినవచ్చిన లవ్ డ్యూయెట్‌లలో ప్రథమ తరగతి పాట. ఈ తరంవారు అలాంటి మచ్చు తునకలను వినే అవకాశం లేకపోవడం పెద్ద లోటు.

సముద్రాల సీనియర్, సుబ్బరామన్ డి.ఎల్. నారాయణా కలిసి వినోదా సంస్థను స్థాపించి తను బ్రతికుండగా నిర్మించిన మూడు చిత్రాలూ 'స్త్రీ సాహసం', 'శాంతి' (1952) 'దేవదాసు' సినిమా సంగీతానికి జర రాని జాజరలు.


చిత్ర పరిశ్రమ
వైభవానికి అద్దం పట్టిన
ఆంధ్రప్రభని
అభినందిస్తూ ...
చిరంజీవి

మఱ్ఱి చెట్టు క్రింద మరే చెట్టూ పెరగదంటారు. కాని యీ వటవృక్షం క్రింద సిద్ధార్థులైన బుద్ధిమంతులెందరో. విశ్వనాథన్ మొదట్లో యీ బృందంలో నిక్కరేసుకుని కాఫీలందించే కుర్రాడు. రామ్మూర్తి వైలనిస్టు. అలాగే సుసర్ల దక్షిణామూర్తి. ఎం.ఎస్. రాజు (చేసినవి రెండో మూడో కాని వాటి - సిపాయి కూతురు, దొంగల్లో దొర - సంగీత సంపద అపారం, అసమానం), టి.జి. లింగప్ప, జి.కె. వెంకటేశ్. విశ్వనాథన్. రామ్మూర్తి కలసి పని చేసినంతవరకు, తక్కినవారు చివరి వరకూ వారి గురువుల విరజాజుల జాడల్లోనే ప్రయాణించారు. చిరస్మరణీయాలూ రమణీయాలూ అయిన ఒక యిరవై పాటలు భావి శతాబ్దులకూ మిగిల్చారు.

ఎస్. రాజేశ్వరరావు

నటునిగా సాలూరు రాజేశ్వరరావు సినిమా రంగ ప్రవేశం చేసింది 1935లో, ముఖ్య కృష్ణునిగా వేల్ పిక్చర్స్‌వారి 'శ్రీ కృష్ణ లీలలు' చిత్రంతో. ఆ విధంగా అతను బి.ఎన్.ఆర్., నాగయ్యలకు ముందటివాడే అవుతాడు. అంతకు అయిదేళ్లకు ముందే తన అన్నయిన హనుమంతరావుతో పాటకచేరీలు చేస్తూ హచ్చిన్స్ కంపెనీకి తానొక్కడే రికార్డులిచ్చాడు. వీటిలో రాజకీయ నాయకులపై తెలుగులో వచ్చిన మొట్టమొదటిది 'మోతీలాల్ నెహ్రూ' ఉంది. ఆనాడే అంటే 1934 ప్రాంతాలలో భగవద్గీత గురించీ ఒక రికార్డిచ్చాడు. ఇవి చాలా మందికి తెలియనివి.

ప్రప్రథమంగా సంగీత దర్శకత్వం చేపట్టిన



మల్లీశ్వరి తర్వాత భరణీవారి 'విప్రనారాయణ' (1954) రాజేశ్వరరావు ఘనతకొక కొలమానమైనది. తక్కిన చిత్రాలు దాదాపు వంద ఉంటాయి. అందులో ఏ చిత్రమూ పైచిత్రాలకు సంగీత సంపదలో తూగదు. రెండు డజన్లకు పైగా పాటలు ప్రజలకు ఆనందం కలిగించాయి.

చిత్రం 'జయప్రద ఉరఫ్ పురూరవ' (1939) గణనలోకి రాలేదు. 'ఇల్లాలు' (1940) చిత్రం విజయవంతం కాకపోయినా, దానికి తాను చేసిన పాటలు విన్నవారు మెచ్చుకొన్నారు. ఇందులో నటిస్తూ సైకిళ్లపై చలాకీగా తిరిగేస్తూ తానూ ఆర్. బాలసరస్వతి ఏర్పరచుకొన్న స్వరమైత్రి రికార్డులపై చాలా దూరం - ఒక పదేళ్లపాటు - గాఢంగా సాగింది. పర్యవసానం 'కోపమేల రాధా', తుమ్మెదా ఒకసారి', 'పొదరింటిలోన' 'కోకిలా', నిజానికివీ రాజేశ్వరరావు సంగీత స్తోమతుకొక గుర్తింపు కల్పించినవి.

అప్పట్లోనే జెమినీ సంస్థలో నెలజీతపు సంగీత దర్శకునిగా కుదురుకొని తెలుగు తమిళ చిత్రాలకు యితను చేసిన సంగీతం సంగీత దర్శకునిగా పెద్ద పేరు ప్రతిష్టలేం తేలేదు. జెమినీలో 'బాలనాగమ్మ' (1942)కు సంగీత దర్శకత్వం వహిస్తూనే, మరొక కంపెనీ నిర్మించిన 'శాంతబాల నాగమ్మ' (1942)కు వేషం వేస్తూ సంగీతమివ్వడమొకవింత.

యావద్భారతమంతా రాజేశ్వరరావు సంగీతానికి పేరు తెచ్చింది జెమినీవారి 'చంద్రలేఖ' (తమిళం, హిందీ, 1948). తెలుగులో మరొకరికి లేని స్థానం అతనికి కల్పించింది వాహినీ వారి 'మల్లీశ్వరి' (1951). అద్దేపల్లి రామారావు అండతో (టైటిల్స్‌లో వీరిద్దరి పేర్లూ సమాన హోదాలో యివ్వబడ్డాయి) బి.ఎన్. రెడ్డి కార్యదక్షతతో, దేవులపల్లి మల్లెపూరేకు బరువుతో వ్రాసిన సాహిత్యంతో, పసుమర్తి కృష్ణమూర్తి నృత్య సారధ్యంతో, ఘంటసాల- భానుమతీయమైన గళ మధురిమతో యీ చిత్రంలోని సంగీతం తక్కిన అన్ని హంగుల మాదిరిగానే ఎలా రూపొందిందో అందరికీ తెలిసిన విషయమే. ఇది తెలుగువారి అదృష్టం. ఇది సినిమా కళ నోముల పంట. తెలుగు భాషనూ తెలుగు సంస్కృతినీ ఆలంబనగా తీసుకొని పూచిన పూలవనం తెలుగు పలుకున్న చోటల్లా వీచిన మలయపవనం.


మళ్లీ మూడేళ్లకు భరణీవారి 'విప్రనారాయణ' (1954) రాజేశ్వరరావు ఘనతకొక కొలమానమైనది. తక్కిన చిత్రాలు దాదాపు వంద ఉంటాయి. అందులో ఏ చిత్రమూ పైచిత్రాలకు సంగీత సంపదలో తూగదు. రెండు డజన్లకు పైగా పాటలు ప్రజలకు ఆనందం కలిగించాయి. కలిగిస్తూనే ఉన్నాయి. బి.ఎ.ఎస్., పి.ఎ.పి. అన్నపూర్ణ వారి చిత్రాల సంగీతౌన్నత్యానికి రాజేశ్వరరావు స్వర నిర్దేశమే నిర్మాతల అభిరుచితోబాటు - కారణం.

చెప్పుకోదగిన విషయం సాధారణంగా అందరూ చెప్పని విషయం ఒకటుంది. రాజేశ్వరరావు హిందీ పాటలనెన్నోమార్లు అనుసరించాడు. 'బొబ్బిలి యుద్ధం'లోని 'ముత్యాల చెమ్మచెక్క' దత్తారం వరస (ఖైదీ నెం. 911, 1959) 'పెంపుడు కొడుకు'లోని 'మల్లెపూల బాటలా' పూర్తిగా నౌషదీయం. 'నేను నేనే సుమా' (మోహినీ భస్మాసుర') ఒక రుమ్మీ. 'వయారిభామ' లోని 'ఆటా పాటా' వినోద్ మెట్టు (ఏక్ దో తీన్ - ఆకా బాకా చిడీ చడాకా). అవి హిందీ కంపు కొట్టక తెలుగు పరిమళాలే వెదజల్లడానికి కారణం ఆ పాటలు వ్రాయించుకొన్న తీరు, వాటికి తెలుగు ఒదుగులు అద్దిన విధమూ.

సుసర్ల దక్షిణామూర్తి

దాదాపు అందరూ తెలుగు సంగీత దర్శకులు నాగయ్య నుంచి నలభీముని వరకూ - హిందీ మెట్లు అనుకరించినా ఇమిటేషన్ దక్షిణామూర్తి అన్న విమర్శనాత్మకమైన పేరు సువర్ల దక్షిణామూర్తికే దక్కడం ఒక దొడ్డవింత. నిజానికాయన కున్నంత శాస్త్రీయ పరిజ్ఞానం ఎందరో పాపులర్ సంగీత దర్శకులకు లేదు, రాదు.

కర్ణాటక పద్ధతి వాయులీన వాదనలో సుశిక్షితుడైన దక్షిణామూర్తి సుబ్బురామన్ వాద్య బృందంలో ఒకడు. చక్కని గాయకుడు కూడా. భరణీ 'లైలామజ్ను' (1949)లో 'మనుచు గాతా ఖుదా తోడై నిలచుగాదా నిరతమూ 'పాటలో



యితని కంఠమూ ఉంది. ప్రతిభా వారి 'శ్రీలక్ష్మమ్మ కథ' (1950)లో 'హాయిగా వీనుల విందుగా' పి. లీలతో పాడిన కంఠమూ, 'సంతానం' (1955)లో సి. రామచంద్రా వరసను 'సంగీతమేలా సంతోషమేలా' అంటూ జమునారాణితో పాడిన కంఠమూ యితనిదే.

సంగీత దర్శకునిగా యితని మొదటి చిత్రం 'నారదనారది' (1946). ఈ పాటల గురించి ఎటువంటి దాఖలా మిగిలి లేదు. అతనికి ఒక ఆదరణ సంపాదించిన 'సంసారం' (1950)లో సగం హిందీ వరసలే. ఇవే హిట్టయినవి కాబట్టి అతనికి 'ఇమిటేషన్' అన్న పేరు రావడం, అతను స్వయంగా సృష్టించిన వరుసలు మరుగున పడిపోవడం జరిగింది.

'టక్కు టక్కు టమకుల బండి'కి సచ్చిన్‌దేవ్ బర్మన్ 'అఫ్సర్' (1949) కోసం చేసిన 'గున్‌గున్‌గున్' మాతృకవ్వడం నిజమే కాని యీ రెండు పాటలూ పొందిన లబ్ధి వేర్వేరు. మొదటిది మైనం పూసిన దారంపై ముత్యంలా జారిపోతే రెండవది జంతుబలానికీ యంత్రబలానికీ మధ్యసాగే కామెడీ సంవాదం.

లతామంగేష్కర్‌తో 'నిదురపోరా తమ్ముడా' పాడించటం (సంతానం : 1959) ఒక ఘనకార్యమే. ఇది దక్షిణాది భాషలో ఆమె మొదటి పాట (ఆన్ తమిళ వెర్షన్ డబ్బింగ్ : అది లెక్కకు రాదు). అంతే కాదు అతి చక్కని పాట. లాలి పాట కుండవలసిన లాలింపు ఆ వరసలో లేదు. కాని ఆ సందర్భానికి తగిన డ్రమేటిక్ బరువు ఉంది.

అదే 'సంతానం'లో 'దేవి శ్రీదేవి', 'బలేబావ' (1957)లోని 'ఆనందమంతా' అతని నేర్పరితనానికి తరితీపు ఉదాహరణలు. అతను స్వకపోల కల్పనాశక్తి అనే కత్తికి ఒకవైపు శాస్త్రీయధార. మరోవైపు లలితమైన దారు.'నర్తనశాల'లోని 'జయగణనాయక' గంభీర నాట రాగానికి గంభీరోదాహరణ. అందులోనిదే మందానిలంపై తేలియాడే మందారరేకు 'ఎందుకోసం యీ మందహాసం'. ఈ పాట పల్లవి తరువాత మూడు నాలుగు సెకనులు సాగే వైలిన్ మెరుపు వలపుల కేరింతలలో పుల్ల విరుపు. ఎక్కడే వాద్యం ఎంత పలకాలో ఎలా పలకాలో నిర్ణయించడంలో సిద్ధహస్తుడీయన 'ఆనందమంతా'లో సితార గమనించదగింది).

రాజ్యం వారితో విడివడి తానో 'శకుంతల' తలపెట్టడం యితని తిరోగమనానికి నాంది. ఆ తరువాత కొద్ది పాటి చిత్రాలు చేసినా వాటికి రాణింపు రాలేదు.

పెండ్యాల

పెండ్యాల నాగేశ్వరరావు 1940కి ముందే చిన్న వయసులోనే మద్రాసు వచ్చి ఓడియన్ కంపెనీకి రెండు పాటలు రికార్డిచ్చినా ఆ పాటల సంగతెవరూ పట్టించుకోలేదు. తరువాత ఆంధ్రదేశంలో కృష్ణా జిల్లాలో నాటకాలలో చిన్న తరహా ఆడవేషాలకు చిన్నపేరూ, ఆ తదుపరి హార్మోనిస్టుగా పెద్ద పేరూ సంపాదించుకొని తిరిగి 1941లో మద్రాసు చేరి శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ తీసిన 'తల్లిప్రేమ' చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్.వి. వెంకట్రామన్ వద్ద హార్మోనిస్టుగా సహాయం చేశాడు.


అక్కడా యిక్కడా అదే హోదాలో పని చేస్తూ అనుభవం గడించి సారథీవారి 'గృహప్రవేశానికి' (1964) రజనీకాంతరావు పాటలు వరసలూ సిద్ధం చేయగా వాటి వాద్యగోష్టి నిర్మాణంలో తోడ్పడి స్వతంత్రావారి 'ద్రోహి' (1948)తో సంగీత దర్శకునిగా స్వతంత్రంగా నిలదొక్కుకున్నాడు. నిజానికి సంగీత దర్శకునిగా అతని మొదటి చిత్రం సి.ఎస్.ఆర్. తీయతలపెట్టిన 'శివగంగ' దీనికి కొన్ని పాటలూ రికార్డు చేయబడినా ఆ చిత్రం మాత్రం బయటపడలేదు.

'ద్రోహి' నిర్మాణంలో ప్రముఖ పాత్రధారులు సతీపతులైన జి. వరలక్ష్మి, కె.ప్రకాశరావు తమ స్వంతపతాకం, ప్రకాశ్ పిక్చర్స్ స్థాపించి నిర్మించిన మొదటి చిత్రానికీ (మొదటి రాత్రి, 1950) పెండ్యాల సంగీత దర్శకుడు.

'ద్రోహి' నిర్మాణంలో ప్రముఖ పాత్రధారులు సతీపతులైన జి. వరలక్ష్మి, కె.ప్రకాశరావు తమ స్వంతపతాకం, ప్రకాశ్ పిక్చర్స్ స్థాపించి నిర్మించిన మొదటి చిత్రానికీ ('మొదటి రాత్రి) అతనే సంగీత దర్శకుడు. ఒకటో రెండో వినా అన్ని ప్రకాశ్ చిత్రాలకూ ఆయనే సంగీత బాధ్యత వహించారు. ఇద్దరు దంపతులు విడిపోయిన తరువాత ప్రకాశరావు విడిగా నిర్మించి దర్శకత్వం వహించిన కొన్ని చిత్రాల సంగీత సారధి యితనే.


'ద్రోహి' లోనే పెండ్యాలకు పేరు రావడానికి కారణాలు వరసనూ వాద్యానుసరణనూ అమర్చడంలో అతనుచేసిన కొత్త ప్రయోగాలు. అప్పుడే నేపథ్య సీమలో కాలూనుతున్న ఘంటసాలతో ఎప్పుడో గాయనిగా నిలదొక్కుకొన్న జి. వరలక్ష్మిని కలిపి పాడించిన 'పూవు చేరి', 'జమునారాణితో ఆడించిన 'ఆలకించండీ బాబు' మంచి పాటలు. వరలక్ష్మి సోలో 'మనోవాంఛలు' అద్భుతమైన వ్యథాభరితగీతం. ఆమె కంఠం ఏ లోహంతో తయారయిందో కాని పెండ్యాల అందుండి వెండి తీగలు లాగితే బంగారంలా మెరిసింది. బంగారు రజను తీస్తే పాదరసంలా పరుగులెత్తింది.

సుశీలనూ (ఎందుకూ పిలిచావెందుకూ- కన్నతల్లి, 1953) ఎస్. జానకినీ (నీయాస



అడియాసా- ఎం.ఎల్.ఎ. 1957) తెలుగు తెరకు పరిచయం చేసిన ఘనతా పెండ్యాలకే దక్కింది. సుశీల ఎందరికో ఎన్నో పాటలు తియ్యగా, అతి తియ్యగా పాడింది. కాని పెండ్యాల పాటలలో ధ్వనించిన మాధుర్యం అసమానం. 'నిన్ను జూచునందాక' (భక్త శబరి, 1958), 'మా తెలుగు తల్లికి' (ఎ.వి.ఎం.వారి ప్రైవేటు రికార్డు), చాలు ఆ మాట నిజమనడానికి.

సాహిత్యానికి తగిన సంగీత వైభవం కలిగిన పెండ్యాల చిత్రాలు అన్నపూర్ణా వారి 'దొంగరాముడు' (1955), 'వెలుగు నీడలు' (1960), పద్మశ్రీ 'శ్రీ వేంకటేశ్వర మహత్యం' (1959). 'రారోయి మాయింటికి' పాటలలో ఆర్. నాగేశ్వరరావుకు మద్దాలి కృష్ణమూర్తి చేత మాటలు చెప్పించిన తీరు ఎందరో -చివరికి పెండ్యాల కూడా (ఆకేస్కో పోకేస్కో ఆపైన చూస్కో చిట్టి తమ్ముడు), అనుసరించారు. కాని మొదటి పాటలో సాధించిన సహజత్వం మరో మారు సిద్ధించలేదు. 'కలకానిదీ విలువైనదీ' అన్నపూర్ణా పాటల్లో ఘంటసాల పాటల్లో సినిమా పాటల్లో ఒక విశిష్టమైన స్థానం సంపాదించుకొన్నదీ అంటే దానిక్కారణం ముప్పాతిక మువ్వీసం పెండ్యాల సంగీత రచనే. ఎన్నో పౌరాణికాలు ఆద్యంతం సంగీత బంధురాలై ఉండడం మనకు తెలిసిందే. వాటిలో ఒక గులాబీల మాల, ఒక చందనపు తావి, ఒక తడిసిన వట్టివేరు వీవన ' శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం' (1959). సోలో పాటలయినా- 'శేషశైలావాస', యుగళగీతాలైనా - కలగా కమ్మని కలగా', వాత్సల్యరాగమైనా 'చిరుచిరునవ్వుల', భరతశాస్త్ర సమ్మతాన పాత్ర ప్రవేశదరువుగా



పి. ఆదినారాయణ రావు

ఆదినారాయణరావుకి సంగీత జ్ఞానమెంతో అని కొందరనడం నేను విన్నాను. సంగీత జ్ఞానానికీ సినిమా సంగీత దర్శకత్వంలో నేర్పుకీ దగ్గరి సంబంధమేదీ లేదు నా దృష్టిలో దేని దారి దానిది కాగా దీని పోకడ దీనిది.

భాసిల్లేదైనా - శ్రీదేవిని నీదు దేవేరిని', వాటికవే సాటి. ఘంటసాల, సుశీల, శాంత కుమారి, ఎస్. వరలక్ష్మి పాటల జాబితాలలో కస్తూరి క్రీగీత పెట్టవలసినవి. ఇక బృందగానాలా, వసంతోత్సవగీతం, పెళ్లి పాట - అవి వివిధ రాగ సుమ సహితోద్యాన వనాలు.

సంగీతంలో అన్ని విధాలా దీనికి దీటయ్యే పౌరాణికం పెండ్యాలదే మరొకటున్నది. కాని దాని పరాజయం ఆ నవారుణ పూర్ణ శశాంక రుచిర్మయ సంగీతానికి గ్రహణం పట్టించింది. అది విజయగోపాల్‌వారి 'గంగాగౌరీ సంవాదం' (1958). ఆ దివ్య సంగీత మందాకినిని తలచుకొంటే చాలు మేను పులకరిస్తుంది. కళ్లు చెమర్చుతాయి. నోరూరుతుంది. ఆ పరిమళాల జ్ఞాపకాలతో ముక్కు పుటాలుబ్బుతాయి.

'భళేభళే పెళ్లి జరగదిల మళ్లీ' బృందగానం ముల్లోకాలనూ పెళ్లి పందిట్లో సంగీత సందట్లో ముంచెత్తుతుంది. 'దాసురాలనోయి' పి.లీలనూ, పి. సుశీలనూ పార్వతీ గంగలుగా మార్చి, మూడు రాగాల కూర్పుతో పెండ్యాల నేర్పుతో సంవాదమనే మాటకు సంగీత సాహిత్య వ్యాఖ్యను సమకూర్చుతుంది. అటువంటి మహోన్నత చిత్రం - అవును ఆ ఎత్తుకి సామాన్య ప్రేక్షకుడెగరలేకే ఆ చిత్రం ఫలించలేదు. - మనకీనాడు రికార్డుల రూపంలో తప్ప దొరకక పోవడం దురదృష్టం.

ఏదో కొన్ని సినిమాలలో హిందీ వరసలు యథాతథంగా తీసుకొన్ని (శ్రీరామా సీతారామ - దీక్ష, 1951, ఖుర్షీద్ 'సర్ప్' 1943, లో పాడిన పాటకు అనుకరణ) ఒక సంగీత దర్శకుని పద్ధతిలో తన రచన కొనసాగించి ఘన విజయమే చేజిక్కించుకొన్నాడు పెండ్యాల. 'హృదయమా ఓ బేల హృదయమా' (బావామరదళ్లు, 1961) పూర్తిగా నౌషాద్ కల్పనా రీతులననుసరించిన పాట. పియానోని ప్రతిభావంతంగా ఉపయోగించుకొన్న అతి కొద్ది తెలుగు పాటల్లో ఒకటి. 'కలకానిదీ' సుబ్బురామన్ జాడల్లో జాలువారిన గీతం. 'ఎవరికీ మనసీయకు' 'విడిపోతే పోదువుగాని 'ఆనందమే ఆనందమే అద్దాల పందిట్లో కళ్యాణమే' పాటలు (అంతే కావాలి, 1955) సి. రామచంద్రాయనాలు.

పి. ఆదినారాయణరావు

అన్ని భాషల్లో ఆదినారాయణరావు సంగీతం చేసిన సినిమాలు జాగ్రత్తగా లెక్కబెడితేరెండు పదులకు మించవు. సంఖ్య కాదతని ఘనకార్యం. సమ్మోహన సంగీతం. కొంతవరకూ వేల పాటలు సృజించిన అతని శిష్యద్వయానికి (టి.వి. రాజు, సత్యం) అతనిచ్చిన స్ఫూర్తి.

ఆనాటి పద్మావతీ జయదేవుల కన్వయించే చరణచారణ చక్రవర్తిత్వం యితనికీ అంజలీదేవికీ అన్వయిస్తుంది. వీరిద్దరూ కలిసిన చిత్రాలు - సంగీతదర్శకునిగా - నర్తకి నటిగా తెలుగు సినిమా నాట్యగీతాలకు అంతస్తులు పెంచి ఆస్తులు నించిన చిత్రాలు.

ఆదినారాయణరావు చేసిన పనుల్లో మొదటి పని అంజమ్మను అప్సరసగా ఊహించడం ఆ ఊహను నిజం చేసుకోవడం. రెండవది 'గొల్లభామ' (1947) 'అన్నదాత' (1954) చిత్రాలకు కొన్ని పాటలు వ్రాయడం. మూడవదీ ప్రభావాన్వితమైనదీ 'పల్లెటూరి పిల్ల' (1950) తో ప్రారంభమైన సంగీత దర్శకత్వం. ఇందులో 'శాంతవంటి పిల్ల' 'ధీరకంపనా' లాంటి మంచి పాటలున్నా యీ చిత్రాన్ని సంగీత రసరాజమనలేము. దానికి కారణం యిందులోనూ వీరిద్దరు భాగస్వాములుగా వున్న అశ్వినీ వారి 'మాయలమారి' (1951)లోనూ మంచి పాటలున్నా యిది నా బాణి అన్న ధోరణి వినిపించలేదు.

ఆదినారాయణరావుకి సంగీత జ్ఞానమెంతో అని కొందరనడం నేను విన్నాను. సంగీత జ్ఞానానికీ సినిమా సంగీత దర్శకత్వంలో నేర్పుకీ దగ్గరి సంబంధమేదీ లేదు నా దృష్టిలో దాని దారి దానిది కాగా దీని పోకడ దీనిది.

అయితే ఆదినారాయణ రావెరిగిన హిందుస్థానీ రాగాలు తన సినిమా వరసలకొక నిండుదనాన్నీ, నవ్యత్వాన్నీ సమకూర్చినవన్నది తిరుగులేని నిజం.

ఇది ఆదినారాయణరావు మార్కు సంగీతం అనీ తెలియజెప్పిన మొదటి చిత్రం అంజలీవారి 'అనార్కలి' (1955). హిందీలో యీ చిత్రం సాధించిన ధన విజయానికి ఘనకారణం ఆ చిత్రానికి సి. రామచంద్ర అందించిన సంగీతం.

ది ఇందూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లి.

రి.నెం.టి.జె.852

గుర్బాబాదిరోడ్, నిజామాబాద్.



అర్కల నర్సారెడ్డి, అధ్యక్షులు

సంఘ వ్యాపారము

1. విత్తనముల పంపిణీ
2. ఎరువుల సరఫరా
3. క్రిమి సంహారకమందులసరఫరా
4. వినిమయ వస్తువుల విక్రయం
5. పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాల విక్రయం
6. ప్రభుత్వ వసతి గృహాలకు

ది నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్

రిజిస్టర్ నెంబరు : 21494

నిజామాబాద్.



వి.జి. గౌడ్, అధ్యక్షులు

బ్యాంకు వడ్డీ రేట్లు

1.కరెంట్ అకౌంట్ 0.50%	2.సేవింగ్స్ 5.1/2%	3. ఫిక్స్‌డ్
30 రోజుల నుండి	45 రోజులు	7.00 %
46 రోజుల నుండి	90 రోజులు	7.50 %
91 రోజుల నుండి	179 రోజులు	9.00 %
180 రోజుల నుండి	1 సం॥ లోపు	9.50 %
1 సం॥ నుండి	2 సం॥ లోపు	10.50 %
2 సం॥ల నుండి	3 సం॥ లోపు	11.50 %
3 సం॥ల పైన		12.50 %

రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, మూడేళ్ళ కాలంలో' 'సి' గ్రేడ్ నుంచి రాష్ట్రస్థాయి' ఎ1', గ్రేడును సాధించిన ఏకైక జిల్లా కేంద్ర సహకార బ్యాంకు



కె. ఆర్. సురేష్ రెడ్డి,
బాల్కొండ శాసన సభ్యులు
పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్

సినిమా... సినిమా....
సావనీర్
అరవైయ్యేళ్ళ తెలుగు సినిమా చరిత్రకు ఒక నిఘంటువు కావాలని ఆకాంక్షిస్తూ.....

కె. ఆర్. సురేష్‌రెడ్డి

తొమ్మిది పాటలు నవరత్నాలు. ఈ ప్రపంచంలో హిందీ సినిమా పాటలు వినేవారున్నంతవరకూ అవి మారుమ్రోగుతూనే వుంటాయి. మన్మథ తూణీరంలోని విరిబాణాలవి. క్షీరసాగరమథనంలో వెలికి వచ్చిన అమృతాంశు కిరణాలవి. ప్రతిభావుకుని మనస్సులో నర్తించే ఈప్సితాప్సరల గజ్జెల మంజులనాదాలవి.

తెలుగు 'అనార్కలి' విజయం వాటిననుసరించిన పాటలకు సంభవించలేదు. 'జీవితమే సఫలమూ' (ఏ జిందగీ ఉస్‌కీహై) 'వరాల సిపాయీ' (ఆజానేవఫా- యిది రామచంద్రది కాదు. బసంత్ ప్రకాశ్ వరస) తెలుగులో అతి సాధారణమైన పాటలు. హిందీలో ఎక్కిళ్ల పాట 'జమానా యే సమఝా' దర్బారు నాట్యగీతం 'జాగ్‌దర్దే యిష్క్' తెలుగులో 'తాగి తూగేనని తలచేను లోకము', 'రాజశేఖరా' రెండింటికీ వరసలలో పోలికే లేదు. మొదటిది ఎక్కిళ్లనూ, తబలాత్రిశ్ర గమనాన్నీ ఆశ్రయించింది. అంతే. రెండవది పూర్తిగా ఆదినారాయణీయమే. అంతవరకూ కర్ణాటక సాంప్రదాయానికి చెందిన హిందోళాన్ని ఔత్తరాహిక మాల్కోస్ రంగులలో ముంచెత్తి శ్రోతలను ముగ్ధులను చేసినవారు లేరు. అలాగే తదుపరి చిత్రాలలో బసంత్ బహార్‌లను నిత్య వసంత విహారాలుగా మలిచినవాడు ఆ తొలి నారాయణుడే.

'అనార్కలి'లో మరొక్క పాటను తడవకుండా ఉండలేను. అడుగడుగునా తలిరాకును తలపించు పదములతోసాగి యిది మల్లాది రామకృష్ణ శాస్త్రిగారిదేనేమో అనిపించే 'కలిసె నెలరాజు కలువ చెలినీ కలిసె యువరాజు అనార్కలిని' దీనికి గంధర్వులే దిగి వచ్చినా అంతకు మించిన వరస కట్టలేరని నా మూఢ విశ్వాసం.

'సువర్ణ సుందరి' (1957)లోని 'పిలువకురా' తమిళ తెలుగు భాషల్లో సుశీలను హిందీ భాషలో లతనూ భారతీయ చైత్ర సంగీత చరిత్రలో సువర్ణ పంక్తులకు, ఛేసిన పాటను 'హాయి హాయిగా' యాభై ఏళ్లుగా నాటకాలలో (పోవుచున్నాడే- సావిత్రి, మునివరా, భళేమంచిచౌక బేరమూ- శ్రీకృష్ణ తులాభారం) సినిమాలలో (పతిరూపము నీయరయా - బాలరాజు, 1948) వినబడుతున్న రాగమాలికలకు ఒక ఆధునాతన వర్ణం కలిపింది. వినవరులను వినుకలితో పిలిచింది.

చిన్ని బ్రదర్స్ చిన్ని చిన్ని చిత్రాలలో ఆదినారాయణ రావు సంగీతం అంత ఎత్తులకెగబ్రాకలేదు. దానికపవాదం అంజలి నటించిన 'సక్కుబాయి' (1965) మరాఠీకి అనువదింపబడి దాని సంగీతానికీ ఘన విజయం చవి చూడటం. తర్వాతి 'భక్త తుకారాం' (1975) కూడా మరాఠీకెక్కి 'ఘనాఘన సుందరా'తో ఆ భాషా ప్రేక్షకులనలరించడం ఆదినారాయణరావు సంగీతజ్ఞతకు తార్కాణం.

సంగీత దర్శకునిగా ఆదినారాయణరావు పేరు వేసుకున్న ఆఖరి రెండు చిత్రాలూ, ఒకటి స్వంతమూ మరొకటి యితరులకు చేసిన భక్త జీవితం, సత్యం చేసిన వరసలే వాడాయి. 'అనార్కలి', 'సువర్ణసుందరి' 'స్వర్ణమంజరి' చాలు ఆదినారాయణుని చిత్ర సంగీత నారదునిగా నిలబెట్టడానికి.

విశ్వనాథన్ -రామ్మూర్తి

సి.ఆర్. సుబ్బురామన్ గంధర్వలోక గతుడవగా అతను సంగీత దర్శకత్వం వహిస్తున్న అయిదారు సినిమాలకు చివరి పనులు - కొన్ని పాటలూ, రీ-రికార్డింగూ- విశ్వనాథన్- రామ్మూర్తి పూర్తి చేయటం వలన వారు సంగీత దర్శకులయ్యారు. 'చండీరాణి' (1953) రికార్డులపై సంగీత దర్శకులుగా లేటు సుబ్బురామన్, విశ్వనాథన్ అనే ఉంటుంది. రామ్మూర్తి పేరుండదు. ఇద్దరు కలిసి పని చేయాలన్న నిర్ణయం ఏ దివ్యముహూర్తంలో చేసుకొన్నారోగాని వారు పెట్టిందంతా బంగారం స్వరం కట్టిందంతా సింగారం అయింది. తెలుగులో వారిద్దరు స్వంతంగా చేసిన మొదటి చిత్రం విక్రం వారి 'మా గోపి' (1954). బి.ఎస్ రంగా నాటక కర్ణాటక సువాసనలు కలిగిన సంపన్నుడు. ఇతని సోదరుడు గరుడ్ అలనాడు పి. కన్నాంబతోనూ, వసుంధరతోనూ డ్యూయెట్లు పాడిన చిన్నవాడు. రంగా నిర్మాత దర్శకుడు కాక పూర్వం ప్రథమ శ్రేణికి చెందిన ఛాయాగ్రాహకుడు. అతని మంచి చిత్రాలలో యివన్నీ త్రివేణీ సంగమాలై వాటి సంగీతాన్నొక సింహాసనమెకిస్తాయి. (తెనాలి రామకృష్ణ, 1956, భక్త మార్కండేయ 1956) అతి సాధారణ చిత్రాలలోను, ఘోర పరాజయం పొందిన వాటిలోనూ (కుటుంబ గౌరవం రాజమలయసింహ, 1959, ఆశాజీవులు, 1962) సంగీతం మాత్రం సాటిలేనిదే. విశ్వనాథన్ రామ్మూర్తుల చేత మూర్తీభవించిన లలిత చైత్రమే.

'ప్రేమ' (1952)లోనూ 'చండీరాణి' (1953)లోనూ పాటలు వీరి గురువువనో భానుమతి చెయిదాలనో అనుకోవచ్చు. కాని ఆ తరువాత వచ్చిన పుంఖానుపుంఖాల స్వరాల సెలయేళ్ల మాటేమిటి? ఉజ్వల రసపాతాల మాటేమిటి? నిర్మల సాహిత్య కాసారాల మాటేమిటి?

పాటకు వరస జేయడంతో పాటించవలసిన నియమాలలో యీ మూడూ ముఖ్యమైనవి. సాహిత్యం బలమైనదైతే, ఆ సాహిత్యాన్ని చెవి మరుగు కాకుండా సంచాలనం చేసే వరసా వాద్యాల వాపీ ఉండాలి. రచన పేలవమైనదైతే పెద్ద అంతస్తు లేనిదైతే దానిని కప్పిపుచ్చే హంగులుండాలి మెట్టులో ముఖ్యమైన డ్రమేటిక్ సన్నివేశంలో వచ్చేదయితే, యీ రెండింటినీ ఒక ప్రక్కకునెట్టి ఆ సన్నివేశం-యుద్ధమో, పునరుద్ధరణమో-బలపడే మెట్టుజోరూ, వాద్యాలహోరూ ఉండాలి. వీరిద్దరికీ తెలిసిన తెలుగు అంతంత మాత్రమే. కాని ఆ తెలియనితనమే వారి శ్రద్ధ యినుమడింపచేసి ఉంటుంది. ఎక్కడోగాని వారి పాటలలో అనుచితధోరణి వినబడదు. అప్పుడూ అది దర్శకుని లోపమో రచయిత లోపమో అనిపిస్తుంది. దీనికి ఉదాహరణ 'చేసేది ఏమిటో' (తెనాలి రామకృష్ణ 1956). కేవలం వరసలోని సుభగత్వంతో కొట్టుకుపోయే పాటది.

తెలుగులో విశ్వనాథన్ రామ్మూర్తి పాడించని వారూ వారి దర్శకత్వంలో రాణించని నేపథ్యగాయకులూ లేరనే చెప్పాలి. 'దాగుడుమూతలు నాతోనా' అని మరుద్వతి ఆ క్రోశాన్ని బాల సరస్వతి కమ్మనీరు కంఠంతో తెలిపే పాట రాగం ఏ రాగం? వాత్సల్య రాగం! 'అమ్మాయిగారికి మనస్సులోనా ఆశచేత దడా దడ' ఏ తాళం? తొలివలపు తొలకరి తాళం! 'ఆశే విరిసే' అని శ్రీనివాస్ సుశీల ముక్క ముక్క తేనెల్లో ముంచి శ్రోతలకు పంచే (రాజామలయసింహ, 1959) పాట ఎటువంటి యుగళం? ప్రియుగళం.

నాగయ్య చేత భక్తి పాటలెందరో-నాగయ్యతో సహా పాడించారు. వాటికేమాత్రం తీసిపోనివి 'భక్త మార్కండేయ' (195)లో ఉన్నవి. 'వాగీశ ముఖశరణ' 'జయజయశంకర' అన్నవి. కాని నాగయ్యతో కామెడీ పాట పాడించిన ఘనత వీరికొక్కరికే దక్కింది. ఘంటసాల-నాగయ్య పాడిన 'గండుపిల్లి మేను మరచి బండనిదురపోయెరా' విన్నవాళ్లు మారు వేషాలలో పిలకలెగురుతుండగా రామకృష్ణుడు తిమ్మరుసూ- యిద్దరు నాగులూ- గెంతడం చూచిన వాళ్లలా (తెనాలి రామకృష్ణ 1956) మరువగలరు?

ఇందులో సుశీల పాడిన జయదేవుని 'చందనచర్చిత'ను? లీల పాడిన అన్నమయ్య గీతం 'ఇచ్చకాలు నాకు నీకు యింక చాలురా'ను! భానుమతి కృష్ణసానిగా 'తీరని నా కోరికలు తీరెను యీ రోజు'ను!

'పెళ్లి తాంబూలం' (1961)లోని అన్ని పాటలూ దాదాపుప్రజాదరణ పొందినవే.నాకు నచ్చిన పాట పి.బి. శ్రీనివాస్ రొంప భారంతో బొంగురు పోయి సంగతులు తిరగని కంఠంతో పాడిన (ఎల్లారీశ్వరి ప్రారంభించగా) 'నిత్య వినోదం', ఇది వింటుంటే ఆ త్రాగుడునిషా, ఆ పాత్ర విషాదం, నైట్ క్లబ్‌లో ఆ కొఱత వస్త్రాల సుందరి నాట్యం మనోఫలకంపై యీనాడు ప్రదర్శితమౌతాయి.

వాళ్లిద్దరూ కలసి ఉన్నంతకాలం వారి సంగీతంలో ఒక సింప్లిసిటీ - స్నిగ్ధత, సౌకుమార్యంతో కూడిన సింప్లిసిటీ ఉండేది. విడిపోయిన తరువాత అది కొరవడింది. ఇది కాల ప్రభావమే కావచ్చు. కాని వారి కలయికలో వెలసిన పాటలు 'ఎందుకో తెలియని హాయి' కలిగించే పాటలు.

కె.వి. మహదేవన్

'మూగమనసులు' (1963) పాటలను తెలియని వారెలా ఉండరో ఆ చిత్రం స్వరకర్త కె.వి. మహదేవన్ మొదటి తెలుగు సినిమాలు (దొంగలున్నారు జాగ్రత్త, 1958, బొమ్మల పెళ్లి, 1958) తెలిసిన వారూ అలాగే ఉండరని - జనసామాన్యంలో - నా విశ్వాసం.

గ్రామఫోన్ కంపెనీ నెలజీతపు సంగీత దర్శకులుగా పని చేసి సినిమా సంగీత దర్శకులైన వారిలో రెండవ వారు కె.వి. మహదేవన్. అంతకు ముందే పది చిత్రాలకు పని చేసినా 'మంచి మనుసుల'కు (1962) ముందు మహదేవన్ గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఆ చిత్రం విజయం ఆయన్ని పెద్ద పీటపై కూర్చోపెట్టింది. 'మూగమనసులు' మ్రోగించిన విజయభేరి దాన్ని యింకా ఎత్తుచేసింది. బాపు రమణలకు చేసిన చిత్రాల సంగీతం దానిని సింహాసనంగా మార్చింది. నిజం. ఆరుద్ర పెండ్యాల - తిలక్ సమిష్టి కృషి ఎలా నిసర్గ రమ్య సినిమా సంగీతం సృష్టించిందో బాపు-రమణ, మహదేవన్- పుహళేంది (మహదేవన్ కుడిచేతి వ్రేళ్లు) కాంబినేషనూ, ఆత్రేయ-ఆదుర్తి- మహదేవన్ మేళవింపు అలానే మరపురాని మధుర గీతాలనెన్నిటినో పుట్టించింది.

వీటికి కారణం వీరి వీరి ప్రత్యేక ప్రతిభ



కె.వి. మహదేవన్

గ్రామఫోన్ కంపెనీ నెలజీతపు సంగీత దర్శకులుగా పని చేసి సినిమా సంగీత దర్శకులైన వారిలో రెండవ వారు కె.వి. మహదేవన్. అంతకు ముందే పది చిత్రాలకు పని చేసినా 'మంచి మనుషుల'కు (1962) ముందు మహదేవన్ గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు.

మాత్రమే కాదు. వారందరి మధ్య ఆనాడున్న ఏకోన్ముఖత. తక్కిన కళాకారులతో వీరు పని చేసినపుడు మంచి పాటలే కొన్నిప్రభవించాయి. కాదనలేము. కాని ఆ కాంబినేషన్ల మంచి గంధం పన్నీరూ, పచ్చ కర్పూరం. 'ఉండమ్మా బొట్టు పెడతా (1968) కె. విశ్వనాథ్, దేవులపల్లి సహకారంతో మహదేవన్ గుమ్మరించిన పాలవెల్లి. 'ఏకవీర' డి.ఎల్- దేవులపల్లి -సి. నారాయణరెడ్డి కలసిరాగా మహదేవన్ మంత్రించిన మహా సంకల్ప వృక్షం. ఇందులో ఏ పాటనుదహరించినా తక్కిన పాటలకన్యాయమేగాని 'అడుగడుగున గుడి వుంది', 'ప్రతి రాత్రి వసంత రాత్రి' పాటలను స్మరించక, ఆ స్వర గంగలో తడవక, తరించక ఉండవీలున్నదా!

రసవాదం అంటే మామూలు వస్తువుల కలయికతో బంగారం సాధించడం. ఏది ఇంగిలీకమో ఏది విడిచిన పాము కుబుసమో, ఏది పాదరసమో ఏది వెలిగారమో నాకు తెలియదు కాని 'శంకరాభరణం' (1979) సంగీతంలో యివన్నీ సమపాళన సమకూడినవని కోట్ల కొద్దీ శ్రోతలు లక్షలకొద్దీ ప్రేక్షకులకూ తెలిసిన విషయం.

అందులో వున్నవెన్నో పాత పాటలే. 'ఏ తీరుగనను' ఆనాటి 'దేవత' (1941)లో ఉంది. 'సామజవరగమన' త్యాగరాజు దాదాపు రెండు శతాబ్దాల క్రిందట చేసిన పల్లవి. 'బ్రోచేవారెవరురా' డెబ్భై సంవత్సరాల క్రిందట, 'మానస సంచరరే' అంతకు పూర్వమూ, మైసూరు వాసుదేవాచార్యులూ, సదాశివ బ్రహ్మేంద్రులూ వ్రాసిన అమరగీతాలు. వీటన్నిటినీ ఒక సంగీత మయసభ గావించిన విశ్వకర్మనాథ్ తెలుగుసినిమాని యావద్భారతమూ, అంతర్జాతీయమూ చేసిన గుణి. సినిమాలను చూడనివారు ఆ సినిమా చూశారు. సినిమా సంగీతాన్ని విననివారూ, అసహ్యించుకొనేవారూ విన్నారు. వినమ్రులైనారు. ఇందులో శాస్త్రమేలేదని కొందరు విద్వాంసులు అభిభాషించారు కూడా! అయితే వారు పాడితే విన్నది వేలు. 'శంకరాభరణ' సంగీతాన్ని విన్నది వేనవేలు.

వీటిలో అంతర్లీనంగా శాస్త్రీయ సంగీతాన్ని నిలిపినది చిన్ననాడు మహదేవన్ నేర్చిన శాస్త్రీయ సంగీతం. వీటన్నిటినీ ప్రజా హృదయానికి హత్తించినది వేటూరి వైదుష్యం, లలితంగా ఎలా మనసులోకి నేరుగా దూసుకుపోవాలో అని ఏళ్లుబూళ్లుగా మహదేవన్ చేసిన స్వరసాముగరిడీలు. తథాస్తు దేవతల దీవెనలతోబాటు పవిత్రించిన విశ్వ పురుష ప్రయత్నం.

రమేశ్ నాయుడు

చివరి వరకూ 'నాకు సంగీతం' రాదనే చెప్పేవాడు రమేశ్ నాయుడు. మరే ఉద్దేశంతో బొంబాయికి చిన్నతనంలోనే ఉడాయించాడో! ప్రఖ్యాత హిందీ నటుడు, నిర్మాత, దర్శకుడు కిశోర్‌సాహు రమేశ్ నాయుడుకిమొదటి అవకాశం తన 'హేమ్లెట్' (1954)లో కల్పించాడు. ఆ పాటలు రికార్డవుతుండగానే కొత్త సంగీత దర్శకుని ప్రజ్ఞాపాటవాలు పైకి పొక్కి, అమీయ చక్రవర్తి వంటి వాళ్లితన్ని బుక్ చేసుకొన్నారు. కాని రమేశ్ నాయుడు సంగీత దర్శకత్వానికి పురిట్లోనే సంధి. ఆ చిత్రం విడుదలవడం ఎత్తివేయడం చడీచప్పుడూ లేకుండా జరిగిపోయాయి. ఆ తదుపరి తన అనారోగ్యకారణం చేత బుక్ అయిన చిత్రాలనుంచి తప్పుకోవలసి వచ్చింది.

తెనుగు సినిమాలకు సంగీత దర్శకునిగా ఘంటసాలను పరిచయం చేసి తన తెలివిని ఋజువు చేసికొన్న అభినేత్రి-నిర్మాత సి. కృష్ణవేణి రమేశ్ నాయుడినీ తన 'దాంపత్యం' (1957) ద్వారా పరిచయం చేసింది. ఒక మాదిరిగా నడిచిన

యీ చిత్రంలో ఆరుద్ర రచనలకు అతిసొంపుగా తెలుగు ప్రేక్షక శ్రోత చెవికి గిలిగింతలు పెట్టేలా వరసలు చేసిన రమేశ్‌నాయుడు కృషి ప్రజానీకానికి తెలియకపోయినా పరిశ్రమకు తెలిసింది. బాల సరస్వతీ- రాజా పాడిన పాటలు తానేమి తలంచేనో' 'నడివీధిలో జీవితం' సుతారంగా పలికే సితారలు. జాణతనం జాలువార్చే నెఱవీణలు. వీనుల విందుగావించే వేణువులు. చవులు మరల మరల ఊరించే జలతరంగాలు.

మరొకటో మూడో చిత్రాలు చేసి, విజయాన్ని వరించలేని రమేశ్‌నాయుడు పది పన్నెండేళ్లపాటు మరుగైపోయాడు. 'కలకత్తాకు వెళ్లి, భాగస్వాములతో కలసి లాభాలు గడించి, వాటితో వారు పరారవగా నేను మాత్రం యిన్‌కంటాక్స్ ఉచ్చులలో చిక్కుకొన్నానని చెప్పేవాడు. అతనికి మద్రాసులో పునర్జన్మనిచ్చింది 'అమ్మమాట' (1971). ఆయన చేసిన చిత్రాలేవీ బాక్సాఫీసు వద్ద బ్రహ్మాండం బద్దలుకొట్టలేదు. ఎన్నో విజయాన్ని చిరుచవిచూశాయి. మరెన్నో పాటలు శ్రోతలను ఆకట్టుకొన్నాయి

పాట సాహిత్యం విన్నవారికి వెంటనే తెలియాలి, పాటలోని భావం సంగీతం ద్వారా వెంటనే స్ఫురించాలి అన్నది రమేశ్ నాయుడు మతం. ఈ రాగం యీ తాళం యీ క్లిష్టమైన సంగతి, యీశిష్టమైన సంగీతం యివేవీ కావు ముఖ్యం రమేశ్‌నాయుడికి. 'ఓలమ్మో ఓరినాయనో' (జీవితం, 1973) అన్నా 'నిన్నటిదాకా శిలనైనా' (మేఘసందేశం, 197) అన్నా అతనిదొకటే ధ్యేయం. ఆ సన్నివేశం రంగు ప్రేక్షకులకు తెలియాలి. భావం తన వరస ద్వారా


రమేష్ నాయుడు

హృదయాలలోనికి చొచ్చుకుపోవాలి. ఈ తాదాత్మ్యం ఎన్నో సినిమాలలో ఎన్నో పాటలతో రమేశ్ నాయుడు చక్కబెట్టాడు.

'అయ్యింది రాధమ్మ పెళ్లి' (రాధమ్మపెళ్లి, 1974) తనే పాడాడు. ఇప్పటి సంతోషంలో రాబోయే విపత్తు ఎలా రచనలో వ్యక్తమయిందో అలానే వరసతో తన పాటతో వ్యక్త పరచి కృతకృత్యుడైనాడు.

'చందన' (1974) లో పాటలొక పాటలా? కావు. జానపద ధోరణిలో మిణుగురుల మిలమిలలు నిబంధించిన పాటలు. 'కళ్యాణి' (1979)లో సంగీతమొక సంగీతమా? కాదు. రెండు ప్రేమించే మనసుల మధ్య వృత్తిపరంగా ఎక్కువతక్కువలడ్డం వస్తే కలిగే ఉత్పాతానికి సంగీత రూపాలు. లలిత కళా సరస్వతికి నిలువు మాణిక్యాల నీరాజనాలు.

విజయం స్వంతం చేసికొన్న 'మేఘసందేశా' నికెంత శ్రమించాడో అపజయం పొందిన 'సువర్ణ సుందరి' (1984)కీ, రెండింటి మధ్యా ఊగిసలాడిన సంగీత సామ్రాట్' (1984)కీ అంతే శ్రమించాడు.

కాని అతనిని సినిమా సంగీత మానసరోవరంలో రాయంచను చేసే ప్రయత్నం శాండిల్య-జంధ్యాల కలయికలో మొదలుపెట్టిన 'అన్నమయ్య' మహాయజ్ఞం. ఇది పూర్తి కాలేదు కాని దీనికోసం రికార్డుచేయబడిన మూడు గంటల పాటలుమిగిలాయి.

ఇందులో రెండు రెండే రెండు పాటలు ఉదహరిస్తే చాలు. ఆశాభోంస్లే పాడిన 'సత్యభామ సరసపు నగవు' యమన్‌కళ్యాణి-మోహన్‌ల మిశ్రమం. పి. సుశీల పాడిన ఆనందభైరవిలో ఆ నందబాలుని గురించి ఆనందగీతం 'పిల్లంగ్రోవి పాడమంటూ'. ఇవి వినే అసూయతో గంధర్వులు రమేశ్‌నాయుణ్ణి తమ లోకానికి తీసుకుపోయుంటారు.

ఘంటసాల

వెంకటేశ్వరరావు పేరు తెలియని వాడుండవచ్చు. కాని ఘంటసాల నెరగనివాడు ఆంధ్రదేశంలో ఉండడు కాక ఉండడు. దాదాపు పాతికసంవత్సరాలు సినిమాల్లో హీరోల పాటలంటే ఘంటసాల పాటలే. ఎ.నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు కంఠాలంటే ఘంటసాలవే. తన సంగీత దర్శకత్వంలో తయారయిన పాటలు వెయ్యికి పైగా వుంటే, యితర సంగీత దర్శకులకు తను పాడినవి దానికి రెండింతలు వుంటాయి.

వాహినీ వారి 'స్వర్గసీమ' (1945)లో ఘంటసాల గొంతు మొదటిమారుగా తెరవెనుక వినిపించింది, 'గాజుల పిల్ల' అనే నృత్య నాటికలో. సంగీత దర్శకునిగా విడుదలైన అతని మొదటి చిత్రం శోభనాచలం వారి 'కీలుగుఱ్ఱం' (1949). అంతకుముందే ప్రతిభా వారి 'బాలరాజు' (1948)కి రెండు ప్రతిభాన్వితమైన వరసలు కట్టడం జరిగింది. (నవోదయం నవోదయం, తీయని వెన్నెల రేయి). 'కీలుగుఱ్ఱం' అతని భవిష్యత్తుని సుస్థిరం చేసింది. తనూ వి. సరళ పాడిన 'కాదు సుమా కల కాదు సుమా' ప్రేక్షకుల చేత గగనయానమే చేయించింది. తన సోలోలాలు 'నిరా నిరా నిరబం'డన్న జానపదం, 'ఎవరు చేసిన క'ర్మన్న తత్త్వం, పి. లీల పాడిన 'దిక్కు తెలియదేమిసేతు' 'అమ్మగావుమమ్మ ఆదిశక్తి శంకరీ', కూడా ప్రజల వినికిడి కెక్కాయి.

ఆ సమయంలోనే తను స్వతంత్రంగా సంగీత దర్శకుడవటానికి కారణభూతురాలైన సి. కృష్ణవేణి నిర్మించి నటించిన 'మనదేశం' (1949) చిత్రానికి రెండు యుగళగీతాలు 'చలో చలో రాజా', 'ఏమిటో యీ సంబంధం', కితకితలు పెట్టే ఒక హాస్యగీతం 'పంచదారవంటి పోలీసెంకటసామి' చేసి అన్ని తరగతుల శ్రోతలనూ ఆకర్షించాడు.

అప్పటినుంచి చివరివరకూ తాను సంగీత దర్శకత్వం వహించిన తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలు వందకు పై చిలుకే ఉంటాయి. ఇందులో పౌరాణికాలు, సాంఘికాలు, జానపదాలు అన్ని రకాలూ వున్నవి. తను స్వంతంగా నిర్మించిన చిత్రాలు పరోపకారం' (1953), 'సొంతవూరు' (1956) 'భక్త రఘునాథ్' (1960). వాటిలో సంగీతం గమనిస్తే తన స్వంత చిత్రాలకు పక్షపాతం చూపించాడని ఎవరూ అనుకోరు.

నలుపు తెలుపు యుగంలోనే కొన్ని వందల సాంఘిక చిత్రాలు వచ్చి వుంటాయి. 'షావుకారు' (1950) లో టైటిల్ సంగీతం నుంచి చివరి హరికథ వరకూ ఉట్టిపడిన తెలుగుదనం ఎన్నిట్లో ఉంది? 'చిరంజీవులు' (1956 చిత్రానికి చేసిన ఆ పాటలన్నీ మణిపూసలే కదా! గొప్పతనమంతా ఆ పాటల రచయితలైన శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారి కంటగట్టడం ఘంటసాల సంగీత దోహదాన్ని విస్మరించడం. ఒకటి మాత్రం నిజం. మల్లాది మాటంటే ఘంటసాలకీశ్వరాజ్ఞ. ఆయన స్వరసన్నలలో చేసిన 'రహస్యం' (1967) సంగీతం. చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్లె వంటి ఛాందస కర్ణాటక విద్వాంసుడినే మురిపించింది!. 'లవకుశ' (1963) ప్రచండ విజయం తెలిసినదే.

అందున్న లవకుశుల రామాయణగానం మూడు పేటల పాటగా ఎంత ఎత్తైనదో కూడా తెలిసినదే. కాని కొన్ని హిందీ సినిమా పాటల ఛాయలు వాటిపైనున్న మాటా నిజమే. రాముని పుట్టుక తరువాత 'విరిసే చల్లని వెన్నెల' అన్న అంతఃపుర స్త్రీల పాటలో దూమెరుగ్గానూ, 'లేరు కుశలవులసాటి'లో ప్రస్ఫుటంగానూ వినిపించిన సంగీత ప్రభ నాటి చెవుల తుప్పు వదిలించింది.

ఘంటసాల పౌరాణికాలలో ఘంటవాయించి మెచ్చుకోదగిన సంగీతం 'దీపావళి' (1960)లో ఉన్నది. ఒక రుక్మీ మాత్రకైనా జమునారాణి పాడిన 'ఓరిమిగొనుమా ఓ రాజశేఖర', కన్నాంబ 'చండిక' (1940)లో పాడిన 'నేనే రాణీనైతే' స్ఫూర్తైనా ఎ.పి. కోమల పాడిన 'సరియా మాతో సమరాన' ఎన్నదగినవి. ఇంక ఘంటసాల నారద గీతాలు 'అలుక మానవయ్య - కరుణజూడవయ్యా'. ఆ చివర బృందం భజన 'అబ్బో గోపాలహరి బాబో గోపాలహరి' (రాకాసిమూకల తన్నులు తింటూ 'కృష్ణ నామం' జపిస్తున్న కారాగృహపు కాపుదారులు) భక్తి-హాస్య రసాల అరుదైన మేళవింపు. 'విరాళిసైపలేనురా' బిగువైన జావళి.

ఘంటసాల మొట్టమొదట యిచ్చిన ప్రైవేటు రికార్డు 'నగుమోమున' కనే పద్యం. ఆ తరువాత పాడిన పద్యాలు, ముఖ్యంగా కరుణశ్రీవి, జాషువావి, ఎన్నో. ఇవన్నీ తన వరసలే. తన రచనే 'బహుదూరపు బాటసారి'. తెలుగువారు పద్యం రాగయుక్తంగా చదవటం కొత్త విషయం కాదు. ఆ పాత పద్ధతిని పూర్తిగా విడవకుండానే, దానిలో కొత్త నగిషీలు చెక్కి, ఆధునికమైన పై పూతపూసి 'పద్యాలు పాడితే యిలానే పాడాలి' అని ప్రజా రంజనతో శాసించినవాడు ఘంటసాల.

'గాజులపిల్ల' ముందుకోరస్‌లో పాడే రోజుల్లో సినిమాల్లో ఎక్స్‌ట్రా వేషాలూ వేశాడు. 'యోగివేమన'లో మోహనాంగి ఆలయంలో 'ఆపరాని తపమాయెరా' పాడే పాటలో వినబడే జతులూ మసకగా కనబడే విగ్రహమూ అతనివే. 'శ్రీవేంకటేశ్వర మహాత్మ్యం'లో స్వామి ఎదుట 'శేషశైలావాసా' అంటూ ఏకాంతసేవ చేయడం ఎందరో చూసిందే.

పి. లీలను తెలుగులో మొదట ప్రోత్సహించిన వాడు ఘంటసాల. తన సినిమాల్లో అన్ని పాటలూ- హీరోకీ హాస్యగాడికీ - తనే పాడుకునేవాడన్న అపవాదు ఘంటసాలపై లేకపోలేదు. ఇలా జరిగినా అది నిర్మాత - దర్శకుల యిష్టానుసారమే జరిగింది కాని వ్యతిరేకంగా కాదు. అయినా యితనికి దాదాపు అందరు నేపథ్య గాయకులూ పాడారు. పి.బి. శ్రీనివాస్, మాధవపెద్ది, పిఠాపురం, ఎంఎస్. రామారావు. ఇక స్త్రీలలో భానుమతి 'సారంగధర' (1957)లో, ఎస్. వరలక్ష్మి 'దీపావళి' బాల సరస్వతీ శాంతకుమారి 'షావుకారు' (1950)లో, తక్కుంగలవారు పుంజీల కొద్దీ పాడారు.

ఘంటసాల ఉచ్చారణను తప్పుబట్టేవారూ ఉన్నారు. ఆ దోషాలనంగీకరిస్తూనే అవి దోషాలు కావు, గుణాలు, శ్రవణపేయమవటానికి ఆ శబ్దాలనూ మార్పు చేయాలి అనే వారు ఉన్నారు. (చందమామను చల్దమామ అనడం). కొంతకాలం ఘంటసాలకూ భానుమతికీ కిట్టక నాగేశ్వరరావుకి వకాల్తా పుచ్చుకొన్న ఘంటసాలను మానిపించి 'విప్రనారాయణ' (1954)లో రాజాతో పాడించడం జరిగింది. రాజా పాటలో లోపం లేకపోయినా ఆ రోజుల్లో అయ్యో యీ పాటలు ఘంటసాల పాడలేదే అనుకొన్నవారిలో విప్ర నాగేశ్వరరావూ ఒకడు! ఇంతకూ ఆ కినుకకు కారణమేమీ లేదు, టేక్ ముందు కఫం తొలగించటానికి ఘంటసాల రెండు పీల్పులు పీల్చే చుట్ట అని అసలు రహస్యం ఘంటసాల సహధర్మచారిణి సావిత్రమ్మ చెప్పారు. ఆలోచిస్తే 'రత్నమాల' (1947)లో ఒకటో అరో పాటలు చేసే అవకాశమిచ్చింది యీ

తన సినిమాల్లో అన్ని పాటలూ- హీరోకీ హాస్యగాడికీ - తనే పాడుకునేవాడన్న అపవాదు ఘంటసాలపై లేకపోలేదు. ఇలా జరిగినా అది నిర్మాత - దర్శకుల యిష్టానుసారమే జరిగింది కాని వ్యతిరేకంగా కాదు. అయినా యితనికి దాదాపు అందరు నేపథ్య గాయకులూ పాడారు. పి.బి. శ్రీనివాస్, మాధవపెద్ది, పిఠాపురం, ఎంఎస్. రామారావు. ఇక స్త్రీలలో భానుమతి 'సారంగధర' (1957)లో, ఎస్. వరలక్ష్మి 'దీపావళి' బాల సరస్వతీ శాంతకుమారి 'షావుకారు' (1950)లో, తక్కుంగలవారు పుంజీల కొద్దీ పాడారు.



ఘంటసాల

రామ-మతులే!

ఘంటసాల సంగీత దర్శకత్వంలో యితరులూ ప్రైవేటు పాటలు రికార్డుగా యిచ్చారు. పామర్తి వెంకటేశ్వరరావు (ఘంటసాల అసిస్టెంటు) పాడిన పద్యాలెవరికీ అందలేదు. కాని బాలసరస్వతి పాడిన 'ముసురేసిందంటే పైన అసలేమతిపోతది మావా' పల్లె పాటల వరవడిలో ఆధునికులు (కొనకళ్ల వెంకటరత్నం) వ్రాసిన పాటలకొక తీపి తునక. పాట పాడటమెంత బాగుంటుందో వాద్యగోష్ఠి అంత రుచిగానూ ఉంటుంది. ఎస్. వరలక్ష్మితో పాడించిన రెండు పాటలలో 'కనవోయి వసంతము రేయి మన వలపుసీమలో హాయి' రచనను అధిగమించిన పాట. ఇంత వడిలోనూ అంత మాధుర్యమా, అని చెప్పున వేలేయించే పాట. ఏభై పాటలకు పైగా తన ప్రౌఢ కంఠంతో సొగసులద్దిన ఎస్. వరలక్ష్మికి కాతాలో ప్రముఖంగా జమ చేయవలసిన పాట.

ఘంటసాల సంగీతంలో ఒకే ఒక్క గుణాన్ని పేర్కొనాలంటే అది సౌలభ్యం. ఏ నాటికైనా మొక్కవోని సౌలభ్యం. దారినపోయే దానయ్యను గానయ్యను చేసే సౌలభ్యం. దానికి తెలుగు శ్రోతలందరూ జోహారు చేయాలి. చేస్తూనే వున్నారు. ఘంటసాల వ్యక్తిత్వంలో గొప్ప సుగుణం ఎవరైనా తప్పులెత్తిచూపితే సహృదయంతో స్వీకరించే మనస్తత్వం. అన్నేళ్లు గాయకునిగా సంగీత దర్శకునిగా రాజ్యం ఒక్క గొడుగు కింద ఏలాడంటే దానికి కారణమది కూడా! అతని కంఠాన్ని చివర వినిపించిన దొసగులతో సహా అనుకరించే వారెందరో. పై సుగుణాన్నీ వారందరు అనుసరిస్తే సినిమా సంగీతానికే కాదు సంగీతానికే మేలు జరుగుతుంది. ■

పాత పాటకు మంచి రోజులు వస్తాయి



'ఓహో గులాబిబాల ... అందాల ప్రేమమాల' వంటి అపురూప గీతాలకు తన స్వరమాధుర్యంతో జీవం పోసి తెలుగు సినీ అభిమానులను పరవశింపజేసిన గాయకుడు పి.బి. శ్రీనివాస్. ఉత్తమ గాయకుడిగా పేరొందిన పి.బి. కవి కూడా. ఆయనతో ముఖాముఖీ ...

పి.బి.గారూ మీ సినీ రంగప్రవేశం ఎలా జరిగిందో వివరిస్తారా?

చిన్నప్పటినుంచి నాకు సినిమాలన్నా, సినిమా పాటలన్నా చాలా ఇష్టం. మా తల్లిగారికి సంగీతంలో ప్రవేశముంది. ఆమెది మధుర గాత్రం.సినిమాలు చూసి అప్పటికప్పుడు పాటలను కంఠతా పట్టి నేర్చుకునేవాడిని. నాకంటూ స్వంతగ్రాఫ్స్ తయారు చేసుకుని వాటికి అనుగుణంగా వివిధ గాయకులు పాడిన పాటలను ఇమిటేట్ చేస్తూ పాటలు పాడేవాడిని. ఇలా సినిమా రంగంపై ఆసక్తి పెరిగింది. అయితే మా తండ్రిగారికి మాత్రం సినిమా రంగంపై మంచి అభిప్రాయం ఉండేది కాదు. అక్కడ

దుర్వ్యసనాలు అలవడతాయని ఆయన నమ్మకం. అయితే నా పట్టుదల వల్ల ఆయనకు చివరకు ఒప్పుకోక తప్పలేదు. సుప్రసిద్ధ వైణికులు ఈమని శంకరశాస్త్రిగారు మా కుటుంబానికి సన్నిహితులు. అప్పట్లో ఆయన వాసన్‌గారి జెమిని సంస్థకు ఆస్థాన విద్వాంసులు. నన్ను మా నాన్నగారు శాస్త్రిగారి వద్దకు తీసుకువెళ్ళి సంగతి చెప్పారు. సరే పాడించి చూద్దాం అని అప్పటికపుడు ఆయన నా చేత ఒక పాట పాడించారు. మీ వాడికి మంచి భవిష్యత్ ఉంది. నా మీద భారం వేసి నువ్వు వెళ్ళు అని వారు నాన్నగారికి చెప్పారు. మొదట్లో హిందీ సినిమాలలో చిన్న చిన్న దోహాలు (కవిత్వపు పంక్తులు) పాడే అవకాశాలు వచ్చాయి.

తెలుగులో ఎప్పటినుంచి పాడటం మొదలుపెట్టారు?

కొంతకాలం గ్యాప్ వచ్చినా 'జాతకబలం' నుంచి నాకు అవకాశాలు రావడం పెరిగాయి. క్రమంగా సోలోలు పాడటం మొదలుపెట్టాను. రాజేశ్వరరావుగారి సంగీతంలో 'భలేరాముడు' సినిమాలో పాడిన పాట మొదటి హిట్‌గా చెప్పుకోవాలి. అలాగే అంజలి పిక్చర్స్‌వారి 'పక్కింటి అమ్మాయి'కి తమిళ వెర్షన్‌లో నేను పాడిన అన్ని పాటలు హిట్ కావడం విశేషం. అక్కడి నుంచి వరుసగా అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. తెలుగులోనే కాకుండా ఇతర దక్షిణాది భాషలలో కూడ పాటలు పాడే అవకాశం లభించింది. స్వతహాగా మంచి గాయకుడైన కన్నడ హీరో రాజ్‌కుమార్ స్వయంగా నాకు పాడే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తాను. తెలుగులో రామారావు, నాగేశ్వరరావు వంటి పెద్ద హీరోలతో పాటు కాంతారావు, హరనాథ్ వంటి రెండవ తరం హీరోలకు ఎక్కువగా పాడాను. ఎవరికైనా సరిపోయే విధంగా బేస్‌వాయిస్ ఉండటం నాకున్న ప్లస్‌పాయింట్‌గా భావిస్తాను.

శాస్త్రీయ సంగీతంలో మీకు ప్రవేశం ఉందా?

చెబితే ఆశ్చర్యపోతారు కాని నాకు ఈరోజువరకు శాస్త్రీయ సంగీతం అంటే పూర్తిగా తెలియదు. చిన్నప్పుడు ఇంటి పక్కన ఒక అమ్మాయి సంగీతం నేర్చుకుంటుంటే వెక్కిరించేవాడిని కూడ! భావం తెలియని సాధన శుద్ధ దండగ అనే భావనలో ఉండేవాడిని. నాకు అప్పట్లోనే 'స్వరజ్ఞాన శూన్యుడు' అనే టైటిల్ వుండేది. అయితే ఈ రంగానికి వచ్చాక పట్టామ్మాళ్, ఎం.ఎస్. సుబ్బలక్ష్మి వంటి గొప్ప కళాకారులతో పరిచయం అయ్యాక ఆ అభిప్రాయం మార్చుకున్నాననుకోండి. అయితే ఈరోజు వరకు ఎవరి వద్ద శిక్షణ తీసుకోలేదు. నాకున్న అవగాహనతోనే ఆ రంగంలోనూ అనుభవం సాధించాను.

తొలి రోజుల్లో ఏవన్నా అవరోధాలు ఎదుర్కొన్నారా?

సాధారణంగా ఎవరైనా సక్సెస్ ఫార్ములానే అనుసరిస్తారు కదా! నా విషయంలోనూ అదే జరిగింది. రాజ్‌కపూర్‌కు ముఖేష్, దిలీప్‌కుమార్‌కు రఫీలాగా మన దగ్గర ఘంటసాలగారికి ఒక ఇమేజ్ ఉండేది. ఆయనను కాదని కొత్తవారికి అవకాశాలు ఇవ్వడానికి కాస్త జంకేవారు. అయితే ఆయనే స్వయంగా మాలాంటి వారిని ఆదరించి అవకాశాలు కల్పించారు. మరోమాట చీకటి రోజుల గురించి ఆలోచించే అలవాటు నాకు లేదు. నేను వెలుగుని కోరుకునేవాడిని.

నాలుగున్నర దశాబ్దాలుగా తెలుగు సినీ రంగాన్ని చాలా దగ్గరగా చూస్తున్నారు కదా? అప్పటికీ, ఇప్పటికీ ఏమైనా మార్పు కనిపిస్తుందా?

మార్పు అనేది సహజం. మనం ఒంటెద్దు బండి కాలం నుంచి రాకెట్ యుగం వరకు వచ్చాం. కాలంతోపాటు మనమూ మారాలి. ఇప్పటి సంగీతం మీద వెస్టర్న్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వాయిద్యాల విషయంలోనూ ఇదే జరుగుతోంది. అంటే దీన్ని జనం మెచ్చడంలేదని కాదు. వచ్చిన చిక్కంతా ఏమిటంటే సంగీతంలో సాహిత్యం కనిపించడంలేదు. ఫ్లోర్ మీదికి వచ్చాక పాటలు రాయించుకుంటున్న రోజులివి. ఇప్పుడు సింగర్స్ ఎవరి ట్రాక్‌లో వారు పాడుకుంటున్నారు. కొంతకాలంపోతే వాయిద్యాలది ఇదే పరిస్థితి అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అయితే కాలం ఎప్పటికైనా మారి తీరుతుందని గట్టిగా నమ్మే వారిలో నేనొకడిని. మళ్లీ పాత పాటలనే ప్రేక్షకులు కోరుకునే రోజు దగ్గర్లోనే ఉంది.

మీపై ఎవరి ప్రభావం ఎక్కువగా ఉందనుకుంటున్నారు?

నాపై అందరి ప్రభావం ఉంది. చిన్నప్పటి నుంచి అందరి పాటలు ఇమిటేట్ చేసేవాడిని చివరకు లేడీ సింగర్స్ పాటలు కూడా... సినిమా రంగానికి వచ్చిన తర్వాత మాత్రం నాకంటూ సొంత గొంతు ఉండాలనే తపనతో అలా పాడుతూ వస్తున్నాను.

కవిత్వంపై ఆసక్తి ఎలా పెరిగింది?



మొదటి నుంచి సాహిత్యంపై నాకు మక్కువ ఎక్కువ. అన్ని భాషలలోని సాహిత్యంపై కూడ పరిశోధన చేశాను. నిరంతర పఠనమే నాకు సాహిత్యంలో స్ఫూర్తిని కలిగించింది. ఇంతవరకు తెలుగులో లేని కొత్త ఛందస్సును కనుగొని 'శ్రీనివాస గాయత్రీ వృత్తాలు' పేరిట పుస్తకరూపంలో ప్రచురించాను. అలాగే గజల్స్‌పై అభిమానంతో వాటిని ప్రచురణ రూపంలోకి తెచ్చాను. ఇక దీర్ఘకాలంగా ఉన్న కోరిక సంగీత దర్శకత్వం... అది కూడ త్వరలో నెరవేరుతున్నది. "మహాసాధ్వి" అనే సంగీత భరితమైన చిత్రానికి నేను సంగీత దర్శకత్వం నిర్వహిస్తున్నాను.

ఇప్పుడొస్తున్న గాయనీ, గాయకులపై మీ అభిప్రాయం?

అందరిలోనూ మంచి టాలెంట్ ఉంది. మంచి ఫలితాలు కూడ చూపిస్తున్నారు. అయితే సంగీతం డామినేషన్‌లో వారి ప్రతిభ మూలన పడకూడదు. పాట పాడటం ద్వారా అనుభూతి పొందగలగాలి. ఇది యువతరం నేర్చుకుంటే మంచిది.

సినిమా రంగం నుంచి మీరు రిటైరైనట్లేనా?

ఆర్టిస్టుకు రిటైర్‌మెంట్ అనేది లేదు. చివరి క్షణం వరకు పాడుతూనే ఉంటాను.

చివరగా, మీ టోపీ గురించి చెబుతారా?

దీని వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. మా తండ్రిగారు చనిపోయినపుడు గుండు చేయించుకుని టోపీ పెట్టుకున్నాను. ఆ తర్వాత తిరుపతి వెళ్లాల్సి వచ్చింది. వరుసగా గుండు చేయించుకోవాల్సి రావడంతో చివరకు అది అలవాటుగా మారింది. ఇక ఇప్పుడు టోపీ లేకుండా నన్ను గుర్తుపట్టలేని పరిస్థితి వచ్చింది. ■

ప్రగతి పథంలో అమలాపురం మండలపరిషత్



జి.యం.సి. బాలయోగి గారు
లోక్‌సభ స్పీకర్



డా॥ మెట్ల సత్యనారాయణరావుగారు
రాష్ట్ర సహకారాశాఖామాత్యులు



ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావుగారు
అల్లవరం శాసనసభ్యులు



బాసిన సూర్యనారాయణరావు
(తాతారావు) గారు
మండల పరిషత్ అధ్యక్షులు

శ్రీమతి జల్లి సుజాతగారు, జడ్..పి.టి.సి. సభ్యురాలు
శ్రీ పుల్లెల లక్ష్మీనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు

ఎం.పి.టి.సి. సభ్యులు	గ్రామాలు
★ శ్రీ కాట్రు చంద్రమోహన్	పాలగుమ్మి
★ శ్రీమతి కాండ్రేగుల సత్యవతి	నడిపూడి, నల్లమిల్లి
★ శ్రీ ఆశవు రామలింగేశ్వరరావు	బండారులంక-2
★ శ్రీమతి బాసిన కృష్ణవేణి	బండారులంక-3
★ శ్రీ అంబటి కృష్ణమూర్తి	బండారులంక-4
★ శ్రీ కేతా వెంకటరావు	సాకుర్రు, అగ్రహారం
★ శ్రీమతి కందనాల రోహిణీ లక్ష్మి	ఈదరపల్లి
★ శ్రీ అప్పారి వెంకన్న	పేరూరు -1
★ శ్రీ పల్లి సుబ్బారావు	పేరూరు-2
★ శ్రీ బొంతు వీరవెంకట సత్యనారాయణ	పేరూరు-3
★ శ్రీమతి ఆకుల అనంతసత్యవతి	పేరూరు-4
★ శ్రీ సంసాని శ్రీరామారెడ్డి	రోళ్ళపాలెం
★ శ్రీమతి బడుగు పుణ్యవతి	కామనగరువు-1
★ శ్రీ దోనిపాటి సత్యనారాయణ	కామనగరువు-2
★ శ్రీమతి వాకపల్లి ధనలక్ష్మి	జనుపల్లి
★ శ్రీ గొర్తి కృష్ణబ్రహ్మం	ఎ. వేమవరం
★ శ్రీ మెట్ల బాలయోగి	భట్నవిల్లి
★ శ్రీమతి అనిపే సూర్యకాంతారత్నం	చిందాడగరువు,
★ శ్రీ శెట్టిబత్తుల బాలకృష్ణ	వన్నె చింతలపూడి
★ శ్రీ సత్తి వెంకటరత్నం	సవరప్పాలెం
★ శ్రీ షేక్ ఖాదర్ భాషా	కో ఆప్షన్ సభ్యులు

డా॥ ఎస్. భాస్కరరావు , నోడల్ అధికారి

నిరంతర అభివృద్ధే ధ్యేయంగా...

- మొత్తం 540 డ్వాక్రా గ్రూపులు.144 గ్రూపులకు రూ. 17,37.500/-లు రివాల్వింగ్ ఫండ్ పంపిణీ. 35 గ్రూపులకు ఐ.ఆర్.డి.పి. ఋణం రూ. 9,95,830/-
- 99 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఋణం మంజూరు.
- 88 గ్రూపులకు రూ. 11, 34,000/-లు పంపిణీ.
- జన్మభూమిలో 941 వ్యక్తిగత మరుగుదొడ్లు రూ. 18.82 లక్షలతో నిర్మాణదశలో ఉన్నాయి.
- జన్మభూమిలో 57 పనులు ఇప్పటివరకు 79.09 లక్షల రూ॥లతో పూర్తి చేయడమైనది.
  ప్రజా విరాళాలు : రూ. 18.78 లక్షలు
- 1,327 మంది లబ్ధిదారులకు వృద్ధాప్య పెంఛనులు పంపిణీ.
- 10 నిరంతర విద్యాకేంద్రాలు ప్రారంభం.
- ప్రసూతి ప్రయోజన పథకం ద్వారా 1,158 మందికి రూ. 5.5 లక్షలు ఆర్థిక సహాయం.

మా మండలాభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, సిబ్బందికి ఇవే మా కృతజ్ఞతాభివందనములు.




డా॥ బి. నరసింహారావు,
M.P.D.O. (FAC)

సదా ప్రజా సేవలో...


✆ : 33031

అమలాపురం మండలపరిషత్
తూర్పు గోదావరి జిల్లా

ఆంధ్రప్రభ, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్, అమలాపురం, ఫోన్ : 31127









ఆ నలుగురు వేసిన కొత్త రూట్లు

పిల్లా శ్రీనివాస్

సినిమా జయాపజయాలకు పూర్తి బాధ్యత దర్శకుడిదే- డైరెక్టర్ ఈజ్ కెప్టెన్ ఆఫ్ ది షిప్ అన్నారు. 'దర్శకత్వం' అనే మాటకు గౌరవాన్ని, విలువనూ పెంచిన మొన్నటి తరం దర్శకులు ఎందరో ఉన్నారు. కె.వి. రెడ్డి, బి.ఎన్.రెడ్డి, ఎల్.వి. ప్రసాద్, వంటి దర్శకులు తెలుగు సినీమా చరిత్రలో సాటి లేని మేటి దర్శకులుగా గుర్తింపు పొందారు. వారి తర్వాతి తరంలో దర్శకుల ఇమేజ్ పెంచిన నలుగురి గురించి..

మారుతున్న కాలంతోపాటు అన్నీ మారిపోతాయి. విలువలు పడిపోతున్నాయి అని వాపోవడం కంటే విలువలు మారిపోయాయి, అలా మారుతూనే ఉంటాయి అనే విషయాలు గుర్తుంచుకుంటే, సినిమా అనేది నాడు, నేడు, ఎప్పుడూ ఓ సాటిలేని వినోద సాధనం అని ఒప్పుకుంటే కాలానుగుణంగా మారుతున్న సినిమాని మరింత బాగా అర్థం చేసుకోగలుగుతారేమో.

సినిమాకు ప్రధాన కొలమానం విజయం. వ్యాపారపరంగా ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి నిర్మించే

చిత్రం వ్యాపారపరంగా విజయం సాధించకపోతే సినిమా నిర్మాణం కుంటుపడిపోతుంది.

మున్నటి యుగంలో స్టార్ సిస్టమ్ లేదు. దర్శకుడే సర్వాధికారి. అయితే అప్పుడు మాత్రం అన్నీ 'మంచి చిత్రాలే వచ్చాయా? అన్నీ ఘన విజయాలే సాధించాయా? మొన్నని నిన్నతోటి, నిన్నని నేటి తోటి పోల్చుకుంటూ గతమే గొప్పది, వర్తమానం దారుణం, రేపు అంతకంటే ఘోరం' అని మాట్లాడేవారంటారు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా చలనచిత్ర స్వరూపాన్ని మార్చినవారున్నారు. అలా మార్చినవారు విజయం సాధిస్తే మిగతా వారంతా వారి అడుగుజాడల్లోనే సాగిపోతుంటారు.

అయితే విశిష్టమైన, విలక్షణమైన, వినూత్నమైన తరహా చిత్రాలను అందించడమే కాకుండా, అటువంటిచిత్రాలు వ్యాపారవిషయంగా కూడా విజయం సాధించినపుడు ఆ దర్శకులను 'ట్రెండ్ సెట్టర్స్' అనడంలో తప్పులేదు.

నిన్నటి యుగంలో ట్రెండ్ సెట్టర్స్ కె. రాఘవేంద్రరావు, దాసరి నారాయణరావు, కె. విశ్వనాథ్, బాపు వంటివారు. ఈ నలుగురూ దర్శకత్వం అనే మాటకు పరిపూర్ణ రూపాన్ని ఇచ్చినవారు. స్వతహాగా రచయిత అయిన దాసరి నారాయణరావు సినిమా విజయానికి సంభాషణలు ఎంతో దోహదం చేస్తాయని రుజువు చేసినవారు. ఆయన 'తాతా మనవడు'లో 'స్టార్స్' లేరు. కానీ సాటిలేని నటీనటులున్నారు. ఇక డైలాగ్‌కి ప్రేక్షకులు కొట్టే చప్పట్ల మోతతో తర్వాత రెండు మూడు డైలాగులు వినపడని స్థాయిలో దాసరి డైలాగ్స్ రాసేవారు. అలా ప్రారంభమైన దాసరి డైలాగ్ మ్యాజిక్ ఎన్నో చిత్రాలలో కొనసాగింది. దాసరి మార్క్ డైలాగ్స్ రాసే రచయితలు ఎందరో తయారయ్యారు.

స్టార్ సిస్టమ్‌ని బ్రేక్ చేసి, కథాబలం, కథనం

విశిష్టమైన, విలక్షణమైన, వినూత్నమైన తరహా చిత్రాలను అందించడమే కాకుండా, అటువంటిచిత్రాలు వ్యాపార విషయంగా కూడా విజయం సాధించినపుడు ఆ దర్శకులను 'ట్రెండ్ సెట్టర్స్' అనడంలో తప్పులేదు.

ప్రత్యేకత చాటడంతో దాసరిని సాటిలేని మేటి దర్శకుల జాబితాలో చేర్చాయి. కొత్తవారితో అతి తక్కువ వ్యయంతో ఎంతో చిన్న బడ్జెట్‌తో దాసరి సృష్టించిన 'స్వర్గం, నరకం' చిత్రం తెలుగు చలన చిత్ర చరిత్రలో ఒక మైలురాయి. స్త్రీ ప్రధానమైన కథా చిత్రాలకు మళ్లీ ఊపిరి పోసిన దాసరి వంద చిత్రాలకు పైగా దర్శకత్వం వహించారు. 'డైరెక్టర్ ఈజ్ ది కెప్టెన్ ఆఫ్ ది షిప్' అనే మాటను మళ్లీ నిరూపించారు. చిన్న చిత్రాలతో పెద్ద విజయాలు సాధించిన దాసరి పెద్ద చిత్రాలతో బ్రహ్మాండమైన విజయం సాధించారు. అటు ఎన్.టి.ఆర్.తో బొబ్బిలిపులి, సర్దార్ పాపారాయుడు వంటి చిత్రాలు, ఇటు అక్కినేనితో 'ప్రేమాభిషేకం' 'మేఘసందేశం విజయశాంతితో 'ఒసేయ్ రాములమ్మా' వంటి చిత్రాలు సృష్టించి సంచలన దర్శకునిగా కీర్తి సాధించిన దాసరి మారుతున్న అభిరుచులకు అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఘన విజయాలు, ఘోర పరాజయాలు చవి చూసిన దాసరి పట్టువదలని విక్రమార్కుడిలా సాగిపోతూనే ఉన్నారు. ప్రస్తుతం దాసరి యుగం అంత సంచలనాత్మకంగా లేకున్నా, తెలుగు సినీ రంగాన్ని ఒక కొత్త మలుపు తిప్పిన దర్శకుడిగా దాసరి స్థానం చరిత్రలో అలాగే ఉంది, ఉంటుంది.

'జ్యోతి' వంటి విలక్షణమైన చిత్రంతో దర్శకునిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న కె. రాఘవేంద్రరావు ప్రయోగం, సమస్యాత్మకం వంటి మాటలకు అతీతుడు. ప్రేక్షకుడ్ని ఒక స్వప్న లోకంలో విహరింపజేసి 'మెస్మరైజ్' చేసిన దర్శకుడు రాఘవేంద్రరావు భారీ బడ్జెట్ చిత్రాలు ఎన్నో రూపొందించి లక్ష ఖర్చుపెడితే, నాలుగు లక్షల లాభాలు చూపించారు. ముఖ్యంగా పాటల చిత్రీకరణలో ప్రత్యేక ముద్ర వేయించుకున్న రాఘవేంద్రరావు, భారీ సెట్టింగ్, ప్రధాన తారాగణం, అందాల లొకేషన్స్, ఇవన్నీ సినిమా వ్యాపార విజయానికి అవసరమని, అలాంటి సినిమాలు ఘన విజయం సాధిస్తాయని నిరూపించిన రాఘవేంద్రరావు 'దాసరి స్కూలు'కి పూర్తిగా భిన్నమైన దర్శకుడు. కష్టాలు, కన్నీళ్లు, భారీ డైలాగులు, అంతో ఇంతో సహజత్వం, సంసార పక్షం దాసరి ప్రత్యేకతలైతే కేవలం స్వప్న లోక విహారం రాఘవేంద్రరావు స్పెషాలిటీ. ఇద్దరి ప్రధాన ఉద్దేశం ఒక్కటే. వ్యాపార విజయం. రెండున్నర గంటల సేపుప్రేక్షకుడ్ని మంత్రముగ్ధం చేస్తారు ఇద్దరూ. అయితే రాఘవేంద్రరావు మార్కు చిత్రాలకు బడ్జెట్ అడ్డు రావడంతో ఆయన తన స్కూలును కొనసాగించలేకపోతున్నారు. కానీ, తెలుగు సినీ రంగంలో రంగులు, హంగులతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సాధించుకున్నారు రాఘవేంద్రరావు.

'సినిమా అనేది ఆరోగ్యకరమైన వినోదాన్ని అందించాలి. మన సంస్కృతినీ, సంప్రదాయాన్ని రంగరించి సినిమా కుటుంబ సమేతంగా చూడడానికి వీలుగా తీయాలి. ఆలోచింపజేయాలి. వంటి కొన్ని స్వయం నిర్మిత సూత్రాలతో విలక్షణమైన చిత్రాలను రూపొందించిన మరో ఇద్దరు దర్శకులు కె. విశ్వనాథ్, బాపు.

ఆదుర్తి స్కూలు నుంచి తయారైన ఆయన సృష్టించిన 'మూగమనసులు' చిత్రానికి సెకండ్ యూనిట్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న కె. విశ్వనాథ్ ఆరంభ దశలో దాసరి స్కూలుకు దగ్గరగా అనిపించే చిన్ననాటి 'స్నేహితులు, నిండు దంపతులు, జీవనజ్యోతి' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. దాసరి చిత్రాల విజయానికి కారణమైన మెలోడ్రామా విశ్వనాథ్ చిత్రాలలో కనిపిస్తుంది. అయితే 'సిరి సిరి మువ్వ' అనే చిత్రంతో విశ్వనాథ్ తన విలక్షణమైన బాణిని విజయవంతంగా చేసి చూపించారు. సంగీతానికి, ముఖ్యంగా భారతీయ శాస్త్రీయ సంగీతానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చే విశ్వనాథ్ 'ఆరోగ్యకరమైన వినోదం' లక్ష్యంగా విజయవంతమైన చిత్రాలు అందించారు. పరాజయాలు చవి చూశారు. 'స్టార్ సిస్టమ్' ఇమడలేక, బడ్జెట్ నిబంధనను జీర్ణించుకోలేక, అప్పుడప్పుడు రాజీ పడినా తన బాణీని, ధోరణిని నిలబెట్టుకొనేందుకు శతవిధాల ప్రయత్నించి ప్రస్తుతం అలసిపోయి అస్త్రసన్యాసం చేసిన ద్రోణాచార్యుడు విశ్వనాథ్. అచ్చమైన తెలుగింటి అమ్మాయిని వర్ణించాలంటే 'బాపు బొమ్మ'లా ఉంటుంది అని చెప్పేవారు. బొమ్మలు గీసే బాపు బొమ్మలు తీసే పని ప్రారంభించారు. విశ్వనాథ్‌లాగే ఆరోగ్యకరమైన వినోదం ఇలా ఉండాలి, ఉంటుంది అని గిరిగీసుకున్న బాపు వినోద ప్రధాన చిత్రాలని అందించి విజయం సాధించి విలక్షణ దర్శకుడిగా తెలుగు సినీరంగానికి ముత్యాల ముగ్గులు వేశారు.

వ్యాపార జయాపజయాలతో నిమిత్తం లేకుండా బాపు, విశ్వనాథ్, కె. రాఘవేంద్ర రావు, దాసరి నారాయణరావు తెలుగు సినీ రంగంలో తెచ్చిన మార్పును, చైతన్యాన్ని విస్మరించగూడదు.

ఆ నలుగురూ నలుగురే... ■

కాంగ్రెస్‌ను బలపరచండి - దేశ సమైక్యతను కాపాడండి



శ్రీమతి సోనియాగాంధీ
కాంగ్రెస్ పార్టీ
అధ్యక్షురాలు



శ్రీ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి
పి.సి.సి. అధ్యక్షులు
ఆం. ప్ర.



శ్రీ పి. ఇంద్రారెడ్డి
ఎం.ఎల్.ఏ. చేవెళ్ళ
మాజీ హోంశాఖ మంత్రి
తెలంగాణా ఉద్యమ కమిటి చైర్మన్

జాతీయ సమైక్యత, సమగ్రత, లౌకికవాద పరిరక్షణ, సుస్థిర ప్రభుత్వము కొరకు, వెనుకబడిన తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్రలో సాగునీటి, త్రాగునీటి సౌకర్యం కొరకు, వ్యవసాయ, విద్య, వైద్య, వైజ్ఞానిక, పారిశ్రామిక సమగ్ర అభివృద్ధిలో సమతుల్యం సాధించేందుకు, ప్రజల దారిద్ర్యాన్ని పారద్రోలేందుకు ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యల నివారణకు, ధరలు తగ్గించేందుకు రానున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ) పార్టీని బలపరిచి అఖండ విజయం చేకూర్చాలని ప్రజలందరికీ విజ్ఞప్తి.



పి. ప్రభాకర్ రెడ్డి
ఎం.పి.పి. ఉపాధ్యక్షులు, చేవెళ్ళ

శ్రీ పి. ఇంద్రారెడ్డి, మాజీ హోంశాఖామాత్యులు
ఎం.ఎల్.ఏ. చేవెళ్ళ నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా
తెలంగాణా ఉద్యమ కమిటీ, చైర్మన్



తెలుగు సినిమాను ఆవిష్కరిస్తూ, చరిత్ర పుటల్లో దాని అందాల్ని పొందు పరిచేలా ఆంధ్రుల అభిమాన పత్రిక 'ఆంధ్రప్రభ' సినిమా... సినిమా... ప్రత్యేక సంచికను వెలువరిస్తున్న ఈ శుభవేళ... మా అభినందనలు! ప్రపంచ సినీ జగత్తులో తెలుగు సినిమా విజయబావుటా శాశ్వతం కావాలనే ఆకాంక్షతో...

దాస్యం వినయభాస్కర్, అధ్యక్షులు
తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్
వరంగల్

జై తెలుగుదేశం - జై జన్మభూమి



శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



శ్రీ కరణం రామచందర్‌రావు
శాసనసభ్యులు, మెదక్

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం, ప్రజలవద్దకుపాలన, ఆదరణ, జన్మభూమి, 2020 విజన్ వంటి వినూత్న పథకములను చేపట్టి, వివిధ సంక్షేమ పథకములను కొనసాగించుచు ప్రజలచే జేజేలు అందుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారికి శుభాభినందనలు.

శ్రీ కరణం రామచందర్‌రావు, శాసనసభ్యులు
మెదక్ (మెదక్‌జిల్లా)

'స్క్రీన్‌ప్లే' అంటే ఏమిటి ?

డి.వి. నరసరాజు

'స్క్రీన్‌ప్లే' అంటే - నిర్వచనం - ఒకప్పుడు ఉండేదేమో గాని - ఇప్పుడు స్క్రీన్‌ప్లే అంటే నిర్దిష్టమైన నిర్వచనం ఏదీ లేనట్లు అనిపిస్తుంది.

అందుకు కారణం - చలన చిత్ర నిర్మాణంలో - కాలానుగుణంగా వచ్చిన మార్పులే ననుకోవాలి !

బెస్ట్ స్క్రీన్‌ప్లేస్ అని ఒక అమెరికన్ పబ్లికేషన్ ఉంది.

అందులో గత 60-70 ఏళ్లలో హాలీవుడ్‌లో తీసిన సినిమాలలో - క్లాసిక్స్ అని చెప్పదగిన -

'సిటిజన్ కేన్' 'సం లైక్ ఇట్ హాట్', 'వెస్ట్ నార్త్ వెస్ట్' లాంటి సినిమాల తాలూకు స్క్రీన్‌ప్లేస్ ఉన్నయ్.

వాటిని ప్రమాణంగా తీసుకుంటే - వాటిలో యాక్షన్, డైలాగ్ రెండూ ఉంటయ్.

మనం గమనించవలసిన మరో విషయం - హాలీవుడ్ చిత్రాలలో గాని - ఇతర ఇంగ్లీషు చిత్రాలలో గాని - క్రెడిట్ టైటిల్స్'లో స్క్రీన్‌ప్లే రచయిత పేరు ఉంటుంది గాని - మన సినిమాల్లోలాగ డైలాగ్ రచయిత పేరు ఉండదు.

అందుకు కారణం డైలాగ్స్ స్క్రీన్‌ప్లేలో భాగం కావడమే!


పైన చెప్పిన హాలీవుడ్ సినిమాలలో స్క్రీన్‌ప్లే రచయిత పేరు ప్రత్యేకంగా ఉంటుంది. ఒక వేళ స్క్రీన్‌ప్లే రచనలో డైరెక్టర్ కంట్రిబ్యూషన్ గూడ ఉంటే - ముందు స్క్రీన్‌ప్లే రచయిత పేరు, తరువాత డైరెక్టర్ పేరూ వేస్తారు. ఒక వేళ స్కీన్‌ప్లే రచయిత డైరెక్టర్ అయితే - స్క్రీన్ ప్లే అండ్ డైరెక్షన్ అని ఒకేపేరు ఉంటుంది.

కాని ఆరోజుల్లో కూడ ఇద్దరు ముగ్గురిచేత స్క్రీన్‌ప్లే రాయించి క్రెడిట్ టైటిల్స్‌లో ఒకరి పేరే వేసిన సందర్భాలూ ఉన్నాయ్ !

అలాగే డైరెక్టర్ల విషయంలో కూడ ! ఆల్‌టైం బాక్సాఫీస్ రికార్డు సృష్టించిన గ్రేట్ క్లాసిక్ 'గాన్ విత్ ది విండ్' చిత్రం ముగ్గురు నలుగురు డైరెక్టర్లు డైరెక్ట్ చేశారు. టైటిల్‌లో పేరు మాత్రం ఒకరిదే ఉంటుంది.

చలన చిత్ర నిర్మాణంలో కాలానుగుణంగా ఎన్నో మార్పులు వచ్చినై.

మన తెలుగు చలన చిత్ర రంగాన్నే తీసుకుందాం !



డైలాగ్స్ రాసే రచయిత యాక్షన్‌తో సహా స్క్రీన్‌ప్లే రాయలేక పోవచ్చు.

ఒకవేళ రాసినా డైరెక్టర్ దానిని అనుసరించక తను వేరే యాక్షన్ నిర్దేశించుకోవచ్చు !

అప్పుడు క్రెడిట్స్‌లో స్క్రీన్‌ప్లే ఎవరి పేరు వేసుకోవాలి ? అన్నది ప్రశ్కన.

డైలాగ్స్ లేకుండా స్క్రీన్‌ప్లే ఉండదు గనుక డైలాగ్స్ రాయకుండా కేవలం యాక్షన్ నిర్దేశించే డెరెక్టరు తన పేరు స్క్రీన్‌ప్లే రచయితగా ఎలా వేసుకోగలడు అని కొందరి ప్రశ్న.

నేను పనిచేసిన ఇద్దరు ముగ్గురు డైరెక్టర్సులో ఒక దురభిప్రాయం ఉంది.

'కథను షాట్స్‌గా డివైడ్ చేసేది మేమే గదా స్క్రీన్‌ప్లే, మాపేరు వేసుకుంటే ఏమి' అని.

అది స్క్రీన్‌ప్లే గాదు. దానిని షూటింగ్ స్క్రిప్టు అంటారు.

మరో విశేషమేమిటంటే సినిమా ప్రధానంగా దృశ్యమాధ్యమం - విజువల్ మీడియం గనక

సినిమాలో కథ ఎక్కువగా 'దృశ్యం'గా ఉండాలని సౌండ్ అంటే డైలాగ్ తక్కువగా ఉండాలని ఒక థియరీ ఉంది.

ఈ థియరీ ప్రకారం ప్రస్తుతం వస్తున్న సినిమాలలో ప్రధానంగా డైలాగ్ మాత్రమే ఉంటున్నయ్.

ఇవి స్క్రీన్‌ప్లేస్ కాదు 'స్టేజ్ ప్లేస్' మాత్రమే అనే విమర్శ గూడ ఉంది.

'డైలాగ్స్ మధ్య దృశ్యం కోసం ఖాళీలు అట్టి పెడితే ప్రేక్షకులు లేచిపోతారేమోనని భయం' అని చమత్కరించాడు మిత్రుడు జంధ్యాల!

ప్రభుత్వం తరఫున సినిమాలకు ఇచ్చే నేషనల్ అవార్డులు, నంది అవార్డు విషయంలో కూడ ఒక చిక్కు వస్తోంది.

ఆ అవార్డులో స్క్రీన్‌ప్లేకి ఒక అవార్డు ఉంది.

స్క్రీన్‌ప్లే అంటేనే తగిన నిర్వచనం లేనప్పుడు అవార్డు ఎవరికి ఇవ్వాలి?

డైలాగ్స్ లేకుండా స్క్రీన్‌ప్లే ఉండదు గనక స్క్రీన్‌ప్లేకు క్రెడిట్ వేసుకున్న డైరెక్టరుకు ఎలా ఇస్తాం అవార్డు?' అని కొందరి ప్రశ్న.

స్క్రీన్‌ప్లే ఎవరు రాశారో మనకెందుకు? స్క్రీన్‌ప్లేకు టైటిల్స్‌లో ఎవరి పేరు ఉంటే వాళ్లకి ఇచ్చేద్దాం' అని అవార్డు కమిటీలు తప్పించుకుంటున్నాయ్.

నా అనుభవం ఒకటి చెబుతాను. ఒక సినిమాకు నేను కథ స్క్రీన్‌ప్లే డైలాగ్స్ మొత్తం స్క్రిప్టు రాశాను. డైరెక్టరు-ప్రొడ్యూసరు ప్రమేయం లేకుండా.

స్క్రిప్టు ఒక ప్రొడ్యూసరుకు ఇచ్చాను. ఆయన ఒక దర్శకుణ్ణి పెట్టుకున్నాడు.

తు.చ. తప్పకుండా నా స్క్రిప్టును ఫాలో అయి సినిమా తీశారు.

ఫస్ట్ కాపీ వచ్చింది ! టైటిల్స్‌లో చూస్తే స్క్రీన్‌ప్లే దర్శకత్వం' అని దర్శకుడు తన పేరు వేసుకున్నాడు.

'ఏమిటిది?' అని నేను ప్రొడ్యూసర్‌ను అడిగితే - "నేను అడిగానండి ! స్క్రిప్టు మొత్తం రాసింది నరసరాజుగారు కదా అన్నానండి' 'నేను డైరెక్ట్ చేసిన అన్ని పిక్చర్స్‌లో అలా రాసుకోవడం నాకు అలవాటండీ' అన్నాడట డైరెక్టరు.

ఇంతకూ స్క్రీన్‌ప్లే అంటే ఏమిటి? అన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోతోంది గదూ! ■

ఆది నుంచీ ఉంది రియలిజమ్

బి. నరసింగరావు

తెలుగులో వాస్తవిక ధోరణితో రూపొందించే చిత్రాల నిర్మాణం ముప్ఫయ్యవ దశకం నుంచే ప్రారంభమైందని చెప్పుకోవాలి. అయితే వీటిని వాస్తవికవాద చిత్రాలు అని పిలవనప్పటికి వాస్తవిక ధోరణి ప్రతిబింబించే చిత్రాలుగా పరిగణించవచ్చు.

తెలుగు సినిమా టాకీకి శ్రీకారం చుట్టిన హెచ్.ఎం.రెడ్డిని వాస్తవికవాద సినిమాలకు ఆద్యుడుగా పేర్కొనవచ్చు. ఎందుకంటే వాస్తవిక ధోరణి కోసం ఆయన కృషి చేశారు. ఆ తరువాత గూడవల్లి రామబ్రహ్మం, వై.వి. రావ్, గోపీచంద్, బి.ఎన్. రెడ్డి. ఎల్.వి. ప్రసాద్, పుల్లయ్య లాంటి దర్శకులు వాస్తవికతకు దగ్గరగా వుండే చిత్రాలు తీశారని చెప్పుకోవచ్చు.

ఆ రోజుల్లోనే మాలపిల్ల, రైతుబిడ్డ, మళ్లీ పెళ్లి, గృహప్రవేశం, పిచ్చి పుల్లయ్య, తోడు దొంగలు, వందేమాతరం, వరవిక్రయం, కన్యాశుల్కం వంటి చిత్రాల నిర్మాణం జరిగింది. వీటిలో ఆనాటి సాంఘిక వ్యవస్థను ప్రతిబింబించే అంశాలు ఎన్నో వున్నాయి.

ఉదాహరణకు ఒక రైతు కుటుంబాన్ని చూపెడుతున్నారనుకోండి- అందులో బియ్యపు బస్తాలు, గాదెలు, పొలం దున్నే నాగలిలాంటి పరికరాలు, వారు ధరించే బట్టలు, స్త్రీలు పెట్టుకొనే ఆభరణాలు, వారి పద్ధతులు, మాట తీరులాంటివి ఎన్నో ఆ చిత్రాలలో మనకు కన్పిస్తాయి. ఆదిలో సినిమా మీద జానపద పౌరాణిక, ముద్ర పడినా క్రమంగా సాంఘిక జీవిత చిత్రణ జరిగిన తీరు ప్రశంసనీయమైనది.

ఆనాడు సాంకేతికంగా అభివృద్ధి చెందనప్పటికి వారి ఆలోచనా ధోరణి మాత్రం సహజత్వానికి దర్పణం పట్టేదని మనకు అన్పిస్తుంది. వాళ్లకున్న వనరుల్ని ఉపయోగించుకొని చక్కటి చిత్రాలను వారు రూపొందించారు.


ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన షావుకారు, కె.వి. రెడ్డి దర్శకత్వంలో రూపొందిన 'పెద్ద మనుషులు' చిత్రాలు కూడా ఇదే ధోరణి ప్రతిబింబించాయని చెప్పుకోవచ్చు.

అయితే తెలుగునాట తన వాణిని బలంగా వినిపించిన దర్శకుడు బి.ఎన్. రెడ్డి, ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాజమకుటం' లాంటి చిత్రాన్ని మినహాయిస్తే పూజాఫలం, బంగారుపాప, మల్లీశ్వరి ఇలా ఏ చిత్రం తీసుకున్నా ఆయన సహజత్వానికి చాలా దగ్గరగా తీశారన్పిస్తుంది.

ముఖ్యంగా మల్లీశ్వరిని తీసుకుంటే అందులో మానవ సంబంధాలను ఎంత బాగా చిత్రించారు అన్పిస్తుంది. అలాగే అందులోని కళా దర్శకత్వం అద్భుతంగా కన్పిస్తుంది. ఆయా పాత్రల మధ్య సంభాషణలు, సరస సల్లాపాలు అతి సహజంగా అన్పిస్తాయి. న్యాయంగా ఆలోచిస్తే ఇలాంటి ధోరణి ప్రతిబింబించిన దర్శకులు చాలా మంది వున్నా సామాజిక దృక్పథంతో చేసిన దర్శకులు ఒకరిద్దరిని మాత్రమే మనం ప్రముఖంగా పేర్కొంటాం.

కళ అనేది నివురుకప్పిన నిప్పులాంటిది. అది కళ్లకు కన్పించదు.

గూడవల్లి రామబ్రహ్మం చేసింది రెండు మూడు చిత్రాలైనా ఆయన్ని ప్రముఖంగా చెప్పుకుంటాం. కారణం ఆయన పత్రికా రచయిత, సంఘసంస్కర్త కావడం చేత ఆయన భావాలను చిత్రాల ద్వారా చాటడానికి ప్రయత్నం చేశారు. మాలపిల్ల, రైతుబిడ్డ చిత్రాలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అస్పృశ్యత ఎక్కువగా ఉన్న ఆ రోజుల్లో ఒక హరిజన బాలిక, ఒక బ్రాహ్మణ యువకుని మధ్య ప్రేమకథను తీయడం సాహసమనే చెప్పాలి. అలాగే జమిందారి వ్యవస్థ ప్రబలంగా వున్న రోజుల్లో ఆ వ్యవస్థకు వ్యతిరేకంగా చిత్రం తీయడానికి ఎంత ధైర్యం కావాలి. విశేషమేమంటే ఆ చిత్రాన్ని నిర్మించిన రామకృష్ణ ప్రసాద్ జమిందారు కావడమే.



ఒక తెలంగాణా గ్రామంలో షూటింగ్ జరుపుతున్న బి. నరసింగరావు

తెలుగు సినిమా రంగంలో వాస్తవిక ధోరణి చిత్రాలు రావడానికి దర్శకులతోపాటు ఆనాడు వున్న గోపీచంద్, డి.వి. నరసరాజులాంటి ఉద్దండులైన రచయితల కృషి కూడా వుందని చెప్పవచ్చు. సాహిత్యంతో వారికున్న పరిచయం సినిమా మీడియంపై వారికున్న అవగాహన, సమాజం పట్ల వారికున్న బాధ్యత వల్ల అలాంటి చిత్రాలకు అంకురార్పణ చేశారని చెప్పగలను.,

అయితే ఆ తరువాత తెలుగు సినిమా రంగంలో వ్యాపార ధోరణులు ఎక్కువగా ప్రవేశించాయని చెప్పవచ్చు.


ఇదే సమయంలో బెంగాల్‌లో సత్యజిత్‌రే అనే దర్శకుడు 'పథేర్ పాంచాలి' చిత్రానికి దర్శకత్వం వహించి యావత్ దేశాన్ని తనవైపు త్రిప్పుకున్నారు. వాస్తవిక వాద చిత్రాలకు ఆయన పునాది వేశారని చెప్పవచ్చు, సత్యజిత్‌రే ప్రభావం అన్ని రాష్ట్రాల మీద పడింది.

నితిన్‌బోసు, శాంతారామ్, బిమల్‌రాయ్, దేవకీబోసు, గురుదత్, మహబూబ్‌లాంటి దర్శకుల కృషిని కూడా మనం చెప్పుకోవలసి వుంది. వీరంతా కూడా వారి పరిధుల్లో వాస్తవిక వాద చిత్రాల ఆవిర్భావానికి కృషి చేసినవారే.

దేవకీ బోసు ప్రభావం బి.ఎన్. రెడ్డిగారి మీద వుందన్పిస్తుంది. బి. ఎన్ రెడ్డి తనకు బాగా నచ్చిన సబ్జక్టులనే ఎంపిక చేసుకొని చిత్రాలను నిర్మించేవారు. ఆయనకి ఆర్థిక వనరులు కూడా వుండటంతో తనకేం కావాలో, ఎలా కావాలో అలా చేసుకోగలిగేవారు. అయితే బి.ఎన్. రెడ్డిగారిపై గాంధీగారి ప్రభావం కూడా వుండేదని అన్పిస్తుంది. ఎంచేతనంటే చెడు వినకూడదు, కనకూడదు, చెప్ప కూడదని గాంధీగారి సిద్ధాంతం. ఆ ప్రకారంగా బి.ఎన్. రెడ్డి తన చిత్రాలలో ఎక్కువ మంచినే ప్రాజెక్టు చేయడానికి ప్రయత్నించేవారు. బీనాదేవి 'హ్యాంగ్ మీ క్విక్' స్క్రిప్టును సిద్ధం చేసుకొని చివరికి సినిమాగా రూపొందించడానికి భయపడ్డారు.

నిజానికి సినిమా అనేది అనేక రకరకాల డైమెన్షన్స్‌తో కూడి ఉంటుంది. ఇందులో సామాజిక బాధ్యత, సాంకేతిక నైపుణ్యం, కళా దర్శకత్వం, కథ చెప్పేతీరు. ఇవ్వన్నీ సక్రమంగా వున్నప్పుడు ఆ చిత్రం జనంపై అమితమైన ప్రభావాన్ని చూపుతుందని చెప్పవచ్చు.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఇటలీలో నియో రియలిస్టిక్ అన్న సినిమా ఉద్యమం ప్రారంభమైంది. విక్టోరియా డిసికా, డిస్కాంటీ, రోజిలినీ లాంటి దర్శకుల చిత్రాలు


'దాసి'లో రూప

నూతనత్వానికి నాంది పలికాయని చెప్పవచ్చు. ముఖ్యంగా డిసికా రూపొందించిన 'బైస్కిల్ తీవ్స్' అన్న చిత్రం సత్యజిత్‌రేని బాగా ఆకట్టుకుందని చెప్పవచ్చు. కురసోవా 'రషోమాన్' ఐజీస్టిన్ 'బాటిల్ షిప్ పొటెమ్కిన్' చిత్రాల ప్రభావం కూడా రే మీద ఉందని చెప్పుకోవచ్చు.

'బైస్కిల్ థీవ్స్' చాలా చిన్న కథ. ఒక కార్మికుడు కష్టపడి సైకిల్ కొనుక్కుంటే అది పోవడం అతనొక సైకిల్ దొంగిలించి పట్టుబడడం ఇతివృత్తం. ఈ చిత్రాన్ని అప్పట్లో ఔట్‌డోర్‌లో తీయడం విశేషం. అందుకే ఈ చిత్రం రేకి బాగా నచ్చింది. ఆ ప్రభావం ఆయనపై అమితంగా పడిందని చెప్పవచ్చు.

1930లోనే నితిన్‌బోస్ 'టెక్స్‌టైల్ వర్క్స్' అన్న చిత్రం తీశారు. ఆ చిత్రానికి ఛాయాగ్రహకుడు, దర్శకుడు కూడా ఆయనే. కెమెరాను బయటకు తీసుకొచ్చి చిత్రం తీశారు. అంటే భారతదేశంలో కూడా సినిమా ఫ్లోర్ బయటకు వచ్చి షూటింగ్ చేయడం అన్నది తొలినాళ్లలోనే జరిగిందని తెలుస్తోంది.

నిమాయ్‌గోష్ 'చిన్న మూల్' అన్న చిత్రం 1950 ఆ ప్రాంతంలో బెంగాలులో తీశారు. ధర్తీ కే లాల్ అనే అబ్బాస్ చిత్రం, చేతనానంద్ నీచానగర్, 'బిమల్‌రాయ్' 'దో భీగా జమీన్' అన్న చిత్రాలు కూడా వాస్తవిక ధోరణికి దగ్గరగా వచ్చిన చిత్రాలే. 1951లో రిత్విక్‌ఘటక్ 'నాగరిక్' చిత్రం కూడా ఈ కోవకు చెందిందే.

1956లో 'పథేర్ పాంచాలి' చిత్రం ఇటాలియన్ సినిమా భావాల్ని పుణికి పుచ్చుకొని, మన కథా, మన వేష భాషలు, బెంగాలి సంస్కృతి, సంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకొని బిభూతి భూషణ్ నవలకు చక్కటి స్క్రీన్‌ప్లే రాసుకొని - చాలా కష్టాలు పడి తీసిన చిత్రం పథేర్ పాంచాలి.

ఈ చిత్రం విడుదల అనంతరం దేశంలోనే సినిమా వాతావరణంలో మార్పు వచ్చిందని చెప్పవచ్చు. వాస్తవికవాద చిత్రాలకు పునాది వేసిందని చెప్పవచ్చు.

1951లో అంతర్జాతీయ చిత్రోత్సవాన్ని నిర్వహించిన సందర్భంలో అప్పటి ప్రధాన జవహర్‌లాల్ నెహ్రూ వాస్తవిక చిత్రాల ప్రదర్శన కోసం ప్రతి పట్టణంలో చిన్నచిన్న థియేటర్ల నిర్మాణం కావలసిన అవసరం వుందని చెప్పారు. రే ప్రయత్నానికి ముందే నెహ్రూ వాస్తవిక చిత్రాల ఆవశ్యకతను గుర్తించారని చెప్పవచ్చు.

రే చిత్రం తరువాత ఒక ఉద్యమంలా వాస్తవిక వాద చిత్రాల నిర్మాణం ఉధృతమైంది. ఆదూర్ గోపాలకృష్ణన్, పట్టాభిరామిరెడ్డి, గిరీష్‌కర్నాడ్, బి.వి. కారంత్, జానుబారువా, కేతన్ మెహతాలాంటివారు ఇలాంటి చిత్రాల నిర్మాణానికి నడుం కట్టారని చెప్పవచ్చు.


ఇలా వాస్తవిక వాద చిత్రాలు అన్ని భాషలలో వచ్చాయి. ప్రేక్షకుల్ని ఆలోచింపజేశాయి. వీటిని జనంలోకి తీసుకెళ్లడానికి ఫిలిం సొసైటీల కృషి కూడాఎక్కువగానే వుందని చెప్పవచ్చు. ■

The Place for Music Lovers

When you think... Quality. Variety. Original or Pricing.. in the world of music. Think. 'SANGEET SAGAR'... Because buying music is a different tune altogether.



Worlds best Cricketer at SANGEETSAGAR



Boy! I guess I'm Lost



Pavan - Raveena - "This Place is Cool!!"



This is a Nice Place.

SANGEET SAGAR


Cassettes

Compact Discs

Paradise Circle, M.G. Road, Secunderabad - 500 003. Tel : 7816186.

5-9-29/7, Basheerbhag, Hyderabad. Tel : 3225346.

SAVE MUSIC KILL PIRACY


The One Stop
Location
for
Film Shooting
Located at Kompally, 11kms from Secunderabad on the Nagpur Highway. Dhola-ri-Dhani an ideal place for shooting in a cost effective way. No hassles of erecting sets etc. Enjoy the Rajasthani ambience in Hyderabad. Rajasthani folk artistes are also available. A perfect setting for a good film Many super hit films like Ooyala, Kanyadanam, Suryavamsham, Ulta Pulta, Chandralekha, Sivayya etc., have been shot here.
No wonder then that this place is being visited by many people and is also a major locale for film shooting.
Dhola-ri-Dhani
Ethnic Rajasthani Village,
Kompally Village, Medchal Road,
Secunderabad, Andhra Pradesh, India.
Ph.: 040-7866019, 7866020, City Office. Ph.: 040-845453
Fax.: 040-867305
CENTUM


Celebrate Silk...
...in all its timeless, magical beauty.
Just for you, Kalanjali has put together a special collection.
So you can choose from a rich, sparkling new range. And celebrate the colours, the radiance, the vibrance of the season - in silk.
KALANJALI
SILKS ✦ COTTONS
India you'll treasure!!
Opp. Public Gardens, Hyderabad - 500 004.
Phone : 231147